పరమయోగివిలాసము.

తాళ్లపాక తిరువేంగళనాథ ప్రణీతము.

శ్రీ పిఠాపురసంస్థానాధీశు లగు,

శ్రీ శ్రీ శ్రీ మహారాజా

రావు వేంకట కుమార మహీపతి సూర్యారావు

బహద్దరు వారిచేఁ

ప్రకటింపఁబడినది.

మొదటికూర్పు, 500.

కాకినాడ:

కాకినాడ ముద్రాక్షరశాలయందు

ముద్రితము.

1928

రిజస్టర్డు కాపీరైటు] [వెల రు. 2-8-0

SUNDARAYYA VIGNANA KENDRAM
1-8-1/B/25/A, Bagh Lingampalli
Hyderabad – 500 044, Andhra Pradesh, India

Bibliographic Record Target

తాళ్ళపాక తిరువేంగళనాథ, Fl.1498-1561.

పరమయోగివిలాసము / తాళ్లపాక తిరువేంగళనాథ ప్రణీతము.- 1. కూర్పు.-
కాకినాడ : కాకినాడ ముద్రాక్షరశాల, 1928.

viii, 643, 32, 11 p. ;18 cm.

Record no. 299

Tāḷḷapāka Tiruvēṅgaḷanātha, Fl.1498-1561.

Paramayōgivilāsamu / Tāḷlapāka Tiruvēṅgaḷanātha praṇītamu.-
1. kūrpu.- Kākināḍa : Kākināḍa Mudrākṣaraśāla, 1928.

viii, 643, 32, 11 p. ;18 cm.

Record no. 299

---

35 mm microfilm

Image placement: IA (IIA) IB IIB Date filming began:

పీఠిక.

శ్రీ పిఠాపురసంస్థానాధీశులగు శ్రీ శ్రీ శ్రీ మహారాజా రావు వేంకట కుమార మహీపతి సూర్యారావుబహద్దరువారు ప్రాచీనాంధ్రగ్రంథ సంపాదనమునకై నన్ను నియమించినకాలమున (1917 సం॥ర॥) మైసూరులోని మహారాజకళాశాలాంధ్రోపాధ్యాయులగు బ్ర॥ శ్రీ రాళ్ళపల్లి అనంతకృష్ణ శర్మగారు నాకిచ్చిన గ్రంథములలో "పరమయోగివిలాసము" కూడఁ జేరియుండెను. ఆప్రతి కొంతశిథిలమైయుండెను. మద్రాసులోని గవర్నమెంటు ఓరియంటల్ లైబ్రరీలోఁ గూడ మఱియొకప్రతి యుండఁగా రెండింటికి శ్రీమహారాజావారు ప్రతులను వ్రాయించి బ్ర॥ శ్రీ శతావధాని ఓలేటి వేంకటరామశాస్త్రిగారిచేఁ బాఠమును సరిచేయించి ముద్రింపించి జీర్ణోద్ధరణము గావించి యాంధ్రలోకమునకు మహోపకృతిం గావించిరి. ఈగ్రంథము ముద్రితమైనపిమ్మట "రెడ్డిరాణిపత్రిక" యొక్క సంపుటము 5 సంచిక 6 లో శ్రీ శేషాద్రిరమణకవులు హైదరాబాదులోని "రెడ్డిబోర్డింగులోను, ఆంధ్రపరిశోధకశాఖలోను" రెండు తాళపత్రప్రతు లుండినట్లు వ్రాసియున్నారు. కాని సమయము మించుటచే నాప్రతులతో నీగ్రంథమును సవరించుటకు వీలుకలుగ లేదు.

గ్రంథకర్త.

ఈ గ్రంథమును రచించినయాతఁడు "తాళ్ళపాక తిరువేంగళనాథుఁడు." "అష్టమహిషీకల్యాణము" అను మఱియొ

కగ్రంథమునుగూడ నీతఁడు రచించెను. రెండును ద్విపదకావ్యములే. ఈతనికిఁ "జిన్నన్న" యను మాఱుపేరు కలదందురు. శ్రీ రావుబహద్దర్ కందుకూరి వీరేశలింగముపంతులుగారు కవులచరిత్రయందు "తాళ్ళపాక చిన్నన్న" యనునాతఁడు ''అష్టమహిషీకల్యాణము" వ్రాసెననియుఁ దమకా గ్రంథము లభింపలేదనియు ''తాళ్ళపాక తిరువేంగళనాథుఁడు" పరమయోగివిలాసము వ్రాసెననియు వేర్వేఱుకవులనుగా గ్రహించిరి. దీనికిఁగారణ మప్పటి కష్టమహిషీకల్యాణము వారికి లభింపకపోవుటచేతనే యయియున్నది. అష్టమహిషీకల్యాణ మిపు డాంధ్రసాహిత్యపరిషత్కార్యస్థానమునం గలదు. దానింజదివినచోఁ జిన్నన్న వేఱు తిరువేంగళనాథుఁడు వేఱుకాక రెండుగ్రంథములను రచించినవాఁ డొక్కరుఁడె యని మనకుఁ దెలియనగును. అష్టమహిషీకల్యాణగ్రంథమునందు నీతనిచరితము విపులముగాను, పరమయోగివిలాసమునం గ్లుప్తముగాను జెప్పఁబడెను. ఈతని తాత "అన్నయ్య" తండ్రి తిరుమలయ్య. (ఇతనికిఁ బెదతిరుమలయ్య యను నామాంతరము గలదు) అన్నలు 1 పినతిమ్మయ్య, 2 అన్నయాచారి, 3 తిరువేంగళయ్య. తమ్ముఁడు కోనేటి వేంకటనాథుఁడు. పినతండ్రి నరసింహుఁడు. (ఈతనికి నరసింగన్నయని పేరు కూడ కలదు.) పినతండ్రికుమారుఁడు 1 నారాయణుఁడు, 2 అన్నయ్య, 3 అప్పలార్యుఁడు వీరందఱు

సంగీతసాహిత్యవిద్యలయందుఁ బండితులఁట. ఆశ్వలాయనసూత్రము, భారద్వాజసగోత్రము, నందవరీకశాఖ యని చెప్పియున్నాఁడు. తాతయగు నన్నయ్య పదకవిత్వవిశారదుఁడఁట. ఆతని పదకవిత్వలక్షణములఁ బినతిమ్మయ్య "సంకీర్తలక్షణము" లను చిన్నపుస్తకముగా రచించెను. అది యాంధ్రసాహిత్యపరిషత్పత్రికలో ముద్రింపఁబడెను. తండ్రియగు పెదతిరుమలయ్య 1 ఆంధ్రవేదాంతము, 2 ద్విపదహరివంశము, 3 చక్రవాళమంజరి, 4 రేఫరకారనిర్ణయము ననుగ్రంథములను రచించెను. 3, 4 గ్రంథములు పైపరిషత్పత్రికలోనే ప్రకటింపఁబడినవి. (పెదతిరుమలయ్య రచించిన యాంధ్రభగవద్గీతావ్యాఖ్యాన మొకటి గాన్పించుచున్నది, అదియే యాంధ్రవేదాంతమై యుండును.) హరివంశము మృగ్యము. తిరుమలయ్య ''మండెము" కోటలోనుండువాఁడఁట. మండెముకోట కర్ణాటాంధ్రదేశమధ్యస్థమై యొక్కయెడ నుండినటులఁ జరిత్రలవలనఁ దెలియవచ్చుచున్నది. పితామహుఁడయిన యన్నయ్య కృష్ణదేవరాయునికాలమునం దుండి కొన్ని యగ్రహారములను సంపాదించె నని శ్రీ వీరేశలింగముపంతులుగారు వ్రాసియున్నారు కాని యందుల కాధారము చూపలేదు. తిరుపతిలోని యొకశాసనము ననుసరించి యన్నయ్య శ్రీనాథునినాఁటివాఁడై యుండెనని బ్ర॥ శ్రీ వేటూరి ప్రభాకరశాస్త్రిగారు శృంగారశ్రీనాథములో వ్రాసి

యున్నారు. అందువలన నన్నయ్య క్రైస్తవశకముయొక్క పదునేనవశతాబ్దమధ్యమునం దుండినవానినిగాఁ దలఁపవలసి యున్నది. ఈతిరువేఁగళనాథుఁడు పరమయోగివిలాసము యొక్క యాశ్వాసాంతములందు,

ద్వి. అనుపమ శ్రీవేంకటాద్రీశదత్త
మకరకుండలయుగ్మ మండితకర్ణ

యనియు, అష్టమహిషీకల్యాణముయొక్క పీఠికలో

............కావ్యంబుఁ జెప్పి
యెనలేని శ్రీవేంకటేశు మెప్పించి
.....మకరకుండలము లిమ్మహిఁ గొన్నవాఁడ

అనియు, నాశ్వాసాంతములయందు

ద్వి. అనుపమ శ్రీవేంకటాధీశదత్త
మకరకుండలయుగ్మ మండితకర్ణ

యనియుం జెప్పియున్నాఁడు. ఈతఁడు కావ్యముచెప్పి మెప్పించిన వేంకటాద్రి లేక వేంకటాధీశుఁ డెవఁడు? వీరేశలింగముపంతులుగారు పై వేంకటాద్రి వసుచరిత్రకృతిభర్త యగు తిరుమలదేవరాయుని సోదరుఁడును ప్రసిద్ధినొందిన "తాలికోట"యుద్ధములో విజయనగరసైన్యములకు సర్వసైన్యాధిపత్యము వహించి రణనిహతుఁడైన వేంకటాద్రి యని తలఁచి చంద్రగిరిలో రాజ్యముచేసిన తిరుమలదేవరాయుని చతుర్థపుత్రుఁడగు వేంకటపతిరాయఁడేమో యని కూడ

సందేహించియున్నారు. మఱికొందఱుకూడ తిరువేంగళనాథుని సత్కరించినయాతఁడు వేంకటపతిరాయఁడే యని తలఁచుచున్నారు. కాని వేంకటపతిరాయునికి "వేంకటాద్రి" యను నామము కాన్పింపదు. (1) వసుచరిత్ర, (2) చంద్రభానుచరిత్ర అను నాంధ్రగ్రంథములును, (1) కువలయానందము, (2) శృంగారమంజరీనాటకము, (అముద్రితము) అను సంస్కృతగ్రంథములును తిరుమలదేవరాయపుత్రుని వేంకటపతిరాయఁడే యని చెప్పినవి. కాన వేంకటపతిరాయుని వేంకటాద్రియని చెప్ప వీలులేదు. తిరుమలదేవరాయుని సోదరునికి "వేంకటాద్రి" యను నామమును చరిత్రకారులు వాడియున్నారు. వసుచరిత్రకారుఁడు కూడ నాతనిని "వేంకటాద్రి" యని చెప్పియున్నాఁడు. (చూడుఁడు వసుచరిత్ర 1-51) కాన తిరువేంగళనాథుని సత్కరించినయాతఁడు 1560 సం॥ర ప్రాంతమున నుండుటచేఁ గవియు నప్పటివాఁడె కాని 1600 సం॥ర ప్రాంతపువాఁడు కాఁడు. ఈకాలము తిరువేంగళనాథుని తాత యన్నయ్య, కృష్ణదేవరాయల కాలమున నుండెనను శ్రీ పంతులుగారి యభిప్రాయమునకుఁ గాని యంతకుముందు ముప్పది నలువది వత్సరములకు ముందుండిన శ్రీనాథుని కాలమున నన్నయ్యయుండునను శ్రీప్రభాకరశాస్త్రిగారి తలఁపునకుగాని యంతవిరుద్ధముగాఁ గాన్పింపదు. మఱియుఁ బెదతిరుమలయ్య మండెముకోటలో నుండుట విజయ

నగరసామ్రాజ్య ముచ్ఛస్థితిలోనుండినపుడై యుండును. ఆతనికుమారుఁడగు మనకవికూడ విజయనగరప్రాంతముననె యుండియుండును. వేంకటపతిరాయలు చంద్రగిరి వేలూరు ప్రాంతములలో నధికారమును వహించెనేకాని మూఁడవప్రాంతము నేలలేదు. కాన సర్వవిధములఁ గవి 1560 సం॥ర ప్రాంతపువానినిగాఁ దలపోయవలసియున్నది. విజయనగర రాజ్యవిచ్ఛిత్తిననుసరించి తద్రాజవంశజులతోఁ బాటికవివంశజులును "చంద్రగిరి" ప్రాంతములకుఁ జేరి తమకులదైవతమగు తిరుపతివేంకటేశుని సేవింపఁ దిరుపతిలో స్థిరపడి తమ పెద్దలు రచించిన యమూల్యములగు గ్రంథజాలమును రాగిరేకులపై వ్రాసి శ్రీవేంకటేశ్వరాలయమున కర్పించిరి. అవి నేఁటికిని గలవు. వానికిఁ బ్రతులను తిరుపతిమహంతుగారు వ్రాయింపఁబోవుచున్నారను నూతనవార్త విన్పించుచున్నది.

గ్రంథవిశేషములు.

ఈ గ్రంథము వైష్ణవభక్తాగ్రేసరులగు "పన్నిద్దఱాళ్వారుల" చరిత్రమైయున్నది. "తిమ్మభూపాలుఁ" డను మఱియొకకవి పైయాళ్వారులచరిత్రమునె పరమయోగివిలాసమనుపేరునని పద్యకావ్యముగా రచించెను. ఇద్దఱు నించుమించొకకాలపువారె. వీరిరువురకవిత్వములలో నెవరికవిత్వము శ్రేష్ఠమైనదనుటలో నభిప్రాయభేదము కలదుగాని

కవులనందఱు నేదియోయొకవిధముగా హేళనముఁ జేయువాఁడను ప్రథ గల తెనాలిరామలింగకవియె యీతనిఁ బొగడెనను నీపద్య మొకటి లోకములో వ్యాపించియున్నది.

క. చిన్నన్న ద్విపద కెఱఁగును
బన్నుగఁ బెదతిరుమలయ్య పదమున కెఱఁగున్
మిన్నంది మొరసె నరసిం
గన్నకవిత్వంబు పద్యగద్యశ్రేణిన్.

పదలాలిత్యము, అర్థగాంభీర్యము, శబ్దాలంకారాదివిశేషములు నీతనికవిత్వమునఁ బ్రకాశించును. ఈతనిద్విపదరచనాచమత్కృతి పిమ్మటనుండిన ద్విపదకవులకు మార్గదర్శకమైనది. కవిత్వవిశేషములీగ్రంథపాఠకులకే విశదమగునని విడచి, కవి తననుగూర్చి చెప్పుకొనినవిశేషముల "నష్టమహిషీకల్యాణము"నుండి దిఙ్మాత్రముగ వ్రాయుచున్నాఁడను.

ద్వి. ....కావ్యంబుఁ జెప్పి
యెనలేని శ్రీవేంకటేశు మెప్పించి
సకలంబు నెఱుఁగ నసాధారణాంక
మకరకుండలము లిమ్మహిఁ గొన్నవాఁడ
దినములోననె వేయి ద్విపద లింపొంద
వినుతవర్ణనలతో విరచించువాఁడ
గవిశిరఃకంపయోగ్యప్రతిద్విపద
నవబిరుదాంకుండ...................

కొంకక తమనోఁకొలఁదులఁ బలుకు
మంకుఁబోతులకు గ్రామ్యంబుసామ్యంబు
ఆరీతి నుడువక యలఘుశబ్దార్థ
సారసరీతి రసప్రభావముగఁ
గులికి కస్తురివీణెఁ గోసినకరణిఁ
దెలికప్పురపుఁగ్రోవిఁ దెఱచినసరణి
విరవాదిపొట్లంబు విడిచినమాడ్కిఁ
బరిమళించుచుఁ గవుల్ బళిబళి యనఁగఁ
గవితచెప్పినసులక్షణుని గవీంద్రుఁ
డవునందు రేనేర్చినట్లు చెప్పెదను"

ఈతఁడు చెప్పుకొనినది యతిశయోక్తిగాక స్వభావోక్తియే యని గ్రంథపాఠకులకు విశదము కాఁగలదు. ఇట్టి యుద్గ్రంథమును ముద్రింపించి లోకోపకృతి గావించిన శ్రీశ్రీశ్రీ మహారాజావారికిఁ బరమేశ్వరుఁడు పుత్త్రపౌత్త్రాభివృద్ధియు నాయురారోగ్యైశ్వర్యాభివృద్ధియు నొసఁగుఁగాక.

పెండ్యాల వేంకటసుబ్రహ్మణ్యశాస్త్రి.

26723
27.2.73

శ్రీ

పరమయోగివిలాసము

ప్రథమాశ్వాసము.

అవతారిక

ద్విపద.

శ్రీయలమేల్మంగఁ జిరకృపాపాంగఁ
దోయజదళనేత్రిఁ? దోయధిపుత్త్రి
శ్రీవేంకటేశసంశ్రితకుచదేశ
దేవేంద్రవినత నాదిమవచోవినుత
గజరాజమిళిత నంగజరాజకలిత
విజితాళికులవేణి వికచాబ్జపాణి
జలజలీలాగేహ సౌవర్ణదేహ
జలజాతభవమాత జగదేకమాత
శ్రీవేంకటాధీశుఁ జిరకృపావేశు
దేవాధిదేవు సందీప్తప్రభావుఁ
దలఁచి భూనీళలఁ దడవి యాచక్రి
జలజకౌమోదకీశార్ఙ్గఖడ్గములఁ

దిర మొందుభక్తి నుతించి యనంత
గరుడవిష్వక్సేనకరుణయుం బడసి
శ్రీకరవైష్ణవసిద్ధాంతవిభవ
పాకశాసనుఁ దాళ్ళపాకశాసనుని
యాచారవిజితామరాచార్యుఁ దిరుమ
లాచార్యు ఘను మదీయాచార్యుఁ దలఁచి
పరమార్యు వాధూలపతి నప్పగారి
గురుతరు లగు *మహాగురువరేణ్యులను
రామాంఘ్రికమలాభిరామతాత్పర్యు
రామానుజాకారు రామానుజార్యు
నమలునిం బరమదయాకరమూర్తి
నమితవిద్యాపూర్ణుఁ డగుమహాపూర్ణు
మందారహారణు నిర్మలపాదపద్మ
వందారు మాయాళువందారుఁ బొగడి
యామోదభరకీర్తితాబ్జనేత్రాభి
రామమిశ్రాఖ్యుని రామమిశ్రాఖ్యు
మండితనిజచిత్తమందిరనిహిత
పుండరీకాక్షునిఁ బుండరీకాక్షు
†నమలాత్మ మునినాథు నానాథమానిఁ
గుమతభంజననిరంకుశుఁ బరాంకుశుని

*సర్వ †నమలుని ముని

త్మానుతద్రావిడాగమసార్వభౌము
లైన మావారల నాళువారులను
నిఖిలముక్తౌఘంబు నిత్యవర్గంబు
నఖిలభాగవతుల నాత్మలోఁ దలఁచి
హారితాత యను వేంకటాచలపూర్ణు
హరిపూజనాడంబి యగు గుర్వనంబి
నిరవాంద శ్రీవేంకటేశ్వరుచేతఁ
గర మొప్ప శంఖచక్రము లందినట్టి
చిరకీర్తి వైష్ణవసేవానువర్తి
స్మరమూర్తి నలతొండమాన్ చక్రవర్తి
సతతవేదామృతశరధి దాశరథి
నతికృపాపరు భట్టరాచార్యవర్యు
సిరివరు నిజశిష్యుఁ జేసికొన్నట్టి
హరిభక్తిపరు ననంతాళువారులను
శఠమతరాద్ధాంతసంహారి యైన
శఠకోపమునిఁ బోలుశఠకోపమౌని

వేదంబుఁ దెనుఁగుఁ గావించి సంసార
ఖేదంబు మాన్పినకృష్ణమాచార్యు
ఘనతరపంచమాగమసార్వభౌము
ననఘు శ్రీతాళ్ళపాకన్నమాచార్యుఁ

దలఁచి యంజలిఁ జేసి తత్ప్రసాదంబు
కలిమిని బంచమాగమసార్వభౌమ
హరిసేవ కాశ్వలాయనసూత్రనంద
వరవంశభవ భరద్వాజసగోత్ర
పావన శ్రీతాళ్ళపాకన్నయార్య
ధీవిశారదసూనుఁ దిరుమలాచార్య
వినుతనందన తిరువేంగళనాథుఁ
డనుపేరి యేను కావ్యం బొండు సేయఁ
దలపోయుచున్నయత్తఱిఁ గరుణించి
కలలోన వైష్ణవాకారంబుఁ దాల్చి
యేతెంచి శ్రీవేంకటేశుండు తనదు
చేతఁ దా నారగించినప్రసాదంబుఁ
గృపచేసి పరమయోగివిలాస మనఁగ
నిపుడు కాసారయోగీంద్రాదికథలు
జానుగా సిరికిని సపరివారుండ
నైనట్టి తనకు నీ వంకితంబుగను
బనుపడ ద్రవిడప్రబంధంబు చూచి
తెనుఁగున రచియింపు ద్విపదరూపమున
నన విని మేల్కాంచి యలమేలుమంగ
ననుపమశ్రీవేంకటాధీశుఁ దలఁచి

తలఁపు తన్మూర్తులం దగులంగఁ జేసి
యలయంజనాద్రీశు నాత్మలో నిలిపి
యరు దంది శ్రీవేంకటాధీశువాక్య
సరణి నాకబ్బుబు సవరింపఁ బూని
కడలి దాఁటంగ రాఘవభూ*వరుండు
కడఁకమై సేతువుఁ గట్టించునప్పు
డనిలజముఖు లైన యగచరనాథు
లనుపమశక్తి మహాపర్వతములఁ
గట్టకట్టంగఁ దాఁ గట్టనుంకించు
నొట్టిన లోకూర్మి యుడుతచందమున
భువనంబులోన నభోమణి యొప్ప
దివిఁ గీటమణియును దెలివొందుకరణి
సామజబృందంబు చనుదెంచుత్రోవఁ
జీమలపంక్తి వచ్చిన†విధంబునను
వేదంబులెల్ల ద్రావిడముగాఁ జేసి
వేదాంతవిదులుఁ గోవిదులు నైనట్టి
గురుతరు లగుపరాంకుశముఖ్యయోగి
వరుల వైభవముఁ గావ్యము సేసినట్టి
యలఘుపూర్వాచార్యు లగువారియెదుట
నిల నితరుఁడు కావ్య మెట్లుచెప్పెడిని

*విభుండు †చందమునను

గావునఁ దత్పాదకమలసేవకుఁడఁ
గావున వారిమార్గముననే యేను
జలజాతవాసినిచనుబాల ముట్టి
పలికెద నానేర్చుపరిపాటి నిప్పు
డలమేలుమంగకు నమలాంతరంగ
కలినీలవేణికి నబ్జపాణికిని
అతిలోకమతికి శేషాచలరాజ
పతికి సరోమాఖ్యభక్తసంతతికిఁ
గనకచేలునకు శృంగారలోలునకు
వినమితేశునకు శ్రీవేంకటేశునకు
నంకితంబుగను గావ్యంబుఁ గావింతు
నింకఁ దత్ప్రారంభ మెయ్యది యనిన
మోదించి నారదముని చెప్పినట్టి
యాదవశైలమాహాత్మ్యంబునందు
గారవంబునఁ "గలౌఖలుభవిష్యంతి
నారాయణ పరాయణా" యని పలుకు
కలిహరం బైనభాగవతంబునందుఁ
గలిగి పూర్వాచార్యకథిత మై వెలసి
మఱియును వృద్ధపాద్మంబునఁ బద్మ
తెఱఁ గొప్ప సూత్రివతికిఁ జెప్పినదియుఁ
గావునఁ దత్కథాక్రమ మొప్ప నేను
గావింతుఁ గృతి దాని క్రమ మెట్టి దనిన

→ కథారంభము. ←

వలనొప్పఁ జిదచిదీశ్వరయుక్త మగుచు
నలచతుర్దశభువనాత్మకం బైన
కమలజాండంబును గడచి యామీఁదఁ
గమలతేజోవాయుగగనభూతాది
తతమహదవ్యక్తతత్త్వరూపముల
నతిశయం బొందుసప్తావరణముల
డాసిన ప్రకృతిమండలమున కవల
భాసిల్లుచుం బరాత్పరవాస మగుచుఁ
గుటిలతార్కికఘూకకుల*కర్కనేత్ర
పటలంబునకుఁ జండభానుమండలము
చతురాననేశవాసవముఖ్యులకును
మతి నెన్నఁగా నవాఙ్మనసగోచరము
ననయంబు హృతపునరావృత్తిపదము
వినతాదితేయంబు వేదవేద్యంబు
నంబుజోదరముకుందాహ్వయాకార
ణంబు విద్యానిధానంబు సేవ్యంబు
నగుచుఁ బరవ్యోమ మని సంతతంబు
నిగమముల్ పొగడ నెన్నిక కెక్కి తనరి

* తర్క

యానందపాదత్రయాన్వితం బగుచు
నానందకాయుధు నావాస మగుచు
లుంఠితసంసారలోలశోకంబు
కుంఠితాఘంబు వైకుంఠంబు నాఁగఁ
గర మొప్పుభువన మాగమసన్నుతంబు
నిరతిశయానందనిలయ మైయుండు
నరము నరణ్యంబు ననుపేరి యమృత
శరధు లింపొందు నచ్చటఁ గవగూడి
యతుల మై దివ్య మై యటఁ గర్మయుగళ
యుతుల కయోధ్య నా నొప్పు నయోధ్య
యనుపేరు గలిగి శ్రీహరిరాజధాని
ఘనతరస్ఫూర్తిఁ బ్రకాశించు మఱియు
వరమణిమయమహావరణసహస్ర
పరివృతం బగుచు నపార మైయుండు
కడు నశ్వరంపులోకంబుల రోయు
వడువునఁ బవమానవలితాంచలముల
దీపించు వైజయంతీవితానంబు
లాపురంబున గోపురాగ్రంబులందు
నవరత్నమయసౌధనవ్యతేజంబు
లవిరళరేఖ లై యందంద పొదువ

నరయంగ నింద్రలోకాతీత మయ్యు
హరిధనుశ్శ్రీ నొప్పు నమ్మహాపురము
లలితేంద్రనీలజాలకదీప్తిజాల
ములు నభోగతి నొక్కమొత్తమై నిగుడఁ
గాళింది యాకాశగామిని యైన
పోలిక నొప్పు నప్పురవరంబునను
రాజితగృహపద్మరాగరాగముల
రాజిల్లు వరహీరరథ్యాచయంబు
ఘనశేమభోగసంఘంబుల నెప్పు
డనుకరింపుచు నుండు నతివైభవముల
సతతంబు నింద్రప్రజాపతు లనఁగ
నతులతేజోమూర్తు లగు నిత్యవరులు
నాపురీవరగోపురాగ్రభాగముల
నేపారఁగా వసియించియుండుదురు
కులిశధారకు వడంకుచు లావు వెడలి
పలుకంటకములఁ జొప్పడువారిఁ గూడి
భూలోకమున నుండు భూధరతతులఁ
గేలి సేయుచు నుండుఁ గేళిశైలములు
తపనదోషాకరదర్శనం బాత్మ
నెపుడుఁ గోరుచు నొక్కయెడలను గుందు

ప్రాకృతపద్మకైరవసమూహంబు
లేకాలమును దమ కెనయే యటంచు
నగుచు సదా ప్రసన్నత మించి మించు
లగునట్టి పద్మకల్హారంబు లెసఁగు
నాసారపుష్పనీరాపూర్ణదివ్య
కాసారశతములఁ గలిగి పెంపొందు
నచ్చట విలసిల్లు నారామతతులు
నిచ్చలు సౌరభానీకము ల్గలిగి
తరులతారూపముల్ దాల్చిననిత్యు
లరుదార ముక్తులై యరుదెంచువారి
నెలకొన్న తమవైన నీడలచేత
ఫలములచేతఁ బుష్పంబులచేత
నుపచరింపుచు నుండు నుచితవైఖరుల
నెపుడు నత్తరువుల నెక్కి చూపట్టు
శుకపికాదులు శౌరిసుండు ప్రాప్యుండు
ప్రకటంబుగా నని పల్కుచు నుండు
నందులోఁ గొన్ని యుద్యానశైలాదు
లిందిరాసతి నటియించులీలలకె
ప్రీతి లేక *యెప్పుడుఁ బాల్పడియుండుఁ
బతి†లీలకే పాలుపడియుండుఁ గొన్ని

*యెపుడుఁ బాల్పడియుండు లోక †లీలలకె

యరయంగ మఱికొన్ని యాసతీపతుల
పరమలీలలకుఁ బాల్పడియుండు నెపుడు
దివ్యసౌందర్యులు దివ్యవిగ్రహులు
నవ్యయు లగుపౌరు లచట నుండుదురు
అలదివ్యనగరమార్గాంతరసీమ
నలఘువైభవముల కాలయం బగుచు
నయ్యబ్జనాభుని యనుకంప కెపుడు
నెయ్యమై సౌరభానీకంబుతోడ
లీయమై పద్మమేలిమిచూపు వోలెఁ
దీయమై యైరమ్మదీయమో నాఁగఁ
దళుకొత్తు సరసి సంతతవికాసములఁ
జెలువొందు కనకరాజీవబృందములఁ
దులగించు నపరంజితొగలమానికపుఁ
గలువలతేనియల్ గఱచి సొంపెక్కి
షట్పదంబులు వింతసరణు లేర్పడఁగ
షట్పదఝంకృతుల్ సలుప నెంతయును
వలనొప్పు నలసరోవరముచెంగటను
గొలఁది మీఱిన బిల్వకుంభినీజంబు
అవిరళశాఖాత్రయంబుతో సోమ
సవనంబు నా హేమచలదళం బమరు

*నాతరుచ్ఛాయఁ దా ననువొంద నిలిచి
యే తెంచుముక్తుల కెదు రేగి వారిఁ
గొమరార భూషించుకొఱకు భూషాంజ
నములు †జలములుఁ జూర్ణములు మాలికలు
వేర్వేఱఁ బూని సవిస్మయాకృతులఁ
బర్విన యచ్చరపడఁతు లేనూఱు
లనిశంబు నచటికి నరుదెంచుముక్తు
లను కైరవముల నపాంగచంద్రికలఁ
జెలువార వికసింపఁ జేయుచు నచట
మెలఁగుచుండుదురు నమేలంబుతోడఁ
జల్ల నై తద్దివ్యజనపదంబులకు
‡నెల్ల యై యమృతవాహిని యై చెలంగి
యావరపురిచెంత నమితసంసార
దావతప్తాత్ముల తాపంబు దీర్చి
పుడుడింపఁగా ద్రవీతభూత యైనట్టి
కరిరాజవరదుని కరుణయ పోలె
భాసిల్లి విరజ నాఁ బరుపడి ప్రకృతి
వాసనాపాంసువుల్ వడి నడంచుచును
నమల మై యెపుడు ముక్తాశ్రిత యగుచు
నమిత మై పరమహంసావృత యగుచు

*నాతరువులనీడ †జెలములు రాజేలములు ‡నెల్లనై

నరయ సంజీవని యై దివ్య మగుచు
మురసూదనుని దయామూర్తియుం బోలె
సరసిజాక్షియుఁ గూర్మచరణవర్ణితయు
గురుతరకోకవక్షోజభాసితయు
బిసరుహజాలశోభితయు నై ముక్తి
బిసరుహవాసిని పెంపు చూపుచును
దనలోనఁ గ్రుంకుమాత్రనె చేతనులకుఁ
దనుదేహముల డించి తఱగనిసిరుల
సరవిఁ బాంచోపనిషన్మయాకృతులఁ
గర మర్థి నొసఁగు నక్కజము రెట్టింప
నాయేటఁ గ్రుంకినయట్టిశరీరి
యాయతరాహుఘోరాస్యగహ్వరము
వెలువడి చనుదెంచువిధుమండలంబు
కలిమి సంసారపంకముతోడఁ బాసి
లీల నాచక్కి నిల్చిన యమానవుని
కేలికెందమ్మి సోఁకినయంతలోనె
కర మర్థి దివ్యమంగళవిగ్రహములు
ధరియించు నెట్టి†చిత్రమొ కాని మఱియు
వనమాలికాశ్రీనివాసితం బగుచు
వనమాలికాధరువక్షంబ పోలె

†విచిత్రమో మఱియు

లాలితదశరథోల్లాసితం బగుచుఁ
బోలింప సాకేతపురమునుం బోలె
ఘనశంఖచక్రప్రకాశితం బగుచు
ననుపమం బగుకలశాబ్ధియుం బోలె
సంతతమానవసంయుతం బగుచు
వింతగు సురరాజువీడునుం బోలె
రాజిల్లు నన్నగరంబు నెన్నడుమ
రాజార్కకోటుల రమణ నవ్వుచును
వైకుంఠ మనుపేర వర్ణన కెక్కి
వైకుంఠనాథుని వాస మింపొందు
నామహానగరమధ్యమున మాణిక్య
హేమతోరణముఖానేకవస్తువులఁ
ద[illegible] యానందసుధాలిప్త మగుచు
నినసహస్రంబుల కెన యైనకాంతి
నగణితమణిమయం బై వేదవిదిత
మగు సహస్రస్తంభ మనుమంటపమున
నిగనిగం దళుకొత్తు నెలకట్టుక్రింద
జిగివిభూతిద్వయచిత్రితం బగుచు
దివ్యపుష్పముల నాస్తీర్ణ మై వివిధ
దివ్యవాసనలును దివ్యరత్నములు

ధర్మాదిసూరిపాదములునుం గలిగి
ధర్మకాంతులఁ గనుపట్టుచేలముల
నలువొందు సింహాసనమున సహస్ర
దళపద్మ మొప్పఁ దత్కర్ణికనడుమఁ
గృతశబ్దతంత్రధురీణుఁ డై చంద్ర
శతములఁ గేలించుచాయఁ గై సేసి
పొడ తెంచు రవిసరి బోలు కెంజాయ
లడరెడు పడగలయందలి మణుల
బలు వైన తేజంబుపరపుగా మిగులఁ
బొలుపాఱు శేషునిభోగంబునందు
భానుకోటుల మించుప్రభ గల్గి నిర్భ
రానందుఁడును నిత్యుఁ డఖిలశేషియును
గురుతరుండును నిరంకుశమహోదయుఁడు
పరమేశ్వరుఁడు నైన పద్మావిభుండు
నెమ్మితో శ్రీభూమినీళలం గూడి
నెమ్మోముచక్కి వెన్నెలనవ్వు చిలుక
*నెఱసంజ గనుపించు నెఱ్ఱదామరల
యొఱపు నెల్లిదమాడుచున్న పాదములు
కన్నికాళియలసంపద ముట్టుకోలు
గొన్న నిగ్గులసోనఁ గురియు లేఁదొడలు

*నెరసంజ గనువిచ్చు

శృంగారజలధి రాజిల్లు మైనాక
శృంగంబు లనఁగ మించినజానుయుగము
యౌవనారామంపుటనఁటులో యనఁగ
ఠేవసోయగము వాటిల్లు నూరువులు
మొలనూళ్ళమానికములరంగు లెనయు
కలధౌతచేలసంగతకటిస్థలము
నలువ నాఁ జని పదునాల్గులోకములఁ
గలిగించుపాపనిం గన్నపొక్కిలియుఁ
గడుపులోపలి త్రిజగములకు నెల్ల
నడర నేర్పఱచెనో యన నొప్పువళులు
జలరాశికన్యకాసౌధాగ్రరత్న
కలశమో యనఁగ నగ్గలపునిగ్గులును
నలవడి సకలజీవాత్మకం బగుచుఁ
దులగింపుచున్న కౌస్తుభదివ్యమణియు
నలరఁ బ్రధానతత్త్వాత్మకం బనఁగఁ
జెలఁగు శ్రీవత్సంబుచే నొప్పునురము
సతతంబుఁ దనయుగస్థలిఁ బాయకుండు
నతివ లీలాడోల యన *నొప్పు మిగిలి
పొగడొందుచును మహాభూతస్వరూప
యగువైజయంతిఁ బాయనిభుజాంతరము

*సొంపు

ఘనతరలావణ్యకలశాంబురాశిఁ
గనుపట్టు నవతరంగము లన నొప్పు
శారద నారదచ్ఛాయలఁ దెగడు
తారహారంబులఁ దనరుపేరురము
తొలఁగక వేగ నార్తులయార్తిఁ దీర్ప
వలసినయెడల నవ్వలియాయుధములు
కేలిమై నంది †సోఁకించుచే మిగుల
నాలస్య మనియెన్ని యనిశ మేమఱక-
తగ నహంకృతి కధిదైవమై చంద్రు
పగిదిఁ జూపట్టెడిపాంచజన్యంబు
రూపింపఁగా మనోరూపమై యశముఁ
బ్రాపించు నలసుదర్శనము నింపెసఁగ
బలసి కీర్తిప్రతాపము లిరుమేలఁ
జెలఁగించుకరణిఁ దాల్చినబాహుయుగము
పాఁపకంకటి నూఁదిపట్టి చూపట్టు
డాపలికేలు బిటారంబు నెఱప
జానువుపైఁ బాఱఁజాఁచినకేలు
మానితకేయూరమాణిక్యరుచిర
కటకము ల్మెఱయ నెక్కడ లేనివింత
నటనలు నెదచల్లు నాల్గుమూఁపులును

†పొఁకించుచే

మంచికస్తూరి యుమ్మలి దొప్పఁదోఁగి
యంచితం బైన కంఠాంబుజాతంబు
చెలువంపుసిరి కొల్వు సేయుచునుండు
నలరుసామ్రాజ్యసింహాసనం బనఁగ
నవ్యాజకోమలహాసంబు మోవి
నవ్య మై పరఁగ నెంతయు నొప్పుమోము
మొనసిన నయనసముద్రమర్యాద
కొనర సేతువు నాఁగ నొప్పునాసికయు
మలఁగుమీనులతోడ మలయుచు మిగుల
ధళ ధళ మనువెలిదమ్మికన్నులును
బొలుపారు విరళకపోలపాలికలఁ
గులుకు నిగ్గుల నక్రకుండలంబులును
లాలితశార్ఙ్గవిలాసభావములఁ
తోలి మార్పడియున్న భ్రూలతాయుగము
నాసతశశిరేఖ హసియించునొసలు
నానీలకుటిలదీర్ఘాలకంబులును
జగ†దధిరాజ్యసూచకము నై ‡తపను
ధగధగల్ దెగడు రత్నపుఁగిరీటంబు
నెఱసంజనీరెండ నెనసినమొగులు
తెఱఁగున దీపించు దివ్యతేజంబుఁ

†దభి ‡తమప

గలిగి సహస్రారకమలపూర్వాది
దళవీథులందుఁ జిత్తరముగా నిలిచి
కమలానిభాకృతుల్ గలిగి యెంతయును
విమలలోచన లైన విమలాదిసతులు
చామరహస్త లై సరవి సేవింప
నామహాకమలమధ్యము పూర్వదిశను
గలిగి బాగుల ననుగ్రహ యనుపేరి
చెలువ బంగారుకుంచియ నైచుచుండఁ
దనకుఁ బీఠము చేల తల్పంబు దీప
ము ను ఛత్రపాదుకల్ మొదలుగాఁ గలవి
తా న యై దివ్యసౌందర్యవేషంబు
పూని యనంతుఁ డాపాంత సేవింపఁ
బడగయు మిత్రుండు బంటు వీవనయు
వడతెంచు సరద మున్నతవితానంబు
మొదలైనపరికరములు తానె యగుచు
నెదుటఁ బక్షీంద్రుఁ డొక్కెడఁ గొల్వు సేయ
వరుస విద్యాధిదేవత యైనవేత్రి
మరుదారఁ బూని సేనాధినాయకుఁడు
వరగుణోజ్జ్వలుఁడు విష్వక్సేనుఁ డెలమిఁ
బరిచరత్వముఁ దాల్చి భజియింపుచుండ

రమణఁ దత్పురనగరద్వారగోపు
రములు సాలములు నారసి కాచుచున్న
యములు లైనట్టి చండాదినిత్యులును
గుముదాదినిత్యులుఁ గుంజరాస్యాది
ఘనులుఁ జెంతల నూడిగంబులు సేయఁ
బనిపూని దానవప్రాణపారణల
నలవడి దివ్యాంగు లగుచుఁ బార్శ్వములఁ
దళుకొత్తు పంచాయుధంబు లుప్పొంగి
జయజయశబ్దముల్ సవరించుకొనుచు
నయమారఁ జెంత సన్నుతులు గావింప
నత్యంతసంతోషితాత్ము లై మఱియు
నిత్యులు ముక్తులు నిగమసంతతులు
నెలమిఁ జంకలఁ జేతు లిడి కొల్చుచుండ
నలఘువైభవముల నాపరాత్పరుఁడు
మూడుకాలంబులు మునుముట్ట నెఱిఁగి
మూఁ డగు నక్షరములయర్థ మగుచు
మూడుధామంబుల మొనసి నిల్చుచును
మూడుగుణంబుల మును మిడి దాఁటి
మూడువర్గంబుల ముదమార నొసఁగి
మూడుతాపంబుల ముఱియఁ గొట్టుచును

మూడులోకముల కిమ్ముల నేలి కగుచు
మూడుమూర్తులకును మొదలివాఁ డగుచుఁ
గరుణాకటాక్షవీక్షణసుధాధార
శరణాగతులమొద చల్లఁజేయుచును
నమితకల్యాణగుణాభిరాముండు
సమఘనరహితుండు సర్వేశ్వరుండు
నిర్వికారుండును నిగమవేద్యుండు
సర్వజ్ఞుఁ డనఘుండు సర్వశేషియును
నైన ప్రాణేశ్వరు *నక్కునం గదిసి
యానసం బెత్తి నెయ్యము తియ్య మొదవ
రాకేందుముఖి యకారణదయామూర్తి
నాకేశనుత జగన్నాథునిదేవి
జగదేకజనయిత్రి సర్వశేషిణియు
నగు నిందిరాదేవి యప్పు డి ట్లనియె
సరసిజోదర సర్వజనక యోగీంద్ర
కరుణామయాత్మ యోగమువేద్య నీవ
తెలియంగ సృష్టియు స్థితియు నంత్యమునుఁ
గలిగించి పిమ్మటఁ గలిగింప నొంప
నరయ నీసేవకు లగుపద్మసూతి
హరుల కిద్దఱకును నధికార మొసఁగి

*వనుఁగువం

వగపెల్లఁ దీఱ దేవర సంతతంబు
జగములఁ బోషింపఁజాలి వెండియును
సదయుండ వై సర్వజనుల నీడేర
మొదలికర్మబ్రహ్మముల స్వరూపముల
విదితంబు గావించు వేదజాలములు
తదుపబృంహితము లై తనరు శాస్త్రములఁ
గలిగించి దేవరఁ గాంచుమార్గంబుఁ
దెలిపి చూపిన నట్టి తెరువునఁ జనక
ప్రకృతివాసన డీలుపడుచు నజ్ఞాన
శోకరవారిధుల మునింగి తేలుచును
దనయాజ్ఞ మీఱిన దాసులమీఁదఁ
గనలి భూపతి దండు గదలినపగిదిఁ
దమకించి నీయాజ్ఞ దాఁటి నిచ్చలును
దమయిచ్ఛఁ దిరుగు నాత్మల విలోకించి
పనిబూని వీరి నేర్పడఁ బట్టి తెత్తు
నని రామకృష్ణముఖ్యావతారముల
నవతరించియుఁ గొన్నియాత్మలఁ గరుణ
నవనంబు సేసి యిట్లరుగుదెంచితివి
నిఖిలజీవుల నెన్న నీశేషభూతు
లఖిలజీవులకు. నీ వయ్య వట్లయ్యుఁ

గొందఱ విగతదుఃఖులఁ జేసి మఱియుఁ
గొందఱ విహితదుఃఖులఁ జేయఁ దగునె
జాడతో దేవర సకలజీవాళి
నీడేర్చువిధము నా కెఱిఁగింపుమయ్య
యన విని లేఁతన వ్వాననాబ్జమున
ననలొత్తఁ దనప్రాణనాయికఁ జూచి
యల్లనఁ దనకేల నాపద్మహస్త
పల్లవం బానఁగూర్చి బళి బళీ యనుచుఁ
దలిరుఁబోఁడిరో నీవు తలఁచినగతినె
తలఁపులో నేనును దలఁచుచున్నాఁడ
ననయంబు నీవు న న్నడిగినందులకు
వినుము చెప్పెద నది వివరంబు గాఁగ
సిరి పద్మ! యే నేమి సేయుదు మున్ను
ధరలోన నానావతారముల్ దాల్చి
యున్నట్టి న న్నొకానొకఁ డాత్మలోన
నెన్ని బ్రహ్మంబుఁ గా నెఱిఁగి భజించుఁ
గొందఱు శత్రుగాఁ గోరియుండుదురు
కొందఱు మిత్రుగాఁ గోరియుండుదురు
కొందఱు రాజుగాఁ గోరియుండుదురు
కొందఱు బాలుగాఁ గోరియుండుదురు

అందఱు నాచంద మరయరు వారి
నిందఱ నేరీతి నీడేర్తు నింకఁ
దనుఁగొల్వు మని యాత్మఁ దలఁచి యాత్మలకుఁ
దనువు లింద్రియములుఁ దాన యిచ్చితిని
ఇచ్చిన నవి దాల్చి హీనభావముల
నిచ్చలో నామూర్తి నెఱుఁగంగలేక
యెనయ నిధ్మములఁ దే నిచ్చనక ర్తిఁ
గొని యాలతోఁకలు గోసినరీతిఁ
దనుఁ గొల్వనిచ్చిన తనువులు దాల్చి
యనయంబు పరవిషయాసక్తు లగుచు
*నాసురప్రకృతు లై యనిశ మనాది
వాసనామూఢు లై వంతలఁ జిక్కి
గొనకొన్న రాట్నపుగుండ్రిలకరణిఁ
బనిబూని ఘనకర్మపరతంత్రు లగుచు
నరకంబులందు జన్మంబులయందుఁ
దిరుగుచు నిట్లు వర్తిలెడుజీవులకు
నెలనాఁగ! యే నెట్టు లీడేర్తు నైనఁ
గలదు నుపాయ మొక్కటి విను మింకఁ
దలపోసి వారి కంతర్యామి నగుచుఁ
దెలిసి శ్రీరంగాదిదివ్యదేశముల

*నసురప్రకృతులయి

నర్చావతారంబు లంగీకరించి
యర్చనాసుముఖుండ నగుచు నుండెదను
జేనంటి యింటఁ బెంచినయిఱ్ఱిఁ జూపి
కానలో నిఱ్ఱులం గైకొన్నకరణి
నరయ సజాతీయు లగువారిచేతఁ
జిరజీవతతుల వశీకరించెదను
గావున ధరలోనఁ గమలాయతాక్షి !
నీవు విశ్వంభర నీళావధూటి
ధర చక్రశార్ఙ్గనందక గదా నాగ
వర వైనతేయవిష్వక్సేనముఖులు
శ్రీవత్సకౌస్తుభాంచితనిత్యపరులుఁ
గోవిదు లగుచండకుముదాదిఘనులుఁ
దక్కనిత్యులును భూస్థలిఁ బ్రవేశించి
పెక్కువర్ణంబులఁ బెంపొందఁ బొసమి
పెక్కుదేశముల సంప్రీతి వర్తిలుచుఁ
బెక్కుభాషలు నేర్చి పెక్కుకబ్బములు
సర్వాధికారముల్ సకలవేదాంత
నిర్వాహకంబులు నిగమరూపములు
నతులసద్గుణవర్ణనాలంకృతములు
నతులముల్ ద్రవిడభాషానురూపములు

గేయముల్ నిత్యసంకీర్తనాత్మకము
లాయతరసపోషణానుభావ్యములు
నగుచు నొప్పఁగఁ జేసి యలవానిచేత
జగతిపై దుష్టదర్శనపరాయణుల
ననయంబు బాహ్యాంధ్వాంతతమిస్ర
మునఁ జెంది మోహితాత్ములు నైనవారి
నరయంగ సంసార మనుకాననలోనఁ
దిరిగెడు కరులపొందిక నున్నవారిఁ
గట్టుకంబంబులఁ గడియంగఁ జేర్చి
కట్టు నేనుంగులకరణి వీరలును
బదరక భక్తిప్రపత్తిమార్గములఁ
బదవుల నొందించి భవము లడంచి
పరమార్థ మగుపరాత్పరుఁ డని నన్ను
నరయంగఁ జేయుఁడా యని నియోగింప
వనజాతవాసిని వనజాక్షుఁ జూచి
యనియె దేవర మమ్ము నలధరాస్థలిని
బొడమి ద్రావిడవాక్యములఁ బ్రబంధంబు
లొడఁగూర్పు మనుటకు నుచిత మింకెద్ది
నావుఁ డానందించి నారాయణుండు
శ్రీవనజాక్షి నీక్షించి యిట్లనియెఁ

గలువసంతతులరాకాసి నాఁ గాశిఁ
గలుగంగఁ జేసిన గంగచెంగటను
హరపార్వతీవివాహముఁ జూడఁ గోరి
సురలు మునీంద్రు లచ్చోటి కేతేర
నాభారమున నుత్తరాశావకాశ
భూభాగ మెడల నొప్పున గ్రుంగ నపుడు
బొమ్మరపోయి వేల్పులమూఁక వేల్పుఁ
గమ్మరిఁ బిలిచి యక్కజము చూచితివె ?
యురుతరం బగు దీనియొరఁగు దిద్దంగ
నెరవు గల్గిన మాకు వినిపింపు మనినఁ
జెప్పిన నామాటఁ జేసెద రేనిఁ
జెప్పెద నని సురశ్రేణి కిట్లనియె
నమితతపోధనుం డగుకుంభతనయుఁ
గ్రిమ మొప్ప వలదిక్కుకడకుఁ బంచినను
సమరీతి నొప్పు రసాచక్రి మనినఁ
దమకించి యాకుంభతనుజన్ముఁ డలిగి
నులివెచ్చనూర్పు కన్నుల కెంపు నెఱయఁ
దలఁపున నెలకొన్న తాల్మి వోవిడిచి
కనలుచు నావిశ్వకర్మ నీక్షించి
యనియె నీవకోక్తు లాడ నేమిటికిఁ

బనిఁ బూని పార్వతీపరిణయోత్సవముఁ
గనఁ గోరి యంతరంగమున నెంతయును
లలిమీఱఁ బెక్కుగాలములనుండియును
గలుషాత్మ ! యిచ్చటఁ గాచియుండంగఁ
జెనఁటి వై విఘ్నంబు చేసితో లేదో?
యని కనలుచుఁ దావకాన్వయులకును
బని యధికంబు నల్పము కూలి యగుచుఁ
జనుఁగాక యని ఘనశాపంబు నిచ్చె
నిచ్చిన ననయంబు నిచ్చలోఁ బొగిలి
క్రిచ్ఛల నావిశ్వకర్మ యి ట్లనియెఁ
గటకటా ! సకలోపకారంబు గాఁగ
నిటఁ బిల్చి నను సురలెల్లఁ బ్రార్థించి
యడిగినంటుల కుపాయంబుఁ జెప్పుటకు
నుడికి నీ వీగతి నుచితంబుఁ దప్పి
శపియింపఁ దగునె యోచపలాత్మ! యనుచుఁ
గుపితుఁ డై యమ్మౌని కోపించి పలికె
నీవు తాల్చినయట్టి నిగమసంతతులు
ద్రావిడరూపముల్ తాల్చుఁగా కనుచు
శపియింప నిరువురజగడంబుఁ జూచి
యపుడు వారలకోప మమరులు మాన్చి

పనిబూని కుంభసంభవుఁ బెక్కుగతుల
వినుతించి దక్షిణోర్వికిఁ బాపుటయును
జని ఖిన్నుఁ డై కలశజమౌనితిలకుఁ
డనుపమం బగుమలయాద్రిమీఁదటను
హీనువారి మునిఁగి వెయ్యన్నాళుదివ్య
సమములు ననుఁ గూర్చి సవరించెఁ దపము
నత్యంతసంతోష మడర నే నపుడు
ప్రత్యక్షమై వేఁడు ఫల మిత్తు ననిన
వినతుఁ డై మునియు వేవేలచందముల
వినుతించి తనపూర్వవృత్తంబుఁ దెలిపి
యావిశ్వకర్మశాపాయత్త మైన
ద్రావిడత్వము వచ్చెఁ దనవేదములకు
నేమి సేయుదు నింక నిందిరానాథ !
యీమనోవిగ్రహం బెట్లు మాన్పెదవో ?
యనినం బ్రసన్నుండ నై ద్రావిడత్వ
మొనరిన శ్రుతులె సర్వోన్నతత్వంబుఁ
గలిగి మదీయభక్తశ్రేణిచేత
వెలయునట్లుగఁ జేసి వివరింతు నేను
నని వరం బిచ్చితి నదికారణమున
మును మిమ్ము ద్రావిడముఖ్యదేశముల

నవతరింపుఁడ యంటి నారీతి మూఁడు
నవతరింపుఁడు వేగ నాదేశములను
అని వారి నియమించి యారమానాథుఁ
డనుపమం బైన శేషాచలంబునను
శ్రీరంగముఖ్యవిశేషదేశముల
ధారుణి నర్చావతారరూపముల
ధరియించి భక్తసంతతులఁ బ్రోచుచును
బరిపూర్ణవిభవసంభరితుఁ డై యుండెఁ
గాంచనరత్నప్రకాశితజాల
కాంచితం బగు తనయందంబుఁ గాంచి
యనిమిషల్ ముక్తిశ్రీయజనేత్రి కాంచి
యన నొప్పుచును గాంచి యనుపేరఁ బరఁగి
గరిమ నే డగుముక్తికరము లైనట్టి
పురములలో నెల్లఁ బొగడొంది యపుడు
వనజకల్హారజీవనవతి కడలి
వనబోఁడు లెంతె మన్నన సేయునవతి
విమలాంబుపూరసంవిజితభోగవతి
కమనీయసురభిసంఘాతభోగవతి
యమలకారండవహంసపూగవతి
సుమితపున్నాగఖర్జూరపూగవతి

వరుణమందిరరాగవతి పక్షిరాజ
వరవేగవతి వేగవతి యనునేఱు
చుట్టును విలసిల్లుచుం దనుఁదాని
పెట్టనికోట యై పెంపొందుచుండ
నుత్తరోత్తరవృద్ధి నొదవించు బ్రహ్మ
యుత్తరవేది నా నొప్పు నప్పురిని
యురుతరవరదోత్సవోద్యన్మృదంగ
బిరుదగంభీరదభేరీరవంబు
విని యకాలమునందు వేడ్క నెమళ్ళు
ఘననాద మనుచుఁ గేకాధ్వనుల్ సేయు
నమిత మై యగ్రహారాధ్వరధూమ
మమలాంబరంబున నమరి చూపట్టఁ
గాదంబినీపంక్తిగాఁ దలపోసి
నాదించి వెండియు నర్తింపుచుండు
బయలేఱు నెల శిరోభాగదేశముల
నయవార భోగిసంతతిమండనమ్ము
లగుచున్నసౌధంబు లలయూమ్రినాథుఁ
డగు నాగకంకణు హసియింపుచుండుఁ
గాముబాణము లనంగా వేఱ కలవె
కామించి వీరల కన్ను లే కాక

కనకసూనము లనంగా వేఱె కలవె
ననుపారు వీరలనాసలే కాక
ఘనమైనవిరు లనంగా వేఱె కలవె
కొనలు మించిన వీరిగుబ్బలే కాక
కమ్మదామర లనంగా వేఱె కలవె
ముమ్మాటికిని వీరిమోములే కాక
కనకపత్రిక లనంగా వేఱె కలవె
చెనకమించిన వీరిచెక్కులే కాక
కంబుపోతము లనంగా వేఱె కలవె
కంబుకంఠుల మించుగళములే కాక
గగనఖండము లనంగా వేఱె కలవె
నగవుమోముల వీరినడుములే కాక
కదళికాతరు లనంగా వేఱె కలవె
యెదుటుమీఱిన వీరియూరులే కాక
కడఁగుతాఁబే ళ్ళనంగా వేఱె కలవె
కడు మించు వీరిమీగాళ్లులే కాక
అనిమిషాదులు గొనియాడంగఁ జక్కఁ
దనమెల్ల జగములోఁ దమసొమ్మె యనఁగఁ
బసిఁడిసలాకలో భావజువింటి
కుసుమాస్త్రములో యనఁ గొమరు దీపించి

పరమలావణ్యసంపదచేత జనుల
నరు దందఁ జేయు తోయజనిభాననలు
నిఖిలశాస్త్రాగమనిధు లైనబుధులు
నఖిలేశచరణసంయతు లైనయతులు
హరికోటిసమతేజు లైనరాజులును
హరహితునకు ఘను లగువైశ్యజనులు
హరిభక్తిమతిభద్రు లైనశూద్రులును
హరినీలమణిచారు లైనతేరులును
ఘనబలవిజితదిక్కరు లైనకరులు
ననుపమజవజితహరు లైనహరులుఁ
గవులును రసికపుంగవులునుం గలిగి
యవిరళశ్రీలచే నను వొంది యుండు
నరయ నన్నగరిమధ్యమున ననంత
సరసిచెంగట వా స్త్రిశైలాంతరమున
బంగారుబోఁడుల పాలిండ్లఁ బోలు
బంగారుకుండలపస మించి మింటి
కాఁపురంబులవారు కని సన్నుతించు
గోపురంబులు వజ్రకురువింద నీల
లలితంబు లైనజాలములజాలములు
మలయజవిద్రుమమణిమంటపముల

ధళధళం బొలుచుకుందనపుఫాళిళ్ళ
చలప నిచ్చలపుఁబచ్చలతోరణముల
సురనీలవిరచితసోపానతతుల
గురుచంద్రికాంతపుఁగోణిగెచూరులను
జలువనెత్తావులు సారెకు మలయ
మలయమారుతముల మలయుమాళిగలఁ
గళుకుకంబముల బంగారుబోదియలఁ
జిలుకలచాలు దీర్చినవలీకముల
నింపొంది మఱియు ననేకచిత్రములఁ
బెంపొంది లోచనప్రీతి రెట్టింప
నంచితం బగు సదనాంతరసీమ
మించిన శేషవల్మీకంబు †చెంత
మదిరి పసిండిచే నొనరించినట్టి
*మదిరె చేతులవయ్యి మాళిగెమీఁద
నోట నొకొక్కమాఱు నోడివినం బుణ్య
కోటి నిచ్చుచుఁ బుణ్యకోటి నా వెలయు
బంగారుమేడలోపలభూమిఁ గల్గు
సింగార మొకకుప్ప చేసినరీతిఁ
జెందమ్మిరేకులఁ జెనకుపాదములఁ
జెందిన పసిఁడి గజ్జియలు నందియలు

---

†చేర్ప *మదిని చేతులవయ్య

చుట్టిన కెలఁకులఁ జంగులువాఱఁ
గట్టిన హేమాంశుకంబు చూపట్ట
నురుతరంబుగ గద యూనుహస్తంబు
వరుస భక్తులఁ బ్రోచు వరదహస్తంబు
పాటి మీఱినయట్టి పద్మభవాండ
కోటికోటుల నించుకొన్నబొజ్జకును
వదలకుండఁగఁ గట్టువైచినరీతి
నుదరబంధం బెంతయును నొప్పుచుండ
జడియని బాహుపాశములచేఁ గట్టు
వడిన సోమార్కబింబములచందమున
నలరక్కసులమిత్తి యగుచుట్టుఁ గత్తి
వలమురియును నెంతె వలనొప్పుచుండ
విన్నుపైఁ గ్రొమ్మించువెన్నెలసోగ
యున్నకైవడి సిరి యురమునఁ జెలఁగ
నలరమాదేవి సౌధాగ్రంబు రత్న
కలశంబుకైవడి కౌస్తుభం బలరఁ
బంటవలంతి గుబ్బల మీఁద నొత్త
నంటిన మకరరేఖాంకంబు లనఁగఁ
గులుకుముద్దులనక్రికుండలాకృతులు
తళుకొత్తు చెక్కుటద్దముల మైనిండి

భాసిల్లఁగా నపాపరిమళోల్లాస
వాసితాధరపల్లవమున లేనగవు
నిగుడంగ సంపంగి నెఱీచూపునాస
తెగ గల తెలిదమ్మిఁ దెగడుకన్నులును
గోపు వంచినవింటికోమ రైనబొమలు
నాపూర్ణసోముని హసియించుమోము
నిటలభాగంబున నెలవంక లైన
కుటిలకుంతలములు కొమరు దీపింప
నిఖిలయౌవనపద్మినికి గుడి కట్టి
శిఖర మెత్తినయట్లు జీవరత్నముల
రీతిఁ జూపట్టుకిరీటంబుఁ గలిగి
పాతకాభీలజంబాలసూర్యుండు
దేవరాయఁడు రమాదేవితో భక్త
సేవితుం డై తలఁచినవారి కెల్ల
వరము లిచ్చుచు దేవవరమునీశ్వరులు
వరదరా జనుచు భావన సేయ నజుని
హోమగుండంబులో నుదయించి యిష్ట
కామంబు లిచ్చు నెక్కాలంబునందు
రమణ మై యతనియగ్రంబున హేమ
కమలాకరం బొందు గల దందులోన

నసమానపాంచజన్యాంశంబు వచ్చి
పసిఁడినెత్తమ్మిగర్భముఁ బ్రవేశింప
భాసిల్లఁ నానాఁటఁ బ్రబలి చూపట్టెఁ
గాసారలక్ష్మికి గర్భచిహ్నములు
గాటంపుతమ్మిమొగ్గలచన్ను మొనలఁ
జేటిక ప్పొదవెఁ బూఁదీవె నెమ్మేను
పలుకఁబాఱెను గనుపట్టె నంతటను
వలనొప్ప నల్లగల్వలబంతి యారు
తెలిదమ్మినెమ్మోము తెలతెలఁబాఱె
నోలయుతేనురువుచిట్టుములు బిట్టయ్యెఁ
దరఁగలవళులు మందంబు లై తనరె
సరసమ్ముత్తికలవాసన లెయింపయ్యె
నలఁగి తిన్నటియంచనడలు జాగయ్యె
నలమహాచామీకరాబ్జినియందు
హరినాభి నుదయించు నజునిచందమున
హరితార నాశ్వయుజాఖ్యమాసమునఁ
గాంచనపంకజగర్భంబునందుఁ
బాంచజన్యాంశ ముద్భవ మయ్యె నపుడు
నాయోగి రవి యుదయం బైనకతనఁ
గాయజాజ్ఞానాంధకారంబు లణఁగె

దివినుండి మొఱసెను దేవదుందుభులు
దివిజకామినులు నర్తించి రందంద
సురలు వర్షించిరి సూనవర్షములు
సొరిదిఁ దక్కినయట్టి శుభసూచకములు
శౌరి దేవకియందు జన్మించునప్పు
డారయ నేరీతి నారీతి నుండఁ
గమలాక్షుఁ డపుడు దిగ్గన నేగుదెంచి
కమలవాసిని యైనకమలయుఁ దాను
భ్రమరపంక్తుల సరఫణులతోఁ దూఁగు
రమణీయ మైన సారసపుఁదొట్టెలను
వేదనాదంబుఁ గావించుబాలకుని
మోదంబుతోఁ జూచి మురవైరి గదిసి
చేతఁ గైకొని చెంత సిరిపువ్వుఁబోఁడి
చేతికి నిచ్చె నిచ్చిన లోకమాత
తనయుపైఁ గూర్మి నెంతయుఁ బాలు గుబ్బ
చనుదోయి గురియంగ సందిటం గ్రుచ్చి
నయమార నాలింగనము సేసి శిరముఁ
బ్రియమార మూర్కొని పెరిమెఁ జన్నిచ్చి
యెలమి శౌరియుఁ దాను నెల్లి పోషింప
జలజనివాసిని చనుబాల *పుష్టి

*మష్టి

వనజాస్త్రకోటిలావణ్యంబుతోడఁ
గనుపట్టి యయ్యోగికంఠీరవుండు
సరసిజాలయపదాబ్జములపై శౌరి
చరణాంబుజములపై సాగిలి మ్రొక్కి
నుతియింప నతని సన్నుతులకు మెచ్చి
శతపత్రనేత్రుండు సారసనిలయ
సజ్జీవనత బహుసత్త్వయోగమును
ముజ్జగంబులతాపములఁ దీర్చుగరిమ
యనుపమగాంభీర్య మమృతమూర్తియును
నొనర సరోనామ మొసఁగి యాతనికి
సమితమై దుష్టమైనట్టిసంసార
తమములోపలఁ జిక్కి తముఁ గానలేని
జీవుల నెల్ల రక్షించి వేదంబు
త్రోవకుఁ దెమ్ము నేరుపున నోతనయ!
నీయంద మేమును నిలిచెద మనుచు
నాయోగిహృదయంబునందు వసించి
యుండి రంతట సరోయోగి *డెందమున
నిండారువేడ్కతో నిఖిలదేశములఁ
బరయోగిసామ్రాజ్యవైభవం బెసఁగఁ
జరియించుచుండె నిచ్ఛావిహారముల

*హృదయమున

ఘోరనరకగ్రాహకూర్మాదిలసద
పారపారావారపారంబునందు
నుల్లోకముల సమమును మించు లేని
మల్లాపురం బను మహనీయపురిని
ముక్తిపోషుండు కౌమోదకీదివ్య
శక్తిమయుం డైన సన్మౌనివరుఁడు
మును వచించినమాసమున వసుతార
ననుపమనీలోత్పలాంతంబునందు
జనియించె నిందిరాసహితుఁడై శౌరి
చనుదెంచి కడుసంతసమున నీక్షింప
వనరాశితనయ క్రేవల నున్నతనయుఁ
గొనకొన్న ప్రేమఁ జేకొని యెదం జేర్చి
పతిచేతి వలమురి పా లిడఁబూని
కుతుకంబుతో సత్త్వగుణ మనుపాలు
హరిభక్తి యనుస్నేహ మందంద *కలిపి
పరిపూర్ణమతి యోగిపతి కడుపునకుఁ
బోసి పోషించె నొప్పుగ దానవారి
యాసమయమున భూతాభిధానంబు
నతనికి నొసఁగి నీ వవనిపై భూత
తతిని సంసృతిసముద్రముఁ దరింపంగఁ

*కలికి

జేసెదు గాన నిచ్చితి మిట్టినామ
మాసురప్రకృతిచే నజ్ఞాను లగుచు
మముఁ గానకున్న యాత్మల నాత్మవిద్య
మము నెఱుంగఁగఁ జేయు మాపుత్త్ర యనుచుఁ
తోడు నీడై ముకుందుఁడు పద్మ యతని
తోడనె తిరుగంగఁ దొడఁగి రంతటను
నలమాసమున సముద్రాగారతార
నలఘుమయూరపురాహ్వయపురిని
దళుకొత్తు లతికాప్రహాదం బనుపేరఁ
గలకొలంకున రత్నకైరవాంతమున
శ్రీనందకాయుధు చెన్నగ్గలించి
శ్రీనందకాంశమై చెలువొందు యోగి
జనియించె నప్పుడా జగదేకమాత
వనజాక్షుఁడును గారవములు దైవాఱఁ
గడుఁ బెద్ద యగుకూర్మి కడలి నోలార్చి
నిడుదనెయ్యములోన నిగుడఁ బోషించి
తద్దయు మెచ్చి పెద్దలకెల్ల నీవ
పెద్దవై జగతి దీపించెదు తనయ !
యనుచు మహాహ్వయం బతనికి నొసఁగి
యనుఁగు నెక్కొనఁగ నయ్యాదిదంపతులు

నకలంక మైనట్టి యయ్యోగిహృదయ
వికచాంబుజంబుఁ బ్రవేశించి రంత
మురవైరి నాబాల్యమున నుండి చిత్త
సరసిజాంతరములఁ జక్కఁగా నిలిపి
పరిపూర్ణచిత్తులై బ్రహ్మవిన్యస్త
భరు లైన యయ్యోగివరులు మువ్వురును
దముఁ బోలినట్టి యుత్తము లైనయోగి
తము లెవ్వ రని దేవతామందిరముల
నదుల దేశముల నానాతీర్థములను
వెదకుచు నొక్కచో వీసమంతయును
నాసక్తి లేక సాయంగేహు లగుచు
భాసిల్లుచుండిరి పంకజోదరుఁడు
వారల నిజమహత్త్వంబు నియ్యెడల
వారని తనపరత్వంబు మోకముల
నెగడించి యజ్ఞాననికరమోహంబు
లగలింతు నని యెన్ని యాయోగివరుల
ముగురి నాకస్మికముగ దేవనగరి
నగుచుండు శ్రీవామనక్షేత్రనగరి
నొనఁగూర్ప బయటఁ బురోపకంఠమున
నునికిగా నల్లంత నున్న యత్తటిని

ననుపమం బైన మహానిశివేళ
వనదోదయము లేనివానఁ గల్పింప
నప్పు డాపెనువాన యశనిపాతముల
చప్పుళ్లతోడ ఝుంఝామారుతమున
వడగండ్లతో నలవడి వడి మీఱి
సుడిగొల్పు రవళితో జో రని గురియఁ
జిడిముడి మొగ మడఁచినఁ గానరాక
కడుఘోర మగు నంధకారంబు వొడమ
నొకనికిఁ గూర్చుండియుండంగఁ జాలు
నొకచిన్నగేహాళి యుండంగఁ జూచి
యాయోగివరులలో నాదియోగీంద్రుఁ
డాయెడఁ జనుదెంచి యచ్చోట నిలిచె
నంత రెండవయోగి యట కరుదేర
నంతరంబున నున్న యామునీశ్వరుఁడు
చనుదెంచి తేటి కీసంకటస్థలికిఁ
జినుకున కోడి యాసీనుండ నగుచు
నేనుండి తిరువుర మిటమీఁద నిలిచి
యైన నుండుదము ర మ్మని చేరఁబిలిచి
యున్నతి నమ్మౌనియును దాను నచట
నున్నయత్తఱి మహాయోగి యేతేర

నొకనికి శయనించి యుండరా దిచట
నొకరీతి నొదుగుచు నొదుగుచు మేమ
యీలోన నున్నార మిరువుర మిప్పు
డీలోనఁ జనుదెంచి తీవు నిచ్చటికి
నెక్కొన్న వానలో నిలువక రమ్ము
కక్కసం బైన యిక్కడ నీవు మేము
నొండొరులకు మన మొద్దికై సరదు
కొండము ర మ్మంచుఁ గూడి మువ్వురును
నుండి రాగేహాళి నురుతరవృష్టి
దండి మై గురియ నత్తఱి నేగుదెంచి
యలయోగిహృదయంబు నరసెద ననుచుఁ
దలపోసి తపసిడెందపుసందడీఁడు
కనుఁ గక్కసమున నక్కడ నున్నవారి
నడుమ సొత్తెంచి లేనవ్వు నవ్వుచును
గణియంబు బోలెఁ బ్రక్కల నున్న చెఱకు
గణికల నొత్తడిఁ గావించుపగిది
నొత్తున మొదలనే యొదిగెడువారి
నొత్తడి సేయ నయ్యోగీంద్రవరులు
మనము మున్నార మిందు మసల నెన్నడుముఁ
జనుదెంచి తనరూపుచందంబు డాఁచి

యిఱికెడి నడుమ వీఁ డెవ్వఁడో వీని
తెఱఁగు తెల్లంబుగాఁ దెలియుద మనుచు
నచ్చెరు పడుచుండి రయ్యాదియోగి
నిచ్చలం బగుభక్తి నిలిపి డెందమున
ధరణి పంతియు సముద్రంబులు నేయి
యరుణు దీపముఁ జేసి యరుణాంశుతతుల
గారాబుచక్రంబు కైఁ బూన్చినట్టి
నీరజాక్షున కిచ్చె నీరాజనంబు
నంత రెండవయోగి యతనిపైఁ బ్రేమ
పంతియు మితి లేనిభక్తియే చమురు
నానందభరితహృదబ్జంబె వత్తి
గా నొనరించి వికాస మై యాత్మఁ
దిర మొందుజ్ఞానంబు దీపంబుఁ జేసి
పెరిమె నారాయణాన్వితముఁ గావించె
బాధురజ్ఞానదీపప్రకాశమున
నంధకారం బెల్ల నణఁగె నవ్వేళ
ననుపముఁ డైన మూడవయోగి శౌరి
తనదుముందరను బ్రత్యక్షమై నిలువ
సిరిఁ గంటిఁ జెన్ను మించినమేను గంటిఁ
గర మొప్పువదనవికాసంబుఁ గంటి

సల్లలితావనీస్తనకుంభశుంభ
త్పల్లవంబులఁ బోలుపాదము ల్గంటి
సరసిజహలశంఖచక్రాంకుశాంక
చరణముల్ జగదేకశరణముల్ కంటిఁ
దరణిబింబముచాయఁ దరళించుకనక
సురుచిరాంశుకము నంశుకముఁ గన్గొంటి
శ్రీ మించుకటితటశ్రీసతీవరణ
దామముల్ మేఖలాదామము ల్గంటి
వాత్సల్యజలధికై వడి నొప్పుచున్న
వత్సంబుఁ గంటి శ్రీవత్సంబుఁ గంటిఁ
జుట్టుఁ గైదువు వలచుట్టుశంఖంబు
పట్టిచూపట్టినబాహువు ల్గంటి
శాతాంశుమండలశతకోటికోటి
రీతిఁ జూపట్టుకిరీటంబుఁ గంటి
మలఁగులై తెల్లఁదామరలఁ దామరలఁ
గలహించు నిడువాలుఁగన్నులఁ గంటి
మకరకుండలబాలమార్తాండరుచుల
వికసించు వదనారవిందంబుఁ గంటి
నని నుతింపఁగఁ జూచి యయ్యిరువురును
వినుతింపఁ దలఁచి రవ్విష్ణు నీక్షించి

యాపూర్ణమతులకు నావేళ విశ్వ
రూపి యప్పుడ విశ్వరూపంబుఁ జూప
నాసర్వమయురూప మవలోకనంబు
చేసి మ్రొక్కుచు మునిశేఖరు ల్మఱియు
నా నంద సుతురూప మపుడు సేవించి
యానందపరవశు లగుచు నుప్పొంగి
యంతాదు లనుపేర నలరుప్రబాధ
చింతామణులు ముక్తిఁ జేర్చునిచ్చెనలు
వేదరూపములు గావించిరి మూఁడు
వేదాంతవేద్యుఁ డావిశ్వమయుండు
నంటున నయ్యోగినాథుల మతులఁ
దొంటిచందమున నస్తోకుఁడై యుండె
యోగినాథులు దివ్యయోగసామ్రాజ్య
భోగులై భువిఁ జరింపుచునుండి రనుచు
నలమేలుమంగకు నమలాంతరంగ
కలినీలవేణికి నబ్జపాణికిని
అతిలోకమతికి శేషాచలరాజ
పతికి సరోముఖ్యభక్తసంతతికి
నంకితంబుగను శ్రీహరిభక్తనికర
పంకజార్యమ తాళ్ళపాకన్నయార్య

తనయ తిమ్మార్యనందనరత్నశుంభ
దనుపమశ్రీవేంకటాద్రీశదత్త
మకరకుండలయుగ్మమండితకర్ణ
సకలవైష్ణవపాదసంసేవకాబ్జ
సదనావధూలబ్ధసరసకవిత్వ
విదితమానస తిరువేంగళనాథ
కృత మైన పరమయోగివిలాసకృతిని
యతులితంబుగఁ బ్రథమాశ్వాస మయ్యె.

పరమయోగివిలాసము

ద్వితీయాశ్వాసము.

హైమసరోజాంగ ! యలమేలుమంగ !
జీమూతసంకాశ ! శ్రీవేంకటేశ !
మునిశాలికాసారముఖ్యభక్తాళి !
వనమాలి ! యవధారు వరదానశీలి !
పుడమిఁ గాంచికిఁ దూరుపునఁ బయోరాశి
పడమట సర్వసంపదఁ జెన్నుమీఱు
సకలభూస్థలము నాస్థలమును బ్రహ్మ
యొకమాఁటుత్రాసున నునిచి తూఁచుటయు
ధరణితలం బెల్ల దానితోఁగూడ
సరితూఁగకునికి యాసరసిజాసనుఁడు
జగతిపై నిది మహీసారాభిధాన
మగుఁగాక యని యన్న నది యాది గాఁగ
మహి మహీసార నామమునఁ జెన్నొందు
బహుపుణ్యకైవల్యఫలద మై యెపుడు

నందును సకలలోకారాధ్యుఁ డైన
యిందిరాపతి వసియించి చెన్నొందు
వనధివేష్టితధరావలయపావనము
వనము మానీంద్రజీవనము తత్పురము
సరసను శోభిల్లు చైత్రరథంబు
గరిమలు చపచపంగాఁ జేయురమణ
నావనంబున వీక్షితాత్ముఁ డై లోక
పావనుం డైనట్టి భార్గవమౌని
పుడమిపైఁ బోఁక యాపోఁకపై సూది
యిడి దానిపైఁ బాద మిసుమంత యూఁది
యాననం బెత్తి కరాబ్జము ల్మోడ్చి
భానుమండలముఁ దప్పక విలోకించి
పదిలుఁ డై దేవతాభావపూర్వముగ
మదిలోన మంత్ర మేమఱక యెన్నుచును
ఋతువులలోన హేమంతకాలమున
వడఁ జల్లుతఱిఁ బంచవహ్నిమధ్యమున
నారూఢచిత్తుఁ డై యహరహం బిట్లు
ఘోరతపంబుఁ గైకొని చేయుచుండ
వడి మీఱి తత్తపోవహ్నులకీల
లడరి వాసవలోక మంటె నంటుటయు.

విసుమాన మంది యవ్వేళ దేవేంద్రుఁ
డసమానభీతిచే నందంద వడఁకి
పూని యీక్రూరతపోవృత్తి నెట్టి
మానవుం డవని నమానవేశ్వరతఁ
గోరి డెందమునఁ గైకొనియెనో కాని
యేరీతి నుండునో యిది యంచుఁ దలఁచి
సంచితమన్యుఁ డై శతమన్యుఁ డపుడు
పంచాస్త్రమోహనబాణంబుకరణిఁ
గనుపట్టు నచ్చరఁ గాంచనవర్ణి
యనుపేరిచెలువ నొయ్యనఁ జేరఁ బిలిచి
ధరలోన భార్గవతాపసుం డిప్పు
డుగ్రఘోరతపము సేయుచున్నవాఁడు
చపలాక్షి! నీవిలాసము చొక్కఁ జల్లి
తపసి గూర్చినతపోధనముఁ గైకొనుము
మదవతి! నినుఁ గన్నమానవుఁ డింద్ర
పద మేలఁ దలఁచు నెప్పగిదినంటేని
రమణి! నీయరుణాధరముఁ గ్రోలువాని
కమృతంబు మై నేల యాసలుపుట్టుఁ
గాంత! నీకుచములఁ గనువాని కమర
దంతికుంభములపైఁ దలఁ పేల కలుగు

సతివ! నీబాహుల కగపడువాఁడు
మఱిఁ గల్పలతికల మఱి యేల యెన్నఁ
బడఁతి! నీపలుకెంపుపసఁ గన్నవాఁడు
తడవునే యాత్మఁ జింతామణిఁ దలఁపఁ
జెలువ! నీతోడిపొందికఁ గల్గువాఁడు
మఱియేల దేవసామ్రాజ్యంబు వెదకు
నని తన సేయుకార్యప్రకారమున
కనుగుణంబుగఁ బల్కి నమరేశ్వరునకుఁ
బ్రణమిల్లి తదనుజ్ఞఁ బడసి యాలేమ
గణుతింపఁ దగుహేమకళికలో యనఁగఁ
గనుపట్టు దేవతాకామినీమణులు
తనుఁ గొల్వ మేదినీస్థలి కేగుదెంచి
స్వర్గోపవనవికాసముఁ గ్రిందుపఱచు
భార్గవమునివనప్రాంతంబుఁ జేరి
పుట్టతొట్టెలలోని భుజగబాలకులఁ
బట్టి యొయ్యన జోలఁ బాడునెమళ్లు
నెలమిఁ జెంతల నాడు నేణపోతములఁ
బిలిచి మచ్చిక యగ్గుఁ బెట్టుబెబ్బులులుఁ
బలుమఱుఁ గరములం బట్టి లాలించి
కలభసంతతి ముద్దు గావించుహరులు

వలమి పక్కలలోన నందంద పొదివి
యెలుకపిల్లలకుఁ జన్నిచ్చుపిల్లులును
గలిగి యన్యోన్యరాగములతో వైర
ములు మాని సురవనమును గేలి గొనుచు
సారసభవు బోలె శంభునిం బోలె
శారదోద్యచ్ఛివాసంయుతం బగుచు
సురనాయకుని బోలె సుగ్రీవు బోలెఁ
గరిరాజ వనచర కమనీయ మగుచు
నాగలోకముఁ బోలె నలినాస్త్రుఁ బోలె
భోగీంద్రరతికుచభూషితం బగుచు
వనరాశిఁ బోలె దిగ్వలయంబుఁ బోలె
ననుపమాండజవిబుధాకీర్ణ మగుచుఁ
బనసభూజాతముల్ పారిజాతములు
ఘనసారపూగముల్ కనకపూగములు
చిరిబిల్వవారముల్ సింధువారములు
సరస రసాలముల్ చక్రసాలములు
పొదలుజాతులు బహుపుష్పజాతులును
బొదిగొన్న మల్లెలు బొండుమల్లెలును
జందనంబులు గలచందనంబులును
గుందహింతాలముల్ కురువతాలములుఁ

గోలకుంజములు సంకోలకుంజములుఁ
బాలమ్రాఁకులును రెప్పలమ్రాఁకులును
గనుపట్టు రావులు గంగరావులును
గోన బైన తేకులు గుముడు తేకులును
గలుగొట్టు రేఁగులు గంగరేఁగులును
దలుకొత్తు నిమ్మలు దాడినిమ్మలును
గుదిగొన్న జువ్వలు కొండజువ్వలును
ముదిరినమోదుగుల్ ములుమోదుగులును
మొదలైనతరులతాముఖములఁ గలిగి
పదివేలతెఱఁగులఁ బ్రబలి యెంతయును
స్వర్గంబువనములఁ జౌక పుట్టించు
భార్గవువనములోపలి కేగుదెంచి
యచ్చరపూఁబోఁడి యచ్చట నిలిచి
వచ్చిన తనతోడివనితలు మెచ్చఁ
గట్టాణిముత్యాలఁ గనుపట్టుచున్న
బొట్టు మిక్కిలి నొఱపుగ సవరించి
నటనగాఁ జిన్నారినామంబుఁ దీర్చి
బటువుగాఁ బచ్చలపతకంబుఁ జేర్చి
కొనబుగాఁ గప్పురకొప్పుఁ గీలించి
మినుకుగా మేదీఁగె మృగమదం బలఁది

యొఱపుగాఁ గుచ్చెలనొరయంగఁ గట్టి
మెఱపుగా మొలనూలు మీఁద నమర్చి
కళుకుగాఁ బాఁజులకమ్మలు దాల్చి
తెలివిగా మొగపులతీవె లంకించి
*విన్నాణముగరాలపెండెంబు వెట్టి
వన్నియగా సేల వలెవాటు వైచి
డాలుగాఁ బసిఁడియొడ్డాణంబుఁ బూని
మేలుగా వజ్రాలమించులుఁ బూని
కాంతిగాఁ గెంపులకడియము ల్దొడిగి
చింతగాఁ గపురంబు విడియంబు చేసి
యొసపరి బాగుగా నుద్దాలు మెట్టి
యసమసాయకుని మోహనకాండ మనఁగ
ధళధళఁ దులగించు తాటంకరుచులు
తళుకొత్తు చెక్కుటద్దముల మై నిగుడ
నెఱబేడిసలజాడ నిగుడ నేత్రముల
మెఱుగారుచూపుల మిన్నెల్ల మెఱవ
నఱవిరిగతుల నొయ్యన మూఁపుమీఁద
నఱజాఱు వేనలి యల్లాడుచుండ
ఝల్లుఝల్లని మునిస్వాంతంబు గలఁగ
ఘల్లుఘల్లని పాదకటకముల్ మొఱయ

*బిన్నాణమగరాల

గీటాడుగుబ్బల గికురించుకాంతు
లూటాడుపయ్యెదయోర డాలింప
నెఱు లేరుపడి నిగనిగ చిదిరించు
మురువైనకుచ్చెల మొరమొర మెఱయఁ
గడు మించు మరు వేఁట గంటలపోల్కి
నుడిదారముల గంట లుయ్యాల లూఁగ
ధగధగ మించురత్నముల పెం పెసఁగు
మొగపులకటిసూత్రములు వెడజాఱ
మెఱుఁగుఁ బల్వరుసక్రొమ్మించుతో మోవి
చిఱునవ్వువెన్నెల చిందులాడంగ
వేఁగారుగుబ్బల వ్రేఁకంబుతోడ
లేఁగౌనుదీవియ లివలివ లాడ
ముంగేలికంకణంబులపంజరంబు
చెంగటి ముద్దురాలుక లాలించి
తమ్ముఁ బెట్టెద రామ తమ్మ నాముద్దు
గుమ్మ మాటాడ రా కొటు కొట్టు మనుచుఁ
జిలుక నొయ్యన ముద్దుచిలుక నందంద
పిలిచిన తనదైన బింబోష్ఠమునకు
నోడిసిన రాచిల్క యొఱపు దప్పించు
బెడఁగున నొకవింతబెడఁగు చూపుచును

భావజుమదదంతిపగిది నాలేమ
యావనాంతరమున కరుదెంచి యచటి
ఘనతపోరాశి భార్గవమౌనివర్యుఁ
గనియుఁ గాననిదానిగతిఁ జేరవచ్చి
యలయుచు సొలయుచు నతనిముంగిటను
బొలయుచు మేనివల్పులు గుబాళించి
పన్నీటి యివము కప్రముమీఁది చలువ
వెన్నెలలో శీతు వెడనవ్వుకొనుచు
మట్టమై తలిరుజొంపములతో నొక్క
పొట్టమై లో నెండపొడవడకుండఁ
దలిరించి కడు నివతాళించుచున్న
యెలమావిక్రిందటి కేతెంచి నిలిచి
చరణంబు మై నొక్కచరణంబు నిలిపి
గురుకుచంబులతళుకులు పిసాళింపఁ
దలిరుకెంగేలఁ గెందలిరాకుగొమ్మ
నలవోకఁ బట్టి యొయ్యారంబు నిగుడ
మెఱుఁగువేనలి మూఁపుమీఁద నల్లాడ
నొఱపులు గులుకంగ నొకచిందువాడి
చెలికత్తెమూఁపుపైఁ జేయిఁ జేర్చుచును
జిలుకకు బుద్ధులు చెప్పి నవ్వుచును

దళుదళుక్కన గండతల మొలయించు
నొలయించి కెంగేల నొయ్యన మాటు
మీఱుపాలిండ్లపై మెఱుఁగుగాఁ జెరఁగు
జాఱించు జాఱించి చక్కఁగా నొత్తుఁ
జిఱునవ్వువెన్నలజిగి నెఱయించు
నెఱయించి మోవివెన్నల సాళగించు
నల్లన నయనతోయజము లల్లార్చు
నల్లార్చి రెప్పల నడ్డంబు సేయు
నటన మూపునఁ గొప్పు నటియింపఁ జేయు
నటియింపఁ జేసి క్రిన్ననఁ జక్కదిద్దుఁ
గరమూలయుగళిబంగరుసుంకురాల
విరిబంతి కెంగేల వికసింపమఱియుఁ
జెలికత్తియలపిండుఁ జేరఁజీరుచును
గిలగొట్టి యంతలోఁ గేరి నవ్వుచును
నలయుచు సొలయుచు నందంద నొసలఁ
జిలుకులేఁజెమటఁ గెంజేత నూర్చుచును
గఱివంకబొమలు నిక్కంగ సంపంగి
నెఱతావి నెరయంగ నిట్టూర్పు లిడుచుఁ
దగఁ బచ్చపదకంబుతళుకులమెఱుఁగు
బిగిచన్నుఁగవచుట్టుఁ బేరెంబువాఱ

రం గైన కంకణరాగంబుతోడ
నుంగరంబులకాంతు లుప్పరం బెగయఁ
బసిఁడివన్నియఁ గ్రిందుపఱచునెమ్మేని
పసనిచాయలు వలిపముఁ జౌకళింప
గబ్బిగుబ్బలమీఁది కస్తూరిపూఁత
గొబ్బున మెఱసి దిగ్గున సోఁకుముట్ట
ధరలోని విరహిసంతతి నెలయింప
మరుఁడు పంటినయట్టి మాయామృగంబు
కరణిఁ జూపట్టి భార్గవహానిచిత్త
సరణిఁ బ్రవేశించుసరవిఁ జింతించి
పలుమఱు దనహావభావవిలాస
ములు చూపుచుండ నమ్మునివరేణ్యునకు
నంతరంగము చిందులాడంగఁ దొడఁగె
నంతట రవిమీఁద హత్తినచూపు
రాజాస్య తాటంకరవలమై నిగిడె
నోజ దప్పక విధియుక్తమంత్రంబు
నుడివెడి జిహ్వ కన్నుల కల్కినామ
మడుగ నుద్యోగించె ననురాగ మెసఁగ
హృదయాంబుజంబుపై నెనసినబుద్ధి
మదిరాక్షిపాదపద్మములపైఁ దగిలె

జపమాలికాసంఖ్య నవరించు వ్రేళ్లు
చపలాక్షి రమ్మని సన్నఁ గావించె
నప్పు డామునినాథుఁ డంతరంగమునఁ
గప్పిన కామాంధకారంబుతోడ
నయము పోవిడిచి మానముఁ గట్టిపెట్టి
నియమం బుడిగి మనోనిగ్రహం బేది
జపమాల సడలించి జప ముజ్జగించి
తప మోసరించి లో ధైర్యంబు డించి
యచ్చటఁ జెలువొందు నచ్చరలేమఁ
గ్రచ్చరఁ జూచి దగ్గఱ కేగుదెంచి
కమలాయతాక్షి జగన్మోహనాంగి
భ్రమరకుంతల దేవభద్రేభయాన
నీ వెవ్వ రబ్జాస్య నీకుఁ బే రేమి
దేవకన్యకవొ భూదేవకన్యకవొ
రాజకన్యవొ భోగిరాజకన్యకవొ
నీజాడ యెఱిఁగింపు నేఁడు మా కనిన
నీతఁడె జిక్కెఁ బో యితఁ డంచుఁ జుప్ప
నాతి కైవడి నలనాతి యిట్లనియె
ననఘాత్మ వినుమయ్య యమరకన్యకను
గనకాంగి యనుపేరు గలిగినదాన

ధరఁ బావనాశ్రమస్థలములయందుఁ
జరియింపుచుందుదు సఖులతోఁ గూడి
మీవంటిఘనుల కర్మిలితోడ సేవఁ
గావింపఁ గోరి యీగతి సంచరింతు
నో మానికులవర్య యొంటి మీ కిట్లు
భామలతోఁ గూడి భాషింపఁదగదు
చపురుబోఁడులు తపశ్శీలవృత్తులకు
వివరింపఁగా వేరువిత్తులు గారె ?
మదిలోన నొక్కటి మాటాడు టొకటి
మదిరాక్షులకు నియమంబు సంశయము
వావులు నహి నైజవర్తనల్ సున్న
భావసంసిద్ధి యెప్పాటను లేదు
వేచందమునఁ గృపావివశుఁడై యీనఁ
గాచినపిదపఁ గుక్కల కిచ్చినట్లు
ఘనతపోధన మెల్లఁ గడపట నొక్క
వనిత కై యేటికి వఱదపుచ్చెదవు
పరమతపోరాజ్యపట్టబద్ధుండ
వరయ నీ కిది యేల యని కేలు మొగిచి
పోయివచ్చెద నని పోవ నుంకింప
నాయెడ భార్గవుం డనియె నచ్చరకుఁ

గలకాల మెల్లను గానలో నాకు
నలములుఁ దిని తిని యలయ నేమిటికిఁ
బరమసౌఖ్యం బైనభామలపొందు
మరుగనివాని జన్మంబు జన్మంబె
పరికింపఁగా మున్ను పార్వతీసతికి
హరుఁ డిచ్చె సగముదేహం బన వినవె
యదియునుగాక తోయజభవుం డేల
వదనపంకేజంబు వాణికి నిచ్చె
వార లట్లుండ నీవనజాక్షుఁ డేల
శ్రీరమాదేవిఁ దాల్చెను వక్షమందు
నిన్నియు నన నేల యిహసౌఖ్యవితతు
లన్నియు నిచ్చువా రన్నుల కారె
విపరీతముగ * నన్ను విడనాడ నేల
తపము పండినమీఁదఁ దాల్తురే జడలు
చపలాక్షి నీతోడిసంగంబు గలుగఁ
దప మేల జప మేల తక్కిన వేల
నన విని తనకు లోనగుటఁ జింతించి
కనకాంగి మౌనివాక్యము సమ్మతింప
మునినాథుఁ డప్పు డామోదకుంజముల
వనజాస్త్రబాణవిహ్వలచిత్తుఁ డగుచుఁ

* నిన్ను విడనాడ

దోలుత నా గాధిసుతుండు మేనకను
గలసినకరణి నాకనకాంగిఁ గూడి
సరససల్లాపహాసవిలోకనముల
మరుకేళిఁ దేల్చి పిమ్మట విచారించి
యిచ్చలో నిది తగు నిది తగ దనక
యిచ్చట నే నుండి యేమి చేసితిని
యెచ్చటి సురలోక మెచ్చటితపము
నెచ్చటియచ్చర యిట కేల వచ్చె
వచ్చెఁబో యే నేల వనజాక్షిచూపు
మచ్చువేసిన నిట్లు మరు లేల కొంటిఁ
గడుచిత్ర మిది గాదె కడలిలో నుప్పు
నడవిలో నుసిరికాయయుఁ గూడినట్టు
లే వీటి కనకాంగి యేవీటి మౌని
యీవిధి వాటిల్లె నేమికారణమొ
యది చూడవచ్చిన నట్టిద కాదె
ముదితలయెడ నున్నమునివర్యుఁ డైన
జడియక యెట్లుండుఁ జర్చింప వహ్ని
కడ నున్నయీవెన్న కరుఁగ కేలుండు
నచ్చెరువడి వేయు నన నేల నొకరి
యిచ్చ గా దెన్నిన నిది దైవకృతము.

అని యాత్మవిద్యావిహారి యై యాత్మ
వనజోదరునిపాదవనజముల్ దలఁచి
పరమవిరక్తుఁ డై వభముక్తుఁ డగుచు
నరిగె నంతటఁ దీర్ఘయాత్రానురక్తి
నాయెడ మునిఁ గూడినంతనే దేవ
లోయజవదన సద్యోగర్భ యగుచుఁ
గమలాక్షుదివ్యసంకల్పంబువలన
దమితదైతేయసుదర్శనాంశజుని
నఘదూరు యోగీంద్రు నతులలగ్నమున
మఘతారకను బౌష్యమాసంబునందుఁ
గని తనవచ్చినకార్య మంతయును
ననుకూల మయ్యెఁ బొమ్మంచు గర్వించి
వనజాసనేంద్రాదివంద్యుఁ డౌవాని
మనుజమాత్రుని గాఁగ మది విచారించి
గుమిగొన్న యొకవేత్రకుంజంబులోనఁ
గొమరుని నునిచి గ్రక్కున నేగె దివికి
మానినందనుఁడు నిర్మానుషం బైన
కానలో బెగ్గిలి కావు కా వనుచు
విలసిల్లఁగా సామవేదనాదముల
నెలుఁగెత్తి యేడ్వ నయ్యెడఁ గరుణించి

యామహీసారనాయకుఁ డైనశౌరి
యామహానిసుతుఁ డున్నయట కేగుదెంచి
వనధిమేఖల గారవమున లాలించి
తనకటాక్షామృతధారలచేతఁ
దనివి నొందించి యంతట సేదదేర్చి
తనరించి యంత నంతర్ధాన మైన
జలజాక్షువిరహంబు సైరింపలేక
యెలుఁగెత్తి యాబాలుఁ డేడ్చునత్తఱిని
మలయుంగ నెడ దుప్పిమై నోర గాఁగ
మొలత్రాటఁ జెక్కినమోటకత్తియును
గొనసిగతోఁ గూడి కురు లొకయింత
గనుపట్టఁ జెరివిన గన్నెరాకమ్మఁ
గొనల వెల్వఁడుపుట్టగోఁచియు నెరులు
బెనఁగొన్న నునుదబ్బపీఁచు డాకేల
వెడవెడ జివ్వాడు వెదురుసలాక
యెడనుచే బొటవ్రేలి యినుపయుంగరము
నడరంగ *యడమొట్టి యగుగొడ్డుటావుఁ
బిడిముక్కుతోడునఁ బెనచి †రాఁబట్టి
తనతోడిజోడు మీదరులు సోదరులు
వెనువెంటఁ జన నొకవేణులావకుఁడు

*యడమోటి †చేఁబట్టి

హరిదాసుఁ డనుపేరియతఁడు భూసార
పురవాసుఁ డవ్వనభూమి కేతెంచి
కఱ కెక్కు చిట్టెలు గట్టి లో మునిఁగి
కుఱుచ లై వంకరకొంకరల్ వోక
నల్ల లై చక్క నై నవర నై పెరిఁగి
వెల్లవోవని పండువెదురులు చూచి
నఱికి కుప్పలు వైచి నయముగాఁ జివ్వి
ముఱియించి కుదియించి మోపులు గట్టి
యూరికి మరల నుద్యోగించుతఱిని
వారికి నాచెంత వనవీథి నున్న
బాలురావము వినఁబడిన వా రప్పు
డాలించి మార్జాల మని సంశయించి
పాక్కుపా క్కని తమభాషఁ జెప్పుచును
గ్రక్కున నటకు డగ్గఱ నేగుదెంచి
యలమానిసుతుఁ డున్నయట్టికుంజంబు
వలచుట్టియుండిరి వలచుట్టినట్లు
హరిదాసుఁ డనుపేరియతఁ డేగుదెంచి
దరుల మేదరుల సోదరుల నీక్షించి
బాలురావం బేమొ పరికింపుఁ డనుచు
నాలోని కేతెంచి యమితతేజమున

భానుకోటిస్ఫూర్తిఁ బ్రవహింపుచున్న
మానినందనుఁ గాంచి మది సంతసించి
పిల్లి గా దోరి జాబిల్లి గాఁబోలుఁ
జల్లనివెన్నెల చల్లుచున్నాఁడు
అనుచు నబ్బాలు రెప్పార్ప కెంతయును
గనుఁగొని వేడుకకడలి నోలాడి
యానందబాష్పంబు లాననాబ్జంబు
మై నిండి దిగువాఱ మై గరుపారఁ
బెన్నిధిఁ గన్నట్టి పేదచందమున
నున్నతోన్నతుఁ డైన యోగినందనుని
దనయులు లేమి నాదరమున నెత్తి
కొని కూర్మితోడ నక్కునఁ జేర్చి వేడ్కఁ
గొనకొని యావేత్రకుంజంబు వెడలి
తనవార లెల్ల నెంతయుఁ జోద్యపడఁగ
మునిపుత్త్రుఁ గొని పురంబున కేగుదెంచి
తనయాలిచేతి కెంతయుఁ బ్రేమ నొసఁగ
నరవిందనాభుఁ గన్నట్టియశోద
కరణి నుప్పొంగి యాకాంతాలలామ
యనువొందఁగా బోరు కాడించి కూర్మి
యినుమడింపంగఁ జన్నిచ్చి నిచ్చటయు

నామహీసారనాయకుఁ డైనయట్టి
హేమాంబరుఁడు తనయెదుట నిల్చుటయు
హరిపదధ్యానామృతాహారలహరిఁ
బరితృప్తిఁ జెంది యాభార్గవాత్మజుఁడు
చనుఁగ్రోలఁ డయ్యె నాఁడనే పెక్కు
దినము లుండంగ నెంతే వెఱఁగంది
మగనితోఁ బలికె నమ్మగువ దూఱుచును
నగుబాటు చేసి తిందఱిలోనఁ దనకుఁ
గటకటా! వీని నెక్కడనుండి తెచ్చి
తిటువంటి పసిబిడ్డఁ డెందైనఁ గలఁడె
చనునోటఁ బెట్టిండు చనుఁగ్రోలకున్న
యినుకంత యుగ్గైన మ్రింగఁ డేమువఁడు
ఇఁకొన్నచంద మింతైనను లేదు
తేఁకువ చెడఁ డొందుదిక్కుఁ గన్గొనఁడు
ఆరయ వీఁడు దయ్యము గాని భూమి
వారిబిడ్డలవంటివాఁడె? చూడంగఁ
జిక్కండు నలుగండు చెలు వగ్గలించి
యొక్కచందంబున నున్నాఁడు గాని,
యనుచు నిద్దఱు నరు దంద నావార్త
జను లాలకించి యాశ్చర్యంబు నొంది

యాబాలగోపాల మట కేగుదెంచి
యాబాలుఁ జూచుచు నరుగుచుండంగ
నానగరిని వృద్ధుఁ డగుసట్టిపుత్రి
హీనుఁ డొక్కరుఁడు పెక్కేండ్లనుండియును
సంతానకాముఁడై సతియును దాను
నంతరంగమున శోకార్తుఁడై యుండి
యావార్త విని వెఱఁగంది డెందమున
భావించి యితఁడు తప్పదు దేవుఁ డనుచు
నత్తపోధనుఁ జూచునభిలాష నటకు
రిత్తచేతులఁ బోవ రీతి గా దనుచు
నొకసోలనెయి, పాలు నొకచేరెఁడన్ని
యకళంకమతి నిచ్చి యది కేలఁ బూని
యనురాగవల్లిక యంతరంగమున
ననలొత్త నటకుఁ గ్రన్నన నేగుదెంచి
హరి మున్ను నందగేహములోన నున్న
వరుస నావేణులావకునింటిలోనఁ
బసనిమాయావటపత్రతల్పమున
వసియించి నిదురించువాఁడునుం బోలె
బాగొప్పఁ దొట్టెలపైఁ బవ్వళించి
యోగనిద్రాసక్తి నుండు నమ్మౌనిఁ

గని చేత నున్నదుగ్ధము యోగిమ్రోల
నునిచి సన్నుతి చేసి యోగీంద్రవర్య!
నాకేశసన్నుత! నా చేయుభక్తిఁ
గైకొని నను నీవు కరుణింపవలయు
సీరిసోదరుఁడు కుచేలునియటుకు
లారగించినరీతి నవధారు దేవ!
భక్తవత్సల! కృపాపారీణ! నాదు
భక్తిఁ గైకొమ్మని పదముల వ్రాల
నతనిభక్తికి నాత్మ ననయంబు మెచ్చి
యతివేగమునను బద్మాసనుం డగుచుఁ
గరుణాపయోరాశి కాన నామౌని
వరుఁడు తత్క్షీర మాస్వాదించె నపుడు
జను లెల్లఁ జేయుపూజలు లెక్కగొనని
ఘనుఁడు నాసేవ నిక్కము మెచ్చె ననుచు
మనమున నుప్పొంగి మగుడి యీరీతి
దినదినంబును బాలు దెచ్చుచునుండి
యంతట నొక్కనాఁ డాదృఢవ్రతుఁడు
కాంతయుఁ దాను నక్కడి కేగుదెంచి
ప్రతివారమును దెచ్చుపగిది దుగ్ధంబు
నతనికి నర్పింప నాయోగివరుఁడు

సగ మారగించి నిశ్చలదయాదృష్టి
సగము వారలకుఁ బ్రసాదింప నతఁడు
తనసతియును దాను తత్ప్రసాదంబు
ననురక్తిఁ బ్రాసించె నంతలోపలనె
తరుణభావంబులు దాల్చి యిద్దఱును
బరమానురాగసంభరితులై యోగి
యనుమతంబున నింటి కరిగి రంతటను
మునినాయకునివరమున నవ్వధూటి
గరువొంది భవ్యలగ్నంబునం జక్రి
పరిచరాంశజు లోకపావనమూర్తిఁ
గణికృష్ణుఁ డనుపుత్త్రుఁ గాంచె నయ్యోగి
మణి యైన భార్గవమౌనిశేఖరుఁడు
పరతత్త్వమయ్యు గోపాలుచందమున
హరి నందగేహంబునం దుండుకరణిఁ
గారియెవ్వారికిఁ గానరాకుండ
నీఱు గప్పినయట్టి నిప్పుకమాడ్కి
కీర్తికెక్కిన నిజాకృతి డాఁచి ధరణి
వర్తించుచున్న సంవర్తుచందమున
ననుపమయోగీంద్రుఁ డయ్యు నమ్మౌని
తనరూపు డాఁచి మేదరివిధంబునను

సరవిమై నమ్మహీసారంబునందుఁ
గర మొప్ప శూర్పవిక్రియము సేయుచును
గమలేశపాదపంకజయుగధ్యాన
సమధికామృతముచే సంతుష్టుఁ డగుచుఁ
గడునల్ల నగుదివిఁ గనుపట్టుసూర్య
వపువున వేణులావకునిగేహమునఁ
దేజరిల్లుచుఁ గొన్నిదినములమీఁద
నోజఁ బెంపెసఁగెడు యోగానురక్తి
భాసిల్లు నాయోగిభర్త గుహాధి
వాసుఁడై నియమితవాసరుం డగుచు
యమనియమప్రముఖాష్టాంగపూర్తు
లమరంగ విహితపద్మాసనుం డగుచు
భాతిగా నస్తికపాలభాతియును
ధౌతినీతియు నౌళితాటనం బనఁగఁ
బొలుపొందు షట్కర్మముల నాచరించి
సలలితోడ్డీయాణజాలంధరములు
మొదలైన దశమహాముద్రలం జక్కఁ
గదియించి యిడయుఁ బింగళయు సుషుమ్న
యాపూరణము మొదలై యెన్నఁదగిన
లో పదునాల్గునాళుల వివేకించి

శీతలభ్రమరిభస్త్రికమూర్ఛకేవ
లాతతరవిభేదనాదినామములు
గల యష్టవిధకుంభకముల నేర్పఱచి
కలకేవలపుకుంభకమునఁ గుంభించి
లీలమై నాసనలింగహృన్నాభి
తాలుమూలలలాటతలములయందు
నాధారమణిపూరకాదినామముల
సాధారణంబులై సరవిఁ బేర్కొనఁగఁ
బదిలమై నాల్గాఱు పది పది రెండు
పదియాఱు రెండునై పరఁగుపత్రముల
ననువొందుచుండెడు నారుదామరల
ననిలునిచేత నొయ్యన మేలుకొలిపి
నాభిపంకజముక్రిందటను ముమ్మూల
శోభిల్లు బాహ్యాండశోభితం బైన
గంభీరనాళికాకందంబులోనఁ
గుంభించి వాయువుఁ గొని దానిచేత
నాధారకమలమధ్యత్రికోణాంత
రాధీనరేఫాకురాంతరవహ్ని
వెలుఁగొందఁ జేసి పర్విన గాలితోడ
మిళితంబు చేసి యెన్మిదివదనములఁ

బలువుగా నాక్రింది పశ్చిమనాళి
తలక్రిందుగాఁ జుట్టి తలకనిభుజగి
వదనగహ్వారము చువ్వన దాఁటఁజేసి
చెదరనికడఁకఁ బశ్చిమనాళిఁ జొనిపి
వెనకఁ జొప్పడునేకవింశతిమణుల
బెనఁగొని సంతతాభేద్యమై తనరి
జలజాననేకకంజదళాక్షనామ
ములు గల్గి వజ్రంబుమురువున నున్న
యామీఁది గంధిత్రియంబు భేదించి
యామీఁది యూర్ధ్వముఖాంబుజాతంబు
తలక్రిందు సేసి యందలిసుధారసము
నలరెడుహృదయపయోజములో నించి
మండితయోగసామ్రాజ్యసౌభాగ్య
మండనుం డగుచు నమ్మౌనివర్యుండు
పావనవనసప్తపర్వతగుహాల
నీవిధి నేమనూఱేడునూఱేండ్లు
వేర్వేఱ వసియించి విమతంబులైన
సర్వసిద్ధాంతముల్ చర్చించి చూచి
కాణాద గురుభట్ట కపి లాక్షపాద
పాణిని మిథ్యాప్రపంచశాస్త్రముల

లక్షించి చూచి యల్పము లని పూర్వ
పక్షము ల్చేసి యభంగవిస్ఫూర్తి
శుద్ధాంతరంగుఁడై శుభకరవిష్ణు
సిద్ధాంతమూర్ధాభిక్తుఁడై పొలిచి
తలఁపుఁదామరలోని తామరకంటి
చెలువంబునకు నెంతె చిక్కుచొక్కుచును
దళముగా నందునఁ దగిలి బాహ్యంబు
మఱచి హరిధ్యానమగ్నుఁడై యుండ
నాపావనునిభక్తి కలరి యావిశ్వ
రూపి యప్పుడు విశ్వరూపంబుఁ జూప
నామూర్తిఁ గనుఁగొని యాత్మ నుప్పొంగి
వేమాఱు నుతులు గావించె విష్ణుండు
నలయోగివరు డెంద మనుతమ్మిలోని
మెలదేఁటియై యుండె నెంతయుఁ బ్రీతి
ముక్తరాగుం డది మొదలుగా జగతి
భక్తిసారుం డనఁ బ్రఖ్యాతి నొంది
యట వీడుకొని యొక్కయటవీతలమున
ఘటితపద్మాసనకమనీయుఁ డగుచు
సత్త్వబోధనుఁడు శ్రీహరిపదాయత్త
చిత్తుఁడై హృతలోకచిత్తుఁడై యుండె

గుబ్బైతనునువాడిగుబ్బలం దెగడు
గుబ్బకొమ్ములుసోగ కుఱుచపీనులును
గగనగంగోత్తుంగకల్లోలలోల
మగుగంగడోలుఁ జెన్నగుజల్లిత్రోఁక
నిడువెడఁ దగువెన్ను నెఱిగుజ్జుమెడయుఁ
గడుదొడ్డపిఱుఁదు చక్కనిముద్దునడలుఁ
గదలుమూఁపురము డాకాలినూపురముఁ
గుదురైనగిన్నెబాగులకొఱిజలును
బసమించుమువ్వలుం బసిఁడిగంటలును
బసిదిండిగంతయుఁ బాపపట్టెడయుఁ
దెలిమించుముకుఁదాడు తిన్ననిమోము
గలిగి తేజీకూనగతి నొప్పు మీఱి
యడరుగబ్బున ఘణిల్లన ఱంకె లిడుచు
నడతెంచుకైలాసనగ మన నొప్పు
వెలిగిబ్బ నెక్కి యవ్విధుఖండమౌళి
వలిగుబ్బలితనూజ వలిగుబ్బలిఱేఁ
కౌఁగిటఁ దను బిగ్గకరముల నొక్క
వీఁగుచు సంతోషవివశుఁడై పొంగి
యావేళ నిచ్ఛావిహారియై మింటఁ
బోవుచు నుండునప్పుడు శైలతనయ

ధర నున్న భార్గవతనుజాతుఁ జూచి
వరుఁ జూచి యత్తపోవనవీథియందు
ఘనతపోనిష్ఠ నొక్కఁడు శంక లేక
వినిమీలితాక్షుఁడై వెలితలం పుడిగి
నరునిచందమున నున్నాఁడు తత్తేజ
మరుణకోటుల కెక్కుడై చెలంగెడిని
యితఁ డెవ్వఁడో మన మిమ్మహామహుని
గతియుఁ దన్మహిమయుఁ గనిపోవవలయు
నని నంది వాగెయు నందంద గుదిచి
వినుతించి పలుమాఱు వేఁడుకొనంగ
నాయెడఁ దనప్రియురాలివాక్యములు
శ్రోయఁజాలక నిల్చి తుహినాంశుధరుఁడు
వృషభంబు డిగి మౌనివృషభునిం జేరి
విషకంఠుఁ డనియె సవినయవాక్యముల
నుడురాజమౌళి నే నోమానిచంద్రి!
యడుగు మిచ్చెద వరం బనఁ గన్నుఁ దెఱచి
యిగురొత్తువేడుక నెదుట నున్నట్టి
నగసుతాపతిఁ జూచి నగుచు నయ్యోగి
తనచెంత నున్నబొంతను మునుమున్నె
చొనిపియుండినయట్టి సూది చేఁబూని

దారంబు నంది యీదారంబు సూది
ద్వారంబునందు సంధానింప నిపుడు
వర మిమ్ము నీవు దేవర వైతివేని
హర! మాకు నిది మనోహరము నావుఁడును
భవుఁడు రోషావేశభరితుఁడై యలిగి
యవు రౌర! నాతోడనా కేరడంబు
తెలుఁగవే పురముల నెఱియించువార్త
మఱచితే తారకు మర్దించుకడఁక
వినవె? నాకథలు భూవిదితంబు లిప్పు
డన నేల? తొంటివి యవి చెప్ప నేల?
యిదె తపోధనుఁడ వైతేని యీక్షణమ
కదలక నాదుముంగల నిల్వు మనుచుఁ
గ్రిచ్చఱఁ జిచ్చఱకన్ను విచ్చుటయుఁ
జిచ్చఱకోలలేర్చినరీతి దెసల
మింట మంటలు జంట మెఱయఁ దారకలు
గెంట నద్రులు పెల్లగిలి కూలి వ్రాలఁ
జిటచిటధ్వనులతో శిఖికోటి వెడలి
పటుతరబ్రహ్మాండభాండంబు నిండ
ఖద్యోతకాంతు లొక్కట లెక్కగొనని
ఖద్యోతబింబంబుకరణి నమ్మౌని

హరనేత్రవహ్నికి నడ్డంబు గాఁగఁ
జరణాంబుజాతంబుఁ జాచెఁ జాఁచుటయు
నందుఁ జూపట్టె నత్యర్కాగ్నికోటి
చందంబు గలుగులోచనకోటియందుఁ
బొడముమంటలు భుగ భుగ నాకసంబుఁ
బుడమియు నిండి నిప్పులు గుప్పళింప
గడ గడ ధరణి గ్రక్కదల మిన్నగల
నుడుపంక్తి లాజలయోజమైఁ బెటల
వెఱపింపఁగాఁ బోయి వెఱచినకరణిఁ
గరకంఠుఁ డానేత్రఘనవహ్ని కులికి
తలఁచిన ధారాళధారాధరములు
బలువిడి గర్జనప్రభలతో నిగుడి
గుడిగొని జడివట్టి కురియంగఁ దొడఁగెఁ
దొడఁగిన మానినాథుఁడు లెక్కగొనక
దేవకీసుతుఁడు లోఁ దెలి వొందియున్న
గోవర్ధనంబు బాగుగ నున్నఁ జూచి
శర్వుండు మిగుల నాశ్చర్యంబు నంది
శర్వాణి కమ్మునీశ్వరుఁ జూపి పలికెఁ
గంటివే యెనలేక కనలెడుకంటి
మంట నాహుతిగొనుమంటఁ గల్పించె

నే నెంత యితఁ డెంత యెన్నిచూడంగ
శ్రీనాథుభక్తు లజెయ్యు లెవ్వరికి
సురవర్యుఁ డైన భూసురవర్యుఁ డైన
నరనాథుఁ డైనఁ గిన్నరనాథుఁ డైన
నారయ హరిదాసు లధికులు గాన
వారలతోడ గర్వము పని లేదు
అంబుజనేత్ర ! యెట్లంటేనిఁ దొలుత
నంబరీషుఁడు గెల్వఁడా యత్రిసుతుని
హరిదాసు లఖిలలోకైకపావనులు
హరిదాసు లపగతాహంకారమతులు
హరిదాసు లగువార లధికుల కధికు
లరయ వారలకంటె నధికులు లేర
యనుచుఁ గపర్ది సంయమినాథుఁ జూచి
వినుతవాక్యంబుల వేమాఱుఁ బొగడి
యోమానికులనాథ ! యోగీంద్రచంద్ర !
నీమహామహిమ వర్ణింప శక్యంబె
యింతవాఁ డని నిన్ను నెఱుఁగమిఁ జేసి
యింతకార్యంబు నే నిట్టినేరంబు
మఱచి మన్నిరుపుర మదిలోన నెపుడు
మఱవకు మనుచు నుమామనోహరుఁడు

వక్కాంతతోడ మి న్నంది యున్నంది
నెక్కి కైలాసాద్రి కేగ నాతనికి
నత్తులు పాదంబునం దున్నకతన
నతుపాదాహ్వయం బమరె నంతటను
జెదరకుండఁగ భవజీర్ణవస్త్రములు
పొదివి మాయాసూత్రమునఁ గాలసూచి
నొడలిబొంతలు కుట్టుచున్నమాయావి
వడువున నమ్మానివసుధేశ్వరుండు
తలచు కుట్టులువడఁ దనబొంతపొంత
కుఱువాఁడిసూదిచేఁ గూర్చుచున్నంత
గగనమార్గమునఁ గొంకణుఁ డనుసిద్ధుఁ
డగణితదివ్యమంత్రాదిసిద్ధుండు
చిఱుతకెంజడలపై సింగినాదంబు
నెఱసినమేనివన్నెలబూదిపూఁత
బెత్తంపుమొలత్రాట బిగిసిచూపట్టు
గుత్తంపుగోఁచి చిక్కులకుట్లబుఱ్ఱ
నిగనిగ మెఱయుమానికపుఁగామాక్షు
లాగి ఫాలమున నొప్పుచున్నరుద్రాక్షు
మొగసిరిమసిబొట్టు మొనసంకుబేర్లఁ
దగిలినపెనుజన్నిదపు *రుండమాల

*గుండమాల

కప్పెరసట్టెంబుఁ గక్షపాలయును
నెప్పుగా బిగిసినయోగపట్టెయును
గలిగి డాకాలిమైఁ గాలు సంధించి
నలువొందు నురము నెన్నడుము నిక్కించి
కేలిమైఁ గేలు నొక్కించి మోకాలి
కేలిక్రిందట నిఱికినబాగు చూపఁ
బొలుపొందులాతంబు పులికళాసంబుఁ
గలిగి సిద్ధుఁడు శరద్ఘనఘనం బనఁగఁ
గనుపట్టె గగనమార్గమున శార్దూల
మనిలవేగంబున నట వచ్చి వచ్చి
ధర నున్న భార్గవాత్మజుదివ్యతేజ
మురుతరబ్రహ్మాండ మొరసి క్రిక్కిఱిసి
యిలకును మింటికి నేకంబు గాఁగఁ
దలుపు వైచినరీతి దట్ట మై పొదల
నావరతేజంబు నలవుమై దాఁటి
పోవంగలేక బెబ్బులివాపురంబు
గ్రక్కున నిలిచి వేగము దక్కి వెనుకఁ
ద్రొక్కుచునున్న సిద్ధుఁడు కోపగించి
వాగియబిగు వింత వదలి దాఁటించి
రాగేలు బిగియించి రవళి ధే యనుచుఁ

దర మిడి కేలి బెత్తపుఁదర కొత్తి
చురుకుట్ట వైచిన సురుక్కుచు నదియు
నడుగు ముందఱ కిడ కందంద బెగడి
మడిదోఁక పెట్టుచు మాటిమాటికిని
వెనువెన్కకే వచ్చి వెస ముందు సాగి
చనకున్నఁ జూచి వేసరి కొంకణుండు
గాలి డొందముఁ గల్చుగతుల శార్దూల
మేలకో చని చని యిటఁ బోక నిలిచెఁ
జిట్టకంబున నొండుసిద్ధుండు తెరువుఁ
గట్టెనో కాక వాకట్టెనో లేక
యున్నతోన్నతుఁ డైన యోగీంద్రవర్యుఁ
డున్నాఁడొ యీచక్కి యుర్విభాగమున
నని దెసల్ పరికించి యాచెంత యోగి
జననాథుఁ డగుభక్తిసారు నీక్షించి
పసిదిండి డిగ్గి తాపసవర్యపాద
కిసలయయుగళి సాగిలి వ్రాలి నిల్చి
యోగీంద్ర! మానిజాతోత్పలచంద్ర!
భాగవతోత్తంస! భక్తాబ్జహంస!
విజితారిషడ్వర్గ! విహితసన్మార్గ!
నిజకృపాభరితాంగ! నిగమాంతరంగ!

యపరాధ మపరాధ మని సన్నుతించి
కృపణుఁడై మాసీంద్రుఁ గృపవుట్టఁ బలికె
యింతవానికి నీకు నిట సూదిఁ బూని
గంత బొంతయుఁ గూర్పఁ గారణం బేమి?
యణిమాదిసిద్ధుల కధిపతి వీవు
ప్రణుతింప మునిసార్వభౌముండ వీవు
నీయట్టివానికి నీచకృత్యంబు
సేయుట దగునె? యోసిద్ధమాసీంద్ర!
యనుచుఁ దాఁ దొడిగినయట్టిమానికపుఁ
గొనబుకుచ్చులవింతకుచ్చులిగంత
పటుకక్షపుటిలోని పారదదివ్య
ఘుటికయు నయ్యోగికులచక్రవర్తి
ముందఱ నిడి కేలు మొగిచిన మోవి
చెందలిరాకుమైఁ జిఱునవ్వు నెఱయఁ
గొంకణుదెసఁ దేరకొని మాధవాంఘ్రి
పంకజయుగలగ్నభావుఁ డిట్లనియె
నిది యేమిఫల మిచ్చు నెట్లు గైకొంటి
వివరింపుమా మాకు వీనిచందంబు
లనిన సిద్ధుఁడు భార్గవాత్మజుఁ జూచి
వినతుఁడై వేర్వేఱ వివరింపఁదొడఁగెఁ

దనువున నీకంథ ధరియించనట్టి
మనుజుఁ డందఁడు జరామరణదుఃఖములు
పొసఁగెడురసములఁ బోసి శోధించి
రసపంచకమును బరము లెన్మిదియును
భాసిల్లి ధృతిబీజపక్వరత్నముల
గ్రాసంబు లొసఁగి సాంగంబుఁ గావించి
పదియునెన్మిదియు నై పరఁగుసంస్కృతులఁ
బదిలంబు గాఁగ నీపగిది నొనర్పఁ
బటుతపోమహిమలఁ బడసినయట్టి
ఘుటికోత్తమము దీనిగుణము నీతోడ
నేటికి నిఁక దాఁప నిది సోఁకినంతఁ
గోటిలోహము మంచికుందనం బగును
అన విని యలఁతిన వ్వాననాబ్జమున
నన లెత్త నమ్మౌనినాయకోత్తముఁడు
తనమేన రవికోటిఁ దలఁకించుకాంతిఁ
గనుపట్టు మణికంచుకంబుఁ జూపుచును
ఆజగత్త్రయసేవ్య మగు నిజపాద
రాజీవరేణుపరాగంబుఁ దిగిచి
పలుమాఱుఁ బాషాణబాధలఁ జెంది
కలకాల మెల్లను గానలఁ దిరిగి

తడయక దేశ మంతయుఁ ద్రవ్వికొనుచుఁ
బొడివోసికొని పొట్టపోర లాచు వేఁగి
పుడమి నెందులకైనఁ బుటములు వెట్టి
కడపట నీ విట్లు ఘటియించుఘుటిక
యినుము బంగరు సేయు టేమియాశ్చర్య
మనుచుఁ బాదానీత మగుదానిఁ జూపి
పాటింప నిది లోహపాషాణకోటి
కోటులు గావించు కుందనంబుగను
ఇల నెవ్వఁ డిది ధరియించు నాతనికిఁ
దలఁచినపని యెల్లఁ దనుతానె యగును
ఇందును నందును నెదురు లే దరుణ
నిందును నగుకాంతి నెనసి యాఘనుఁడ
యగణితాయుష్మంతుఁ డై యతులకలిమి
నగుచుండ మృత్యువునకు బొమ్మ వెట్టఁ
జరచర బెట్టు నిర్జరభావ మొందుఁ
దరుణీకదంబకందర్పుఁ డైయుండుఁ
జెనఁటి యాభవవార్ధిచే యీఁత నీఁదు
వనజాసనేంద్రాదివంద్యుఁ డైయుండు
నతనివశం బగు నఖిలలోకంబు
లతఁడు లోకోత్కృష్టుఁ డగుసిద్ధవర్యుఁ

డరయ నీరెండు లక్ష్యమె లోకులకును
సిరివరు దాసు లిచ్చినఁగాని లేవు
పనివడి నీతోడఁ బలుమాఱు వేయు
నననేల ? నే నిచ్చినట్టి యాఘుటిక
ప్రతి చూడు మని యోగిపతి ప్రసాదింప
నతిభక్తిఁ గొంకణుం డవనతుం డగుచు
నరుదంది నిజవాహనారూఢుఁ డగుచు
సరభసగతిఁ జని చని యొక్కచోట
మును భార్గవాత్మజముని యిచ్చినట్టి
తన కేలిఘుటిక చందముఁ జూతు ననుచు
దూరంబు చనక శార్దూలంబు డిగ్గి
తోర మై మిన్నులతోడ రాయుచును
జిత్రకూటంబులఁ జెన్నగ్గలించు
చిత్రకూటం బనుశిఖరిశేఖరము
చెంతకుఁ జని ముని శ్రీపాదపంక
మంతయుఁ బూని యయ్యద్రిపై వైవ
నలదేవతలు మింట నాశ్చర్య మంది
కలిగెఁబో రెండవకనకాద్రి యనుచు
నది భానుమండలం బగలించుకాంతిఁ
బదియాఱువన్నియపసిఁడి యై యొప్పె

నప్పుడు కొంకణుఁ డంతరంగమున
ముప్పిరిగొను మోదమున వెఱఁ గంది
యనుపమం బైన యీహైమాద్రి యిచట
నునిచిపోతినయేని యుర్విమీఁదటను
క్రయవిక్రయములు భంగంబు లై పోవు
నయ మేది యంతరాంతరములు దక్కఁ
గ్రతుదానభోగముఖ్యములందు మిగుల
నతిశయం బగుచున్నయట్టి కాంచనమె
యితరలోహములతో నెనయైనఁ గార్య
గతి దప్పు నిది బుద్ధి గాదురా యనుచుఁ
దనయోగశక్తిచే ధరణీతలంబు
ఘనతరవివరంబుగాఁ జేసి యందు
సురగిరితో నీడుజోడు హేమ
గిరిశేఖరంబు నిక్షేపంబు సేసి
నెఱయ రొప్పులపాడనీలని నెక్కి
మఱియు వచ్చినత్రోవ మగుడి యేతెంచి
యపరిమితానుకంపామృతాసారు
నపగతసంసారు నాభక్తిసారుఁ
గని భక్తిఁ బాదపంకజముల వ్రాలి
వినుతించి హస్తారవిందముల్ మొగిచి

యే మనువాఁడ బ్రహ్మేంద్రాదు లైన
నీమహామహిమ వర్ణింప నోపుదురె ?
శ్రీరామపదపద్మరేణువు సోఁకి
ధారుణి మై శిల తరుణి యై నిల్చె
నన వింటి మున్ను ప్రత్యక్షంబు నేఁడు
కనుఁగొంటి నీపాదకమలరజంబు
సోఁకినఁ బరుసంబు సోఁకినయినుము
వీఁక శైలము హేమవిజితాద్రి యయ్యె
హరికన్న హరిభక్తు లధికులే యనుట
యరయంగ నిపుడు తథ్యం బయ్యె నయ్య
వినఁ జెప్పఁ జోద్య మై వివరింప నెట్టి
ఘనులందు లేని నీఘనదివ్యమహిమ
మీఱి యెన్నఁగ వశమే ? మూఢుమాట
లాఱుతప్పులు మిమ్ము నభినుతింపంగ
నియ్యెడ గణుతింప నే నెంతవాఁడ
వేయినోళ్ళును రెండువేలజిహ్వలును
గలుగువానికిని శక్యమె ? పదివేలు
గలవు నా నేరముల్ క్షమియింపు మనుచు
వినతుఁ డై పులి నెక్కి వినువీథిచక్కిఁ
జనియె భార్గవమునీశ్వరుఁ డంత నొక్క

గిరిగుహాంతరసీమఁ గృతనిష్ఠుఁ డగుచు
నిరుపమనిజయోగనిరతుఁ డై యుండె
నాసమయమున విహారేచ్ఛతోడ
నాసరోభూతమహాయోగివరులు
చనుచుండి యాభక్తసారు తేజమునఁ
గొనకొన్న యాశైలగుహకు నల్లంత
దవ్వులఁ జనుచుండి తమయోగదృష్టి
మువ్వురు భార్గవముని తేజ మరసి
యున్నతోన్నతుఁ డైనయోగీంద్రుఁ డొక్క
డున్నాఁడు వాఁడె లేకున్న నిబ్భంగి
శాతశితాంశుతేజముల గేలించు
నీతేజ మొరులకు నేల సిద్ధించు
నని సంతసం బంది యందలో నిరువు
రనురాగమున భార్గవావాసమునకు
జలజాతిబాంధవచంద్రులకరణి
వలచుట్టుకొనుచు నవ్వల దాఁటి చనిరి
భాసురం బైన తత్ప్రభఁ జూచి యంత
నాసరోయోగీంద్రుఁ డచ్చెరువంది
చారుయోగాధ్వసంచారుఁ డౌ భక్తి
సారుఁ డున్నట్టియచ్చటి కేగుదెంచి

యతనిడగ్గఱ కేగి యభినుతి సేయ
హితమతి నాతండు నెదు రేగుదెంచి
యనయంబు మెచ్చుచు నాత్మబంధువులఁ
గనుఁగొన్నగతి వేడ్కకడలి నోలాడి
యాననేందుప్రభ లడరుచందమున
నానందబాష్పంబు లందంద దొఱఁగ
నొండొరు నుతులు సేయుచు ధర సాగి
దండంబు లిడుచు నెంతయుఁ బ్రియం బెసఁగ
నాలింగనక్రియ లాచరింపుచును
గేలు కేలున బిగ్గఁ గీలించుకొనుచుఁ
జెలఁగి యిద్దఱు సుఖాసీను లై ప్రేమ
గులుకంగఁ దమతమకుశలంబు లరసి
యత్తపోధను లంత హరిపదాయత్త
చిత్తు లై విగళితచిత్తు లై కూడి
హత్తి పాయనియట్టి యానందలహరి
మత్తు లై నిరతాప్రమత్తు లై యచట
గరిమ నై క్షీరోదకన్యాయ మెసఁగ
నిరువురు నుండి రనేకకాలంబు
తదనంతరమున నత్తపసు లచ్చోటు
గదలి పర్వతనదీగహనముల్ గడచి

యలపూర్వజలరాశియపరభాగమునఁ
బొలుచు మయూరాఖ్యపురముచెంగటను
గైరవకంజాతకలిత మైనట్టి
కైరవతీర్థంబుకడఁ గల్పకంబు
పోలు పొందు కేసరభూజంబుక్రింద
నిలిచి యోగసమాధినిరతిఁ బెంపొంది
యిరువు రచ్చోట ననేకకాలంబు
పరతత్త్వభజనానుభవమునఁ దేలి
యుండి రంతట సరోయోగినాయకుఁడు
దండ భార్గవమానిధరణీశుఁ జూచి
యింతకాలము మన మెనసి యొక్కింత
యంతరంగంబున నరమర లేక
జోడుకోడియల మై జోఁకతోఁ దోషు
నీడల మగుచు నన్నిటఁ గూడిమాడి
దాయక పాయక తలఁపు లేకముగఁ
దోయజాక్షునిపాదతోయజాసక్తి
నన్నదమ్ములు వోలె ననగి పెనంగి
యిన్నాళ్ళు నుండితి మెర వింత లేక
గణన మించిన యింతకాలంబు నొక్క
క్షణ మయ్యె నాకు నీసంగతి నింక

ధరమీఁద నర్చావతారరూపమున
హరి యున్ననిలయంబు లచటితీర్థములు
సేవించి మఱియు మీశ్రీదివ్యమూర్తి
సేవింప మఱలివచ్చెద నంచుఁ బలికి
ప్రణమిల్లి ప్రణమిల్లి భక్తిసారుండు
ప్రణుతించి యానందబాష్పముల్ నించి
యక్కున నిఱియంగ నలమి యవ్వాని
నక్కడనుండి పాయనికూర్మితోడ
మరలిచూచుచు మందమందయానమున
నరిగె నంతటిమీఁద నక్షపాదుండు
ననుపమయోగవిద్యాసక్తిఁ గొన్ని
దినము లచ్చోట వర్తిల నొక్కనాఁడు
తఱచుగా నామముల్ ధరియించుకతన
మఱి ధరింపఁగఁ దిరుమణి లేకయున్న
నిపు డూర్ధ్వపుండ్రవిహీనత నుండి
జపతపోముఖ్యముల్ సలుపఁ గాదండ్రు
తలపోయ నిది కృష్ణధారుణి యిచటఁ
దెలివొందు ధవళమృత్తిక యిఁక నెట్లు
గలిగెడు ననుచు హృత్కమలంబులోనఁ
దలఁపుచు యోగనిద్రాసక్తుఁ డైన

బంగారుగజ్జెలుఁ బసిఁడియందియలుఁ
జెంగావిచాయ మించినపైఁడివలువ
మొగపుల మొలనూలు ముత్యాలకుచ్చు
బిగిసి చూపట్టుముప్పిడికటారంబుఁ
గటి సంఘటించిన కరపల్లవంబుఁ
బటువరంబుల నిచ్చుపాణిపద్మంబు
వలమురినెఱవాఁడి వలయపుఁగత్తి
బలసి చూపట్టెడుపాణియుగ్మమును
బొడ్డుమానికము కెంపులబిటారించు
నొడ్డాణమును మించు నుదరబంధంబు
భుజకీర్తులును బాహుపురులు తాయతులు
భుజగభూషలతట్టు పుణుఁగుమైపూఁత
యక్కునసెలకొన్న యలమేలుమంగ
యక్కజం బగువైజయంతిసరంబుఁ
దారహారములుఁ బుత్తడిజన్నిదములుఁ
జారుమౌక్తికకంఠసరము బేసరముఁ
గంబుకంధరమును గౌస్తుభమణియు
బింబాధరంబు నొప్పిడికపోలములు
మందస్మితంబును మకరకుండలము
లిందుబింబము హసియించునెమ్మోముఁ

తెలిదమ్మికన్నులుఁ దిలనాసికంబుఁ
దెలిమించునాణిముత్తియపునామంబుఁ
గనకపిప్పలదళకలితపట్టంబు
ననుపమమణిమయం బగుకిరీటంబుఁ
గలుగు శ్రీవేంకటగ్రావాధినాథుఁ
డలమునిస్వప్నంబునందు వేంచేసి
పొడకట్టి తనకరంబుల మేను నిమిరి
వడదేర్చి లాలించి వరదుఁడై పలికె
వలవంత వలవ దోవత్స ! నీచింత
జలజాకరాంతరస్థలి సుధాకాంతి
నాయాజ్ఞచేఁ దిరునామ మింపొందు
నాయింద్రముఖులకు నది యలభ్యంబు
అరయంగ నది యణువంత ధరించు
నరుఁ డొందు సురల కందఁగరానిపదము
నది నీవు గైకొను మనునంతలోనె
ముద మంది భార్గవముని మేలుకాంచి
యంతరంగంబున నాదేవదేవు
నెంతయుఁ దలపోసి యింపు రెట్టింపఁ
గరిరాజపాలన ! కమలాక్ష ! భక్త
వరద ! రమానాథ ! వాత్సల్యజలధి !

ననుఁ గన్నతండ్రి! క్రొన్ననవిల్తుతండ్రి!
యని సన్నుతించుచు *నాశ్చర్య మంది
పదిలుఁ డై కొలనులోపల డిగ్గి తనదు
మదికి జోడగు జలమధ్యభాగమున
దండిమై పూర్ణిమాతారాధినాథ
మండితం బగుతిరుమణి సంగ్రహించి
మౌనీంద్రమణి తిరుమణి రమణీయ
మైనది యని యాత్మ నచ్చెరు వంది
తటమున కేతెంచి తత్తరుచ్ఛాయ
ఘటితకంజాసనకమనీయుఁ డగుచు
నది క్రమంబునఁ గేశవాదినామములఁ
బదిరెండు నుడువుచు భక్తిపూర్వముగ
నుచితస్థలంబుల నూర్ధ్వపుండ్రములు
రచియించి తదనంతరమున నయ్యోగి
యలచోటు వాసి సోయగముల మించు
నలకాంచితం బైన యలకాంచిఁ గాంచి
యచటి కేతెంచి తదంతరసీమ
నచట భోగీంద్రపర్యంకంబునందుఁ
జెలఁగి సరస్వతీసింధుబంధనము
సలిపెడు సేతువుసరణిఁ జెన్నొంది

* ఆనంద మంది

యవిరళశుభమూర్తి యై లచ్చిఁ గూడి
పవళించి యున్నట్టి పద్మాకళత్రు
సేవించి ప్రణతులు సేసి సన్నుతులు
గావించి యంతరంగమున భావించి
యచ్చట తైలధారాచ్ఛిన్న మగుచు
నచ్చినభక్తి నన్నగరంబునందు
భోగితల్పుని మనమునఁ బాముకొల్పి
యోగవిద్యాసక్తి నుండె నుండుటయు
జనలోకనుతభక్తిసారునిచరిత
మనిశంబు విని విని యాశ్చర్య మంది
యాదటఁ గణికృష్ణుఁ డఖిలవేదాంత
వేది యై హరిపాదవిహితాత్ముఁ డగుచు
భక్తిసారమునీంద్రు పదపంకజాను
రక్తుఁ డై యితరవిరక్తుఁ డై యిపుడు
తనపాలిగురువును దైవంబు గాఁగఁ
దనయాత్మఁ గోరి యాతని జూడఁ గోరి
జగతిఁ దన్మౌనిసంచారపూతంబు
లగునట్టి దేవాలయముల శైలముల
నదులఁ దీర్థముల నానాదిగంతముల
వెదకుచు వచ్చి దైవికమున నచట

భోగీంద్రవరతల్పభోగి యోగాను
యోగి నై యున్న యయ్యోగి నీక్షించి
తనతల్లిఁ గన్ననందనుని చందమున
వనయంబు హర్షించి యడుగుల కెరఁగి
పరఁగెడి యానందబాష్పపూరములఁ
జరణాంబుజముల మజ్జనము గావించి
పోఁడిమి నీమూర్తి పొడఁగనం గలిగె
నేఁడు నా నేత్రముల్ నేత్రంబు లయ్యెఁ
బరమపావన నిన్ను భజియించుకతన
ధరఁ గృతార్థుఁడ నైతి ధన్యుండ నైతి
నిదె యేను మ్రొక్కఁ బోయినయట్టిదేవుఁ
డెదురుగా వచ్చిన ట్లగుదెంచితివి
వేయుపాయమున బ్రహ్మేంద్రాదిసురలు
సేయనిభాగ్యంబుఁ జేసితి నేను
దలఁప భవత్ప్రసాదంబుచే మునుప
యలదృఢవ్రతునకు నాత్మజుఁ డైతిఁ
గణికృష్ణుఁ డనుపేరు గలిగినవాఁడ
గణుతింప నీదుకింకరుఁడఁ జుమ్మనుచుఁ
బ్రణుతింప నెలమితో భక్తిసారుండు
కణికృష్ణు నంతరంగంబునఁ జేర్చి

యితనిచే లోకంబు లీడేరు ననుచు
మతి విచారించి యమ్మౌనిశేఖరుఁడు
సరస నొప్పెడి హేమసారకీర్ణ
సరసి యందులఁ గృతస్నానుఁ గావించి
పొంకంబుగాఁ దనపూర్వాంకపీఠిఁ
బంకజాతాసనభాసితుం జేసి
పరమగురుం డైనపద్మేశుహృదయ
సరసిజాంతరసీమఁ జక్కఁగా నిలిపి
కరము వేడుక మస్తకముమీఁద తనదు
కర మూఁది దక్షిణకర్ణంబులోన
స్వరవర్ణచరణార్థజాతాదివిధుల
సరణు లేర్పడఁగ నిశ్చలదయాదృష్టి
సరవిమై కృతిపురశ్చరణంబు మంత్ర
వరము యోగమును సర్వముఁ దేటపడఁగ
నుపదేశ మొసఁగి సర్వోన్నతు గాఁగఁ
గృపచేసె నక్కణికృష్ణు వర్ధిష్ణుఁ
దను నంటుకొనువారు తనయంతవార
లనుమాట జగతిఁ దథ్యము చేసె నతఁడ
కృతకృత్యుఁ డగు కణికృష్ణుఁ డామౌని
పతిపదాబ్జములకు భక్తిమై వ్రాలి

భజియింప నర్మిలి భక్తిసారుండు
నిజశిష్యుతోడ నన్నికటంబునందు
నకలంకయోగవిద్యాభ్యాసుఁ డగుచు
నొకగుహాంతరసీమ నుండె నయ్యోగి
విదితచారిత్రము ల్విని విని యొక్క
ముదుసలి తద్గుహాముఖముఁ బ్రత్యహము
నలికి ముగ్గులు వెట్టి యక్షత గంధ
ఫల పుష్ప ధూప దీపముల నర్చించి
వినుతించి మ్రొక్కి యవ్విధమునఁ బూజ
లొనరింపుచుండ నయ్యోగి*పంకేజ
దినమణి యొకకొన్నిదినములు చనఁగఁ
గను విచ్చి చూచి యోగసమాధిఁ దెలిసి
ముంగిలి నున్న యమ్ముదితతోఁ బలికె
నంగనా! నీచేయునట్టి యీభక్తి
కిచ్చమెచ్చితి వర మేమి కామించె
దిచ్చెద నీవచ్చు నీరాదు నాక
వినుపింతు నొకమాట విను మింకఁ దుదిని
వనజభవాండ మవ్వలను లోపలను
నిది యడుగఁగవచ్చు నిది రాదటంచుఁ
గాదుకక వర మేదికొను మిత్తు ననిన

* శేఖరుఁడు । అనుకంపమై కొన్ని యబ్దములో చనఁగ

26723
23.3.73.

ననురాగమునఁ బొంది యప్పు డాజరఠ
మునినాథునకుఁ గరములు మోడ్చి పలికె
బలుముల పగ దాయపగటుల పచ్చ
చెలువంబునకు గొంగ జిగిచిచ్చుఁగొఱవి
*నీటులమిత్తి వన్నెలవేలువిత్తు
పాటించిచూడ రూపము పాలి మాలి
తలఁపులరోఁత రోఁతలవీడుబట్టు
పొలుపొందు నిజభోగములవీడుకోలు
నగుబాటుగని జవ్వనపుముక్కుగొయ్య
యగునట్టి ముదిమి వాయఁగఁ జేసి నన్ను
లలితరూపవయోవిలాసము ల్గలిగి
విలసిల్లఁగాఁ జేయవే మౌనిచంద్ర!
యనుడుఁ బ్రసన్నాత్ముఁ డై భక్తిసారుఁ
డనుపమకరుణాకటాక్షవీక్షణము
నెలఁతపై నిగుడించె నిగుడించుటయును
నలరామపదరేణు వంటినయంత
శిల చట్టురూపేది చెలువ యైనట్లు
చెలువమెల్లను బ్రోది చేసినకరణి
వనజనేత్రునిపాదవనజంబు సోఁకి
తనరుచుఁ గుబ్జ సుందరి యైనకరణి

* నేటుఁతిత్తి, నీటులడొత్తి.

వెలఁది చల్లని నిండువెన్నెలనీటఁ
బులుకడిగినకల్వపూదూపు పోలెఁ
బరమయోగీశ్వ రాపాంగసంగమున
జరతోడఁ బాసి నిర్జరభామ యగుచు
నూరునిర్జితరంభయును నాసికాప్త
తారుణ్యజితతిలోత్తమయును జరణ
మంజీరరవజితమంజుఘోషయును
రంజితతనులతారమణతావిజిత
చిత్రరేఖయు నౌచుఁ జెన్నగ్గలించి
చిత్రంబు గాఁగ నచ్చెరుగాఁగఁబోఁడి
బెడఁగులై బెళకక బెళకుకన్నులును
గుడిగొని కలుకక కలుకుగుబ్బలును
నలువొంది నవ్వక నవ్వునెమ్మోము
మెలపున మెదలక మెదలువేనలియు
సన్నమై జడియక జడియునెన్నడుము
మిన్నయై మెఱవక మెఱయుమైదీఁగె
తోరమై తొలకక తొలకుపిఱుందు
చారుచేలంబు మించక మించుతొడలు
తెగడి కెందమ్ములఁ దిట్టక తిట్టు
చిగురులచాయ మించినపదంబులును

జిగితేనె చిందక చిందుపల్కులును
సొగసులై సొలయక సొలయుభావములుఁ
గలిగి యొప్పారు జగన్మోహనాంగి
చెలఁగి యమ్మౌనీంద్రు శ్రీపాదములకు
నతు లొనర్చుచు హస్తనళినముల్ మోడ్చి
నుతియింపఁ దొడఁగె సన్మునిలోకనాథు
నలసురాసురులకు నందంగరాని
చెలువంబు నీకృపచే నాకుఁ గల్గె
మౌనీంద్ర! మీమహామహిమాతిశయము
నేను వర్ణింపంగ నెంతటిదాన
నన విని హర్షించి యాకోమలాంగిఁ
గనుఁగొని పల్కె నుత్కంఠ దీపింపఁ
దరళాక్షి మత్ప్రసాదంబున నింక
నిరుపమసంపదల్ నినుఁ జెందఁగలవు
పరికింపఁగాఁ బట్టబద్ధకామినులు
పరిచారములు సేయుభాగ్య మందెదవు
నీమానసంబున నీలాహివేణి
మామకధ్యానంబు మఱవకు మనుచు
ననిచినఁ దదనుజ్ఞ నయ్యిందువదన
తనయింటి కరుగు నత్తఱి దైవికమున

నాపట్టణం బేలు నవవీవిభుండు
భూపాలనికర మింపుగఁ జేరి కొలువ
నెఱమించు గురిగింజనీలని నెక్కి
మెఱయుచు నావేళ మృగయానురక్తి
నరుగుచుఁ దనవచ్చినట్టిమార్గమున
నరుదెంచుచున్న యయ్యతివ నీక్షించి
మరుబారిఁ జిక్కి వేమఱు సొక్కి చొక్కి
యరు దంది మఱియు ఱె ప్పార్వక చూచి
తళదళుక్కన ధరాతలమున మెఱసి
నిలిచినమెఱుఁగో మానికములగనియొ
బంగారుప్రతిమయో భావజుకేలి
చెంగల్వచిలుకో పూచినకల్పలతయొ
కన్నెకయ్యమునకుఁ గాలు ద్రవ్వుచును
జెన్నొందు మరునిరా *చిలుకపావురమొ
యని తేజి డిగ్గి తోయజనేత్రఁ జేరఁ
జని గారవించి యచ్చన లాడువేడ్క
నాసతిఁ జతురంతయానాధిరోహఁ
జేసి తోకొనుచుఁ దేజీ నెక్కి మగుడి,
యక్కన్యరూపంబునందునం దగిలి
చిక్కి తక్కలగోత్రశీలనామముల

* చిలుకో పావురమొ

నరయంగ మఱచి నిజావాసమునకు
నరుదెంచి శుభవేళ నాకోమలాంగి
సిరి మించ దివిజు లచ్చెరు వంది చెలఁగ
వరవైభవముల నుద్వాహమై యంతఁ
బొలుపుమైఁ గమ్మవల్పులు పొడుముట్ట
నలరుటిండ్లను మణిహర్మ్యవాటికల
భువనజాకరముల భువనేశ్వరముల
నవిరళచంద్రశాలాంతరస్థలుల
నాలేమతోఁ గూడి యంగజకేళిఁ
దేలి తేలించి యెంతే సొంపు మెఱసి
తద్దయు నింతిపైఁ దగిలినప్రేమఁ
గ్రొద్దుగ్రుంకులు పొడుపులు రాత్రి పగలుఁ
దెలియ కీసరణి మత్తిలి రతికేళి
సలుపుచుఁ బెక్కేండ్లు చనినపిమ్మటను
గొమరుబ్రాయం బను కొమ రైనచెఱకు
నమలినపిప్పి నా నరసె వెంట్రుకలు
†పొడిబొడి నెరులతో బొమదోయిబిగువు
సడలినవిం డ్లనా జాఱె నొక్కింత
* మున్ను పి న్నెఱుఁగక ముదితతోఁ గూడి
కన్ను గాననిరీతిఁ గప్పెను బొరలు

†పొడిపడి. *మున్నె పెన్నెఱుఁగక.

ఫలియించి రస మింకుపంటచందమున
సాల పైననెమ్మేను స్రుక్కి వ్రళ్ళవారెఁ
దుదిని గామాంధునితోఁ బొందురోసి
వదలినగతి నింత వదలె ద్విజాళి
ముత్తరంబున వచ్చుముదిమిక్రొమ్మోసు
లొత్తినగతి మీస లొక్కింత నరసె
ముదుకఁడై యిట్లు కామకబుద్ధితోడ
నదవదఁ జెందు యయాతిచందమున
జనపతి యొకనాఁడు సతి విలోకించి
ననియె నేకాంతహర్మ్యంబులో నుండి
కటకటా! భూమి నెక్కడ లేనివింత
యిటఁ గల్గెఁ గంటివే యేణాయతాక్షి!
ముదిత నాథునికంటె మునుమున్న ముదియు
ముదితకంటెను బతి ముదియునే మున్ను
అరయ మజ్జనభోజనాదులు వయసు
లిరువురకును సమం బెన్నిచూచినను
దన కేల వచ్చె వార్ధకము నీ వేల
యినుమడించినచేవ నెనసి నానాఁటఁ
జెందినజిగితోడఁ జెట్టునడిగిన
పొదియకరణిఁ గాన్పించెద విపుడు

నెరు లింత నెరయవు నెమ్మోముచాయ
తఱుఁగదు చనుదోయి తరల దింతైన
వారిజనేత్ర! నీవయ సెక్కువచ్చు
కారణం బేమి నిక్కము చెప్పు మనిన
నొఱపుగాఁ బరపుపై నొకకరం బూది
చిఱునవ్వు మోవిపైఁ జిందులాడంగఁ
బయ్యెద యురజాఱఁ బాలిండ్లమీఁద
నొయ్యన హారంబు లుయ్యెల లూఁగ
నునుసిగ్గునిగ్గుకన్నుల నామతింపఁ
గొనగోళ్ళ వెడజాఱుకురులు దిద్దుచును
వినయ మేర్పడఁగ నవ్విభుదిక్కుఁ జూచి
యనియె నచ్చెలువ నెయ్యంబు రెట్టింప
భక్తిసారుం డనఁ బరఁగెడు భక్తి
ముక్తిదాయకుఁడైన మునివరేణ్యుండు
నగరాంతికమునఁ బన్నగభోగిశాయి
నగరిచెంగట గుహాంతరసీమ నుండు
నతనికిఁ గణికృష్ణుఁ డనుశిష్యుఁ డతఁడు
నతనియంతటివాఁడె యాకృష్ణయోగి
కవిసార్వభౌమవిఖ్యాతిఁ జెన్నొందు
భువనత్రయంబునం బురుషు లే దనఁగ

బాగొప్ప నచ్చోట భక్తిసాకుండు
యోగవిద్యాసక్తి నుండునవ్వేళ
మునుకొని తద్గుహాముఖముఁ బూజించి
కొనియుండ నాయోగికులవరేణ్యుండు
కారుణ్య మెసఁగ నాకడఁ జూచి దివ్య
తారుణ్య మీఁగతి దయచేసె నాకు
నది యోగివరదత్త మైనది కానఁ
జదర దెన్నటికి నోక్షితిపాల! నీవు
వలసిన నయ్యోగివల్లభపాద
జలజముల్ చేరి నిర్జరభావ మొందు
మనుఁడు రాజసము నహంకార మెసఁగ
మనుజనాథుఁడు సభామంటపస్థలికి
నరుదెంచి సింహాసనారూఢుఁ డగుచు
బరిచారకులదెసఁ బరికించి పలికె
ఫణిశాయిమందిరప్రాంతంబునందుఁ
గణికృష్ణుఁ డనుపేరి కవి యున్నవాఁడు
మతిలోన మీ రనుమానింప కరిగి
యతని నేఁ బిల్చెద నని తోడితెండు
అని పిల్చి పంచిన నాపరిజనులు
చని కణికృష్ణు నచ్చటఁ బొడఁగాంచి

తనయున్నచోటికిఁ ధరణివల్లభుఁడు
నిను దోడితెమ్మని నియమించె మమ్ము
ననఘాత్మ విచ్చేయు మనవుడు గురుని
యనుమతిఁ గణికృష్ణుఁ డవనీశుకడకు
నేతేర రాజసం బెసఁగ భూనాథుఁ
డాతని నుచితాసనాసీనుఁ జేసి
కర మర్థిఁ బలికె నోకణికృష్ణ! మాకు
గురుతరుం డగు భవద్గురుని సేవింప
వేడు కయ్యెడి నిదె వేవేగఁ బోయి
తోడితెమ్మనుచు నందుల కేమి వినుము
కవిత నీవలెఁ జెప్పఁగా రా దటంచుఁ
గవు లెల్ల నినుఁ బెక్కుగతుల వర్ణింప
విని విని యిటకు రావించితిఁ గవిత
వినఁగోరి యిప్పుడు విఖ్యాతి గాఁగ
సిరి మించుసొమ్ములు చీనాంబరములు
హరులదంతులతోరహత్తుగా నిత్తు
వరరసరీతి భావవ్యంగ్యముఖ్య
పరిపూర్ణ శుభశబ్దబంధంబు గాఁగ
ననయంబు నీనేరు పంతయు మెఱసి
తనమీఁద నొక్కపద్యముఁ జెప్పు మనిన

నానీచనరపాలుఁ డాడువాక్యములు
వీనుల నిడక యవ్వేళఁ దాపసుఁడు
నెరుసరికరిఁ జూచి నిగుడి కోపించు
తెఱఁగునఁ గనలి గద్దియ డిగ్గనుఱికి
శ్రీమనోహరపదాశ్రితచక్రవర్తి
మామకగురుఁడు సామాన్యుఁడే తలఁప
నీరధు లాపోశనించినయతఁడు
కారించి యరకాలఁ గనుచూపినతఁడు
కడగంట నమృతాంశుఁ గన్నట్టియతఁడు
కడలిఁ ద్రావెడువహ్నిఁ గ్రక్కినయతఁడు
పుట్టి యేగినవారు పుట్టినవారు
పుట్టనుండినవారు భువి క్రింద మీఁద
నక్షపాదునిఁ జెప్పినట్టిచోఁ బూర్వ
పక్షంబు లగుదు రెప్పాటుననైనఁ
దోయజభవశివాదుల లెక్కగొనఁడు
నీయున్నచోటికి నేఁ డేల వచ్చు
రూపింపఁ జక్కెరరుచి గొన్నయతఁడు
వేఁపచే దడుగునే వివరించిచూడఁ
గమలసంభూతశంకరముఖ్యసురల
కమితంబు లైన బ్రహ్మాండకోటులకు

నేలిక యగుశౌరి నెన్నఁడు నాదు
వాలుక నిను నెన్నునా? దుర్మదాంధ!
నీవు లక్ష్యమెనాకు? నీ విచ్చునట్టి
యీవి లక్ష్యమె? తుది నిచ్చితివేని
యలవి ననిత్యంబు లసుఖంబు లైన
శిలలు లోహంబు లిచ్చెద వింతెకాని
యిభరాజపాలకుఁ డిచ్చినయట్టు
లుభయవిభూతులు నొసఁగ నోపుదువె?
దానవాంతకుఁ దక్కఁ దక్కినయట్టి
మానవాంతరమున మానవాంతరము
వేయైన భజన గావించుట వినుతి
సేయుట నా కన్నచెలియలి వావి
నరనాథ! నీమీఁద నను జెప్పుమంటి
హరి హరి! యెట్లు నో రాడె నీ కనిన
భీషణుఁ డగుచు విభీషణుమీఁద
రోషించుదశకంఠురూపు దీపింప
బొమముడిఁ గదుర చూపుల నిప్పు లురల
భ్రమితాత్ముఁడై యోష్ఠపల్లవం బదర
మోమెల్ల జేవురుముద్దచందమున
పోమించఁ గణికృష్ణుఁ జూచి యిట్లనియెఁ

దద్దయు నిన్ను నాదరమునఁ బిలిచి
పెద్దచేసిన నేల ప్రేలెదు నన్ను
నివ్విటఁ బొగడుకవీంద్రులలోన
నెవ్వరిఁ బోలుదు రీవు నీగురుఁడుఁ
బెరిమెఁ బోనిమ్మని ప్రియము గావింప
నరిమీఱి పల్కె దున్మత్తుచందమున
నీ వనఁగా నెంత నీగురుం డెంత
నీ వేల యతఁ డేల నీవు *నాతఁడును
దండిమై తన యేలుధారుణిలోన
నుండక చనఁ డింక నుండితి రేని
దండింతు ననుఁడు నత్తాపసోత్తముఁడు
మండుచుఁ బలికె నమ్మనుజాధమునకుఁ
గావించు తపమెల్లఁ గనలినఁ జెదరుఁ
గావున శపియింపఁ గా దని కాక
నీచేనితనమును నిన్ను నీక్షణమ
నీఱు సేయఁగ నోపనే యింక నేల
నిన్నుఁ గన్గొనరాదు నీ వేలుధరణి
నున్నఁ బాపము చెందు నోరి పాపాత్మ!
యని వానిఁ జూడక యచ్చోటు వాసి
దినకరబింబంబు దిక్కుఁ గన్గొనుచు

*నీగురుఁడు

సరభసగతి భక్తిసారుఁ డున్నెడకు
నరుదెంచి తత్క్రమం బంతయుఁ దెలిపి
యీపాపమతి యేలు నిలలోన నున్నఁ
బాపంబు చెందు నోపరమమునీంద్ర!
యున్నతి మీపాదయుగళంబు నాత్మ
నెన్నుచు నిటమీఁద నిచ్చోటి కైనఁ
బనివిని యెద నంచుఁ బదముల కెరఁగి
వినుతించుశిష్యుని వీక్షించి పలికెఁ
దనయ! నీ వొల్లనిస్థల మిది యేల
నినుఁ బాసి యుండంగ నేర్తునే యేను
ఏ వత్తు నీవెంట నే వచ్చినంత
నా వెంటనే వచ్చు నాగేంద్రశాయి
యతని వెంబడి వత్తు రఖిలదేవతలు
నితరంబుఁ దలపోయ నేల నీకనుచు
గ్రక్కున నచ్చోటు గదలి యుగ్రంపుఁ
జక్కి నొప్పెడి శేషశాయిసన్నిధికి
నేతెంచి యాయిందిరేశ్వరుఁ గాంచి
నాతండ్రి! జగదేకనాథ! గోవింద!
భక్తవత్సల! కృపాపరతంత్ర! భుక్తి
ముక్తిదాయక! జగన్మోహనాకార!

ఫణిశాయి! నీభక్తభక్తుఁడై నట్టి
కణికృష్ణుఁ డిచటిభూకాంతుతో నలిగి
యరిగెడు నిటఁ బాసియతనితో నేను
నరిగెద నింక నీయహిశయనంబు
మడఁచి బాహాదండమధ్యంబునందు
నిడికొని నీవు నీయెలనాఁగఁ గూడి
నావెంట వేంచేయు నన్ను మన్నించి
వేవేగ నాకూర్మివింద! గోవింద!
యని యొక్కపాటచే నారమానాథు
వినుతి చేసిన భక్తివివశుఁడై యతఁడు
వెనుపొందఁ బలిచిన వెనుబాపచాపఁ
దనచంక నిఱికి పద్మాయుతుం డగుచు
మునుకొని చనుచున్న మునికులోత్తంసు
వెనువెంటఁ బాయక వేంచేయునప్పు
డినకులుం డడవికి నేగుచోఁ బౌర
జను లెల్ల నతనిపజ్జను బోవునట్లు
నిజవాసములు డించి నిఖిలదేవతలు
భుజగతల్పుని గొల్చి పోవ నత్తఱిని
కులగిరు ల్గ్రుంగె †దిక్కుంభులు గ్రుగ్గ
జలరాశివర్గంబు చలచల మఱఁగె

†దిక్కులు బ్రక్క లయ్యె.

నుడుపంక్తి చెదరె సూర్యునివేగ మడరెఁ
వడఁకె శేషుఁడు ధరావలయంబు వ్రేలె
నీరీతి జగమెల్ల నిట్టట్టు వడియె
నారసిచూచిన నది యట్ల కాదె
హరిభక్తు లలిగిన యది నివారింప
హరపరబ్రహ్మాదు లైన నోపుదురె
నెట్టన సురనాథు నిరసించుతపసి
తిట్టు దాఁకినయట్టిదివియును బోలెఁ
గప్పు మీఱినయట్టి కావిరి విరిసెఁ
గప్పి నల్గడల చీఁకట్లు గ్రమ్ముచును
ఆమహీపతి యేలునట్టిపట్టణము
సీమయు నవ్వేళ శివపాడు వైవ
భావించి మంత్రులుఁ బౌరు లవ్విధము
భూవిభుతోడ నద్భుతముగాఁ జెప్పఁ
గాంచి యేలెడుమహీకాంతుఁ డత్తెఱఁగు
గాంచి వారలు వల్కుక్రమ మాలకించి
తనుఁ గట్టుత్రాడును దనుదానె తెచ్చి
కొనునట్లు నాయవగుణ మింత సేసె
నవి తనసేయుమహాపరాధంబు
మనమునఁ దెలఁచి వేమఱు భీతి నొంది

యయ్యోగివరుచిత్త మేరీతిఁ గరఁగు
నియ్యపరాధ మిం కేమిటఁ బాయు
నేను గావించిన దిది మహాద్రోహ
మైన నాహాని కృపాకరుం డగుట
వరశరణాగతవత్సలుం డగుట
శరణన్నఁ గాచు నిశ్చయ మింతకంటె
నరయంగ మఱి యుపాయము లే దటంచు
సరివోరు భయము విస్మయ మాత్మఁ బొదలఁ
దడయక మంత్రులు తనవెంట నడువ
నడుగులు దొట్రిల్ల నలయిక వొడమఁ
బెదవులం దడుపుచుఁ బెం పెల్లఁ దక్కి
యదపేది తన్మార్గ మరయుచు వేగ
నరిగి యేగుచున్న యయ్యతిచరణ
చరణాబ్జములఁ జక్క సాగిలి వ్రాలి
తొడబడి రెండుచేతులఁ బాదయుగము
విడువక వడి వెక్కి వెక్కి యేడ్చుచును
జలమతి ద్రోహి నృశంసుండ మిగులఁ
జులుకనివాఁడ నసూయాపరుండ
జడుఁడఁ దామసుఁడ వంచకుఁడఁ గష్టుఁడను
బుడమి నెవ్వరిసరిఁ బోలనివాఁడ

నమరేంద్రవంద్య! సర్వాపరాధములు
క్షమియింపు కృపఁ జూడు సకలశరణ్య!
తనయుండు నేరక తప్పుఁ జేసినను
జనకుండు కోపింపఁ జనునె యోతండ్రి!
యని పెక్కుభంగుల నభినుతుల్ సేయ
మనమునం గరుణించి మహీవల్లభుఁడు
హరిచక్రమున కోడి యత్రినందనుఁడు
సిరివరు వేఁడ నాశ్రితవత్సలుండు
సొలయక యంబరీషుని వేఁడు మనిన
చెలువున నాహానిశేఖరుం డనియెఁ
బ్రణతులచేఁ గాని ప్రణుతులఁ గాని
కణికృష్ణు వికసింపఁగాఁ జేయ వేని
వేమాఱు న న్నెంత వేఁడిననైన
మామకభక్తుండు మగుడ కే రాను
రమణతో నియ్యపరాధ మయ్యోగి
క్షమియింప కేమిను క్షమియింప ననిన
క్షితినాథుఁ డాకణికృష్ణుపాదముల
కతిరయంబున వ్రాలి యార్తరావమునఁ
గన్నీరు దొరఁగ గద్గదకంఠుఁ డగుచుఁ
ఖిన్నదైన్య మేర్పడ సన్నుతింప

నవిరళం బగుసహస్రాపరాధములు
సవరించి తుది వచ్చి శరణుచొచ్చినను
ఘను లైనవార లాకరటి నేరములు
మనమునఁ బెట్టక మన్నింతు రెపుడుఁ
గావునఁ గరుణమై గణికృష్ణయోగి
భూవరు *చేయుతప్పులు మది నిడక
యతఁడును దాను నయ్యతిపాదునకు
నతులు గావించి మన్నన సేయు మనిన
సంతసింపుచు భక్తిసారయోగీంద్రుఁ
డెంతయుఁ బ్రీతుఁ డై యెలమి నెక్కనఁగఁ
జిరతపోనిధి యైనశిష్యుండుఁ దాను
నరుదెంచె మగుడి పూర్వాశ్రమస్థలికిఁ
గ్రేపువెన్జనుగోవుక్రియ భోగిశాయి
యాపద్మయును దాను నతనితోఁగూడఁ
జనుదెంచె నతనితో సకలదేవతలుఁ
జనుదెంచి నిజనివాసముల నెక్కొనిరి
యోగీంద్రుఁ డంత ము న్నుండినయట్టి
నాగేంద్రతల్పునినగరి కేతెంచి
యాదేవదేవు దయామృతాంభోధి
వేదగోచరు భక్తి వినుతిఁ గావించి

* చెయ్యా [illegible]

ఫణిశాయి! కాంచికాపట్టణాధీశ!
కణికృష్ణుఁ డిచటికిఁ గ్రమ్మఱ వచ్చె
నీవును నింక ము న్నట్టిచందమున
శ్రీవధూమణిఁ గూడి శేషతల్పమునఁ
బవళింపు మని యొక్కపద్య మొనర్ప
భువనైకతల్పుఁ డప్పుడు ముదం బెసఁగ
నాయోగివరుఁ గూడి యనురక్తి వెంటఁ
బోయివచ్చినరీతి భువనంబు లెఱుఁగ
సవ్యహస్తంబు మసముక్రింద నునిచి
సవ్యేతరముఁ గటిస్థలిమీఁదఁ జాఁచి
కడలికన్నియ పాదకమలంబు లొత్త
నుడురాజు తెలి మించు నురగేంద్రుమీఁదఁ
బుండరీకముమీఁదఁ బొలుపొందునట్టి
గండుతుమ్మెదజేనిగతి నొప్పు మిగిలి
శయనించి తొల్లింటిసరవి నిం పొంది
యయకరుం డైయుండె నదికారణమున
ధారుణిమీఁద నందఱును యథోక్త
కారీశుఁ డని యెన్నఁగడగి రా వేల్పు
చరణాబ్జముల వ్రాలుజనపాలుఁ జూచి
కరుణించి మంత్రివర్గంబుతోఁగూడఁ

బురమున గనిచి యప్పుడు భక్తిసారు
నురగేంద్రతల్పుని నురుకృపాంబుధిని
సేవించి మఱియు నచ్చినభక్తిఁ బ్రణుతిఁ
గావించి యంతరంగము భక్తిరసము
వెలికి నుప్పొంగినవిధమున నేత్ర
జలజాతయుగళి బాష్పములు బిట్టడర
గోపాలపాలక ! గోవింద ! కృష్ణ!
నాపాలిదైవమ ! ననుఁ గన్నతండ్రి !
భావింప బ్రహ్మాండపటలసంతతులు
నీ వాకుమన్నపూనిక నాడు; నట్టి
జాడ నొప్పెడురమాస్వామి ! యే నిప్పు
డాడించుకైనడి నాడితి వీవు
ఫాలాక్షనుత ! భక్తపరతంత్ర ! నీదు
సౌలభ్యమే మని సన్నుతించెదను?
అని పాదములమీఁద నందంద వ్రాలి
ఘనతరసంతోషకమలధిఁ దేలి
గుఱి మీఱు తొలిపల్కుకొన వేల్పుమ్రానఁ
దఱిఁ బండుపంట నా ద్రావిడభాషఁ
గృతకృత్యజననమస్కృతియు లోకోప
కృతియునుంగా నొక్కకృతి సంఘటించి

యంత క్షీరాహారి యై శిష్యుతోడ
నంతరంగమున శ్రీహరిఁ బాదుకొలిపి
వేడుకతో యోగవిద్యానురక్తి
నేడునూఱేఁడు లయ్యైరవున నుండి
యటమీఁద నామూర్తి నామూర్తి యగ్ర
తటమున నిలుచున్నధరచక్రధరుని
యాసరి శయనించునట్టిగోవిందు
నాసీనుఁడై యున్నయట్టి లక్ష్మీశుఁ
దలఁపులో నిడుకొని తత్పాదభక్తి
సొలపులు మీఱ నచ్చోళమండలము
వెడలి తీర్థంబులు విపినాంతరములుఁ
గడచి శిష్యుఁడుఁ దానుఁ గడుసంతసమున
భూరివారిమరందపూరకహ్లార
నారకాసారప్రసారవిస్తార
సారసబిసగణాస్వాదనలోల
వారణమదగంధవళితాళినాథ
విలసిత మైనకావేరిచెంగటను
వలువొందు కుంభఘోణమున కేతెంచి
భాసితగోపురప్రాసాదతతుల
భాసిల్లు మణిమంటపంబులోపలను

నెరయఁ దెమ్మరదూది నించి చూపట్టు
పరుపుపై నొసపరిబాగు లేర్పడఁగఁ
బవళించి శ్రీదేవిపాలిండ్లబటువు
కవమీఁదఁ బాదపంకజములు సాఁచి
శిరముక్రిందట నొకచెయిఁ జేర్చి యొక్క
కరము బిత్తరముగాఁ గటిమీఁదఁ జాఁచి
వీనులఁ గదిసిన వెలిదమ్మికన్ను
గోనల నమృతంబుఁ గురియుచునుండఁ
గడలుపిం జెలు వారఁ గట్టినపసిఁడి
పాడలు రెట్టింపుసొంపులు దువాళింపఁ
గఱకువేయంచులకత్తిచా లెడయు
మెఱసి వేడము గొన్నమెఱుపు లైయొప్ప
నిషువాలుపుత్తడినెట్టంబుపసలు
బెడఁగు లై నలుగడఁ బేరెముల్ వార
ముద్దులమొసలిసొమ్ములచకచకలు
తద్దయుఁ జెక్కుటద్దముల నర్తింప
నెఱమించు లొదవుమానికములతేని
మెఱపులు డొందంబుమీఁదఁ *గ్రేళ్ళుఱుక
జిగిదమ్మిమోముచే శీతాంశుసొంపు
నగునత్పృష్టామృతనాథనామకుని

*బెల్లురక, గెల్లురక

బరమాత్ము నాశార్ఙ్గపాణి దర్శించి
ధర సాగి మ్రొక్కి యెంతయు సన్నుతించి
పరిపూర్ణ మగు భక్తిపారవశ్యమునఁ
బరికించి వెండియుఁ బ్రణుతింపఁ దొడఁగె
భద్రనాగేంద్రంబు పైఁ బవ్వళించి
నిద్రించె దేటికి నిర్నిమిత్తముగ
నీతఱిం బవళించి తేమికారణము
నాతోడఁ జెప్పవే ననుఁ గన్నతండ్రి!
ఘనతరం బైనచక్రము కేలఁ బూని
చెనఁటిరక్కసులఁ ద్రుంచినబడలికయొ
జలరాశిఁ జొచ్చి రాక్షసు లగీటణఁచి
చెలఁగి వేదములు దెచ్చినబడలికయొ
క్షీరసింధువు మథించియుఁ గ్రుంగకుండఁ
జేరి మందరము మోచినబడలికయొ
ముఖదంతకోరకమున జగత్త్రయము
నిఖిలభారంబు నానినబడలికయొ
పైకొన్నయుక్కుకంబముఁ గొనగోళ్ళఁ
జేకొని వ్రక్కలించినబడలికయొ
జగము లీరేడును చక్కనియడుగు
చిగురుటాకునఁ గొలిచినబడలికయొ

గండగొడ్డట రాజకంఠనాళములు
చెండి చెండాడివైచిన బడలికయొ
దండకావనమున దనుజవర్గంబుఁ
జెండివైచుచుఁ జరించినబడలికయొ
కౌరవాధిపునితోఁ గనలి తత్పురము
సీరాగ్రమునఁ బెకల్చినబడలికయొ
యలవి మీఱంగ గోపాంగనామణుల
చెలువంపురతులఁ దేల్చినబడలికయొ
మేలిమితురగంబుమీఁదట నెక్కి
లీల వయ్యాళిఁ దోలినబడలికయొ
యీయెడ నాతోడ నింతయుఁ దెలియ
మాయన్న యెఱిఁగింపుమా యన్న నపుడు
మునినాథువిన్నపమునకు డెందమున
ననయంబు హర్షించి యాశార్ఙ్గపాణి
తల యెత్తి చూచి యాతనితోడఁగూడఁ
బలుమఱు సరసత భాషించి మెచ్చి
సవిభూతికముగ నిజస్వరూపంబు
నవిరళగతిఁ జూప నయ్యోగివరుఁడు
నలమయూరపురంబు నుండివచ్చి
యలవి మీఱినకాంచికాంతికస్థలిని

జెన్నొందు శారదాసింధుపుచెంతఁ
బన్నగరాజతల్పంబున నేను
మును గనుఁగొన్నయీమూర్తినే యిచటఁ
గనుఁగొంటి నాతపోగరిమ యెట్టిదియొ
యనుచు ననంతవేదాంతార్థవితతి
బనుపడఁగా శార్ఙ్గపాణి మీఁదటను
స్తవరూప మగుప్రబంధముఁ జేసి మఱియు
భువనమోహనమూర్తిఁ బుండరీకాక్షు
నావేల్పువేల్పు రెప్పార్పక మఱియు
సేవించి యందునం జిక్కి చొక్కుచును
సప్తశతద్వయసంవత్సరములు
ప్రాప్తయోగాభ్యాసభరితుఁడై యుండె
నాద్యుఁ డాఫణిశాయి యది కారణముగ
నుద్యోగశాయి యై యుండు నెప్పుడును
అటమీఁద నామూర్తి నాత్మకంజమున
ఘటియించి కతిపయగ్రామముల్ గడచి
యలఘువైభవముల నమరపట్టణముఁ
బొలుచుశార్దూలాఖ్యపురవరంబునకు
నరుదెంచి శూర్పంబు లమ్మెడువాని
సరవిఁ దత్పురవీథి సంచరింపంగ

నాసమీపము పంచటరఁగుపై నొక్క
భూసురేంద్రుఁడు వటుపుంజంబుఁ గూర్చి
స్వరవర్ణములు తదుచ్చారణశక్తి
గర మొప్ప వచియింపఁగా శిష్యసమితి
*యప్పుడు తమయుపాధ్యాయులమోము
తప్పక చూచి యెంతయుభయం బెసఁగఁ
బలుమఱు మునివ్రేళ్ల పనస లెన్నుచును
మెలిగొన్నశిఖ లింత మిటిమిటిపడఁగ
నిడుసాగిలగ మెడల్ నిక్కించి బిగువు
సడలి యోష్ఠంబులు సాఁచి దంతములు
వెలువడ నొండొరుల్ వివృతాస్యు లగుచు
వలనొప్ప సారెకు వల్లించుకొనుచు
నుండ నవ్వేళ నయ్యోగివల్లభుఁడు
దండ కేతేర నాధారుణీసురుఁడు
నితరు లెవ్వరుఁ దను నెఱుఁగ రాకుండ
నితరవేషము ధరియించి యేతెంచు
పరమపావనుఁ డని భావింప లేక
పరునిగాఁ దలపోసి పామరబుద్ధిఁ
జదువు చెప్పుట మాని చదివెడువాండ్ర
నదలించి నిలిపిన నయ్యోగివరుఁడు

*అప్పుడందఱు న.పా

నాసన్న మెఱిఁగి తా నచ్చోటు వాసి
యాసన్నవీధికి నరిగె నవ్వుచును
ఆతరవాతఁ దా నాతరవాయి
*యేతరి యోజ రు వ్వియఁబో నంతఁ
దనకును దనశిష్యతతికిని ముందు
వెనక దోఁపకయున్న వేఱొండువిప్రు
నడుగఁబోయిన వాఁడు నారీతి నొండు
నుడువనేరక మూఁగనులివున నున్నఁ
దలపోసి మనము ముందర వేదపఠన
సలుప మేదరిరీతిఁ జనుదెంచె నొక్కఁ
డతని శ్రీహరిదాసుఁ డనక యిందఱము
మతిలోనఁ గడు నవమానంబు సేయ
నెట్టనం దనభక్తు నిరసింప శౌరి
బెట్టుగా వాఙ్ముద్రఁ బెట్టినాఁ డనుచు
ననుతాప మొదవంగ నతఁ డెట్టిఘనుఁడొ
యనుచు నందఱుఁ గూడి యాజాడఁబట్టి
యరిగి వేఱొకచోట నతిభానుకోటి
కిరణుఁ డై యున్న యోగిని విలోకించి
ప్రణుతించికొనుచుఁ దత్పాదపద్మములు
ప్రణుతులయ్యాలోకపావనమూర్తి!

*యొజ్జ యుఁర్వ్యం బోయినంత, యోర్పురు వీయబోనంత

బ్రహ్మణ్యమునివేద్య ! భవరోగవైద్య !
బ్రహ్మయోగీంద్ర ! కృపానిధీ ! యేము
నెన్నంగఁ జేసిన యెల్లనేరములు
మన్నించి మాకు బ్రాహ్మణ్యంబు గలుగ
దేవరనిగమోపదేశంబు మాకుఁ
గావింపు మని పలుకఁగ మౌనివిభుఁడు
భావజగురుపాదపద్మసంసక్తుఁ
డై వారితో మాటలాడ నైపమిని
వలకేలికొన నల్లవరిగించ గిల్లి
యలవిప్రగణముపై నడరించుటయును
రామునిశ్రీపాదరజముచే రాయి
రామ యైనట్లు వారలజిహ్వలందుఁ
బాషాణతృణజడప్రాయ మైనట్టి
భాష నిజస్వరూపమునఁ జెన్నొందె
నాదటఁ దత్క్రియ యర్థంబు దెలుపు
వేదంబు నెఱిఁగి భూవిబుధు లుప్పొంగి
వలగొని యయ్యోగివరునకు మ్రొక్కి
యలరి గృహంబుల కరుదెంచి రంతఁ
గావున హరిభక్తి గలిగినవారు
భావింపఁ ద్రైలోక్యపావనాధికులు

మౌనీంద్రుఁ డంతఁ ద న్మార్గంబుఁగడచి
యానగరాధీశుఁ డగు దానవారి
సదనంబు వలచుట్టి చరియించుచుండ
సదనంబులో రమాసహితుఁ డైయున్న
యాతపసులభాతి నతనినీక్షించు
కౌతుకం బతనిపైఁ గరుణయుఁ బెనఁగ
నామౌని యేదెస కరుదెంచెఁ దాను
నాముఖం బైకరుణాపాంగతతులఁ
గప్పుచు నమ్మౌనిఁ గనుఁగొనఁ దొడఁగె
నప్పుడు హరిపాదుఁ డను విప్రవరుఁడు
యాగకర్మారంభుఁ డై యేగుదెంచి
యాగాంతరాత్మకుం డైన యావేల్పు
నురుభక్తి మైషోడశోపచారముల
నరవిఁ బూజించి యంజలిచేసి మ్రొక్కి
యాగాగ్రిపూజార్హుఁ డైనట్టి దివ్య
యోగివాఁ డని చూపునొప్పు దీపింపఁ
గరమర్థిఁ బరివృత్తకంధరుం డైన
హరిఁజూచి యేమకోయని వెఱఁ గంది
పరికింప నిట యెట్టిపరమయోగీంద్రుఁ
డరుదెంచి యీచక్కి నరుగుచున్నాఁ డొ

కడుఁ జోద్యమని తదాగారంబు వెడలి
వడిసేగి తానును వలచుట్టుకొనుచు
నందంద నలుదిక్కు లరయుచువచ్చి
ముందరిదెస జగన్మోహనాకృతిని
వికసితధవళారవిందమధ్యముల
మకరందరేఖలమాడ్కి నెమ్మేన
ధవళోర్ధ్వపుండ్రమధ్యముల శ్రీచూర్ణ
మవిరళరేఖ లైయనువొందుచుండ
రవిసుతాగంగాతరంగముల్ రెండు
కవగూడియొప్పెడి కరణి నెంతయును
దులఁగించు నళినాక్షతులసికామాలి
కలుకంబు కంఠలగ్నంబు లైయొప్ప
నొప్పుచునున్న య య్యోగీంద్రుఁగాంచి
ముప్పిరిగొనుమోదమునఁ జేర నరిగి
పాదపద్మములపైఁ బ్రణమిల్లి విష్ణు
పాదకోవిదుఁ డంతఁ బ్రణుతిఁగావించి
యయ్యా! నాకావించు యాగంబు సఫల
మయ్యె నీదర్శనంబబ్బుటవలన
నదె యాగశాల నీవటకు వేంచేసి
తుదలేనికృపఁ గృతార్థుని జేయవలయు

నోజతో నీదాసుఁ డొనరించు నగ్ర
పూజ నీ వవధరింపుము మానిచంద్ర!
యపుడు నాయజ్ఞంబు యజ్ఞమైయొప్పు
నపుడుగదా కృష్ణుఁ డదియొప్పికొనును
గావున నీభృత్యుఁ గరుణించియటకు
వేవేగ దేవర వేంచేయవలయు
నని వెండియును జరణాంబుజాతముల
వినతుఁ డై లేవక వినుతిఁగావింపఁ
గరుణించి య య్యోగికంఠీరవుండు
హరిపాదకోవిదు నలమిలాలించి
వెనుకొని యతఁడు సేవింపుచురాఁగఁ
జనుదెంచె న య్యాగశాలలోపలికి
నంత నావిష్ణుపాదాహ్వయసూరి
సంతసంబున భక్తిసారయోగీంద్రు
ననుపమభద్రపీఠాసీనుఁ జేసి
యనువొంద నర్ఘ్యపాద్యాదుల నొసఁగి
మును చేదిభూపాలముఖ్యులు చూడ
వనజాక్షునకు ధర్మవసుధేశ్వరుండు
సవరించు నగ్రపూజయుఁ బోలె నపుడు
నవనంబు గనుఁగొనఁ జనుదెంచు జనులు

దినకరనిభులైన ద్విజులు ఋత్విజులు
గనుఁగొన నాగమోక్తప్రకారమున
రంగైనకనకపాత్రమున న మ్మౌని
పుంగవునకు నగ్రపూజఁ గావించెఁ
గావింప ఋత్విజుల్ గని కోప మెసఁగ
నావిష్ణుచరణు నందంద తిట్టుచును
సర్వశాస్త్రజ్ఞులై చర్చింప వేద
పర్వతములవంటి బ్రాహ్మణు లుండఁ
బేర్చి బృహస్పతి పెకలివచ్చినను
జర్చింపగల ఘనశాస్త్రు లుండంగ
నశ్వమేధాదిపర్యంతముల్ దెలిసి
శాశ్వతమతు లైన శ్రౌతులుండగను
మనమున భయ మింతమాని యీయున్న
*ఘనులనందఱ గట్టకడఁ బారవైచి
యెవ్వనినో తెచ్చి యితరులు తన్ను
నవ్వ నిందఱ నట్టనడుమను బెట్టి
యగ్రిజన్మల కహాణమగుచు శోభిల్లు
నగ్రిపూజన మిచ్చు టది యెట్టులోరి!
†యోజమాలినవాజ వోరిప్రోవాత్య
నీజన్మమంతయు నేఁడు ఫలించె

*గట్టకట ! †మాలినవాఁడ

జగతి నెవ్వరు నీకు సరిలేరు నీకుఁ
దగునాతఁ డతనికిఁ దగుదువు నీవు
భాగ్యంబు చేసితి బంధుల యెదుట
యోగ్యుండ వైతి వీయుర్వి నెన్నంగ
వైదికుం డని జను ల్వర్ణించిచూడ
నీదు బ్రాహ్మణ్యంబు నేఁడు సిద్ధించె
యాగమంతయు సాంగ మయ్యె నారొర !
నీగుణంబుల నెన్న నేర్తుమే యేము
అనుచు నొండొరు మోము లాగ్రహావృత్తిఁ
గనుఁగొని నిడువాలు గడ్డంబు లదర
జగడించి కెరలుచుఁ *జంకపుస్తములు
దిగజార వదలఁగట్టిన పంచె లూడఁ
దొట్టిపెంజెమటలు దొఱఁగ ఫాలముల
దట్టంపుఁ బట్టెవర్ధనములు గరఁగఁ
బ్రాఁకుబన్నులు వెలిఁబడఁగ బాహువులు
పీఁక మైఁ జాచియ వ్విప్రుఁ దిట్టుచును
గడపట వీని సంగడి నింతనుండి
కుడువకుం డెవ్వఁడుఁ గుడిచినవాని
†బొంపిరి జన్నిదమ్ములు త్రెంపివైచి
పెంపెల్లఁ జెడఁగొంపఁ బెకింపవలయు

*జంకలప్రస్థ జంకలపుస్థు †బంపిరి.

నని పోవ నుద్యుక్తులై యున్నవారిఁ
గనుఁగొని య య్యోగికంఠీరవుండు
మును మరుత్తునియాగమునకు సంవర్తుఁ
డనిమిషగర్వంబు లడఁచుచందమున
హరిపాద ! వెఱవకుమని యాదరించి
సరగున హృదయకంజము శౌరిఁజూచి
హరి, రమాపతి, సహస్రారాంకపాణి,
వరదాయి షడ్గుణైశ్వర్యసంపన్ను
గాఢతరాజ్ఞానగర్వాంధ విప్ర
మూఢులవదనముల్ ముద్రించి నట్లు
నీపాపసేవకు నిండిఱిచినట్టి
యీపాపమతుల యేపెడయ నివ్వేళఁ
దలఁపులోపలి శేషతల్పు నాలోన
వెలుపల నీదివ్యవిస్ఫూర్తిమూర్తి
వేవేగ జనులెల్ల వెఱఁగందికొనుచు
సేవింపఁగాఁ బ్రకాశింపించు మనుచు
హృద్యంబుగా లోకహితముగా నొక్క
పద్యంబు సవరింపఁ బంకజోదరుఁడు
నామాని శీతాంశు నగ్రభాగమున
సోమార్కకోటుల సొం పగ్గలించి

శ్రీరసానీళలు సిరిమించు హస్త
సారసంబుల నిజచరణంబు లొత్త
మణిమయ కంకిణీమంజీరకాంతి
గణసముజ్జ్వల పాదకమల యుగ్మండు
కనకచేలావృతఘంటికాఘటిత
ఘనసప్తకీశోభికటి చక్రతలుఁడు
బంధురోడ్యాణ శంపాలతాజఠర
బంధరోమాళి షట్పదపంక్తి యుతుఁడు
సందీప్తదరసుదర్శన గదా శార్ఙ్గ
నందకయుత సమున్నత కరాబ్జుండు
శ్రీవత్సకౌస్తుభ శ్రీవనమాలి
కావరచందన కలితవక్షుండు
వరహీరదర్పణోజ్జ్వల గండయుగళ
నిరుపమచాంపేయ నిభనాసికుండు
నాకర్ణవిశ్రాంత హరిణాంబుజాత
నీకాశకరుణాంక నేత్రభాసితుఁడు
చారుమందస్మిత చంద్రికాసార
పూరబింబాధరభూషితాననుఁడు
నకలంకకంకణహారకేయూర
మకరకుండలదివ్యమణికిరీటుండు

నగుచు భోగీంద్రశయానుఁ డై శేష
ఖగరాజసేనేశ ఘననిత్యముఖులు
వ్యాసాంబరీష రుక్మాంగద కపిల
వాసిష్ఠముఖ భాగవతులు సేవింప
సరసిజభవ శర్వశక్రాదివిబుధ
గరుడ గంధర్వనికాయంబు గొలువ
నిత్యప్రసన్నుఁ డానీరజోదరుఁడు
ప్రత్యక్ష మయ్యె నాభక్తిసారునకు
నప్పు డాభూసురు లరుదంది భయము
ముప్పిరిగొనఁగ న మ్మునినాథవరుని
నతనికిఁ బ్రత్యక్షమైన యవ్వేల్పు
నతనికిఁ బరిచరు లైనవారలను
సేవించి మొల్లపూఁచినరీతి మేని
తీవలుగరుపార ధృతభీతులగుచు
వడవడవణఁకుచు వచ్చియమ్మౌని
యడుగుదమ్ములమీఁద నందందవ్రాలి
యపరాధులము దురహంకారమతుల
మపరిమితాజ్ఞాన మనువార్ధిమునిఁగి
దరిగాన మిన్నాళ్ళు తావకపాద
తరణిచే నిటమీఁద దాఁటంగఁగలము

శరణాగతత్రాణజగదేకవినుత
పరికింపఁగా ద్విపాత్పశువుల మైనఁ
దమదునేరములు చిత్తమునందు నిడక
క్షమియింపవలయు నేచందాన నైన
ఘనబలోత్కట మైన గంధసింధురము
కినిసికుక్కలు మొఱగిన లెక్కగొనునె
నీచంద మెఱుఁగక నీచునందమున
మోఁచి నేమునుగొన్ని మొఱగితిమయ్య!
యవియెల్లఁ దలఁపక యభయం బొసంగి
భవవార్ధి వెడలింపు పరమయోగీంద్ర!
మఱియెఱుంగుదు మేని మహానీయమహిమ
మెఱిఁగిన నీమూర్తి యెఱుఁగంగవలయు
నని పెక్కులాగుల నందంద వినుతు
లొనరింప భార్గవయోగిచంద్రుండు
కరుణించి యావిప్రగణము నీక్షించి
సురగరుడోరగుల్ చూచి నుతింప
నపుడు ప్రత్యక్ష మైనట్టి మాధవుని
సపరివారాయుధ శయ నేందిరముగఁ
దడయక డెందంపుఁ దామరయింట
నిడికొని తొల్లింటి యింపు మైనున్న

వీక్షించి భూసురవితతి వెండియును
నక్షపాదునకు సాష్టాంగంబు లెరగి
యతనిచెంగట నున్న హరిపాదసూరి
నతిభక్తి నుతియించి యడుగుల కెరగి
పరమపావన! నీప్రభావంబు నాత్మ
నరయక దుర్భాషలాడితి మిప్పు
డవియెల్ల నోర్చుకొ మ్మని*ఫళఫళని
దవుడలు కరములఁ దాటించుకొనుచు
నావిష్ణుపాదున కభివాదనములు
గావించి క్రతువు సాంగముసేసి రంత
వనజాసనాదిదేవతలు న మ్మౌని
యనుమతి నెలవుల కరిగి రవ్వేళ
సారసదళనేత్ర చరణాహ్వయుండు
ధారుణీసురలును దానును గూడి
యవబృథస్నాతు డై యరుదెంచి యోగి
ధవుని శ్రీపాదతీర్థము న స్వయించి
యాయక్షపాదుని యాబాల్యమహిమ
వేయుచందంబుల వివరింపఁదొడఁగె
నోసుదర్శనమూర్తి యురుతపోరాశి
రాసికి నెక్కు భార్గవమునీంద్రునకుఁ

* ఫళిఫళిని భళిభళిని

బొడమి యీప్రాకృతభోజ్యవస్తువులఁ
గుడువక హరిదివ్యగుణసుధారసముఁ
గ్రోలుచు వృద్ధులు గొనివచ్చినట్టి
పాలుగైకొని భక్తపరతంత్రబుద్ధి
నగ మారగించి వాత్సల్యంబుతోడ
నగము వారలకుఁ బ్రసాదించి కరుణ
వారికి మగుడజవ్వనము రాఁజేసి
ధారుణి వాగడ సంతానంబునొసఁగి
పరయోగిసామ్రాజ్య వైభవశ్రీలఁ
బరమాత్మ విశ్వరూపము విలోకించి
కలకంఠుఁ డెరగ లికను చూపు మగుడ
నలికాలనయన సహస్రము ల్చూపి
కొంకణు రసపాదఘుటికను బాద
పంకజరజముచేఁ బరిహసింపుచును
నీరజభువుఁ డయోనిజుఁ డైన యోగి
ధారుణీవిభుని బాంధవ మాచరించి
శ్రీవేంకటేశదర్శిత సుధాసార
భావితకుండంబు పరికించి కాంచి
కణికృష్ణు నిజశిష్యుగాఁగఁ జేపట్టి
గణుతింప మునసలిఁ గన్యఁగావించి

జగములు గొనియాడ జగదేకనాథుఁ
డగుఫణిశాయి లెమ్మని తోడుకొనుచు
ననుచరుండై వచ్చు నాదేవు మగుడఁ
జనుదెంచి తొల్లింటి సరవిమైనుంచి
కువలయ ప్రాణంబు కుంభకోణంబుఁ
భవనంబుగానున్న ఫణిరాజశయను
సేదదేరఁ గనుతిసేసి మెప్పించి
యాదేవుతో మాటలాడి యంతటను
వడినహంకృత విప్రవరులనాలుకలు
పెడతలఁ బట్టించి భీతులైవారు
శరణుఁజొచ్చిన దివ్యసారస్వతంబుఁ
గరుణించి యాచోటఁ గందర్పగురుఁడు
కరమర్థిఁ బరివృత్తకంధరుండగుచు
గరిమతో నినుఁ బెక్కుగతుల నీక్షింపఁ
పావనచరిత నాభాగ్యంబువలన
దేవర యిటకు నేతెంచి నాసేయు

నగ్రపూజనము నీ వంగీకరించి
యగ్రజన్ముల దురహంకార మెడయ
ననఘుగోవిందుఁ బ్రత్యక్షంబు సేసి
కొని యాత్మలో నిడికొంటి యివ్వేళ

యెన్నశక్యము గాని యిట్టి నీమహిమ
నిన్నును వర్ణింపనేర్తునే యేను
భావించి చూచినఁ బరమయోగీంద్ర !
దేవరమహిమ శ్రీదేవుండె యెఱుఁగు
నని ప్రణామములు సమర్పింప మిగుల
మునిలోకవిభుఁడు ప్రమోదంబుతోడ
హరిపదాహ్వయుఁడైన యాసోమయాజి
గరిమడగ్గఱఁ బిల్చి కౌఁగిటఁజేర్చి
ధరణి సర్వాభీష్టదాయకంబైన
వర మిచ్చి యవ్విప్రవరు నందునునిచి
ననుబోటి కలుషమానసుల వెండియును
దన కృపామృతముచే ధన్యులఁజేసి
కణికృష్ణుతోఁ గూడఁ గ్రమ్మఱ మాని
గణయుతుండై ధరగలుగు తీర్థముల
శ్రీశైలరంగ విశేషభూవలయ
దేశంబు లందు వర్తింపుచునుండె

నిరవొందు భక్తిమై నీభక్తి సారు
చరితల నీధరాస్థలి నెవ్వఁడేని
గృతియొనర్చిన యట్టి కృతకృత్యమతికి
హతబుద్ధిఁ బ్రతిదినం బెన్నువారలకు

వినిన వ్రాసినఁ జదివిన వారి కెపుడు
ననుపమదీర్ఘాయు రైశ్వర్యతతులు
నకలంకశుభములు నభిమతార్థములు
సకలసిద్ధులుఁ గరస్థలినుండు ననుచు
నలమేలుమంగకు నమలాంతరంగ
కలినీలవేణికి నబ్జపాణికిని
నతిలోకమతికి శేషాచలరాజ
పతికి సరోముఖ్యభక్త సంతతికి
నంకితంబుగను శ్రీహరిభక్త నికర
పంకజార్యమతాళ్ళపాకన్నయార్య
తనయ తిమ్మార్యనందనరత్నశుంభ
దనుపమశ్రీవేంకటాద్రీశదత్త
మకరకుండలయుగ్మమండితకర్ణ
సకలవైష్ణవపాదసంసేవకాబ్జ
సదనావధూలబ్ధసరసకవిత్వ
విదితమానస తిరువేంగళనాథ
కృత మైన పరమయోగివిలాసకృతిని
నతులితంబుగ ద్వితీయాశ్వాస మయ్యె.

పరమయోగివిలాసము.

తృతీయాశ్వాసము.

హైమసరోజాంగ ! యలమేలుమంగ !
జీమూత సంకాశ ! శ్రీవేంకటేశ !
మునిశాలికాసారముఖ్యభక్తాళి !
వనమాలి ! యవధారు వరదానశీలి !
కడుచిత్రమై తూర్పుకడలికిం జక్కఁ
బడమటి దెసజగత్పావనం బగుచు
ధాత్రీసతీమణి ధరియించు రత్న
చిత్రకం బోయనఁ జెన్నగ్గలించి
మండితం బగు పాండ్యమండలి సరసఁ
*బుండరీకంబునాఁ బురియొండు వెలయు
నాపట్టణము కురువను రాజుచేత
ద్వాపరంబునఁ బాలితం బైనకతనఁ
గురుకాభిధాన మై కొమరుదీపించు
నిరుపమతామ్రపర్ణీసమీపమున

*కలదు.

నల పట్టణమునకు న మ్మహాతటిని
యెలమిఁ బుష్పాంజలు లిచ్చెనో యనఁగఁ
గడలతాకుల మౌక్తికములు బిట్టెగసి
వడిదదంగణభూమి వర్షించుచుండు
మందాకినీనదీమహితకల్లోల
మందానిలాలోల మంజుకేతువులు
గోపురాన్వితము లై గోపురాగ్రములఁ
బ్రాపించి రతిపరిశ్రాంతి నున్నట్టి
యమరదంపతుల మై నందందవాడము
చెమరులార్పుచునుండుఁ జిత్రవైఖరుల
వరహేమవర్ణలు వసియించినట్టి
హరినీలమణిమయ హర్మ్యవాటికలు
అసమయశంపాన్వితాంబు దోదయము
పసలుపుట్టించు నప్పసము నచ్చటను
శ్రీద్యోతితుఁడు మునిసిద్ధసేవ్యుండు
నాద్యుండు నైన శ్రీహరియుండు నందు
నత్యంతశుభశీలు రమలమానసులు
శ్రుత్యంతవేదు లచ్చోటి భూసురులు
వీరు వారనక య వ్వీటిలోనున్న
పౌరులు పరమప్రసన్నులే తలఁప

†మందాకినీలోల.

నందులో నొక్కమహాభాగవతుని
నందనుం డిందిరానాథతత్పరుఁడు
వనధిగంభీరుండు వళిధినాథేంద్రుఁ
డనుపేరఁ బ్రఖ్యాతి నంది యాఘనుఁడు
ధర్మధరుం డను తనుజాతుఁ గాంచె
ధర్మజ్ఞుఁ డైన శ్రీధవభక్తుఁ డతఁడు
చక్రపాణిధ్యానసంసక్తుఁ డైన
చక్రపాణిని గాంచె సంతోష మెసఁగ
నతఁ డంత రక్తధారాహ్వయుఁ గాంచె
నతఁడు పాటల మోచనాఖ్యుని గనియె
నతనికి భోక్తాళి యనుపేరు గలుగు
సుతుఁ డుదయించె నాసుజ్ఞాననిధికి
విపులార్థసత్కారి విభవానుకారి
యపగతాహంకారి యఖిలోపకారి
యనుపమాలంకారి యవికారి కారి
జనియించె నాకారి* జనకుఁడు నంత
వరుస నవీనయౌవనుఁ డైనతనుజ
వరునకు నత్యంతవైభవశ్రీలఁ
గువలయాంగనకూర్మి కులుకైనకులుక
యవుల శోభిల్లు గ్రామాంతరసీమ

* జనకుఁ డంతటను.

ఘనతపోనిధి యైన కమలాప్తవత్సుఁ
డనుభాగవతునకు నాత్మజ యైన
పాథోధికన్యకాపతిభక్తినిరత
నాథనాయిక యనునలినాయతాక్షిఁ
బరిణయం బొనరించి పరమానురక్తిఁ
గురుకాధివాసుఁ డై కొమ రొప్పుచుండె
నంత నాచెలువ ప్రాయమునఁ జెన్నొంది
కొంతకాలము కాంతుఁ గూడి వర్తించి
జననగేహమునకుఁ జనుదెంచి కొన్ని
దినము లచ్చట నుండి తిరిగి వెండియును
నత్తవారింటికి నరుగుచోఁ ద్రోవఁ
గ్రొత్తైనమించులు గులుకుమేడలును
బసిఁడిమొల్లాము గుబ్బలకవాటములుఁ
బొసఁగి చూపట్టుగోపురమంటపములుఁ
జెలఁగుచు వేల్పునెచ్చెలులపాలిండ్లఁ
గలకల నవ్వుబంగారుకుండలను
నెలచట్టుకోటల నిద్దంపుమణుల
నలరెడు నగరంబునందుఁ జూపట్టు
నాకు రంగేశు దైవాధీశవంద్యు
లోకాధినాథు నాలోకించి భక్తి

వినత యై వినుతి గావించి "యోనంద
తనుజన్మ! నా కొక్కతనుజన్ము †నొసఁగు"
మన విని యప్పు డయ్యరవిందనాభుఁ
డనురాగ మెలరార నాత్మ నుప్పొంగి
వదనంబుఁ దెఱచి దైవాతెఱుకరుణ
నెదుట నున్నట్టి యా యువతి నీక్షించి
పుత్త్రి! యేనే నీకు భువనంబు లెఱుఁగఁ
బుత్త్రుండ నయ్యెదఁ బోయి ర మ్మనిన
మతి సంతసిలి ప్రణామము సేసి తనదు
పతిగేహమునకు నప్పుడఁతి యేతెంచి
కాంతానురక్త యై కడువేడ్క నుండె
నంతట నాకురంగాధినాయకుఁడు
తననిజరూప మై తనరుసేనేశుఁ
బనిచెఁ దద్గర్భసంభవుని గమ్మనుచుఁ
బనిచిన నారమాపతిసైన్యపతియుఁ
జని ప్రవేశించెఁ దజ్జఠరంబునందు
ననఁబోఁడి యగు నాథనాయిక కపుడు
కనుపట్టె నొయ్యన గర్భచిహ్నములు
సూత్రవతీశుచేఁ జొప్పడుచున్న
వేత్రంబు మైకాంతి వెలిమించినట్లు

---

† నిమ్ము.

సవరైననల్లపూసలపేరు వోలె
నవిరళం బగుచు రోమాళి చూపట్టె
ననవిల్తునునుగుందనపుబొమ్మరముల
కొనల నీలపుములుకులు దాచినట్లు
వలుద లై తళుకెక్క వట్రువ లైన
ములుగుబ్బపాలిండ్ల మొనలకప్పొదవెఁ
గలికిచూపులఁ జంద్రికలు పర్వె ననఁగఁ
బలుకబారెను గండపాళికాయుగము
నలివేణి ముఖచంద్రుఁ డమృతంపురసముఁ
జిలుకుచందంబునఁ జిట్టము లెసఁగె
గగనభాగంబు సాకార మై యొప్పు
పగిదిఁ గాఁదీఁగ చూపట్టె నానాఁటఁ
బొలఁతికి నవమాసములు నిండువేళఁ
గలలోన గజముఖగణముఖు ల్గొలువ
వేత్రహస్తునికూర్మివెలఁది యైనట్టి
సూత్రవతీదేవి చూపట్టె నంతఁ
గలియుగం బిలమీఁదఁ గలిగినమీఁదఁ
దెలియఁ దొంబదిరెండుదినములు చనఁగ
సవరనివేళ వైశాఖవిశాఖఁ
గవివాసరమునఁ గర్కటకలగ్నమునఁ

గనియెఁ బుత్త్రుని జగత్కల్యాణమూర్తి
వనజాక్షుఁ గన్నదేవకిరీతి నంతఁ
గావిరి విరిసె దిక్తటుల మహాను
భావభావముల సంభ్రమము రెట్టించెఁ
గురిసెఁ బువ్వులవాన ఘుమఘుమ మింట
మొరసె దుందుభులు ప్రమోదంబుతోడఁ
బొంగె వైష్ణవకులాంభోరాశి మిగులఁ
గ్రుంగెను పాషండకులభూధరములు
విందు లై మకుటాగ్రవిహితకరార
విందు లై యింద్రాదివిబుధులు బుధులు
జయ జయ శబ్దముల్ సవరించి రెలమి
నయముగా వీచెఁ గ్రొన్ననతావిగాలి
యలయుచు యాయజూకాగ్నిహోత్రములు
వలగొనుశిఖలఁ బావకుఁ డొప్పుమిగిలె
ధరణివరాహావతారుఁ డైనట్టి
హరి సూతికాగృహ మపుడు సొత్తెంచి
కరుణ దైవాఱంగఁ గాఁసూనునకుఁ
దిరముగా జ్ఞానోపదేశంబు చేసె
నప్పు డానాథనాయకి పుత్త్రుఁ గాంచి
నప్పు డాశౌరి గేహాంతరసీమ

శేషుండు నిర్ణిద్రచించామహీజ
వేషుఁ డై యెంతయు విలసిల్లుచుండె
హరికృపాలబ్ధవిద్యామృతాహార
పరితృప్తుఁ డై తల్లిపాలిండ్లపాలు
కుడువఁ డేడువఁడు కన్గొనఁ డొండుదిక్కు
బడలఁ డీగతి నున్న బాలు నీక్షించి
యడియాసఁ దలిదండ్రు లదెయిదే యనుచుఁ
బొడిబడుకొనుచు నప్పుడెల్లఁ గడపి
యిలఁ బుట్టి చనుగ్రోలఁ డీబాలుఁ డనుచు
నెలమి మారున్నామ మిడి యటమీఁద
మఱియుఁ దొల్లింటియమ్మాడ్కినే యుండ
గిఱికొన్నవగల మిక్కిలి వెఱఁ గంది
యిది యేమిచోద్యమో యిన్నినాళ్లాయి
నుదయాస్తమయములం దొక్కమాటైనఁ
జను నోటఁ బెట్టఁడు చను గ్రోలకున్నఁ
గను విచ్చి చూడండు కను విప్పకున్న
నెలుఁ గెత్తి కావని యేడువం డెపుడు
నలకువ మేన నింతయుఁ గానఁబడదు
కడుఁ బెద్దకాల మీగతి గొడ్డువీఁగి
కొడుకుఁ గాంచిన నట్టికొడుకు సిద్ధించె

ఱేఁకువఁ గనిపించు తెఱవలఁ జూచి
యేఁకటఁ బడఁజేసె నిట్లు దైవంబు
మఱియును నేము నిమ్మహిఁ బుట్టి బుద్ధి
యెఱిఁగితి మీరీతి యెఱుఁగ మెన్నండు
కరమునం గని పెంచువారలు లేరె
వర మైన నిటువంటివర మెందుఁ గలదు
కురుకాధినాథు మక్కువఁ గోరి వేఁడఁ
గరుణించి వర మిచ్చెఁ గడు*సీగరముగ
నిచ్చెఁ బో యుందఱ కిచ్చినరీతి
నిచ్చెనా తుది వచ్చి యిది కొంత సేసెఁ
దలఁపఁ బిడ్డఁడె వీఁడు దయ్యంబు గాక
పలుమాఱు నీరీతి† బలుపుకో నేల
నని పుత్త్రవాత్సల్య మంతంతఁ బొదలఁ
దనవారిదెసఁ గాంచి తనయునిం జూచి
యేను నీకై నోము లెన్నేని నోఁచి
‡పైనాఁకపాటులఁ బడి గొడ్డువీఁగి
కంటి నీవంటి చక్కనిముద్దుగుఱ్ఱ
నంటు సేయవు కేరి నవ్వవేమిటికి
నీసున మీతండ్రి యేనును నీకుఁ
జేసిన యెగ్గేమి చెప్పుమా తండ్రి !

---

* శేఖరముగ † బలుముకో. ‡ పానాకపాటుల.

యోయన్న! యిట్లూరకున్నాఁడ వేలఁ
బూయంగఁ జేఁపి యేర్పులు దట్టుతనదు
చన్నులపా లేల చవిగొన విపుడు
కన్నుల ముత్యాలు గాఱ నేడువవు
తనయ! నీ వేల మీతండ్రి "నన్న" నవు
నను "నమ్మ" యని యొక్కనాఁడుఁ బేర్కొనవు
సుద్దులు చెప్పవు చూడవు నీదు
ముద్దులు సూపవు మురియ వే నునుచు
నాఁపిన బాష్పంబు లడరి నిండారఁ
జేఁపినపాలిండ్లు చేతఁ గుల్కుచును
గన్నవారలకుఁ జెంగట నింత నంత
నున్నవారికి దైన్య మొదవ నిట్లనియెఁ
బలుమాఱు పిలచినఁ బలుకవు తాము
తొలుజన్మమున నెంతదోసకారులమొ
చిట్టినీబంగారుచేతుల వారికిఁ
బెట్టుమా జోతాలు ప్రియము రెట్టింప
మొలకనవ్వులు దేఱ ముద్దులు గాఱఁ
గిలకిల వాయెత్తి కేరు నాతోడఁ
గురుకాధివిభుఁడు మక్కువ నిచ్చినట్టి
వరమునఁ బుట్టి దేవరవలె నున్న

నినుఁ జూచి మాటాడ నేరనివాఁడ
వనుచు నీ బావ లంతంత నవ్వెదరు
బడిసె మిక్కిలిసిగ్గు వడఁగ నీయెడమ
యడుగునఁ జెప్పిడుమయ్య! నాకోడె!
కడువేడ్క మీతాత గావించుబాల
తొడవులు దొడుగఁ జేతులు సాఁచు మయ్య!
మనమున నినువంటిమనుమండు గలిగె
నని సంతసించి మీయవ్వ తాతయును
బొదలుచు వచ్చి మూఁపులు నూడు గాఁగ
నదె పిల్చెదరు మాట లాడవే తండ్రి!
మును వరంబిచ్చినమురసూదనుండు
తనుఁ బోలుపుత్త్రరత్నముఁ బ్రసాదింతు
ననఁగ నమ్మితిఁ గాని యన్న! యీపుట్టు
మునివైన నిన్ను నిమ్ముల నిచ్చలెఱుఁగఁ
బ్రాకృతక్రియకు లోఁబడకున్న నిన్నుఁ
బ్రాకృతనిజపుత్త్రభావంబుఁ జేయ
నలిగితో తలఁపు శ్రీహరియందుఁ దగిలి
యిల నొందు సైఁపదో యీవేళ నీకు
నుడుగక మావంశ ముద్ధరింపంగఁ
బొడమిన కురుకాధిపుఁడవై నీ వనుచుఁ

దమకంబుఁ బ్రియమును దైన్యంబు వగపు
సమకొనం బలుకు భాషణము లాలించి
యనిశంబు సంసార మనుపయోరాశి
మునిఁగి తేలుచు నున్నమూఢకామినులు
కొందఱు బాలుదిక్కును బాలుతల్లి
చందంబుఁ జూచి లోఁ జర్చించి యనిరి
కట్టిఁడి వీరి కెక్కడిబిడ్డఁ డమ్మ
పుట్టి యిన్నాళ్ళాయెఁ బులుకునఁ గన్ను
దెఱవక చనుద్రోవఁ దివురనిబిడ్డఁ
బఱికించి యింత నిబ్బరికంబు లేదు
వాది గల్గి భూమిఁ గాఁపురములు చేసి
బ్రదికి బాళెదమునఁ బరఁగువారలకు
వలవంతవేళ దేవర దయ్య మనఁగఁ
గలదు వారలరీతి గాదు వీరలకు
దేవుఁడో దయ్యమో తిరిగియు మగుడి
దేవుఁడు మాకు శ్రీదేవుఁడే యనుచుఁ
బిలిచి యంతయుఁ జెప్పఁ బెరుమాళ్లె మాకుఁ
గలఁ డంచునొల్లరు కలిగె వీరలకు
వజ్జంబొ వారంబొ వారిసాజంబొ
వెజ్జుఁ జూపించరు వేల్పు లకిడరు

ఇప్పుడు బుడిబుడియేశ్వ లేడ్చినను
దప్పునే యిది పెద్దదయ్యంబుపట్టు
మనము చెప్పినమాట మనమున నిడరు
వినరన్నవారినే వెఱ్ఱులఁ జేసి
దాయలగాఁ జూడఁ దలఁతురు తాము
పోయినదేపోక పొసఁగ నౌ ననరు
అని కొంద ఱనుచుండ నతఁడు యోగీంద్రుఁ
డని కొంద ఱవల నున్నట్టిసన్మతులు
నాయూయివాక్యంబు లాలించి నాథ
నాయిక పరమవైష్ణవశీ లయనియెఁ
ప్రకృతివాసన నిట్లు పలుక వేమిటికి
సకలజీవులఁ జరాచరవస్తుతతులఁ
బొడమింప నుడిగింపఁ బోషింపఁగలిగి
కడ యాది మధ్యముల్ కన్పింపరాక
జగదేకవిభుఁడును సర్వస్వతంత్రుఁ
డగురమావిభుఁడు సేయఁగలేనిపనులు
తనుదేహులును నస్వతంత్రు లస్థిరులు
ననధికారులుఁ గ్రూరు లల్పజ్ఞులైన
యితరులచే సాధ్య మెట్లగు నైన
నతనిచేతనె యగు నఖిలకృత్యములుఁ

బుడమి దేవార్హ మై పొలుచుహవ్యంబు
కడు మొక్కలమునఁ గుక్కల కిచ్చినట్లు
నతనికి శేష మైనట్టి యీయాత్మ
నితరశేషము సేయు టెట్లు చింతింపఁ
దలఁపఁ బాతివ్రత్య ధర్మంబువంటి
నలినాక్షుదాస్య మెన్నక యిట్లు మీఱి
పలుకుదురే మీరు? పామరుల్గాన
బలికితి రిఁకనాడఁ బని లేదు మిమ్ముఁ
బరమబాంధవుఁ డైనపంకజోదరుని
నరిమీఱి యేమునిందనకదూఱితిమి
అతని దూఱఁగ నేల యతఁడిచ్చినట్టి
సుతుని మే మతఁ డున్నచోటనే నిలుప
వెత లేదు పద మంచు విభుఁడుఁ గాంతయును
నతివేగమునఁ బుత్త్రు నక్కుమారకుని
గొని యేగుదెంచి యాకురుకేశుఁ డైన
ననవిల్తుజనకునినగరిలోఁ జొచ్చి
యలవేల్పురాయని యగ్రభాగమునఁ
బొలుపొందుతింత్రిణిభూజంబు మొదలఁ
బసిఁడితొట్టెలలోనఁ బరపును బోలెఁ
బొసఁగంగ మెత్తనిపొత్తులు పఱచి

ఱుదుమైఁ గప్పిన యెలమించుసోగ
కందువఁ జలి యొండ గాలిచాటుగను
నోరపుత్రోఁ గప్పినయుత్తరీయంబు
చెరఁగింత చుబుకంబుచే *నోసరించి
పొదిగిటం జేర్చినపుత్త్రు నీక్షించి
ముదమునఁ జెక్కిలి ముద్దాడి యందు
నునిచి ముంగల నున్న యురగారివాహుఁ
గని యిరువురు నమస్కారము ల్సేసి
తమ కేమి తెలియు నంతయు నీకుఁ దెలియు
భ్రమరశోభనగాత్ర! పరమమాయావి!
యేము నీమహిమఁ దా మెఱుఁగ నోపుదుమె
యేమునీశ్వరులు ని న్నెఱుఁగంగ లేరు
ఇటమీఁద నీచిత్త మెటువలె వచ్చె
నటువలెఁ జేసికొమ్మని విన్నవించి
యంతటఁ దమయింటి కరిగెద మంచుఁ
గొంతద వ్వరిగి యక్కువలయనేత్ర
పక్కఁ బాయని తనపట్టిరూపంబు
గ్రక్కునఁ గన్నులఁ గట్టిన ట్లైన
నెద జల్లు రనఁగఁ బాలిండ్లు సే చేఁప
మదిఁ బుత్త్రుమైఁ బ్రేమ మల్లిడిగొనఁగ

* వొసరించి.

నలయుచుఁ బోవ *కాళ్ళాడకయుండఁ
గలఁగి మిక్కిలి కన్నకడుపుగావునను
గన్నీటిసెలయేటికాలువ లుబ్బి
చన్నుగొండలమీఁద జాలువారంగ
హా! కుమారక! యంచు నవనిపై వ్రాలె
నాకారియును నట్ల యవశుఁడై తెలిసి
నెఱఁ దక్కి తామరనెమ్మోము వాడ
నెఱిగొప్పు వీడఁ గన్నీరు బిట్టడరఁ
బదకింకిణులు గేరఁ బయ్యెద జాఱ
నదరుడెందముమీఁదిహారముల్ చెదర
మహితనందన శోకమగ్నయై మున్ను
మహి నున్న యలచంద్రమతియును బోలె
నిలఁ బొరలుచు నున్నయింతి లాలించి
తెలిపి కేలునఁ గేలు దెమలించుకొనుచు
నడలుచు సుతుఁ డున్నయటఁ జూచి కన్న
కడుపు గావున సాధ్వి క్రమ్మఱఁ బలికె
నేఁచి యీతఁగ బెంచి యెలమి వోవిడిచి
యేచింతయెఱుఁగని యీపసిబిడ్డ
నీచింతక్రిందట నిటు పాఱవైచి
యేచింత మఱలి నే నింటి కేగెదను

* కాళ్ళాడక దండ.

అని పోవఁదలఁచితి నకట! నోచెల్ల
తనగుండె ధాత ఱాతను జేయఁబోలు
నని కన్నులారంగ నాత్మజు మఱియుఁ
గనుఁగొనం గోరి యక్కడకుఁ గ్రమ్మరను
బోవంగ నం దేమి పోయెద ననుచుఁ
జేపట్టి తిగిచినచెలువు నీక్షించి
నను నేల పట్టెదు నాచిట్టిపట్టి
మునివంటివాని కామునివంటివాని
జననిగర్భములోనె సర్వజ్ఞుఁడైన
మునివంటివాని సోమునివంటివాని
నెనయ, వేదములచిక్కుడలించినట్టి
మునివంటివాని రామునివంటివాని
జిగిమించు మోవికెంజిగురాకుమీఁద
నిగనిగ నగవువెన్నెల జల్లువానిఁ
గొదమతామరలబాగునవీనుసిరులఁ
గదిసిన నిడువాలుగన్నులవాని
బంగారుప్రతిమకుఁ బ్రతివచ్చునట్టి
సింగారములతోడఁ జెలువొందువాని.
నీలంపుమొలకలనెఱులముంగురుల
చాలు గప్పినఫాలశశిరేఖవానిఁ

బొన్నపొక్కిలితోడఁ బొసఁగి బాగైన
తిన్ననిమెఱుఁగుచంద్రికబొజ్జవానిఁ
గ్రొన్నెలపులిగోరు గ్రుచ్చినమణుల
యున్నపకంటెలో నలవడువాని
గొరగల్గి కొదమనాగుల బాగు లెసఁగు
మురువైన యపరఁజిమురువులవానిఁ
బూని దేవుని సరిపోలుపవచ్చు
వానిఁ గన్నులఁ జూచి వచ్చెద ననుచు
నొడఁబడఁ జెప్పి యయ్యువిద కెంగేలు
విడిపించుకొనుచు నావృక్షంబుక్రింద
మలుకుటుంగరములు మణికంకణములు
నెలవంక పులిగోరు నెఱిగుండ్లదండ
నీలంబు లెడఁబెట్టి నిగుడించినట్టి
పాలపూసలు నొసపరిరావిరేక
రవలగజ్జియ లపరంజియందియలుఁ
బవడంపుమొలనూలు పసిఁడిగంటలును
గలిగి శ్రీకృష్ణుని గతి నొప్పుసుతుని
చెలువంబు గాంచి మచ్చికఁ జేర నరిగి
నెఱికురుల్ దిద్ది క్రొన్నెలబొట్టుఁ దీర్చి
చిఱుబొజ్జనిమురుచుఁ జెక్కిలి నొక్కి

తద్దయుఁ బ్రేమ మస్తకము మూర్కొనుచు
ముద్దాడి మోముపై మోము డాయించి
నాపుత్త్రరత్నంబ నావెండికొండ
నాపాలిదైవంబ ననుఁ గన్నతండ్రి !
నాకులోద్ధారక నాతోడునీడ
నాకుందనపుఁబెట్టె నాకోడె యనుచు
నొసపరి చిగురాకుటోగరుశాకముల
కసరాటరిలిసరాగపునాద మెసఁగఁ
గోయిలజవరాలు కోల్చినరీతి
వాయెత్తి యాకీరవాణి యేప్పుటయుఁ
గరుణించి శ్రీరమాకాంతుఁ డాకాంతఁ
బరికించి పలికె నోపరమకల్యాణి !
కృతకృత్యులైన మీ కేల చింతింప
నతని మానవమాత్రుఁ డని తలంపకుము
ఏన యీరూపున నిలయెల్లఁ బ్రోవఁ
బూని మీకడుపునఁ బొడమినవాఁడ
నడలకుం డిఁక మీఁద నఖిలసౌఖ్యములు
నెడపక మిముఁ జెందు నిది నామహిమ
సరగున నిజనివాసమునకు వేగ
నరుగుండు మీ రని యానతిచ్చుటయు

నాదంపతులు సొంపు లాత్మ రెట్టింప
మోదించి కరములు మోడ్చి నుతించి
వలచుట్టికొని నిజవసతి కేతెంచి
రలయోగిశీతాంశుఁ డలరి యుర్వీశఁ
బరపైనకొమ్మలు ఫణములు గాఁగ
సిరిమించులతికలు జిహ్వలు గాఁగ
మొగడగుత్తులు ఫణములమణుల్ గాఁగ
దగినశలాటువుల్ దంష్ట్రలు గాఁగఁ
బొది గల్గుమూలంబు భోగంబు గాఁగఁ
బదినూఱుశిరముల ఫణిరాజుకరణిఁ
దీటయి యొప్పు నత్తింత్రిణీతరువు
కోటరవసతిఁ గైకొన నవ్వలించి
సరగున నపుడు శైశవ ముజ్జగించి
తరుణభావముఁ దాల్చి తద్వాసమునకు
ధరనుండి గిరిగుహాంతరమున కెగురు
కరివైరిపోతంబుకరణి లంఘించి
పద్మాసనస్థుఁ డై పద్మాక్షు పాద
పద్మముల్ తనదుహృత్పద్మసద్మమున
ధ్యానంబు సేయుచుఁ దనుఁబోలుజ్ఞానిఁ
గానమి నొండొరు కడఁ జూడ కచట

సంయమివరుఁడు వాచంయముం డగుచు
సంయుతవిద్యానుషక్తుఁ డై యుండ
నత్తఱి హరి యంబుజాలయఁ గూడి
క్రొత్తకుందనపురేకులనిగ్గు లోలయఁ
గలికిప్రామినుకుఱెక్కల తేజి నెక్కి
సలలితశశిబింబసహితహైమాద్రిఁ
బోలుచు శంపాన్వితభువనదం బనఁగ
నలపరమాభ్రంబునందుండి వచ్చి
భానుకోటిప్రభఁ బ్రత్యక్ష మయ్యె
నైన విలోకించి యాకారిసుతుఁడు
శ్రుత్యంతదృష్టి కశోధ్యుఁ డైయుండి
శ్రుత్యంతదృష్టికిఁ జూపట్టె ననుచు
నాననకముదాప్తుఁ డమృతంబు గురియఁ
బూనిన*క్రియ బాష్పపూరముల్ గురియఁ
గంతుతండ్రిని బొడఁగన్న సంతోష
మంతకంతకు హృదయమున నుప్పొం
తనువెల్ల గరుపార తామరసాక్షు
వినుతింపుచుండె వేవేలచందముల
నపుడు జగన్నాథుఁ డగురమానాథుఁ
డపరిమితంబు లైనట్టివేదముల

*ప్రియ.

నఖిలశాస్త్రంబుల నయ్యోగిచంద్రు
ముఖమున ద్రావిడామోదవాక్యముల
రాజిల్ల వీక్షింప రమణమై భోగి
రాజపర్యంకువరప్రసాదమున
నమితాగమములు జిహ్వారంగసీమఁ
దముదామె చెలఁగి నర్తన మాడఁదొడఁగె
నాక్షణంబున వచ్చి యఖిలశాస్త్రములు
లక్షింప లాలాజలంబులై తనరె
వెలయంగ శారదాన్వితజిహ్వుఁ డగుచు
నలయజుఁ బోలె నేకాననుం డయ్యు
నీరీతి నాసంయమీంద్రుండు సహజ
సారస్వతోదారసంపన్నుఁ డయ్యు
ధవళాక్షుఁ డంత నంతర్హితుం డైన
వివరించి యానందవిహ్వలుం డగుచు
నాషోడశాబ్దంబు లంతరంగమున
శేషపర్యంకుని జింతించుకొనుచు
మౌని యై యుండె నమ్మౌనివల్లభుఁడు
సానందుఁ డై పదియాఱవయేఁట
నరవిందభవసపర్యాప్తగోవింద
చరణారవిందనిష్యందమరంద

వారిధారాకారవరవారిపూర
పూరితగంభీరభూరినిర్ఘోష
రంగదభంగసంభ్రమభరోత్తుంగ
గంగాతరంగవైఖరులు దీపింప
నిరవద్యములు యోగినికరవేద్యములు
హరిగుణహృద్యంబులైనపద్యములు
మకరకుండలధారు మై ననేకంబు
లకలంకభావంబు లలరఁ గావింప
నవిరళతద్రసం బరయుచు నంద
తవిలి డెందమున నెంతయుఁ జిక్కఁ జొక్కి
యానందపరవశుఁ డై యాఱు నెలలు
మౌని యై యుండి క్రమ్మఱ మేలుకాంచి
మకరకేతనుతండ్రిమై నంకితముగ
నొకకొన్ని పద్యంబు లొనరించి మఱియు
నందలిరసరీతు లరసి యానంద
మొంది యాకైవడి నుండె నన్నాళ్లు
వెండియుఁ దెలి వొంది విష్ణునిమీఁద
దండిమైఁ బెక్కుపద్యములు గావింపఁ
గారిసూనునికావ్యకన్యకామణికి
ధారుణి నర్చావతారరూపములఁ

జెలు వొందు విష్ణుని శ్రీమూర్తులెల్ల
వలచి వేగమె వచ్చి వలచుట్టుకొనుచు
నతులచించాకోటరావాసుయోగి
పతిని సత్కవిసార్వభౌము నీక్షించి
తెలియఁగఁ దమతమ దివ్యనామములు
తలపించి *తముఁబాడు తముఁబాడు మనుచుఁ
దోదోపు లాడుచుఁ దొలఁగక నంత
వేదశాఖలు వోలె వెలయుశాఖలను
నవలంబనము సేసి యామ్రానిచుట్టు
బవరిగాఁ జుట్టి శ్రీపతిమూర్తు లెల్ల
వినయభాషణముల వినుతి సేయుచును
మనములోపల మమ్మ మఱవకు మనుచు
నాకారివైరిసంతతి నుతి సేయ
నాకారినందనుం డానంద మంది
మానులవిందు లై మాధవాంశముల
వీనులవిందు లై వెలయుసూక్తులను
వారక యొకతరవాటు చేకొనుచు
నీరజోదరుల వర్ణించి వర్ణించి
శ్రీవేంకటేశు రాజీవాస్త్రగురుని
భావించి యతనినిం బలుమాఱు నెన్ని

*మముఁబాడు తముఁబాడు.

పొడియు వారల వినుతి సేయుచును
కుండలీవరశైలగురుని కీర్తించి
కలయ వారల నెన్ని క్రమ్మఱి మఱియు
నలమేలుమంగావిహారుచందములు
కొనియాడి యాడి తద్గుణసుధారసముఁ
దనివారఁ గ్రోలి యాతనియంద చిక్కి
యచరితభావంబు లడర వేదములు
పచరించి చేసెఁ బ్రబంధరత్నముల
నున్నతి వేదాంతయుక్తులఁ బేర్మి
నెన్నిన హరిమూర్తు లేకభావముల
నది యెఱింగియు హాని యై యంజనాద్రి
మదనమన్మథుమీఁద మరు లేల కొనియె
నరయ నందఱకంటె నహిరాజశైల
మురవైరి కిటువంటి మొగసిరి గలదా
యరయంగ సర్వజ్ఞుఁ డతఁ డెఱుఁగుటకు
నరుదు గా దెన్నిన నమ్మహామూర్తిఁ
గన్నవారలుఁ గడకడనుండి చెవుల
విన్నవారలు కడువేడ్క నుప్పొంగి
యక్కజపడి యాత్మ నందంద చొక్కి
చిక్కక పోరు చర్చింప నాకృతుల

వందలిరుచిఁ జిక్కి యన్నాళ్ళ తొంటి
చందాన నుండి క్రచ్చఱ మేలుకాంచి
యనిశంబు శౌరిదివ్యగుణానుభవము
లనుభవించుచు నుండె నంతటిమీఁద
ధారుణీస్థలి సంపదలచేత వెల్లు
టూరు గెలించు కోళూరునా *వెలయు
నవిరళశుభముల కాలవాలంబు
తవణింపఁ బాండ్యమండలమండనంబు
నళినాక్షుఁ డచట ననంతతల్పమున
నలువొందుచుండు ననంతభోగములఁ
దనరు నచ్చోటివైతానసంతాన
ఘనతరధూమరేఖావితానంబు
గగనకల్లోలినీకల్లోలలోల
మగుచుండ నయ్యేలు యముననా నొప్పు
మురవైరిపదభక్తిముదితమానసులు
కరుణాపయోనిధుల్ గాంభీర్యనిధులు
నగణితవేదవేదాంతపారగులు
నగుచుఁ బ్రాజ్ఞత నిర్జరాచార్యు నగుచు
మెలఁగుదు రచ్చోటి మేదినివిబుధు
లలవిప్రవరులకు నాచార్యుఁ డగుచు

*గలదు.

వాదికేసరియు నూర్ధ్వశిఖుండు సామ
వేదియుఁ బరతత్త్వవేదియు నైన
యొకభూసురేంద్రునియువిదగర్భమున
సకలేశుఁ డైన విష్వక్సేనమూర్తి
యమితగణంబుల కధినాథుఁ డైన
కుముదాహ్వయుఁడు నిత్యకుముదబాంధవుఁడు
ననుపమచైత్రచిత్రాహ్వయతార
జనియించె శుభవేళ జగము లుప్పొంగ
సొలపుల నిలఁ *బుట్టుచునె తావిశోడ
మొలతెంచుమరువంపు మొలకచందమునఁ
బొడమినప్పుడె లోకములు గొనియాడఁ
గడఁక నొప్పెడుసదాగతిపట్టి వోలె
నుదయించినప్పుడ యోగసామ్రాజ్య
పదపట్టభద్రుఁ డై పరఁగి యప్మాని
యష్టాక్షరావృత్తి కనుగుణం బైన
యష్టాంగయోగంబు నలవరింపుచును
అలరెడు వెన్నునియడుగుదామరల
తలఁపుఁదేనియల డెందపుఁదేఁటి చొక్కఁ
గవిసార్వభౌముఁడు కవిపురందరుఁడు
కవివనచైత్రుఁ డీఘనుఁ డంచుఁ బొగడఁ

*బుట్టుచును దావి.

బలికినపలు కెల్లఁ బన్నీరుచెంబు
గులికినచందానఁ గ్రొన్నెలసోఁగ
వొలసినరీతి కర్పూరంబులప్ప
లొలుకునైవడి మించు లుడుగక మెఱయు
ననువునఁ జల్లఁగా నమృతంపుసోన
చినుకుసోయగమున జీవరత్నములు
మెలఁగెడుజాడఁ బ్రామినుకువజ్రములు
తులఁగింప జలజలఁ దూర్నెత్తినట్టి
మెలుపైన వలుపుఁదెమ్మెరలు వేడించు
నలువునఁ గ్రొత్తకట్టాణిముత్యములు
డాలించుసరణి బిటారంబు లొకట
గీలించుకరణిఁ జక్కెర లుప్పతిలఁగ
మగనిపైఁ గూర్మి రమాదేవి చూపు
నిగుడించుభాతి దేనియ లుట్టిపడఁగఁ
గవిత మాధవుమీఁదఁ గావింప మధుర
కవిపేరు జనకుఁ డాఘనునకు నొసఁగె

నాయోగి యటమీఁద నచ్చోట నొప్పు
శ్రీయోగి నైన యాశేషపర్యంకుఁ
దనహృదయారవిందమున సేవించి
కొనుచు నాపురి నెలకొని చిరాబ్దములు

వసియించి యటమీఁద వసుధపైఁ గలుగు
ననమాత్రగురునిగేహములుఁ దీర్థములుఁ
గనుఁగొంచుఁ గ్రమమునం గదలి యమ్మౌని
వనరాశిమేఖల వలచుట్టికొనుచు
నరుదెంచి మనుజవాహనుదెస కరిగి,
సరసిజోత్పలజలచరనికాయమున
దివిజాలయమున వర్తిలు నేటిజోటి
దివిరి గేలించి ధాత్రీవలయమున
భయమునం బొంది యేపాపమానసుఁడు
ప్రియమునం దను నోరఁ బేర్కొంచు భక్తి
నయమునం గని సవినయనుతు లెసఁగ
రయమునఁ జెంతఁ జేరఁగ వచ్చి మ్రొక్కి
జయమున నాభక్తజనుని దియ్యమున
నయమున నొందించు నట్టితోయమున
విలసిల్లు యమున సేవించి నెయ్యమున
సలిలావగాహంబు సలిపి తత్తటిని
ఘనయోగమార్గసంగతి నుండి కొన్ని
దినములు చన యామ్యదిశ విలోకించి
†రాజబింబము దినరాజబింబంబు
తేజంబు మించినతేజంబుతోడఁ

---

† రాజబృందము దినరాజబృందంబు.

గనుపట్టు శఠకోపఘనుకాంతిఁ గాంచి
మనమున వెఱఁ గంది మాటిమాటికిని
ఇన్నిభూములు గంటి నిటువంటికాంతి
కన్నది విన్నది కా దిట్టికాంతి
మార్తాండకుముదాప్తమండలమధ్య
వర్తికిఁ దక్క నెవ్వరి కిట్లు గలదు
అతనిమాఱటమూర్తి యైనట్టియోగి
పతియె కాఁబోలు నప్పరమయోగీంద్రు
సేవించి పాదరాజీవంబు లాత్మ
భావింతు నని కోరి పరమానురక్తి
నావరతేజంబు నవలోకనంబు
గావించుకొనుచు నక్కడి కేగఁ దలఁచి
కదల నమ్మధురాఖ్యకవిశేఖరునకు
నదులు శైలములు కాననసమూహములు
దిగ్గనఁ దముతామె తెరు విచ్చె నప్పు
డగ్గలం బైమొప్పు నాకాంతిచాయఁ
జేరంగఁ జనుదెంచి చించామహీజ
చారుకోటరనివాసమునందు నున్న
రవితేజుఁ డగుయోగిరమణుని మధుర
కవివరేణ్యుండు చక్కవిలోకనంబుఁ

జేసి కైవారము ల్చేసి పాదములు
డాసి నేత్రముల వేడ్కల నొత్తికొనుచు
నానందబాష్పంబు లాననాబ్జంబు
మైనుండి పులక లుమ్మడి *జాముకొనఁగ
శఠమతరాద్ధాంతసంహారి యగుట
శఠకోపకపరాంకుశఖ్యాతు లొనరె
నేమహాత్మునకు యోగీంద్రవర్యునకు
నామహామహుని నే నాత్మ భావింతు
ననుఁడు ప్రసన్నుఁ డై యాపరాంకుశుఁడు
తనదివ్యదృష్టి నాతఁడు వచ్చు టెఱిఁగి
కను విచ్చి కరుణ యోగసమాధిఁ దెలిసి
మునుకొని తనదుసమ్ముఖమున నున్న
చిరతపోనిధిఁ గటాక్షించిచూచుటయుఁ
బరమయోగీంద్రకృపాదృష్టివలనఁ
బరమసుజ్ఞానసంపదఁ జెన్నుమిగిలి
కర మర్థి మధురాఖ్యకవి పరాంకుశుని
దనపాలిగురువును దైవంబు గాఁగ
మనమునఁ దలఁచి ప్రేమము దయివాఱ
నాగమసారంబు లగుశఠకోప
యోగిసూక్తులయందు నున్నయర్థంబు

* జాఱుకొనఁగ.

తెలియంగఁ దలఁచి తద్దివ్యపాదాబ్జ
ముల వ్రాలి హస్తము లొగ్గి యిట్లనియె
వెలయ వేదములు ద్రావిడముగాఁ జేసి
వెలసిన యోగీశవిద్యాప్రకాశ
యీవేళ మీ రానతిచ్చినకృతుల
భావంబులందలి పదపదార్థములు
నానతీవలయు నీయంఘ్రిసేవకున
కోనిర్మలాచార ! యోకృపాసార !
యని విన్నవించిన నమ్మహాయోగి
ఘనభక్తి శిష్యశేఖరు విలోకించి
యరయంగ నీవు న న్నడుగునర్థంబు
పరమరహస్యంబు పరికించి చూడ
మునుకొని యేఁ గ్రమమున నేర్పరింతు
ననఘాత్మ ! నీ వివి సావధానముగ
విను పర్వతవ్యూహవిభవాంతరాత్మ
లన నొప్పు శౌరిపర్యాయమూర్తులను
భాసిల్ల నామ్నాయపంచరాత్రేతి
హాసముల్ శ్రుత్యాదు లనిశంబు నెన్నఁ
దలపోయ నర్చావతారరూపములఁ
జెలు వొంద జగతిపై శ్రీపతిఁ బొగడు

స్తవము లై శ్రుతిగర్భితంబు లై యేను
తవణించు నీద్రావిడప్రబంధములు
కృతయుగాదుల మూట గిరికొనఁ జేయు
నతులితధ్యానయోగార్చనావిధులఁ
గలుగునే ఫల మది కలియుగవేళ
నళినాక్షుసంకీర్తనంబుచేఁ గలుగు
ధర వ్యాసుఁ డై భారతముఁ జేసినట్లు
మరుగురుం డిపుడు మామకముఖంబునను
బృథివి జంతువులెల్ల నీడేరుకొఱకుఁ
బృథులవేదార్థగర్భితములు గాఁగ
నిలలోని జనులెల్ల నీడేరుకొఱకు
సలలితవేదార్థసారసంతతులు
కృపసేయ ద్రావిడకృతులుగాఁ జేసె
నిపు డీరహస్యంబు తెలిఁగింతు వినుమి
యివి మత్ప్రణీతంబు లివి నాల్గుకృతులు
వివరింపఁగాఁ జతుర్వేదార్థవతులు
కడలినీ రాని మేఘము లుర్వి గురియఁ
గడుమంచి వైనసంగతుల నీకృతుల
ననుపమకఠినాగమార్గము ల్గొనుచు
ననువదింపఁగ మార్గవాక్కృతు లయ్యె

నాదిప్రబంధంబు హరిగుణోదార
వేదనియంబు ఋగ్వేదమయంబు
శతపత్త్రజాతవిస్మయకారి గాఁగ
శతపద్యములచేత సవరింపఁబడియె
రెండవకృతి యజుర్వేదాంగసప్త
కాండార్థవతి యేడుగాథల నొప్పు
నరయ మూఁడవకబ్బ మఖిలార్థవితతి
వరుసఁ దెల్పుచు నథర్వస్వరూపముగ
నెలయఁ దొంబదియేడువృత్తము ల్గలిగి
యలరు నాల్గవకావ్య మది యెట్టి దనిన
రూపింప సామనిరూపకం బగుచుఁ
బ్రాపితరసశబ్దబంధంబు గలిగి
ప్రఖ్యాత మగుపరబ్రహ్మపరత్వ
ముఖ్యనామములచే మొనసినయట్టి
యేనవస్థలచంద మెంతయుఁ దెలుపు
గానకర్మోచితాంగంబు శ్రావ్యంబు
నరయంగ ద్రివిధజీవాళి కామోద
కరము భవ్యము వేయుగాథల నొప్పు
దాకొని యెల్లవేదముల *గాండాను
వాకముఖ్యంబులు వఱలినరీతిఁ

† గాదాన.

దలఁప నిందును నేకదశశతసంఖ్య
నలవడియుండు సర్వాగమోత్పత్తి
కారణం బగుచు నక్షరములమూఁటఁ
జేరిక గల్గి హెచ్చినప్రణవంబు
పాగుగా నయ్యాదిపద్యంబునందుఁ
బాదత్రయమునఁ జొప్పడి యొప్పుచుండుఁ
దుదలేని యుపనిషత్తులు చెప్పుచున్న
మొదలికర్మబ్రహ్మముల నిరూపించి
వలగొని నిదురవోవనిచింతకొమ్మ
లలమియుండిన యంబుజాక్షుమూర్తులను
ఎన్నుచు వేర్వేఱ నీప్రబంధంబు
లెన్నిచూచిన జగదేకపూజ్యములు
వినినఁ జెప్పినఁ జదివినయట్టివాఁడె
వనజాక్షుదాస్యంబు వలసినవాఁడు
నావుండుఁ దత్ప్రబంధములయర్థంబు
భావంబులోఁ బాదుపఱచి మోదమున
భువి సాగి ప్రణమిల్లి పొగడుచు మధుర
కవిరాజు యోగిపుంగవుని సేవించి
తామసాంభోరాశి తరియింపఁ జేసి
శ్రమించ ననుఁ గటాక్షించినయట్టి

కురుకాధిపతి యైన గురుపదాబ్జముల
నిరతంబు వసియించి నిలిచె నాతలఁపు
వేదెఱుంగులనైన * వేఱొం డెఱుంగ
వేదమంతయును ద్రావిడముగాఁ జేయు
పరమగురుండు నాపాలిదైవంబు
గురువును ననుచు నగ్గురువరేణ్యునకు
ననుపమరసరీతు లలవడి యొప్ప
నొనరించె నొకకృతి నురుతరసుకృతి
నాపరాంకుశయోగి యతనితోఁ గూడి
దీపితనిర్నిద్రతింత్రిణీచ్ఛాయ
ననిశంబు శౌరిదివ్యగుణానుభవము
ననుభవింపుచును యోగైశ్వర్యతతులఁ
దా మించు వైకుంఠధామాఖ్యముఖ్య
ధామావృతుం డైన తామరకంటి
నాకురంగాధీశు నాద్యనామకుని
జేకొని నుతులు చేసిన మెచ్చి యతఁడు
సొగసులు నిగుడ నాసురలెల్లఁ బొగడఁ
బొగడదం డిచ్చె నప్పుడు శఠారికిని
అదియాదిగా వకుళాభరణాఖ్య
విదితుఁ డై యయ్యోగివిభుఁడు చెన్నొందె

* వేఱొండు నెఱుఁగ.

ననయంబు హరిపదధ్యానామృతంబు
ననుభవించుచు నమ్మహాతరుచ్ఛాయ
యునికిగా నుండి రయ్యోగిశేఖరులు
జననుతం బైన యీచరితంబు జగతి
వినినఁ జెప్పిన నుడివిన వ్రాయువారి
కెనలేనియట్టి యభీష్టంబు లొదవు
సిరులు నాయువులునుం జెడనిసంపదలుఁ
గరతలామలకంబు కైవల్యపదము
ధనధాన్యసంగతి తంగేటిజున్ను
గొనబైనప్రాయంబు కొంగుపసిండి
యెడపక యొక్కమా ఱెన్నినఁ జాలు
జడున కైనను గల్గు సారస్వతంబు

—• కులశేఖరాళ్వారు •—

పుడమిఁ గేరళదేశమున నొప్పుచుండుఁ
గడలిరాయనిపట్టి కల్యాణవేది
యమితసౌభాగ్యంబు లలవడి మిగులఁ
గొమరొప్పు కుక్కుటకూటం బనంగఁ
బ్రాపితదివ్యసంపద నీడు రాక
యాపురంబున కోడి యమరపట్టణము
విఱిగి భూస్థలి నుండ వెఱచి దేవతల
మఱుగుఁ జొచ్చెనొ దానిమహిమ యెట్టిదియొ

యాపట్టణంబుసౌధాగ్రంబులందుఁ
బ్రాపించుమరకతప్రభలు వీక్షించి
పాయనికూర్మిచేఁ బచ్చిక లనుచు
మేయంగ గమకించు మిహిరుగుఱ్ఱములు
సరసికోటలరాసి జలరాశి యెపుడుఁ
బరిఘ మై యొప్పు నప్పట్టణంబునకు
ననుపమదివ్యరత్నాకరం బగుచు
ననిశంబు నవ్వు రత్నాకరస్ఫూర్తి
నాపురంబున గోపురాగ్రంబులందు
నేపు రెట్టింప ననేకబంధముల
సడలనియంగజసంగ్రామకేళి
బడలిన తరుణదంపతులమైఁ బొడము
చెమరు లార్చును దేవసింధువుమీఁది
కొమరుఁదెమ్మెర లెదుర్కొని సంతతంబు
వరదంతఘాతసత్త్వములనొక్కంత
హరిదంతదంతుల నడఁచుదంతులును
భువి సురంగముల నొప్పుచు గంధవాహు
నవతురంగముగతి నగుతురంగములు
నవకంబు లై యమానవవిమానములఁ
బవమాను నవమానపఱచు తేరులును

బటుతరనిటలాక్షపటుహంసరావ
పటలోగ్రనిరసనార్భటు లైనభటులు
బహుముఖంబులఁ బారుపత్తెంబె కాని
యహరహం బొకముఖ మైయుండఁ డెపుడు
రాజసుం డై యహంబ్రహ్మ నటంచు
వేజాడలను గర్వవివశుఁ డైయుండు
ననుచు నిచ్చలును దోయజసూతి లెక్క-
గొనక నానాగమకోవిదు లగుచు
నాసురవైరిపాదాంభోజభక్తి
భాసురు లై పేర్మిఁ బరఁగుభూసురులుఁ
గలిమి గిన్నరరాజుఁ గలికిచెల్వముల
వలరాజు దానంబువలన రేరాజు
నిరతభోగంబుల నిర్జరరాజు
వరవిక్రమంబుల వనరాశిరాజు
తేజంబుకలిమిని దినరాజు నగుచు
రాజిల్లుచుండెడి రాజరాజులును
ధనదుఁ డై తిరిపె మెత్తఁగఁ జూచుజంగ
మును వేఁడికొని యొక్కమూలనె యొదిగి
వెలుచుచందమునఁ గుబేరుఁ డైయుండు
నలకాధిపతి యంచు నణఁకించుచుండు

ఘనులు సౌందర్యరేఖామహోదారు
లనుపమామితధను లగువైశ్యజనులుఁ
ద్రాక్షిణచోళ్ల దున్నక పండ
చెక్కులఁ బసిఁడి విత్తినపైరు గాఁగ
నివరింపఁగాఁ గొండ్రి వేలును బాడ
నవనికి నేలిక లైనహాలికులుఁ
జుట్టైన దివి సోమసూర్యవీథులకు
నొట్టు దిద్దెడు సూర్యసోమవీథులును
నీలవర్ణనిమానినీశిరోమణికి
నాలయం బైన దేవాలయంబులును
గప్పు లై యొప్పు లై కళుకు లై తేఁటి
చొప్పు లై గొప్పు లై సొగయుగొప్పులును
గళుకు లై బెళుకు లై కలువపూసోగ
ములుకు లై తళుకు లై మొనయుకన్నులును
సోగ లై బాగు లై సొలపు లై సిగుల
ప్రోగులై వాగులై పొలుచుమోములును
గావులై తావులై కండచక్కెరల
ప్రోవులై ఠీవులై పొలుచుమోవులును
*గట్టులై గుట్టలై కామునిపసిఁడి
జెట్టులై చెట్టులై చెలఁగుపాలిండ్లు

* గట్లుయి గట్లుయి కామునిపసిఁడి, జట్లుయి జట్లుయి చెలఁగుపాలిండ్లు

జినుగులై చినుగులై సింహమధ్యముల
కనుఁగులై పెనగు లైనట్టికౌనులును
గెంపులై సొంపులై కెందమ్మిచాయ
నింపులై యింపులై నిగుడుహస్తములు
నినుపులై నునుపులై నెఱయుదిబ్బలకు
సనుపులై పెనుపులై యనువొందుకటులు
ననుకులై మినుకులై యపరంజిపసల
కునుకులై మనుకులై యొప్పునూరువులుఁ
బొలుపులై సొలపులై పూవిల్తువాలు
మెలుపులై వలపులై మించుపాదములుఁ
గలిగి మున్నెన్నఁడు గడివోకయున్న
జలజాస్త్రిమోహనాస్త్రంబులో యనఁగ
నలవిమీఱినయట్టి యంగనామణులు
నలరుదేనియల నోలాడి తుమ్మెదలు
కెలకుల మలయ రాగిల్లుచెంగల్వ
కొలఁకులు రత్నంపుఁగొమ్మలపసిఁడి
కోటలుఁ బూవాన గురియుచునుండు
తోఁటలు నమృతంబు దులఁదూఁగునీటి
బావులు పాంథులబడలికల్ దీర్చు
కావులుఁ గినిసి నెట్టనసురాచార్య

కవులు వచ్చిన వారికవు లెన్నుచుండు
కవులు నిచ్చలు భోరుకలఁగెడు నాట్య
శాలలు వెన్నెలల్ చల్లెడుచంద్ర
శాలలు మొదలైన సకలసంపదలు
గలిగి యయోధ్యసంగతి శుభస్ఫూర్తి
నలవిమీఱినయట్టి యాపట్టణమునఁ
బూర్ణరాజాన్వయములతోన మొదల
వర్ణింపఁదగు చేరవంశంబునందు
జనితుఁడై భువనప్రశస్తుఁడై యర్థి
వనచైత్రుఁడును దృఢవ్రతుఁడును నగుచు
నపరరుక్మాంగదుఁ డని త్రిలోకముల
నుపమింపఁ దగు వైష్ణవోర్వీశ్వరునకు
రవివంశుఁ డగుదశరథమహీవలయ
ధవునకు రాముఁ డుద్భవ మైనయట్లు
నలువొందు మాఘపునర్వసుతార
జలజాక్షుకౌస్తుభాంశం బుదయించి
కులశేఖరాఖ్యఁ గైకొని దివ్యయోగి
కులశేఖరుండునాఁ గొమరు దీపించి
శ్రీరామపదభక్తిఁ జెంది నానాఁట
నారూఢయౌవనుం డై చెన్నుమిగిలి

కమఠేంద్రనాగనాగప్రభుగ్రావ
సముదయంబులమోపు సడల సంపెసఁగ
భండనప్రతిభటపరభటవీర
గండమండలకాండకాండవేదండ
దండధరోద్దండదండకోదండ
దండదండనబాహుదండంబుచేత
సర్వసర్వంసహాచక్రభారంబు
నిర్వహించె నఖర్వనిర్వాహశక్తిఁ
బరులకు నాసార్వభౌముని కేలి
కరవాలవల్లి యుగ్రము గాదు తలఁపఁ
గ్రతుదానముల నశక్యం బైన దేవ
సతులపొం దప్రయాసమున నెసంగుఁ
గావున నదియునుగాక యారాజు
దేవేంద్రుదానంబు తెఱఁ గెల్ల నెఱిఁగి
బలువేది తా మ్రానుపడుచు గ్రైనాలి
వెలవెలఁబాఱె నావేలుపుమ్రాను
వేదవేదాంతాదివిద్యావినోది
భూదేవదేవతాపోషణపరుఁడు
రామకథాసుధారసలగ్నహృదయుఁ
డామోదభరవికచాననాంబుజుఁడు

నయవేది సత్యసంధాధురంధరుఁడు
జయశీలుఁ డధ్వరశతదీక్షితుండు
కరుణాసముద్రుండు గంభీరభావ
నిరతుండు పరకామినీసహోదరుఁడు
అభినవకందర్పుఁ డతులచారిత్రుఁ
డభిమతవరదాయి యమ్మహారాజు
సకలదిక్కుల జయస్తంభముల్ నిలిపి
యకలంకవిక్రముం డై ప్రతాపించి
యరయ సముద్రంబు లవధులు గాఁగ
ధరణి యేకాతపత్రముగ నేలుచును
మురవైరియవతారములయందు భక్తి
పరుఁ డయ్యు నాభూమిపతి సంతతంబు
సీతామనోహరశ్రీపదాబ్జాత
చేతోద్విరేఫుఁ డై చెన్నొందు మఱియు
ధారుణి నర్చావతారంబులందు
నారయ సమభక్తుఁ డందులోపలను
సతతంబు నంజనాచలసార్వభౌమ
పతికి మిక్కిలి మేలుపడియుండునట్లు
శ్రీరంగపతిమీఁదఁ జేయుసద్భక్తి
గారవం బెసఁగ భాగవతులయందు

తోయజనాభమూర్తుల నెట్టిభక్తి
సేయు నాగతి భక్తి సేయుచునుండు
నన నేల వేయు శ్రీహరికంటె వారి
ఘనులుగాఁ జూచు హృత్కమలంబులోన
నొకట వంచన లేక యుడివోనికూర్మి
సకలసంపదలు వైష్ణవులసొమ్ముగను
నెన్నుచుఁ దను వార లిడువాని గాఁగ
నెన్నుచుం దత్పూజ యేకాగ్రబుద్ధి
సేయుచు నానతిచ్చినవాక్యసరణిఁ
ద్రోయక భాగవతులమొడాటమున
దాకొన్నప్రేమ యెంతయు నడ్డమాఁక
లేకుండఁ జేసి యేలీల నాఘనుల
నీడయపోలె నన్నిట వశుఁ డగుచు
నాడుమన్నటువలె నాడుచునుండుఁ
బరికింపఁగా భక్తపరతంత్రుఁ డైన
హరియునుం బోలె నయ్యధిపరత్నంబు
ఈలీల భూచక్ర మింతయుఁ దాన
యేలుచు నుండ నయ్యెడ నొక్కనాఁడు
తిరముగా నిడు పట్టెతిరునామములును
దిరుమణివడములుఁ దిరుచూర్ణములును

బాసఁగఁ జుట్టినయట్టిపొత్తిపాగలును
గసటులేనట్టి నీర్కావిధోవతులు
వెలఁదిజన్నిదములు విచ్చక నడుము
బలసిన వెలిపట్టుపచ్చడంబులును
రవరవ తాంబూలరాగంబుతోడ
గవరనైయున్న చక్కనిదంతములును
గలిగి యా తెలిదీవిఁ గాపున్నవారు
కులశేఖరునిఁ గనుఁగొనవచ్చి రనఁగఁ
గడివోనిపన్నిటఁ గడుఁ బెక్కుమార్లు
వడులుదేరిచి మించ వాసనం గట్టి
నెలపొల్పుపస నవనీతంబుచాయ
గలిగి వెన్నెలసోగకణికలో యనఁగఁ
దెలివొందు నిడువాలుతిరుమణుల్ మిగులఁ
బొలుపొందు పెదపెద పువ్వారు *ఫళలు
వలకేలఁ గీలించి వైష్ణవోత్తములు
చలిమియు బలిమి నిచ్చలుఁ బెచ్చుపెరుగ
జంటలై యామహాజనపాలునగరు
తొంటికైవడిఁ దురఁదురఁ జొచ్చి పోవఁ
జేరువ మంత్రులచేసన్న గాంచి
వారలఁ జూచి తద్ద్వారపాలకులు

* ఘళలు

కేలిదండములు వాకిలి నడ్డగించి
నేల గుప్పన నూఁది *నిలునిలుం డనుచుఁ
గుదిచి మూఁపులవారుకోలలు పూన్చి
చెదర నూరక ఝళిపించి యిట్లనిరి
వరుఁడు లోపల నమ్మవారితో సంతి
పురమున నేకాంతమున నున్నవాఁడు
అవసరంబుల వారి నడుగక పతికి
నవసరం బిపు డెద్ది యని మనంబునను
అరయక యెప్పుడైన నపుడె లోఁజొచ్చి
యరిగెద రేమనియనవచ్చు మిమ్ము
భూపాలుఁ డతిసులభుండైన చెఱకు
తీపని వేళ్ళతోఁ దెరలింపఁ దగునె?
యూఁపితి మని యయ్యవారిచిత్తములఁ
గోపగించకుఁడు మాగొల్లమాటలకుఁ
బలుమాట లనకుఁ డుప్పవడమై రాజు
కొలువైనయపుడె క్రక్కున వేళఁ జూచి
విచ్చేయుదురు గాన వేగిరపడక
యిచ్చటఁ గూర్చుండు డించుకతడవు
అనవుఁడు వార లహో మంచి దయ్య
యనుచు మే మవసరం బనవసరంబు

* లనీలుఁ డగుచు

నెఱుఁగకపోయితి నింతియె మతుల
మఱియొండు వలదు ముమ్మాటికి మాకుఁ
బరమభాగవతునిభవనంబు గాచు
టరయంగఁ బ్రార్థనీయము గాదె యెపుడు
నేవెఱవుననైన నిసుమంతతడవు
శ్రీవైష్ణవులపంచఁ జేరంగఁ గలుగు
నని యున్నవాఁడుగదా వైష్ణవుండు
కనుఁగొన నట్లును గాదు వెండియును
బాటించిఁ వైష్ణవుపంచ నున్నట్టి
కీటంబులును ముక్తికిం బోవు నంద్రు
ఈమహాయోగీంద్రు నింటిమోసాల
నేమందఱము వసియించియుండెదము
ఇంతకంటెను భాగ్య మెయ్యది యనుచు
సంతసం బొదవ హజారంబుమీఁద
విచ్చేసియుండి రావృత్తాంత మెల్ల
నచ్చట నవసరం బరయుచేడియలు
ఇరవొంద నీకార్య మెఱిఁగింపకున్న
వరునిచే వడి నాజ్ఞ వచ్చుఁ బొ మ్మనుచు
నుదిరి కొందలమంది యొక్కరిఁ బట్ట
పదుగురు నగరిలోపలి కేగుదెంచి

తొలుకారుమెఱుఁగులం దులఁదూఁగుపసిఁడి
గొలుసులతోడఁ గీల్కొని చెన్నుమిగిలి
బవరిగాఁ దరవణిం బట్టినమెఱుఁగు
బవడంపుఁగోళ్ళడాపల రువారముగ
ములుకుగొంపులవంకముక్కులపచ్చ
చిలుకలగములు రంజిలి చుట్టువార
నిగుడి వెన్నలతేఁట నెఱపుముత్తియపు
మొగడల వైడూర్యముల వెలుగడలఁ
గ్రిక్కిఱియంగ మిక్కిలివింతవగలఁ
జెక్కినరత్నంపుచీర్ణంపుపనుల
నురుతరం బగుతూఁగుటుయ్యెలమీఁదఁ
బఱపుగల్గినపట్టుపఱుపు నిండార
మంచుతో సరిపోలుమణుఁ గచ్చళించి
మంచిపన్నీటికమ్మనివిరుల్ రాల్చి
నలినాస్త్రసింహాసనంబుచందమునఁ
జెలువొందు నాపువ్వసెజ్జమీఁదటను
రాజీవనాళసూత్రముచుట్టుకొన్న
రాజహంసముభాతి రాజసం బెసఁగ
విన్నేటికాలువ వింతగాఁ జుట్టు
కొన్నహేమాచలకూటమో యనఁగఁ

గొనబైన వెలితాళిగోణరబుతోడఁ
గనుపట్టి నవరత్నఖచిత మైనట్టి
మురువైన మొగపుల మొలనూలివింత
మెఱుఁగులు నలుదెస మిసమిసల్ గొలుప
లీలఁ గ్రొంబచ్చతాళియుఁ బదకంబుఁ
*బీలి డొందముమీఁదఁ బేరెముల్వ్రారఁ
డెలివొందు నొంటిగుత్తియపువెన్నెలలు
వెలఁదినవ్వులతోడ పీడుజోడాడ
మగతుమ్మెదలతెక్కమబ్బులనెఱులఁ
జిగురులు వెడలఁ గీల్చినకొప్పులోన
నరవిరిబాగుగా నరవిరుల్దుఱిమి
యరచందురునికి విం దైననెన్నొసల
సన్నపురేఖమంజలికాపుతోడఁ
దిన్నని †తెలిగీరుతిరునామ మలరఁ
దాకొన్న మించుపుత్తడిసరపణులు
డాకేలిమీఁద బిటారంబు నెఱప
మురువైన యపరంజిముద్దుటుంగరము
మెఱుఁగులు మోముదమ్మికి సరికొలుప
మదదంతికటముల మదధార లెసఁగు
చదురునం జెక్కులజవ్వాది జాఱ

*పేలి †తెలిసీరు

నెరయఁ గుంకుమపువ్వు నించినమలగు
టొరగుపై నొయ్యార మొలయంగ నొరగి
కంకణధగధగల్ గడలుకొనంగఁ
గుంకుమగుబ్బలకువలయేక్షణలు
తావులకొండ నెత్తావివీవలులు
వీవ వీవన లొయ్య వీవ నాచెంతఁ
బిన్నాణమైన ముప్పిడిహడపంబు
కన్నుల కల్కియొక్క తెదాల్చియొప్ప
నిలుకడమొరపువన్నియమీఱ నొక్క
చిలుకలకొలికి కుంచియ వైచుచుండఁ
దలచుట్టుగన్నులతళుకుపిబ్బెముల
కలికిగుబ్బెతలూడిగంబులు సేయ
జనకయోగీంద్రునిసరవిఁ జెన్నొందు
జననాథుఁ గాంచి యాజలజలోచనలు
దేవ! భాగవతు లేతేర మొగసాల
కావలివార లక్కడివారిఁ జూచి
భూవరుం డిపు డంతిపురములో నుండఁ
బోవరా దన ద్వారమున నిల్చినార
లీవార్త వేవేగ నెఱిఁగింపకున్న
దేవరచిత్త మే తెఱిఁగో యటంచు

విన్నకన్నది గాన విన్నవించితిమి
యన్న రాజేంద్రుఁ డయ్యన్నులఁ జూచి
యనిరుద్ధులైనట్టి యనిరుద్ధభక్త
జనులకు నడ్డ మెచ్చటనైనఁ గలదె
యడ్డ మెన్నఁడు లేని హరిదాసవరుల
నడ్డగించుట యెట్టు లని కోపగించి
యుంకించి యప్పు డయ్యోసపరిపుష్వ
కంకటిమీఁదు దిగ్గన డిగ్గనుఱికి
గోణంబుతోనె మిక్కుటపువేగమున
వీణముఁ గట్టక వెలఁదు లమర్చు
పావలు దొడుగక పదనూపురంబు
రావంబు లడర వారణరాజయాన
యొదవెడు కైదండ యొల్లక *జాతి
కొదమసింగంబు బాగున వడి మీఱి
బలిమి నొక్కటె కూడఁ జనుదెంచి చలువ
వలిపెంపుదుప్పటి వలెవాటు వైవ
నరుదెంచి మోసలయరుఁగుమై నున్న
పరమవైష్ణవుల శ్రీపాదపద్మముల
వ్రాలి యానందాశ్రువారిపూరములు
వాలుగన్నుల నిండి వడియ నందంద

* జాలి

సర్వాపరాధముల్ క్షమియింపుఁ డనుచుఁ
బర్వినభక్తిమైఁ బ్రణతు లొనర్పఁ
గులశేఖరుని నెత్తుకొని కౌఁగిలించి
పలుమఱుఁ బొగడి యాపరమపావనులు
పొలయక "శ్రీనివాసోరక్షు" తనుచు
నెలమిఁ జేకానుక లిచ్చి రిచ్చుటయుఁ
జేకొని యారాజసింహుఁ డవ్వేళ
వాకిట నున్నకావలివారిఁ జూచి
యెట్టురా వైష్ణవు లేతెర నడ్డ
పెట్టకుం డని మిమ్ముఁ బిల్చి చెప్పితిని
జెప్పిన నాయాజ్ఞ సేయక మీర
లిప్పు డీగతి సేయు టెట్లు భీతిలక
యిమ్మెయి నెవ్వారే నెసకొల్పి నేఁడు
మిమ్ముఁ జేయించిరో మీరె చేసితిరో
యిచ్చలో నాయాజ్ఞ యెఱిఁగియు మీఱ
వచ్చునే కండగర్వమొ పొట్టక్రొవ్వొ
యని తిట్టి పట్టుకొమ్మని కోపగింపఁ
గని సర్వమీశ్వరగాత్రంబు గాఁగ
నకలంకమతిఁ జూచుహరిభక్తవర్యు
లాకరియాపదఁ జూడ నోపరు గాన

సరగున నెడఁజొచ్చి జనకులోత్తంసు
కరములు దెమలించి కరుణదైవాఱఁ
జేకొని మామాటఁ జేసి యీవేళ
మాకుగా నీతప్పు మన్నింపవలయు
ననిన వారలకడ్డ మాడంగలేక
జననాథుఁ డాయనుచరుల మన్నించి
గురుభక్తి వారిఁ దోకొనిపోయి యంతి
పురములో మణిపీఠములయందు నునిచి
యతులవస్తువుల నాహారిపదాసక్త
మతులసమ్మతుల సమర్పించి యతఁడు
నానందజలధి నోలాడుచున్నంత
మానవాధీశ్వరుమంత్రివర్గంబు
మనుజాధినాథుసమ్మతి వేళ యరసి
చనవుమీఱంగ నచ్చటి కేగుదెంచి
కరములు మొగిచి చంకలఁ జేతు లిడుచు
వరుస నొండొరులు క్రేవల కేగుదెంచి
యొలయ రెంటెపుఁగొంగు లొకకేల నదిమి
వలకేలిదమ్ముల వాతెఱలాపి
యామోడం గదిసి చయ్యన విన్నపంబు
సేయంగఁ జెవిఁ జేరఁ జేరభూవిభుఁడు

నేల కొంకెదరు మీ రిప్పు డేకాంత
మేల యిచ్చటఁ బరు లెవ్వ రున్నారు
తప్పక యెఱిఁగింపఁదగినకార్యంబుఁ
జెప్పుఁడా యనవుడు క్షితిపాలుఁ జూచి
వెఱచి విన్నపముఁ గావింతుమో లేక
వెఱవ కిప్పుడు విన్నవింతుమో మీర
లైన నోడకుఁ డని యానతిచ్చితిరి
కానఁ దెల్పెదము తత్క్రమ మెట్టి దనిన
నేకొఱంతయు లేక యీధరాచక్ర
మేకచక్రంబుగా నేలుభూపతివి
బొక్కసభండారములు వానిలెక్క
పొక్కలు మఱియు మున్పుగ నగరికిని
నిలువ పూజ్యముగ మన్నీలు చెల్లింప
వలసిననిల్వ సల్వాలు విరాడములు
నరవి గానుక *దేవసంబు ధాన్యంబు
వరసియు గాది†దిపావళు లందు
పగిదిఁ జెల్లించు నప్పగిది రాహుతుల
నగరిబంటులజీతనాతంబు లేలు
కరుల గుఱ్ఱముల దుర్గపుసవరణలఁ
బరివారముల భూమిపతుల పౌజులను

---

*దవసంబు †దీపావళులందు

నగపడి రాణువయందుఁ బాలింపఁ
దగునట్టి రాజకృత్యము లొక్కనాఁడు
నేవిధి సమకూడు నెట్లుండు ననుచు
దేవర పారుపత్తెము సేయవలదె
కడునెచ్చరిక గలకాలంబు పాటు
పడి సేయు తమదైనపారుపత్తెంబు
భూనాథ మీ రలవోకఁ గావించు
నానతిం బోల దెంతైనఁ జర్చింప
నిందుల కనుట గా దేపనికైన
నిందఱ ముండి తామేలని యాజ్ఞ
వదల మన్నియును దేవరప్రతాపమునఁ
గొదలేక తముదామె కొనసాగివచ్చు
రాజవై దేవర రాజచిహ్నముల
నోజమై క్రమమున నొకకొంతతడవు
నామతీర్థము రామనామసంస్మరణ
మామీఁద హరిపూజ యదికొంతతడవు
నంతట శ్రీవైష్ణవానుభాషణము
లంత నారోగణ మైనమీఁదటను
నకలంకరామాయణాదసంశ్రవణ
మొకకొంతతడవుమై నుచితకృత్యములు

సలుపుచు సకలరాజ్యంబు పాలింప
వలయుఁ గా కిటు సదావైష్ణవు లనుచు
వారును మీరు నీవడువున నున్న
నీరసాతలచక్ర మీఁడేరు టెట్లు
రావయ్య తుదిని సర్వజ్ఞుండవైన
యీ వెఱుంగనికార్య మే మెఱుందుమె
చేసేత మా తెలిసినవిన్నపంబు
చేసితి మింక మీచిత్తంబుకొలఁది
తరవాత నినుఁ గన్నతండ్రి యేమనునొ
గురిగా విచారించుకొమ్మని యనిన
నెలవిమ్మెఁ జిఱునవ్వు చిగురొత్తుచుండఁ
బలికె శ్రీవైష్ణవపారిజాతంబు
వినుఁడు మీ రిటు పదివేలు చెప్పినను
వినఁగూడునే నాకు వివరించిచూడ
జనని జానకి రామచంద్రుండు జనకుఁ
డనుపమబంధువు లతనికింకరులు
ఘనరాజ్యభోగంబు కామితార్థంబు
ధనము సర్వము నాకుఁ దత్పాదసేవ
యందుఁ జిక్కినహృదయం బితరంబు
నందుఁ జిక్కదు మీర లవివేకమతులు

పరమభాగవతసంభాషణరుచులు
మరగినవాఁ డేల మరగు నన్యంబు
లెంచిచూడక మీర లీక నింతనుండి
*మించిచెప్పిన మీకు మీ రెఱుంగుదురు
అనిన భీతిలి "†హాసా" దని మంత్రులెల్ల
వెనువెనుకకె వచ్చి వెలవెలంబారి
జననాథుకోపంబు సైరింపలేక
చనిరి గ్రక్కున మొగసాలవాకిటికి
నావసుధేశ్వరుం డనిశంబు నిట్లు
శ్రీవైష్ణవులఁ గూడి చెన్నగలించి
యీరీతి మఱియు ననేకకాలంబు
వారక యలభాగవతు లిచ్చగించి
యడిగినవెల్ల లేదనక సంప్రీతి
నుడుగక యిచ్చుచునుండి యొక్కెడను
బిరుదమంజీరశోభితపదాబ్జుండు
సరసకుంకుమగంధచర్చితాంగుండు
వరహాలకంకణోజ్జ్వలభూషణుండు
పరిమళకుసుమసంభరితచూడుండు
మకరకుండలదీప్తిమండితాననుఁడు
సకలమాణిక్యచంచత్కిరీటుండు

*మిన్నకచెప్పిన †యసా

ధవళోర్ధ్వపుండ్రసందల్లలాటుండు
నవిరళరత్నమయాంగుళీయకుఁడు
సురుచిరచిత్రకౌసుంభాంబరుండు
కరధృతశత్రుభీకరకృపాణుండు
నగణితపరిచారకౌఘసంవృతుఁడు
నగుచు సభామంటపాంతరస్థలికిఁ
జనుదెంచి రిపుమూర్తిసంవృతరాజ
దనుపమసింహాసనాసీనుఁ డగుచు
జలజాప్తుఁ డుదయాద్రిచక్కిఁ జూపట్టు
నలువున భద్రాసనమునఁ జూపట్టి
యొకచోట రాజన్యు లొకచక్కి మంత్రు
లొకదెస విద్వాంసు లొకయెడఁ గవులు
నొకవంక గాయకు లొకచాయ మిత్రు
లొకభాగమున నటు లొకపార్శ్వసీమ
సుకుమారు లగు చేరచోళపాండ్యులును
నొకదిక్కునను సారసోత్పలేక్షణలు
సకలదేశాధీశజనము సేవింప
నకలంకవికచాననాంబుజ మలర
నమరేంద్రగురునయుం బనయంబుఁ దెగడఁ
గమకించుమంత్రివర్గం బొకచాయఁ

గొలువఁ †గట్టుకవారు కొమరుదీపింప
బలువిడి వడి బరాబరి సేయుచుండఁ
నెలమి భూనాథులు హిమధాముకళల
జళిపించు మించువింజామర లిడఁగఁ
బలు తెఱుంగుల సార్వభౌములు చల్ల
వలుపులు చల్లువీవనలు వీవంగ
నిద్ధవైభవముల నిరుమేల పట్ట
బద్ధు లూడిగములు పట్టి కొల్వంగ
జలశేఖరాదు లాశ్చర్యంబు నొందఁ
గులశేఖరుం డిట్లు కొలువున్నతఱిని
శ్రీమదష్టాక్షరశ్రీరాజ్యసార్వ
భౌములు నధిగతపరమార్థు లర్థ
కామానపేక్షులు గతదోషమతులు
ధీమంతులును గతదేవతాంతరులు
జగదేకబంధువుల్ సత్వసంపన్ను
లగణితకరుణాఢ్యు లమృతభాషణులు
నపగతమదమాను లచ్యుతధ్యాను
లపగతక్షేములు నగుభాగవతులు
అతిమోదమున ద్రావిడాగమజాత
చతురార్థముల ననుసంధించికొనుచుఁ

† గట్టిక.

పారతంత్ర్యము స్వరూపము శేషతయును
గారవంబుగ నలంకారంబు గాఁగ
వెంచేసి రప్పుడు విభుఁ డున్నకడకు
వేంచేయ నప్పు డవ్విభువరేణ్యుఁడును
గద్దియ డిగి వేడ్కకడలి నోలాడి
తద్దయుం గూర్మి పాదంబుల కెరఁగి
యుచితాసనంబుల నునిచి సద్భక్తి
నుచితాసనస్థుఁడై యుండె నామీఁద
మానవేశ్వరుఁడు వే మధ్యాహ్నవేళ
యైన మజ్జనమున కాయత్త మనుచు
జలకము వార లెచ్చరికఁ గావింపఁ
గొలువువారలఁ గనుంగొని యాదరమున
దొరల మన్నీల నాప్తుల బంధు మంత్రి
వరులఁ దక్కినయట్టివారి వేర్వేఱఁ
గనుసన్నఁ గొందఱఁ గైసన్నఁ గొంద
ఱను శిరమునఁ గొందఱను ఠీవి మెఱయ
సరగున నిజనివాసములకు ననిచి
పరమవైష్ణవులతో భాషించుతఱిని
నుడిగంబు వారిచే నొసఁగంగ మఱచి
తొడవులు సడలించి తోయంబు గాఁగ

నెట్టనం గొలువున్న నిజపీఠియందుఁ
బెట్టి వేఱొకహేమపీఠంబునందు
విమలమై నిండారు వెన్నెలసోగ
కొమరుమించినతాళిగోణంబుతోడ
నాసీనుఁడై పిల్వు మనినంతలోనె
భాసురగైరికపర్వతాగ్రముల
గోడాడి యేతెంచుకుంజరయుగము
జాడ నొప్పుచు నున్నజగజెట్టు లొకట
నానతి నిజమూర్తులై యేగుదెంచి
భూనాథుఁ డొసఁగెడుభుజశాఖ లంది
పెనువ్రేలిసంధులఁ బెనువ్రేలిసంధు
లెనయించి కేలిమై యింపుమై బిగిసి
నివురుచు సొగసుగా నెటుకలు విఱిచి
ఫవరగాఁ జేపరుసనమించకుండ
జవ్వాది మెఱుఁగుహస్తముల డాలించి
యువ్వాబుగా నూర్పు లొసరింపుచును
భూమీశ్వరున కింపు పుట్ట నేర్పునను
మై మర్దనంబు వేమఱు నొనర్పుటయు
వచ్చటిశ్రీవైష్ణవాళి నీక్షించి
విచ్చేయుఁ డని విన్నవించి యారాజు

పాదుక లొసపరి బాగుగా మెట్టి
కైదండ యొకపద్మగంధి గావింప
సరవిమై మజ్జనశాలచెంగటికి
నరిగె నంతట మల్లు లరిగి *రిందులకు
నక్కడనున్నట్టియాభరణములు
బొక్కసంబులవారు పోలించి చూచి
యీయెడ భూనాథుఁ డేటికిం బెట్టి
పోయెనో యనుమతంబునఁ గాని తమకుఁ
బట్టరా దని భయపడి యేగి రతని
కట్టడ నెఱిఁగి యక్కడ నుండ వెఱచి
తదనంతరమున నద్ధరణీశ్వరునకు
నొదవువేడుక నొకానొకవిన్నపంబుఁ
గావింతు మని దైవికంబున మంత్రి
లావేళ వచ్చుచు నచ్చోట నున్న
సొమ్ములు చూచి యాచుట్టు నొండొరుల
త్రిమ్మట లేనియత్తెఱఁగు వీక్షించి
యేకాంత మయ్యెఁ బో యీవేళ మనకు
భూకాంతు వేడబంబుల నొసరింప
వసుధేశునకు వైష్ణవభ్రాంతి వట్టి
వసుధరాజ్యంబు నెవ్వరి సడ్డఁ గొనఁడు

* రింటికిని

మన మెంతచెప్పిన మనమాట విభుఁడు
వినఁడు నిత్యంబు నీ వెఱ్ఱిదాసరులు
గడుసు లేమియు నెఱుంగనిరాజు చెవులఁ
బుసుకలు విఱచి రేపునుమాపు వచ్చి
బాధించి యింటిలోపలి వెల్ల మరులు
బోధించి వెరఁజి కొంపోవుచున్నారు
వీరి నేమనినను విభుచిత్తమునకు
దూరమయ్యెదము కాంతుని నంటిమేని
యతనిచిత్తంబురా దైన నింకొక్క
గతియొప్పు మన మెఱుఁగనిరీతి నిచటఁ
దొడవులు డాఁచి యీధూర్తులమీఁద
సడివైచి విభునకు శఠముఁ బుట్టింప
వారికి ధారుణీశ్వరునకు మఱియుఁ
జేర దీచందంబు చేసినఁగాని
విఱుగదు వారిపై విభువరేణ్యునకు
మఱి రారు వారు నమ్మనుజేశుకడకు
ననుచుఁ బ్రమాణంబు లన్యోన్య మప్పు
డొనరించి యచ్చోట నున్నభూషలను
గైకొని పోయి బొక్కసములవారి
కీకార్య మంతయు నెఱిఁగించి వారి

నాయెడఁ దమసేయునటువంటిబాస
సేయించుకొని వారిచే డాఁప నిచ్చి
యఱిమురి విభుఁ డెంతయడిగిన నేమ
మెఱిఁగింపు మనక మీ రెఱిఁగింపవలదు
అని సమకట్టి వా రటు వాసి చనిన
జననాథ*భాండికజనము చింతించి
జననాథునకు నెంతచనవరు లైనఁ
జన దమాత్యులవాక్యసరణులు మీఱఁ
గడఁగి మీఱిన నెన్నిగతులను లేని
సడి వైచి నృపునకుఁ జౌకపుట్టించి
కొనకొని వడి గుంట గూల్చినదనకఁ
గనుమాయ రెటో దైవగతిఁ జూచికొనుట
యనుచుండి †రట మంత్రులావాసమునకుఁ
జనిరి డెందముల నుత్సాహంబు లొదవ
జననాథుఁ డంత మజ్జనభోజనాదు
లొనరించి నగరిలో నొకకొంతతడవు
పవళించియుండి యుప్పవడమై చెంత
నవసరంబులవార లపుడు కొల్వునకు
వేళ యయ్యె నటంచు విన్నవించుటయు
నోలగం బొనరింప నుద్యుక్తుఁ డగుచుఁ

* భారిక, పారిక † రిటు

కొలఁది మీఱినయట్టి కొలువుకూటమునఁ
దొలుతఁ దా నిడినట్టితొడవులు దలఁచి
కవగూడి యపు డూడిగంబులు సేయఁ
దివురు *బ్రొద్దలప్రోడతెఱవలఁ జూచి
కొలువుకూటంబులో గొప్పసింగములు
దళుకొత్తుచంద్రకాంతంపుఁగంభంబు
చాటున మించుపచ్చలకాళ్లపలక
పీఁటపై సొమ్ములు పెట్టి వచ్చితిని
తెమ్మన్న వార లేతెంచి వేవేగ
నమ్మహీపతి చెప్పినట్టిచందమున
నరయ నాభరణంబు లచట లేకున్నఁ
దిరిగి రాజునకు నత్తెఱఁ గెఱిఁగింప
వెఱఁగును గోపంబు వీనుజోడాడ
మఱియు వారలఁ జూచి మనుజేశుఁ డనియె
లేకుండు టెట్లు తాలిమితోడ నరిగి
వాకిటఁ గాపున్నవారల నరసి
యాచెంత నేఁ జెప్పినట్టిచోఁ జక్కఁ
జూచితిరో లేదొ చూడుఁ డీమాటు
కప్పినముదిమిచేఁ గన్నులపొరలు
గప్పెనో బ్రమసి యెక్కడఁ గాన లేరు

*బ్రద్దల.

యనుఁడు కట్టికవార లనయంబు బెగడి
చని పీఁటమీఁద నాసందుగొందులను
నరసి వాకిటివారి నచటిపెగ్గళ్ళఁ
బరిచారకులఁ బెక్కుభంగుల నడిగి
వెదకి కానక ధరావిభునిచెంగటికిఁ
గొదుకుచు నరిగి వాక్రువ్వ నోడుచును
జనవు నెయ్యంబు విశ్వాసంబు లొకటఁ
బెనఁగొనఁ బలికిరి పృథ్వీశ! యేము
నేవిధి మీ రానతిచ్చితి రట్ల
యావరపీఠంబునందు నాచెంతఁ
బదివేల తెఱఁగుల భావించి యేము
నెదకెడులాగుల వెదకిచూచితిమి
ఎడపక నచ్చోటిపెగ్గళ్ళఁ బదుల
నడిగెడుచందాన నడిగిచూచితిమి
దేవర తెలియు టింతియకాని తమకు
భావింప *వానిపోబడి కానఁబడదు
అవి తాము పొడఁగాన మని యెట్టిబాస
సవరింపు మనినను సవరింతు మనిన
నీవిధిఁ దనసొమ్ము లింటిలోపలివి
పోవు టెట్లని మనంబునఁ బలుమాఱుఁ

*దమినిబో

గనలుచుం బేరోలగమున కేతెంచి
తనమంత్రివరుల నందఱఁ బిలిపించి
జననాయకులుఁ బరిచరులు బాంధవులు
వినుచుండఁ బలికె సవిస్మయుం డగుచు
వింటిరే †యొకయింత వింత నాయాజ్ఞ
గెంటివోవక మెలఁగెడుమంత్రులార !
కొలువులోపల నిడికొన్న నాతొడవు
లిల పచ్చగద్దియ నిడి లోని కరుగ
మనమున భయ మింత మాని చోరకులు
గొనిపోయిరఁట యిట్టి క్రొత్తలుం గలవె?
జానకీవిభు రామచంద్రునికృపను
మానితసామ్రాజ్యమండలం బెల్ల
జోకమై నొకచోటఁ జోరశబ్దంబు
లేకుండునట్లు లేలినయట్టితనదు
నట్టింట సింహాసనముమీఁద యేన
పెట్టినసొమ్ములు పెఱదొంగ వచ్చి
యిట్లైకొనిపోవు టేరీతి రచ్చ
కొట్టమె నాయున్నకొలువుకూటంబు
ఇక్కడ నాయింట నీరీతి యైన
దిక్కుల నెట్లు వర్తిలు మదీయాజ్ఞ

†యొకయంత

నయవేదు లని మిమ్ము నమ్మితిఁ గాని
భయమేది మీర లిప్పగిది గుర్కితి
మొదల స్వామిద్రోహమున కొడిఁగట్టి
యెదురుమి మ్మొఱఁగమి నెఱఁగలేనైతిఁ
బదిలంబు గాఁగ లోపలను వెల్పలను
మెదలెడువారి నిమ్మెయి విచారించి
యీక్షణంబున దొంగ నిట పట్టితెచ్చి
శిక్షించి సొమ్ముఁ దెచ్చినఁ గాని మొగముఁ
జూడ రాఘవునాన సోదిది మీయాట
లాడింతుఁ దెలసికొం డంతరంగముల
మఱి యెవ్వరిచటఁ ద్రిమ్మఱ రారు మీర
లెఱుఁగ కాసొమ్ము దా నెందుఁ బోవచ్చు
ననుచు నాగ్రహవృత్తి నాడువాక్యములు
విని యమాత్యులు ధైర్యవివశులై యనిరి
ఈవడువున నానతిచ్చిన నన్ని
లావల మఱి యడ్డ మాడంగఁ గలదె
యీయెడ మీ రానతీఁగ విన్నపము
సేయ కుండఁగరాదు చేసితిమేని
స్వామిచిత్తమున నేసరవిమై నుండు
నో మాకుఁ దెలియదు నుడివెద మైనఁ

పరతరంబులను బ్రాఁతరికంబు గలుగఁ
గర మర్థి హితవు నక్కఱయునుం బొదలఁ
బేరు పెంపులు పెట్టి బిడ్డలై నిన్నుఁ
జేరి సముచితశ్రీలఁ బెంపొంది
తుదిని సమ్మాళిగెతొండ లైయుండి
బ్రదుకంగఁ గోరునీపరిచారజనులె
యీవిధంబుల ద్రోహ మేల సేసెదరు?
ఈవిధి మీ రానతిచ్చినయట్టి
యానతి కే మడ్డ మాడంగలేము
కాని నీలెంకలు కల్లరుల్ గారు
ము న్నింటనుండియు మొఱ పెట్టి పెట్టి
విన్నవింపమె నీకు వేయుభంగులను
జేసితి మాకుఁదోఁచినవిన్నపంబు
చేసినమీఁద నోక్షితినాథ యాజ్ఞ
వెట్టిన మేలు తప్పిదముగాఁ గొనక
నెట్టన మమ్ము మన్నించిన మేలు
నీకు లోకములోనినృపులకుఁ బోలె
వాకిటికావలివార్కికట్టడయొ
యొకమంత్రియాజ్ఞయో యొకయవసరమొ
యొకరాజసమొ యొద్దియును నొల్ల వెపుడు

నెట్టన నోసలిపై నెరయ వానుంబు
పెట్టినవారెల్లఁ బెద్దల మనుచుఁ
బదివేవు రొకట లోపలికి వెల్పలికి
నుదయాస్తమయములం దొక్కచందమున
వచ్చువారలు పోవువారలు నగుచు
నిచ్చలు నగరిలోనికి నేగుదెంచి
యారీతిఁ జరియింతు రీమూఁకలోన
నేరిఁ జోరకు లని యేర్చిపట్టెదము
వారుదక్కఁగ మనవారికి సొమ్ము
కోరి కైకొన నెన్నిగుండెలు గలవు?
వినుమయ్య యిఁకఁ బదివేలు నేమిటికి
జననాథవర్య! వైష్ణవులుదక్కంగఁ
బెఱవార లవి కనుపెట్టి కైకొనఁగ
వెఱతురు *తుదిఁ బదివేలు చెప్పినను
అని యమాత్యులు పల్కునట్టివాక్యములు
విని రాజు చెవులకు వేఁడియైయున్న
జానకీపతి! రామచంద్ర! యటంచు
వీనుల హస్తారవిందము ల్చేర్చి
యాచందమున వార లాడినతెఱఁగుఁ
జూచి పోనీక రాజుల చక్రవర్తి

*వింబది

కడుఘోర మైన యాక్షేపవాక్యములు
నుడువంగ మీకు *నీనోళు లెట్లాడె
శ్రీవిహారుని నింద సేయుపాపంబు
శ్రీవైష్ణవుల నుతి సేసిన నుకుగు
శ్రీవైష్ణవుల నింద సేసినదోష
మేవిధిఁ బాయు మీ రేమిసేయుదురు
కలుషాలవాలసంగతలతాజిహ్వ
లలవరించినబ్రహ్మ ననుటయెకాక
యనుచు నాగ్రహవృత్తి నంతటఁబోక
మనుజేశుఁ డనియె నమ్మంత్రివర్యులకు
శ్రీవైష్ణవుల నింద సేసినమిమ్ము
వేవేగ నాజ్ఞఁ గావించుటే నయము
పదరి యిప్పుడు మిమ్ముఁ బట్టి శిక్షింపఁ
దుదలేనియీజగత్తులు నన్నుఁ జూచి
తనకు నిష్టము సేయఁ దలఁచినయట్టి
తనవారిఁ జంపించె ధరణీశుఁ డంద్రు
తొడిఁబడ నిదియసందుగ వారిమీఁద
సడి వైవఁ జూతురు చపలమానసులు
కావున నారీతిఁ గాక లోకైక
పావను †ల్నిర్జితాపారకల్మషులు

* దానో రెటులాడె †నిర్జితపాపకల్మషులు

నపగతమదమాను లంత్యమోపాయు
లపరిమితజ్ఞాను లమరసన్నుతులు
రామచంద్రాయత్తరతులు నన్నేలు
స్వాములు నైనవైష్ణవులు చోరకులు
గారని యే బాసఁ గావింతు నిపుడు
శ్రీరమావిభుఁడుసాక్షిగ నొందు నేల
జగదేకనాయక జానకీదేవి
జగదేకనాథుండు జానకీవిభుఁడు
పురుడింప నుభయవిభూతులు వార
లిరువురిగతి గడియించినా రరయ
వారినందనులు శ్రీవైష్ణవు లెల్ల
వారిపదార్థముల్ వారు గైకొనిన
వారిఁ జోరకు లనవచ్చునే మీకు
నూరక పలుమాఱు నుచితంబు దక్కి
యది విచారించిన నాగమాంతముల
విదితమై మునులచే వెలయునర్థంబు
ధీరత నొందుప్రతిజ్ఞ చేసెదను
పారమార్థము గనిపట్టిన వినుఁడు
పరవధూ పరధన పరనింద లొల్ల
రరయంగఁ గలలోన నైన వైష్ణవులు

పదివేలు మీతోడఁ బలుకంగ నేలఁ
ద్రిదశు లచ్చెరు వంద దివి భువి క్రిందఁ
గోరి వైష్ణవచోరకుండు లేఁ డనుచుఁ
క్రూరసర్పంబు నారూఢిఁ బట్టెదను
లేనిసిగ్గంబు లేలిక నాఁడబంటు
వానికిఁ దా నిచ్చి వారించు టొప్పు
స్వాములు తనకు శ్రీవైష్ణవులెల్ల
నామహాత్మునిబంట నైనట్టియేను
వారలపై నపవాద మింతయును
వారింతు నేనని వసుమతీవిభుఁడు
పన్ని నే వారలపై నిందఁ దీర్ప
కున్న స్వామిద్రోహ మొదవెడు ననుచుఁ
గుంభమధ్యమునఁ గర్కోటకనామ
కుంభీనసము నిడుకొని తెం డటంచు
నెట్టనం దెప్పించి నిశ్చలవృత్తిఁ
జుట్టాలు మంత్రులు సుతులు చారికులు
ననుచరు లినమృగాంకాన్వయుల్ పౌర
జనులు చూడఁగఁ గృతస్నానుఁడై వచ్చి
వెనక వింటిమి మేము వినమని యనక
విన్నుఁడు నాప్రతిన భావించి కన్గొనుఁడు

పంచాస్త్రగురుపాదభక్తు లీసొమ్ము
వంచించి కైకొన్నవారలు గారు
శౌరిసాక్షిగను వైష్ణవులు చోరకులు
కారు ముమ్మాటికిం గారు కా రనుచుఁ
ద్రిజగంబు లెఱుఁగఁ దద్దివ్యకుంభమున
భుజగంబుతోడ మున్పుగఁ బెట్టియున్న
హేమపుఘుటికఁ దా నత్తె నెత్తుటయు
శ్రీమనోహారి యాశ్రితవత్సలుండు
రంగనాయకుఁడు శ్రీరఘుకులాన్వయుని
సంగతి మరకతశ్యామవిగ్రహము
నేర్చినయమ్మరు నెడవెన్నుచాయఁ
జేర్చినపసిఁడిపింజియయంపపొదలు
వేదండశుండంబువిరసంబులాడు
కోదండ మూఁతగాఁ గొన్న కెంగేలు
చుట్టినగోణంబుచుంగులోఁ బెనఁచి
కట్టినతళుకుబంగరుపట్టుదట్టి
కటియోర మించుబంగరుకుప్పెతోడ
నటనఁ జూపట్టుసొన్నాళంపుసురియ
వెలిదామరల వికవికనవ్వువాలు
తెలిగన్నులును నెలతీరునామంబు

వెలఁదినవ్వులు నరవిరిమోముమీఁద
విలసిల్లుసన్నంపునిడియంపు రేఖ
వెడదయురంబుపై వెన్నెలసోఁగ
యొడికంబు చూపినయుపవీతలతిక
కంబుకంఠంబు చక్కనిముద్దుమోము
బింబాధరంబుపై బెరయు లేనగవు
మకరకుండలములు మణికిరీటంబు
నకలంక కేయూరహారజాలములు
నొనరికలై యొప్పుపొంకపాద మూఁది
యినకోటికోటులమెచ్చు తేజమున
వలపలికడపంటవలఁతి నెచ్చెలి
వలనొప్ప తమ్ముఁడవ్వలనొప్ప డెసల
దళుకొత్త నపుడు సీతాప్రాణనాథుఁ
డలభూమిపతికిఁ బ్రత్యక్షమై నిలిచి
కరమునం దనభక్తుకరముఁ దెమల్చి
కరము దైవాఱంగఁ గౌఁగిటం జేర్చి
భాగవతోత్తంస ! పరిపూర్ణహృదయ !
యోగికైరవచంద్ర ! యుర్వీశచంద్ర !
భూవర నాకంటెఁ బొడవుగాఁ దనదు
సేవకులందు నీ సేయుభక్తికిని

మెచ్చితి నీవు కామించినవరము
లిచ్చెద నన విని యింపు రెట్టింపఁ
గులశేఖరుఁడు రఘుకులనాథపాద
జలజాతములఁ జక్కఁ జాగిలి వ్రాలి
దశరథనందన ! తాటకాజైత్ర !
దశరథకౌశికాధ్వరవిఘ్నహరణ !
హరచాపభంజన ! యవనిజారమణ !
పరశురామాభంగ పటుతపోహారి
గురువాక్యపాలన గుహవంద్య మౌని
వరదాయి దండకావనభూవిహారి
కుటజసన్నుత మౌనికులనత పంచ
వటవాస రాక్షసవరగర్వహారి
ఖరదూషణాదిరాక్షసకంఠదళన
శరభిన్న మారీచ శబరిప్రసన్న
వాలిశాత్రవ మాల్యవద్గిరివాస
పాలితసుగ్రీవ పౌలస్త్యవరద
కంధిబంధన దశకంఠసంహారి
బంధురనిర్జరపతిముఖప్రణుత
భూమిజాసంయుత పుష్పకారూఢ
స్వామి రాఘవ భరద్వాజపూజార్హ

సాకేతపురనాథ జగదేకనాథ
నాకులస్వామి వై నాకులస్వామి
మొదలైనదివిజులు మునులు వేదములు
గుదలకింపఁగరానిమూర్తివి నాకుఁ
బ్రత్యక్షమైతివి పరమకల్యాణ
యత్యంతసంతోషితాత్ముండనైతి
నని సన్నుతింపుచు నానందబాష్ప
వనధార లుప్పొంగ వడియు నవ్వేళఁ
దదనుగ్రహంబుచేతను దానె వచ్చు
విదితవిద్యోదయవిభవంబు గలిగి
యుపగతవక్త్రింబులై హరిపోలె
నపరిమితంబులై యమృతంబుఁ గురియు
నుపనిషదర్థంబు లొదవు నిచ్చలును
విపులాఘులతికాలవిత్రము ల్గాఁగఁ
జాటుపేశలవాక్యచాతురి నారు
పాటచే నొక్కప్రబంధ మర్పించి
దేవ నే నేమిప్రార్థించెద? మున్న
యీవ యీఁగలవెల్ల నిచ్చితి వరయ
నైన దేవరయాజ్ఞ యది మీఱరాదు
గాన నీపదభక్తి గలవారిమీఁద

నీమీఁద ననిశంబు నిశ్చలభక్తి
మామకబుద్ధి నేమఱకుండనిమ్ము
అనిన రంగేశ్వరుం డావరం బొసఁగి
మనుజేంద్రచంద్రుతో మఱియు నిట్లనియె
నీకన్యకామణి నీళాంశజాత
నాకు నిమ్మనిన నన్నరనాథవరుఁడు
ధవళాక్ష! కందర్పతండ్రి! లోకైక
ధవ! కృతార్థుఁడనైతి ధన్యుఁడనైతి
నని డెందమునఁ గూర్మి యుందంద బొదలి
మునులు నిర్జరులు నిమ్ములఁ జేరి కొలువ
జమళిక్రొమ్మొనలఁ జంచలపెట్టుకొప్పు
కమలారిపై కళంకము లెన్నుమోము
చెఱకువిండ్లను బిప్పి సేయుభ్రూలతలు
మురువుదమ్ముల నీట ముంచుకన్నులును
గొదమచందురులోనఁ గొఱ యెన్నునొసలుఁ
బదరిశంఖము గుల్లపఱచుకంఠంబు
గెలిచి సంపఁగి నుడికించునాసయును
వలిజక్కవల గూటవైచుపాలిండ్లు
సింగంబునడుము కొంచెముసేయుకొను
భృంగాళి మిగుల గీపెట్టించునారు

తరగముత్తంబులఁ దలగించువళులు
సురుచిరావర్తంబు సుడిగొల్పునాభి
గురుచక్రములఁ దిరుగుడుపెట్టుపిఱుఁదు
నరఁటుల పొరపొచ్చు మాడునూరువులు
గొనకొని మెఱుఁగులు కొలుపుజానువులు
దొనలశూరుల వెన్నుద్రోయులేఁదొడలు
తరలించుతాఁబేళ్ళఁ దలచూపనీని
చరణముల్గలిగిన జగదేకమాతఁ
దనకూర్మికూఁతు నత్తఱి మాధవునకు
ననుపమలగ్నంబునందుఁ గైసేసి
సురగురుఁ డరుదేఱ సురరాజు, రాజుఁ
దెరబట్టి రంత నాదేవేంద్రమంత్రి
సుముహూర్త మొసఁగ నాసుమకోమలాంగిఁ
గమలాక్షునకుఁ జేర కాంతుఁ డర్పించె
నపుడు వధూవరు లాననాబ్జముల
నపరిమితోత్సాహ మడర వీక్షించి
సగుడ జీరకము మస్తములఁ దోడ్తోన
నిగురొత్తువేడ్కల నిడి రొప్పుమిగుల
రాయంచపై నెక్కి రాకేందువదన
యాయంచ నారదుం డలరంగ వీణ

వాయించ, వడఁకుచల్వలకొండచూలి
పాయకకూడి సోభానపాడంగ
నరవిందనేత్రున కాత్మసంజాత
వరవైభవముల వివాహంబు సేసి
జనకుండు మును రామచంద్రున కొసఁగు
ననువున మితిలేనియట్టిసంపదల
నరణంబుగా నిచ్చె నప్పు డమ్మంత్రి
వరు లరుదంది యవ్వసుమతీశునకుఁ
దమసేయునేర మంతయు విన్నవించి
యమితాపరాధుల మని దైన్యపడుచు
మును దాఁచినట్టిసొమ్ములు భయపడుచుఁ
గొనివచ్చి యెదుటఁ గ్రక్కునఁ బెట్టి సారిది
నిల వ్రాలి నీదైన యీమహామహిమఁ
దెలియ కీగతిఁ జేసితిమి దము నింకఁ
జేకొని నీ వాజ్ఞచేసిన మేలు
కాక పెద్దలఁ జూచికాచిన మేలు
నీచిత్తమునఁ గరుణించి వారలను
జూచి లెమ్మనుచు నాసుగుణాంబురాశి
యేల కొంకెదరు మీ రేమి సేసెదరు
శ్రీలలనాధీశుచిత్త మట్లుండె

వెఱవకుఁ డని గారవింప దుందుడుకు
మఱచి సంతోషాబ్ధిమగ్నులై రంత
నాయాదిదంపతు లారాజయోగిఁ
బాయకుండిరి భక్తపరతంత్రు లగుచు
నటుమీఁదఁ దనుఁ బోలునట్టికుమారుఁ
బటుగుణోదారుని బట్టంబు గట్టి
సరవిమై వైష్ణవజాలంబుఁ గూడి
హరిభజనాసక్తుఁ డైయుండె నంతఁ
బ్రతిలేనియట్టి శ్రీరామాయణంబు
హితుఁడైన నిజపురోహితునిచే వినుచు
నతిశయిల్లుచు నుండె నమ్మహాకథకుఁ
డతిభక్తిపరవశుఁ డైనభూపతికి
ననిశంబు సీతాపహరణంబుపట్టు
కనుమాటి వినుపింపఁగా నొక్కనాఁడు
పనివడి నా కొక్కపయనంబు గలుగఁ
దనయుని రావించి ధరణీశ్వరునకు
వాణీవిలాసవాగ్వైఖరుల్ మెఱసి
రాణింప నీవు పురాణంబు నేఁడు
వినిపింపు మనిచెప్పి వీడ్కొల్పఁ దండ్రి
యనుమతిం బౌరాణికాత్మసంభవుఁడు

సావిగన్నెరపూవుచాయనీర్కావి
ధోవతి మీఁగాళ్లతో నొఱయంగ
ధాతమై పుఁగొని తనరుయజ్ఞోప
వీతజాతం బురోవీథి నర్తింప
మడతవిప్పక నడుమునగట్టుచాయ
జడిసినతోపుపచ్చడ మింత జాఱఁ
చాలికె వెల్లపుత్తడి నైనదర్భ
వ్రేలిపవిత్రంబు వెడవెడఁ దిరుగ
నవిరళంబుగ జాతినట్టినెన్నొసలి
ధవళోర్ధ్వపుండ్రంబు తనరారుచుండఁ
బెడతటమై జాఱ పెట్టినచింపి
ముడుతకుళ్లాయి కిమ్ముల మిట్టిపడఁగ
దట్టమై పొదిగల్గి తరవాయి బెట్టి
కట్టినపెనుపుస్తకము చంక నలరఁ
జనుదేఱఁ గువలయేశ్వరుఁ డారగించి
యనుపమమణిమంటపాసీనుఁ డగుచు
హితులు మంత్రులుఁ బురోహితులు బాంధవులు
సుతులు వైష్ణవులు రాజులుఁ గొల్వ సేయ
శ్రీరామకథ వినఁ జెలు వగ్గలింపఁ
బౌరాణికుని బిల్వఁ బాఱుఁ డటంచు

నుడిగంబు సేయుచు నున్న సేవకుల
బడిబడి తనుబిల్వఁ బంపునయ్యెడకుఁ
నరుదెంచి సంతతహరిభక్తిరస్తు
ధరణీశ ! యని యక్షతము లిచ్చి యతని
యనుమతి నుచితాసనాసీనుఁ డగుచు
వినయ మేర్పడఁగ నవ్విప్రపుంగవుఁడు
తరవాయిఁ గైకొని ధవళాక్షుఁ దలఁచి
నెరిదపస్వాధ్యాయ నిరతప్రమోద
ధరఁ దపస్వివాగ్విదాంవరభక్తి
పరనారదంపరిప్రచ్ఛభవ్య
వాల్మీకిమునిపుంగవా యని నుడివి
కేల్మొగిడించి భక్తి నమస్కరించి
యనిశంబు శ్రీరామ యని మధురముగఁ
దనరుచుండెడుకవితాశాఖ యెక్కి
పలుకుచుండెడు నాకు భవకోకిలంబుఁ
దలఁచి యంజలిఁ జేసి తదనంతరమున
బదపదార్థంబు లేర్పడఁ జాల కింపు
లుదయింప రసరీతు లుప్పొంగుచుండ
నగపడి కత చెప్పినటువలెఁ గాక
సొగయఁ బ్రత్యక్షంబు చూచినట్లుండ

వెనుకఁ ద్రొక్కక రసావేశంబు పలికెఁ
గనుపట్ట మారీచుకథఁ జెప్పి చెప్పి
చొప్పుగా విభుని కచ్చోటు నీ వెపుడుఁ
జెప్పకు మని తండ్రి చెప్పినకతన
సతతంబు సురల నాశ్చర్య మొందించు
నతనితుర్యపుభక్తి నరయనికతన
వరుసతో ముందరవచ్చుకార్యంబు
నరయక సీతాపహరణంబుపట్టు
చెప్పెఁ జెప్పినఁ గులశేఖరాధీశుఁ
డప్పుడు ప్రత్యక్ష మైనయట్లుండఁ
బటుతరనిజభక్తిపరవశుఁ డగుచుఁ
గటము లుత్కటములై కంపింపఁ గనలి
మున్నింటి నరసింహమూర్తియో యనఁగఁ
గన్నుల విస్ఫులింగము లుప్పతిలఁగ
నడుగక సింహాసనము డిగ్గనుఱికి
తడయక రామచంద్రద్రోహిఁ బట్టి
యీక్షణంబున సుర లెడఁ జొచ్చి రేని
శిక్షింతు నెందుఁ జొచ్చినఁ బోవనీను
మునుకొని యరకాలములుగాడకుండ
ననుఁగన్నతల్లిఁ గ్రన్నన రాముఁ గూర్తు

నని యుద్ధసన్నద్ధుఁడై పరిచరులఁ
గనుఁగొని వాజి వేగమ తెం డటన్నఁ
జెవితీరు నెరిగందసిరియును వెన్ను
సవరనమించుపంచారంబుబటువు
నున్ననిమేనికన్నులచక్కఁదనముఁ
దిన్ననినెమ్మోముఁ దెలివైనగొరజ
బాగును నురములోపలి యూఱుతంబు
సోగైనవాలంబు సొబగునెన్నడిమి
సైకంబు నడలోనిసరసత పరువు
జోకయుఁ గల్గి యించుకవెల్తి లేక
మదమును గమనంబు మనువు నిబ్బరము
నుదుటును నదుటును నోఱపును జుఱుకుఁ
బూని చిత్తరువునఁ బొసఁగంగ వ్రాయ
రానిబిత్తరపుసామ్రాణి తేజీగి
పురుడింప నిల నల్లపూసలు నెఱయు
వెరపున బొలియంబు విఱిచిన గచ్చు
పల్లంబు నింద్రగోపంబు టుల్లారు
బల్లెంబు కపిలోకభర్తవాలంబు
కలికిచిల్కలకొల్కి కఱివంకబొమలు
దలపించి సింగిణీతరకసంబులను

జుట్టుకేవడముమించులకరాచూరి
పట్టుపట్టియు గనుపట్టుపట్టెంబు
పసిఁడిజంగులు నెడపలకవ్రజములు
పొసఁగి చూపట్టుకెంపులమోగముట్టు
వరరత్నహారంబు వలుదైనమెఱుఁగు
బిరుదుతలాటంబు పెట్టుపక్కెరయు
నొనరంగ సంజోగ మొనరించి మిగుల
ననువొందుబిరుదుసోయగము దీపింపఁ
గమలనాళంబులఁ గబళించునంచ
రమణఁ గళ్ళెము బాగురాగమంకించి
హారిగిరిచుట్టు తారాళిచందమున
వరరత్నహారంబు వలనొప్పుచుండ
బాగొప్పు నుదయాద్రిభానుబింబంబు
లాగునం బట్టుతలాటంబు చెలఁగ
వనజారిఁ బొదివినవనదంబుకరణి
ఘనతరం బగుకంచుకము తేజరిలఁగఁ
బట్టంపుసాహిణీ బాగుగా నెదుటఁ
బట్టిన చూచి భూపాలశేఖరుఁడు
ఖగపతిస్కంధంబుఁ గైకొన్నశౌరి
పగిది నత్తురగంబుపైకి లంఘించి

రాగెలు బిగియించి రభసంబుతోడ
వాగియ సడలి చువ్వన రెండుగడల
దాఁటించి ధేయని తరులు గావించి
యాటోపకోపంబు లడరఁ దోడ్తోన
నుడువీథి నెఱమంట లుమియంగఁ జికిలి
యడిదంబు జళిపించి యార్చి నార్చుటయుఁ
జెవులు నిక్కించి గొజ్జగితోఁక నిగుడఁ
బవనవేగముఁ గ్రిందుపఱచువేగమునఁ
బనుపడ నోరిలోపలఁ గాళ్లు వెడలె
ననఁగఁ జెచ్చెరఁ గోలయనువున డేగ
వడువునఁ బెనుసాళువమురీతి లగడు
వడి పెటల్ గుండుకైవడి వడి మీఱి
కెరలుచుఁ గదలి సింగిణివింటికోల
కరణి ధురీన చక్కఁగఁ దీఁగెసాగి
దిరదిర దశదిశల్ దిరిగి ఘూర్ణిలఁగ
ధరణి యభ్రము రసాతలముఁ గంపింపఁ
బదఘట్టనోద్ధూతపాంసువుల్ విష్ణు
పదమెల్లఁ బొదువ నిబ్బరము నబ్బురము
గదుర మనోవాయుగతులఁ గీడ్పఱచి
కదలించు తనపతికదలిక యెఱిఁగి

కదలె లంకాభిముఖంబుగా నపుడు
త్రిదశులు గురిసిరి దివిఁ బుష్పవృష్టి
నాతటి గోవిందుఁ డతనిభక్తికిని
ప్రీతుఁడై ఘననిత్యబృందంబు గొలువ
నరుదార వైనతేయారూఢుఁ డగుచు
నరుదెంచి యయ్యోగి హాయముతోఁగూడ
జనులు నిర్జరులు వాసవముఖ్యు లెల్లఁ
గనుఁగొని వెఱఁగందఁ గరుణ దైవాఱ
ననుపమమణివిమానారూఢుఁ జేసి
కొని యేగె నిత్యవైకుంఠంబుకడకుఁ
దొలుత సయ్యోగిచంద్రుఁడు నూఱువాట
దలుకొత్త సేపరిబాధంబుఁ గావించె
నందు ముప్పదివాట నారంగనిలయు
వందితామరునిఁ గైవారంబు సేయు
కడమడెబ్బదివాట క్రమ మేరుపడఁగఁ
జెడనిసంపద లిచ్చు శ్రీవేంకటేశు
శ్రీరామసోదర శ్రీరాము తొంటి
శ్రీరాము నభినుతుల్ సేయుచు నుండు
పదిలుఁడై యయ్యోగిభక్తచారిత్రి
మెదిరెడువేడ్కతో నిల నెవ్వఁడేని

వినిన వ్రాసినఁ జదివిన నుతిసేయ
నెనలేనిసంపద నెనసియుండుదురు
కావేరిదక్షిణాంగణసీమ నిచుళ
నా విలసిలు నొక్కనగరరత్నంబు
అందలిమణిమయహర్మ్యమయూఖ
బృందముల్ నిచ్చలు బీఱెండ గాయఁ
జదలేట మెలఁగెడు చక్రదంపతులు
పొదలెడువేడ్క నెప్పుడుఁ బాయకుండు
నిరుపమగురుకళానిధులును భోగి
వరకవికేతుభాస్వద్బుధముఖులు
గలిగి యయ్యమరలోకము చెలువెల్ల
గిలిమి యాపురము మిక్కిలి నొప్పుచుండు
జనవినుతుఁడు రాయచౌహత్తమల్లుఁ
డననొప్పురాజేంద్రుఁ డాపురం బేలు*
నారాజదేవేంద్రుఁ డట నొక్కనాఁడు
శ్రీరంగధాముని సేవించి మగుడి
తనపురంబునకు నెంతయు సంభ్రమమునఁ
జనుచుండి వేఱొక్కజాడగా నరిగి
కలువల మించు చెంగలువల మెలఁగు
నలుల రాయంచతొయ్యలులఁ గొక్కెరల

*గగనంబు కలశాబ్ధిఁ గనుపట్టు విష్ణు
పగిదిఁ జూపట్టె నెప్పాటఁ జింతింప—ప్రత్యంతరము.

కవలఁ బిసాళిజక్కవల నొప్పారు
తొవల నెత్తావిచెందొవల బంగారు
తమ్ముల మీలమొత్తముల శైవ
లమ్ములఁ గ్రౌంచజాలమ్ములఁ బొలిచి
యల్లన నెత్తావు లడరుదెమ్మెరల
జల్లుబోరాడుకాసారంబుఁ గాంచి
యందుఁ దోయములోన నరిగి మధ్యంబు
నందుఁ గాంచనతోయజాంతరసీమఁ
గమలాంశజాతయై కమలయుం బోలెఁ
గొమరారు నొకరాచకొమరితెఁ గాంచి
నెలపొల్పుఁ గన్నవెన్నెలపుల్గుకరణి
బలువైననిధిఁ గన్నబడుగుచందమున
సంతసింపుచుఁ జేరఁ జని నిచుళేంద్రుఁ
డంతరంగము ప్రేమ నంతంతఁ బొదలఁ
దళుకునెత్తమ్మిపుత్తడిబొమ్మరింటఁ
బొలుపొందురత్నంపుబొమ్మచందమునఁ
జెలువారుబాలికం జేకొనిపుత్త్రి
చెలువున భావించి చెలఁగి యారాజు
తనపురంబునకు నెంతయు వేడ్కతోడఁ
జనుదెంచి నిజనివాసముఁ బ్రవేశించి

తనయులు లేమిఁ దద్దయుఁ బొక్కుచున్న
తనపట్టమహిషి కాదరము రెట్టింపఁ
బద్మిని యనుపేరఁ బాటింపుఁ డనుచుఁ
బద్మజ యైన యాపసిబిడ్డ నొసఁగఁ
నాబాలఁ గైకొని యాత్మ నుప్పొంగి
యాబాల శశిఫాల యనురక్తి మీఱఁ
గోదతేనినెమ్మది గొనకొన్నకూర్మి
పొదలుగారామునఁ బోషింపఁదొడఁగె
నాళీకసంభవ నవచంద్రరేఖ
వోలె నానాట సొంపులు మించి ప్రబలి
మొగినీలములరంధ్రముల నెన్నుకురులు
నిగురుజందురువంక లెన్నునెన్నొసలు
డిగనివిండ్లకు నెక్కుడించుభ్రూలతలుఁ
దొగమొత్తముల నీళ్లఁ ద్రొక్కుకన్నులును
బెలుచశంఖము మొఱపెట్టించుగళముఁ
గెలసిచక్కెర నుడికించుపల్కులును
గిసలయంబుల వణఁకించుకెమ్మోవి
బిసముల నీరాఁకఁ బెట్టుబాహువులు
వనజాతములఁ దలవంపించునడుగు
లొనరికయైయొప్ప నొప్పునాతన్వి

ధగధగందళుకొత్తు తలిరంపకాని
చిగురుకరాచూలిజీవరత్నంపు
చక్కనిగుమ్మవాసనలపూరెమ్మ
చక్కెరకవణాలసాంబ్రాణితేజి
యపరంజినక్కు మోహానములచొక్కు
కపురంపులప్ప సింగారంపుకుప్ప
చిలుకలకొలికి గొజ్జగిపువ్వుములికి
తొలుకరిమించు కంతునికేలిమించు
ఇంచువేలుపుతీఁగ యొలమించుసోగ
చంచరీకాలక శశిఫాలఫలక
పలకవజ్రపుఁదళ్కు బంగారుకళుకు
కలుకులనెఱివేణి గలకీరవాణి
వాణీశనుతపాణి వనజాక్షురాణి
రాణించుకలువ వారనిముద్దుజెలువ
యన నిండుజవ్వని యై రంగవిభుని
ననుఁగులోఁగూర్మి యొయ్యనలాకలొత్త
నిలకు మింటికి సూత్ర మొసఁగించి మంచి
వెలఁది చల్లనియేటివెలదిని గాంచి
సొలపుకెంజెడలగొల్సులబాదు గలిగి
తళుకొత్తుచంద్రకాంతంపుదొట్టులను

వేడుక నిడి చేసి వీవనిజోలఁ
బాడుచు రాతికిఁ బ్రాణంబుఁ దెచ్చి
మునులడెందంపుఁదమ్ములనిల్చి సిరుల
మొనసిన యడుగుదమ్ముల నొప్పువాని
పదియాఱువన్నియపచ్చ*రింటెంబు
గదియ రింగులువారఁ గట్టినవాని
బుట్టుచు జగములు పుట్టించువాని
బుట్టినిల్లగు తమ్మిపొక్కిలివాని
నలదేవమణియు ఘంటాభరణంబు
గలిగి ఘల్లనిమ్రోయు కాలియందియల
కంచుమించుగ నేలఁ గా లొందనీక
మించి మేఘంబులమీఁదఁ బాఱుచును
జెలువారుదొలుబల్కుసెకళింపు లెసఁగఁ
బొలుచుపుల్గులరాయబొల్లని నెక్కి
చొప్పడం ద్రొక్కనిచోట్ల ద్రొక్కించి
యెప్పుడు దేవరాహుత్తరాయనిని
నెఱి నెండకన్నును నీడక న్నెపుడు
నెఱుఁగనివాఁ డయ్యు నెలరార నెండ
కన్నును నలనీడకన్నును గలిగి
క్రొన్ననవిలుకానిగురుఁడైనవానిఁ

*గింటెంబు

గడపటఁ గడుపులోఁ గాల్గొండఁగాను
పుడమిపైఁ బుట్టక పుట్టెఁబో మ్మనుచు
వేయినోళులతోడ వినుతులు మునులు
సేయంగఁ గన్నులే చెవులుగా వినుచుఁ
బలుకులు గురువునాఁ బ్రబలి నమలక
మలకలపెనుబాన్పుమై నొప్పువాని
పొట్టెంపు నెట్టెంపు పొందు నీరెండ
చుట్టుదారల కసాచూలిమీఁదటను
బంచెవన్నెలతేజిపై వానిమామ
మించుల నదలించుమించుల గలిగి
కడిఁదిరాకాసిమూఁకలఁగన్నబొబ్బ
లిడుపోటుముట్టుపై నెనయించువాని
రంగనాథుని రమారమణు రాజసము
శృంగారమును రూపు చెలువంబు సిరులు
నెఱతనంబును గల్గునేర్పరి యనుచు
గుఱుతుగ నలపరాంకుశముఖ్యమునులు
పలికిన దివ్యప్రబంధరత్నముల
వలన నిచ్చలు విని వరునిగాఁ గోరి
తనమది నతనిపైఁ దలకొన్నకూర్మి
నినుపాఱ నాపద్మినీరాజవదన

చింతించి వలపులఁ జిక్కి లోఁజిక్కి
యెంతయుం దమిఁ జిక్కియే పెల్లఁ దక్కి
పన్నుగా నరజాలుపయ్యెదం జేర్చుఁ
బన్నినతమి నాథుపయ్యెదం జేర్చు
నుడుగక నీరు కన్నుల నాన నిలుపు
నుడివిన సైప కన్నులనాన నిలుపుఁ
గలసెద నని కోరికలలోనఁ గాంచుఁ
గలసి మేల్కని కోరికలలోనఁ గాంచుఁ
గాంతు నెన్నను వినుకలితనంబునను
గాంతుఁ జెప్పిన వినుఁ గలితనంబునను
ఈరీతిఁ దనలోన నిగుడొత్తుకోర్కె
సారెసారెకు దీఁగసాఁగ దంగేశు
దాయక పాయక తలఁపు లేకములు
సేయక రాయక చికిలిచన్మొనలు
కుచ్చక మెచ్చక కొనసాఁగి వలపు
లెచ్చక యిచ్చక మిటుసేయకున్న
నేరీతి వేఁగింతు నే నంచు చింతఁ
గూరిన యారాచకూఁతురిఁ జూచి
చెలులెల్ల మతులఁ జర్చించి యీచెలువ
చెలువ మి ట్లేలొకో చెలువంబుఁ దక్కి

చెలులఁ జేరదు వింతచెలువంబుఁ దాల్చి
చెలువార నెటువంటిచెలువునిమీఁదఁ
దలఁపు చేకూరెనో తరళాక్షి కిపుడు

... ...

తఱివేచి చుట్టమై దాయచందమునఁ
దరితీపు సేయుచు దరితీపువింట
నీనారిపై మారుఁ జెలఁదేఁటినారిఁ
బూని నెత్తావితూపుల నేయఁబోలు
రామాభిరామ నీరామ నారామ
సీమం బరాకు సేసినఁగానియింక
బలవంత మగువంతఁ బాయ దటంచుఁ
జెలు లంతఁ దమపొంత చెలువదోకొనుచు
మందారమాధవీమాలతీతిలక
చందనశారదసాకారసరళ
పూగపున్నాగజంబూభూజదూప
నాగకేసరనీపనారంగవకుళ
పనసపాటలపారిభద్రబంధూక
ఘనసారతింత్రిణీక్రముకజంబీర
తరులతాముఖములఁ దనరు నుద్యాన
మరుదార సొత్తెంచునపు డేపు మీఱి

వృద్ధభావము మాన్పి వృక్షాళిఁ గాయ
సిద్ధిఁబొందఁగఁ జేయుసిద్ధముఖ్యుండు
కంతునెచ్చెలి వేల్పుగములవిందులకు
సంతసం బొదవ వసంతుఁ డేతేరఁ
దోయజబాణుకత్తులనారు వోలె
నాయెడం దలిరించె నవనీజతతులు
విరహులడెందముల్ విదళింప బిట్టు
దొరిగెడురక్తంబుతోఁ దొప్పదోఁగి
రాగిల్లుమరునఖరంబులో యనఁగ
బాగొప్పెఁ గింశుకప్రసవాంకురంబు
లీయింతిచనుగవయెడ రంగవిభుఁడు
పాయకయుండుఁ జొప్పడు మీఁద ననుచుఁ
దెలిపెడిగతి మిండతేఁటిమొత్తంబు
లలరుగుత్తులయెడ నలరి చూపట్టె
నప్పు డారాజకన్యకచెలుల్ చెలిమి
చొప్పడఁ దనుఁగూడి జోడుగా నడువ
జొబ్బిలుకమ్మకస్తురిగబ్బు లోరయు
గుబ్బచన్నులతళుకులు బిత్తరింప
మరుని సామ్రాజ్యరమాదేవికరణిఁ
దరుణులతోడ నెంతయు నొప్పు మిగిలి

వలపలిచలిగాలివలన నల్లాడు
వెలఁది హుంబాళిలె వీచోపులుగను
దళుకొత్తుతలిరుబద్దలు సవరించి
బలువిడి గోయిల పడవాళ్ళు నడువఁ
దనరారు చిలుకమొత్తపువందిజనము
తనదుముంగల బిరుదము లుగ్గడింపఁ
బొదలఁ దుమ్మెదనకీపులు బిట్టు మొఱయఁ
బొదలుచుఁ జదలఁ బుప్పొడిదుమ్ము తెగయ
వడి వసంతుఁడు దళవాయియై నడువఁ
గడుసొంపు మిగిలి చక్కదనంబు లెసఁగు
పంచవన్నెలతేజి పడివాగె నడువఁ
బంచబాణుఁడు విజృంభణవృత్తి మెఱసి
మిసమిస మనుచుఁ గ్రొమ్మించులు గలుగు
పసనికర్ణికలును బసిఁడిఘంటలును
గ్రొమ్మించుచెంగల్వకుచ్చులవెలఁది
తమ్మిలేఁదూడుదంతపు గోడియలను
దిలకించు పవడంపుఁ దీఁగెత్రాడులను
బలువన్నె విరుల కుప్పడ మైనపడము
నలరు మొల్లలవెండి యనుసులతోడఁ
జెలువొందు పూదీవెసెల గొమ్ముకొమ్ము

గోనబుచూపట్టు కుంకుమపువ్వు వఱపు
వొనరిక చిగురాకు టొరఁగును గలిగి
యలరారు చిన్నాణ మైన యందలము
పొలుపొంద రాయంచబోయలుమోవ
నంచలవలరాయఁ డావేళ నేగు
దెంచి యచ్చోట వర్తింపుచుండె
నత్తఱిఁ జెలరేగి యాకన్యపొత్తు
కత్తియల్ వనకేళిఁ గావింపఁదలఁచి
కెరలి గేదంగుల గిల్లి రాగిల్లి
పరిమళోత్పలములు బట్టి చూపట్టి
కదిసి గొజ్జంగులఁ గామించి మించి
తుదలేని పుష్పజాతుల రాసిరాసి
పోదఁడు రండని పొదరిండ్లు దూరి
కదియుచు సుమవారిఁ గైకొన్న వారిఁ
జేరి చేముంచి గొజ్జెగి నీటముంచి
సారెకు నీరీతి సరసంపురీతి
విలసిల్లుచుండెడు వేళ నామెఱుఁగు
తలిరుబోణులఁ జూచి తము దామె చొక్కి
విటపులు గొన్ని పర్విన ప్రేమతోడఁ
జిటపొటలాడ రంజిలి విఱ్ఱవీఁగి

తముఁజూడఁ గాన చేతనమూర్తులయ్యె
భ్రమసి చొక్కుచు నెంతె పల్లవింపుచును
నేలీల నను గూడి యీముగ్ధలాడి
కేలిపై బిగ్గగాఁగిటఁ జేర్చు నొక్క
యరయంగ నిదియేల యాకలకంఠి
పరికించి యొకపాటఁ బాడినఁ జాలు
నంతయేమిటికి నయ్యమృతాంశువదన
వింతగాఁ దన్ను నవ్వినఁ జాలుఁ దుదిని
అదియేలఁ దనతోడ నాకీరవాణి
యదనన్ని యొక్క మాటాడినఁజాలుఁ
దలఁప నాగతియేల తరుణి నామీఁదఁ
జలువవాతెర తేనె చల్లినఁజాలు
నదియేల తుదిని తోయజపాదపదము
ముదమున నామీఁద మోపినఁజాలు
నని కోరుచుండెడు నమ్మహీజముల
యనురాగ మెఱిఁగి యయ్యంబుజాననలు
నకలంక నిజరూపహావభావముల
వికసింపఁజేసి రవ్వేళ నాచెంత
రంగభూవిభుఁ డొనరంగ భుజంగ
పుంగవముఖు లెల్ల బొలమరు లగుచు

జగడించు నిగమంపు సారమేయము ల
డిగిన సూత్రంపుఁ బట్టెడలచేఁ బూని
కడువింత లైన శాఖలవలల్ పూని
పొడ వైనయంగంపు బోనులు దాల్చి
తన రెండుగడల నెంతయుఁ జిత్రగతులఁ
జనుదేర నవదాత జలజలోచనుఁడు
ప్రొద్దువంగడమునఁ బొడమినయట్టి
ముద్దులరాచూలి మురువుదీపింప
మలయుచు నడుగు దామరల లేగొనల
సొలయు వజ్రంపు మించుల మించు లెసఁగఁ
దళుకొత్తువెడఁద డెందముమీఁదఁ జినుగు
వెలఁది జన్నిదములు విలసిల్లుచుండ
సోగైనవలకేలి సొంపుడుగోల
బాగైన ముంగేలిపై జాలి డీగ
కరమొప్పు రవలడాకాలి నూపురము
సిరిమించుతళుకుల చెంగావిదట్టి
తులగించు నొసలి కస్తూరినామంబు
తెలిమించు నొంటి ముత్తియపుఁ బోగులును
జాతికిరీటిపచ్చలబణ్ణారసము
ఘాతిన వింతవాసనతట్టు పునుఁగు

కూడిన మొగలిరేకులు నెరివృట్టు
వీడియువీడని వెడజారుకొప్పు
నలవడరంగేశుఁ డమరేంద్రముఖులు
వలచి వెన్వెంట వేవచ్చుచునుండ
వలనొప్పు పసిఁడిమువ్వలు నందియలును
గిలగిలరవళింప గెరలి జాడించి
యక్కజం బగు పైఁడియత్తెంబుమీఁద
ముక్కుదీటుచునున్న ముద్దులడేఁగ
లావులు దువ్వి యల్లన ముష్టిఁబట్టి
కైవంచి సరసంబుగా గఁ వ్వాఁజూపి
నైవఁ జక్రము దానవశ్రేణిఁ గదియు
శేవచే వెడలి వాడిమినేగి యంతఁ
గలుషంపుఁ బులుగుల కసిమసఁ జేసి
మలసి పిల్చినఁ గేలిక్రైవచ్చి వ్రాల
నీరీతి మఱియు ననేకచిత్రముల
నారామవీథి వేఁటాడు చున్నంత
నాపద్మినీకన్య యారంగవిభుని
రూపకోమలవైఖరులు విలోకించె
నలతలం పెఱిఁగి రంగప్పఁ డాచెలువ
పులకించి సొలపుఁజూపులను గీలింప

మానినీమణి చొక్కి మరుబారిఁ జిక్కి
మానంబుపేటెత్త మమతలో హత్తి
పులకించి తిలకించి పొదిగొన్నప్రేమ
తలిరింప నంత నాతలిరంపకాఁడు
చెలరేగి విరహులసెలను విల్వంచి
తొలఁగక నెలవంక తూపు సంధించి
యావధూమణి డెంద మదరంట నేసి
కావననాచ్చి యొక్కట బేరువార
నాలోనఁ గనుమూసి యంతలోఁ దెలిసి
యాలలనామణి యతనుతాపంబు
సైరింపలేక యచ్చనలాడు తమిని
గూరినచింతఁ గూర్కొనుచుండు తఱిని
అలరంగ విభుఁడు మోహనరూపరేఖ
నెలయించి యెలయించి యింపు పుట్టించి
యరుదెంచె తనదుగేహమున కవ్వేళ
మరుబారిఁ జిక్కి వేమరుఁ జొక్కుచున్న
చెలువచందముఁ జూచి చెలులెల్లఁ గదిసి
సొలవకొం డొరుమోముఁ జూచి యిట్లనిరి
డాయదు మనలతోడను జారువలువ
మూయదు చనుదోయి మోహనం బొదవఁ

చేయదుగానంబు చెలువారు మేనఁ
బూయదుకస్తూరి పొలుపొందునొసలఁ
దీర్పదు తిలకంబు తిన్నఁగా వీణఁ
గూర్పదు గేదంగి క్రొమ్ముడిచెంతఁ
జేర్పదు ముద్దురాచిలుకకు చదువు
నేర్పదు కంటిరే నే డెంతవింత
యలరంగపతిఁ జూచినప్పటినుండి
చెలువమూరునిబారిఁ జిక్కి సొక్కెడిని
అలివేణి వింతసేయఁగవల దనుచుఁ
బిలిచి యెవ్వరికని ప్రియముసెప్పదను
కెలయుగీరంబు మిక్కిలి వాఁతరట్టు
పొలుచుగోయిల నన్న పొంపుడుచేయ
మలయు దుమ్మెదలు దిమ్మరిదిప్పకాయ
లిలఁ జందమామయెయ్యెడ బకుపాతి
సొలయు నీచలిగాలి సోమరిపోతు
ఎలయించు విలుఁ డన్న నెగపోఁతకాఁడు
కావున సురభి సాంకవలిప్తదేహు
శ్రీవేంకటేశ్వరుఁ జింతింపరమ్మ
రామనామముఁ బదరక యెన్నరమ్మ
రామపైఁ గనకాంబరముఁ గప్పరమ్మ

వేగ నాగశయాను వేడికోరమ్మ
యోగీంద్రబృందవంద్యుని గొల్వరమ్మ
యనుచు శైత్యోపచారాదులు సేయ
మనసిజతాపంబు మఱియు రెట్టింప
నొకవిధంబునఁ జెలు లొకకొంతతడవు
నకుఁ దేల్చి రాజకన్యక బుజ్జగించి
రాకుమారిక యంతరంగంబుఁ దెలిసి
తోకొని చెలులు తోడ్తో నగరికిని
జనుదెంచి రంత నా జనవరేణ్యుండు
తనుజాతయున్న చందము విలోకించి
కడుఁ గూర్మివాదల సంగడిసెజ్జమీఁద
నిడికొని యొక్కమా టెలమి వాటిలఁగఁ
బరికింప నిన్నాళ్ళ భావంబు లేదు
పరచింతనొందె నీభామాలలామ
యని నిండుజవ్వనియగుట భావించి
తనలోనఁ దా నె యెంతయు విచారించి
మాయమ్మ నీకెట్టిమగఁడు గావలయు
నీయెడ భయము లే కెఱిఁగింపు మనిన
ముసిముసినగవు కెమ్మోవిపై నిగుడ
నొస పరిముద్దుమో మొక యింతయెత్తి

పరునొల్ల నల పరాత్పరుఁ డైన రంగ
వరుని నావరునిగా వరియింపవలయు
నన విని కడు వెఱఁగంది యారాజు
తనుజాతఁ జూచి పద్మజభవాదులకుఁ
జర్చింపఁగా నగోచరుఁడైన విష్ణు
నర్చావతారుని నారంగధాముఁ
గోరుటయెట్లు నీకోరినయట్ల
కూరిమితోడఁ జేకూర్చుటయెట్లు
లిలలోనఁ బసిబిడ్డ లెఱుఁగమిఁ బిలిచి
యల చందమామ వెన్నడిగిన ట్లయ్యె
నని విచారము సేయునపుడు విన్వీధిఁ
గనకాద్రి నీలశృంగము పొల్చినట్లు
పసిఁడిఱెక్కల తేజిపై నెక్కి రంగ
వసుధేశుఁ డఖిలదేవత లెల్లఁ గొలువ
నరుదెంచి ప్రత్యక్షమై రాజుఁ బిలిచి
కరమర్థిఁ బద్మినీకన్య నిమ్మనిన
జననాథుఁ డంతె విస్మయమంది రంగ
జననాథు పాదకంజముల మైవ్రాలి
రంగ! పక్షీంద్రతురంగ! వేదాంత
రంగ! సత్కరుణాంతరంగ! యభంగ!

కౌతుకంబున నేఁడుగాఁ గృతార్థుండ
నైతి ధన్యుఁడ నైతి ననఘుండ నైతి
ననుచు సంతోషబాష్పాంబుపూరములు
కనుదోయి నుప్పొంగి కడలుకొనంగ
వినుతులు మఱియు వేవేలు గావించి
ఘనతమైవీడెల్లఁ గైసేయఁ బనిచి
నరసురాసుర యక్షనాగకిన్నరులు
వెఱఁగంద శ్రీరంగవిభునకుఁ బ్రేమ
ననుపమలగ్నంబు నందులోకైక
జనని నాపద్మినీ జలజాతనేత్రి
వరవైభవముల నుద్వాహంబుసేసి
యరణంబుగా నప్పు డాసతీమణికి
సిరిమించు పసిఁడిఁ జేసినతండులములు
వరుసమున్నూట యర్వదిగలంబులును
అనిశంబు నారతు లర్పించి పెక్కు
వనజేక్షణలఁ బెక్కువాహనంబులను
అసదృశరత్నధనాదివస్తువులు
నొసఁగి తక్కినయట్టి యుచితము ల్సలిపి
రమణీయగోపురప్రాసాదమంట
పము లనేకములు చొప్పడమానికములఁ

గట్టించి శ్రీరంగఘనునకుఁ దనదు
పట్టికి సకలసంపదలు నర్పించి
పరమవిజ్ఞానసంపదఁ జెంది భక్తి
పరతఁ దత్పాదతాత్పర్యుఁ డైయుండెఁ
బరమమైయొప్పు నీపద్మినీకన్య
చరితంబు ధరలోన జను లెవ్వరేని
వినిన వ్రాసినఁ జదివినఁ బేరుకొన్న
నెనలేనివేడ్క నభీష్టంబు లొదవు
ననుపమం బగు నమ్మహానగరమున
వనజాతనేత్రు శ్రీవత్సాంశ మెంతె
పరిచరవైష్ణవకులపాథోధిశీత
రుచినాఁగ కార్తికరోహిణీతార
జనియించి కవియోగి సన్నుతుం డగుచు
ననఘుఁడై తిరుపాణుఁ డనుపేరుగలిగి
యుదయ మొందిననాఁటనుండి రంగేశు
పదచింతనామృతపానంబు సేసి
తలఁపులోఁ బ్రకృతిరోదనము నోదనము
సలుపక కొలుపక జలజాక్షుభక్తి
సరవిధారకముఁ బోషకమునుగాఁగఁ
బరమయోగానంద భరితుఁ డైయుండె

లాలితసకలకళావేత్తయయ్యు
నాళీకకుక్షి గానవిలోలుఁ డగుచు
వేణునాదముసల్పు వెన్నుఁడో యనఁగ
వీణాప్రవీణుఁడై వీణచేఁబూని
యరుదెంచి నిచ్చలునారంగభూమి
హారిదివ్యమూర్తిగా నాత్మభావించి
యావీడు ద్రొక్కరాదని తలపోసి
కావేరిదక్షిణాంగణసీమయందు
నలరంగ విభునకు నభిముఖంబుగను
నిలిచి తత్పదభక్తి నిరతిఁ బెంపొంది
తలఁపు నెత్తమ్మిలోఁ దద్దివ్యమూర్తి
బలుకుఁ దద్గుణదివ్యభవ్యకీర్తనము
నిలిపి హస్తములఁ వీణియఁ గీలుకొలిపి
కలయంగఁ దంత్రులొక్కటఁ బాదుపఱచి
కొనవేల శ్రుతి తంత్రి గూడంగ మీటి
మునుమంద్రమధ్యమము లుదారకమును
నిరవొందఁ జూపి యాయిత మొనరించి
స్వరలయగ్రామమూర్ఛల సంచు లెఱిఁగి
స్ఫురితకంపిత ముఖ్యముల బాగులెసఁగ
వరరసరీతి భావములు చొప్పడఁగ

ఘనశుద్ధమును సాళగమును సంకీర్ణ
మును తేటపడ జగన్మోహనం బొదవ
వీనులవిందుగా వింతగా సామ
గానలోలున కెంతె కర్ణామృతముగ
సతతంబు నీగతి సవరేయిదనుకఁ
బ్రతిలేనికూర్మి విపంచిమీటుచును
ఎడపడకుండఁ బెక్కేఁడు లీగతిని
గడివోనికూర్మి కైంకర్యంబుసేయ
నామహాయోగిగానామృతంబునకు
శ్రీమానినీయోగి శ్రీరంగవిభుఁడు
చిత్తంబులోన రంజిలి పద్మమోము
నెత్తమ్మి మిగులనూనిన ప్రేమఁ జూచి
నంతున నయ్యోగినాథుగానంబు
వింటివే వీనులవిందు లయ్యెడిని
అమితమై నాకు న య్యమరులు గ్రోలు
నమృతంబుకంటె మోహనము చూపెడును
అన విని శ్రీదేవి యంబుజోదరుని
గనుఁగొని హస్తపంకజములు మోడ్చి
దేవ! తావకదయాదృష్టిఁ జెన్నొంది
భావింప నీప్రాణపద మైనవాని

పరిపూర్ణమైననీ పదపద్మభక్తిఁ
బెరసి దేవరకింత ప్రియమైనవాని
బయనిసంగతి వెలుపలనుంప? దగునె
పరమాప్తుఁగాఁగఁ జేపట్టి నీకరుణఁ
దిలకింప నికటవర్తిని జేసికొనఁగ
వలయునావ్రుఁడు రమావరుఁడు మోదించి
యనిశంబుఁ దనకుఁ దోయంబు లర్పించు
జననుతుం డగులోకసారంగమౌని
కలితగంగాతరంగముల నెన్నడుమఁ
బొలుపొందుచున్న పుష్పాడిచాళు లనఁగ
ధవళోర్ధ్వపుండ్ర మధ్యముల శ్రీచూర్ణ
మవిదలరేఖలై యనువొందుచుండ
నిగనిగ మనుచు వెన్నెలసోగ చెలువుఁ
దెగడు ధోవతులంతె తేజరిల్లఁగను
జిలుగు వెన్నెలలమించిన జన్నిదములు
వలనొప్పతిరుమణి వడము లింపొంద
రాజిల్లు శంఖచక్రములు నామంబు
తేజరిల్లఁగ యొరదిద్దినయట్టి
పుత్తడిబిందె మూఁపునఁ జేర్చికొనుచు
నత్తఱిఁ గావేరి కరుదెంచి డిగ్గి

తొలకింప నొక కొన్నితోయము ల్నించి
వలిపెంపుఁ బావడ వాసెనంగట్టి
పొలుపొందఁగా శిరమునఁ బొందుపఱచి
పలుమరులోగుచుఁ బదము లెన్నుచును
గరమువేడుక సుధాకలశంబుఁ దెచ్చు
గరుడుఁడోయనఁగఁ బ్రకాశించి చెంత
ధవళాతపత్ర సంతతి సందడింప
వివిధవాద్యములు వేర్వేర ఘూర్ణిలఁగ
మదకరుల్గొలువఁ జామరములు వీవఁ
ద్రిదశేంద్రముఖ్యు లెంతే సన్నుతింప
నిమ్మైన నగరిలోనికి నేగుదెంచి
క్రొమ్మించు లన హేమకుంభంబుఁ దెచ్చి
తనధుముంగలినిడఁ దద్దయుఁ బ్రీతిఁ
గనుఁగొని శ్రీరంగకాంతుఁ డిట్లనియె
నాసద్గుణములు వీణను దెల్పికొనుచు
నాసీనుఁడైన గాయకసార్వభౌము
నలవాని వేగ నీయంసంబునందు
నెలమిమై నిడికొని యటకుఁ దెమ్మనిన
శ్రీరంగవిభుమాట చెవిసోఁకి లోక
సారంగముని మానసమున నుప్పొంగి

కమలజాదులకునుం గనరానియట్టి
కమలలోచనుఁ డెంత కరుణించె నితని
జెదర కమ్మానిసింప్రమేఁ జెందు భాగ్యంబు
తుదినెన్న నారదాదులకైనఁ గలదె?
యనుచుఁ గవేరకన్యక దాఁటి చేరఁ
జనుదెంచి యాలోకసారంగమాని
తనుబట్టఁ గమకించు తలఁపు డెందమునఁ
గనియుఁ గాననివానిగతిఁ జక్కనిలిచి
గ్రక్కునం దనుబట్టఁ గదిసినం జూచి
యెక్కడ వచ్చెద వెఱుగవే నన్ను
రాకు రాకు మటంచు రయమునఁ గదలఁ
బోకు పోకు మటంచుఁ బొంచిపోనీక
బలువిడివడిఁ గూడ బరతెంచి యతని
జల పట్టిపట్టి భుజంబుమీఁదటను
ఎక్కించుకొనుచు రంగేశు సన్నిధికి
మక్కువఁ దోతేర మానివాహుండు
చేరంగ నేగి రాజీవాస్త్రగురుని
శ్రీరంగనాథుని సేవించి పొంగి
యమలుఁడై యాదినాయకుఁడైన నన్నుఁ
దమదాసులకు దాసుఁ బగఁజేసి రంగ

రమణుఁడా వేంకటగ్రావేశుపాద
కమలముల్ నాకన్నుగవ నెలకొనియె
నలఘుప్రసన్నుఁడై యఖిలలోకములు
గొలిచి దైత్యుల గాడకులముల నఱకి
కౌతుకంబున నొప్పు కాకుస్థతిలకుఁ
బీతాంబరంబునం బెరసె నాతలఁపు
చక్కని వేంకటేశ్వరు బ్రహ్మఁ గన్న
పొక్కిలి యరసంజపొలుపు లల్లార్చి
సిరిమించు నొయ్యారి చెంగావివలువఁ
బరికింప నాప్రాణపదమై తనర్చె
బవరాన లంకాధిపతిపదితలలు
తివుట నొక్కమ్మునఁ ద్రెళ్ళంగఁ జేసి
మధుపానమధుమత్తమధుకరజాల
మధురనాదంబుల మా నగ్గలించి
మొనసిన పెనుదేఁటిమూఁకల మొగలు
లనియాడునమ్మొల యులరంగ భూమి
నుల్లసించిన దేవు నుదరబంధంబు
నుల్లంబులోన నా కుల్లసిల్లెడిని
మున్నింటిఘోరాఘములవేరుఁ ద్రెవ్వ
నన్నింటఁ దనకృపయనుకత్తిఁ దఱిగి

తనవానిఁ జేసి నాతలఁపులో నిలిచి
తనరారు శ్రీరంగధారుణీనాథు
సిరులు దేరుచున్న శ్రీవత్సతలము
కరమర్థి నను బంటుగాఁగఁ గైకొనియె
హారు బ్రహ్మహత్యవాయఁగఁ జేయురంగ
వరు నజాండంబులు వడిమ్రింగుచుండు
కమనీయకరమైన గళము నన్నిపుడు
ప్రమద మెలర్పంగ బంటుగా నేలె
ధగధగం దళుకొత్తుదరము చక్రంబు
నొగిఁబూని శేషుపై నొప్పురంగేశు
నిగనిగ మనుచుఁ దేనియసోనఁ గురియు
చిగురుకొమ్మోవికిఁ జిక్కె నాతలఁపు
గండుదుమ్మెదలతోఁ గనుపట్టు వికచ
పుండరీకములసొంపులు దువాళింపఁ
దెలుపులై నలుపులై తేటకెంజాయ
లొలయంగ నొప్పు నీయురగేంద్రశాయి
కన్నుదామరలవికాస మెంతయును
నన్ను నీవేళ మిన్నక దక్కఁగొనియె
ఘనజగత్త్రయమును గడుపులో నునిచి
తనర నొక్కట వటదళశాయియైన

యీరంగనాథుని నిందిరతోడ
హారజాలంబుల నలరు నెమ్మేను
ఎట్టిచిత్రమొ కాని యిట్టె నాతలఁపు
గట్టిగాఁ దనసొమ్ముగాఁ జేసికొనియె
నవనీతచోరుండు నామనోహరుఁడు
నవిరళశుభమూర్తి యగురంగశాయిఁ
గనుఁగొన్న యీతనకనుదోయి యొండు
గనకుండుఁ గా కనుక్రమము దీపింప
దానవారాతిడెందముఁ బ్రవేశించి
లీనమై తొంటిపోలిక నుండె నతఁడు
హితమతి మునియంస మెక్కినకతన
నుతికెక్కె మునివాహనుం డనుపేర
ఘనభక్తి నీయోగికథ యెవ్వరేని
వినిన వ్రాసినఁ జదివిన నుతించినను
నిచ్చ బొంగుచు నిందిరేశుండు సిరికి
నిచ్చిన చన విచ్చు నెడపక యనుచు
నలమేలుమంగకు నమలాంతరంగ
కలినీలవేణికి నబ్జపాణికిని
అతిలోకమతికి శేషాచలరాజ
పతికి సరోముఖ్యభక్తసంతతికి

సంకితంబుగను శ్రీహరిభక్తనికర
పంకజార్యమతాళ్ళపాకాన్వయార్య
తనయ తిమ్మార్యనందన రత్నశుంభ
దనుపమశ్రీవేంకటాద్రీశదత్త
మకరకుండలయుగ్మమండితకర్ణ
సకలవైష్ణవపాదసంసేవకాబ్జ
సదనావధూలబ్ధసరసకవిత్వ
విదితమానస తిరువేంగళనాథ
కృతమైన పరమయోగివిలాసకృతిని
యతులితం బగు తృతీయాశ్వాస మయ్యె.

పరమయోగివిలాసము.

చతుర్థాశ్వాసము.

హైమసరోజాంగ ! యలమేలుమంగ !
జీమూతసంకాశ ! శ్రీవేంకటేశ !
మునిశాలికాసారముఖ్యభక్తాళి
వనమాలి ! యవధారువరదానశీలి !
భావించి మున్నిటిపడతులలోనఁ
గావేరిసరి యెన్నఁ గావే* యనఁగ
దీపించుపుణ్యనదీమణిచెంతఁ
జూపట్టు శుభలీలఁ జోళదేశమున
నలరు మండంగుడి యనుపేరు గలిగి
జలజాత†జాతుని జలజాక్షి యతిథి
యగ్రహారంబున ననువొంది యున్న
యగ్రహారం బొప్పు నమితసంపదల
నాసురరిపుచరణాసక్తులైన
భూసురవర్యు లెప్పుడు నప్పురమున

---

*యనుచు †వాసిని

నఖిలాగమజ్ఞులు ననఘులు నూర్ధ్వ
శిఖులు నిజాశ్రమోచితకృత్యపరులు
నై సప్తశతసంఖ్య నలరియుండుదురు
వీసమంతకునైన విధి లెక్కఁగొనరు
అందునఁ గలిదోషహరణంబు సేయ
నిందిరాసఖుఁ డైన హేమాంబరుండు
లోకరక్షణవృత్తిలోలప్రతిజ్ఞఁ
జేకొని నిరతంబుఁ జెన్నొందియుండు
ననిశంబు యోగభోగాసక్తి నచట
ననిమిషుల్ సకుటుంబులై వసింపుదురు
తమ చతురాననత్వముఁ బోలదనుచుఁ
దమిఁ జతురాననత్వము సడ్డఁగొనరు
తృణముగా మేరువుఁ దిట్టంగఁగలరు
తృణము మేరువుగాఁగ దీపింపఁగలరు
చలన మొందనియట్టిచక్రిసంసక్తి
*గలిగి యద్విజనాయకత్వంబు నొంది
యొప్పుదు రెల్లప్పు డుర్వీసురేంద్రు
లప్పురి నాపావనాత్ములలోన
సకలవేదాంతవిశారదుం డైన
యొకవిప్రవరు కాంతయుదరంబునందు

*గలిగియు

జిష్ణుతారను మార్గశీర్షంబునందు
వైష్ణవాన్వయభవ్యవనధిచంద్రుండు
వనమాలికామోదవహ మైనయట్టి
వనమాలికాంశంబు వచ్చి జన్మించి
ధారుణి మైన సాధారణవిప్రు
నారాయణుండను నామంబుఁ దాల్చి
జననిగర్భములోనె సకలంబు నెఱిఁగి
జననుతుం డగు పరాశరమౌని వోలె
మాతగర్భములోనె *మహిమతో లోక
మాత నెమ్మోముదామరతేఁటులైన
యారంగపతికరుణాపాంగతతులఁ
జేరంగఁ గలుగుటఁ జేసి భాసిల్లి
సర్వసర్వంసహాచక్రంబులోన
సర్వజ్ఞమూర్తినా జరగి నానాఁటఁ
బెరుఁగుచునుండెను పిన్నప్రాయమున
నరసి గురుండు నిజాగమోక్తమున
నయమార్గమున మౌనినాళీకవిష్ణు
నయనంబునకు నుపనయంబు సేసి
వనజాక్షుతో నొప్ప వసుదేవుకరణి
ఘనమోద మాత్మలోఁ గడలొత్తనుండె

*మమత

వెనుకొని తనలోన విజ్ఞానలతిక
వనలొత్త శ్రీవిప్రనారాయణుండు
కంసారిపాదపంకజభక్తిఁ జెంది
సంసారసారం బసారం బటంచు
శ్రీరంగపతిసేవ సేయుచుఁ గన్ను
లారంగ నతనిసోయగముఁ గన్గొనుచు
నతనికింకరులతో ననిశంబుఁ గూడి
యతనికైంకర్యంబు లాత్మఁ గోరుచును
గరిమవైష్ణవగృహాంగణముల ముక్తి
కరవృత్తి యగు మాధుకరవృత్తిఁ జెంది
ఘననీలతనునకే కైంకర్య మిష్ట
మని యెంచి యొకయుపాయముఁ గాంచి యతఁడు
శ్రీరంగధాముపశ్చిమభాగసీమఁ
జేరువఁ గావేరిచెంత నెల్లపుడు
నలరుచు శ్రీమకుటాంతరీపాఖ్య
గలిగినయొకదీవి గాంచి యచ్చోట
నుద్యాన మొక్కటి యొనరింతు ననుచు
నుద్యుక్తుఁ డగుచు నయ్యుర్విభాగముఁ
జిల్లరములు చెట్టుచేమలు నఱికి
కల్లగా వైచి నల్గడఁ బాదుపఱచి

నినుపుగాఁ గావేరినీరుగారెమునఁ
దనివార నెత్తి యంతట *జేడవెట్టి
ములిపచ్చియైయుండ నొకయింతయూరి
పలకెక్కి గుగ్గిలపదునుగానిచ్చి
పరువడి గుద్దలిపార సొంపార
నిరుచాలువడఁ ద్రవ్వి యిసుపాటు వైచి
కాలువ లొనరించి గనిమలు దీర్చి
చా లేర్పరించి యాచాయ నంతంతఁ
బాదులు సవరించి పైరులు సావి
†పోదులు నొరివి నేర్పున నాటుకొలిపి
యామెడ నీరాన నలరుపూబోదల
డాయఁ జెంగల్వయోడలు పొందుపఱచి
కాపాడి గూఁతలుగట్టి శైత్యంబు
పైపైనఁ గావింపఁ బ్రబలి నానాఁటఁ
బొన్నలు బొగడలు బొండుమల్లియలు
గన్నెరుల్ కలుగొట్లు కాంచనంబులును
మల్లెలు కురువేరు మరువంబు పచ్చ
మొల్లలు నారదంబులు గొజ్జగులును
పారిజాతములు సంపంగులు తులసి
గోరంటలును గేతకులు నశోకములు

---

* జాడ †పొరిమల నెఱిఁగి.

మొదలైనభూరుహంబులు పుష్పలతలు
పదివేలతెరఁగులఁ బ్రబలిచూపట్టి
యొక్కటై వడి *లాకలాత్తి తలిర్చి
పక్కొమ్మలిడి పాదుపడి చెట్టుగట్టి
యలరుచు నొకటి సహస్రమై పెరిఁగి
చలిమీఁటి శాఖోపశాఖలై నెగడి
వెడవెడ తూణంబు వెడలినయట్టి
వెడవిల్తుమిట్టల వింతలై యొప్ప
మొనచూపి ననలొత్తు మొగడులం దనరి
మినుకుదేఁటులతోడ మేకులు చేసి
యీనినగతి నాకు నిగురుబక్కొమ్మ
గానరాకుండ నల్గడ విజృంభిఁగి
†వరిబండ్లనాఁగనవచ్చు బొమ్మనఁగ
నెరతావి దిక్కుల నిండి వాసింపఁ
గ్రిక్కిరియుచుఁ బుష్పగిరులచందమున
నొక్కెడం బూచె నయ్యుర్వీజతతులు
ఆమానిశీతాంశుఁ డంతరంగమున
నామోదవార్ధి నోలాడి యంతటను
దనపెట్టుపైరులు తనకన్నులెదుట
ననిచెఁ గా యనుచు నానందించునడుమ

*లోక †వరలిపండ్లనంగ

సొరిది మరందంబుసోనలు గురియు
సురపొన్ననీడ భాసురముగా నొకటి
సవరగా నడుమను జవికె గావించి
‡బవరిగా దట్టంపుఁబందిలి వెట్టి
యినుఁ డుదయించునయ్యెడ మేలుకాంచి
తనయనుష్ఠానంబుఁ దప్పక తీర్చి
మనుఁరాజ మైనట్టిమంత్రి మెన్నుచును
ఘనమైన పూవులకరడి గీలించి
యరిగి యవ్వనములో నందంద తిరిగి
యరవిరు లైయున్నయట్టిసూనములు
ననిచి గోమమగింజ ననలొత్తుతులసి
దినదినంబును గోసి తెచ్చి వేర్వేఱ
జినుఁగకుండఁగ నీరు చిలికించి తొలఁచి
పనుపడఁ గదళికాపత్త్రముల్ పఱచి
యందుమై వేర్వేఱ నావిరు లునిచి
పొందుగా మునుమున్నె పోఁజినయట్టి
నార చెన్నార సన్నంబుగాఁ జీరి
చేరువఁ దా సుఖాసీనుఁడైయుండి
బొటవ్రేల దర్జనిం బూవులు రెండు
నటన గీలించి లో నార సంధించి

‡సవరణ పందిలిఁ జక్కగాఁ జేసి

తొడిమతోఁ దొడిమ పొందుపడంగఁ జుట్టి
మిడివేళ్ళ నందమై మెఱుగా వైచి
యెడనెడం దులసి నయ్యెడ నరవిరులు
గడుసొంపుమీఱంగఁ గట్టి మాలికలు
బొంమలు తావడంబులు వింతవింత
కంచుకంబులు నొప్పుగా సవరించి
పూవులు సజ్జలోఁ బోసఁ గంగఁ బెట్టి
తావిపోవకయుండ దళముల మూసి
అది తనముంగేల నమరియుండంగ
నదటున కుత్తరీయము ముసుంగిడుచు
*గనియరుపూచాయ గలనీరుకావి
గనుపట్టుశాటి మీగాళ్లతో నొరయ
వినుతిమై ద్రావిడవేదంబు చదివి
కొనుచు వైష్ణవు లెదుర్కొనినంతలోనె
యనుగుల వ్రాలి శ్రీహరిభక్తి మేన
వడియంగ నాయోగివరుఁ డేగుదెంచి
శ్రీరంగనగరంబు చేరంగవచ్చి
యారంగపతిఁ గన్నులారంగఁ జూచి
నుతియించి శౌరి మనోవీథి నిలిపి
యతనిదామోదరాహ్వయము సార్థముగ

*గనమరు

†నాపాదలంబులై యలర దామంబు
లాపంకజాక్షున కర్పించి భక్తి
దనరఁ దీర్థప్రసాదము లన్వయించి
ఘనతరవైష్ణవాగారంబులందుఁ
గరము వేడుక మాధుకరముఁ గైకొనుచు
నగరున నిజనివాసం బైనయట్టి
తనచేయు నవ్వనస్థలి కేగుదెంచి
తనరెడుపర్ణసద్మంబు సొత్తెంచి
యంతరంగమున రంగాధీశ్వరునకు
నంతట నలపవిత్రాన్న మర్పించి
భుజియించి కైంకర్యముల ప్రొద్దుఁ గడపి
రజనియు దినము నారామంబులోనె
కడపుచు నతనికైంకర్యంబు దినము
నెడపడకుండఁ దా నీరీతిఁ జేయఁ
బంకజభవుఁడును పాకశాసనుఁడు
శంకరాదులు నెంతె సవరించుపూజ
సామాన్య మనుచు మెచ్చనియట్టివేలు
పాహూనివరుపూజ కాత్మలో మెచ్చి
తనదులీలావినోదము చూపవలసి
యనుపమలావణ్యయచ్చర నొర్తుఁ

†నాపాదమాదిగానలర

దలఁప నేతెంచి పాదములకు నెఱఁగి
పలుమఱు వినుతించి పలుక నీక్షించి
సరసిజనేత్రుఁ డచ్చరతోడఁ బలికె
ధరణిఁ గావేరి కుత్తరభాగసీమ
విలసిల్లు వర్ణజ్ఞవిఖ్యాతదేవ
నిలయ మొక్కటి యొప్పు నిఖిలసన్నుతము
భూదేవరాజాదిభూషితం బైన
యాదేవదేవునియాశ్రమాంతమునఁ
జతురనర్తకవంశజాతవై జగతి
నతిలోకసుందరివై యుండు మింకఁ
గౌతుకం బొకటి యేఁ గావింతు ననిన
నాతలోదరియుఁ దదాజ్ఞ వాటించి
యరిగి వర్ణజ్ఞాహ్వయమున నింపొందు
నరవిందనేత్రున కావాస మైన
పురమున నర్తకపుత్త్రివై పొడమె
మరుఁ డేర్చిపట్టినమార్గణం బనఁగఁ
దనదువర్ణాశ్రమధర్మముల్ చూపి
మునులవర్ణాశ్రమములు చూఱఁగొనుచు
జను లాత్మఁ జొక్కి మెచ్చఁగ దేవదేవి
యనఁగ జగన్మోహనాంగివై పొదలె

నొఱపైన జడవిరహులవెన్నుతరటు
కొఱనవ్వ వరభుజంగులగుండెదిగులు
కరములు పల్లవకంఠపాశములు
గురుకుచంబులు కాముకులరొమ్మువసులు
కడతొడల్ పాంథులకట్టుకంబంబు
లడుగులు విటహృదయముల శల్యములు
ననఁగ బిటారిసోయగములతోడఁ
గనుపట్టుచుండునంగంబులు గలిగి
రతి కళాప్రౌఢి భారతి కళాప్రౌఢి
నతిశయింపుచు యౌవనారూఢ యగుచు
నొఱపులకుప్పయో యొప్పులగనియొ
మెఱుఁగులదిన్నయో మేలిమిచాలొ
నటనలదీమమో నయములప్రోవొ
బటువులపిండొ శోభనకదంబంబొ
యని లోకములు గొనియాడంగ మేన
ననలొత్త నైరజవ్వనము *కైలువారఁ
బాటఁ దుంబురుని వాక్ప్రౌఢిమ వాణి
నాట రంభాదుల నణకించు మఱియు
నక్కజంబగు దానియందంబుఁ జూచి
చొక్కకుండుట యెట్లు సురనాథుఁ డైన

*దయివాఱ

మలయుసొంపుల దానిమాటలు విన్న
వలవకుండుట యెట్లు వలరాయఁ డైన
దానిఁ బైకొనెనేని తామరచూలి
యైన గౌరీనాథుఁ డైన లోఁ జిక్కి
లోఁగక తేనియలోఁ బడినట్టి
యీఁగలచందాన నెడఁబాయఁగలరె
యట్టిసొంపులు గల యలదేవదేవి
నెట్టనఁ దనవిద్యనేర్పులు నెఱపి
ధరలోన నొరులకుం దరములు కాని
సురతాణిచే *నిలు చూఱలుగొనుచు
నరసార్వభౌము నానందింపఁ జేసి
యరుదైనసగమురాజ్యంబుఁ గైకొనుచు
గరినాథుఁ జొక్కించి కటహకుంభీంద్ర
వరమణిభూషణావళులు గైకొనుచు
గౌళ నేపాళ బంగాళ పాంచాల
చోళేంద్రముఖుల రాజులఁ జొక్కఁ జేసి
తనకు నై జంపుబందాయిలం జేసి
కొని లోకములు దన్నుఁ గొనియాడనుండి
యొకనాఁడు నిచుళేంద్రు నుర్వీశచంద్రు
నకలంకగుణధాముఁ డగు సార్వభౌముఁ

*నిట్లు

బోడఁగని తనదునేర్పులు పచారించి
యొడపక నతనిచే నీరానియీవిఁ
గైకొందు ననుచు నాకమలాయతాక్షి
జోకగాఁ గమ్మకస్తురినలుం గిడుచు
జాతిగొజ్జగినీట జలకంబు లాడి
రీతిగా నొకవింతరేఖ చూపట్ట
వలిపెచెంగావిపావడరం గొకింత
వెలిమించు నెరివట్టు వెలివట్టు గట్టి
జవ్వాదిపద నిచ్చి చంద్రికాంతంపు
మువ్వెనఁ గొమరార దువ్వి నెన్నడుమఁ
బాపట యొసపరిబాగుగాఁ దీర్చి.
చూపట్టుకొప్పొకించుకజాఱఁ దురిమి
తెలిమించు నాణిముత్తెపుజేర్లతోడఁ
బొలుపొందుపచ్చలబొట్టొనరించి
విటుల మన్మథుఁ డేయు విరిమొగ్గతూపు
నటన గుమ్మడిగింజనామంబుఁ దీర్చి
బవరిముత్యములఁ జొప్పడి పూర్ణచంద్రు
రవణించు విమలతాటంకముల్ దాల్చి
మొగపుదీఁగెకు చెంత ముత్తెపుబలుకు
జిగిమీఱ మణులమించినతాళి వెట్టి

పుంజాలదండదాపున నేవళంబు
రంజిల్ల బణ్ణసరంబు గీలించి
ముంగైమురువుల కిమ్ములఁ గంకణముల
చెంగట ముత్యంపుఁజేకట్లు పూని
తళుకుమించినసందిదండలమీఁద
నెలవంకతాయెతుల్ నెరిపుట్టఁ గట్టి
తిరుగుటుంగరముపూదియ లూన వామ
కరమున ముద్దుటుంగరము గీలించి
పడమటిపన్నిటఁ బద నిచ్చి చెంప
కడల కస్తూరిరేఖలువారఁ బూసి
పోలింపఁ దగుమొగపులతోడ దెసలు
డాలించుమణులయొడ్డాణంబుఁ బెట్టి
యొరయుకుచ్చిలమీఁద నొకయింత జాఱ
మురువైనబిల్లలమొలనూ లమర్చి
మరునిపట్టంపుసామజనిగళంబు
కరణి శోభిల్ల డాకాల నంచలను
సింగారముగ మీలఁ జేర్చినమించు
బంగారుసరపణి బాగుగా నునిచి
గణికాశిరోమణి ఘనబిరుదాంక
మణినూపురము వింతమహిమగాఁ జేర్చి

తనజోడుకోడై తనుఁబాయలేని
తనయగ్రసంభవ తన మున్నె నడవ
నీడుజోడై తను *నెనకొల్పఁ జాలు
చేడియల్ తనుఁజుట్టి సేవించి నడువ
నిచుళకు నరిగి యానృపకులోత్తంసు
నిచుళేంద్రుఁ బొడఁగాంచి నేర్పున నపుడు
రాణించురాగవర్ణములతోఁగూడ
వీణానువిద్యాప్రవీణతఁ జూపి
తక్కినకళలయందలినేర్పు నెఱపి
సొక్కించి వలపులసోనఁ జిక్కించి
యారాజుచేత సప్తాంగంబుఁ గొనుచు
శ్రీరంగనగరంబుచెంతనే మగుడి
చనుచుండి చైత్రవైశాఖంబులందు
మినుకైన రోహిణీమృగశీర్షములను
మిక్కిలివేంద్రమై మెకములతలలు
వ్రక్కలౌఁ బొమ్మనువడి నెండఁ గాయ
గూఁడారములబండి గొల్లెనగొడగు
నీడలలో నల్ల నిలువరాకుండ
వడచల్లునెరయెండ వాతెఱ లెండ
నిడుసోగకన్నుల నెరికెంపుచూప

* నెనలొల్పఁజాలు

విరిదేనియలు కమ్మివిరిమీఁదఁ బొదలు
కరణి లేఁజెమట మొగంబుపైఁ బొడమ
నీయెండవడఁ దీర్ప నెలదోఁట యొకటి
యీయండ లేదొకో యింతులారనుచుఁ
దలపోఁత సేయు నత్తఱిసొంపుమీఱ
నలరుదేనియ నోలలాడి యందంద
పూచినగొజ్జంగిపొదరిండ్లు దూరి
యేచినయలులకు నింపు పుట్టించి
తలిరుజొంపములనెత్తములమై వెడలి
కొలకొలకొలకుల నేడించికొనుచుఁ
గలువల నోరసి చెంగల్వలఁ జెనకి
చలిమీఱి తొవలతోఁ జయ్యాటమాడి
వనజపంక్తులమీఁద వడిఁ బల్లటీలు
కొనుచుఁ గుందములమై గునిసిచూపుచును
ననపోనగురియుపొన్నలనీడ వెడలి
గొనబుమించినకేతకుల దండవట్టి
ననతివేగమి నట్టినడిచాయఁ జొచ్చి
కనుపట్టుపన్నీటికాలువ దాఁటి
మగుడి గందంపుఁగొమ్మలతోడఁ గలిసి
పొగడపుప్పొడి గందపొడిఁ దొప్పదోఁగి

నారాయణునికరుణాదృష్టి వోలెఁ
జారుసౌరభశైత్య సౌభాగ్య మొదవ
వలరాజు గురుఁడు నీవలకులోఁ జేయఁ
గలవాని నిచ్చోటఁ గంటి రమ్మనుచు
నద నెన్ని తనుఁ బిల్వనంపినరీతిఁ
గొదమతెమ్మెర లెదుర్కొన సేదదేరి
యాదేవదేవి తదామోదమునకు
మోదించి పరిమళములజాడ నరిగి
నాగ చాంపేయ పున్నాగ జంబీర
పూగ కేసర కుంద పూగ మందార
సాల నారంగ రసాల బంధూక
కోల కుద్దాల తక్కోల ఖర్జూర
కరకచందనశుభాకరకదంబాది
ధరణీజములతోడఁ దనరుచు నెదుట
నందనవనముచందంబు పులస్త్య
నందనవనముచందంబు గేలించు
సౌరభంబుల విందు సలుపు శ్రీవిప్ర
నారాయణోపవనంబు డాయంగ
నరుదెంచి పూదేనియలకాల్వ దాఁటి
వీవాడినెత్తంబు వెడచాయ వెడలి

మలఁగొన్న సంపంగిమ్రాకులు గడచి
చలిమించు పుష్పమంజరుల వీడ్కొనుచుఁ
బొదలినగొజ్జంగిపొదరిండ్లు దూరి
ముదమున వనమధ్యమునకు నేతెంచి
పన్నీటియివముకప్రముమీఁదిచలువ
వెన్నెలలో సీతు వెడనవ్వికొనుచు
మట్టమై తలిరుజొంపములలో నొక్క
పుట్టమై లో నెండ పొడవడకుండఁ
దలిరించి కడు నివతాళించు నొక్క
యెలమావిక్రిందటి కేతెంచి నిలిచి
యాచల్లగాలియు నాతోఁటసొబగు
చూచి హా యని సొక్కుచును దేవదేవి
యనుఁగుఁజేడియలెల్ల నందంద కొలువఁ
దనయగ్రజాత నత్తఱిఁ జూచి పలికె
నోయక్క కంటివే యొకయొంతవింత
యీయెడ విరహులయెదలు బిట్టగల
జలజాస్త్రుఁ డడిదముల్ జళిపించినట్లు
చిలుపగాలికి మావిచిగురు లల్లాడె
నమలనానాప్రసూనార్ఘ్యసంతతుల
రమణీయవివిధమరందపాద్యములఁ

దలకొన్నభృంగనాదస్వాగతముల
నెలమివాటిల మన కీపాదపంబు
లాతిథ్య మొసఁగెడి నదె చూడఁ గదవె
ఓతలోదరి యింక నొకవింత వినవె
పంకజాస్త్రునివెన్ను బలమైనవిరుల
సుంకులు రాలు నీసోమరిగాలి
చుట్టాలసురభియై సురభిసంతతుల
నెట్టనఁ గొనివచ్చి నేఁ డిచ్చె మనకు
నవపల్లవోష్ఠి సూనవిరళహాస
ప్రవిమలపుష్పపరాగాంగరాగ
కలకంఠనాద సంకలితాబ్జవదన
యలికులనిభవేణి యగువనలక్ష్మి
మనలపై నెంతప్రేమము సేసె నిపుడు
వనములో మనయెండవడయెల్లఁ దీర్చె
నని పలుకుచు నున్న యాదేవదేవిఁ
గనుఁగొని పలికె నగ్రజ నేర్పు మెఱసి
సారంగముఖపక్షిసమితి వేఁటాడి
శ్రీరంగవిభుఁడు విచ్చేయునవ్వేళ
నతని సేదలుదేర్చు నారామమునకు
నతులితం బగుజగదభిరామమునకు

మనబడలిక లెంత మన మన నెంత
యని తనతోడ నిట్లన దేవదేవి
తమకుఁ జేరువఁ దపోధామవిస్ఫూర్తిఁ
గమలాప్తబింబంబుగతి నొప్పువాని
బాలేందుచాయలఁ బదిరెండువగల
డాలించునూర్ధ్వపుండ్రంబులవాని
గాత్రంబుమై నొప్పుగలుగువైడూర్య
సూత్రంబుగతి బ్రహ్మసూత్రంబువాని
నొప్పుచందురుని రాహువు డాసినట్లు
కప్పారు నిడువాలుగడ్డంబువాని
మొలకొత్తుముత్తెంపుమోసులకరణిఁ
దళుకొత్తుశుభ్రదంతంబులవానిఁ
దవిలి మల్లియచాలుతావికై కదిసి
బవరిఁ జుట్టినయట్టిభ్రమరాళికరణి
సవరనితులసిపూసలదండతోడఁ
గవగూడి హరినీలకాంతి గేలించు
తమ్మిపూసలపేరు తనకు నైజంపు
సొమ్ముగా సవరించి చూపట్టువాని
నదనగా వేరితోయంబులఁ గాల్వ
మొదలబంటిని మునిచి మునిచి పోయుచును

దడయకవచ్చి గుద్దలిఁ గొనితొంటి
మడవ మార్చుచు మాఱుమడవఁ దీర్చుచును
ద్రవ్వంగవలయుచోఁ ద్రవ్వి యందంద
పువ్వుఁజెట్టులకెల్ల బ్రోదిసేయుచును
ఆరామకృత్యంబు లాచరింపుచును
జీగికిం దము లెక్కసేయనివాని
శౌరికైంకర్యసంసక్తు శ్రీవిప్ర
నారాయణునిఁ గాంచి నగుచు నిట్లనియె
నక్కక్క చూడవె యలవాఁడు మనల
దిక్కుఁ గన్గొన డెంత తెంపరిఁ వీఁడు
మీఱుజవ్వనము క్రొమ్మిసిమితో నిల్పు
నూఱుబండెడిని గన్నులఁదన్నుఁ జూడ
నొగి యతీశ్వరుపోల్కి నుట్టులతోడఁ
దెగఁగోసికొన్నాఁడొ తెగువతో మున్నె
నలినశరుండైన ననుఁ జూచె నేని
నిలువునఁ గరఁగఁడే నీరుచందమున
నిటవచ్చి మనము దా నెంతసేపాయెఁ
గటకటా! యొకమాటు కన్నులఁ జూచి
యెందుండి వచ్చితి రేమని యనఁడు
మందుఁడో జడుఁడో సోమరియొ హెగ్గడియొ

యన విని శ్రీరా మయని కేలు చెవుల
నొనరంగ నవరించి యోసి పో వినవె
వీరివారలఁ బల్కువిధమునఁ బెద్ద
వారల ని ట్లనవచ్చునే నీకు
మందుండు:జడుఁడు సోమరియు హెగ్గడియు
నిం దుండునే? యున్న నిట్టితేజంబు
గలుగునే? కమలసంగముఁ గోరు తేఁటి
యిలలోన నుమ్మెత్త కేల యాసించు
రంగేశకైంకర్యరతుఁ డైనయాతఁ
డంగనారతిఁ గోరునా యెందునైన
నని పలుకుచునున్నయక్కతో మగుడ
ననియె గద్దింపుచు నాదేవదేవి
గాలియే కుడుపుగాఁ గైకొని కాలు
నేలమోపక సూది నిలిచియున్నట్టి
శాండిల్యుఁ డలపరాశరుఁడు కౌశికుఁడు
నుండిరే యింతుల నొనఁగూడఁ కిలను
ఉప్పు నీరును జొచ్చియున్నట్టిమనుజుఁ
డప్పరో లోనుగా కతఁ డేల యుండుఁ
గలవి లేనివి కొన్ని గడియించి పట్టి
బలిమి చూపుచు లేనిపౌరుషం బెన్ని

కొనల కెక్కించెదు గోఁచిబాపనిని
అనుడుఁ గోపించి యిట్లనియె సోదరికి
సోదరీ! వినవె యీయోగినాయకుని
నీదైనరూపంబు నెఱపి చొక్కించి
వలపులు పచరించి వలపించి తేని
దొలఁగక యేను నీతొత్తు నయ్యెదను
అనుమాట లాలించి యాదేవదేవి
యనియె సంతసమున నాయక్కతోడ
మఱవకే యీమాట మఱవకే నీవు
మఱచిన నేసేల మఱవనిచ్చెదను
అలివేణి నానేర్పు లన్నియుఁ జూపి
వలపించి వీని నావలలకు లోను
జేసెద నారీతిఁ జేయకయున్న
దాసి నయ్యెద నీకుఁ దరళాక్షి యనుచు
ననుఁగుజేడియలతో నగ్రజం బురికిఁ
బనిచి తా నొకపాదపమునీడ నిలిచి
తొలుతఁ బెట్టినయట్టితొడవులుఁ బట్టు
వలువయు సడలించి వనములో నొక్క-
యేకాంతమైయున్నయెడ డాఁచి యప్పు
డాకాంత యొకయుపాయము విచారించి

గన్నేరుపూచాయ గల నీరుకావి
వన్నియపుట్టంబు వమలుగాఁ గట్టి
మిడుగుల నొరయ నామీఁదఁ బింజయల
మడిచారుచెరివియాన్మై నేర్పుతోడ
బిగిచన్నుఁగవమీఁదఁ బెరయఁ బయ్యెదయు
దిగిచి నెన్నడుమున దిండుగాఁ జుట్టి
నడిముక్కు నొరయంగ నామంబు వెట్టి
నడుమ హారిద్రచూర్ణపు రేఖఁ దీర్చి
వరుసగాఁ దిరుమణివడములు వైచి
పరమవైష్ణవ ముట్టిపడఁగఁ జూపట్టి
వైకుంఠపురినుండి వచ్చెనో యనఁగఁ
గాక వైరాగ్య మీగతి నిల్చె ననఁగఁ
జని తోఁటలో నున్న జగతీసురేంద్రుఁ
గని యాననము వంచి కరములు మోడ్చి
కొదుకుచు నొదుగుచు గోలచందమునఁ
బదము లెంతయుఁ దొట్రుపడఁగ నందంద
నిలిచి మ్రాకులపొంత నిక్కంపుభయము
గలిగినదానిసంగతి వడఁకుచును
దోరంపుఁగన్నులఁ దొరఁగెడుబాష్ప
ధారలు చెక్కుటద్దములమై నిగుడ

నెదురేగు నమ్మౌని కెదురేగి యతని
పదపంకజములపైఁ బడి దైన్యపడుచుఁ
దొడిబడ రెండుచేతులఁ బదాబ్జములు
విడువక వడి వెక్కి వెక్కి యేడ్చుచును
నర్తకీగ్రామణి నలిఁ గ్రుక్కి గ్రుక్కి
యార్తి రెట్టింపంగ నాయోగి కనియె
నోయార్తరక్షక! యోకృపాచంద్ర!
యోయాదిగురునాథ! యోమునినాథ!
రంగనాయకపాదరాజీవలోల
భృంగ! యభంగనిర్జితదోషకరణ!
పాథోధికన్యకాపతిభక్త! యోగి
నాథ! యనాథను నను గావు మనుచు
మాటిమాటికిఁ బల్కు మట మాయలాఁడి
మాటలు నిజమని మది విచారించి
కరుణాపయోరాశి గాన నయ్యోగి
తరుణి లే లె మ్మని తనకేల నెత్తి
యెందుండివచ్చితి వేది నీనామ
మిందుబింబానన యేకారణమున
నిటకువచ్చితివి నా కెఱిఁగింపు మనినఁ
దటుకునఁ బాణిపద్మంబుల మొగిచి

యీతఁడే చిక్కెఁ బో యితఁ డంచుఁ జెప్ప
నాతికై వడి యెలనాతి యి ట్లనియె
నేమని మీతోడ నే విన్నవింతు
నేమని నానామ మిపుడు సెప్పెదను
ఐనను మీయాజ్ఞ యది మీఱరాదు
గాన నావచ్చినక్రమ మేర్పరింతుఁ
బోడిమి నిలఁ బుట్టుపుట్టువులందు
నాఁడుపుట్టువు హీన మందులోపలను
గంజనందనుఁ డతికష్ట మైనట్టి
లంజపుట్టువున నీలాగున నన్నుఁ
బుట్టించె నారోఁతపుట్టువఁ బుట్టి
యట్టె నే గడియించు నతిహీనధనము
తనతల్లి దాఁచి యాధనమెల్ల పిసిఁడి
తనమున నిలదేవతలకు విప్రులకుఁ
జీమంత యిడక తెచ్చినకాసు లెల్ల
వేమాఱు డాపంగ వేసరి యేను
బడయంగవచ్చు నాపసి డిచే నేమి
పడయంగవచ్చు వెంబరవిత్త! యనుచు
రోసి యాతల్లిదండ్రులపొందు వీడఁ
గోసి చంచలకామగుణకవాటంబు

మూసి నీపదపద్మములు వచ్చి డాసి
దాసి నయ్యెద నని తలపోసి యిపుడు
పనివిని మౌనీంద్ర! భవదీయపాద
వనజముల్ శరణని వచ్చితి నేను
నెరవుగాఁ దలఁపులో నిడక వేవేగఁ
గరుణించి యొకయూడిగంబుఁ గల్పించి
పనిగొను మింక నీపంచనే కాచి
కొని యువ్వనముఁ గాచికొను చునుండెదను
భర్తవు సకలసంపదలకు నాత్మ
కర్తవు నీవ యోకరుణాంబురాశి!
యన విని మోదించి యామాయలాఁడి
యనుమాట లెల్లఁ దథ్యము లేయటంచు
మౌనినాథుఁడు తనమదిలోన వార
మీనలోచన సధర్మిణిగా నెఱింగి
కనకచేలాంగుని కైంకర్యమునకు
ననుకూల మగుసహాయము గల్గె ననుచు
ననిశంబు నారామ నారామమునకుఁ
బెనుపొందఁ గావలివెట్టి తా నరిగి
యలరంగధాముఁ డంతంతఁ జిత్తమునఁ
నలరంగ దామంబు లర్పించి మగుడి

చనుదెంచి తెచ్చు భైక్ష్యము మనోవీథిఁ
బనుపడ శ్రీరంగపతికి నర్పించి
మును దా భుజించి ప్రమోదంబుతోడఁ
తత్ప్రసాదము మెలంతకుఁ బ్రసాదించి
యగపడి కావేరియంబుపూరంబు
మొగవాళమునఁ గుంభమున ముంచి ముంచి
యొడపడకుండ నీరెత్త †నానీట
వడి మడమలు చిందు వందు గాకుండఁ
గుసుమమంజరులసోఁకున కోర్వలేని
కుసుమకోమలి వాడిగుద్దలిఁ బూని
నిడుదవాయిగఁ జేసి నీరు నిండార
మడవ గప్పుచు దండ మడవ విప్పుచును
దనసేయుసేద్య మంతయుఁ బరవంబు
కొని తానె సేయ నెక్కొను గూర్మితోడ
నీరీతి యోగీంద్రుఁ డింతితోఁ గూడ
నారామకృత్యంబు లాచరించుచును
నెలమిమైఁ బగలెల్ల నిట్లుండి రేయి
యెలనాఁగ యొకపొదరింటిలో నుండఁ
జనుదెంచి తనపర్ణశాలలోనుండి
దినదినంబును దేవదేవుని సేవ

† నానాఁట

యకలంకమానసుం డై చేసికొనుచు
నొకయేఁడు గడపె నయ్యువిదతోఁ గూడి
యంత నాకాంత యేకాంతంబునందుఁ
జింతించి తనలోన శ్రీరంగవిభుని
దూరి పూఁబొదరిల్లు దూరి డెందమునఁ
గూరినవగపుతోఁ గుందుచుఁ బలికె
నిచ్చోటి కుండుండి యేల వచ్చితిని
వచ్చితింబో యిటువంటిగొంటరిని
గనుఁగొంటి నేలకో కనుఁగొన్నతోవఁ
జనక యీగతి కొనసాగనిప్రీతిన
సేసితి నేలకో శ్రీరంగరంగ
చాసరివారిలో నగుబాటు గాఁగ
నని కనుమూయంగ నారంగవిభుఁడు
సనుదెంచి వెఱవ కోసారంగనేత్రి
యెల్లి యీప్రొద్దున కెల్ల నీమనసుఁ
జల్లఁజేసెద నని చనిన మేల్కాంచి
యరుదంది డెందంబునందు సొంపంది
యరవిందసమనేత్రి యారాత్రిఁ గడపి
మఱునాఁడు వనములో మానితోఁ దొంటి
తెఱఁగునఁ గూడి వర్తింపుచున్నంత

గగనయాంత్రికుఁడు లాగపుబంతి డాఁచు
పగిది భానుఁడు గ్రుంకెఁ బశ్చిమాంబుధిని
తెర *నరమొఱఁగి నర్తింపుచున్న
యరవిందనయనలయందంబు దోఁప
నెఱయ మించులతోడ నీరాళ్ళగొంది
మెఱచెం దళుక్కన మేఘంబుచెంతఁ
గాముకహృదయపుష్కరము నిండారఁ
గామాంధకారంబు గప్పినపగిది
గగన మొక్కింతయుఁ గానరాకుండ
మొగులు గ్రక్కుమ్ముచు ముంచె నల్గడల
ముంచి నల్గడ నల్లముసురుగాఁబట్టి
మించులతోఁగూడ మేళమై పొదలి
విటపాగ్రములు వెడ వెడఁగ నల్లాడఁ
జటిపాటిచినుకులుచినుక నవ్వేళ
నాకులమీఁద నీ రానక జాఱి
కోకమైఁ బడ వడంకుచు నొదుగుచును
నులికి యాపొదరింట నుండరాకున్నఁ
దలఁకుచు వెడలి యాతన్వంగి వంగి
బలుపువ్వుగుత్తులబరు వానలేక
నలపుష్పలత యసియాడుచందమునఁ

* పొరసరిగి

జన్నుగొండలవ్రేఁగు సైరింపలేక
చిన్నారికౌఁదీఁగ జివ్వాడుచుండ
జవులిఁ జూపట్టెడు శంపాళికేలి
దివియలై తనమున్నె తెరువు చూపఁగను
గనుచూపుమించులు కారుమించులును
బెనఁగొన్నఁ దెలియక బెగడొందికొనుచు
తనకొప్పుమొగులునా దట్టంపుమొగులు
నెనసిన వివరించి యెఱుఁగంగలేక
యల్లనల్లన వచ్చి యామహాయోగి
వల్లభుసదనంబు వాకిటియెదుట
దళము లొండొంటితోఁ దార్కొని మిగుల
దళమైన యొకచలదళముక్రిందటికిఁ
జనుదెంచి మరుఖడ్గశాఖయపోలెఁ
దనరుచు నామాంసిదండ నిల్చుటయు
వలిపిరిగాలితో వలి మీఱి మీఱి
బలువిడి వాన యంపాజాల మైన
యలజడిచేతఁ బాయనియీఁదగాలి
యలజడిచేతఁ దా నందంద వణఁకి
యే రావికిందట నీరీతి నుండ
నేరా విచారింప విభరాజవరద !

యని రంగవిభుఁడు నంతరంగమున
ననలోత్తుభక్తి సన్నుతిఁ జేయుచున్న
నప్పు డాపర్ణశాలాంతరసీమ
నొప్పుచుం బవళించియున్న యాయోగి
యలవిమీఱిన యమ్మహావృష్టి యిపుడు
* వెలిచెనో వెలవదో వివరింతు ననుచు
మసకలక ద్వారసీమకు వచ్చి హస్త
కిసలయాగ్రమున వాకిలి యూఁది నిక్కి
జలదకీర్ణము నాకసముఁ దొంగి చూచి
యలరావిక్రిందటియలివేణిఁ జూచి
తొలుత నభ్రంబునఁ దుళగించుమించె
యిల వ్రాలెనో కాక యిది యది యైన
దండనె చలనమొందక రూపుత్రోడ
నుండునే యనుచు నిట్లొకకొంతతడవు
తలపోసి తలపోసి తరళాక్షి ! యనుచుఁ
బలుకరింపుచు నిజభావంబుఁ గాంచి
జక్కవకవ వెక్కసపు† వలవాడి
ముక్కుల నొత్తినమురువు దీపింపఁ
బనుపడ నులిపచ్చిపయ్యెదకొంగు
మొనలనానినకుచముల నొప్పుదాని

* తెలిసెనో తెలియదో †వలపాటి

మీఱినచింత నెమ్మొము విలోకించి
తేరి కన్గొని దేవదేవిగా నెఱిఁగి
కటకటా! వానచేఁ గడునొచ్చె దీని
నిటకు రమ్మందునో యేల యివ్వేళ
నేకాంతమునవచ్చి యెలనాఁగ లున్న
నేకాంతులకుఁ గూడునే యని తలఁచి
యీాద యేగతి మాను నే దయమాఁలి
యీదెస నుండంగ నిగురుబోఁణికిని
అని యీశ్వరప్రేరితాత్ముఁడై మఱియు
ననబోఁడిఁ గని విప్రనారాయణుండు
తడయనేటికి రమ్ము తరళాయతాక్షి
జడియక యాపర్ణశాలలోపలికి
నన విని యిదియసం దనుచు నాచక్కి
మును దాఁచియున్నసొమ్ములు నంబరమును
గొనుచు వేవేగ నక్కుటిలకుంతలయుఁ
జనుదెంచి యాపర్ణశాలలోఁ జొచ్చి
చలిబలంబులు వచ్చి యతనిఁకో మున్నె
మొలగోలు సేసిన యింపు దీపింపఁ
దల తడియార్చు చందము దోఁప మౌని
కులనాథు సోఁకంగఁ గ్రొమ్ముడి విడిచి

జాడించి సీమంతసరణు లేర్పడఁగఁ
గూడదువ్వుచు జారుకొప్పు గీలించి
జోఁకగాఁగనయంబుఁ జొనిపి నై మొగలి
రేఁకు బాగున కొంగురింగు వోఁ జెరివి
*పాలిండు లఱఁగానుపడ నొకవింత
లీలఁ బయ్యెదకొంగు లేజాఱవైచి
చికిలిచేసినమూరుచేకత్తి వోలె
నకలంకమణిభూషణాన్విత యగుచుఁ
గొమలునిక్కఁగ నేయుకుసుమాస్త్ర మనఁగ
బొమలు నిక్కఁగ నొరపులచూపు జూడ
నినుపైనచూపు వెన్నెలసోగ సోఁక
ఘనమాని హృచ్చంద్రకాంతంబు కరఁగ
మాని వయ్యారిదీమపుఁజూపువలకు
లోనయ్యె ననుచు నాలోలాక్షి కదిసి
యిదియె సందని మొలఁగత్తి తేనియల
చిదురుప ల్చెవులలోఁ జిలుక నిల్లనియె
నెడపక వనములో నిందాఁక దిరిగి
బడలితి రొక్కింత పదము లొత్తుదునె?
యనుచు నూరులమీఁది కామానిపాద
వనజముల్ కరపల్లవముల రాఁ దిగిచి

* పాలిండ్లరంగానుపడ

యొత్తి కన్నులమీఁద నొత్తి డెందమున
నొత్తి మత్తిలి పల్కె నోమానచంద్ర!
కొండగా నినుఁ జూచికొని వచ్చి యిచట
నుండఁగా ననుఁ జూచి యొక్కనాఁ డైనఁ
బడుచ రమ్మని కేలుపట్టి లాలించి
యొడబాటు గావించి యొకమాఱు హితవు
నెరవుసేయక చెప్ప వీరీతి గలదె?
హరిహరీ! యిఁకనైన నానతిమ్మనినఁ
గమలాస్త్రమౌర్వీటంకారంబుపగిది
సమకొన్న తేఁటులఝంకార మెసఁగ
నన తేనియలవాన నాని యింపూని
చనుదెంచె నొయ్యనఁ జలిగాలికొదమ
రాగంబుతో నంతరంగము రంగ
ద్భోగి ప్రేరేప నప్పుడు మానివరుఁడు
పలుగడఁ జొరనేయు నళినాస్త్రుపువ్వు
ములుకులు వెలికింత మునుపుచందమున
నలమోహనాంగి చే యంటుటవలన
నిలువెల్లఁ బులకింప నెన రామతింప
హరి కుబ్జ మున్ను నెయ్యంబునం గలయు
కరణి నాలేమ నంగజకేలిఁ దేల్చె

రతి*వేదశిక్షకు రతిరాజు తరటు
†గతి వేణి యొప్పు నక్కలకంఠకంఠి
వనముల‡గాఢభావజకేలిఁ గొన్ని
దినము లచ్చోట వర్తించినమీఁద
నారామ తనకోర్కె యలరంగ విప్ర
నారాయణుని యోగినాయకోత్తముని
మునుపు విభాండక మునిపుత్త్రుఁ దోడి
కొనిపోయినట్లు తోకొని యేగుదెంచి
తనయగ్రజాంతముందర నిల్ప ననుజఁ
గని మోహనాంగి డిగ్గన వెఱఁగంది
యవునౌనె నీ వాడినట్టి యీప్రతిన
యవగడం బగుమాట లవి నీకె చెల్లు
నోకొమ్మ! నీకుమా టొకటి సేఁ తొకటి
కాకుండ పంతంబుఁ గడతేర్చికొంటి
వాకొని వేయును వర్ణింప నేల
నీకు నీవే సరి నిఖిలంబులోన
నీదెస మఱి నేర్పు లెన్న నేమిటికి
నీదెపో నేర్పైన నేర్పు తన్వంగి!
యిలలోన నేము నీయుందఱిలోన
మెలఁతరూపులఁ బొడమితి మింతెకాక

* వేగ † గతి వేగ నొప్పు ‡ నీడ

నీవంటిచతురత నీవంటిసొబగు
నీవంటినేర్పు లెన్నిన మాకుఁ గలవె?
మానినీమణులలో మఱియును నాట
దానవైనను నీవ తలిరాకుబోఁడి
మఱియును నీవ పో మఱియును నీవ
మఱియును నీవ ముమ్మాటికి ననుచు
నెన్ని కౌఁగిటఁ జేర్చి యింతి నామాట
లన్నియు నోర్చుకొమ్మని గారవింపఁ
దనచెల్మికత్తియల్ తనుఁ బెక్కుగతులఁ
గొనియాడ నావారకుటిలకుంతలయు
నలభూసురేంద్రుతో ననయంబు బత్తి
గలిగినదానిసంగతిఁ గొన్నినాళు
లెనసియుండఁగఁ జూచి యితరు లాసన్నఁ
గని *యప్పనముగ నొక్కనిపాలఁ జిక్కి
తగువైనమగువలం దగులుట రోఁత
తగదని విటులు రాఁ దడసినకతన
వెచ్చసచ్చములకు వెడవెడ యైన
నచ్చపలాక్షిలో యనుఁగు వోఁడిచి
వసుధలోపల వారవనితలవలపు
పసిఁడితోడిద, కాదె? భావింప మఱియు

*యొప్పనంబు నొక్కనివల

నెన్న నేటికి లంజ కిలలోనఁ గ్రొత్త
మిన్న లిచ్చినవాఁడె మీనకేతనుఁడు
ఈనియామరుఁడైన హీనవిగ్రహుఁడు
గాన యాముని యున్నగతి యెల్ల నెఱిఁగి
యూఁబుచ్చుకొనకుండు టెఱిఁగి యీపడుపుఁ
బూఁబోఁడి మదిఁ దలపోసి యే వీని
సడి నొంద కేరీతిఁ జయ్యన నిల్లు
వెడలఁగొట్టఁగ నెద్ది వెఱ వని తలఁప
నల్లన నది గని యాదేవదేవి
తల్లి పల్లవబాహుతాడితవదన
మంకుదిమ్మరి మటమాయలబండి
డొంకువోయినటక టొంకుసంకటము
విటుల నిచ్చలుఁ గాఁచి వేఁచుటవలన
విటకంటకిఖ్యాతి వెలసినగబ్బి
యెప్పుడు తనయింటి కేగువారలకుఁ
దప్పుబాసలు సేసి తప్పినకతన
వెలికురికినపండ్లు వ్రేలాడుచండ్లు
కుళుపట్టినమేను కోఁతిమొగంబు
తప్పకన్నును బట్టతల గూనివీఁపు
పుప్పిగోళ్లును నీచవోయినకాళ్ళు

చీమకండ్లును మొండిచెవి బుఱ్ఱముక్కు
గాముఁ బోలినరూపు గలిగి యాదంద
వెరగైనతనమాట వినినంతలోనె
పొరుగిండ్లకుక్కలు బోరున మొరఁగఁ
జిలుముచాయలపండ్ల చెడ్డకంపునకుఁ
దలఁకి చుట్టాముడ దయ్యాలు బెదరఁ
గడుఁగోప మెసఁగ రోఁకలి మూఁపుమీఁద
నిడుకొని దుడి దుడి నేతెంచి పలికె
నో వెఱ్ఱిబిడ్డ! నీ కుచితమే యిట్లు
నీవంటిలంజెల నీవు గన్గొనవె
తాటోటుమాటల తక్కరిగొంటు
తాటదమ్మని నమ్మఁ దగునె యోయమ్మ
కొఱమాలి యున్నవే గొంగబాపనికి
మరు లేల కొంటివే మటమాయలాడి!
గారాబు వెన్నెల గలవాఁడె యల్లొ
నేరేళ్ళ గాక యోనీలాహివేణి!
బ్రదుకెల్ల ముదిమిచేఁ బడకుండ నాఁడె
ముదిసినఁ గోరయానె ముంజ లంజెయును
వయసునం గడియింపవలయుఁగా కరుగ
వయసు రమ్మనినను వచ్చునే మగుడి

యిచ్చట నొక్కకా సిచ్చెనో పీస
మిచ్చెనో వీఁడు దా నింటిలోఁ గలవి
తిని పులిబోఁతుపొందికనున్న లెక్క-
గాన వింటిలోపల గుండ్రించుకొనుచు
నేనాఁటిలంజియ లింటిలో వెరఁజి
యేనాఁటిమగలకు నెదురువెట్టుదురు?
ఎలయించి ప్రియులకు నింపు పుట్టించి
కలకాలమును జేతఁ గలకాసు లెల్ల
వలిపించి వెరఁజుకోవలయును, గాలి
గలనాఁడె తూర్పెత్తఁగాఁ దగుఁగాక
యిన్నాళ్ళ నోర్చితి నిఁక వాని వదలి
యున్న నామాటలో నుండు కాదేని
పూని నీబుద్ధులఁ బోయితివేని
వాని నిన్నును బట్టి వడి నంటఁగట్టి
చంపి చాఁగరగొని సదమదంబాడి
కొంప నుండకయుండఁ గొట్టి తోలుదును
అని వెండియును దన్ను నదలించి కినుకఁ
గనుఁగొని వేయుసంగతుల సాదించి
జనని వేసారంగ సారంగనయన
తనలోనె తాను చింతనసేయుచుండెఁ

దనపట్టి *శాంతియంతయు మట్టుపెట్టి
కనలుచు నావిటకంటకి యపుడు
చేరి యాచెంత భాసిల్లెడువిప్ర
నారాయణునిమీఁద నడతెంచి కదిసి
కడిఁదికోటికి గంట గట్టి నిచ్చలును
బడసి గడించు నాబంగారుకుండ
మక్కువ నెలయించి మాఱు లేకుండఁ
దక్కక మందులు తల కెక్కఁజేసి
యోరోరి నాబిడ్డ యో జెల్లఁ జెఱచి
తీరీతివెఱ పోకయుం తైన లేక
క్రొత్త లిచ్చెదో పుచ్చుకొనియెదో నట్టి
రిత్తమాటలు నీవు రెంటనుం బస్తు
లోరి నీ వొకచిన్న మొసఁగవు లంజ
వారిసొమ్ములు దిన వారి కేమగును
వీఁగనిమృత్యువు వెస నన్నుఁ జూచి
లోఁగుఁ దామరపాకులోనీరు వోలె
నలజముఁ డైన నాయందంబుఁ జూచి
తలకు నొక్కింతయుఁ దలఁకవు నీవు
మడియఁ గొట్టుదునో దిమ్మరితాటదమ్మ
వెడలెదో మాయిల్లు వేవేగ ననుచు

* సీత.

బెగడొంది తనుఁ జూచి బీరుహో నున్న
జగతీసురేంద్రుహస్తముఁ బట్టి తిగిచి
నిడుసాగిలఁగ నెట్లు నెట్లు వడంగ
మెడ వట్టి ద్రొబ్బి గామిడితొండ యనుచుఁ
దలుపు బిగ్గన మూసి తడయక గడియ
బలువుగా నిడి వెలుపలివానిఁ గూర్చి
మగుడివచ్చిన సిగ్గుమాలుతు ననుచు
జగడాఁగ ముదుసలి సాదింపుచుండె
నంత నామునినాథుఁ డంతరంగమున
నొంతయుఁ జింతించి యే పెల్లఁ దక్క
జగడించునలబేరజమునకు నోడి
పొగులుచు నిలు సొచ్చి పోవంగలేక
పలుదెఱంగుల మేలుపడి చిక్కియున్న
పొలఁతిపొందులు డించి పోవంగలేక
వకవకలై యింత వ్రతముఁ దక్కినను
సుకము దక్కకపోయెఁ జూచితే యనుచుఁ
ఖిన్నుఁడై వారివాకిట నున్నపంచ
తిన్నెపై నొదికిలి దేవుఁడా యనుచుఁ
దలక్రిందఁ జే యిడి తనలోనతానె
తలపోయుచుండె నంతట వెన్నచాయఁ

జిలుకముక్కులచాయ జేవుఱింపంగ
ఫలితాస్తనగచూతపరిపక్వఫలము
ఇల వ్రాలెనో యన నినుఁ డస్తమించె
నులుకనిమతులతో యోగీంద్రవరులు
హరిపదధ్యానామృతాహారలహరి
నరగన్ను లిడినసోయగము దీపింప
విరిదామరలు వెడవెడఁ గన్ను మొగిచె
గరువంబు దక్కె జక్కవమొత్తమునకుఁ
గుముదినుల్ చంద్రుఁ గన్గొనుచంద మెసఁగెఁ
గుముదముల్ విరియ గ్రక్కున తేఁటు లెసఁగె
నగి కోపమునఁ గాలనరసింహమూర్తి
గగనహిరణ్యవక్షము విదారింపఁ
దొరఁగురక్తంబునాఁ దులగించుసంజ
నరుణాంశువల్లిక లలరె నభ్రమున
నలరాత్రికోమలియాఁదలఁ గలువ
చెలికాఁడు పెట్టినసేసబ్రా లనఁగఁ
దెలిమించుమించులు దీండ్రింప నభ్ర
తలమునఁ జూపట్టెఁ దారాగణంబు
లున్నతోన్నతమైన యుదయశైలమునఁ
జెన్నొందు నమృతంపుసెలబుగ్గ యనఁగ

నలకాముకులహృదయములలోఁ మంట
వెలిమించె నన నొప్పె విధుమండలంబు
వేదన గలపూనివిరహార్తిలతకు
బ్రోది సేసినరీతిఁ బొదలెఁ జంద్రికలు
రంగనాయకుఁ డొనరంగ నాయంగ
రంగవైభవముల రాజసం బెసఁగ
నప్పు డేకాంతపాయస మారగించి
చొప్పడుముత్యాలసొంపు దీపించి
క్షీరతరంగంబుచె న్నగ్గలించి
హారపుంజంబుచాయలఁ గ్రిందుపఱచి
కపురంబు చవచవఁగా నాడి మంచు
రపణంబు విడియించు రమణఁ జెన్నొందు
నహిరాజశయనంబునందు నిందిరయు
మహియు నీళయును బ్రేమను దయల్వాఱఁ
గమ్మోవి దలిరాకు గేలించు కేలి
దమ్ములఁ బాదపద్మంబు లొత్తంగ
నొప్పుగా నొకవింతయొయ్యార మొదవఁ
గప్పినహేమాంశుకంబు చూపట్ట
జడిగొన్న ముత్తెంపు జల్లి *గింట్లెముల
†విడియంబు డాపలఁ బెంపొందుచుండఁ

*గఁట్లొరలఁ †విడియంబు

జెంగావితలిరులజిగి మించు నొక్క
కెంగేలు మస్తంబుక్రింద నమర్చి
యకలంకకంకణోదంచితం బైన
యొకకేలు జానువు నొరయంగఁ జాఁచి
పవళించి యారంగభర్త కెమ్మోవి
చివురుమై వెన్నెలజిగి తేటరవలు
మలయ నకారణమందస్మితంబు
సలుప నచ్చెరు వంది జగదేకమాత
రంగనాథునిపాదరాజీవయుగళి
బంగారుపాలిండ్లపై నొత్తుకొనుచుఁ
బగటున నీవేళఁ బనిలేనిపనికి
నగ నేల చెపుమ పన్నగరాజశయన !
నావుఁడు మిగుల మన్ననతోడ దేవ
దేవుఁ డాయిందిరాదేవి నీక్షించి
యారయ నొండు గా దబ్జాక్షి విప్ర
నారాయణుం డను నాదుభక్తుండు
వెనుకొన్నభక్తితో వేసట *లేక
యనిశంబు సూనంబు లర్పించుచుండు
నతఁ డొకగణికకు నాసక్తుఁ డగుచు
మితమున వారి కేమియు నీనికతన

* లేద

ననురాగశూన్య మై యాలేమతల్లి
చెనఁటి నిరాకరించిన చిన్నఁబోయి
విడిచిపోవఁగలేక వెలయాలిపంచ
నడుకుచు నోదుగంగ నవ్వితి నిప్పు
డనఁడు శ్రీరంగనాయకునకుఁ బద్మ
వినత మై వినుతి గావించి యి ట్లనియె
వనజాక్ష మీపాదవనజంబు పేరు
కొనినఁ బాపము లెల్లఁ గుందుఁ జేసేత
నీదాసుఁ డైన యీనిర్మలాత్మునకు
నీదెస వాటిల్లు నేమికారణము
మట్టుమీఱ నయాగమము లెన్న లేని
యిట్టినీమాయకు నితఁడు లక్ష్యంబె
రవిదీప్తి నంధకారము సోఁకు నెట్లు
భవదీయభక్తుని బాప మే లంటుఁ
గనికరింపవు నీది గాదె యాకీర్తి
తనయునినెగ్గంబు తండ్రిది గాదె
పనుపడ నే విన్నపము సేయకున్న
ననఘశరణ్య నీ కితనిపైఁ గరుణ
లేదె యెంతైనఁ దల్లికి లేనిముద్దు
దాదికిఁ గలదె యాధవళాక్ష యింక

ననుఁ జూచి వాని మన్ననఁ జేసి నీదు
తనయునిపై నింద తరలింపవలయు
నన విని రంగేశుఁ డరవిందసదనఁ
గనుఁగొని పలికె నోకలకంఠకంఠి !
యతఁడు మహాయోగి యతనికి దుష్ట
రతిరక్తి గలదె యారసిచూచి తేని
అతఁడు మల్లీలార్థ మై రాగవశుని
గతిఁ జెందియున్నాఁడు గాని యామాని
తలఁప నేఁ గృష్ణావతారంబునందు
నలరుబోణులఁ గూడి యట్లయుండితిని
దుద నాకు రాగ మందుల నింత కలదె ?
యది నీ వెఱుంగవె యాత్మ భావింప
నలినాస్య వివరింప నా కెంతశక్తి
గల దంతశక్తియుఁ గలదు నిత్యులకు
నతఁడు మద్వనమాలికాంశంబు గాన
నతనికి దోష మింతైనను గలదె
హితమతి నే మోక్ష మిచ్చెద నన్న
నతఁ డీయఁగలఁ డేరికైన మోక్షంబు
నతులితం బైనట్టి యతనిపూజకును
బ్రతి యేమి సేయుదు భావించి యింక

నైన నీమాట నా కది ద్రోయరాదు
గాన నే నట్టులే గావింతు ననుచు
దనుఁ జూడ భక్తవత్సలుఁడు గావునను
వనజాక్షుఁ డిదిసేయవచ్చు రా దనక
మిసమిస మనుమీనుమీసంబుఁ దెగడు
పసిఁడివన్నియముంజిపచ్చసగోఁచి
జోలిగోఁచుల నొప్పుచూపుదండంబు
కేలికమండలు కృష్ణాజినంబు
చిన్నారుతిఱుమణి శిఖయు జన్నిదము
సన్నంపుగాటుక చారులపంచ
గొనబైనకుడివ్రేలికొండియుంగరంబు
పనుపడ మిగులంగఁ బటువైనవటువు
రూపంబు దాల్చి యర్కుని గేలిగొనుచు
నాపొంత ధళధళమనుమించు లోదవు
నలవిభీషణుఁడు ము న్నర్పించినట్టి
దళమైనహేమపాత్రంబు కెంగేలఁ
గైకొని వచ్చి లోఁగక దేవదేవి
వాకిట నిలిచి కవాటంబు మీటి
గడియదీయుఁడు పని గలదు నావుఁడును
గడుగోపమున విటకంటకి పలికె

వలదన్న నేటికి వచ్చెద వింక
పొలసువైవఁగ నిదె పో పొమ్ము కొండఁ
దల నెత్తుకొన నీకుఁ దరమె యిం తేలఁ
తొలఁగరా యీమోరతోఁపు లేమిటికి
సటలు చూపకుము చచ్చనమాట లేల
మటమాయలాడ ముమ్మాటికి నీవు
బుద్ధులు కలిగి నేర్పులు చూపవలదు
ప్రొద్దున నెండైనఁ బోకుండి తేని
గాసి నా కేలికోఁకలిపెట్టు టెల్ల
నీసొమ్మె యన నవ్వి నీరజోదరుఁడు
నమ్మ రేటికి మీరు నను మీకు నిచ్చి
రమ్మని విప్రనారాయణుం డనిచెఁ
గనకపాత్రం బిదే కాంతోపయంతుఁ
డనువాఁడ పరుఁడఁ గా నతనిశిష్యుఁడను
మఱియున్నజగజోగమాటలు మాని
తెఱవ వే చనుదెంచి తెఱవవే గడియ
యనవుఁడు బంగార మనుమాట చెవుల
విని బత్తి గలదాసివిధమున నప్పు
డలదేవదేవి యొయ్యనవచ్చి తల్లి
వలదన్న వినక కవాటంబుఁ దెఱచి

తపనబింబప్రభఁ దలపింపుచున్న
తపనీయపాత్రంబు దాల్చినవానిఁ
గని తోడుకొనిపోయి కన్నులఁ గప్పి
కొనుచు లోనింటిలోఁ గూర్చుండఁబెట్టి
గారవింపఁగ విటకంటకి యపుడు
చేరి యొంతయు సంతసింపుచుఁ బలికె
వినవయ్య యోదేవవిప్రపుంగవుఁడ
పనివడి నీచేత బంగారుగిన్నె
యిప్పు డంపకయున్న నింతలో నేమి
దప్పె మాకిది గుఱుతా తానెకాక
యింతకాలము నొకయింటిలోపలనె
యింతయునఱ లేక యెనసియుండితిమి
మక్కువఁ దలపోయ మాలోనఁ దాను
నొక్కఁడై యుండు వేఱొక్కఁడు గాఁడు
కొమరుప్రాయము దొరఁకొని కూడి మాడి
మమతఁ బాయకయున్న మందెమేలమున
నలసి వేసరి యాడినట్టిమాటలకుఁ
దలఁపున నెరవుగాఁ దలఁప నేమిటికిఁ
జెల్లఁబో యెగ్గల సేసె నొక్కఁడను
దల్లిబిడ్డలకుసైతము రాదె వాదు

ప నెఱుంగకయున్న యీపాపజాతి
తానైన నీ కిది తగుఁ దగ దనక
యర్మిలి నే ప్రొద్దు నాతనిమనసు
మర్మమెఱింగి యీమాయపుబిడ్డ
యీరీతి నవ్వుల కితఁ డోపఁ డనుచుఁ
జేరి తా నొకమాటు చెప్పకపోయెఁ
జనవున నొకకొన్ని చచ్చనమాట
లని సరసము లాడినంతలోపలనె
యది సందుగాఁ గొని యరిగె మీయొజ్జ
యిదియు మానితి మయ్య యింతటినుండి
యింతవేగిరకాని నెఱుఁగము తనదు
పంతమంతయుఁ జెల్లె పదివేలు వచ్చె
నందుల కనుట కా దయ్య మాపదుచుఁ
గొందలపడుచు లో గుబ్బతిల్లుచును
బగఁగొని లోన నప్పటినుండి సొంపు
డిగి కంట కంట పుట్టెడునీళ్లు కార
*మమ్మ నిందాక రంభారూళ్ళు సేసి
లెమ్మన్న లేవక లీల నా కింక
నతనితోడిదె లోక మని కూడు నీళ్లు
మఱిఁదలంపక నేలమై శయనించు

* బమ్మెరదాఁక దుంభాభూళిచేసి

నెపమాత్ర నీమాట నెఱిఁ జెవి సోఁక
నిపుడు దా వాకిటి కేతెంచెనయ్య
కనకంబు చూచి తక్కరిమాట లాడె
నని తలంపకు తన కప్పటినుండి
చెడుగుకోపం బింతసేసెఁగా యనుచు
గడుపులోఁ జెయివెట్టికలఁచిన ట్లగుచు
నిలువ సయింపదు నిలిచినచోటఁ
దలఁపులో వెత జెప్పఁ దరము గా దనుచుఁ
గనుదోయి బులుముముఁ గడలఁ గన్నీరు
కొనవ్రేల మీటి డగ్గుత్తిక వెట్టి
కొంతధైర్యముఁ దెచ్చుకొన్నది యగుచుఁ
గాంతోపయంతనుం గనుఁగొని పలికె
నీచేత నిపుడు గిన్నియ యందుకొన్నఁ
జూచువారలు మనసున నాడకున్న
నీసున నిందున కెంతగావించె
గాసించి యిది యెంతకష్టురా లనరె
నెట్టన నేము గిన్నెయ యిప్పు డిట్టె
పట్టకుండిన నెగ్గుఁ బట్టు మీయొజ్జ
యెవ్విధమునఁ జూడ నెందుఁ బోవచ్చు
నెవ్వరితో సడ్డ యేలయ్యె తనదు

మనసువచ్చినఁ జాలు మాకేమి యనుచుఁ
గనకపాత్రము గేలఁ గైకొని మఱియుఁ
దత్తరపడుచున్న తనబిడ్డప్రాణ
మెత్తుకోవలసిన నిపుడె ర మ్మనుచు
మక్కువ వేమాఱు మామాఱు గాఁగ
మ్రొక్కి తోకొనిరమ్మ మొకబంగ మెఁడయ
ననవుఁగు మిగులంగ నయ్యాదివటువు
తనలోన నవ్వుచుఁ దడయ కేతెంచి
యిమ్ములవారివాకిటితిన్నె మీఁదఁ
జిమ్మచీఁకటిలోనఁ జింతింపుచున్న
యామానిఁ గాంచి యొయ్యనఁ జెంతఁ జేరి
ప్రేమమైఁ జెయివేసి పిలిచి యిట్లనియె
వీరెవ్వ రని చూచి వివరించి విప్ర
నారాయణుఁడ విప్రనారాయణుండ
నిట నేల యున్నాఁడ వీదేవదేవి
విటకంటకియు నిన్ను వేయుభంగులను
వెనుకొని యూరెల్ల వెదకి కానమిని
ననుఁ బంపి రెచట నున్నాఁడవో యనుచు
వేవేగ నచటికి విచ్చేయుమయ్య
నావుఁడు విని విప్రనారాయణుండు

చెవులలో నమృతంబు చిలికినట్లైనఁ
జివురుగైదువుజోదుచేబారిఁ జిక్కి
వడి లేచివచ్చి యువ్వటువు డెందమునఁ
గడువేడ్కఁ జేర్చి యక్కజమందికొనుచు
నీ వెవ్వ రోతండ్రి! నీవు నాపాలి
దైవంబ వగు రంగధారుణీపతివో
కాకున్న నోరుల కీకరుణ నామీఁదఁ
జేకూరు టెట్లు చర్చించిచూచినను
అని సంతసించిన నతని వారింటి
కనిచియంతటిమీఁద నారంగవిభుఁడు
సరగున నిజనివాసమున కేతెంచి
యురగేంద్రశాయి యై యుండె సంతటను
అలతల్లితోఁగూడ నాదేవదేవి
యెలమిసేయుచు మాని కెను రేగుదెంచి
పసనిగద్దియపీఁటపై నుంచి మంచి
పసిడితంబుగ నీటఁ బాదము ల్గడిగి
నిడిసోగచంద్రికనిగ్గు లల్లార్చు
దడిపంబుపావడఁ దడివాయ నొత్తి
మేలిమిపన్నీట మెదిచి కస్తూరి
డాలుగా మైని వాటంబుగా సలఁది

జవ్వాదిపసచేసి సంపంగివిరులఁ
గ్రొవ్వాడిమొగలిరేకులఁ జాలఁ దురిమి
పలుచనిపన్నీటిపదనిక్రమునఁ
గులికినబాగాలు కొమరుగా నొసఁగి
వెలఁది వెన్నెలసోఁగవేఁగంబు లాడ
ధుళగించు బొమ్మంచుదుప్పటిఁ గప్పి
యొనసినప్రేమమై నెప్పటికంటె
నినుమడించినభక్తి నిరువురుం గూడి
సరసకళావిలాసములచేఁ జొక్కి
మరుకేళిఁ దేలి నెమ్మది నుండి రంత
గగనాంబురాశి బుగ్గలు పుట్టి యడఁగు
పగిది తారలు పలపలఁ గ్రుంకఁదొడఁగ
సహజాంధకారకాష్టంబుల నేర్చు
మిహిరాగ్నిఁ బొడమినమిణుఁగురో యనఁగఁ
జొక్కమై వేగురుచుక్క చూపట్టెఁ
గుక్కుటకూటంబు కోవన నార్చె
లలిమీఱి విరహిజాలము నెలయించు
*నిల యించువిలుకాఁడు నేటు చాలించెఁ
బ్రియమార మరుకేళి బిగిసినప్రియుల
ప్రియురాండ్ర కౌగిళ్లబిగువులు సడలె

* నెలయుంచువిలుకాఁడు నెట్టనఁ జనియెఁ

వలపలిమెడదండ వలపులకొండ
సలల గేడించి గొజ్జఁగుల వేడించి
పొలయుతుమ్మెదలపుప్పొడిజాడ† రాడి
చలువపూనీట వసంతంబు చల్లి
కెలనఁ దామరలఁ జక్కిలిగింతఁ బెట్టి
కలువలనోళ్ల నొక్కట ముద్రవెట్టి
జక్కవకవల రేజగడంబుఁ దీర్చి
మక్కువ నంచకొమ్మల మేలుకొల్పి
యలరువిల్కానియాహావకేళి నలయు
కలికిపూఁబోణులగబ్బినిబ్బరపు
సిబ్బెంపుఁబొడలరఁజిలి పసనైన
గుబ్బగుబ్బలుల మైఁ గుప్పించుకొనుచు
రసికులయెదలను రాగంబుఁ జెంద
విసరె నొయ్యన నరవిరినాలిగాలి
యలఘు ప్రభాతచైత్రాగమవేళఁ
దొలుత నాకసపుమోదుగ పూఁచె ననఁగ
విమలనభోద్యానవీథి చిగిర్చె
రమణీయసాంధ్యానురాగంబు లెసఁగె
శ్రుతిలతాంతంబునఁ జూపట్టుఫలము
గతి నంధకారతస్కరుఁడు భాస్కరుఁడు

† రాళి

నెనయుకెంజాయల నెలమించు లోదవఁ
గనుపట్టెఁ దొలుచాయఁ గడు సొంపుమీఱి
కాలమృగేంద్రంబు గనలి యాపూర్వ
శైలేభకుంభముల్ జదియఁగొట్టుటయు
నెనయురక్తమున బిట్టెగయుమౌక్తికము
ననువున నుదయించె నంబుజాప్తుండు
కైరవంబులదాయఁ గని తమరతుల
కైరవంబులు డాయ నరిగెఁ జక్రములు
అపుడు శ్రీపాంచరాత్రాగమశాస్త్ర
నిపుణుండు శ్రీరంగనిలయార్చకుండు
మిడుగుల నొఱయుచు మించుబింజియల
బెడఁగుల నెరులు గాన్పించుదోవతియు
నుత్తరీయంబుగా నొకకొంత వైచి
గుత్తంబునడుమ చుంగులువార బిగిసి
పొసఁగఁజుట్టినయట్టిపొత్తిచీరయును
బసమించు సన్నపుఁబట్టెనామములు
మలయునూరుపులకు మాటుగాననుల
జెలువారఁ జుట్టినజిలుఁగుబాగయును
వ్రేలువీనులు దర్భవ్రేలియుంగరము
నీలాహిపిల్లవన్నియ*పిల్లసికయు

*బిళ్ల

వెలఁదిజన్నిదములు వేదమంత్రములు
నలవడఁ బ్రొద్దుదిక్కఱసి కన్గొనుచుఁ
దాఁంబు చేతితోఁ దగిలినకుంచ
కోలయుంగరము చేకొనఁ గీలుకొలిపి
చనుదెంచి గారుడస్తంభంబుచక్కి
ఘనభక్తిమై నమస్కారంబు చేసి
రంగమంటపముచేరంగ నేతెంచి
రంగేశునిలయాంతరద్వారసీమ
నిలిచియుండెడువేళ నీలంపుమణులఁ
బొలుచుతామరపెద్దపూసలపేర్లు
వలనొప్పుతిరుమణివడములు వైచి
బలువుగాఁ దిరుమణు ల్పదిరెండు దీర్చి
గట్టిగా శంఖచక్రములు నామమును
బెట్టినపరుఁజుముప్పిడిఁ గేలఁ బూని
యనులు వోఁ జుట్టిన యరవడుపాగ
గనుపట్ట నొకకొండికాఁడు ముందరను
గొంటరిపాషండకులముపైఁ గనలి
గంటవైచినరీతి గంట నాదింప
రుచిరకళాశుంభచ్ఛిరోవేష్టనంబు
బ్రచురంపువెన్నెలపట్టుపచ్చడము

మనతరం బైనట్టికపిరాజముద్ర
మొనసిచూపట్టెడుముద్దుటుంగరము
కావిశాటులు గల్గి కాలదండంబు
చేవ యడంచి మించినత్రిదండంబు
విదళితాసురమతవిజయధ్వజంబు
చదురున శిష్యహస్తమునఁ జెన్నొంద
నిఖిలేశుఁ డగురంగనిలయుకోవెలకు
నఖిలంబునకుఁ గర్త యగు పెద్దజియ్య
చనుదెంచి లచ్చనల్ సరవిమైఁ జూడ
మునినాథుననుమతంబున నంబి యపుడు
బీగంబుచేయుచే బీగముల్ దెఱచి
లాగుగాఁ గుంచెకోలను లోన నిడిన
బలువైనగడియలు వాపి భేళాన
తలుపులు దెఱచి యత్తఱి లోని కరిగి
పంచబేరములకుఁ బ్రణుతిఁ గావించి
పంచపాత్రములఁ దప్పక విలోకించి
యందులో నడుమ గొప్పగుగిన్నెఁ గాన
కందంద వణఁకుచు నాత్మఁ గుందుచును
బరిచారజనము లోపలను వెల్పలను
జరియించువారి నిష్టుబైనవారి

నడిగి కానక నంబు లరు దాదికొనుచు
వడఁకుచు నయ్యతీశ్వరునిసన్నిధికి
నేతెంచి పదముల కెరఁగి యాకార్య
మాతని కెఱిఁగింప నక్కజం బంది
సభయుఁ డై వేగ మచ్చటియధికారి
సభికులం దక్కినస్థానంబువారి
రావించి శ్రీరంగరమణునిసొమ్ము
పోవు టెట్లని మనంబునఁ గోప మెసఁగ
బహుపురాణములఁ జొప్పడుదేవదేవు
మహిమ లెఱింగిన మతిమంతులార!
విహితమే యీమాట విన మీకు గర్భ
గృహములోఁ బెట్టినగిన్నె లే దనుచుఁ
బోయెఁ బొ మ్మనుచు నంబులు తారు గొన్ని
మాయల మముఁ గనుమాటి యీరీతిఁ
గల్లలు పచరించి కడపట మనల
బెల్లించి యిదిదక్కఁ బెనఁగఁజూచెదరు
ఎందుఁ బోవచ్చుఁ దా మెఱుఁగ కీసొమ్ము
నందువారలు దాఁచుసట్టివారలును
దాము గా కిబ్భంగిఁ దమకన్నుఁ బ్రామి
హేమపాత్రము గొన నెవ్వ రోపుదురు

మున్ను నీకరణి సొమ్ములును వస్తువులు
నెన్ని గైకొనినారొ యీనంబు లనుచు
గసిమస హరిసొమ్ము గలకాలమెల్ల
మెసఁగి లేదనిన స్వామిద్రోహులార!
యెత్తినసొమ్మెల్ల నొడచూఱఁ గాఁగఁ
బట్టి లేదను సర్వభక్షకులార!
యనుచు నంబులదిక్కు నందఱదిక్కుఁ
గనుఁగొని యొక్కటఁ గలయంగనాడి
యిమ్మెయి నను నేలు నిందిరావిభుని
సొమ్ము వోవంగ నేఁ జూడలేఁ ననుచు
గన్నీరు గాఱ గద్గదకంఠుఁ డగుచుఁ
బన్నిన దైన్య మేర్పడఁగఁ బల్కుచును
మున్నుగా మొలనున్న ముమ్మాలకావి
పిన్నలి వడి మెడం బెనచితగిల్చి
కడువాడి యేకాంగి కత్తిఁ దెమల్చి
యొడలుచు మెడఁ బూనునంతలోపలనె
నంబులు నచటిస్థానంబులవారుఁ
బంబినభీతిఁ జేపట్టి గొబ్బునను
బిన్నలిఁ దప్పించి పెనఁకువఁ గేల
నున్నట్టికైదువు నొడిసి కైకొనుచు

నేవెరవులకుఁ దా మింద ఱుండంగ
దేవర యిటు సేయఁ దివుర నేమిటికి
నని యధికారి యయ్యతిని లాలించి
కనలుచుఁ దనదుచెంగటిభృత్యసమితిఁ
బిలిచి, నంబుల నడ్డపెట్టి యాసామ్ము
నిలిచిననిలువున నేఁడు గైకొనుఁడు
అన విని యర్చకు లాముద్రకర్త
కనిరి యేలయ్య యన్యాయంబు నీకు
దుష్టుల మైన యందులకు నీయెదుట
దృష్టిశోధన మమ్ముఁ దెలిసికొమ్మయ్య
యూయెడ మేము చీమంత యోడినను
సేయింపు శూద్రులఁ జేయించు నాజ్ఞ
యనవుఁ డయ్యధికారి యాత్మఁ జింతించి
యనియె వారికి నిశ్చయంబుగా మీర
లచ్చు లైనది మచ్చు లైనది దెలిసి
చెచ్చెఱ నన్నియుఁ జెప్పెదఁ గాని
యటనుండుఁ డని వారి నాఁకఁ బెట్టించె
నిట విటకంటకియింటిలో మెలఁగు
మటమాయలాడి ద్రిమ్మరిగబ్బితొత్తు
వటరమై చంచలవాణినాఁ బరఁగు

నావేళ నదియొక్క టక్కఱి గలిగి
దైవవశంబునం దడనుజ్ఞ వడసి
నల్లపూసలపేరు నలఁగినకోక
వెల్లనై గడిగొన్నవిచ్చుటాకులును
గొప్పున కందని కుఱుచవెంట్రుకలు
కప్పురరావాడికప్పుబల్వరుస
కొమరుమించిన బండిగురిగింజతావ
డములు నిట్టుకపవడంపుఁజేకట్లు
పిత్తడికడియముల్ పికిలిపూదండ
మొత్తంబు లగు నల్లముదుకగాజులను
లక్కతాయెతులు తెల్లనితగరంపు
ముక్కర సీసపుముద్దుటుంగరము
కాకిబేగడబొట్టు కంచుమట్టియలు
కైకడసంకుటుంగరమునుం గలిగి
జగటాఁగ యై కూడ సందిట నిటికి
మొగము జొత్తిల బొమముడివెట్టుకొనుచు
నణగుల సెలికెసాని లోలోనె
గొణిగి తిట్టుచుఁ బలుగొఱికి వేసరుచు
శ్రీరంగనగరంబుచేర నేతెంచి
యారంగవిభునగరాంతంబుఁ జొచ్చి

యెదురుగా నల్లంత నెవ్వాఁ గన్నఁ
బదపడిపాడుచు బయల నవ్వుచును
బలుదార లెదురుగాఁ బరతేరఁ దెరువు
దొలఁగక గొందులు తొంగిచూచుచును
నరమురి సన్యాసి నైన లెక్కిడక
నొరయుచుఁ బొమ్మన్న నుడిరిపల్కుచును
మఱిసహస్రస్తంభమంటపంబునకు
నఱిముఱి నేతెంచి యచ్చోట నిలిచి
యిఱుమకట్టున వేఁడియొడలో మిగుల
జడియ వీఁపులమీఁదఁ జాపరా లెత్తి
పొగడదండలు వైచి పోనీక యెదుట
బెగడఁ దిట్టుచు నడ్డపెట్టినవారి
నరసి యిదేమొకో యని యధికారి
పరిచారజనులఁ దప్పక విలోకించి
పనివడి వీరి కీపా టేల వచ్చె
నని వారు సేయు నయ్యపరాధ మెఱిఁగి
యందులో మొగ మెఱుకైయున్నవాని
ముందర నిలిచి నెమ్మోము వీక్షించి
కిలకిల నగి కేలు కేలునం బట్టి
లలిమీఱి పలికె నుల్లాసంబుతోడ

నీగిన్నెకై వీరి నీపాటువఱప
నాగిన్నె తెలియంగ నది యెంతకలదొ ?
యనవుఁడు బంటువాఁ డది దొడ్డసొమ్ము
చనుము నీ కిట్టిప్రసంగ మేమిటికి
నిప్పు డాగిన్నెయ యీపాటి యనుచుఁ
జెప్పి ననేమి యార్చెదవొ తీర్చెదవొ
చాలుఁ బొమ్మనినఁ జంచలవాణి పలికె
నేలరా మీగిన్నె లిటువంటి విపుడు
వేయైనఁ ద్రాసున వేసి తూఁచినను
మాయక్కగిన్నెకు మఱి సరియగునె
యడిగినంతటిలోన నది గొండసేసి
నిడుసాగిలం బెట్టి నీల్గ నేమిటికి
ననవుఁడు చెంతవారపు డాలకించి
విని దానిమాటలు వెలుచుకో ననిరి
యోగుఁదాసి నీయొడలిసొమ్మెల్లఁ
బ్రోగుగా రూకెత్తుపుత్తడి లేదు
నీవున్నసారెకా నీయక్కసారు ?
పోవె యీపోలనిబొంకు లేమిటికి
నివ్వసుంధరలోన నిటువంటి గిన్నె
యెవ్వరు మీకిచ్చి రెందుండి వచ్చె

నన విని కోపించి యాబేలవరవుఁ
డనియెను మాయక్క యలఁతియే తలఁప
నిచ్చవచ్చినవార లింటికి వచ్చి
యిచ్చిరి వారు మీ కెవ్వరై రేమి
యుదిరి మాయక్కఁ జూపోపక మీరు
పదివేలు న ననేలఁ బాదలా రనుచుఁ
జనుదానిమాటలచందంబు చూచి
యనుమానపడి వేగ నద రంటఁబట్టి
కట్టి త్రోకొని యధికారిముందరను
బెట్టి యవ్విధముఁ జెప్పిన సంతసించి
యప్పు డాయధికారి యాదాసి డాసి
చెప్పవే వెఱవక చెప్పవే యనుచుఁ
దలఁ జెయవెట్టి శోదము భీతిఁ దెలిపి
చలపట్టి యడుగఁ జంచలవాణి యపుడు
వడవడ వడఁకుచు వాతెఱ మిగులఁ
దడుపుచు మాటలు దడఁబాటు గొనఁగ
నీరీతి నేమియు నెఱుఁగ నీరేయి
నేరేడుబండువన్నియమేనితోడఁ
బలుచని యొకచిన్నబాపనివడుగు
బలిమిమై నింటిలోపలి కేగుదెంచి

యుదిరి బంగరుగిన్నె యొక్కటి దెచ్చి
యది వల దనఁగ మాయక్కచేతికిని
యిచ్చి తాఁ గ్రమ్మర నేగెను డాఁప
నిచ్చెనో తుదిఁ దక్క నిచ్చెనో యెఱుఁగ
నని మ్రొక్కి బాష్పంబు లడరించుదాని
గనుఁగొని యయ్యధికారి లాలించి
కట్టల్క నెండలోఁ గములంగ నడ్డ
పెట్టిన నయ్యెడ్డపెట్టు చాలించి
రావించి సంబుల రాగిల్లఁ బలికి
కావికట్టణములు గరిమమై నొసఁగి
తాలిమి నిరుమేలఁ దనుఁ గొల్చియున్న
కాలకింకరభయంకరులఁ గింకరుల
దెసఁ గనుఁగొని దేవదేవిచేనున్న
యసరుసాయకుతండ్రిహైమపాత్రంబు
చేకొని దాని కిచ్చినవాని దాని
వేకట్టికొనిరండు వెఱ పింత లేక
యని నియోగించిన యాభృత్యసమితి
యనిలవేగంబున నలపురంబునకుఁ
బఱతెంచి యొక్కనిఁ బట్టంగఁ బదువు
రఱముటి దానియిల్లటు చుట్టుముట్టి

ఘల్లుఘల్లన గిలుకలతోడి గుదియ
ల్లనల్లన భూమి యదర నూఁదుచును
లోఁగక కొంద ఱాలోనికిం జొచ్చి
తూఁగుటుయ్యాలహంసతూలికమీఁదఁ
బవళించియున్న శ్రీపతికుమారకుని
నవరనిచరణాంబుజము లొత్తుచున్న
చకితకురంగాక్షిఁ జంద్రబింబాస్యఁ
బికవాణి మదనునిబిరుదువారువము
నడయాడుక్రొమ్మించునన దేవదేవి
జడవట్టి కుదిచి భూస్థలి వ్రాల నీడ్చి
తలగడనున్న నిద్దపుఁబైడిగిన్నెఁ
గలయంగ వీక్షించి కైకొని పిదప
నుయ్యాలపైనున్న యోగీంద్రు మున్ను
*పయ్యాడి కరువలిపట్టి దానవులు
పట్టిబంధించినపగిది బాహువులు
పట్టి యాతఁడు గట్టుపంచెచేఁ గట్టి
పురిలోన నీసరిపూఁబోఁడు లెల్ల
దొర వని నినుఁ జెప్పుదురుగదె యెపుడు
నట్టి నీవేల రంగప్పనిగిన్నె
యెట్టు గైకొంటివే యీదొంగచేతఁ

*పయ్యాట

గొల్లఁగా భువి రాచకొడుకులసొమ్ము
లెల్లను గైకొంటి విలుచూఱఁగాఁగ
నందునం దనివోక యాస పెద్దగుచు
నిందున కొడిఁగట్టితే యంచుఁ బలికి
గందంపుగొమ్మలఁ గాలాహి చుట్టు
చందంబునను గరజలజాతయుగళిఁ
బెడమరలఁగఁ బట్టి బిగియించి కుదిచి
నిడుదతుమ్మెదకప్పునెఱివేణిఁ గట్టి
మిగిలినజడ కేలి మెయి*నిండనూలు
సొగపువ నిరుమూడుచుట్లులుసుట్టి
యోరి ! సజ్జనుమాడ్కి నున్నాఁడ విప్ర
జేరీతి లాగించి తీపైఁడిగిన్నె
గడుస ! నీకెటువంటి కనుమాయ గలదొ
జడియక పద్మజశంకరాదులకుఁ
దలచూపరాని శ్రీధరునగరంబు
నలవోకఁ జొచ్చితి వోరోర దొంగ
నీమేన నిండార నెనయునామములు
నామము ల్గాంచు కన్నపుఁగత్తు లరయ
నన విని "నీలీలలా ? రంగ ! యనుచు
ననియె వారలతోడ నానావిభుఁడు

*దండ

వినరయ్య నీతికోవిదులార రంగ
జననాథుసొమ్ము వంచనచేసి యేను
దెచ్చినవాఁడనో దేవదేవికిని
ఇచ్చినవాఁడనో యేలయ్య నన్ను
విడువుండ యనుమాట వినునంతలోనె
కడుఁగోపమున విటకంటకి వచ్చి
యెట్టెట్టురా యోరి యీనడురేయి
నెట్టన శిష్యుచే నీ వంపలేదె ?
యంపలే దని కల్లలాడెదు ప్రాణ
మింపని బొంకె దిక్లేలరా యనుచుఁ
గెరలి వెన్నెలలు గ్రక్కెడుచకోరముల
కరణి లోచనములఁ గ్రమ్మునశ్రువులు
చెక్కుటద్దములపైఁ జింది క్రిక్కిఱిసి
కక్కసం బగుచనుగవమీఁద నురలఁ
దల వంచి సిగ్గునం దనలోఁడ మగుడఁ
బలుకనేరక దుఃఖపడుచున్నకూఁతుఁ
గనుఁగొని వరదలై కన్నీరు జాఱ
నెనయఁ గౌఁగిటఁ జేర్చి యిట్లని పలికె
అప్పుడే వీఁడు దొంగని యేను జాటి
చెప్పిన నామాటఁ జెవిఁ బెట్టవైతి

పనిఁబూని తాము చంపము తాడు చంపె
నని యెదు పీఁడ్రి నోయమ్మ నమ్ముదురె
ముందర నీరీతి ముదిమాట లాడి
యెందఱఁ జెఱిపెనో యీకొంపచెఱుపు
గౌళ నేపాళ బంగాళ పాంచాళ
చోళాదిరాజన్యసుతులు నిచ్చలును
గైలాగు సవరింపఁ గైకొనుచేతు
లీలాగు కట్లకు నెట్లోర్చునమ్మ
చెలువలు నేర్పుమైఁ జిక్కడలింప
బలిమిఁ బట్టకుమని పాటించి వేణి
నదయులై తలవరు లదరంటఁ బట్టి
కుదియింప నెట్లోర్చుకొంటివే కూన!
కెందలిరాకుసోఁకినయంతలోనె
కందెడుమేను కర్కశపాణు లిపుడు
తొడిబడ మెడవట్టి ద్రొబ్బంగ నెంత
యడలుచు *నేగెదో యమ్మ! నాగుమ్మ!
యందఱు నిటకు రమ్మని గారవింపఁ
జెందనిసభలకుఁ జెల్లఁ బో నేఁడు
కట్టిడిదొంగని గాసించి విఱిచి
కట్టికొంపోవ నేగతి వేగె దమ్మ!

---

*నోగదె

యని బిడ్డఁ గౌఁగిట నలమి పోనీక
మునుకొనిదుఃఖించు *ముఁదియ నీక్షించి
రావె దొంగలనంపి రాత్రి వేవేగ
దేవదేవునిసొమ్ము దెప్పించునపుడు
నవ్వను బిమ్మట నగరివా రెఱిఁగి
యివ్విధిం బట్టిన నేడ్వవా? ఊఁగ!
కృపవుట్ట బిడ్డఁ గౌఁగిటఁ జేర్చి చేర్చి
యిపుడుసెప్పెడుబుద్ధు లెటఁబోయె నప్పు
డని తిట్టి పొమ్మన్న నంతటఁ బోక
తనకూఁతువెనువెంటఁ దగిలి నాఁపోవ
నొక్కట వడిఁ †దలాయొకపెట్టుపెట్టి
కుక్కఁగొట్టినయట్లు కొట్టి చీకొట్టి
తలవరు లప్పు డంతటఁ బోకయున్న
దొలఁగంగ నిల వ్రాల ద్రొబ్బి నవ్వుచును
ఆకోమలాంగితో నామునివరుని
దోకొనిపోవుచోఁ ద్రోవ నున్నట్టి
చెలువలు మగలుఁ జర్చించి లోలోనె
తలపోసి పలికి రాదట వారిఁ జూచి
తనవేఁడితేజ మంతయు డాఁచి పుడమిఁ
జనుదెంచుసూర్యునిసరణి నున్నాఁడు

*ముద్ది †దలనొక

తలకొని నడికంపుఁ దరలించి డిగని
కళలతోఁ జంద్రునికరణి నున్నాఁడు
ఇతఁడు దొంగిలునటే యితఁడు యోగీంద్రు
గతి నున్నవాఁ డేమికర్మమో కాని
దీనిఁ జూచిన సానఁదీసినమరుని
చేనున్ననారంజిచెలువుఁ జూపెడిని
కన్నియ తుది నెండకన్నను నీడ
కన్న నెఱుంగనికమ్మపూఁబోఁడి
గోలచూచినరాచకూఁతురువంటి
దీలాగు కట్లకు నెట్లోర్చె నమ్మ
కష్టపువిధి గాక కడపట దీని
దృష్టించి చూచిన దృష్టిదాఁకెడిని
గడపటఁ దమసేయుకష్టవర్తనకు
నోడఁబడకున్న నీయురుపుణ్యాబ్ధుల
కోవఁజాలనివార లొక్కొక్కనింద
పైపైవ నీదెస పాటిల్లెఁ గాని
వీరు దొంగలు కారు వివరింప ననుచుఁ
జేరి యెబాసైన సేయంగవచ్చుఁ
గంపు తెల్లంబుగాఁ గానక యొరుల
నిందింపవచ్చునే నిర్నిమిత్తంబ

యనువారు కొందఱు నటఁ దోఁచినట్ల
యనువారునై యుండి రప్పుడు భటులు
వారిఁ దోకొనిపోయి వనజాక్షుగిన్న
యారయరాదాయె నని *యాత్మలోన
నందంద చింతించు నయ్యధికారి
ముందర నిడి కేలు మొగిచిన నతఁడు
గాసించి వీరి నిక్కడ నాకు నేన
చేసేతఁ బట్టి శిక్షించితి నేని
ఈజాడ తన కేల యెఱిఁగింప ననుచు
రాజు విన్నను నపరాధంబు వచ్చు
నని వారివారిచే నగపడినట్టి
కనకపాత్రంబు దిగ్గనఁ గొనిపోయి
రుచిరసింహాసనారూఢుఁడై యున్న
నిచుళేంద్రుఁ డగుచోళనృపతిముందరను
ఇరువుర నిడి మ్రొక్కి యాకార్య మెల్ల
నిరవొంద నెఱిఁగించె నెఱిఁగించుటయును
విని భూవరుండు సవిస్మయుం డగుచుఁ
గనలి వారలదెసఁ గాంచి యిట్లనియె
నారంగపతికి ద్రోహము సేసినపుడు
చేరి వీరల నాజ్ఞ సేయుటే తగవ

* యాత్రిపకుచు

యైన న్యాయంబున న్యాయంబుఁ దెలిసి
కాని మిమ్మిట నాజ్ఞఁ గావింపఁ దగదు
హెచ్చినకడఁక రంగేశ్వరునగరు
సొచ్చినచందంబు చొచ్చి యాగిన్నె
తెచ్చినబాగును దెగువమై మీకు
వచ్చినలాగును వలవదున్నట్టి
రవళిసేయక, పదరక, యొక్కరొకరె
వివరంబుగా మాకు వివరింపుఁ డనిన
దిట్టయై యాదేవదేవి దా వీణె
ముట్టి నాదించినమురువు దీపింపఁ
జుక్కలతో నొప్పుసోముచందమునఁ
జిక్కటిల్లెడుబాష్పబిందుపూరముల
నొప్పెడియాననం బొకయింత యెత్తి
యప్పు డిట్లనియె దైన్యము పాదుకొనఁగ
ఓసార్వభౌమ! లోకోన్నతచరిత!
నాసేయునేర మంతయు విన్నవింతు
నవధరింపుము పరాకది చిత్తగించి
వివరంబుగా నాదువిన్నపం బిపుడు
మునుపు *దేవరపాదములు గాంచి మగుడ
ననిపించుకొని పోవునపుడు మార్గమున

* మీమన్ననములు

నొకతోఁటలో నితఁ డున్న మాయక్క
వెకలియై తనుఁ జూచి వెగ్గంబు లాడి
లలితంబు లైనవిలాసముల్ చూపి
వలపింపఁ గలవె యీవటువేషధారి
నని యని పంతంబు లాడునాయక్కఁ
గనుఁగొని యేనును గండగర్వమునఁ
గడనున్నగొడ్డలిఁ గాలిమీఁదటికిఁ
దొడిఁబడవైచుకోఁ దొడరినయట్టు
లారీతిఁ జేసెద నని చలపట్టి
మారీచువంటియీమాయావిఁ దగిలి
పిలిచి తోకొనిపోయి పెరిమె మాయింట
నెలమిమై నుంటి మనేక కాలంబు
కనలి మాయమ్మ యొకానొకనాఁడు
తనమీఁద వేసరి తనుదిట్టుకొనిన
న్నది తన్నుఁ దిట్టెఁ బొమ్మని యెగ్గు గాఁగ
మదిఁబెట్టుకొని తమమై మచ్చరమున
నేచందమున నెటకేగెనో యేగి
తెచ్చి యీగిన్నెయుఁదిచ్చి వెండియును
దారాకశిష్యుచేఁ దనయింటికనుప
నారయ బంగారమని యడియాస

నూని నే మందిన యొక్కదోషంబె
కాని యొండెఱుఁగము కడపట నొకటి
మును* పారఁ డీగిన్నె ప్రముచ్చిలి తెచ్చె
నని యేనెఱుంగ రంగప్పయే యెఱుఁగుఁ
గడముట్ట నిది తెన్నగా విచారించి
చెడుగునైనను నాజ్ఞ సేయుంపు మనుచు
నాదట నాదిమధ్యావసానములు
మేదినీశ్వరుని కిమ్మెయి నెఱింగింప
వసుమతీశ్వరుఁడు క్రేవల నున్నగిన్నె
దెసఁజూచి యాయింతిదెసఁ జూచి వగచి
మానీంద్రుకడఁ జూచి మాకుఁ దెల్లముగ
దీనిమాటలలోని తెఱఁగెల్లఁ దెలిసె
నీవుచెప్పెడిమాట నిక్కంబు చెప్పు
మావిప్ర! యనుఁడు సమ్మానివల్లభుఁడు
దిచ్చరియగునట్టి దీనిమాటలకు
వచ్చె నానిలువెల్ల వఖుకులపుట్ట
తానాడినటుఁవలె తనుయింటికడకు
నేను వచ్చుటయును నెనసియుండుటయుఁ
గలదు తానును దనుఁగన్నతల్లియును
వెలిమీఱఁ దమయిల్లు వెడలఁగొట్టుటయు

*చోర

నకటకటా! యంచు నడలుచు నరిగి
యొకపంచ తిన్నెపై నొదిగియున్నంత
నారాత్రిఁ దముదామెయనురక్తి గలుగు
వారికైవడిఁ గైతవబ్రహ్మచారిఁ
బనిచి రమ్మని పిల్వఁబంచిన మగుడి
చనుటయె కాని యాజలజాక్షుసొమ్ము
దెచ్చుట లేదు నేఁ దెచ్చి వీరలకు
నిచ్చుట లేదు రంగేశుఁడే యెఱుఁగు
ననవిని యాబోటి యద్దిరా! కేయిఁ
బనివడి నీవనుపవె శిష్యుచేతఁ
బూని యీసభలోన బొంకుటకాక
యానలు గొన్నియే యనిన నాతపసి
చెనఁటిరో! యొక్కఁడిశిష్యుండు లేని
యనుచరుం గల్పించి యాడ నేమిటికి
నని వితర్కింపంగ నవనీశ్వరుండు
గని వారికలహంబు కలయవారించి
మత్తుండు కామినీమదదృష్టిచలిత
చిత్తుండుఁ గాన నాక్షితిపుఁ డజ్ఞతను
దనకొల్వులోనివిద్వాంసులు నృపులు
వినుచు నచ్చెరువంద వివరించిపలికె

నెంతైన నితఁ డింక నిదిదొంగిలింప
నెంతటియది చూడ నితఁ డెంతవాఁడొ
వచ్చిపోయెడువారు వలయునర్థములు
తెచ్చి యేమిచ్చినఁ దేతెమ్మటంచుఁ
గోరి వేవేగఁ గైకొనుటెల్ల లంజ
వారికిఁ దగవె యేవలనఁ జూచినను
వీరిమాటలబాగు వింటిరే మీర
లేరివంకది నేర మెన్నిచూచినను
బూఁచి యీమాటలఁ బోలింపఁ దనకుఁ
దోఁచినగతిఁ జెప్పునను వినుఁ డనుచు
నీతలోదరి వధు విచ్చినాఁ డనియె
నీతఁడు తను వధువే పిల్చె ననియెఁ
దలపోయ వధువుచందం బిరువురును
గలుగంగఁ జెప్పిరి గతి విచారింప
రీతిగా బ్రహ్మచారియో యేల యితనిఁ
దోతేర వీరింటితొత్తులు లేరె?
యొంటిమై సవరేయి నోడక వీరి
యింటికి వధువు రా నేమికారణము
అన్నతాదొంగిలి యది పోలబొంక
కున్నమై నపరాధ మొదవెను ననుచుఁ

బులిమినం దెలియదే భూసురుమాట
*పొలుపుబొంకుగఁ దలంపున మీకు లేదె?
యని విప్రవరుని దొంగగనిశ్చయించి
వనజాక్షుమైఁ దప్పు వారించి కరుణ
విడువుఁడ యని కట్లు విడిపించి దాని
కుడుగర లొసఁగ నయ్యుడురాజవదన
బళిర! నాయేలిక! బాపురే! భూధ
వులశిరోమణి! తగవులచక్రవర్తి!
దొంగనినంత కట్టుఁడు కొట్టుఁ డనక
సంగతి కల్ల నిజంబు లేర్పఱచి
యీరీతి మన్నింప నిది నీకె చెల్లు
నో రాజదేవేంద్ర! యుర్వీశచంద్ర!
యనవిని భూపాలుఁ డాపైఁడిగిన్నెఁ
గొనిపోయి శ్రీరంగకువలయేశునకు
నర్పింపు మని యప్పు డారంగవిభుని
తీర్పరిం బిలిచి చేతికి నిచ్చి కనలి
యీచోరునకు నాజ్ఞ యేది శాస్త్రంబు
చూచి సేయింపుఁ డచ్చుగ మీ రటంచుఁ
దెలియ విద్వాంసులదిక్కు వీక్షించి
పలికిన పలుకులోపలనె యభ్రమునఁ

*పొలుపువైదగ తలంపున మీకు లేదె!

దమ్మికెంగేలు గదాపాణితలము
గ్రొమ్మించుకెందమ్మి గుంపులనీన
వలనొప్పు పదియాఱువన్నెలదట్టి
ధళధళల్ దశదిగంతంబులం బొదువ
డాలైన మకరకుఁడల చకచకలు
*వాలుఁజెక్కులను దువాళముల్సేయఁ
బూసిన సిరిగందవొడిబుగబుగలు
డాసి పంకజభవాండము చోడుముట్ట
మిండతుమ్మెదలకామెతలుగావించు
దండినెమ్మేనిచెంతల గొండ్లిచూప
నెలమించుదీవల నెలయించుమేని
చెలువ యురోవీథిఁ జెన్నగ్గలింప
నురుతరకౌస్తుభద్యుతిపల్లవములు
దొరసి వక్షోవీథిఁ దుళగింపుచుండ
నెమ్మోముదామర నెరయునెత్తావి
కమ్మకస్తూరితిలకపుఁదేఁటి గ్రోల
రంగనాథుఁడు తనరంగ విహంగ
†పుంగవు నెక్కి వేల్పులుఁగొల్వ వచ్చి

*పాలుచెక్కుల మరువాళముల్ సేయ
†పుంగవవాయుకాద్భుతవాహుఁ దగుచు

యతులితగతి జను లరుదంది చూడ
నతనికిం బ్రత్యక్ష మయ్యె నవ్వేళ
మును వైనతేయుసమ్ముఖమునం జెగడి
యనిరుద్ధబంధంబు లరిగినపగిది
ననవిల్తుతండ్రిముందర నిల్చినంతఁ
దనుదానె యూడె నత్తపసిబంధములు
జనులెల్లఁ జూచి యాశ్చర్యంబు నంద
వనజాక్షుఁ డాయోగివరుఁ జేరఁ బిలిచి
భక్తిమోక్షంబున భవరోగపాశ
ముక్తుని లాలించుమురువున నతని
గారవింపుచుఁ జోళకాంతునిఁ జేరి
యోరి! నీ కిటుసేయ నుచితమే తలఁప
నీగతి నిల నటియించినవాఁడ
నీగిన్నె వీరల కిచ్చినవాఁడ
నేను నీవెవ్వండ వితఁడు నాబిడ్డఁ
డేను గూర్చినధనం బితనిది గాదె?
చేకొని లంజ కిచ్చినయట్టిసొమ్ము
కైకొందునే యేను గడు నీతిదక్క
వారి కిచ్చినసొమ్ము వారికే యొసఁగి
నారీతి నయ్యోగినాథు నాతనయుఁ

దలపోయు మనుచు నాతాపసోత్తముని
తలఁపునెత్తమ్మి నత్తఱిఁ బ్రవేశించి
తలయూఁచు నమ్మహీధవుఁడు డెందమునఁ
దలఁకొని భీతితోఁ దనవారుఁ దాను
నడిముడి సాష్టాంగ మతనికి నెరఁగి
యెఱుఁగక సేసితి నీతప్పిదంబు
కావవే శ్రీరంగకాంతుండ వీవ
కావవే నను నేలు కరుణాంబురాశి
నీవ శ్రీరంగేశునిజకుమారుఁడవు
దేవర సుతుఁడ నైతిని యే నటంచు
నావేళ నతని సింహాసనారూఢుఁ
గావించి తత్పాదకమలము లడిగి
తనపట్టమహిషులుఁ దాను నందంద
ఘనభక్తిమై నూడిగంబులు సేసి
యోజపెంపున వివిధోపచారములఁ
బూజించి యాయోగిపుంగవుం గొలిచి
యాసక్తిఁ జతరంతయానావరోహుఁ
జేసి కైసేసి విచిత్రవైఖరులఁ
బటహభేరీతూర్యపణవాదివాద్య
చటులఘోషంబులు జగమెల్ల నిండ

భజనఁ జూపట్టు నాపల్లకిఁగొమ్మ
భుజమున నిడుకొని పురవీథులందు
మెరయింప నప్పారమీనలోచనలు
పరమైన యపరంజిపళ్ళెరంబులను
ఘనసార దీపముల్ కడువింత తెసఁగ
నొనరించి యారతు లొసఁగ నచ్చరలు
దేవకామినులు భూదేవకామినులు
సేవించి దీవించి సేసప్రా లిడఁగ
నీరీతి పురమెల్ల నేగింప మగుడి
ధారుణీవిభుఁడు సద్మమున కేతెంచె
నారాజుమై నప్పు డామౌనిరాజు
చారుకృపామృతాసారంబు నించి
యతని వీడ్కొని రంగహర్మ్యసన్నిధికి
నతివేగమునఁ బోయి యవనతుం డగుచు
దనసేయునట్టికృత్యము నీచమైన
ఘనతరభోగ్యంబు గాఁగఁ జేకొన్న
యాసర్వసులభుని నిందిరానాథు
వాసుదేవునిఁ దండ్రి వాత్సల్యజలధి
యేమని వినుతింతు నిభరాజవరద !
నీమహామహిమ వర్ణింప శక్యంబె ?

యని వినుతింప రంగాధినాయకుఁడు
మునినాథుఁ జూచి ప్రమోదించి పలికెఁ
దనయ! నీవరసుమధామకైంకర్య
మునకు మెచ్చితి వరముల నభీష్టముల
నడుగు మటన్న నీదగుభక్తజనుల
యడుగుదమ్ముల రేణు వనుపేరు నాకు
దయసేయుమా శాశ్వతంబుగా ననిన
దయసేసి యారంగధవుఁ డట్ల యొసఁగి
తనసేయు గోపకాంతావిహారంబు
వినుతించువారి కెవ్విధి ఫలం బొదవు
నారీతి సౌభాగ్య మబ్బు నీచరిత
ధారుణి నొకమాఱు దలఁచువారలకు
నని యానతిచ్చిన నదియాది గాఁగ
జననుతుం డగుమౌని జనవరేణ్యునకుఁ
బనుపడ భువిలోన భక్తాంఘ్రిరేణుఁ
డనుపేరు విలసిల్లె నమ్మహాయోగి
పరమవైష్ణవనుతపదపద్ముఁ డయ్యు
హరిభక్తపద*పద్మ మాత్మఁ గోరుచును
బరమవిరక్తుఁడై పద్మజముఖ్య
సురశిరోన్యస్త విస్ఫురితాంఘ్రి యగుచు

*తీర్థ

పరసమృద్ధి వహించి భవము లడంచి
హరిభర్త తాఁ గాంత ననుచు భావించి
తనతోటిగతి సుముధామకైంకర్య
మొనరించుకొనుచు సర్వోన్నతుం డగుచుఁ
దావనమాలికాత్మజుఁ డైనకతన
నావనమాలికి నంకితంబుగను
లాలితవేదజాలప్రసూనముల
మాలిక గాఁగ శ్రీమాలిక యనెడు
కృతియును బ్రాబోధకీఖ్యాతి దనరు
కృతియును సవరించి కృతకృత్యుఁ డగుచు
నిరతంబు హరిపదాన్వితచిత్తుఁ డగుచు
బరమయోగానందభరితుఁ డైయుండె
నాదేవదేవి రంగాధీశ్వరుండు
భూదేవబాలురూపున దూతకరణిఁ
దనయింటికేతెంచి తనజాతినీతి
యునికిఁ గన్గొనక సర్వోత్తముం డయ్యు
మునివరేణ్యునికతమున నిట్టిభాగ్య
మనువొందెఁ దనకని యాత్మ నుప్పొంగి
పరమయోగీంద్రుకృపాదృష్టివలనఁ
బరమవిరక్తయై భవముక్త యగుచుఁ

దనసకలోత్పత్తి ధవళాక్షుఁ డొసఁగు
కనకపాత్రంబునఁ గైకొనివచ్చి
శ్రీరంగవిభుని కర్పించి తత్పాద
నీరజభావననిరతయై యుండెఁ
బరమపావనమైన భక్తాంఘ్రిరేణు
చరితంబు భక్తి నిచ్చలు నెవ్వరేని
వినిన వ్రాసినఁ జదివినను వాక్రుచ్చి
నను వారి కెపుడు వైష్ణవులసత్కృపయు
హరికృపామృతము. ననంతమై పొంగి
పరిపూర్ణమై యుండుఁ బ్రతిలేక యనుచు
నలమేలుమంగకు నమలాంతరంగ
కలినీలవేణికి నబ్జపాణికిని
యతిలోకమతికి శేషాచలరాజ
పతికి సరోముఖ్యభక్తసంతతికి
నంకితంబుగను శ్రీహరిభక్తనికర
పంకజార్యమతాళ్ళ*పాకాన్నయార్య
తనయ తిమ్మార్యనందన రత్నశుంభ
దనుపమశ్రీవేంకటాద్రీశదత్త
మకరకుండలయుగ్మ మండితకర్ణ
సకలవైష్ణవపాదసంసేవకాబ్జ

*పాకన్నయార్య

సదనావధూలబ్ధసరసకవిత్వ
విదితమానస తిరువేంగళనాథ
కృతమైన పరమయోగివిలాసకృతిని
యతులితంబుగఁ జతుర్థాశ్వాస మయ్యె.

పరమయోగివిలాసము.

పంచమాశ్వాసము.

హైమసరోజాంగ! యలమేలుమంగ!
జీమూతసంకాశ! శ్రీవేంకటేశ!
మునిశాలికాసారముఖ్యభక్తాళి
వనమాలి! యవధారు వరదానశీలి!
యవిరళశ్రీలచే నమరుదేశంబు
శవణించు పాండ్యమండలమధ్యమునఁ
బొగడొందు శ్రీవిల్లిపుత్తూరు నాఁగ
నగర మొక్కటి యొప్పు నవ్యవైఖరుల
నవ్వీటిసౌధచంద్రాననామణుల
నవ్వువెన్నెలసోగనవల నిచ్చలును
విలసిల్లుతావుల విన్నేటిలోని
కలువలు వికసించుఁ గమలముల్ మోడ్చు
నలపురివీథుల ననిశంబు మొలఁగు
జలజనేత్రలకటాక్షంబులవలన

మట్టుమీఱినపుష్పమయతోరణములు
కట్టకట్టినగతి నొప్పుచుండు
నట నొప్పు శేషపర్యంకంబునందు
వటపత్త్రశాయి నా వసుదేవసుతుఁడు
తనయపాంగామృతధారలచేత
వినుతతాపత్రయవిపులార్తి నార్చు
ననుపమం బైనట్టి యప్పట్టణమున
వనజలోచనముఖవనజవంశమున
సిరిమించుకళలతో జ్యేష్ఠమాసమున
వరలగ్నమున గంధవహతారయందు
నక్షీణవేదమయాంగుఁ డైనట్టి
పక్షీంద్రునంశంబు ప్రభవించి జగతి
నెట్టన సురగురు నిరసించుపేర్మి
భట్టనాథుం డనఁ బరఁగి వెండియును
నరయంగ సకలకళాశ్రయుం డగుట
నిరుపమకారుణ్యనిధి యైనకతన
వైష్ణవపూజావివర్ధనుం డగుట
విష్ణుచిత్తుం డనవిఖ్యాతి నంది
యచ్చటివటధాము హరికోటిధాముఁ
బచ్చవిల్తునితండ్రి భక్తిఁ గొల్చుచును

ఈసరోజాక్షున కెట్టిపూజనము
సేసి చిత్తంబు రంజిల్లఁ జేయుదునో
యని రమావిభునిదశావతారములు
మనములోపలఁ బలుమాఱుఁ జింతించి
నందనందనుఁ డైన నందకపాణి
నందితకథల నానందించుకొనుచు
మథురలోఁ దొలుత మన్మథవైరి కంసు
వధియించుకొఱకుఁ దీవ్రత సేగి యేగి
హరిపుష్పలావకుండగు వానియింటి
కరిగెఁ బువ్వులకునై యాత్మ నొండిడక
కావున ధవళపంకజలోచనునకుఁ
గావించు సకలయాగంబులకంటె
నరయంగఁ గడుమనోహరమైనపూజ
విరులపూజన మని వివరించి తెలిసి
భావించి వటధామభర్తకే నట్ల
కావింతు సుమదామకైంకర్య మనుచుఁ
జందన చాంపేయ శారద వకుళ
కుంద మాకంద ముకుంద మందార
కరవీర ఖర్జూర కరక జంబీర
కురువ కరంట కాకోల నారంగ

కేసరి కింశుక కేతకి నాగ
కేసరముఖవరక్షితిజవల్లికల
సురరాజువనము, నసురరాజువనము
నరపాలువనము, వానరపాలువనము
నగుచు గేలింపుచు నంటుసేయుచును
బొగడుచు జగతి కద్భుతము దీపింప
లలితసంతతచైత్రలక్ష్మిచే మిగుల
నలవడ నారామ మభిరామముగను
నొనరించి యమ్మహాయోగీంద్రచంద్రుఁ
డనయంబు భక్తితో నరవిరుల్ గోసి
దామము ల్గట్టి నిత్యము వటపత్ర
ధామమూర్తికి నర్పితంబు సేయుచును
నరవిధారకముఁ బోషకము భోగ్యంబుఁ
గరిరాజవరదుకైంకర్యంబు గాఁగఁ
దలఁపుచు నితరచింతలు గట్టిపెట్టి
యలఘువిద్యాసంగతాత్ముఁడై యుండె
నాకాలమున నొప్పు నగణితశ్రీలఁ
బ్రాకటం బగు మధురాపురం బనఁగ
నురుతరం బగుచు సర్వోత్తరం బగుట
నరయంగ రాజరాజాన్వితం బగుట

నలకాపురముఁ బోలె నమ్మహానగర
మలరు నచ్చటిమేడలందుఁ జరించు
నేణలోచనలముఖేందుబింబంబు
లేణాంకబింబంబు నెదురుతాకైనఁ
దమపతి యితఁ డంచుఁ దలఁపంగ లేక
భ్రమసి తారాళి యేర్పఱపరాకుండు
నాపట్టణాధీశుఁ డమరేంద్రుఁ దొడరి
యాపట్టణం బేలు నమృతాంశుకులుఁడు
దీపకవల్లభదేవుండు ఘనుఁడు
భూపచంద్రుఁడు పాండ్యభూవల్లభుండు
జను లెల్ల జయలిడ సకలరాజ్యంబు
బనుపడ నెంతయుఁ బాలించుచుండి
తన యేలుపురమునందలిసర్వజనుల
యునికియు వా రాడుచుండువాక్యములుఁ
గన వినం గోరి యొక్కఁడ యొక్కనాఁట
ననయంబుఁ గార్కమ్మ*నట్టిరే రేయి
భృంగకాంతుల జళిపించువన్నియల
గొంగడి ముసుఁ గిడుకొని యిల్లువెడలి
వీడులోపల వీథివీథులఁ బౌరు
లాడువాక్యంబుల నాలకింపుచును

*నట్టినడురేయి !

అరిగి పురంబెల్ల నంతయు నరసి
తిరిగి యింటికి నేగుదెంచుచునుండి
యొకపంచతిన్నెపై నొక్కండ యలసి
నికటభాగంబున నిద్రించుచున్న
భూసురవరుఁ జేరఁ బోయి యాచెంత
నాసీనుఁ డగుచు నోయ్యన మేలుకొలిపి
యొక నేర్పుమైఁ బ్రసంగోచితోక్తులను
వికసింపఁ జేసి నైకవిడియం బొసఁగి
యెందుండి వచ్చితి వీరీతి నొంటి
నిందేల నిద్రించెదీవు నావుఁడును
బనివడి దివ్యసంపద లొసఁగంగ
మునుమిడి ఘనదోషముల మెసఁగంగ
మహితవిజ్ఞానంబు మదిబొసఁగంగ
నిహపరసౌఖ్యంబు లెసగంగ, జడిసి
దుసికిలిలోనిశత్రులు విసుకంగ
వెస గంగ కరిగి వేవేగంబ మరలి
చనువాఁడ నగుచు నిచ్చట *నెండవడిని
వెనుకొన్న బడలిక విశ్రమించెదను
అన విని భూనాథుఁ డవనీసురేంద్రుఁ
గనుఁగొని పలికె నక్కడఁ బెద్దలైన

* నెంతవడిని

సదమలజ్ఞానుల సంగడి మీరు
చదివివచ్చినవిశేషము గల్గెనేని
యానతిమ్మన విని యాత్మ నుప్పొంగి
భూనాథుతో విప్రపుంగవుం డనియెఁ
గడునేర్పుమై వానకాలంబుకొఱకుఁ
గడమ యెన్మిదినెల ల్గడియింపవలయు
నగపడురాత్రికై యాత్మఁ జింతించి
పగలె వస్తువుల సంపాదింపవలయు
మునువచ్చువార్ధకమునకునై నరుఁడు
తనయౌవనమున యత్నము సేయవలయు
భాజనీయం బైనపరకారణంబు
నీజననమునందె యెఱుఁగంగవలయు
ననునర్థములు గల్గి యఘుదూర మగుచుఁ
జనగ వర్షార్థ మష్టాప్రయతేత
మాసానవెదుశ్లోకమహిమఁ దా నప్పు
డాసార్వభౌముతో ననువదించుటయు
నాలించి విభుఁడు తదర్థ మంతయును
జాల డెందంబులోఁ జర్చించి చూచి
కోరక కర్మానుగుణముగా నెపుడు
వారక సంపద ల్వచ్చుచున్నవియు

కలదె యదృష్టంబు గలిగించువెరవు
తెలియంగవలయు నింతియ యాత్మ కనుచు
నగరికి నంతఁ గ్రన్ననవేగి కలువ
పగదాయ పొడుపుగుబ్బలిమీఁదఁ బొడమ
నుచితసంధ్యావిధు లొనరించి రత్న
రచిత సభామందిరమున కేతెంచి
యింపుమై భూనాథు లిరుమేలఁ గొలువ
సంపదుం డనుపేరఁ జనుపురోహితుని
రావించి తనయంతరంగంబులోని
భావమంతయుఁ దేటపడఁ జెప్పఁదొడఁగెఁ
గలయంగ ధర్మార్థకామసౌఖ్యములఁ
దెలిసి యవ్విధుల వర్తించి చూచితిని
బోలింప నంతిమపురుషార్థసిద్ధి
యేలీలఁ దెలియుదు నెఱిఁగింపవలయు
ననిన రాజేంద్ర ! నీ వడిగినసూక్ష్మ
మనిమిషులకు నైన నది యెన్నఁ దరమె
యైన మహాత్మ ! శ్రీహరిపాదమతివి
గాన నీ వెఱుఁగంగఁగలవు చెప్పెదను
నిగమాంతవిధులచే నిశ్చితం బైన
నిగమార్థ మాత్మలో నిలిపి నమ్మినను

గానంగవచ్చు మోక్షముత్రోవయెల్ల
భూనాథ ! యన మనంబున విచారించి
కనకముల్ పెక్కు శుల్కంబు గావించి
తనసభాస్తంభమధ్యమునఁ గట్టించి
యలయంగఁ దనలోనియనుమాన
ధర నెవ్వరేఁ బరతత్త్వనిర్ణయముఁ
జేసి యీశుల్కంబుఁ జేకొనుం డనుచు
రాసికి నెక్కుమర్యాద గావించి
ప్రకటవివేకసంభరితులచేత
సకలదిక్కులయందుఁ జాటంగఁ బనిచెఁ
బనిచినఁ గపిలాక్షపాదభట్టాది
ఘనశాస్త్రవిదు లైనఘను లేగుదెంచి
యారాజుసన్నిధి నాసీను లగుచుఁ
జేరి యొండొరులు చర్చించి చర్చించి
యది మృష యిది మృష యనుచు గర్జంబు
లదరంగ హస్తవిన్యాసంబు లెసఁగ
వినుఁడు పల్మాఱు గర్వించి మాయెదుట
వనర నేమిటికి సర్వము మిథ్య మీకు
ననయంబు నిశ్చయం బగునె మీచేత
ననుమానములదొంతి యాకార మెల్లఁ

గారు లేటికిఁ బుట్టు కర్మ లైనట్టి
మీర లీయర్థ మెమ్మెయి నెఱుంగుదుగు
పెలుచ మాటలరాసిఁ బెట్టనే కాని
తెలియునే మీకు నదృష్ట కారణము ?
ఆగమబాహ్యుల రయినట్టిమీకు
నాగమాంతార్థంబు లవి యేల తెలియు
ననుచు నన్యోన్యమతాభిభాషణము
నొనరింపుచును జేరి యొండొరులను
సారెకు నిగ్రహస్థానంబు లిడుచు
నీరీతి నిశ్చయం బెందును లేక
పెరుగు వడ్లును గలిపినరీతి నుండ
నరనాథుఁ డెంతె చింతాస్వాంతుఁ డయ్యె
నట ధన్వినగరవరావాసుఁ డైన
వటపత్రశయనుండు వాత్సల్యజలధి
తనకు నిచ్చలు పుష్పదామసంపదలఁ
గొనివచ్చి యొసఁగుభక్తుని విష్ణుచిత్తుఁ
గని వత్స ! పాండ్యభూకాంతునిసభను
గనుపట్టుకనకశుల్కంబుఁ గైకొనుము
అన విని యరుదంది యయ్యోగివరుఁడు
వినయ మేర్పడ విన్నవించె శౌరికిని

వేదమో శాస్త్రమో వివరించిచూడ
వేదార్థసాధ్యమై వెలయుశుల్కంబు
పాయక గుద్దలిఁ బట్టినకేలి
కాయలు చూపి యేఁ గైకొను టెట్టు
లితరవిచారంబు లెవ్వియు నెఱుఁగ
మతి నీదుపాదపద్మము లెఱుంగుదును
అన విని కరుణా కటాక్షామృతంబుఁ
జినుకుచు నావిష్ణుచిత్తుని కనియె
నీకడ సందియం బేటికి వలదు
నీ కేమిభార మిన్నిటికి నే నుండఁ
దలఁప నీహృదయపద్మములోన నేన
నెలకొని నిగమాంతనిశ్చితార్థంబు
పలికించువాఁడను బలికెదువాఁడ
వలమహాశుల్కంబు హరియించువాఁడ
నేన నీ వటఁ బోయి యిటకు రమ్మనుచు
నానతిచ్చిన యంత నాయోగివరుఁడు
పరమసంతోషసంభరితుఁడై యాది
గురుని యోగమున మిక్కుటపు వేగమునఁ
జని యాంజనేయుండు జానకీనాథు
ననుమతిఁ గడలిఁ జయ్యన దాఁటినట్లు

లతులగ్రహాదిసమంచిత, వేగ
వతి యనునొకమహావాహిని దాఁటి
మధువైరి కుమతుల మర్దించుకొఱకు
మధుర సొచ్చినరీతి మధుర సొత్తెంచి
వాటమై మిగుల విద్వత్కదంబముల
బేటాడు నారాజుపేరోలగంబు
నల్లంత వీక్షించి యటకు నేతేర
వల్లభదేవుఁ డావనజాక్షుచిత్తు
నకలంకమతి యైనయభిమన్యుసూతి
శుకయోగి గనుగొన్నచెప్పునఁ గాంచి
గ్రక్కున సింగంపుగద్దియ డిగ్గి
యెక్కుడుభక్తిమై నెదు రేగుదెంచి
తనపురోహితుఁడును దానుఁ దత్పాద
వనజయుగంబు మై వ్రాలి యగ్గించి
తోకొనివచ్చి బంధురరత్నపీఠిఁ
జేకొని యాసీనుఁ జేసి సద్భక్తి
భ్రాజితంబుగ నర్ఘ్యపాద్యాదివిధులఁ
బూజింపఁ జూచి యప్పుడు చెంతనున్న
పరమతవాదులై పరఁగుపాషండ
ధరణీసురులు చూపుదాళ కి ట్లనిరి

బహువేదవేదాంతపఠనాదివిధుల
మహి నెన్నఁదగు మహామహులైనవారి
నజ్ఞులుగాఁ జూచి యతఁడునుం దానుఁ
దజ్ఞులపోలె నీధరణీశ్వరుఁడు
బినుఁగుదాసరి నొకపెద్దగాఁ జేసి
కొనివచ్చి పొడవునం గూర్చుండఁబెట్టి
పలువిధంబులఁ బాలుపడి మాపుదనకఁ
జిలివిషంబులు గొన్ని సేయుచున్నాఁడు
పట్టెనామంబులు ఫాలభాగమునఁ
బెట్టిన వచ్చునే పెద్దఱికంబు ?
ఆరాజు చేసినయది కొంత కాక
యీరీతి నేమిటి కీశుంర కాయ
వైదికుఁడై యుండి వ్రాత్యుచందమున
నీదెసఁ దాఁ బురోహితుఁడైనవాఁడు
వల్లభదేవుండు వందనం బిడినఁ
జెల్లఁబో ! తా నేల సేసె వందనము
లంపటంబడఁగఁ దాళ్ళకుఁ దలబంటి
యెంపటిచెట్లకు నిఁక నెంతబంటి ?
యనునీతిశాస్త్రంబు లందలికొదవ
లొనర దిద్దెడునట్టియోగ్యులచేత

నెక్కుడఁ దీరని యీబీరకాయ
చిక్కు దా నితనిచేఁ దీరుటయెట్లు
పన్ని యసూయయేర్పడఁ బలుమాఱు
నిన్నియు నన నేల యింతె చూచెదము
అనువారు కొందఱు నతఁడు మహాత్ముఁ
డనువారు కొందఱు నై యుండి రంత
హితవుమీఱఁగఁ బురోహితుఁడు భూధవుఁడు
నతు లొనర్పుచు భట్టనాథు నీక్షించి
యాదట మోహశాస్త్రివనీస్థలుల
భేదింపరాక యభేద్య మైనట్టి
యనుపమపరవస్తు వనువిధానంబుఁ
గనఁజేయువిద్యాప్రకాశాంజనమువఁ
బదపడి యెన్నని బలుమాఱు నిచటఁ
దుద మొద లెఱుఁగక దుష్టవాక్యములు
నుడివెడువీరలనోళుల ముద్రి
లిడినట్లు వేవేగ నిఁక జాగుమాని
దాసవత్సల ! పరతత్త్వనిర్ణయముఁ
జేసి మమ్మిటు దయసేసి రక్షింపు
మనవుఁడు మోదించి హరిచిత్తుఁ డపుడు
తనలోనివటపత్రధాముఁ బ్రార్థింపఁ

పరమేష్ఠియనుమతిఁ బ్రాచేతసునకుఁ
బరిపూర్ణవిజ్ఞానపద మొందినట్లు
ఘనపాంచజన్యసంగంబున ధ్రువున
కనుపమసకలవిద్యలు వచ్చినట్లు
అఖిలేశుకృపను జిహ్వారంగసీమ
నఖిలశాస్త్రములు నృత్యములాడుచుండ
ననఘుఁ డాహరిచిత్తుఁ డనియె నవ్వేళ
జనపతి భూమినిర్జరులును వినఁగఁ
బ్రకృతిజీవులకు లోపలను వెల్పలను
సకలశాస్త్రముల నిశ్చలత దీపింప
నాది యంత్యము లేక యధికుండు సముఁడు
నేదెస లేక సర్వేశ్వరుం డగుచు
సర్వనియంతయై సర్వజ్ఞుఁ డగుచు
సర్వంబుఁ దనకు శేషంబుగా మెలఁగు
కాంతిఁ బాయనిమణికరణి నాదివస
కాంతుఁ బాయనిరుచిగతిఁ బద్మఁ గూడి
మిగులవేదములాడి మిథునం బటంచుఁ
బొగడఁ బెంపొందు శ్రీపురుషోత్తముండు
పరతత్త్వమని పల్కుపల్కులోపలనె
పరగునం దత్సభాస్తంభమధ్యమున

ఘనపాశములఁ గూడఁగట్టినముడుపు
తనుదానె యతనిపాదములపై వ్రాలెఁ
దోడనే మొఱసె దుందుభులు రంభాదు
లాడిరి కొనియాడి రఖిలభూసురులు
సురలు మోదించిరి సొరిది నందంద
విరివాన కురిసె గావిరియెల్ల విరిసె
నప్పు డారాజేంద్రుఁ డంతరంగమున
నుప్పొంగి పొంగి యయ్యోగినాయకుని
బదపద్మముల వ్రాలి పరమానురక్తిఁ
బదివేలతెఱఁగులఁ బ్రణుతిఁ గావించి
యోపావనాత్మ! యోయోగీంద్రచంద్ర!
నాపాలిదైవంబ ననుఁ గన్నతండ్రి!
యనుచు నానందబాష్పాంబుపూరములు
నినుపార నాయోగినీరజమిత్రుఁ
బ్రచురమాల్యాంబరాభరణముఁ గావించి
రుచిరదంతావళారూఢుఁగాఁ జేసి
బహుతరచతురంగబలపుత్రమిత్ర
సహితుఁడై యనుచరుచందానఁ గొలిచి
తనపురంబెల్లఁ బ్రదక్షిణగతుల
నెనలేనివేడుక నేగించుతఱిని

ఆబోకపావనునభినవోత్సవము
నాలోకనము సేయునట్టివేడుకను
గమలాసనుఁడు చండకరశీతకరులు
నమరేంద్రసిద్ధవిద్యాధరుల్గొలువ
శ్రీహరి కలిమినెచ్చెలువతో గరుడ
వాహనారూఢుఁడై వచ్చి యవ్వేళఁ
దనయుఁడు బ్రహ్మరథంబుపై మెఱయ
జననియు జనకుండు సంతసం బొదవఁ
గనుఁగొనుగతి గజస్కంధంబుమీఁద
దనరారువిష్ణుచేతను గటాక్షింప
విష్ణుపదంబుపై వెలుఁగొందుచున్న
విష్ణు సేవించి యవ్విష్ణుచిత్తుండు
నరయ నకాలదేశాస్పదం బైన
పరవస్తు విపుడు చూపట్టెఁ గన్నులకు
ననిభక్తిపరవశుం డై శంబరారి
జనకునిఁ గాంచి యాజగదేకనాథు
సర్వజ్ఞుఁడును సర్వశక్తియుం దాన
సర్వంబు ననుచుఁ గ్రిచ్చర భక్తిపరత
జలజాక్షులావణ్యసౌందర్యముఖ్య
ములకె మిక్కిలి చిక్కి మోహించి యప్పు

డీమహాహానాంగున కీదృష్టిదోష
మేమియు లేక సొం పెసఁగుఁ గాకనుచు
జంటలై మెఱయు కుంజరముపై పసిఁడి
గంటలు తాళము ల్గాఁగఁ జేఁబూని
నవరసరాగవర్ణములఁ బెంపెసఁగ
సవరించి మంగళాశాసనం బపుడు
శ్రీమాల్యకారునిచే దివ్యపుష్ప
దామముల్ దాల్చి యుద్ధత రంగసీమ
చాణూరమల్లుని సమయించి మిగుల
రాణించుశౌరిదోర్దండంబులకును
వలపల రవికోటి వడఁకించుకాంతిఁ
దలుకొత్తుచుండుసుదర్శనంబునకు
నలచెంత నని దైత్యు లగలునాదములు
సలుపుచుండెడు పాంచజన్యంబునకును
నపరంజిబొమ్మరో యన నొప్పు మేన
నుపమింపఁ దగి యెద నున్నయిందిరకుఁ
గెందామరలపస గిలుబాడుపసల
యందంబు గలుగు నీయడుగుఁదమ్ములకుఁ
బూనికతోడ నెప్పుడు బంట నైన
యేనును నీవును నెర వింత లేక

యొనఁగూడియుండెడియునికి కెంతయును
నెనసియుండంగఁ బెక్కేండ్లు మంగళము
మంగళం బని పలుమాఱు ననంతు
సంగతి మంగళాశాసనం బిట్లు
సవరించి మఱియు నాశౌరినందనుని
యవతారములయందు ననయంబుఁ జిక్కి
దామోదరుని యవతారాదిలీల
లామోదమాలిక లై యొప్పుచుండఁ
బ్రామాణికోక్తిగర్భంబు లై యొప్ప
ద్రామిణోక్తులఁ బ్రబంధంబుఁ గావింప
ననయంబు హర్షించి యారమావిభుఁడు
తనదివ్యశక్తి యాతనియంద నిలిపి
శ్రీవల్లిపుత్తూరఁ జెన్నొందుచున్న
యావటదళధాముఁడై యనువొంద
నరుదెంచి యప్పు డాయవనీశతిలకుఁ
డిరవొందఁ బురమెల్ల నేగించి పిదప
ననురాగ మిగురొత్త నావిష్ణుచిత్తు
ననుపమసింహాసనాసీనుఁ జేసి
మండితకాంచనాంబరభూషణముల
వెండియుఁ బూజఁ గావింప నయ్యోగి

నరనాథుఁ బెక్కుచందముల లాలించి
కరివరారూఢుఁడై క్రమ్మఱ మరలి
తనపురి కేగునత్తఱిఁ బౌరజనులు
వినఁ గ్రొత్తయైన యవ్వృత్తాంత మెల్ల
విని పురిఁ గై సేసి వేవేగ నెదురు
చనుదెంచి ప్రణతు లర్చనలు గావింప
భూరిరత్నాంబరభూషణావళుల
వారి సంభావించి వారనివేడ్క
వారునుం దాను నావటధాముఁ డైన
నీరజనేత్రుసన్నిధికి నేతెంచి
యతనిపాదంబుల కందంద వ్రాలి
నుతి సేసి భక్తి కన్నుల నామతింప
నోతండ్రి! నాలోన నుండి వేదార్థ
జాతంబు భువిలోని జనులెల్ల వినఁగఁ
బలికించువాఁడను బల్క శుల్కంబు
వలనొప్పఁ గైకొనువాఁడను నేన
యని యానతిచ్చితి రారీతి సద్యో
ధన మిదే భద్రదంతావళం బిదియె
యని సమర్పించి నిజావాసమునకుఁ
జనుదెంచి యెప్పటిసరవి నిచ్చలును

నతులితం బగుభక్తి నారమాపతికి
నతనియుత్సవబేరమై ప్రకాశించు
నలఘువిద్యాపూర్ణుఁ డౌమురారికిని
నలరుదామంబుల నర్పించికొనుచుఁ
బరఁగువిరక్తిఁ బ్రబంధయుగ్మంబు
విరచించ లోకైకవిదితుఁ డై యుండె
నెన్న శక్యముగాక యిలలోన నున్న
తోన్నతం బైన యియ్యోగీంద్రుచరిత
ననలోత్తుకూర్మిమై నరు లెవ్వరేని
వినిన వ్రాసినఁ జదివిన నుతించినను
భయములు దార్చు శోభనములు చేర్చు
జయముల నిచ్చు దుర్జయము లడంచు
నట ధన్వినగరవరావాసుఁ డైన
వటధామపాదజీవనషట్పదంబు
చిరతపోనిధి విష్ణుచిత్తుఁడు హరికిఁ
గరమర్థి సుమధామకైంకర్యపరత
ననిశంబుఁ దనసేయు నారామమునకుఁ
జనుదెంచి యవ్వనస్థలిఁ బాదుకొన్న
పొన్నమ్రాఁకులకెల్ల బోది గావించి
కన్నియమొగలిమోకల సేద్యపఱిచి

గొజ్జంగిపొదలకుఁ గుదురు లమర్చి
గుజ్జుమొల్లల కాముకొన నీరుగట్టి
కరవీరములదండఁ గాలువల్ దీర్చి
విరవాదిపాదులు విరివి నొనర్చి
కలయంగ మరువంబుకల పేర్పరించి
యలవిమీఱినమల్లియల కంటులొత్తి
పారిజాతములకుఁ బాదు లమర్చి
యీరీతి మఱియు ననేకవైఖరుల
నారామసీమ సొంపారెడుపుష్ప
భూరుహవల్లికాభూరిసంతతికి
నవవసంతుఁడపోలె ననలొత్తఁజేసి
సవరగా నచట నేచక్కిఁ జూచినను
మిసిమిగా నల్లడ మిట్టు బల్లంబు
కనవుఁ గట్టియు ఱాయుఁ గంప లేకుండఁ
బస మించు కన్నులపండువు గాఁగ
వసుమతీసతికన్నువలె నుండఁజేసి
పరిమళమిళితపుష్పంబులు గోసి
కరమర్థి నించిన కరఁడిచే బలసి
పనుపడ మనురాజపరనచే వెలసి
మనమున సంతోషమగ్నుఁడై తులసి

పొలుచు క్రొన్ననలతోఁ బొలుచునెత్తావిఁ
గలసి వన్నియమరకతముల సొలసి
వరపుష్పములసౌరభంబులఁ గలసి
సిరిమించు తులసి వేంచేయింపవలసి
తొఱఁగెడు బహుపుష్పధూళిమధూళి
బెరసి పంకముగఁ జిప్పిలుచోట్ల దాఁటి
తవిలి యావనదేవతలు వనశ్రీకి
సవరించుదీపికాస్తంభంబు లనఁగ
మొగశిరోమాణిక్యముల పాపరేలు
తగిలి వేడించుచందనములు గడచి
ప్రవహించుచున్నమరందవాహినులఁ
దివుటమై దాఁటి యెంతే వేడ్కతోడఁ
గట్టిగాఁ బువ్వులకరఁడి యొక్కెడను
బెట్టి గుద్దలిఁ గేల బిగ్గ నమర్చి
ననుపారఁ దులసీవనంబు నల్గడలఁ
దనరఁ ద్రవ్వుచునుండి తన్మధ్యమునను
శుచిమాసమునఁ బుణ్యశుభముహూర్తమున
రుచిరగారుత్మతరుచిరేఖ వోలెఁ
దొరమా నొకమంచితులసిమూలమున
ధారుణియంశ ముద్భవమై చెలంగి

బాలమై యెదుటఁ జూపట్ట నయ్యోగి
చాల నక్కజమంది సంతసింపుచును
బ్రతిలేనిశృంగారరాశియో యనఁగ
రతిరాజుకేలికైరవబాణ మనఁగ
లలిమించు నవ్వనలక్ష్మియో యనఁగ
నెలకొన్న విదియక్రొన్నెలసోఁగ యనఁగఁ
గనుపట్టు నాకన్యకరపల్లవముల
నినుమడించినకూర్మి నెత్తి ముద్దాడి
తలపోయ నిచట సీతామరకంటి
తులసిమూలంబునఁ దోఁచు టద్భుతము
మానవబాలికామాత్రంబు గాదు
జానకిసరిఁ బోల్పఁ జను నీలతాంగి
యనుచు వెండియు వెఱఁగంది సందఁడఁ
బనుపడ నశరీరి పలికె నభ్రమున
హరిపూర్వమున వరాహావతారమున
ధరణిఁ గొమ్మున సముద్ధరణంబు సేసి
యెనయఁ గౌఁగిటఁ జేర్చి యెలమిగావింపఁ
దనపతిఁ జూచి యాధాత్రి యిట్లనియె
ననిశంబు నీ కిష్టు లగువార లెవ్వా
రనిశంబు నీ కిష్ట మగుపూజ యెద్ది

యానతి మ్మనఁ బ్రియురాలి నీక్షించి
శ్రీనాథుఁ డనియె నోశీతాంశువదన!
పాలుపార ననుఁ గూర్మిఁ బొగడెడువారు
నలరులదామంబు నర్పించువారు
నిష్టులు మిగుల నాకీపూజనములె
యిష్టముల్ వారికి నెనలేనియట్టి
చెడనిసంపద లిచ్చి చేసేఁత నెపుడుఁ
గడువేడ్కఁ బ్రోతు నోకల్యాణి! యనిన
విని యది మొదలు నవ్విపులావధూటి
తనపతిమాట యొంతయు మది నాట
నిలలోన జనియించి యీపూజనంబు
జలజోదరునకు నే సవరింపవలయు
నని యెన్ని నీవు మహాయోగివగుఁడ
వని నీకు నందన నయ్యెద ననుచు
నీతోఁటలో జనియించెఁ బూర్వమున
సీతాంతరంబున సీతావధూటి
జనియించి జనకునిసత్పుత్రి యైన
యనువున నీకు నీయరవిందనయన
నందన యయ్యె నీనాళీకవదనఁ
బొందుగాఁ గొనిపోయి పోషింపు మింక

సకలంకశుభములు సభిమతార్థములు
సకలసిద్ధులు నీకు సమకూరు ననిన
నుప్పొంగి యప్పు డయ్యోగీంద్రచంద్రుఁ
డప్పయోరుహనేత్ర నక్కానం జేర్చి
కొని యింటి కేగి మక్కువతోడఁ బిలిచి
తనభామచేతి కాతన్వాంగి నొసఁగి
యలకన్య వొడమినయట్టిచందంబు
వెలయంగ నశరీరి వివరించుపలుకుఁ
దెలిపినప్పుడు మ్రోసె దేవదుందుభులు
వెలువక జడివట్టె విరివాన మింటఁ
గీర్తింపఁ దొడఁగిరి కిన్నరాంగనలు
నర్తించి రప్సరోనలినలోచనలు
నయమార నింద్రాదినాకలోకంబు
జయజయశబ్దముల్ సవరింపఁ దొడఁగె
సనకసనందనసన్మునిముఖ్యు
లొనరించి రభినుతు లుపనిషత్తులను
ఆవిష్ణుమానసుం డాబాలఁ గన్న
యావార్త విని వెఱఁగంది యంతటను
సకలశోభనవస్తుసంతతితోడ
సకలబాంధవులు నచ్చటి కేగుదెంచి

భట్టనాథునిఁ బ్రేమఁ బ్రణుతించి యతని
పట్టి నీక్షించి సంబరము రెట్టింప
నీవాలుఁగంటి నీవిటఁ గన్నయపుడె
యీవు ధన్యుఁడ వైతి విదికారణమున
నేము ధన్యుల మైతి మిందఱ మిప్పు
డోమహాభాగవతోత్తంస! యనుచు
నాడుచు నయ్యోగి నందంద పొగడి
పాడుచు నేతులం బసపునూనియలఁ
గపురంపుధూళులఁ గమ్మపన్నీటఁ
గపురమించిన యరగనువిచ్చువిరుల
నాడుచు సరసంబు లాడుచుం జల్లు
లాడుచు వడిబ్రేటు లాడుచుఁ జెలఁగి
యొండొరుం దమలోన నుప్పొంగి యిట్లు
దాడిమై నందనోత్సవముఁ గావింప
సిరితోడునీడనెచ్చెలి తనయింటి
కరుదెంచినప్పుడే యఖిలసంపదలు
తముదామె వచ్చి నర్తనమాడుకతనఁ
బ్రమదంబుతోడ నా భట్టనాథుండు
బంధురభూషణాంబరకాంచనముల
బుధమిత్రాళి సంభావించె నంత

భట్టనాథునిదేవి పరమానురక్తిఁ
బట్టి హస్తంబులఁ బట్టి నేయుపున
జగములఁ బొడమించు జలజసంభవుల
నగణితంబుగ బోరుకాడింపుచున్న
జగదేకమాతహస్తపుటంబునీటఁ
దగబోరుకాడించి తడివాయ నొత్తి
జడియక బ్రహ్మాండజాలంబు లెపుడుఁ
గడుపులో నిడునట్టు గరిత నొక్కరిత
విలసిల్లుసేవంతివిరులచందమునఁ
డాళగించుచిన్నిపొత్తులలోన నుంచి
ప్రియమునఁ జన్నిచ్చి పెంచి లోకములు
నయమారఁ బోషించు ననుఁ గన్నతల్లిఁ
జన్నిచ్చి పెనిచె నీసరవి నయ్యోగి
కన్నియ కట జాతకర్మముల్ దీర్చి
యీదేవి హరి నెన్ను నిటమీఁద ననుచు
గోదాభిధాన మాకొమరితె కొసఁగి
యాకన్య నిజసవ్యహస్తంబు చూచి
యీకొమరిత జగదీశ్వరుం డైన
రమణుని పట్టంపురాణియై యుండు
క్రమమున ననుచు నాకలకంఠకంఠి

పల్లవాంబుజరాగపాటలపాద
పల్లవంబుల నున్నభాగ్యచిహ్నములు
గని సర్వగీర్వాణకామినీమణుల
మినుకారునెరుల తుమ్మెదలవేడించు
పదపంకజములఁ జొప్పడ నంచుమిగుల
మది సంతసించి ప్రేమమున నాబాల
బాలకైరవమిత్రఫాల, గోపాల
బాల వక్షోగంధ పటలజంబాల
జనకుండు వైదేహి, శరధి యిందిరను
బెనుపుచందంబునఁ బ్రేమ దైవాఱఁ
బెనుప రాగాములం బెరుఁగుచుఁ దమ్మి
ననబోఁడి కిలకిల నవ్వంగ నేర్చి
యొయ్యన నుయ్యాల లూఁగుచున్నడను
నెయ్యంబుమైఁ దల్లి నిదురబొమ్మనుచుఁ
బాటించి వేజోకపాట వాడినను
బాటించి వినక మెప్పాటఁ బోరిడుచు
బలసోదరునిమీఁదిపాటఁ బాడినను
గిలకిల వాయెత్తి కేరినవ్వుచును
అంత నొయ్యన డోఁగి యాడంగనేర్చి
నంత బంగరుగజ్జియలు నందియలును

గలకల రవణింపఁ గాఱుమెఱుంగు
షిలుప నానింటిలోఁ బిలిపిలినడల
మెలఁగుచు మోముదమ్మికి మూఁగుకొన్న
యలకభృంగముల నొయ్యన కరాబ్జమునఁ
జక్కనొత్తుచు డాలు జళిపించుమణుల
నక్కులమించు సన్నపురావిరేక
నునుపారువేల్పుటేనుఁగుపిల్లకొమ్ము
లను గట్టులొనరించులాగున నొప్పు
పుత్తడిబొద్దులుఁ బువ్వుదండలును
గుత్తంబుగా వలగొను తేఁటిజాలు
లాగైనయింద్రనీలంపుగాజులును
బాగైనతరపనిపవడంపుసరులు
విలసిల్లు తేనియవిరిదమ్మి దొరఁగు
చెలువున లాలగెంజిగిమోవి జార
నల్లన లోకసంహాతిఁ గన్నతల్లి
తల్లిదండ్రులపేరు తాఁ జెప్పఁదొడఁగెఁ
గరమర్థి దాదిచెంగట చేరఁ బిలిచి
కరతాళగట్టనల్ గావించుగతుల
ఎన నవ్వుకొనుచు గోవింద! ముకుంద!
యనుచు వేడుక నృత్యమాడు నీరీతి

నింతయై యంతయై యెదిగి నానాఁటఁ
గుంతలంబులగురుల్ గూడుప్రాయమునఁ
దనయీడుచెలులును దాను ప్రేమమున
నెనసి యొక్కెడ బొమ్మరింట్లాట లనుచు
జగములు నందుల సాగరగహన
నగనగరాదు లున్నతి లిఖింపుచును
నంతంతఁ జిత్రంబులగు నజాండములు
దొంతు లటంచు సంతోషించుకొనుచు
వరుస గుజ్జనగూళ్ళు వండుద మనుచు
నరవిరిదాసనం బనలంబు గాఁగఁ
బూనిక నొకకల్వప్రోయి యమర్చి
పూనీటియొసరునం బొలుపారుచున్న
యొకతమ్మిపూగుండ యునిచి సన్నంపు
టకరువు లనుబియ్య మందులో నునిచి
కన్నెగేదంగిని గలయఁబెట్టుచును
గన్నియల్ వాగడ నిక్కరణి నాడుచును
బురుడింపఁదగు రెండుబొమ్మలు దెచ్చి
హరియును వైదర్భి యని సముకట్టి
కూరిమి నేఁ బెండ్లికూఁతురిదానఁ
గోరి మీరలు పెండ్లికొడుకువా రనుచు

సారచంద్రికల మైచాయలం దెగడు
చారుపటీరంపుఁజవి కెమీఁదటను
కవడంపుటనలుదీపై క్రమంబునను
సవరనిగందంపుసమిధ లమర్చి
జాతిముత్తియపులాజలు వేలుపించి
జాతిగా హోమంబు సవరించి మఱియు
మనము పన్నిదపుటమ్మనము లాడుదము
మనమునఁ గపటంబు మాని రమ్మనుచు
నోడక చెలు లాడుచున్న చందమున
నాడలేకున్న వా రద్దిరా యింకఁ
జిక్కితి పతిపేరు సెప్పుమటన్నఁ
జక్కనివటపత్రశాయి నామగఁడు
అనిచెప్పి వారల నారీతి గెలిచి
యనయంబు మగలపే రడిగి చెప్పించి
యీలీల మఱియు ననేకమార్గముల
బాలికాలీలలం బ్రబలుచునుండి
యెలజవ్వనము మేన నిగురించుతఱిని
నళినాక్షి యాభట్టనాథతనూజ
తనతండ్రి వరసుమదామంబు లచటి
వనమాలి కర్పింపవలసి నిచ్చలును

గట్టిగా మాలిక ల్గట్టి పూసజ్జఁ
బెట్టి యావేళ నర్పించెద ననుచుఁ
జనినపిమ్మట నలసౌమదామములు
తనకొప్పునం బూని తనకొప్పుతోడ
మించులు జలదాంబుమీఁద వేడించు
సంచున నొసపరి సవతుగాఁ జుట్టి
యొసపావిగాఁ జూచి యింటిలోనున్న
నడబావిలోనఁ గ్రన్నన నీడఁ జూచి
చూడ నొప్పెడు తనచూడ నున్నట్టి
జాడయుంతయుఁ గని సంతసింపుచును
వెండియుఁ దొల్లింటివిధమునం బువ్వు
దండ లాకరఁడిలోఁ దనరార నునిచి
యాడుచుండెడుసమయమున నేతెంచి
వేడుక నవి తెచ్చి విష్ణుచిత్తుండు
నేర్పున వటధామనీరజోదరుని
కర్పింప నిరతిశయానందుఁ డగుచుఁ
గల్పసూనంబులకంటె హాసింద్రి
కల్పితవినుతులకంటె దేవతలు
నెడపక యుపహార మిచ్చుటకంటెఁ
గడపట నేమిటికంటె భోగ్యముగఁ

దలఁపుచు వటపత్రధాముఁ డుప్పొంగి
తలఁపులోపలఁ గొండఁ దాఁకుచునుండె
నీలీల మఱియు ననేక కాలంబు
బాలిక ముడిచినప్రసవమాలికలు
హరిచిత్తుఁ డనిశంబు నాబాల ముడుచు
టరయక శౌరికి నర్పింపుచుండె
ననయంబు దాను నయ్యరవిందనేత్ర
జనకునితోఁగూడఁ జని తోఁటలోన
విరులుగోయుచు నవి వింతవింతలుగ
సరులుగా నవరించుఁ జాటున కరిగి
తా మున్ను ముడిచినదామముల్ పిదపఁ
బ్రేమమైఁ దండ్రిచేఁ బ్రియుని కంపించు
నీరీతినటియించు నెడ నొక్కనాఁడు
కూరిమితోడ నాగోదా వధూటి
జనకుండు వటపత్రశాయికై యిడిన
ననఁగూడలోనిక్రొన్ననదండ లెత్తి
యొనఁగూడుకొప్పున నొప్పుగాఁ జుట్టి
నినుపారుబావిలో నీడ చూడంగ
నేమరిపాటుగా నేతెంచి తండ్రి
కోమలిదిక్కుఁ గన్గొని తల్లి! యిట్లు

హరిసమర్పణమున కమరించుపుష్ప
సరములు నకు శేషముఁ జేయఁ దగునె
యనుచు వేఱొకకొన్ని యలరులు గోసి
చని నాఁటి కావటశాయి కర్పింప
నప్పు డాగోవిందుఁ డా తెచ్చువిరుల
నొప్పక యంతయు నొల్లంబు సేసి
కదుఁ బ్రేమ నీచిన్నికన్నె క్రొమ్ముడిని
ముడువనివిరుల నే ముడువ నెంతైన
నీకన్యకామణి నెరితావి లేని
యీకుసుమములు నా కితవుగా విపుడు
కువలయనేత్రి కైకొని *చేతఁ గొన్న
యవియె తెచ్చితి వేని యంగీకరింతు
నన విని వెఱఁగంది యనురక్తి నరిగి
తనుజాత ముడిచినదామము ల్గొనుచుఁ
దనయఁ దోకొనుచు శ్రీధవునిసన్నిధికిఁ
జనుదెంచి కరజలజాతయుగ్మంబు
మొగిచి దేవరచిత్తమున కింతయిష్ట
మగుట నే నెఱుఁగ నయ్యబ్జాక్షి యిదియె
యీలేమ కొప్పున నెనయించినట్టి
మాలిక లివె గోపమానినీవరద!

---

* చాతి

యన విని గోవిందుఁ డాదండ లంది
యెనలేనివేడ్కతో నెదమీఁదఁ జేర్చి
నుదుటఁ గీలించి కన్నుల నొత్తుకొనుచు
ముద ముప్పతిల శిరమునఁ జుట్టికొనుచుఁ
నీమానినీమణి నిటమీఁద నేన
ప్రేమ దైవాఱంగఁ బెండ్లియాడెదను
ఈకోమలాంగి నీ వెప్పటియట్ల
తోకొనిపొమ్ము నీతోఁగూడ ననిన
సంతసింపుచుఁ దనుజాతయుం దాను
నంతట హరిచిత్తుఁ డరిగె నింటికిని
ఆచెల్వ కదిమొదలై చూడికుడుత
నాచారి యనియెడునామంబు గలిగె
నానాఁట నాభట్టనాథతనూజ
మేనఁ దారుణ్యంబు మించి రా నంత
నెలనాఁగ చెలువంపుకేటిలో మెలఁగు
వలుదజక్కవ లన వలిగుబ్బ లమరె
వనిత జవ్వన మనువనములోఁ బొడము
ననటులగతి నూరు లమరె నెంతయును
హరిని మోహింపుచు హరమనోధైర్య
హరమోహనాస్త్రంబు లనఁ గన్ను లమరెఁ

గలకంఠికనుదమ్మి కవఁజేరియున్న
యలిపంక్తు లనఁగఁ జెన్నారె భ్రూయుగము
ప్రాయంపుఁగడలిఁ జొప్పడుతరంగముల
చాయల బాహుపాశములసొం పెసఁగె
వలరాజురాచిల్క వయ్యాళిబయలు
తెలివిమైనసదుఁ గాదీవ చూపట్టెఁ
గారుమెఱుంగుపైఁ గనుపట్టునీల
ధారాధరం బనం దనరారెఁ దుఱుము
మరునిపట్టపుదంతిమస్తంబుకరణిఁ
గర మొప్పె జఘనచక్రము తేటపడియె
లాలితరోమాళిలతికజనించు
నాలవాలం బన నసలారె నాభి
తగముఖపద్మయంత్రం బిరుగడలఁ
బొగడొందు శ్రీలునాఁ బొలుపారె శ్రుతులు
కాముకుం డగుసోము గాడి చూపట్టు
కాముసంపఁగితూపుగతి నాస యమరెఁ
బంకజోదరుసిశోభనపల్లవముల
పొంకంబునను బదంబులు చెన్నుమీఱె
ననబోఁడి కిట్లు నానాఁట నమ్మేన
ననలొత్తు నెరజవ్వనము *దయివాఱ

*కైలువార

నందంద గోవిందుఁ డగుచిదానందు
నందు మిక్కిలి చిక్కి యాసక్త యగుచుఁ
గమ్మనితావులు గలుగుమాలికలు
నెమ్మితో వటధామునికి సమర్పించి
చనుదెంచుతండ్రి కిచ్చలు నుపచార
మొనరించి యాతనియొద్దఁ గూర్చుండి
మురిపంబు నొయ్యారమును దళ్కొనఁగ
నోరయుముద్దులు గురియుచు నొక్కనాఁడు
కడుమనోహరము లౌ కమలాక్షుకథలు
కడపట నీ వెఱుఁగని వెవ్వి లేవు
ధరలోన నర్చావతారరూపముల
హరి యున్ననిలయంబు లవి యెన్ని కలవు
అపరిమితంబు లౌ నందులో జగతి
నిపు డెఱింగినవి నీ వెన్ని ? తెల్లముగ
నెన్నునికథవిన వేడుకయ్యెడిని
యన్న నా కెఱిఁగింపు మనిన నుప్పొంగి
కన్నియఁ జూచి క్రేగంట నవ్వుచును
మన్నన నెమ్మోనిమై కేల నిమిరి
కురులు గూడఁగదువ్వి క్రొన్నెలసరుల
వరుస దిద్దుచు గారవంబు దైవాఱ

నమ్మ ! చెప్పెద వినవమ్మ యింపార
నమ్మాధవునినిలయములుఁ దత్కథలు
వనయంబు మానివేద్యము లైననూట
యెనిమిదితిరుపతు లిలలోనఁ గలవి
యీయెడలందు నయ్యిందిరావిభుఁడు
పాయక యుండు నభంగవైఖరుల
నరయ నీకథ వినునట్టివారలకుఁ
గరతలామలకంబు కైవల్యపదము
అనుచు వేంకటపతియాదిగా నూట
యెనిమిదినెలవుల నెసఁగుమూర్తులను
వినుపింపఁదొడఁగె వేర్వేఱ చిత్రముగ
జవనుతవైభవసంయుతం బగుచు
నిచుళలో శ్రీధరానీళలం గూడి
యచలుఁడై యుండుఁ దోయజసూతితండ్రి
తంచాపురంబున తంచదైత్యారి
యంచితమనుజపంచాస్యుఁ డైయొప్పుఁ
గటిగదాదరచక్రకలితహస్తుండు
కిటిమూర్తిదండకు గెడపినవాఁడు
శ్రీమణిమౌక్తికసింధుశోభితుఁడు
శ్రీముష్ణపురమునం జెన్నొందియుండుఁ

దొలుతఁ దాఁ దన్నినదోషంబు వాయ
నలవాని తపము సేయఁగ మెచ్చినట్టి
పేరిమాలయాఖ్యుండు పృథుభోగశాయి
కాముని గన్నచక్కనితండ్రియొకఁడు
హరిపితామహసేవ్యుఁ డగుచుఁ గదంబ
పురమున శేషతల్పుఁడు చెన్నుమిగులు
దేవియాజ్ఞలకు విధేయుఁడైయుండు
దేవుండు విశదాద్రిధీరుఁ డొక్కరుఁడు
శ్రీపక్షిభూతపురీపతి గాధ
చాపాఖ్యుఁ డగురామచంద్రుఁ డొక్కరుఁడు
అప్పాలకుండలో హస్తంబు చాఁచి
యప్పాలవెల్లికన్యకఁ గూడియుండు
ననిలాశనేంద్రపర్యంకపలాశ
వనగుహాపురవాసి వనజోదరుండు
అండజనాథవాహనుఁ డారునూర
నుండు వేడుకతోడ నురగేంద్రుమీఁద
భాసిల్లు రథమగ్నపట్టణంబందు
గోసహాయుం డనుకుసుమాస్త్రితండ్రి
పొలఁతుక యలవ్యాఘ్రపురిని యపూర్వ
జలధినామంబున శౌరి చెన్నొందు

గంగ మించినశక్తి గలుగంగ వనము
చెంగటం దప మొనర్చినకవేరజకుఁ
గోడకట్టి శ్రీసారభూపురిసొంపు
లడరంగ శిశునాథుఁ డన నుండుశౌరి
నవరత్నమొప్పుమస్తకశంఖపురిని
నవచంద్రుఁ డనురమానాథుఁ డింపొందుఁ
గోమలవల్లి చన్గొనలపాదంబు
లామతి కొల్పి హేమాబ్జినిచెంత
నగధారి కుంభఘోణమ్మునఁ జెందు
నగు సత్ప్రాప్తామృతనాథుండు వెలయు
హరు బ్రహ్మహత్య నాయఁగఁజేసి జగతి
హరశాపమోచనుం డనుపేరఁ బరఁగి
నగరాజుకుచ ! ఖండనగరంబునందు
నగణితభుజమూర్తి యచ్యుతుం డొప్పు
జపితులైరోమశాష్టావక్రమునులు
తపము సేయుఁగఁ బ్రత్యక్షమైనట్టి
శ్రీమించి యపు డంతరిక్షాఖ్యపురిని
వామనుం డనుపేర వనమాలి యుండు
నరుదార*శబరి రాజనఁగ శ్రీకృష్ణ
పురమున నెంతయుం బొలుపొందుచుండుఁ

*శౌరి

బరిరంభపురమునఁ బద్మాయతాక్షి !
మురవైరి కేదారమూర్తినాఁ బరఁగు
ఘననాగపురమున కడలిచెంగటను
దనరు సుందరుఁ డనుదనుజమర్దనుఁడు
మణిముక్తికానదీమణిసమీపమునఁ
బ్రణుతింపఁదగు గంధపట్టణంబునను
అనురక్తి మేధావి యనుమానివరుని
తనయఁ గైకొన్న శ్రీధరుఁడు శ్రీమించు
నందిపురాంబరనగరంబునందుఁ
గంధర్వగురుఁ డుండుఁ గడుచిత్రగతుల
వనజాక్షి సచ్ఛీలవల్లభాఖ్యునకుఁ
దనయుఁడై శశికిఁ బ్రత్యక్షమైనట్టి
భువనసన్నుతుఁ డింమపురమున నెప్పు
డవిరళశ్రీలచే ననువొందియుండు
గురుతిల్వవనచిత్రకూటంబునందు
హరుఁడు నర్తించు నృత్యము చూచికొనుచు
నురగేంద్రశాయియై యుండు గోవిందుఁ
డరయ నాతఁడు నంచు నాత్మసంభవుఁడు
రవితేజుఁ డగుచు శ్రీరామాభ్రపురిని
నవనీతచోరుండునా వెన్నుఁ డొకఁడు

కమనీయమూర్తి సంగమపురి, లోక
రమణుండు లోకాభిరక్షణం బ్రబలు
నర్థికల్పకము శ్రీహరి కృష్ణపురిని
బార్థసారథి యనం బరఁగు నబ్జాక్షి
శ్రీపార్థసఖమహిషీపట్టణమున
శ్రీపరతంత్రుఁడై సిరులు పైపైని
దనరంగ సకలభక్తప్రాణనాథుఁ
డనియెడు గరుడవాహనుఁడు సొంపొందు
జననుతం బగుకపిస్థలపట్టణమున
వనజాక్షి యొప్పు దేవకికూర్మిపట్టి
పాదుగా నిల రౌప్యపట్టణంబునను
గోదండరాముఁడై కొమరుదీపించు
శ్రీనాగపురమునఁ జిగురాకుఁబోఁడి
శ్రీనాథుఁ డెసఁగు నాశ్రితకల్పతరువు
ఆపట్టణమునకు ననతిదూరమున
నేపారుసిరులతో నెనసియున్నట్టి
మణిధామపురమున మధువైరి చెలఁగు
నణిమాదిసిద్ధినాయకుఁడు బింబోష్ఠి !
ప్రసవసాయకపుంఖపట్టణంబునను
బ్రసవాస్త్రగురుఁడు చూపట్టును జెలువ !

యోతలోదరి ! పురుషోత్తమనగరి
నేతయై వెలుఁగొందునిగమవేద్యుండు
హైమధామపురంబునందుఁ జెన్నొందు
హైమాంబరుఁడు కాంచనాయులదేహ
బలుఁడు శ్రీసత్తసభాపురినాథుఁ
డలరువిల్తునితండ్రి యలరు తన్వంగి !
యనవాప్యగగనపురాంతరసీమఁ
గనుపట్టువిష్ణుండు కలకంఠకంఠి !
కలికి వైకుంఠపుష్కరమనుపీట
నెలకొని యుండుఁ గ్రొన్నెలప్రొద్దుకంటి
ధవళపుష్కరిణినాఁ దనరుగ్రామమున
ధవళాక్షుఁ డరుదారు ధవళాయతాక్షి !
యలనూపురాపగాప్రాంతంబునందుఁ
జెలఁగువనాద్రిపైఁ జెన్నొందు నంద
సూనుండు మలయధ్వజునకుఁ బ్రత్యక్ష
మైనట్టివాఁడు భక్తామరతరువు
సుందరవల్లి వక్షోవీథి నొప్ప
సుందరుఁ డనుపేరఁ జూపట్టు నమ్మ !
శ్రీగోష్ఠిపురమున శేషపర్యంకుఁ
డాగమేశుఁడు నైన హరి గలం డబల !

సత్యపట్టణమున శారద మామ
సత్యనాథుండునాఁ జను గీరవాణి !
జలధిఁ గట్టగ దర్భశయనంబునందు
వెలయుఫుల్లాటవీవిభుఁ డిందువదన !
కనకాంబరుఁడు సితకాసారతిలకుఁ
డననొప్పు మున్నీటియల్లుండు తల్లి !
యాలోలనేత్ర ! మోహనపట్టణమునఁ
గాలమేఘుండునాఁ గంసారి ప్రబలు
మనసిజజనకుండు మధురాపురమునఁ
దనదేవితోడఁ బ్రత్యక్షమై మున్ను
చేడియ కూర్మి నాచేతఁ బల్లాండ్లు
పాడించుకొన్న శ్రీపతి సొంపుమీఱు
వటపత్రశాయినా వాసుదేవుండు
వటఫలాధరి! యుండు వలనొప్పుచుండు
నలవఖుం గురుకసౌమ్యస్థితాధీశుఁ
డలివేణి! మీతండ్రి యలపరాంకుశుని
యతులకావ్యామృతం బనిశంబుఁ గ్రోలుఁ
చతురుఁ డందఱిలోనఁ జక్కనివాఁడు
అరవిందలోచనుఁ డనుపేరఁ బరఁగి
యరవిందభవుని గన్నట్టి దైత్యారి

మఱి తిరుత్తులవెల్లిమంగళపురిని
దెఱవ! సోయగములఁ దెఱఁగొప్పుచుండుఁ
గలికి! నక్రాయతకర్ణపాశాఖ్యుఁ
డలఘుదక్షిణపురి ననువొందుచుండు
వైకుంఠపురిఁ జోరవరుఁ డనుపేరి
శ్రీకామినీపతి సిరిఁ దేలుచుండు
ధర చక్రధరుఁడు కైతవనటాహ్వయుఁడు
తరుణి దక్షిణకుళిందపురిరాజిల్లు
సమరనాయకుఁడు వారాంగనాపురిని
గొమరారుచుండు నెక్కొనిపువ్వుబోఁడి
నాతి చించాపురినాథుఁడు నిత్య
మాతతశుభమూర్తియై ప్రతాపించుఁ
దగుగుణవతి సతీధవుఁడు మాధవుఁడు
మృగశాబనేత్ర శ్రీమెఱయుచునుండు
నెలకొని విత్తమానిధియును విధుఁడు
పొలఁతుక! సూచకపురి యేలుచుండు
వీరలు కురుకాధివిభునిసమీప
ధారుణీస్థలి నున్న ధవళలోచనులు
వనిత! వామనపురీశ్వరుఁ డైనదీర్ఘ
కనకవర్ణాఖ్యుండు కంససంహారి

తనచెంతఁ బార్వతీధవశాపమోక్షు
మొనరించి పెక్కేఁడు లుర్వీభాగమునఁ
బన్నిడెబ్బదిపద్మభవులచేఁ బూజ
గొన్నవాఁ డెంతయుఁ గోమలగాత్రి!
యతివ యనంతపురావాసుఁ డురగ
పతిశాయి యొప్పు శ్రీపద్మనాభుండు
వరదుండై యలతిరువణ్వారశార
పురమునఁ గృష్ణుండు పొలఁతుక చెలఁగుఁ
దవిలి దక్షిణమరుత్తటపురి*లోక
ధవుఁ డైనయప్పుడు తనుమధ్య! యొప్పు
శ్రీమూళిధామపురీ సీమశౌరి
కోమలి! విఘటవర్తకుఁడునా నుండుఁ
బ్రోదిమై శార్దూలపురిరమానాథుఁ
డాదిమాహ్వయుఁడునా నలివేణి వెలయు
నారాయణాఖ్యుండు నా పురస్థలిని
నీరజోదరుఁ డొప్పు నీరజగంధి
లలన! శ్రీవళ్ళనాళపురంబునందు
బలిచిరశ్రయమాణపతి యనం గలఁడు
శ్రీసారభృంగపురీవాసుఁ డైన
యాసారసాక్షుఁ డోయమ్మ భాసిల్లుఁ

*లోన

ప్రతిలేనినిద్రాణపట్టణేశ్వరుఁడు
చతురుఁ డోపడఁతి! కేశవుఁ డనఁ దగును
సకియ పరుష్ణిహేశ్వరనగరమున
సకల్యాధిపతి దనుజద్వేషి మెఱయు
నాతి విద్వద్రథనగరంబునందు
మాతఃబుం డనుపేరి మరుతండ్రి యొప్పు
శ్రీకపిస్థానపురీవాసుఁ డగుచు
నోకొమ్మ! తాతనా నొప్పు శ్రీవిభుఁడు
మాయమ్మ సద్వ్రష్టి మత్పురం బేలు
నాయార్తసంహారుఁ డసురజనారి
యతివ శ్రీదేవనాయకుఁ డైంద్రనగర
పతి యైనవాఁడు గోపాలపాలకుఁడు
తలపోయ మీపెదతండ్రు లైనట్టి
యలసరోభూతమహాయోగులకును
ప్రత్యక్షు నైన గోపాలశేఖరుఁడు
సత్యసంధుఁడు జగజ్జనవశ్యకరుఁడు
శ్రీవామనుండు దక్షిణశంఖధరుఁడు
భూవినుతుఁడు గోపపురవల్లభుండు
శ్రీమంతుఁ డైన హస్తిగిరీశుఁ డజుని
హోమగుండంబులో నుదయించినట్టి

వరదుండునా నొప్పు వనమాలి కాంచి
నరుణపల్లవపాద! యఖిలైకవిభుఁడు
ధీరుఁడు వేగవతీతటాహ్వయుఁడు
సారసాక్షుఁడు శేషశాయి భూవిభుఁడు
పడఁతి మీపెదతండ్రి భక్తిసారుండు
చిడిముడిఁ దనుఁ బిల్చి చెప్పినయట్ల
యొనరించినట్టి యథోక్తకారీశుఁ
డనుపమకరుణాకటాక్షుఁడై యుండు
నిరవొందఁగాఁ బరమేశ్వరవిణ్ణ
గరమునంగలఁ డబ్జకరుఁ డెలనాఁగ!
చూపట్టు హాటకేశుండునాఁ బడఁతి!
యాపాండవులదూత యై కృష్ణసఖుఁడు
శిశిరోపవనపురిఁ జెన్నొందుచుండు
శిశిరాంశుబింబాస్య! శిశుపాలవైరి
కామపురంబునం గనుపట్టుచుండు
శ్రీమంతుఁ డనిశంబుఁ జిలుకలకొలికి
సురవంద్యుఁ డెలమితో జ్యోత్స్న్యందుఖండ
పురమున నొప్పుఁ గప్పురములచాయ
నీరధిశయనుండు నీరఘుపురిని
నోరామ! పాయకయుండుఁ బొంపెసఁగ

బడఁతి వర్షాకాశపతినాఁగ నందు
కొడుకు సంపదలమైకొని బిత్తరించుఁ
గామపురంబునం *గల్పరయనఁగఁ
గామిని విలసిల్లుఁ గామునితండ్రి
కలకంఠిరో! త్రివిక్రముఁ డూరఖంబుఁ
నెలకొని పాలించు నిగమవేద్యుండు
పురవైరినుతుఁ డష్టభుజకరుం డనఁగ
నరభోజనారి యెంతయు నొప్పు బాల
తిరునిన్నయూర వర్తిలుచక్రవర్తి
కరమర్థితోడ సైకతనిభశ్రోణి!
కూరిమి శ్రీపక్షికుండంబునందు
వారిదవర్ణుండు వామాక్షి మెలఁగు
†తోయమహీంద్రనాథుండు నా జగతి
వేయుభంగుల నొప్పు వీణావినోద
మానినీ! వినుము శ్రీమస్థలేశుండు
నానొప్పు నవదాత నలినలోచనుఁడు
కనకాంబరుండు సాగరమల్లనాథుఁ
డనువాఁడు విలసిల్లు హరిరాజమధ్య!
మనుజసింహుఁడు మున్ను మహిసప్తమునులు
పనిబూని గడియ దపంబు గావింప

*గల్పితనంగ †తోయమహీంద్ర

నటవచ్చి ప్రత్యక్షమైనట్టివాఁడు
ఘటికాచలేశుండు కలహంసగమన!
వీరలు తుండీరవిభులు కల్యాణి
చారుగుణోదారసౌభాగ్యయుతులు
కోమలీ! భక్తులం గూడి మాటాడు
స్వామి పుష్కరిణిపజ్జనె చెన్నుమిగిలి
యానందనిలయమై యనువొందుచుండు
యానందనిలయాఖ్య మగుమేడ నుండు
భూలోకవైకుంఠమున వేంకటాద్రి
నీలోకములనెల్ల నీడేర్పుకొఱకు
నలమేలుమంగ బాహాంతరసీమ
నెలకొల్పి నిఖిలావనీస్థలిలోన
శరణని వచ్చినజనులకు నిష్ట
వరము లిచ్చుచు గారవమున వెండియును
బంధురకరుణతోఁ బాగున పంగు
నంధున నంధుగా నలవరింపుచును
ననయంబు ననపత్యు సాపత్యు గాఁగ
ధనహీను ధనదుగా దయసేయుచుండుఁ
దరుణులు వలచు టందఱకును గలదె
పురుషులు వలతు రప్పురుషోత్తమునకుఁ

దెలియంగ నిచట ముక్తిని గడుఁ జూడఁ
గలవారిలోఁ జూడఁ గలవాఁడు వాఁడె
గోదాసతీ! వాఁడెగో! దానవారి
వేదగోచరుఁడు శ్రీవేంకటేశ్వరుఁడు
లతికాహ్రదంబున లావణ్యమూర్తి
లతికాంగి! యొప్పు నీలామనోహరుఁడు
అలగండకీ నదీప్రాంతంబునందు
లలన! యింపొందు సాలగ్రామవిభుఁడు
ఘనభుక్తి ముక్తులం గడిబెట్టి యమ్ము
ననవిల్తుతండ్రి మానారాయణుండు
తొయ్యలి ఘనవియత్పురిసేంద్రుఁడనఁగ
నయ్యచ్యుతుం డసురారి యొప్పారుఁ
దొలుత ధర్మములు సూతునికి సర్వంబు
దెలిపిన నైమిశాధిపుఁ డైనవాఁడు
యోగముద్రాకరుం డుత్పలనేత్ర!
నాగారిగమనుండు నలువొందుచుండు
*గంగాతటాక్రాంతఖండపురీశుఁ
డంగన! కలిదోషహారి యైయుండు
నరయంగఁ బురుషోత్తమాంధీశుఁ డనఁగఁ
గర మొప్పు ముద్దియ! కాళియభేది

*గంగాపుర

రాజాస్య! యష్టాక్షరము మౌనివరుల
కోజమై నుపదేశ మొసఁగివగురుఁడు
శౌరి శ్రీబదరికాశ్రమవాసుఁ డైన
నారాయణుఁడు జగన్నాథుండు చెలఁగు
గరుడాద్రివాసుండు కాంచనకశిపు
హరణుండు యోగముద్రాసనాయతుఁడు
నరసింహుఁ డనయమానవభక్తవరదుఁ
డిరవొందు నెంతయు నిభరాజగమన
కీరవాణిరో! విను కేరళపురిని
వీరరాఘవుఁ డన వెలయుచునుండుఁ
బోరిఁబోరి శ్రీపతిపురమధ్యమునను
నరసింహుఁ డనువొందు నరసఖుఁ డబల!
త్రిదశులు వెఱఁగందఁ దృణగుల్మలతలు
మొదలైనవానికి ముక్తి యొనర్చె
దానవాంతకుఁ డయోధ్యావల్లభుండు
జానకీపతి రామచంద్రుఁ డేపారు
మధురలో నెపు డష్టమహిషులంగూడి
మధువైరి కనుపట్టు మధుకరచికుర!
వ్రేతలతోఁగూడ వ్రేపల్లె శకట
పూతనాదుల నల్లఁ బోరిగొన్నవాఁడు

నలచింతయంతికి నపవర్గ మొసఁగి
నెలకొన్నసిరులకన్నియ బిటారించు
షోడశసాహస్రసుందరీమణులఁ
గూడి ద్వారక నెలకొనియుండు నెపుడు
కందర్పకోటిసంకాశమోహనతఁ
జందనగంధి! వాసవవంద్యుఁ డొప్పు
బలసోదరుఁడు నిచ్చ శాయకయుండుఁ
గలశాబ్ధిలో హేమకలశవక్షోజ!
వైకుంఠపతి పరవాసుదేవాఖ్యఁ
జేకొని పరముక్తిసీమఁ బాలించు
వ్యూహాదు లైన పద్మోదరమూర్తు
లాహరితనువున నవతారమొందు
మానుగా నలమేలుమంగావిభుండు
తానయై శ్రీరంగధామంబునందు
నజునకుఁ బ్రత్యక్ష మైనట్టివాఁడు
భుజగపుంగవతల్పమునఁ బవ్వళించి
వెలుఁగొందుచుండుఁ గావేరినెన్నడుమ
సలలితచంద్రపుష్కరిణిచెంగటను
మగువ కల్హారదామకశోభిభుజుఁడు
మృగమదపుండ్రముఖేందుబిహ్నుండు

కంతుకంతుఁడు జగత్కల్యాణమూర్తి
కాంతోపయంతనాఁ గరమొప్పు ననుచు
వినుపింప వారల విభవచరిత్ర
మనువొంద విని విని హర్షించి మిగుల
నభిరామనాయకుం డగుశౌరి సిరుల
కభినవోత్సవలీల నలరి యుప్పొంగి
సుందరనాథునిసోయగంబునకు
నందంద వెఱఁగంది యతనికిఁ జిక్కి
శ్రీవేంకటేశ్వరుచెలువంబుకలిమి
భావించి పులకించి భావంబు కరఁగి
యంగనానయనమోదాశ్రుపూరములు
తొంగలి రెప్పలతుద నాటుకొనుచు
నరుదందితన్మయయై పెద్దతడవు
పరమపావనియుఁ బోలెఁ బరచింత లుడిగె
సర్వంబు నెఱుఁగు నాజగదేకమాత
సర్వేశుఁ దగులు టాశ్చర్యమే తలఁప
నావంటిపామరునకు నైన నతని
సేవింప నతనికిఁ జిక్కు డెందంబు
అంత నాలలితాంగి యంతరంగమునఁ
గొంతధైర్యము దెచ్చుకొన్నది యగుచు

రంగేశువైభవరాజసంబులకుఁ
బొంగి యాతనికి నబ్బురమంది చిక్కు-
ముదమునఁ దనతండ్రిమోము వీక్షించి
విదితంబుగా రంగవిభు చరిత్రములు
విన విన వీనులవిందు లయ్యెడిని
వినుపింపు నాకు సవిస్తరంబుగను
అన విని భట్టనాథార్యుఁ డాతనయుఁ
గనుఁగొని పలికె నగ్గలమైనకూర్మిఁ
బద్మాసనుఁడు మున్ను పాలమున్నీటి
పద్మాక్షు గుఱిచి తపంబు గావించి
బహువేదశృంగంబు ప్రణవాత్మకంబు
మహితంబు నైన విమానంబుతోడఁ
బంకజాక్షుఁడు శేషపర్యంకుఁ డగుచుఁ
బంకజాసనునకుఁ బ్రత్యక్ష మయ్యె
నైన నయ్యసమాన మగువిమానంబు
తోనఁ గైకొని వేగ తోయజసూతి
సత్యలోకమునకుఁ జని నిజవసతి
నత్యంతసంకలితాత్ముఁ డై నిలిపి
పూజ దప్పక వివిధోపచారములఁ
బూజ సేయుచు నుండి పుష్కరాత్మజుఁడు

సత్రంబు సలుప నచ్చటికి దేవతలు
ధాత్రిఁ గల్గినయట్టితపసులు సనఁగ
వారితోఁ గూడ నిక్ష్వాకుండు నేగి
సారసాసనుమేటిజన్నంబుఁ జూచి
యతనియింటను విమానాంతరసీమఁ
బ్రతిలేని యారమాపతిని సేవించి
చలపట్టి యతనిఁ బ్రసన్నుఁ గావించి
యిలువేల్పుగాఁ గొల్తు నిలలోన ననుచుఁ
గనకగర్భునిచెంతఁ గ్రమ్మఱ నిలకు
ననిపించుకొని వచ్చి యతిఘోరతపము
నొనరించి యారమాయుతునిఁ బ్రత్యక్ష
మొనరించికొని యంత నుల్లసింపు మను
దనయేలు నాయయోధ్యాపురంబునకుఁ
గొనివచ్చి నిజభక్తిఁ గొలిచె నంతటను
గ్రమమున నలదశరథునిపర్యంత
మమితభక్తిని గొల్చి రతనివంశజులు
ఆవిష్ణునిజరూప మగు రామవిభుఁడు
రావణుఁ జంపి వారనివేడ్కతోడ
ధరణిజతో నయోధ్యకు నేగుదెంచి
నరసాత్ముఁడై విభీషణుని మన్నించి

తానైన యాశేషతల్పుని నొసఁగి
మానుగాలంకకు మగుడఁబంపుటయుఁ
గోరియాదేవుఁ గైకొని విభీషణుఁడు
బోరన నిజపురంబునకు నేగుచును
బగలింటిసంధ్యఁ దీర్పఁగఁ బూని యమల
యగునట్టి సహ్యకన్యకతటంబునను
సైకతభూమి నాజగదీశు నునిచి
యాకవేరజను సంధ్యావిధుల్ దీర్చి
యుత్తటంబున నున్న యాదేవు మగుడ
నెత్తిన నెంతైన నెత్తరాకున్న
ననయంబు శోకించు నాభక్తుఁ జూచి
యనియె శ్రీహరి మింట నశరీరివోలె
నీయెడ శోకింప నేటికి వలవ
దియ్యేటినడుమ నా కింపుపుట్టెడిని
జటులవైఖరుల నీచంద్రపుష్కరిణి
తటమున ననుగూర్చి తప మాచరించు
వరగుణోన్నతు ధర్మవర్మఁ బ్రోచుటకుఁ
బరమపావనము లై పరఁగు నిచ్చోటి
నవతీర్థములనుండి ననుఁ గూడి మౌని
నివహంబు నెల్ల మన్నించుట కిచట

ముదమున లంకాభిముఖుఁడనై శేష
మృదులభోగమున నర్మిలి యోగనిద్ర
నుండెద నీలోన నుడివోనికరుణ
నుండెద వెఱవకు మోవిభీషణుఁడ !
యని యమ్మహాత్మునిజావాసమునకు
ననిచి యచ్చో నిల్చి యారంగవిభుఁడు
కరమర్థిఁ జంద్రపుష్కరిణిచెంగటను
సొరిది లోకములఁ బ్రోచుచు నున్నవాఁడు
ఆతఁడు చోళకన్యకరమాంశజను
బ్రీతిమై నిచుళలోఁ బెండ్లియై జనులు
జగతిమైఁ దను సౌమ్యజామాత యనుచుఁ
బొగడంగ మిక్కిలిఁ బొలుపొందువాఁడు
సరవి నవగ్రహచక్రంబులోన
నరుణకైరవమిత్రులను వొందుపగిదిఁ
బ్రతిలేని యాతిరుపతులలో నాగ
పతిశైలరంగముల్ భాసిల్లుచుండు
మెలఁగెడు నూటయెనిమిదితిరుపతులు
నలరంగ విభునివిహారసౌధములు
వెఱఁగైన యారంగవిభుమహామహిమ
మఱి వేల్పులకు నవాఙ్మనసగోచరము

అని తండ్రి రంగనాయకుని వైభవము
వినుపింపఁగా నీలవేణి మోదంచి
రవికాంతి గనినసారసముచందమున
నవిరళానందమయాంగయై పొగడి
యంతరంగంబున నారంగవిభుని
జింతించి ధ్యానంబు సేసి వేమరును
నఖిలంబు తన్మయం బనుచు భావించి
యఖిలైకమాత తదాసక్త యగుచు
జనకునిఁ గాంచి హస్తంబులు మోడ్చి
యనియె నీయిలఁ బుట్టినట్టికన్యలకుఁ
బ్రతిలేనిశ్రీపతిఁ బతిగా వరించు
గతి యెద్ది యనుఁడు నాకల్యాణిఁ జూచి
యక్కంతుజనకునకై కంతుబారిఁ
జిక్కి వ్రేతలు మార్గశీర్షవ్రతంబుఁ
గావించి కృష్ణునికాంతలై రీవుఁ
గావించి తేని నిక్కంబుగా నిపుడ
శ్రీవధూనాయకుఁ జెట్టఁబట్టెదవు
నావుఁడు జనకునానతిఁ బూని గోద
తనలోన నెంతయుఁ దద్వ్రతాచరణ
మున కుపాయము గ్రమమున వితర్కించి

మానసంబున రంగమందిరుం జేరి
యానోము తానోమి యానోముకరణిఁ
బనుపడ గోపికాభామను దానె
యని తలంచుట యది యాచరించుటయు
వెలయు ముప్పదివాట విశదమై మిగులఁ
దళుకొత్త నొకప్రబంధంబుఁ గావించె
మఱియు నాతనిమీఁదిమమత పెల్లొదవఁ
జెఱకువిల్తునితూపుచెరకు లోఁగాక
నలినాక్షుపై నూటనలువదిపాట
వలనొక్కకావ్యంబు వరుసఁ గావించి
వెండియు శ్రీరంగవిభునిపైఁ బ్రేమ
కొండలై కొల్లలై కొలఁదికి మీఱఁ
దలిదండ్రు తెలమిమైఁ దనుఁ బిల్వ మాఱు
పలుక నత్తఱి రంగపతి యంచు గ్రుక్కఁ
గనుఁగొన్న యది యెల్లఁ గావేరి యనుచుఁ
గనుఁగొలనబ్జపుష్కరిణి యటంచుఁ
గనకచేలాంకువిగ్రహముల వేలిఁ
గనుఁగొన్న శ్రీరంగకాంతుఁడ యనుచుఁ
గనుఁగొల నేయిల్లు గన్న విమాన
మనుచు నెక్కడఁ గన్న యది రంగ మనుచుఁ

దలఁపుచు మది నన్యథాబుద్ధితోడ
నలరంగధామునియందు నే తవిలి
శ్రీరంగనిలయుండు చెలిమిమై నన్నుఁ
జేరంగవచ్చి మచ్చికతోడ ముద్దు
గారంగఁ దనుఁ దనకరముల నింపు
గూరంగ నెలమి పైకొనునొక్కొ నన్ను
హత్తి నాజవ్వన మనునిధానంబు
రిత్తపుచ్చక తనరించి కైకొనునె
యని తదాసక్తయై యలరులసెజ్జఁ
గనుమూసి నిద్రింపఁగా నొక్కనాఁడు
శ్రీరంగపతి కృపాసింధుఁ డేతెంచి
సారంగనయన ముచ్చటవాయఁ గదిసి
సరసకళావిలాసములఁ బెంపెసఁగ
మరుకేళిఁ దేల్ప నమ్మానినీమణియు
నసఁగి పెనంగి ప్రత్యక్షమా దేవు
నొనగూడినటువలె నుండి మేల్కాంచి
కలగా నెఱింగి వెగ్గలమైనరంగ
జలజాక్షువిరహంబు సైరింపలేక
దారుణకందర్పతరవారిదారి
బారికి నోడి నిబ్బరమైన తమిని

హారంబుమీఁద నాహారంబుమీఁద
నారామకేళీవిహారంబుమీఁదఁ
బ్రియ మోసరించి పొంపిరివోవుమేని
భయదకందర్పతాపము నీఁదికొనుచు
సవరనిమందారశాఖయాదమున
నవచంద్రరేఖచందమున దీపించి
యిజ్జాడఁ బెరవార లెఱఁగెద రనుచు
లజ్జించి తలిదండ్రులకుఁ జెప్ప నోడి
కమలాక్షు చామరగ్రాహిణియైన
కమలకోమలి యనుగ్రహపేరి తనదు
నెచ్చెలి తనతోడ నెఱి నేగుదెంచి
యచ్చట మనుజకన్యావేష మంది
యున్నట్టిచెలియు నెయ్యారులైనయట్టి
కన్నియల్గొలువ నాకాకకోర్వమిని
మాకందతరుసుషమాకందకుంద
శాకోటతటవికస్వరపికస్వరము
పూగపున్నాగకర్పూరనారంగ
నాగరంగోత్తుంగనాగకేసరము
రాజితచంపకారామంబుఁ జొచ్చి
రాజీవలోచనారాజితోఁగూడ

మెలఁగుచు వనములో మెలఁగుచునుండి
కలకంఠమధుకరకలకంఠసమితి
కోలాహలంబు దాకొన్న సైపమిని
హాలాహలం బని యాలింప నోడి
చెలులు గానుక లిచ్చు చెంగల్వతావి
యలగులు మరుతూపు లని యంట నెఱచు
విరిదేనియలఁ జూచి వికచాంబుజాస్త్ర
శరహతవిరహిరక్తము లని యలికి
కాళింది మును గోపకాంతల శౌరి
పాలించుచందంబుఁ బడఁతి భావించి
తాను నాగోపకాంతాభావ మంది
పూని తదంబరంబులు మ్రుచ్చిలించి
మును కుందతరుశృంగమున యున్నయతని
గనుఁగొని శిరముపైఁ గరములు మోడ్చి
యియ్యెడ మాచీర లిమ్ము వేవేగ
నెయ్యమారఁగ నని నిక్కి మ్రొక్కుచును
జెలిమిమై నెపుడువచ్చెదవు నీ వనుచు
నెలనాఁగ హరిరాక కెదురుచూచుచును
గోటికి ముత్తెంపు కొలుచుమీఁదటను
సారెకు జానకీచక్రంబు చూచి

వెండియుఁ దనవనవీథిలోనుండు
గండుగోయిలఁ బెక్కుగతుల నంకించి
తనపతియగు రంగధాముఁ దెచ్చుటకిఁ
జనుదేరఁ గొల్చినజాడతో నుండు
కాకున్న నీకన్నగతిని వేవేగ
నేకాననైన నీ విపుడు పొమ్మనుచుఁ
బలుమఱు హరిబాళిఁ బడి తాప మొంది
యలయుచు నిదురించు నలకలలోనఁ
బంబినతమి వేయుభంగులతోడ
నంబుజోదరుఁ బెండ్లియాడు మేల్కాంచి
తలఁపులో వెండియుఁ దన్మూర్తిఁ దలఁచి
బలసోదరుని కేలి పాంచజన్యంబుఁ
గనుఁగొని శ్రీరంగకాంతునిమోవి
యనిశంబుఁ జవిచూచు నాయధరంబు
కపురంబుతావియో కమలవాసనయొ
యుపమింపఁ దియ్యనై యుండునో చెపుమ
యని యెన్ని యతనిబింబాధరామృతము
మనమునం గ్రోలి నెమ్మదినుండు మఱియు
ముంగలి తొలుకారుమొగులు వీక్షించి
యంగన తను నేలు మని చెప్పు మనుచు

నా వేంకటాద్రీశుఁ డగుశౌరికడకు
వేవేగ దూత గావించి తా ననుపుఁ
జిగిరించుకోర్కె నెచ్చెలుల వీక్షించి
యోగి నన్ను మరుబారి కొప్పింప నేల
ఖగరాజశైలరంగద్వారకాదు
లగునట్టితిరుపతులందు నింపొంద
భావజాలము తాపముఁ జెందకుండ
వేవేగ నను మీరు విడిచిరం డనుచు
గట్టిగా హరి తనకరపల్లవంబు
పట్టి కంకణమందు పతిగాఁ దలంచి
తనకేల మిగుల నిద్దపుశంఖ మలర
తనకేలిశంఖంబు తన కేల యనుచుఁ
గేలిమై బలిదైత్యు కేలికంకణము
చాలక నాదుహస్తంబుకంకణము
నడిగెడి నితఁ డేమి యని చాల నవ్వి
నుడివి బాష్పములు కన్నుల నిగిడించు
రాముఁడైనట్టి శ్రీరంగనాయకుఁడు
రామకై పూని వారాశి బంధించి
ప్రళయకాలమునఁ గోల్పడిపోవు భూమి
నలమహాకిటిమూర్తి యై యుద్ధరించి

తనుఁ గోరియున్న వైదర్భికై మున్ను
మొనసిన శిశుపాలముఖుల దండించి
పరచింత లుడిగి నిర్భరవృత్తిఁ దనదు
చరణపద్మంబులు శరణొందునట్టి
దంతిపాలస్త్ర్యగౌతమసతీవిహగ
కౌంతేయసుతులాదిగాఁ గలవారిఁ
బాలించినట్టి శ్రీపతి రంగనాథుఁ
డేలకో నను నింత యెరపుగాఁ జూచె
నలకలలోన న న్నంగజకేళి
నలుకలు దీర్చి నాయలుకలు దీర్చి
మొనసి నిమేషంబు నెడఁబాయ నిన్న
నని బాస యిచ్చి తా నరిగి రాఁడయ్యె
డక్కులరేనిమాటలు పల్కువార
లెక్కడఁ గల రతం డేమికావించుఁ
దహతహ లేల యాతనిసద్విజిహ్వా
సహవాస మీరీతి సవరించెఁ గాక
యని ఝుట్లు దూరుచు నాకోమలాంగి
మనసిజువేడిఁ గ్రుమ్మరుచున్నయపుడు
వెడవిల్తునెరప్రొద్దువిరహంపుటెండ
వడదాఁకి యున్న చెల్వను విలోకించి

చెలువెల్ల వెఱఁగంది చేర నేతెంచి
పలుమఱు నాయింతిభావంబుఁ జూచి
యేమొకో యీచంద మేటికి మున్ను
రామొకో వచ్చి యారామకోణముల
రామకోరికలు వారకతీర్చి మగుడఁ
బోమొకో యేటి కీపొలఁతి కీవేళ
నాటలు మనతోడ నాత్మ వేఱొకటి
మాటలు మనవంక మన సొకవంక
నగిలియున్నది యెట్టిధవునిపై మనసు
నగిలియున్నదియొ యీతరుణికి ననుచుఁ
గొమరొందు చెంగల్వకొలని చెంగటను
సమకొన్నగొజ్జంగిచవికెనెన్నడుమఁ
బన్నీటికాల్వడాపలఁ గప్పురంపుఁ
దిన్నెపై నెలచట్టుతిన్నెమీఁదటను
బలుచగాఁ బుప్పొడిపరు పొనరించి
చలువగాఁ దలిరుపచ్చడ మప్పళించి
చెలగెడు నాపూవుసెజ్జపైఁ జెలువఁ
జెలువార నునిచి నెచ్చెలులెల్లఁ గూడి
పన్నీటికేల రెప్పలమీఁదఁ దుడిచి
చన్నారు వలిగంపుఁజెంగావి గట్టి

కలయంగఁ బన్నీటఁ గపురంబుతోడఁ
గలపనసేసిన కలపంబు మెత్తి
తుళకింప నుదుటఁ గస్తురిబొట్టు దీర్చి
వెలిదమ్మిపీవన వీవ నావేళఁ
జిలుకవారువము కెంజిగురునారంజి
తళుకుగల్వలజోడుతమ్మిబొమ్మికము
చెఱకుసింగిణియు గొజ్జంగి కేవడము
దరమైనవిరియంపతరకసంబులును
నలవడ నంగజుం డరుదెంచి పొంచి
నిలువుగన్నులవిల్లు నారినెక్కుద్రోచి
చిమ్మచీఁకటినింపు శింజిణిదండి
తుమ్మెదగరిపూవుతూపు సంధించి
సెలవులనైదింట నిలిచి నేరుపున
లలిమించి కదిసి వోలము ముంచి పొంచి
తీరుగాఁ దెగనిండ దిగిచి డెందంబు
దూరి పారఁగనేసి తోన యార్చుటయు
సకియపాలిండ్లపైఁ జందనచర్చ
తుకతుక నుడుకంగఁ దొడఁగెఁ దాపమున
నువిదకుఁ గనుదోయి యొప్పె నావేళ
రవి దేరకొన్న కైరవములభాతి

సురుగులై చూపట్టె సూనంబులెల్ల
నరులెల్ల నీలంపునరులజాడయ్యె
నప్పు డాసఖులెల్ల నాపువ్వుఁబోఁడి
తప్పక చూచి యెంతయు విన్నఁబోయి
కనుఁగొంటిరే కల్వకంటి యున్నట్టి
యునికి యిందుఁగూడి యొనరించినట్టి
యుపచారవిధుల నెయ్యురు బగసేయ
నిపుడు క్రమ్మఱ మన మేమిసేయుదము
వెడవింటివాఁడు గర్వించి యిప్పాట
నోడ తెఱుఁగక మెఱయుచునున్న వాఁడు
పిలుచఁ గోవెల యన్నఁ బెంపుడుఁబేయ
కెలయు గీరంబు మిక్కిలి వాతరట్టు
తలపోయ నీతుమ్మెదలుగూడ గొట్లు
మలయమారుతము ద్రిమ్మరిదిప్పకాయ
యెవ్వరి మన మింక నిట వేఁడుకొంద
మివ్వాలుగంటికై యేమిసేయుదము
అని శీతలక్రియ లాచరింపుచును
గనకవిగ్రహ యనుగ్రహ చేరవచ్చి
కన్నియ లాలించి కరపంకజమునఁ
గన్నీరు డించి యంగములెల్ల నివిరి

జాఱినపయ్యెదఁ జక్కఁగా నొత్తి
మీఱినతాపంబు మెల్లంబుసేసి
యీతఱి నీమది నెసఁగినకోర్కి
నాతోడఁ జెప్పవే నాతోడ! నీవు
ఎక్కడఁబోడమింప నేల కొంకెదవు
నిక్కంబు చెప్పవే నీయానయట్ల
కాక బొందులు వేఱె కాని ప్రాణంబు
లేకంబులైయుండు నిద్దఱికెపుడు
నని కూర్మిఁ గొసరి యొయ్యన నొత్తియడుగ
నునుసిగ్గు వాలుగన్నుల నామతింపఁ
జెప్పనుంకించు లోఁ జిప్పిలునానఁ
జెప్పనోడుచు నరచెప్పి గ్రుక్కుచును
దనుదానె యొకకొంతతడవున కిందు
కొని ప్రియసఖ దేరకొని యేకతమున
నీతోడునీడనై నీమాట మీఱ
*నేతఱి నేర నే నెంతగానైన
వినవె నాకలలోన వెన్నుఁ డేతెంచి
ననుఁ గూర్మి నాలింగనమున లాలించి
మరుకేళిఁ దేల్చి వేమఱుఁ జెప్పరాని
సరవులు నీరానిచనవులు నొసఁగి

* నేతు నేయో౽త్రైవ నీలాహివేణి.

యనిశంబు నన్నుఁ బాయ నని తలం జేయు
యొనరింపఁ గడునమ్మియుండి మేల్కాంచి
యడపక యది మొదలై వానిబాళిఁ
బడి చిత్తజునిబారిఁ బడి యింటిలోన
నెక్కడ నింటివా రెఱుఁగెద రనుచుఁ
గ్రుక్కుచు లోలోన గుబ్బతిల్లుచును
నుండితి నిన్నాళ్ళు నొకరీతి నింక
నుండు టేగతి వాని నొనగూడ కింతి
యని చకోరములు నీరాడి జాడించు
ననుపునం గన్నుల నాను బాష్పములు
తొంగలి రెప్పలతుద జాఱి మీఱి
పొంగారుకుచకుంభములమీఁదఁ దొరుఁగ
నున్నకోమలిఁ జూచి యూరార్చి పిదపఁ
దిన్ననిపలుకులం దెలివి నొందించి
యింతమాత్రమునకు నేటికి నీకు
వంతలఁ బొంద నోవనజాయతాక్షి!
నీవునోమిననోము నిక్కమై నీకు
భావింప శ్రీరంగపతి పతి యగును
ననుచు నూరార్చి యయ్యతివఁ దోకొనుచు
ననుఁగుఁజేడియలతో నరిగె నింటికిని

యంతట నొకనాఁడు హరిచిత్తుఁ డాత్మ
జింతించి రంగేశు సేవింపఁ గోరి
ఆసతిఁ జతురంతయానాధిరూఢఁ
జేసి యెంతయువేడ్క శ్రీరంగమునకుఁ
జనువేళ నాకన్య జనకునిం బిలిచి
యనియె శ్రీరంగనాయకునిగోపురము
నెచటికిం గనవచ్చు నేవేళ నప్పు
డచటఁ బల్లకి డించు మన నమ్మతించి
ఘననదీశైలసంఘంబులు గడచి
చనుదెంచి నిజశిష్యసహితుఁడై యంతఁ
దుదలువిప్పక విప్పఁదొడరుచు గడలు
మృదులకోరకముల మెదలుతుమ్మెదలు
నించువిల్తునికేళి నెలదమ్మియుండ్ల
నించువేడుక రమియించి చంచువులఁ
జించి కొమ్మలకుఁ గొంచెపుమృణాళములు
కొంచక యొసఁగెడుకొంచలంచలును
లోలంబులైన కల్లోలడోలికల
నోలి నూఁగుచుఁ గేలి నొలయుచోటులకు
నవలచెందొవలలో నలరుతేనియలఁ
దవిలి యందిచ్చు నిద్దంపుజక్కవల

వలఁగొన్న నల్లగల్వల వాలుమీలు
పొలయంగ వెలయు పుష్పాళితెట్టువలు
పలుమఱుం దరులఁ జొప్పడు నాగపూగ
మలయజంబులతావి మలయు తెమ్మెరలు
కాకమైఁ బోకమోఁకల నూఁకి దరుల
పీఁకమై గోరాడు ద్విరదదంతములు
తాఁకుల నంతరాంతరము లైనట్టి
వ్రేఁకంపునెలచల్వ నెడదనిచ్చెనల
జలకేళి సవరించి సఖులతోఁగూడ
విలసిల్లి యేగడు వేల్పుబైదలులు
కలకలమను పాదకమలమూలముల
మలకలసొమ్ము లుమ్మడి నొప్పమిగుల
వలవెలువడుజక్కవలరీతిఁ బయ్యె
దలఁ బాసి కుచపర్వతములు గీఁటాడ
నాలోలకర్ణభూషావళుల్ గండ
పాలికాతటములఁ బంజళ్ళ ద్రొక్కఁ
దరణిబింబము లభ్రతలముల నొప్పు
కరణి గ్రొమ్ముళ్ళు బంగరుబొట్టులమరఁ
బసనైన తముమించుపాలిండ్లఁబోలు
పసిఁడికుండలు వట్టి పరతెంచుచున్న

ద్రావిడాంగనల నెంతయు నొప్పనొప్ప
కావేరి దాఁటి రంగపురంబుఁ జేరి
తఱచైనద్రవిడవేదముల వేదములఁ
బెఱమాట వినరాని పెనువీథిఁ గడచి
మలయజయుతమైన మంచిపన్నీటి
కలయంపి గలగృహాంగణములు దాఁటి
యారయ దామోదరాహ్వయం బగుచు
శ్రీరమాయౌవనశ్రీలఁ జొప్పడుచు
నుడురాజకలశమై యొప్పారుచున్న
పొడవైన తూర్పుగోపురము సొత్తేర
నంతకుమున్న యయ్యలివేణి రంగ
కాంతుని చెంతకు గగనమార్గమున
నరిగియుండుటఁ దెలియక భట్టనాథుఁ
డరుదారఁ దనపట్టి యనుమాటఁ దలఁచి
పల్లకి డింపించి పరమానురక్తి
నల్లనఁ దనుజాత నంకించి పిలిచి
పంజరం బెత్తి లోపలఁ జిల్క లేని
పంజరంబునుబోలె పట్టి లేకున్న
యానంబుఁ గనుఁగొని హా యంచుమూర్ఛ
నూని తెప్పిరి మఱియును విచారించి

మదిలోన రంగేశుమాయగా నెఱఁగి
గుదిగొన్న నెవ్వగం గ్రుమ్మరిల్లుచును
పాయనికూర్మిచే బాష్పంబు లురులఁ
దోయజోదరు నాత్మ దూరి యిట్లనియె
సకలంకనిజకీర్తివై నీతి దొరఁగి
యకట! నీకిటు తగునయ్య రంగేశ!
యీరీతిఁ దొంగిల నీకొమ్మ గోప
నీరజాక్షులనవనీతమే తలఁప?
బలిమిఁ గైకొన రాజబాలికామణులె ?
తలపోయ కిటు సేయఁ దగునె? గోపాల!
మున్నుగా జనని యీ్రముచ్చిలువిద్య
వెన్నతో నిడినదే వివరించి చూడ
వనజాక్షి వలసినవాఁడ వైతేని
ఘనతమై మాయింటికడ కేగుదెంచి
యడగి చుట్టరికమే పారంగ సేస
యిడి నీవు గొనిపోవుటెంతియు కాక
జగదేకసాక్షివై సర్వనాయకుఁడ
వగునట్టి నీవ యన్యాయంబు సేయ
మితిలేని మున్నీరు మేరమీఱంగ
నితరులు వారింప నెట్టు లోపుదురు?

అనుచు శ్రీరంగనాయకునిసన్నిధికి
జనుదెంచి పాదాంబుజములపై వ్రాలి
తొరఁగెడి కన్నులతోయపూరములు
చరణాంబుజముల మజ్జన మాచరింప
వనజాక్షునాజ్ఞ శ్రీవరచిత్తకన్య
తనతండ్రిశోకంబుఁ దరియింపఁ దలఁచి
యమలనాగేంద్రశయానుఁడై యున్న
కమలాక్షు వామభాగమునందు నుండి
కడునొప్పు నీలమేఘములోననుండి
వెడలుశంపాలతవిధమున వెడలి
కంకణము శిరుచు ల్గడలుకొనంగఁ
బంకజానన పాణిపల్లవం బెత్తి
యన్న! నీకేటికి నడల నిచ్చోట
నున్న నన్నిటు చూడు; మోతండ్రి! యనినఁ
దోన శ్రీరంగనాథుఁడు తెలిగన్ను
గోనల నమృతంబు గులుక నిట్లనియె
నడలకు నీవన్నయట్ల నీయింతి
కడకుఁ బసిఁడిటెక్కెల తేజి నెక్కి
నను పార సకలసన్నాహంబు మెఱసి
చనుదెంచి నీకూఁతు జలజాతనేత్ర

సురలు నచ్చరలును జోద్యంబునంద
వరియింతు నీచెలువను సొంపు మీఱ
వలవనిశోకంబు వలదు క్రమ్మఱను
బొలఁతుకఁ దోకొనిపోయి రమ్మనిన
నలరి శ్రీరంగనాయకుపాదపద్మ
ములకు సద్భక్తిని మ్రొక్కి యగ్గించి
కూరిమిఁగోఁ దనకూఁతుఁ దోకొనుచు
భోరున నిజపురంబున కేగుదెంచి
యనఘు భూమీశు లోకైకపంకేజ
దినమణివల్లభదేవు రావించి
యరవిందలోచనుం డాత్మసంజాత
వరియింతు ననుటయు వరుసతోఁ దెలిపి
యెన్నిక మఱియు నేమేమి గావలయు
నన్నియు సమకూర్పు మని సమకట్టి
పనిచిన నరిగి యాపాండ్యభూనాథుఁ
డనుపమకనకరత్నాదివస్తువుల
రమణీయమౌక్తికరంగవల్లికలఁ
గమనీయకాంచనకదలికాతతుల
సిరిమించుపురముఁ గైసేయించి మగుడి
యరుదెంచి యెఱింగింప హరిచిత్తయోగి

పనిఁబూని సకలశోభనవస్తువులను
నొనర నాయితపఱచుచుండె నున్నంతఁ
జక్కని వేంకటశైలనాయకుఁడు
చొక్కించుచూపులసుందరేశ్వరుఁడు
యెపుడు గోదాసతియెద నుండు నచుచుఁ
దప మొనర్చినవటధామమూర్తియును
నొకటియై యొంతయు నొప్పారుచుండఁ
జికిలిలేనగవుల శ్రీరంగవిభుఁడు
తెలిపాపసమకట్ల తేజిపై నెక్కి
తొలఁగక నిత్యముక్తులు చేరి కొల్వ
ఫణమణిద్యుతులు దిక్పటలంబుఁ బొదువ
ఫణిపతి ముక్తాతపత్రంబుఁ దాల్ప
మఱి గంధవాహుండు మకరవాహుండు
ముఖులైన చామరములు పూని వీవ
చెలరేఁగి భానుండు శీతభానుండుఁ
దళుకొత్తు తాళవృత్తంబుల వీవ
హరుఁడు శచీమనోహరుఁడు ముంగలిని
దరమిడి తోత్రవేత్రములంది నడువఁ
గేలి నాసురరాజు కిన్నరరాజుఁ
గాళాంజిహడపంబుఁ గైకొనినడవఁ

బెక్కు చందంబులఁ బెక్కు చందములు
గ్రక్కున వందిమాగధ*వృత్తి గొలువ
నరసురాసురయక్షనాగగంధర్వ
వరులు సేవింప నావనజలోచనుఁడు
నేతేర నపు డెదు రేగి యాయోగి
యాతతభక్తిమై నడుగుల కెరఁగి
సకలోపచారము లొనరించి భక్త
నికరంబుతోఁ గూడ నిజగేహమునకు
నాకంజలోచను నతిసంభ్రమమునఁ
దోకొనిపోయి బంధురపీఠి నునిచి
యలవడ సోపానలయిన వల్వాడఁ
జెలు లంత నాహారిచిత్తపుత్రికిని
గుంకుమ నలుగిడి గొజ్జంగినీరు
పొంకంపుఁబసిఁడితంబుగలచే ముంచి
సరగున మంగళస్నానమాడించి
తరుణికి జిలుగారుదడిసుపు లిచ్చి
వెలఁది చుక్కల వికవిక నవ్వుచుండఁ
దెలిమించుమెఱుగుముత్తియపు గొండెముల
గనకంపుఁజెరఁగులఁ గనుపట్టుపట్టు
జినుగుదువ్వలువ కుచ్చెలవట్టికట్టి

*వరుల్

మొగముగబ్బునగూర్చి మొగిసినవిశల
భుగభుగమను గందవొడి మేన నలఁది
నొగినల్లమొగులులో నొదిగి తారకల
పగిది క్రొవ్విరులు లోఁబడ బిటారముగ
మినుకారుగండుతుమ్మెదతెక్కముబ్బఁ
దనికెడుకురుల బిత్తరముగాఁ దురిమి
వెన్నుపై నెడమించు వేడించుకరణిఁ
గ్రొన్ననవిరిదండఁ గ్రొమ్ముడిం జుట్టి
పొగరారు నెరనమ్మిపురివిచ్చుపగిది
మొగలిరేకులు వింతమురువుగాఁ జెరివి
యసమాననవదన చంద్రాంకురం బనఁగఁ
బసనిముత్తియపుఁబాపటచేరుగిల్చి
సారెకుఁ దనుమించి చనుకాంతిఁ బొదలు
నీరసంబును వదనేందుబింబమును
గచభారరాహువు గబళింపకుండ
రచనఁగాఁపిడినచక్రంబులో యనఁగ
మూలలెన్మిదియైన మొగమానికముల
డాలించువిమలతాటంకముల్ పూని.
తెలిదమ్మికొనలను దేఁటినూగెసఁగు
కలికిబాగులసన్న కాటుకఁ దీర్చి

మదనుండు ముక్కుసంపఁగిలాలమున
నొదవించుకపురంపుటుండయో యనఁగఁ
గరిరాజవరదుని ఘనకీర్తిఫలము
కరణి నింపొందుముంగరఁ గీలుకొలిపి
యలసయానముల రాయంచలం గెలిచి
పెలుచఁ బెట్టినవాదు పెండేర మనఁగఁ
గమలాప్తబింబంబుగతి నొప్పుమణుల
రమణీయ మగునూపురముఁ బొందుపఱచి
కమలమూలములఁ గంకణగణం బమరు
క్రమమున రత్నకంకణములు దొడిగి
ఘనతరశైలశృంగంబులమీఁదఁ
గనుపట్టు సెలయేటికాలువ లనఁగ
ననుకుగాఁ గస్తూరి యలఁదినగుబ్బ
చనుదోయిపై *బన్నసరములు వైచి
నలినారిపైతారనకరాంక మొప్ప
నలువునం గస్తూరినామంబు దద్ది
చెలులు నేరుపునఁ జూచినకల్వలతిక
చెలువున నిల్లు గైసేసి తోతేర
దినకరచంద్రులు. తెరవట్టిరపుడు
తనుజాత నయ్యోగిధవుఁడు తోతెంచి

*పంచ

మకరకుండలునకు మధుపర్క మొసఁగి
సుకుమారి నిచ్చె కృష్ణునకు నవ్వేళ
సురలోకవరుమంత్రి సుముహూర్త మనిన
సిరుపు రొండొరుమోము వీక్షించుతఱిని
జలజాక్షి మున్నుగా సగుడజీరకము
చెలఁగి రంగేశ్వరుశిరమున నిడియెఁ
గవమొగుళ్ళను జంద్రికలు పర్వినట్లు
తవిలి యొండొరులపైఁ దలఁబ్రాలు నించి
కరకల్పశాఖలం గనుపట్టువిరుల
సరవిముత్తియపుసేసలు దోయిలించి
గట్టిగా నాగమోక్తప్రకారమున
గట్టిరి హస్తకంకణము లొండొరులు
నలవధూవరులఁ జయ్యన దివ్యరత్న
సలలితం బగుపెండ్లిచవికెమీఁదటను
బనుపడ గొనబు చూపట్టునుత్తరపు
కొనలుగా వేయుచుంగులచేలవఱచి
చెలువొందుపీఁట నాసీనులం జేసి
జలజసంభవుఁడు శాస్త్రప్రకారమున
ననలుని నెలకొల్పి సాంగంబు గాఁగ
మనమార లాజహోమములు సేయించి

యలవధూవరులు హోమాగ్నికిం బ్రేమ
వలచుట్టిరాఁగ నవ్వనమాలిఁ జూచి
పనుపడ నిదె సప్తపదులు మెట్టింపు
మనిన గంగాధరుం డమరనాయకుఁడు
నలఁతినవ్వొలయ నేమయ్య యీవేళ
వలవనిసిగ్గేల వనజాక్షిపదము
గట్టిగా నీనాల్గుకరములఁ బట్టి
మెట్టింపరాదె యర్మిలి నన్న నగుచు
భామినిచే సప్తపదులు మెట్టించి
హేమాంబరుఁడు తొంటియొరపున నున్నఁ
గలికిలాగులయక్షగంధర్వసతులు
సొలపులు మీఱంగ సోబానవాడ
ముత్తెంపుబొగడల మొనయుబాసికము
నత్తఱి నజుఁడు గాయజుఁడు గట్టంగ
వాణి శర్వాణి సౌవర్ణపాత్రికల
రాణించురత్ననీరాజన లొసఁగ
హరిదీశముఖులును హరిచిత్తముఖులు
విరివిగాఁ దమలోన వీడులు జదువఁ
త్రిదశార్యముఖ్యులు దివ్యసంయములు
పొదవి యాశీర్వాదపూర్వంబు గాఁగ

నక్షత్రులైన యయ్యాదిదంపతుల
కక్షతంబులు వెట్టి రాగమోక్తముగ
హరియాజ్ఞ నవనిధు లట కేగుదెంచి
కర మర్థితో నూడిగంబులు సలుప
శ్రీరంగనాథునిసేనావిభుండు
కారినందనుఁడాదిగాఁ గలవారిఁ
గమలసంభవుఁ డాదిగాఁ గలవారి
బ్రమదంబుతోడ సంభావించె నపుడు
వల్లభదేవుండు వరుసతో భూమి
వల్లభులను గారవమునఁ గావించె
నీవిధి రంగమహీనాయకుండు
శ్రీవిష్ణు నలవధూటిని వరియించి
మోదించి కాసారముఖ్యయోగులకు
గోదనెచ్చెలులకుం గురుకాధిపతికి
వలయువారికి నిష్టవరముల నొసఁగి
యలరుచు నుండె నావనాఁటిరాత్రి
యురగతల్పమున నయ్యుడురాజవదనఁ
దిరమొంద మరుకేళిఁ దేల్చి తేలి
యోగనిద్రాసక్తి నుండఁ బూర్వాద్రి
జేగురునెరసినచెలువు దీపింపఁ

ప్రొద్దుసారథిపొడుపులచాయ లెసఁగఁ
దద్దయుఁ బ్రేమ నత్తఱి నేగుదెంచి
యలపరాంకుశముఖ్యు లగుయోగివర్యు
లలరి గోదాయుక్తుఁ డగురంగవిభుని
సొరిదిఁ బ్రాబోధకీస్తుతిఁ బాడఁదొడఁగి
రరుణబింబం బుదయాద్రిపై నిలిచెఁ
బలపల వేగి వీష్వడ మబ్బు లడఁగె
నలరుచుఁ బూదేనియలసోన గురిసెఁ
చాలించి కరుణచొప్పడ యోగనిద్రఁ
జాలించి శ్రీరంగశాయి! మేల్కనవె
ములముల వికసించుమొల్లక్రొన్ననల
వలపులఁ దూర్పువీవలు లెచ్చరింప
మంచుగుబ్బలుల వేమరును గేలించు
నించురెక్కల మించులెసఁగ జాడించి
నెత్తావియొడ్లలో నిదురించుచున్న
మత్తహంసలు నంచమగలు మేల్కనిరి
పాలించి కరుణచొప్పడ యోగనిద్రఁ
జాలించి శ్రీరంగశాయి! మేల్కనవె
చుక్కలరుచి డొంకె సోముండు గ్రుంకె
దిక్కులరవికాంతి దీండ్రింపఁ దొడఁగెఁ

పోఁకపూబాళల బొదిగొన్నతావి
సోఁకులవలిగాలి సొలయంగఁ దొడఁగెఁ
చాలించి కరుణచొప్పడ యోగనిద్రఁ
జాలించి శ్రీరంగశాయి మేల్కనవె
వ్రేపల్లె గోపుల వేణునాదంబు
లేపారె రవళించి వృషభసంతతుల
గాటంపుమేతల గబ్బులు మీఱెఁ
దేఁటిదాఁటులక్రొమ్మోఁత దెసలఁ బెల్లొదవెఁ
చాలించి కరుణచొప్పడ యోగనిద్రఁ
జాలించి శ్రీరంగశాయి! మేల్కనవె
రాత్రి దొలంగె నారామభూజములఁ
బత్రులు వికసితపత్రంబు లయ్యె
నలరె నంబుధిఘోష మమరబృందంబు
దళుకొత్తు పెక్కుపూదండకానుకలు
పూని సీపదపద్మములసేవఁ గోరి
యూనినవేడ్కతో నున్నారు వీరిఁ
చాలించి కరుణచొప్పడ యోగనిద్రఁ
జాలించి శ్రీరంగశాయి! మేల్కనవె
తేరులనిలిచి యాదిత్యవర్గంబు
లారూఢవృషభేంద్రు లై పశుపతులు

కమనీయశిఖి నెక్కి కార్తికేయుండు
నమరులఁగూడి నృత్యములు సేయుచును
వినుతించి నిన్ను సేవింప నీవేళఁ
జనుదెంచి నీదుమోసలనున్నవారు
పాలించి కరుణచొప్పడ యోగనిద్రఁ
జాలించి శ్రీరంగశాయి! మేల్కనవె
యమర గంధర్వ విద్యాధర దైత్య
సముదయయుక్తుఁడై సంక్రందనుండు
కరి నెక్కి ఘనమునిగణమును దాను
దొరసి ద్వారమునఁ దోదోపులాడెదరు
పాలించి కరుణచొప్పడ యోగనిద్రఁ
జాలించి శ్రీరంగశాయి మేల్కనవె
నిధులు నంబుధులును నిర్జర కపిల
బుధులు నచ్చరలుఁ దుంబురునారదులును
మునులు నీముందర మొనసియున్నారు
వనజాప్తుకాంతి తీవలువాఱె దెసలఁ
పాలించి కరుణచొప్పడ యోగనిద్రఁ
జాలించి శ్రీరంగశాయి! మేల్కనవె
కరమర్థిఁ గిన్నర గరుడ సిద్ధాను
లరిది మృదంగవీణాదివాద్యముల

సరవిమై నీమీఁది సంకీర్తనములు
పరిపరిలాగులఁ బాడుచున్నారు
పాలించి కరుణచొప్పడ యోగనిద్రఁ
జాలించి శ్రీరంగశాయి మేల్కనవె
తమ్ములు వికసించెఁ దరణియుం బొడమెఁ
గొమ్మలు పసపాడి కోరి నీరాడి
కట్టిరి పుట్టముల్ కావేరినడుమఁ
బుట్టక పుట్టిన పూసెజ్జ నున్న
నీలనీరదవర్ణ ! నీయోగనిద్రఁ
జాలించి శ్రీరంగశాయి ! మేల్కనవె
శ్రీరంగనాథుఁ బూజింపంగవలసి
పూరించియున్న యీపూవులకరండి
నందంబుగాఁగ భుజాంతరసీమ
యందుఁ గైకొన్నభక్తాంఘ్రిరేణుండు
గావించె నీదశగాథలచేత
భూవినుతముగఁ బ్రాబోధకీకృతిని
అనునర్థముల నొప్పు నలభక్తపాద
వనజాతరేణు కావ్యంబుఁ జొప్పడఁగ
గురుభక్తి నలపరాంకుశముఖ్యులెల్లఁ
గరమర్థి మంగళగానంబు సేయ

నురగేంద్రశాయియై యున్న శ్రీరంగ
వరుఁడు మేల్కాంచి యవ్వనితయుఁ దాను
గనువిచ్చుపుండరీకములచందమునఁ
గనువిచ్చి యెంతయుఁ గ్రమము దీపింప
నుచితసత్క్రియలెల్ల నొనరించి భక్త
నిచయంబు దేవతానికరంబు మునులఁ
గరుణాకటాక్షవీక్షణసుధాధార
బెరయించి యెంతొసంప్రీతి రెట్టింప
నారామతోఁగూడ నభినవలీల
శ్రీరంగమునకు వేంచేయంగఁ దలఁప
ననుగు రెట్టింపంగ హరిచిత్తుదేవి
తనపట్టిఁ జేరి యెంతయు బుజ్జగించి
యమృతంపు బెల్లంపు టచ్చులు మంచి
యమరేంద్రు నెలదోఁటయరఁటిపండులును
గడుమించు నపరంజికమ్మదోఁపులును
నొడి బియ్య మిడి కూర్మి మొలయఁ గౌఁగిట
నలమి యానందబాష్పాంబుపూరములు
తళుకుచెక్కులజార తనయ నీక్షించి
ననబోఁడితో రఘునాథునివంటి
పెనిమిటి నీకు నబ్బెను నోఁచినట్లు

మనమార విను పిల్చి మగఁడు నెయ్యమున
ననయంబుఁ జేరరమ్మని చన వొసఁగి
మేలమిచ్చిన నుందెమేలంబు మాని
తాలిమితోడ నాతనిచిత్త మెఱిఁగి
సవతుగా నీతోడిసవతులు చూచి
యవునౌన యని కొనియాడ నెల్లపుడుఁ
గనలక భూదేవిగతి నుండుమమ్మ
మనసిచ్చి మీలోన మగఁ డేరినైనఁ
దలమీఁద నిడికొనఁదలఁచిన నిన్నుఁ
దలమీఁద నిడికొన్నదానిగాఁ జూచు
మిగవొంద నురముపై నిడికొన్న భక్తి
నరసి నీవున్నట్ల యాత్మ భావింపు
తరలకు మఱికొకదాక పోకాకు ?
తరవాత మది నెల్లిదము వలదమ్మ
తనయను మగనిడెందములోన నుండు
మని బుద్ధిచెప్పుచో హరిచిత్తయోగి
యాకన్నె రంగనాయకునిచెంగటికిఁ
దోకొనివచ్చి సంతోషంబుతోడ
నురుతరపీఠిపై నునిచి కట్టణము
లిరువుర కొసఁగి యోగీశుఁ డావేళ

మఱియు నావంటిపామరుల నీడేర్ప
గురుగాఁగఁ జేపట్టికొనఁగఁ దలంచి

* * * *

యలవడ నిత్యముక్తాళి సేవింప
నలవిష్ణుచిత్తకన్యకతోడఁగూడఁ
జిక్కనితోలుబల్కనెకలింపు తేజి
నెక్కి సొంపెక్కి యాఋక్షమార్గమున
రాజిల్లుశితచామరముల వారముల
భ్రాజితరత్నదీపముల ధూపములఁ
గొనబుముత్తియపుమ్రుగ్గులను నిగ్గులను
దనరారువివిధనేత్రముల ఛత్రములఁ
గనకంపుటనఁటిమోఁకలను బోఁకలను
ననుపారుపుష్పగంధముల గంధముల
విలసిల్లు నారాజవీథి నేతేర
నలవధూవరులజోయగము సేవింపఁ
బరువడివచ్చు సంభ్రమమునఁ బౌర
తరళాయతాక్షు లెంతయు వేగపడుచు
సందడిపడుచు లో సంతోషపడుచు
నందంద వీక్షించి యాశ్చర్యపడుచుఁ
గడునాసపడుచు వేడ్కలఁ దడఁబడుచు
నడరుమేడలమీఁద నాయత్తపడుచుఁ

దిలకంబు కామినీతిలకంబు వొసలఁ
దెలివిమీఱఁగఁ దీర్చి తీర్చి యేతెంచి
తివిరి కాటుక కంటఁ దీర్పంగఁ బోయి
శ్రవణావతంసకైరవమునం దీర్చి
చనుదెంచె నొక్కర్తు, చంద్రాస్యయోర్తు
తనకేలినులివ్రుమధ్యమునఁ బొంకించి
యరుదెంచి యొడ్డాణ మఱుతఁ గీల్కొలిపి
పరువడి నేతెంచె; భామయొక్కర్తు
చేచేతఁ దా ముడిచినదండ లొసఁగ
నీచెలిఁ గరుణించె నీరంగవిభుఁడు
సరగున నే నట్ల సవరించి యతని
వరియింతు నని వచ్చువడువున నొర్తు
సిరిమించుకొప్పు గొజ్జెఁగదండ రంగ
వరునిచెంగట వీశ్రివాల నేతెంచె
నీరీతి వచ్చి యయ్యింతు లాచెలువ
శ్రీరంగనాథుని సేవించి పొంగి
కొమరార నిటువంటి కొమరితె గాంచి
కమలభవాదులుం గనలేనియట్టి
ధవళాక్షు నీరంగధవుని నల్లునిగ -
సవరించికొన్న యాజగదేకనుతులు

వారెపో మహి భాగ్యవంతులమైన
నారయఁ గన్యకమైన సిట్టిదియె
తోయజాలయసయిదోడు దా నగుచుఁ
దోయజనాభుపొందులు సందుకొనియె
ధరలోననర్చావతారులైనట్టి
మురసూదనునిదివ్యమూర్తులలోన
నిట్టిబంగరుకుండ నిల్లాలి గాఁగఁ
జెట్టవట్టినయట్టి శ్రీరంగవిభుఁడు
వీఁడెపో ధన్యుండు వివరించిచూడఁ
బోడిమి.గా నిల్లు పొగడి వెండియును
గన్నియకన్నుల కలికిబాగులను
జిన్నారివదనంబు జిగితావిమోవి
తిన్నదనంబుఁ గాఁదీఁగబిత్తరముఁ
బ్రన్నసిమెఱుఁగుగుబ్బలమిటారంబు
గురులసోయగముఁ జెక్కులమీఁదిమిసిమి
కరములయొప్పును గచముబెడంగు
నొసలియొప్పిదము పీనులచక్కఁదనముఁ
బసమించునారు లోపలిసైకదనము
నడుగులవిన్నాణ మందంద చూచి
యుడివోనికూర్మిమై నొండొరుఁ జూచి

కలకంఠి జఘనంబుకలిమి యందఱకుఁ
గలుగుసంగడిబారగనుబండికల్లై
హరిమధ్యగళముసోయగ మందఱకును
దొరక నేమేసిపొత్తులఁ బెట్టినదియొ
కుందకుట్మలందంత కొప్పువిన్నాణ
మందఱకును గల్గ నల్లాడనిడిరే
యిందుబింబానన యెలగొనుచంద
మిందఱకును గల్గ నింతయల్పంబె
యున్నియు నేల? యీయలివేణిచెలువ
మెన్నిన జగతి నహీంద్రపతి యవఁగ
వినుచు నాశ్రీరంగవిభుఁడు వారలను
గని కరుణాకటాక్షముల నుంపుచును
నత్యంతసంతోషితాత్ములై యెదుట
నిత్యులు ముక్తులు నెలకొని కొలువ
నమరులు నిజవాహనారూఢు లగుచుఁ
గ్రమమునం దమయూషిగములు గావింప
నంచ తేజీ నెక్కి యరవిందసూతి
యంచబాయక వేత్రహస్తుఁడై నడవ
నీరీతి విలసిల్లి యెతంయు మగిడి
భోరునం దనపురంబున కేగుచుండి

శ్రీరంగచంద్రుఁ డాశీతాంశువదన
గారవం బెలరారఁ గనుఁగొని పలికెఁ
దెరవ నీవంటిపుత్రీమణీతతుల
నెరయంగఁ దా గాంచు నిచ్చ నిచ్చలును.
లలితకల్లోలలోలన్ముక్తమైన
నెలఁత యీతామ్రపర్ణీనదిఁ గంటె
మంజుబంభరచక్రమంజీరమైన
మంజీరనదిచెంత మాన్నైనయట్టి
యారామగిరిరాజ మది గనుఁగొంటె
యోరామ! నేఁ బాయకుండెడు నెలవు
లదె చోళ పాండ్య మధ్యస్థితం బగుచు
విదితమై యొప్పెడువిపినంబు గంటె
యినకాంతి కోకయింతయెడమీక యలరి
కనిన కన్నులకుఁ జీఁకట్లు గ్రమ్మెడిని
యలచోటిచెంచత లహిశిరోమణుల
బలుపాదరిండ్ల దీపంబు లెత్తెదరు
శ్రీలిచ్చుకావేరిచెంగట నొప్పు
చోళదేశం బదే శుకవాణి! కంటె
కంటివే యోతమ్మికంటి! ముక్కంటి
వంటిల్లు సురనాగవరు పుట్టినిల్లు

మామకశయనసద్మంబును జంద
మామగన్నతఁడు మామానినీగురుని
మామామ నీక్షింపు మామహాంబుధిని
సీమంతినీమణి చిగురాకుబోఁడి!
యనుచు నానతి యిచ్చి యతిసంభ్రమమునఁ
దనపురంబునకు నత్తఱి నేగుదెంచి
శ్రీవిలసిల్ల నచ్చెలువలతోడ
వేవేగ సదనప్రవేశంబు సేసి
ఫాలకీలితహస్తపద్ములైనట్టి
నాళీకసంభవనాకేశముఖుల
మునులఁ గృపారసంబునఁ దెప్పఁదేల్చి
కనకాంబరాదులు గట్టంగ నిచ్చి
కరమర్థి వేర్వేఱఁ గరుణదైవాఱ
సరగున నిజనివాసములకు ననిచి
నెలకొని శ్రీభూమినీళలతోడ
నలవిష్ణుచిత్తకన్యకతోడఁగూడ
సరసకేళీలోలసంపత్తికలిమి
సిరులు దైవాఱంగ శేషతల్పమునఁ
బవళించి నిజభక్తిఁ బరిజను ల్గొలువ
నవిరళశ్రీమంతుఁ డైయుండె ననుచు

నలమేలుమంగకు నమలాంతరంగ
కలినీలవేణికి నబ్జపాణికిని
అతిలోకమతికి శేషాచలరాజ
పతికి సరోముఖ్యభక్తసంతతికి
నంకితంబుగను శ్రీహరిభక్తనికర
పంకజార్యమతాళ్ళపాకన్నయార్య
తనయతిమ్మార్యనందనరత్నశుంభ
దనుపమశ్రీవేంకటాద్రీశదత్త
మకరకుండలయుగ్మమండితకర్ణ
సకలవైష్ణవపాదసంసేవకాబ్జ
సదనావధూలబ్ధసరసకవిత్వ
విదితమానస తిరువేంగళనాథ
కృతమైన పరమయోగివిలాసకృతిని
నతులితంబుగఁ బంచమాశ్వాసమయ్యె.

పరమయోగివిలాసము.

షష్ఠాశ్వాసము.

హైమసరోజాంగ! యలమేలుమంగ!

జీమూతసంకాశ! శ్రీవేంకటేశ!
మునిశాలికాసారముఖ్యభక్తాళి
వనమాలి! యవధారు వరదానశీలి!
దండిమైఁ గావేరి దండసంపదల
మండలం బగుచోళమండలంబునను
గడలేని యలపూర్వకడలికిం జక్కఁ
బడమటిదెస నొక్కపట్టణం బొప్పు
మునుపు నచ్చోట సన్మునిసేవ్యబిల్వ
వనభూమిలోన నవ్వనజాతనిలయ
హరిఁగూర్చి తపముసేయఁగ శౌరి వచ్చి,
వరమిచ్చి ప్రేమ నివ్వటిలంగ మెచ్చి
పరిరంభణము సేసి పాలించుకతనఁ
బరిరంభపురినాఁగఁ బరఁగునప్పురము.

ద్వారయంగఁ గృతయుగాదులనుండి వరుస
హారిణాదివర్ణయుక్తాంగము ల్గలిగి
శ్రుతు లుద్ధరించి యచ్చోఁ గర్దమాది
వితతభక్తికి మెచ్చి వేల్పులు గొలువ
జలజలోచనుఁడు ప్రసన్నుఁడై యెపుడు
నెలకొనియుండు దానికి సమీపమున
ననుపమం బగుకమలాపూర్ణనగర
మననొప్పుపురవరం బాపట్టణమునఁ
గమలామనోహరుకార్ముకాంశంబు
కమలలోచను పాదకమలవంశమున
ఘనతకార్తికకృత్తికను జనియించి
యనుపమయోగవిద్యాసక్తుఁ డగుచు
జననవేళన రమాస్వామికటాక్ష
మును జెంది తద్ధ్యానమున విలసిల్లి
కామినీమణులకుఁ గందర్పుఁ డర్థ
కామలోకమునకుఁ గల్పభూజంబు
పరులకుఁ గాలుండు పరమయోగులకుఁ
బరతత్త్వ మఖిలభూప్రజలకు రాజు
వివరింపఁగాఁ జతుర్విధకవిత్వములఁ
గవివరేణ్యులకెల్లఁ గర్తయు నగుచు

మును రంగమున నొప్పు మురవైరికరణి
జనులెల్లఁ దనుఁ బెక్కుసరణులఁ బొగడఁ
బరకాలుఁ డనుపేరఁ బరఁగునాఘనుని
కరలాలితం బైన కరవాలవల్లి
యరివీరరక్తతోయంబుచేఁ బ్రబలి
పరఁగ సత్కీర్తి పుష్పంబుల నగుచుఁ
బరమయోగీంద్రుఁ డాపరకాలుఁ డఖిల
ధరఁ జతుర్విధకవిత్వస్వామి నాఁగ
బిరుదంబు నలరమాప్రియునిచే నంది
సిరిమించి వరకవిసేవ్యుఁడై మించె
నీరీతిఁ జోళరాజేంద్రునిరాజ్య
భారమంతయు భుజాబలముచేఁ బూని
జనులెల్లఁ దనుఁ గాంచి జయవెట్టుచుండ
ననుపముండగు మంత్రి యైయుండె నంతఁ
బరిరంభపురసమీపంబున నాగ
పురి యన నొకమహాపురము శోభిల్లు
మదనునితండ్రిసద్మంబు లచ్చోట
బదునొకం డొప్పు నభంగవైఖరుల
రంజితకిన్నరీరత్నాంఘ్రికంజ
మంజీరశింజితమంజుఝుంకార

చలదలమకరందసంకీర్ణవిమల
నలినకైరవకోకనదపుండరీక
కలకంఠచక్రవాకక్రౌంచహంస
కులకలరావసంకులమైనకొలను
అరయంగఁ దత్పురప్రాంతంబునందుఁ
గర మొప్పు ధవళపుష్కరిణి యనంగఁ
గమలాక్షు నాజ్ఞ నక్కమలాకరమునఁ
గొమరొందు నొకదివ్యకుముదంబునందుఁ
గడివోని పూముల్కిగతి వేల్పుజెలువ
పొడమి యవ్విరిసెజ్జఁ బొలుపొందునంతఁ
జంక మందులసంచి జగజంపువలువ
పొంకమై నిజకర్ణముల నొప్పుదూది
కునివడఁ జుట్టిన కుఱుమాపుపాగ
యనువంద పంచలోహంపుటుంగరము
నురుతరం బైనట్టి యూర్ధ్వపుండ్రం బు
కర మొప్పు వలకేలికరకకాయలును
బెరయఁ బచ్చడముతోఁ బెనుపడసంది
నరగనుపట్టు బాహాటపుస్తకముఁ
బనుపడ లో గుణపాఠంబుఁ జదివి
కొనుచు మూలికలు దిక్కులఁ జూచికొనుచుఁ

గమలాక్షుపాదపంకజభక్తినిరతుఁ
డమృతహస్తి యనంగ నలవడువాఁడు
నెన్న ధన్వంతరి కెనయైనవైద్యుఁ
డన్నగరన యుండునతఁ డేగుదెంచి
కొమరారు నెదుటి యాకొలను వీక్షించి
క్రమమునం దత్తటాంగణసీమఁ జేరి
స్నానంబు సేయంగఁ జని సరోవరము
లోనఁ బూవిల్తువాలును గెలిగొనుచు
నొకతెల్లగలువలో నున్నపూఁబోఁడి
సుకుమారి యగు వేల్పు జూలి నీక్షించి
యెలమితోఁ జేయి మున్నెతెంచి కలువ
నిలిచిపోకున్న వెన్నెలసోఁగ యనఁగ
పావనజాస్త్రపుష్పాస్త్రమంత్రాధి
దేవతయో యనఁ దెలివొందఁ జూచి
తనయులు లేమి నాతరళాయతాక్షి
గొనకొన్నకూర్మి నక్కునఁ జేర్చికొనుచుఁ
దనరార నిజనిశాంతమున కేతెంచి
తనసాధ్విచేతి కాతన్వంగి నొసఁగి
యక్కన్యఁ గొనివచ్చినట్టియాచంద
మక్కజంబుగఁ దెల్పి యాత్మ నుప్పొంగి

యల్లిలో నుదయించె నని యెన్ని కుముద
వల్లినామం బిడి వారనిప్రేమఁ
బదివేలతెఱఁగుల బాల నిర్వురును
ముదమున మిగుల గోమునఁ బెంపుచుండ
నానాఁటఁ బొదలి యానాళీకవదన
యేనాఁట వెఱఁగైన యెలమించువోలెఁ
జివురువిల్కాని తేజీకూన యనఁగ
నవకమై యపరంజినక్కుఁ డెందమున
నెలజవ్వనం బను నెలదోఁటలోన
మెలఁగుచుండెడు కోడిమెకమొకో యనఁగ
వలనొప్పు శృంగారవాహినిలోన
బెలకెడు క్రొమ్మించుబేడస యనఁగఁ
గనుపట్టియున్న చక్కనిపట్టిఁ జూచి
జననియు జనకుండు సంతసం బెసఁగ
నివ్వాలుగంటికి నివ్వాలుమేన
జవ్వనం బొయ్యన ససులొత్తఁ దొడఁగెఁ
దగువరుఁ డెవ్వఁ డుద్వాహంబుసేయ
జగతి నాగతి వాఁడె సంభవించినను
గుఱిగ నేతత్కులగోత్రనామంబు
లెఱుఁగక యాకన్య నీనెట్లువచ్చు

నని యిట్లు చింతింప నాతఁ గందర్వ
వనవల్లి కైరవవల్లి నిచ్చలును
బరకాలుగుణము రూపము నుదారతయు
సరసత్వమును భువిజనులచే వినుచు
హరిరూపసంసక్త యైనవైదర్భి
సరవిఁ బరాంతకాసక్త యైయుండెఁ
గనకాంగవల్లియా కైరవవల్లి
యనుపమరూపరేఖాదిసంపదలు
జనులెల్లఁ బొగడ నాశాత్రవాంతకుఁడు
విని డెందమునఁ గడువిస్మయం బంది
యనపత్యుఁ డావైద్యుఁ డమ్మహాత్మునకుఁ
దనుజాత లెవ్వ రింతకుమున్ను లేరు
అరయ సకలలోకాద్భుతం బగుచు
నేరీతిఁ గల్గెనో యీకోమలాంగి
యని తదాసక్తుఁడై యతఁ డొక్కనాఁడు
తనసీమ కేగుచందంబునం గదలి
చనుదెంచి హితబంధుసహితుఁడై మోద
మున నాగపట్టణమ్మున కేగుదెంచి
యాపండితునియింటి కరిగి చుట్టరిక
మేపార నాతని నెలమిఁ గైకొనుచు

మెల్లనె యీటిలో మెలఁగెడుకుముద
వల్లి సౌదామినీవల్లీమతల్లి
యరవిందశరునియాఱవసాయకంబొ
వరయోగిదృష్టికవాటకుంచికయొ
యనుచు నంతంత రెప్పార్పక చూచి
యనియె నావైద్యుతో నాపరాంతకుఁడు
ఏరీతిఁ గాంచితి వీచంద్రవదన
నీరామ నీవు నా కిమ్ము వేవేగ
బలుమాట లేల తప్పదు విను తుదిని
నిలువెడుధనమైన నీకు నిచ్చెదను
అన విని మోదించి యాసుధాహస్తి
యనియెఁ గ్రమ్మఱ శాస్త్రవాంతకుఁ జూచి
రమణోండు నిన్నగరంబుచెంగటను
గమలినిలో నొక్కకలువ నీచెలువ
చెలువార నుదయించి చెన్నొందువేళ
నలకొలంకునకు నీరాడంగ నేగి
యచ్చటనున్న యీయరవిందనయన
మచ్చికఁ దెచ్చి యిమ్మాపిక్క నిర్వారము
కన్నబిడ్డలకన్నఁ గడువిశేషముగఁ
జెన్నార నెత్తి పెంచితి నింత గాఁగ

దలపోయ నీవంటిధవుఁడు కన్నియకుఁ
గలుగుటకంటె వెగ్గలమె యీపసిఁడి
కోరికె నీవంటిగుణనిధానంబు
చేరె నీచెలువ నిచ్చెద నైన నొకటి
పడుచువాఁడే పిన్నపడుచు మాతోడ
నోడఁబాటుఁ గావించె నొండుచెప్పెదను
సరసిజాక్షునిశంఖచక్రచిహ్నములు
ధరియించి పరమప్రసన్నుఁడై యెపుడుఁ
జారువైష్ణవసహస్రమున కన్వహము
నారగింపొనరింతు నని యొడఁబడిన
వానికిఁ గాని యీవలదని యనియెఁ
గాన నీ వారీతిఁ గావించితేని
వరియింపు మనిన నావైద్యు నీక్షించి
పరమానురక్తుఁడై పరకాలుఁ డనియె
శ్రీకాంతువరచక్రచిహ్నముల్ మున్న
నాకుఁ గల్గినవి వైష్ణవుఁడ నామీఁద
నతిభక్తి నీవన్నయట్ల వైష్ణవులఁ
బ్రతివార మారగింపఁగఁ జేసికాని
పునిగి యే ముందరభుజియింప నొల్ల
ననుచు నాడినమాట కంగీకరించి

శ్రీమించ దివిజు లచ్చెరువంది పొగడ
రామాభిరామఁ గైరవవల్లి నపుడు
వరవైభవంబుల వైదర్భి శౌరి
వరియించుతెఱఁగున వరియించె నంతఁ
గుటిలకుంతలఁ దోడుకొని సంభ్రమమున
నటనమై సకలసన్నాహంబు మెఱసి
యగణితబంధుమిత్రాళి సేవింపఁ
బొగడొందు తనపురంబున కేగుదెంచి
ప్రతిలేనిప్రతిన దప్పక నెమ్మితోడ
సతతంబు వైష్ణవసాహస్రమునకు
నియమంబు వాటిల్ల నిజనివాసమునఁ
బ్రియమార షడ్రసోపేతంబు గాఁగ
నారగింపఁగఁ జేసి యటమీఁదఁ దాము
నారగింపుచు మఱి యంతటం బోక
కలధనం బెల్ల నీగతి వైష్ణవులకు
వలసినవారి కవ్వారిగా నిడుచు
నతఁడు చోళాధీశుఁ డౌటయు మఱచి
యతనికిఁ దా మంత్రియగుటయు మఱచి
కడపట నెవ్వ రెక్కడఁ బోయిరేని
యెడపడకుండ నాకివ్విధంబునను

శ్రీవైష్ణవులసేవ సేయంగఁ గలిగె
నే వెఱవను సురానీక మెదుర్ప
వనమాలి జగదేకవల్లభుం డతని
తనయవర్గంబు తద్దాసవర్గంబు
వారలు తమసొమ్ము వారక తాము
యారగించెదరుగా కనియెడు తలఁపు
మదిలోన నిలిపె నెమ్మదిఁ బరాంతకుఁడు
పొదలి శంకాతంకములు లేకయుండ
జనులుచే నీతనిచందంబు చోళ
జనవల్లభుఁడు సవిస్తరముగాఁ నెఱిఁగి
పడతాళ్ళచేతఁ దీర్పరుల మన్నీలఁ
దడయక పిలిపించి తద్వార్తఁ జెప్పి
పనిబూని ఘనరాజ్యభార మంతయును
దనమీఁద వైచి తద్దయు నమ్మియుండ
నేపున నాసొమ్ము హితుఁడునుబోలె
జాపురే దాసర్లపాలు సేయుచును
అకట! యెన్నాళ్ళాయె నారార! నగరి
కోకకాసు చెల్లింపకున్నాఁ డటంచుఁ
గరముల మీస లొక్కటఁ దీటికొనుచు
బెరయంగఁ గరణాలఁ బిలువఁ డటన్నఁ

పసమించు తెలివలిపంపుబింజియలు
పొసఁగఁ జుట్టినయట్టి బోడకుల్లాలు
చింపికుప్పసములు చెవిదోరములును
సంపుటంబులతోడ జంపాడునోడలు
బిగువుగాఁ జెంపదోపినబలపములు
తగనలవడఁగ నత్తఱిఁ గరణికులు
చనుదెంచి నిలిచి హస్తములు మోడ్చుటయుఁ
గని వారితోఁ జోళకాంతుఁ డిట్లనియె
నేమోయి! పరకాలుఁ డేలుచున్న
సీమ దానెంత నేఁ జేసినయట్టి
యుమ్మడియును దానె యుత్తరు వమర
మిమ్మోయి డింప మా కియ్యేటివఱకుఁ
జెల్లినధన మెంత చేసేత నతఁడు
చెల్లింపఁగావలసిన ధన మెంత
యడరక మీర లున్నది యున్నయట్టు
తడయక చెప్పుఁ డాతనిచేత మీరు
లంచపంచంబులు లావుగా నంది
వంచన చేసి విశ్వాసంబుఁ దక్కి
తొడిబడ నెవ్వఁ డిందులలోన నేమి
యడఁచిన మీయాట లాడింతు ననినఁ

గరణముల్ తమపంచకరణముల్ బెగడఁ
జరణముల్ దొట్రిల జననాథుఁ జూచి
దేవర యిన్నాళ్ళుఁ దెగి విచారంబు
గావింపకుండ నీగతి యయ్యెఁ గాక
నీవ చెప్పుమటన్న నిమిషంబులోన
నే విన్నవింతుము నీపాదమాన
నెఱపుగాఁ బరకాలునికి ననిశంబు
వెఱచినగతి మీకు వెఱవ మెన్నఁడును
ఘనరాజ్యభార మొక్కట నావటించి
జనులకు రెండవస్వామి యైయుండు
కతన నాతనిమీఁదఁ గలిగినలెక్క
క్షితినాథ! యేము దాఁచితి మింతదాఁక
నీలీల మీ రానతిచ్చిన నాతఁ
డే లెక్క చెప్పెద మే లెక్క యైనఁ
జెన్నుగా మీచేత సీమ దాకట్టు
కొన్నదిమొదలు మైకొని యొక్క కాసు
సెలవుసేయక తుది చెల్లింగలేము
పలుమాట లేటికిఁ బలుమాఱు నింక
నన విని కనలి చోళాధినాయకుఁడు
కనుగవ విస్ఫులింగము లుట్టిపడఁగ

నోలగం బిరుమేల నొనరింపుచున్న
కాలకింకరభయంకరులఁ గింకరులఁ
గని మీరు చని పరకాలచోరకుని
ఘనరోషమున నొంటికాలనె యీఁగి
తరవిడివెనక ముందరిధనంబునకు
హరువుగైకొనుఁడు లేదనిన నాగడుసుఁ
గుదియంగఁ గట్టి తోకొని రండటన్న
ముదమునఁ గరములు మోడ్చి యాభటులు
పరువడి నేగి యాపరకాలునగరి
కరిగి లోపలనున్న యరిదండధరుని
జేరి కేల్మొగిచి వచ్చినరాకఁ దెలిపి
ధారుణీనాథునిధనము వేవేగ
లెక్కించి కలది చెల్లింపు కాదేని
గ్రక్కున పతిసముఖమున కేతెమ్ము
అమరంగఁ జెప్పెద మని తలంపకుము
తమ కిది మిగుల నుత్తరువైన తెరువు
అన విని తనయేలుసట్టిరాజ్యంబు
ధనమెల్ల వైష్ణవార్థము వెచ్చబెట్టి
భూనాథుధనమెల్లఁ బొందుగా నొసఁగ
లేనివాఁడయ్యెఁ దాలిమి వోవనీక

వెనుకద్రొక్కక గుట్టు విడువక భటులఁ
గనుఁగొని పలికె నుత్కంఠ దీపింప
నాసీమ *పసిఁడియాతయు నాఁడునాఁడె
చేసీత మునుపుగాఁ జెల్లించినాఁడ
నిలువ యేమాత్రము నిలిచియున్నదియొ
తలపోయ నదియు నుత్తరువు ఘుమ్మళియుఁ
ద్రోయంగ మఱియు నందులకు నిందులకుఁ
బోయెఁ బొమ్మని వారిఁ బులిమిపుచ్చుటయుఁ
గనలిభూపతి బోడుకలు కొంగువట్టి
పెనచి రాఁ దిగిచి గుంపించి యీడ్చుటయుఁ
గుపితుఁడై పులి మేలుకొన్న చందమున
నపుడు వారలఁ జూచి యందంద కినిసి
గట్టులగతి నిరుగడల నున్నట్టి
జెట్టులఁ జూచి దర్జించి యాఘనుఁడు
పొట్టక్రొవ్వినవీండ్రఁ బోనీక వేగఁ
బట్టుకొమ్మన విని భటులనందఱును
మొత్తి మోదరలాడి మొనసి గుండెలకు
నెత్తురు దిగఁదన్ని నీఱెల్లఁ జఱచి
శౌరికింకరులు నిచ్చలుఁ గాలదండ
ధారికింకరులఁ బోఁ దఱుము చందమున

*పగిది, పగుది.

మొగము క్రిందుగఁ దల మోసాలదనుకఁ
బగలెల్లఁ జెడఁ గాళ్ళుకట్టి యీడ్చుటయు
నవశులై తెలిసి చోళాధీశుభృత్యు
లవిరళశోకార్తులగుచు వేఁబోయి
యోలగం బొనరింపుచుండిన యట్టి
చోళేంద్రుఁ గని మ్రొక్కి స్రుక్కి యిట్లనిరి
స్వామి యానతి*జాడఁ జని పరకాలు
నేమందఱము ధన మిమ్మని యడుగఁ
జిడిముడిచే జెట్లచేత గుద్దించి
కడకాలు వట్టి దిగ్గన నీడిపించి
కనలి మీకును దిక్కు గలిగినవారి
కిని జెప్పికొండని గేలిబెట్టినను
ఇచ్చలో నెంతయు నీవె దిక్కనుచు
వచ్చితి మింక దేవరచిత్త మనుచుఁ
గడపటఁ దమమేనిగాయముల్ చూపఁ
గడునుగ్రుఁడై చోళకాంతుఁ డవ్వేళ
దళవాయి రావించి తడయక నీదు
దళములు నీవు నెంతయుఁ బ్రతాపించి
యరిగి నీసాహసం బంతయు మెఱసి
పరకాలు నిటకు వే పట్టితె మ్మనుచు

* జాడ.

సెలవుపెట్టిన నంది సేనాధివిభుఁడు
బలిమిమైఁ జతురంగబలములతోడ
నరపాలునగరు గ్రన్నన వీడుకొనుచుఁ
బరకాలునగర ముద్భటవృత్తి జుట్టి
గవనులఁ బొడిపింపఁ గదలి జంకించి
తివిరి యేనుంగుల దీకొల్పువారు
తలకక వడి నగడ్తలుపూడ్చుకొఱకు
దళముగా నఁదండ తళివెట్టువారు
కెరలుచు నురుకుపక్కెరలగుఱ్ఱముల
నిరుమెలం బేరెంబు లెక్కువారలును
మదసాహసమునఁ బల్లెములు కత్తు లంది
పొదలుచుఁ గూఁతలార్పులు సేయువారు
నగుచు యాదవపురి యవనుండు చుట్టు
పగిది నిప్పగిది నిర్భయవృత్తిఁ దొడరి
కడఁకమైఁ గోట లగ్గలువట్టి గిట్టి
కడుభయంకరలీలఁ గదనంబు సేయఁ
బరకాలుఁ డాజి తత్పరకాలుఁ డపుడు
కరముఁ గోపంబునఁ గరవాల మంది
గరుడనిపై నొప్పు కంససంహారి
కరణి బంధురతురంగంబుపై నెక్కి

యరిమురి రేవంతునైనఁ గయ్యమున
నోరయ నుంకించు రావుతులతోఁ గూడ
గవకులు దెరపించి ఘనవాద్యతతుల
రవము లెచ్చిలఁగ ధీరతఁ గోఁట వెడలి
కార్చిచ్చు మిడుతలగమి నేర్చుపగిదిఁ
బేర్చి లేళ్ళను డాయు బెబ్బులికరణి
నెఱి హరి కుంజరనికరంబుమీఁద
నుఱుకుచందంబున నురగాళిఁ బొదువు
గరుడనిగతి విశృంఖలగతి మెఱసి
తరవారి యంకించి దారుణార్భటుల
లగ్గలు డించి యుల్లముపల్లవింప
నగ్గిరి కగ్గలం బగుమొగ్గరంబు
డగ్గనం జొచ్చి యేడ్తెర వీరవరుల
నగ్గనూచంబుగా నురుమాడఁ దలఁచి
యెడరు గైకొని యొక్కయెడల శాత్రవులఁ
గడికండలుగఁ దలల్ గత్తిరింపుచును
దోన నెత్తురు నేలఁ దొఱఁగకమున్న
మేను లింతింతగా మెదుగఁగొట్టుచును
లలిమీఱ రౌతు బల్లంబు గుఱ్ఱంబుఁ
గలయంగ వ్రేటాఱుగాఁగ వేయుచును

దోడిబడ రెండువీథుల నేర్పఱించి
కడలకొత్తుచు గిట్టి కనుపుగొట్టుచును
గసిమసంగినశత్రుగణముల జముని
వసముచేయుచుఁ బరవసముఁ జూపుచును
లీలఁ జెండాడు కళింగభూవిభుని
పోలిక నరిశిరంబులు నేర్పమీఱఁ
దోలగక పజ్జ రౌతులఁ దానుఁ గూడి
యిల వ్రాలకుండంగ నెగుర్చఁగొట్టుచును
మిడుగులు ముడుగులు మెడలు లేదొడలుఁ
వొడలును నొడలును దొనలు కన్గొనలు
నూరులును గరులును నరులు ముంగురులు
నరులును బరులును జడలు జల్లెడలుఁ
బడగలు వడఁగ నిప్పగిదిఁ జక్కాడి
పుడమియు మిన్ను నార్పుల *బీటలెగయఁ
దరమిడిలయదండధరునిచందమునఁ
బరదండధరుఁ డిట్లు బవరంబు సేయఁ
గలసైన్యముల నేలఁ గలియంగఁ జేసి
కలఁగి యొక్కెడ కంఠగతజీవుఁ డగుచు
బలువేది చోళభూపాలుసేనాని
తల మొల వీడ దుర్దశఁ బాఱిపోయి

---

*లుబిట్టులీల

తనపతిపాదపద్మములకై వ్రాలి
తనచేటువాటు నెంతయు విన్నవింపఁ
గడునుగ్రుఁడై కనుగవతామ్రరేఖ
లదరఁ గపోలంబు లడర నుంకించి
గద్దియ డిగి చోళకాంతుండు నగుచు
నద్దిరా! యిటు సేసెనా పరాంతకుఁడు
అని యుద్ధసన్నద్ధుఁ డగుచు సామంత
జనము వారణముఖ్యచతురంగబలము
నిరుమేలఁ గొలిచి రా నేపు రెట్టింపఁ
దురగాధిరూఢుఁడై తూర్యనిస్సాణ
భేరీమృదంగాదిబిరుదవాద్యములు
భోరుకలంగ నంబుధులు కలంగఁ
దురగఖురోద్ధూతధూళి యంబరము
తరణిచంద్రులరీతిఁ దడబాటు గొలుపఁ
బురము వెల్వడి శత్రుపురముపైఁ గదలి
యరుగుచో దుర్నిమిత్తాళిఁ గన్గొనుచు
నరుదంది కోపంబు నలవు రెట్టింపఁ
బరకాలుపురవరప్రాంతంబుఁ గదియఁ
బ్రియురాలిఁ గనుఁగొన్న ప్రియునిచందమున
భయమేది యప్పు డాపరకాలుసేన

పదిలమై చోళభూపతి వరూథినికి
నెదురుగాఁ జనుదెంచి యొలగోలు సేయ
నిరువాగుఁ గదిసి రయ్యెడ మింటనుండి
సురలు నచ్చరలునుం జూచి యగ్గింపఁ
గరియంత కరియంత కరియునుం గరియు
హరిసాది హరిసాది హరియును హరియు
రథియును రథియు సారథియు సారథియు
రథమును రథమును రాజును రాజు
భటుఁడు భటుండు నుద్భటవృత్తి దిశలు
పెటలంగ మెఱసి యభేద్యమై పోర
నప్పుడు వివిధచిహ్నంబులతోడ
నొప్పారుబిరుదరాహుత్తులు గొలువ
సాహసాటోపుఁడై చతురంగతురగ
వాహుఁడై పరిపంథివైవస్వతుండు
అరుదెంచి విలయకాలార్కుచందమున
నరిసేన కుఱికి మిన్నగలఁ బెల్లార్చి
యుడివోసి పెనుమంట లుడువీథి గెంట
నడిదంబు ఝుళిపించి హరులఁ జక్కాడి
శిరములఁ దెగటార్చి శిర లుత్తరించి
కరిబృందములఁ ద్రుంచి కరములఁ ద్రెంచి

గొడుగులఁ గెడపి ముక్కలు చక్కఁ జేసి
పడగలు చించి భూపతుల గాలించి
రథుల ఖండించి సారథుల తుండించి
రథముల నుగ్గాడి రథ్యాళిఁ జదిపి
శరములు నురుమాడి చాపము ల్విఱిచి
ధరణీశవరుల నెంతయుఁ బాఱఁ జమరి
కరవారలధార నీగతిఁ జిత్రగతులఁ
బరవీరబలములఁ బరపె నవ్వేళ
దొఱఁగురక్తంబులు తోయపూరములు
శరము లండజము లాస్యములు తామరలు
కనుగవల్ తొగలు మీఁగాళ్ళు తాబేళ్ళు
మినుకారు నెరికురుల్ మిండతుమ్మెదలు
కరటితుండములు నక్రములు కంఠములు
దరములు చామరల్ తరచైన నాచు
ఘనశతాంగములు వక్రములు చక్రములు
పునుకలు వరహంసములు గాఁగ నొప్పు
వడఁ జోళవిభుసైన్యవనజాకరంబుఁ
గడిమిమైఁ బరశాలగంధసింధురము
బలువిడిఁ జొచ్చి యుద్భటకరస్ఫూర్తిఁ
గలఁచి పంకముసేసి కలగుండువఱప

మొత్తనిమాంసంబు మెదడునంజుచును
నెత్తురు పురుకగిన్నెల ముంచి త్రావి
పూని యాపరకాలుఁ బొగడుచుఁ బ్రేమ
నానంద మాడుచు నలరె భూతములు
కర ముగ్రముగఁ జోళకాంతుఁ డవ్వేళఁ
బరువడిఁ దనవెన్నుబలమును దాను
బొట్టిమైఁ బరకాలుఁ బొదివి వేచుట్టు
ముట్టి యందఱు నొక్కమొగిని బెల్లాచ్చి
పరిఘగదాకుంతపట్టిసప్రాస
పరశుతోమరభిండివాలముఖ్యముల
నొక్కట నిగుడింప నొకయింతయైన
లెక్కసేయక యవలీల నామేటి
తరవారిఁ బెరవారి తళుకుగైదువులఁ
బోరఁబోరి నింతింతపొడులు గావించి
దనుజులమీఁద నందకపాణి గనియు
ననువున నాకొన్నహరికిశోరంబు
కరిసమూహములపైఁ గనలి లంఘించు
కరణిఁ దద్వైరిచక్రముమీఁది కుఱికి
శిరములు దొండముల్ చెవులుఁ జెక్కులును
గరములు కంఠముల్ కొనలు బరులుఁ

దొడలు జానువులు లేదొడలుఁ బాదములుఁ
దొడవులు శిరలుఁ గైదువులు నొక్కటను
దుత్తునియలు సేసి దుర్దాంతవృత్తిఁ
గత్తి కొక్కొక్కకండగాఁ జెండివైచి
కలివేళ వరతురంగము నెత్తి జగతి
ఖలులమై మిట్టించుకల్కి చందమున
గురుతరనిజవాహ ఖురపుటాగ్రముల
నరిబలంబుల నెల్ల నణఁగఁ ద్రొక్కింప
మొనచెడి సంగ్రామమున నుండ వెఱచి
చనియెఁ జోళుఁడు యోజన మోహటించి
యీరీతి దెసచెడి యేతెంచి మదిని
గూరినలజ్జచేఁ గుంది లోలోనె
యకట ! యీజగతి నోహరిని సాహరిని
యొకఁడు నాతోఁ బోరనోపునే పోర
మఱి తనసరివోనుమాత్రంబె కాక
పఱచనిపాటులఁ బఱచె వెండియును
గెరలి క్రమ్మఱఁ బోయి గెలిచెదనన్న
దురమున వీఁడసాధ్యుఁడు దేవతలకు
నని కపటోపాయ మాత్మఁ జింతించి
యనయంబు హితవరు లగువారిఁ బిలిచి

యని మొన నాతోడ నరిదండధరుఁడు
మొనసి చేసినకయ్యమునకు మెచ్చితిని
ఒకసీమ యేలుచున్న తానెంత
సకలభూమియు నేకచక్రంబు గాఁగ
నేలుచున్నట్టి యేనెంత తలఁప
నీలీల బవరాన నెదిరి నాతోడ
వడిగలబంటైనవాఁడు వో బంటు
కడపట నిలవీనిఁ గన్నది తల్లి
యని సంతసించువాఁడై వేగ మీఱు
చని పరాంతకునకు సమ్మదం బొదవఁ
దనశౌర్యమునకు నెంతయును మెచ్చితిని
మును సేయు నపరాధమును దాళుకొంటి
నెన్న మున్నిటికంటె నినుమడి గాఁగ
మన్నింతు నని చెప్పి మఱియు నేమైన
నడిగినమాటన ట్టతనికి నిచ్చి
యెడపక తోడితెం డిపుడె నాకడకుఁ
బోఁడిమి నావీరపుంగవు నిటకు
నేఁడె తో తెచ్చువానికి మెచ్చుగలదు
అనుఁడు వా రాకమలాపూర్ణపురికిఁ
జని కొల్వులో శత్రుశమను నీక్షించి

కరములు మొగిచి కొంకక చోళభూమి
వరుఁడు పల్కినసత్యవాక్యంబులెల్ల
వినువారివీనుల విందులు గాఁగ
వినయంబుతోఁ జిత్తవృత్తి యెఱింగి
మగఁటిమిఁ బరకాలుమనసు రంజిలఁగఁ
దగవు దీపింప నెంతయు నమ్మఁబలికి
నీసాహసములకు నృపుఁడు మోదించెఁ
జేసినచేఁతెల్లఁ జెల్లెను నీకుఁ
గనుగవ నినుఁ జూచుకాంక్షయే కాని
మనుజేశుతలఁపున మఱియొండు లేదు
నిచ్చలంబున నీవు నృపవరుకడకు
విచ్చేసి క్రమ్మఱ విచ్చేయు మనుఁడు
సమ్మదంబున శత్రుశమనుఁ డామాట
నమ్మి వారికి కట్టణములు పాలించి
పరిమితపరివారపరివృతుం డగుచుఁ
గరమర్థిఁ జోళేంద్రుకడకు నేతెంచి
మునుకొన్నమై గాయములు లెస్సఁ గాంచు
కొనుమని యొసఁగులాగున నిమ్మపండ్లు
కానుక యొసఁగి ముంగిట నిల్వఁ జోళ
భూనాథుఁ డావీరపుంగవుం జూచి

సకలరాజ్యంబు నిశ్చలత నిన్నాళ్ళు
తెకతెరబుక్కాది దినియుండు నీవు
కడపట ననుఁ బొడఁగనవచ్చునప్పు
డుడుగరతరమైన యొకపచ్చడంబు
చెల్లఁబో తనకుఁ దెచ్చెఘనంత లేదె
నల్లనిచేఁత మానకపోయి తెపుడు
తనసీమ వెదుకముందరిధనం బెల్లఁ
బునుగక యీక్షణంబునఁ బెట్టి పొమ్మ
అనుచు ధవాతురుండై చోళనృపతి
తనమంత్రివరుల కాతని నప్పగించి
యితనిపైఁ గలధనం బెల్ల నీక్షణమె
యతివేగమునఁ గొనుఁ డని నియోగించి
యరిగెఁ బురంబున కంత నాసచివు
లరిదండధరుఁ జూచి యాత్మఁ జింతించి
యిప్పుడు మనచేతి కీతనిధనముఁ
దెప్పించుమాచుఁ బార్థివుఁ డిచ్చి యరిగె
నిట్టలంబుగ మన మీతని నడ్డ
పెట్టి మిక్కిలి గాసిపెట్టితిమేని
ధన మింతలోనె యీతనిచేత లేదు
పనివడి యీతఁడు పడుపాటు చూచి

ముప్పిరిఁ గొను దైన్యమునఁ బూఁట దాఁట
చెప్పెడువారు చర్చించిన లేరు
ఇతనిఁ దోకొనిపోయి యితఁ డున్నపురిని
యితనిబంధువ్రాత మెల్ల నీక్షింప
నదర వైచినసొమ్ము హరువగు నిచటఁ
బదరిన సింతయుఁ బనికిరా దనుచు
దనుజులు మును వాయుతనయునిఁ బట్టి
కొనిపోవుగతిఁ జోళకులనాథుభటులు
పరకాలుఁ డేలెడుపట్టణంబునకుఁ
దిరుగఁ దోకొనివచ్చి ధిక్కరింపుచును
అచ్చటఁ గేశవుం డనుపేరఁ బరఁగు
పచ్చవిల్తునితండ్రి భవనంబునందు
నాఁగిన దివసత్రయంబు నొక్కింత
లోఁగక శత్రుకాలుండు డెందమున
నరయ ధనాతురుం డగుమానవునకు
గురువు బంధువులు నెక్కడువారు గలరె
యీరానిమాటప ల్లైన్నెని నొసఁగి
రారమ్మటంచుఁ జేరఁగవచ్చినంతఁ
గల్లలాడుట నరకముత్రోవ యనక
చెల్లఁబో తనుఁ గాసిచేసి పట్టించె

మతిఁ దలంచిన మదోన్మత్తులౌ భూమి
పతులకు సత్య మెప్పట్టునం గలదె ?
వివరింపఁగా భూమివిభులలోపలను
*చెవి బేద బిసిడి దుశ్శీలవర్తనుని
దుష్టు జూదరి ధనాతురు నవివేకిఁ
గష్టు వైష్ణవనిందఁ గావించువానిఁ
గన్నమాత్రనె దినకరు విలోకించి
వెన్నునినామంబు వినుతింపవలయు
నిన్నియు నెఱిఁగి నే నీకురాచారి
యున్న చక్కటికి రా నుచితమే యనుచు
సారసోదరభక్తసాహస్రమునకు
నారగింపంగఁ జేయఁగ లేనికతన
నుపవాసనియతుఁడై యుండె నుండుటయుఁ
గృపతోడ శ్రీహస్తిగిరిభూవరుండు
చనుదెంచి యారేయి స్వప్నంబునందుఁ
దనదివ్యకరములఁ దను వొయ్య నివిరి
వలమురి యమృతంబు వారిచేసేత
జలజాతయుగళిమైఁ జల్లగాఁ దుడిచి
తనకటాక్షామృతధారలచేతఁ
దనివినొందించి యాదటయుండ నేలఁ

* చెవిఁ బెద.

జేకొని యేగడించినధనం బెల్ల
నీకుఁ గాకేరికి నిర్మలాచార!
సిరిమించ నీవలసినధనం బిత్తు
నరుదెమ్ము కాంచికి ననుమాన మెడలి
యన విని మేల్కాంచి యలవారిఁ గాంచి
వినుఁడు కాంచికి నాదువెంట నేతెందు
ఏతేర మీధనం బెంతయు నిత్తు
దైతేయరిపునాన తప్పదు వినుఁడు
అనుఁడు చోళామాత్యు లక్కజ మంది
యనయంబు హర్షించి యాత్మ నొండొరులు
ఎప్పు డీఘనుఁ డిందిరేశుపై నాన
తప్పఁడు తలమీఁదఁదారివచ్చినను
అనుచు నాత్మల నొచ్చి రట్లకా కనుచు
ననయంబు హర్షించి యతనిఁ దోకొనుచుఁ
జనిరి కాంచికి నంత శాత్రవాంతకుఁడు
తనదుముంగల నొప్పు దైతేయవరదు
వనమాలి గజరాజవరదు నావరదుఁ
గనికరములు మోడ్చి కనికరం బొదవ
వనజలోచన! భక్తవత్సల! శౌరి!
దనుజారి! హరి! తండ్రితండ్రి! నాతండ్రి!

యనఘశరణ్య! నీ వానతియొసఁగు
పనివింటి నిచటికిఁ బనివింటి నిన్నుఁ
గనుఁగొంటి లోఁ గలఁకలు వీడుకొంటి
వనజాక్ష! యిందిరావల్లభ! శౌరి!
జననాథువిత్త మేసరవిమైఁ దీర్తు?
ఘనమైన యీబాధ కడతేరు టెట్లు?
లానతి మ్మన విని యనుకంపతోడ
శ్రీనాథుఁ డతని వీక్షించి యిట్లనియె
వరవేగవతిచెంత వారును నీవు
సరియూఁక నుండెడుసమయంబునందుఁ
దనదుపేరకుళాలదాసనామమున
నొనరి యేఁ దగవరియునుఁ బోలె నటకు
హాళికుగతి వత్తు నప్పుడు నన్నుఁ
జాలింపు నిను నాఁకసలుపువారలకు
ధనధాన్యములకుఁ జిత్రింబుగా నేన
మనవారివలుకు సమ్మతిని తీర్చెదను
నావుఁడు మదిలోన నమ్మి యాయోగి
యావేగవతిచెంత కరిగి యట్లుండఁ
బరమపత్రిపన్నులపాలి యావేల్పు
పరకాలుమీఁదికృపారసం బొలయఁ

బసపుచుంగులతలపాగ నెట్టంబు
కసిబిసిమెసఁగు బాగాలవీడియము
మిన్నదేరెడుదొడ్డమెడనూలు మిగుల
వన్నియగల మాధవళిపచ్చడంబు
దళసరియగు దేవదారుగంధంబు
వలకేలఁ గనుపట్టు వంకుటుంగరము
డొల్లుబోఁకులును గాటుకకప్పుదేరు
పిల్లిగడ్డము వడిబెట్టుమీసలును
నలవడ నాందోళికారూఢుఁ డగుచు
నలనాఁటిపూర్వికుఁ డగుపెద్దిరెడ్డి
యనఁగఁ బేరరుళాలుఁ డనుపేరఁబరఁగి
చనుదెంచి వారున్న చక్కికేతెంచి
యనుఁగుమల్లడిఁ గొన నాత్మబంధువులఁ
గనినకైవడిఁ బరకాలు వీక్షించి
వడి నందలము డిగ్గి వచ్చి డెందమున
నుడుగనిప్రేమతో నుప్పరం బెత్తి
కన్నీరు దొఱఁగ నీగతి నుండ నేటి
కన్న ! నీకని కూర్మి నందంద వగచి
మనుజేశుభటులు పల్మాఱుఁ జోద్యపడుచుఁ
గనుఁగొన మున్నెఱుంగనివాఁడపోలెఁ

దవిలి యాతనిచెంతఁ దత్క్రమం బెల్ల
వివరించి యంతయు విని వారిఁ జూచి
యింతమాత్రమునకై యీవంశపతిని
ఇంతగాసింపంగ నేటికి వలదు
తొలఁగుమటన్న మంత్రులు కోపగించి
యలరెడ్డిఁ జూచి యిట్లని రొక్కమాట
బలువుగా విడుమంచుఁ బలికెదు భక్తి
గలవాఁడ వైన నెగ్గలమైన ధనము
గలవాఁడ వైన నీగడుసు మాకొసఁగ
వలయు సొమ్మెల్ల నివ్వల నొప్పఁజెప్పి
తోకొనిపొమ్మన్నఁ దొలఁగ కారెడ్డి
యాకాఁపువారితో ననియె వెండియును
గడపట మీకు నీఁగల్గుసొమ్మునకె
కడిఁదిసేయఁగ మీరు కర్తలుగాక
పనిలేనిమాటలఁ బని యేమి యెంత
ధన మెన్ని కొలుచెంత ధన మెన్నికొలుచు
వీసము నొకగింజ విడుమని యనక
చేసేత మీ కొప్పఁజెప్పెద ననుచు
వినఁజెప్పి పరకాలు వెనుకకుఁ దిగిచి
కొని చెంత భటుల వే కొనితె మ్మటంచుఁ

దనదైనమాయ నుద్భవమైన కొలుచు
ధనముఁ దెప్పించి యత్తఱిఁ దూము పూని
కొలఁదిమీఱినరాశిఁ గొనియున్నకొలుచుఁ
గొలుచునప్పుడు తేరకొనువారికెల్ల
రాఘవకార్ముకప్రవిముక్తబాణ
లాఘవంబునఁ గరలాఘవం బెసఁగ
నిక్కుచు గోవిందునకి ననుమాట
యొక్కటి యందలు నోలి నాలింప
నెలగని పలుమాఱుఁ జెప్పెడుపల్కు
లలవిమీఱంగ నాదారికయుండఁ
గొలుచు ముంచుట పాఱఁగొలుచుట యొండు
దెలియఁగారాక యెంతేచిత్రగతుల
భారంబు లేకయు భారంబు గాఁగ
వారికిఁ గొలువంగవలసిన కొల్చు
కొలిచి మాడలుకట్టు గుండులఁ దూఁచి
నిలువ పూజ్యముగ నన్నియును జెల్లించి
క్షితినాథుచే సొమ్ము చెల్లినందులకు
నితనికి నిప్పింపుఁ డిటఁ జెల్లుచీటి
యని చెప్పి పరకాలు నరకాలుముల్లు
గొనకుండ నతఁడుమైకొనుసొమ్ము దిద్ది

యతనిసమ్మతిఁ దొంటియావాసమునకు
నతులమోహనమూర్తియై యేగె నంత
జననాథుమంత్రు లచ్చట నున్నయట్టి
ధనము ధాన్యము సమస్తము వేడ్కతోడఁ
గైకొని పరకాలు గౌరవం బెసఁగఁ
దోకొని మిగుల సంతుష్టులై యరిగి
ధరణీశు నెదుటఁ దద్ధనము ధాన్యమును
నరిదండధరు నిడి యాక్రమం బెల్ల
వినిపింప నాశ్చర్యవివశుఁడై నృపతి
తనమదిలోన నెంతయు సంతసించి
తనసిష్ఠఁ దప్పక తరవాత మనల
ధనము చెల్లించె నెంతటిఘనుం డనుచు
నపుడు భాగవతార్యుఁ డగుపరకాలుఁ
డుపవాసమున నాక నుండుట కలిగి
పారంబులేని తత్పాపంబు వాయ
ధారుణీసురులకు దానంబు లొసఁగి
పగలేది మఱి పట్టభద్రచిహ్నంబు
లగుచామరలు ధవళాతపత్రములు
మొదలైన తనచిహ్నముల నెల్ల నొసఁగి
తుదలేనిప్రేమ సంతోషింపఁ జేసి

తమ కిడువెనక ముందరి ధనం బెల్ల
తమకు నొప్పయ్యె నుత్తరువు గా దనుచుఁ
జెల్లుచీటియు నిచ్చి చేచేత మేలు
కుల్లాయి గబ్బాయిఁ గొమ్మంచు నొసఁగి
యున్నాళ్ళకంటె ననేకవైఖరుల
మన్నింతు నని సీమ మఱియును నొసఁగి
యనిపినఁ బరకాలుఁ డనుమోద మెసఁగఁ
దనపురంబునకు నంతట నేగుదెంచెఁ
జోళుఁ డాధనముఁ గొల్చును సచివులకుఁ
గేలిమై నొప్పరికింప మాధవుఁడు
నాయెడ మాయామయం బైనవాని
మాయ గావింపుచు మగుడఁ గైకొనియె
నవ్వేళఁ జోళజనాధీశ్వరుండు
నివ్వెఱపడి మంత్రినికరంబుఁ జూచి
పరకాలుఁ డెటువంటి పరమమాయావి
ధర నెట్టివైష్ణవోత్తముఁడు జన్మించె
మనయాజ్ఞ కులికి నేమముతోడ మగిడి
చనుదెంచి మననిల్వసల్వాలు మనకు
వాలాయ మొప్పించువాఁడునుం బోలె
జాలి నీగతి నింద్రజాలంబు సేసె

మాయాధనం బిచ్చి మగుడంగఁ దానె
మాయ గావించె నీమాయలవాని
నేరీతి నమ్మెద మిటువంటివాని
నేరీతి నాజ్ఞసేయ పంగవచ్చు
ఇతఁ డిచ్చుధన మేల యితఁ డేల తుదిని
యితని కిచ్చినసీమయెల్లఁ గైకొనుఁడు
ఇతనిఁ దత్పురి నుండనీక మీ రరిగి
యతివేగమున నెట్లైనఁ బొమ్మనుఁడు
అనిన మంత్రులు తదీయాజ్ఞఁ దత్పురికిఁ
జని పరాంతకుని కీసరణిఁ దెల్పుటయుఁ
గొదుకక మీతోడికుసిగింపు చాలుఁ
బదివేలు వచ్చె మీపట్టణం బిదియె
యని వారి వీడ్కొని యనురాగవల్లి
ఘనతమై ననలొత్తఁ గైరవవల్లి
కడకేగి తమసేయుక్రమముఁ దత్క్రమముఁ
గడముట్టఁ దెలిపి భూకాంతు సెగ్గించి
యిచ్చోట నుండరా దిఁక మీఁదమనకు
నెచ్చోటికైన నిం కేగంగవలయు
మనుజాధినాథుఁడు మాటపట్టుడిగి
తనసీమయంతయుఁ దానె కైకొనియె

నజుతండ్రి భక్తసాహస్రంబు మున్ను
భుజియింప కటమున్ను భుజియింపమెపుడు
విష్ణుండు సాక్షిగా వెలయ నేఁ జేయు
వైష్ణవార్చన విడువఁగరానివ్రతము
వీరికిఁగా ధరావిభునిఁ గ్రమ్మఱను
జేరి కొల్చెద నన్నఁ జేపట్ట డతఁడు
చేపట్టి యతఁడట్లసేసినఁ దుదిని
భూపాలునర్థ మీపోఁడిమి నొసఁగ
హరిభక్తులకు నది యర్హంబు గాదు
హరినీలవేణి యెట్లంటేని వినుము
తుది రాజవిత్త మెందులకంటె దోష
మొదవించు ననుచు మున్నొగి సప్తమునులు
ననుపమక్షామంబునందుఁ బీనుంగుఁ
దినఁగోరి యది రాజు తెలిసి కాఁపిడిన
జడిసి వారదియు రాజద్రవ్య మనుచు
విడిచి రాగమములు విపరించునట్లు
కావున నెన్నిసంగతుల వైష్ణవుల
కావిత్త మొసఁగుట యర్హంబు గాదు
తనుగూర్చి చేయు సధర్మంబు ధర్మ
మనికాదె మున్ను శ్రీహరి యానతిచ్చె

నెన్నంగఁ బాపంబు నెసఁగించు హింస
జన్మంబునందుల సత్కర్మమైన
వశువున నేనును వైష్ణవార్థముగఁ
దొడరి దొంగిలిన నెద్దోషంబు లేదు
ఈయుపాయము దక్క నీవ్రతంబునకు
నేయుపాయంబు లే దెలనాఁగ యేను
జోరత నవనీతచోరకింకరుల
కారగిం పొనరింతు నని నిశ్చయించి
తనుఁబోలు కోదండధారు లైనట్టి
యనుచరు లొకవేయి యందంద కొలువ
మొగదారి హరి గయుమోడ మొట్టికుదియ
చిగురులు వెడల గిల్చినకోరసికియుఁ
జేయుమ్మె నెకవారుచెప్పులు రాగి
చాయలు దేరునచ్చుపునీలిదట్టి
మొలవంకియును కొనముక్కుతో నొరయ
బలుపుగాఁ బెట్టిన పట్టునామములు
నిసుముఁ గన్నపుఁగత్తియెడదట్టిలోనఁ
బొసఁగిన దివ్యార్ప్రబువ్వులకోవి
తలముళ్లు చొక్కనిద్దపుగద్దగోరు
బలపంబు బదనికల్ బాతికత్తెరయు

నలవడఁ దనప్రియురాలితోఁ గూడ
వెలువడి వాహినీవిపినము ల్గడచి
శరధిచెంగట మత్తచమరసారంగ
శరభశంబరఖడ్గశార్దూలశల్య
గండభేరుండగోకర్ణభల్లూక
శుండాలగండకసూకరప్రముఖ
బహువిధవిహగసంభ్రమనాదసింహ
కహకహాద్భుతమహాగహనంబుఁ జేరి
ఘనమైన కోనలంకలపట్ల కెంకు
లోనరించి తనదు నెయ్యురుఁ దానుఁ గూడి
సరవిమై వైష్ణవసాహస్రమునకుఁ
గరమొప్ప పెరుమాళిగలు ఘటింపించి
యటకు మిక్కిలిచేరు వగుపయోరాశి
తటసమీపమున నిత్యంబు నోడలను
బచ్చకప్పురమును బట్టుబట్టలును
బచ్చికస్తురి మేల్మిపసిఁడిముట్టికెలు
మణులుఁ జంద్రాననామణులుఁ బటీర
కణములు మొదలుగాఁగలసువస్తువులు
నిరవొంద నెన్నిక కెక్కుబేహారులు
హారులదంతులతోర హత్తుగాఁ దెచ్చి

యానించి బేహార మాడంగ నటకు
వానికై చనుదెంచువారల వానిఁ
బూని బేహారమాడి పోవువారలను
బోనీక మీఁద కాఁపులుపెట్టి కాచి
తెరు వడ్డగించి గద్దించి ధైర్యంబు
దెరలంగఁ గొట్టి చేతిని యాఁచికొనుచు
వరుస నొక్కెడఁ దెరువరులచందమున
నరుగుచుం గనమసందరికట్టికొనుచుఁ
గిదుకక మొగమెత్తింగినవారిఁ జేరి
పొదివిపట్టుచు నోళ్ల బొటుల *ముందరిగి
గొబ్బునఁ దొలఁగఁ దోకొనిపోయి చెట్టు
గబ్బువీలగఁ గట్టుకొసెలం గట్టి
యదయులై కలవెల్ల నపహరింపుచును
సదయులై వెడియు సాగనంపుచును
అరుదైన నగరంబులందు వెడియును
బరదేశముల సెట్లపగిది దిండుగను
బెల్లుమట్టిన పెదపెదముడాసులును
డొల్లుబొంగులును నీటుగఁ బొందుపఱచి
పొదిగల్గు †నసిమల భుజములం బూని
వదలుగా రింటెముల్ వలెవాటువైచి

* ముల్దురిగి †నసిబలు

కొంకక జీనిపై *గోవరకంగు
లంక యయోధ్య మలాక యీడాము
మొదలైనదీవులు మునుకొనివచ్చి
యదనబేహారంబు లాడంగఁ జూచి
మంచిరత్నములు హేమము లున్నయట్టి
సంచులు వారున్నసంచులు దెలిసి
సవరేఖమైఁ జొక్కు చల్లి సంధించి
తివుటమై దొంగిలి తెచ్చుచు మఱియు
నునుపులు పెట్టుచు నొదిఁగి డాఁగుచును
గనుమలు గట్టుచుఁ గనుపుఁ గొట్టుచును
గబ్బునం బురములు గన్నపెట్టుచును
‡సుబ్బికం బెరచోటఁ జొప్పువైచుచును
దెచ్చినధనమెల్ల దినదినంబునకు
వచ్చిన యలభాగవతులకు మఱియుఁ
జనుదెంచునట్టివైష్ణవులకు భక్తి
పెనుపొంద షడ్రసోపేతంబు గాఁగఁ
బొదలుచు నారగింపులు సేసికొనుచు
మదనమన్మథుఁ దనమైఁ బాదుకొల్పి
యీరీతి దొంగిలు నెడ శంఖచక్ర
ధారులఁ దిరుమణి ధరియించువారిఁ

*గోవలెక్కంగు ‡సుబ్బినః

దడవక కన్న నెంతయు భక్తిసేసి
యుడివోనికూర్మిమై నుపచరింపుచును
బరమభాగవతసంఘజనప్రియుండు
పరమయోగీంద్రుఁ డాపరకాలయోగి
తనసేయు వైష్ణవోత్తమపూజకొఱకు
ననయంబు నవసరమై యొక్కనాఁడు
గగనంబు భువి నీలికడవచందమున
మొగులుచేఁ గారుక్రమ్ముచునుండు రాత్రిఁ
బనిబూని యొకమహాపట్టణంబునకుఁ
జని యందు నొక్కవైష్ణవునింటిపంచ
నొదిగి ముచ్చిలఁ బొంచియున్న యావేళ
వదలక జడివట్టి వర్షించుచుండ
నావైష్ణవోత్తము నంగనారత్న
మావేళ పతిభోజనానంతరమున
లీలమై మగనిపళ్ళెరము కెంగేలఁ
గీలించి యాపుడు వాకిటి కేగుదెంచి
తడియంగ నొడి యాతన్వంగి వంగి
కడపముంగిట నిల్చి కడిగి చల్లఁగను
గప్పినచీఁకటిగమి విచ్చిపాఱ
నప్పుడు ధళధళక్కన మెఱయుటయుఁ

గని పరకాలుఁ డాకల్యాణిచేత
నొసరినపాత్రంబు నొడిసి కైకొనిన
నుదిరి యస్మద్గురుభ్యోన్నమో యనిన
సుదతివాక్యము చెవిసోఁకె సోఁకుటయు
నావాక్య మపుడు విన్నంత నీసొమ్ము
శ్రీవైష్ణవులది మ్రుచ్చిలితి నటంచుఁ
దలఁకి కెంగేలిపాత్రము వారికడప
దలకడఁ బెట్టి యెంతయు భయంపడుచు
నీవేళ వీరలహృదయంబులందు
నేవిధి నుండునో యెఱఁగద ననుచుఁ
బొంచి యాపంచఁ జప్పుడుసేయకున్నఁ
జంచరీకాలక చని లోననున్న
ప్రియున కీసరవిఁ జెప్పిన నాత్మఁ దెలిసి
ప్రియురాలి డగ్గరఁ బిల్చి యిట్లనియెఁ
బనుపడ వినఁగదే పరకాలనాము
ఘనుఁడు భాగవతకైంకర్యతత్పరుఁడు
శ్రీవైష్ణవార్థమై చేసె నీరీతి
నావైష్ణవుఁడు మనమగు టెఱుంగమిని
కైంకర్యమునకు విఘ్నము సేయవలవ
దింక భాగ్యముఁ జేసి తీవు నావుడును

గొంచక తొంటిబాగున నావధూటి
సంచరింపుచు నలచక్కి కేతెంచి
తనదుముందరిదెసఁ దనరుపాత్రంబుఁ
గనుఁగొని యిటకు నేగతివచ్చె మగిడి
యనుచు నచ్చెరువంది యాత్మేశుకడకుఁ
జని పళ్ళెరం బున్నసరవిఁ దెల్పుటయు
నామహాత్ముఁడు పాత్ర మాదెడునప్పు
డేమనియంటి నాకెఱిగింపు మనినఁ
నెలనాఁగ పలికె నయ్యెడఁ జోరుఁ డనుచుఁ
దలఁకి యాచార్యులఁ దలఁచితిఁ గాని
పదరి యే నెగ్గుగాఁ బలుకుట లేదు
ఇదియుఁ దప్పిద మౌట యెఱుఁగ లేనైతి
ననిన నాభాగవతాగ్రణియింతి
కనియె నీ వప్పు డట్లననేల యనుచుఁ
గనలి భాగవతకైంకర్యవిరోధ
మొనరించితనుచుఁ బెట్టురరఁగఁ బలికె
బ్రహ్మదిశాపముల్ వాపంగవచ్చు
బ్రహ్మహత్యాదులఁ బాపంగవచ్చు
నారయ శ్రీవైష్ణవాపచారంబు
నేరీతి నైన మాయింపఁగా వశమె ?

యని యిట్లు కోపింప నావాక్యసరణి
విని పరాంతకుఁడు వేవేగ నేతెంచి
యామహాయోగీంద్రు నడుగుల కెరఁగి
వేమాఱు నుతులు గావించి కేల్మోగిచి
సమకూర్చు నాయపచార మీవేళ
క్షమియింపు మనిన నాసర్వజ్ఞమూర్తి
యాతనిఁ బరకాలుఁ డని యాత్మఁ దెలిసి
యాతతభక్తిచే నతనియంఘ్రులకు
వినతుఁడై నుతులు వేవేలచందముల
నొనరింపఁ బరకాలయోగిచంద్రుండు
నాపనికైవచ్చు నాతల్లి నేర
మేపారఁగా క్షమియింపవే యిప్పు
డని విన్నవించి చయ్యనఁ బాళెమునకుఁ
జని సంతతంబు వైష్ణవపూజనంబు
నెడఁబడకుండంగ నేకాగ్రబుద్ధి
నడుపుచునుండె వైష్ణవ *దేవుఁ డనుచు
నలమేలుమంగకు నమలాంతరంగ
కలినీలవేణికి నబ్జపాణికిని
అతిలోకమతికి శేషాచలరాజ
పతికి సరోముఖ్యభక్తసంతతికి

* కల్పతరువు.

సంకీతంబుగను శ్రీహరిభక్తనికర
పంకజార్యమతాళ్ళపాకన్నయార్య
తనయతిమ్మార్యనందనరత్నశుంభ
దనుపమ శ్రీవేంకటాద్రీశదత్త
మకరకుండలయుగ్మమండితకర్ణ
సకలవైష్ణవపాదసంసేవకాబ్జ
సదనావధూలబ్ధ సరసకవిత్వ
విదితమానస తిరువేంగళనాథ
కృతమైన పరమయోగివిలాసకృతిని
నతులితం బైన షష్ఠాశ్వాస మయ్యె.

పరమయోగివిలాసము

సప్తమాశ్వాసము.

హైమనసరోజాంగ! యలమేలుమంగ!
జీమూతసంకాశ! శ్రీవేంకటేశ!
మునిశారికాసారముఖ్యభక్తాళి
వనమాలి! యవధారు వరదానశీలి!
ఆసేయు భాగవతార్చనంబునకు
శ్రీసతీవిభుఁ డైన శ్రీరంగశాయి
మెచ్చి దిక్కుల తేజిమీఁద సొంపారు
లచ్చితోఁ గూడ నుల్లము పల్లవింప
నారూఢుఁ డగుచుఁ దా నలపూజ చూడఁ
గోరి నిత్యులుఁ బరాంకుశయోగిముఖులు
జలజసంభవపాకశాసనాదులును
గొలువ నభోవీథిఁ గొని యేగుదెంచి
సరభసగతితోడ శరధిచెంగటికి
నరుదెంచి గరుడవాహన మంత నిలిపి

కలిమిపూఁబోఁడి మొగంబు నెత్తమ్మి
మెలపుసం జూపుతుమ్మెద లెదుర్కొనఁగఁ
దనభక్తవరుఁ బరాంతకుఁ గేలఁ జూపి
యనియె నెయ్యమును దియ్యమును రెట్టింప
నాచెంత నొప్పు మహాటవిలోన
గాచి పాంథులచేతఁ గలవెల్ల దోఁచి
సతతంబు వైష్ణవసాహస్రమునకుఁ
గృతనిష్ఠతో నారగింపంగఁ జేసి
మరికానితనకూర్మి మగువయుం దాను
దెరవ భుజింపఁ డే తెఱఁగుననైనఁ
పరకాలుఁ డనుపేరి పరమభాగవతుఁ
డరయ మిక్కిలి నాకు నాత్మభక్తుండు
ఎడపక యిల్లు పెక్కేండ్లనుండియును
నడుపుచునుండు వైష్ణవపూజనంబు
వాఁడువో కంటె? యెవ్వరు తెరువరులు
నేఁడు రాకున్న నూనినచింతతోడ
మదిలోన నెప్పుడు మద్భక్తపూజ
వదలంగలేక యవ్వల ఖిన్నుఁ డగుచుఁ
గొమ్మ యాపెరురావికొమ్మలమీఁది
కిమ్ముల భటుల నెక్కించి యామీఁదఁ

గడుఁగోపమున మోవి గంపింప హరిగ
పుడమిపై నూఁది మూఁపున వాలు సేర్చి
తెరువున నెవ్వ రేతెంతురో యనుచు
సురగక నెదురుచూచుచు నున్నవాఁడు
కనుఁగొన మత్పూజకంటె మద్భక్త
జనులకుఁ జేయుపూజనలే ప్రియంబు
లటుగాన నీవైష్ణవాగ్రణి నిత్య
మిటు సేయుపూజకు నేను మెచ్చితిని
అతనిమనోరథం బంతయు మనము
హితమతితోడ నేఁ డీడేర్పవలయు
నని వైనతేయుని హయముఁ గావించి
ఎనయ నిత్యుల నరాకృతులఁ గావించి
తనదైనయాజ్ఞచేఁ దక్కినవారు
మనుజభావము నొంది మహిఁ గొల్చి నడువ
హేమగర్భునిఁ బురోహితునిఁ గావించి
తామిరువురు మర్త్యదంపతు లగుచు
నగణితసకలభూషాన్వితమూర్తు
లగుచుఁ దత్కపటహయంబుపై నెక్కి
పసిఁడివింజామరల్ బంగారుగొడుగు
లసమానమణిమయహైమపాత్రములు

మొదలైనసిరులచే మొనసి యెంతయును
బదియాఱువన్నెలం బరఁగుతామరలు
గలిగి యేతెంచుగంగాప్రవాహంబు
చెలువునఁ దనదైనసేన యేతేర
నాచేర్వ భటులతో నలపరాంతకుఁడు
గాచినత్రోవచక్కటి కేగునపుడు
మును రావి నెక్కి యిమ్ములనుండి యరువు
గనుఁగొను నలపరకాలకింకరులు
పాలయుకంజాప్తదీప్తుల కెంతె మాఱు
మలయుతేజములఁ బల్మఱుఁ దళ్లుకొనుచు
ననతిదూరంబున నావచ్చుసేనఁ
గనుఁగొని పరకాలుఁ గాంచి యిట్లనిరి
మునుకొని యొకపెనుమూఁక యేతెంచె
వెనుక నెన్నఁడు కన్న విన్నది కాదు
మదిఁ గొంకు లేకయే మఱి చాలు గట్టి
యదె చేరవచ్చుచున్నది మహాసేన
యననేల పలుమాట లంతయు నెంత
ధనముకుప్పది యొకింతయుఁ బొల్లులేదు
మనము భాగవతసమర్చనం బనిశ
మొనరింప నందులో నొకసొమ్మె చాలు

నన విని మోదించి యరిదండధరుఁడు
తనలోన నలరుసంతస మిగురొత్త
ఘనత భాగవతకైంకర్య మీడేర
వని వాలు జళిపించి యందంద యాడి
తనయొద్దిభటులనందఱ మూఁడుమూఁక
లొనరించి చనుదెంచుచున్నట్టివారి
వెనుక ముందర నెడవేచి లావేచి
గొనకొని తుండించుకొని కొట్టుఁ డనుచు
బనిచి కొందఱువీరభటులునుం దాను
ననిమొనగా నిల్చి యాయత్తపడుచుఁ
దుదలేని తమిఁ ద్రోవఁ దొలఁగి లోఁగడఁక
పొదలఁ బెన్పొదలచాటునఁ బొంచియుండి.
చక్కల నున్నభూజము లెక్కి కొంద
ఱిక్కువ చూపట్ట నీలలు వెట్టఁ
దవిలి కొందఱు వచ్చుదళముల దళము
చెవిసోఁకఁ గడనుండి చేబుఱ్ఱ లిడఁగ
నటవచ్చువారు డాయఁగవచ్చి రనుచు
దటముల రాలు కొందఱు పోటు కిడఁగ
పరకాలుఁ డప్పు డాపరసేన కనుమ
సొరిది నొక్కట వడిం జొచ్చి రానిచ్చి

తోరమై సీమకు దూరంగ రాక
కారుక్రమ్ముచుఁ జీంద్రుఁగల మొరపముల
జీబుకొల్పుచుఁ దమ్మచిట్టంబు గట్టి
గాబకోరిందలఁ గడుదట్టమైన
రొడిపికట్టకు వంక నొకవంక డిగ్గి
కడు నేమరిల సందుకట్టుగాఁ జూచి
యరియు నందకమును నంది యేతెంచు
హరినాఁగ హరిగేయు నడిదంబు వూని
పిడుగు వ్రాలినమాడ్కి పెళపెళ నార్చి
పొడు పొడు పొడుఁ డంచు పోనీకుఁ డనుచు
విడు విడు విడుఁ డండు వ్రేయుండ యనుచు
గడ గడ గడ దిశల్ కంపింపఁ బలికి
బలువైన పెనుముచ్చుబంటులు దానుఁ
బిలపిలం జనుదెంచి భీషణాకృతిని
యలమి కుయ్యకుఁడు కుయ్యకుఁ డంచుఁ బట్టి
బలువిడి గద్దించి పటుతరలీలఁ
బట్టుపుట్టంబులుఁ బసిఁడిజాళియలుఁ
బెట్టెలుఁ బసిఁడికొప్పెరలు సొమ్ములును
బరిమళంబులుఁ బట్టుబట్టలు మంచి
హారులు జల్లెడలును నాదిగాఁ గలుగు

తగువస్తువులఁ గన్న దనియంగ దోఁచి
తెగడుచుం గడుఁ దెప్పదేలి యామీఁదఁ
బరకాలుఁ డప్పు డుద్భటవృత్తి నెదుట
హరి నెక్కి వచ్చు నయ్యాదిదంపతులఁ
గని చేరఁ జని తదంగంబుల నున్న
కనకభూషలనెల్లఁ గైకొని యపుడు
పోలించి చూచి యాపుండరీకాక్షు
వ్రేలనున్నట్టి పవిత్రంబుఁ గాంచి
యిది నాకుఁ బోవిడ నేటికి నేఁడు
తుది నొకభాగవతునకైన వచ్చు
నని వ్రేలియంగుళీయకము రాఁదిగియఁ
బెనఁగి రాకుండినఁ బెద్దయుం గనలి
యరిమురి గద్దించి యాయుంగరంబు
కరచి రాఁదిగిచిన కలియనో యనుచు
హరి యానతిచ్చిన నది కారణమున
నరి యమునకుఁ గలి యనునామ మలరె
అప్పు డాసొమ్ములు నయ్యుంగరంబు
నొప్పారుచుండెడు నొకపెట్టెఁ బెట్టి
యెత్తఁబోయిన నిందిరేశుని యాజ్ఞ
నెత్తరాకున్నఁ బెల్లెసఁగుకోపమున

నత్తఱి మఱియు భృత్యాళితోఁ గూడి
యెత్తిన నెంతైన నెత్తరాకున్నఁ
గాలునిగతిఁ బరకాలుండు కినుక
నూలుకొనంగఁ గన్నులు జేవుఱింప
నద్దిరా యెంతమాయావి వీఁ డనుచు
గద్దించి కదిసి ముంగలనున్నయట్టి
భూసురవేషి నంభోజసంభవుని
డాసికంఠమున ఖడ్గంబు *దొక్కించి
యిటుచూచి యాపెట్టె యెత్తరాకుండ
మటమాయలాడ నీమంత్రించినట్టి
మంత్రంబు మాని క్రమ్మఱ నెత్తవచ్చు
మంత్రంబు చెప్పెదో మఱియుఁ గొట్టుదునో
యన విని బెగడొంది యాపెండ్లియొజ్జ
యనియె నేర్పున నసహాయశూరునకుఁ
దా నేమి యెఱుఁగ నో తండ్రి! గుఱ్ఱంబు
మైనున్న యామహామాయావి కాని
యన విని యతని డాయఁగ నేగి యట్ల
యనిన రంగేశ్వరుం డలఁతినవ్వుచును
ఇప్పుడు నీకోరు నీమంత్రవగముఁ
జెప్పెద వేవేగఁ జేరర మ్మనుచుఁ

* వొక్కించి

బరకాలు మస్తంబుపైఁ గేలు సాఁచి
కరమర్థి దక్షిణకర్ణంబులోన
భావింప సంసారభవవార్ధి మునుఁగు
జీవుల నొకదరిఁ జేర్చు నావనుచు
ననఘసన్నుత మైన యష్టాక్షరంబు
నొనర సాంగంబుగా నుపదేశ మొసఁగి
యకలంకకంకణహార కేయూర
మకరకుండలయుతమహితవిగ్రహము
పంచాయుధోజ్జ్వలబాహుదండములఁ
బంచాస్త్రు మించినభావంబు గలిగి
తగరమాగోదానితంబినీసహితుఁ
డగుచు నండజనాయకారూఢుఁ డగుచు
నిజరూపధరులైన నిత్యులు ముక్తు
లజశంకరాదులు నందంద కొలువ
నరుదారఁ బ్రత్యక్ష మగుచుఁ దన్మాత్ర
వరవాచ్యమైన దివ్యస్వరూపంబు
నతనికిఁ బొడచూప నాదివ్యమూర్తిఁ
బ్రతిలేనివేడుకం బరకాలయోగి
సేవించి యందునం జిక్కి సన్నుతులు
గావించి భావించి కడుసంతసించి

కన్నులవేడుకఁ గన్నీరు జాఱఁ
గ్రన్నన మైదీఁగ గఱుపారఁ జెలఁగి
ధరజాలెతోఁగూడ ధన మిచ్చినట్లై
యరవిందనాభుఁ డీయష్టాక్షరమున
సవిభూతికముగ నిజస్వరూపంబుఁ
బ్రవిమలగతి నాకుఁ బ్రకటించె ననుచుఁ
బదిపద్యములఁ జెప్పి ప్రమదంబుతోడఁ
జదురుఁడై మఱి సాష్టశతధామపతులఁ
బంకజోదరులఁ దొంబదినాఱుపాట
నంకించి మఱి నూటయఱువదిపాట
నర్ణవశయను దశావతారముల
వర్ణించి యాతరువాతఁ బదింట
ఘనవిషజ్వాలలు గ్రక్కుసర్పంబు
నొనఁగూడి యొకయింట నుండుచందమునఁ
గడలినెన్నడుమ భగ్నం బైనయోడ
వడఁకుచుండెడి యోడవానిచందమున
వడిఁ గోసి పాఱుప్రవాహంబుచెంతఁ
బుడమినుండెడు మహాభూజంబుసరణి
నిడియుంగఁ దుదమొద లేర్చు కాష్ఠంబు
నడుమఁ జీమలపంక్తి నడికెడుకరణి

నెడపక పాటు నట్టేటిలోఁ జిక్కి
కడుభీతి నొందు సృగాలంబుభాతి
తాపత్రయోర్మిసంతతుల నేపారు
నాపూర్ణసంసార మనుపయోరాశి
లోలత మునిఁగి తేలుచు నున్న నన్నుఁ
బాలించి దరిఁజేర్చు పరమేశ! యనుచు
నీలీల నొప్పు వేయి న్నెనుబదియు
నాలుఁగుపాటల నవరసస్ఫూర్తి
నెక్కొని తనలోన నిండారి పొంగి
వెక్కసం బగుభక్తి వెలిమించె ననఁగ
సిరివరునకు మహాశ్రీవచనాఖ్యఁ
బరఁగుప్రబంధ మర్పణముఁ గావించి
మున్ను గైకొనినసొమ్ములు నంబరములు
నన్నియుఁ దెచ్చి శ్రీహరికి నిందిరకు
నతనిభక్తులకు సమర్పించి పెక్కు
నుతులు గావింప సన్మునిలోకవిభుని?
ఆరంగపతి మెచ్చి యాళ్వారు నపుడు
చేరంగఁ బిలిచి మచ్చికఁ గౌఁగిలించి
యీవనజాత్మజుం డీశేంద్రముఖులుఁ
గావించుపూజలు గణుతించిచూడ

నీవు గావించు మన్నిజభక్తపూజ
కావగింజంతకు నవి యీడు గావు
కడపట యోగివర్గంబు నామీఁద
నుడుగక కావింపుచున్న యర్చనలు
యోజమై నీసేయుచున్న భాగవత
పూజతోడను సరిపోల్పంగఁ దగునె?
భాగవతోత్తమ! పరమప్రపన్న!
యోగికులోత్తంస! యురుభక్తినిరత!
యనుచు నిర్జరముఖ్యు లాశ్చర్య మంద
జనులెల్ల నన్ను నేసరవిఁ గొల్చెదరొ
యాలీల నినుఁ గొల్తు రఖిలవైష్ణవులు
నీలీల మీరల నీపదువురను
గొలువనివాఁడు భక్తుఁడు గాఁడు మిమ్ముఁ
గొలిచినవాఁడె భక్తుఁడు మాకు ననుచు
వరమిచ్చి కడు గారవంబు దైవాఱఁ
బరకాలు నీక్షించి పలికె వెండియును
గ్రమమున నీచేతఁ గరుణతో నింక
నమితకైంకర్యంబు లవధరించెదము
అనుచు నానతి యిచ్చి యతనిఁ దోకొనుచుఁ
దనపురంబునకు నత్తఱి నేగుదెంచి

సిరితోడ నెనలేని సిరితోడఁగూడ
నురగేంద్రశాయియై యుండె నుండుటయుఁ
గొన్నిదినంబు లాకుసుమాస్త్రుతండ్రి
చెన్నుఁ గన్నారంగ సేవింపుచుండె
నటమీఁదఁ బరకాలుఁ డావేంకటాద్రి
కటకనివాసుని కథలుఁ జిత్రములు
సరసభావంబులుం జక్కందనములు
సిరులు నొయ్యారంబు చెలువంబు కలిమి
నటనంబు నునికియు నయగారిపసలు
నటియింపు సీగి విన్నాణంపువగలు
ప్రాయంబు నెఱి ప్రతాపంబు రాజసము
సోయగంబునుఁ గడుఁ జోద్యంబు గాఁగఁ
గొనకొని యలశఠకోపాదికృతులు
విని విని క్రొత్తగా వేనోళ్ళఁ బొగడి
పలుకులు విని నాగపతి శైలపతికి
వలచి యాతని జూడవలయు నటంచు
నలఘుమానీంద్రుల యనుమతిఁ గూడఁ
జెలఁగి శ్రీరంగ రాజీవాక్షుచేత
ననిపించుకొని తడయక మున్ను గొలిచి
చనుదెంచు తనభృత్యజనముమం దాను

సేవించువారి కిచ్చినదుర్జయములు
కావేరి కన నొప్పు కావేరి దాఁటి
శ్రీనిధి లోకవశీకరదేహు
శ్రీనివాసుని భక్తి సేవించుతమిని
నగరశైలములుఁ గాననసమూహములు
నగసంతతులుఁ బెక్కునదులునుం గడచి
యయనంబు నందు జాగరి రెండు మూడు
పయనంబు లవి యొక్కపయనంబు గాఁగ
నరుగుచుఁ గాంచికి ననతిదూరమున
నరవిందకోకబకాకులం బగుచు
మేలిమి చల్లదెమ్మెరలతో మింటి
పాలేరు నవ్వేడి పాలేరు చేరి
యెడగున్న తలచూపనీకుండ నుట్టి
పడు నెండవడి బిట్టువడిఁ దట్టుపడుచు
శ్రమమూర నానదీజలములఁ గ్రోలి
కొమరారు నయ్యేటికురఁగట నొప్పు
పువ్వులనెత్తావిఁ బొదలు తేనియల
తువ్వరవడు నెల దోఁటలో నిలిచి
బడలి యాఁకటఁ జుట్టుపట్టులఁ బల్లె
*బసుసర గానక పరగెడిత్రోవ

*బదుసర

మఱిచూడ మిట్టాడు మానిసి లేక
మెఱయువేఁడిమి మిటమిట నెండ గాయఁ
దనయుఁ డాఁకలిగొనఁ దాఁ జూడలేని
జననికైవడి లోకజననీవిభుండు
ఆవేళ శ్రీకాంచికాధీశుఁ డైన
భావజాతునితండ్రి భక్తవత్సలుఁడు
హరియష్టభుజకరుండును నృసింహుండు
కరుణించి భక్తునాఁకలిఁ దీర్పఁబూని
నరపగడ్డంబును నరములమెడయు
కరము వ్రేలెడు *పిడికడుజన్నిదములు
నొలయువెన్నెలనవ్వు నూర్ధ్వపుండ్రంబు
మలయునిగ్గులతిరుమణివడంబులును
వ్రాలినబొమలు లోవంగినవీఁపు
వ్రేలాడుతోళ్లతో వెలయునెమ్మేను
సదరుడెందము లాలనసలారుచున్న
వదనంబు వడవడవడఁకునొదలయు
వదలుపింజల నిడువాలుఁ ధోవతియు
నొదవిన వలకేలియూఁతకోలయును
బోలఁగాఁ జుట్టినపొత్తిపాగయును
దూలగట్టిన వెడతోఁపుపచ్చడము

*పిడికెడు

నంకెడా కేలిపంచాంగంబు ముష్టి
చంక వ్రేలెడుతాళి చలిదిమూటయును
దగనలవడఁ జేరి తనుజూచువారు
మొగిద్వాపరమునాఁటి ముసలి వీఁ డనఁగఁ
దడబాటు నడల నత్తఱి వచ్చి వచ్చి
బడలినగతి గురుపదము లెన్నుచును
ఉరుభక్తి చెంతవా రొకయింత వినఁగ
సరవిలోద్వయ మనుసంధించుకొనుచు
నిద్ధానురాగుఁడై యిట్లు భాగవత
వృద్ధభావముఁ దాల్చి వేదవేద్యుండు
నాతోఁటలోనికి నరుదెంచి సుమిత
చూతంబుక్రింద నిల్చుట విలోకించి
పరకాలుఁ డప్పు డాపరమవైష్ణవుని
చరణాబ్జముల చక్కఁ జాగిలి వ్రాలి
యలకేలిముష్టి పంచాంగంబు గాఁగఁ
దెలిసి నా కిప్పుడు తిథివారసరణి
దినయోగములు తేటతెల్లంబు గాఁగ
ననయంబుఁ బరికించి యానతీవలయుఁ
గడుదవ్వు నడచి యాఁకలిగొని మొండ
వడఁ జెందినాఁడ దేవరదాసునకును

దిరిచి మీ రిప్పుడు తెచ్చినచంక
చరిదిలో నింత ప్రసాదింపవలయు
నన నవ్వి యావైష్ణవాగ్రణి కరుణ
దనరార నాపరాంతకున కిట్లనియె
శ్రీవిష్ణువారంబు శ్రీవిష్ణుతార
శ్రీవిష్ణుతిథియు సందేహింపవలదు
వాకొన నీకు సర్వగ్రహంబులును
నేకాదశమునందె యొసగియున్నారు
వాకొననేల సర్వము భద్ర మింక
నీకోర్కు లీడేరు నీకోరినట్ల
పనుపడ నీకు నీభటులకుఁ జలిది
పెనుపొంద నేఁ బంచిపెట్టెద ననుచుఁ
దెలివెండిరేకుల తేటగిలించు
పొలుపారు నునుపోఁకపొత్తిలోపలను
సలలితదివ్యాతిసౌరభభూజ
ఫలచిత్రరుచులఁ జూపట్టి యొంతయును
నమృతాంశుమీఁది చాయల గేలికొనుచు
నమృతమయం బైనయట్టియాచలిది
పరికరములఁ బెనుపడునూరుగాయ
పరిమళంబుల వారిబడలిక ల్వాయ

నమరవర్గమునకు నమృతంబుఁ బెట్టు
కమలాక్షుగతి హస్తకమలంబుఁ *దోడికి
పరకాలునకు మున్న భక్తి దైవాఱఁ
గరమున నొకపిడికెడు ప్రసాదించి
కడమతద్భటులకుఁ గ్రమమేరుపడఁగఁ
పిడికెడు పిడికెడు పెట్టఁ బెట్టుటయు
నలసుధారసపాను లైనదేవతల
తెలివి నందఱుఁ బరితృప్తులై రపుడు
పరకాలుఁ డలరి యాభక్తవత్సలుని
చరణపద్మములకుఁ జాగిలి మ్రొక్కి
యెయ్యది మీనామ మెందుండి యిటకు
నయ్య ! వేంచేసితి రానతిం డనఁగ
ననిశంబు కాంచికి నపరభాగమున
నునికిగా నెలకొని యుండుదు నేను
ననుసాష్టభుజకర నరసింహుఁ డందు
రనుచు నంతర్హితుం డయ్యె నాకరణిఁ
గని పరకాలుఁ డక్కజ మంది యితఁడు
ననుఁ బ్రోవవచ్చిన నలినలోచనుఁడు
కాని వేఱొక్కఁడు గాఁ డంచుఁ బొగడి
యానందబాష్పాకులాక్షుఁడై †పొంగి

*దాడిగి. †పొగడి.

కరుణ నాదైనయాఁకలి చూడలేక
యరుదెంచి నా కమృతాన్నంబు వెట్టెఁ
దననామ మడిగిన దయతోడ నవ్వి
పునుగ కెప్పుడు సాష్టభుజకరుఁ డైన
హాతహేమకసిపుండ ననియె నేవేలు
పతఁడె పంచేషు పంచాయుధాబ్జములు
ధరియించి యసురడెందము విదారించి
శిరముఁ జీరిన నరసింహవిగ్రహుఁడు
నతఁడె శ్రీవామనుఁ డతఁడె విష్ణుండు
నతఁడె యాదిమకిటి యగువాఁడు నతఁడె
యతఁడె నాకులదైవ మనునర్థ మొనవఁ
బ్రతిలేని యొకపది పాటచేఁ బాడి
పయనంబుగతి కతిపయదినంబులకు
నయకరం బైన శేషాద్రిచెంగటికిఁ
జని సంతసించి యాశైలరాజంబుఁ
గని శ్రీనివాసునికరణిఁ జూపట్టి
నాయద్రిరాజంబు నారోహణంబు
సేయంగఁ జంకించి చిరభక్తిపరత
మొనయంగఁ దత్పాదమూలంబునందు
ననురక్తి దివసత్రయంబు వసించ

నాసర్వమయుఁడు శేషాచలేశ్వరుఁడు
దాసునిమదిలోనితాత్పర్య మెఱిఁగి
కనకాంఘ్రికింకిణీకనకజాలుండు
ఘనతరోజ్జ్వలదివ్యకనకచేలుండు
ధృతరత్నఝల్లరీదీపితహేతి
తతచిత్రమేఖలాధామాళిధారి
వరదానకటిదేశవర్ణితకరుఁడు
కరపల్లవాగ్రసంగతచక్రధరుఁడు
హారకేయూరభూషాదిధరుండు
చారుమౌక్తికకంఠసరసకంధరుఁడు
తులసికాదామకౌస్తుభవిభాసితుఁడు
వలితవిగ్రహుఁడు శ్రీవత్సలాంఛనుఁడు
ఘటితాలమేలుమంగా *వత్సతలుఁడు?
కుటిలనీలాయతకుంతలోజ్జ్వలుఁడు
సరసిజపత్రవిశాలలోచనుఁడు
నిరుపమసాంకవనీరసేచనుఁడు
వరదరస్మితశోభివదనమండలుఁడు
మరకతమాణిక్యమకరకుండలుఁడు
ధారితరత్నచిత్రకలలాటుండు
నీరజమిత్రసన్నిభకిరీటుండు

---

*వక్షస్థలుఁడు

నగునట్టి శ్రీవేంకటాద్రినాయకుఁడు
జగదేకనాథుఁ డాశత్రుకాలునకుఁ
బొడకట్టి తనకరముల మేను నిమిరి
వడదేర్చి లాలించి వరదుఁడై పలుక
†నావేల్పువేల్పు రెప్పార్పక చూచి
భావించి సేవించి ప్రణుతి గావించి
యాదేవదేవుని యనుమతిఁ గూడ
నాదండ శోభిల్లు నతనిమూర్తులను
సేవించి యాపరజిత్తు క్రమ్మఱను
వేవేగ శ్రీరంగవిభుని సేవింప
నరుగుచు సకలదేశాధినాయకులుఁ
గరమర్థి నిచ్చలుం గానుక లొసఁగు
వరసువర్ణాదిసువస్తువు ల్గొనుచు
సరవి రంగమునకుఁ జనుదెంచె నప్పు
డావేల్పురాయని యడుగుదామరలు
సేవించి ప్రణమిల్లి చిరతరభక్తి
లలిమించువేల్పు నీలపుచందరాల
నలుపారు నల్లసేనపుజంగరాల
నలఘువైభవముల నట రెండుసాల
ములును వంటిల్లును మొదలుగాఁ గలుగు

† నావేల్పు తేని

కావేరినిలయుకైంకర్యంబు లాఱు
గావింతు ననుచు సంకల్పంబు చేసి
గట్టిగా సాలయుగ్మము మహానసముఁ
గట్టించి నాల్గవకలుకోటఁ దీర్ప
నవరింప దొరఁకొనుసమయంబునందు
భువి నెన్నఁదగినశిల్పులు *నవిశంబు
†ఘనులైన మఱి తక్కఁ గలిగినమేటి
పనులవారల బడి పనులవారలును
పరువడిఁ దమతమపనులకు నమరి
దొరఁకొని సేయఁగఁ దొడరునత్తఱిని
బలువుకొండలు రేకబడ నింత మలఁచి
యులువకట్టులువోసి యులు లోలి నాటి
పసలుమించఁగ సూత్ర పట్టినపగిది
విసువక గసిపోటు వేయువారలును
గూటంబు లులులుఁ జేకొని యవలీల
గాటంపుకొండ లొక్కట ప్రీలి వ్రాల
ననయంబు వెఱఁ గంది యనిమిషశిల్పి
గని యోటువడుచుండ గసిపోటు వైవఁ
గప్పాల దూలముల్ కంబాలు వలుద
చప్పటిరాలు నచ్చంపుబోదియలు

* నిమిదంబు, నిమఁదంబు, † ఘనులౌచు

*కదరికాద్వారశాఖలు కొణంగెలును
మొదలైన సంపాదములు చిత్రగతులఁ
బడి పనివాండ్రు నిబ్బరమున సన్న
బడియలుపూని సంభ్రమము రెట్టింప
లావునం గదిసి †హేలల్ల యటంచు
మేపీది వడి బండ్లమీఁది కెత్తుచును
ఆరీతిఁ బోవనియట్టిదూలములు
చేరి మూఁకలు గట్టి చిట్టెలు గట్టి
యెగదిగరవముల హేలల్ల యనుచు
నగపడి యవి మోచి యరుదెంచి వారు
ధర జలాంతము శిలాంతముగ శోధించి
వరుసలోపల ‡గుండ్రవక్త్రంబు సేసి
యిసుము జల్లియు నైచి యొనయ గట్టించి
వసిబారి మాకున వడిఁ గూరుకొనుచుఁ
జప్పటి గావించి చదురపానంబు
నొప్పుగావించి మై నొక్కొక్కరాయి
వరుస నిల్పుచు రసవర్గంబుతోడ
బెరయించి యిట్టికెపెట్టజల్లియును
సందడి బొక్కలో సందుసందులను
దండడిగొనఁగ బెండడివేయువారు

* కదలని † హెల్లల్ల ‡ గుండ

పొందికలగు రాయి పొందించి వెరుక
నందుదూరకయుండ సంతన సేసి
సూత్రంబులు నాయశుద్ధులు నెఱిఁగి
చిత్రంబుగాఁ బనిఁ జేయించువారు
నగుచు నీగతిఁ గోటయంతయుఁ గట్టి
తగనొక్కయెడ భూమిఁ ద్రవ్వి శోధింప
నందులో నొక్కగుహాంతరసీమ
నిందునిమైకాంతి నెల్లిదం బాడు
చెలువ మొందినయోగిశేఖరుఁడొప్ప
మలయంగ యోగసమాధితో నుండ
నాలోకలనము సేసి హరిదివ్యపాల
మీలీల యీతని యిరవుమై వచ్చె
నేమిసేయుదు నంచు నిచ్చఁ జింతించి
యీమీఁద నొకయుపాయముఁ దలపోసి
యతనిఁ జేరఁగ నేగి యూపరకాలుఁ
డతిభక్తితోడ నిట్లనియె యోగీంద్ర!
పరిపూర్ణహృదయ! యెప్పగిది నిచ్చటికి
నరుగుదెంచితిరి నా కానతీవలయు

నన విని యయ్యోగి యాయోగినాథుఁ
గనుఁగొని ప్రణమిల్లి క్రమ్మఱం బలికె

నెనలేనికమలాలయేశ్వరు నూట
యెనుబదితిరుపతు లేను సేవించి
వచ్చి యిచ్చో నిల్చి వనజాక్షుమీఁది
మచ్చిక యోగసమాధి నున్నాఁడఁ
గ్రమమున నిన్ను నేఁ గనుఁగొంటిఁ గానఁ
గమలాక్షు నిప్పుడ కన్నయ ట్లయ్యె
నని యోగదృష్టిచే నాపరకాలు
నునికిఁ గన్గొని వెండియును జాఁగి మ్రొక్క
మ్రొక్కినఁ బరకాలమునికులోత్తంసుఁ
డక్కజపడుచుండ నతని కిట్లనియెఁ
దుహినాద్రిపై వరదుని నరసింహు
మహితాష్టబాహు నిర్మలగుహావాసి
వేడుకనీవు సేవించితే యతఁడు
తోడ మాటాడు భక్తులఁ గూడి యెపుడు
నన విని వెఱఁగంది యా యోగి మగుడ
ననియెఁ బ్రేముడిమీఱ నరిశమనునకు
నతఁడు నాతో మాటలాడునా యనిన
నతఁడు నీతో మాటలాడ నాపూట
యని యోగి తుహినాద్రి కనిచిననతఁడుఁ
జని హైమశైలాగ్రసదను నృసింహుఁ

గని మ్రొక్క మానవకరివైరి యపుడు
తనభక్తుమాట తథ్యము సేయవలసి
యాయోగితో మాటలాడ నమ్మౌని
యాఋందిరేశుఁ బాయకయుండె నంతఁ
బరకాలుఁ డాకట్టు *ప్రాకార మెల్ల
నరుదారఁ గట్టించి యంతటిమీఁద
ముదము నఖిలమైన మూఁడవకోట
యదియునుంగట్టింప నాత్మఁదలంచి
యేమిసేయుదు నింక నీసాలమునకు
హేమంబు చాలంగ నెటనుండి వచ్చు
నని తనయొద్ద డాయఁగఁ గొల్చియున్న
యనుపములైన యేకాంగవీరులను
రాయదొంగలఁ జౌర్యరసికశేఖరుల
నాయెడం బిల్చి రహస్యంబునందుఁ
బన్ని యీమూఁడవ ప్రాసాదమింక
నెన్నిలాగులనైన నీడేర్పవలయు
నలవిమీరిన దీనికై యిటమీఁద
బలువైనధనము సంపాదింపవలయుఁ
గాచిదొంగిలి తేరఁ గలరె వేవేగ
మీచేత నగునె యిమ్మెయి విచారంబు?

* ప్రాసాద

అని విని యనుచరు లాపరాంతకున
కనిరి నేర్పులును సాహసములు మెఱయ
భావించిచూడ నీబంటులసత్త్వ
మీరెఱుంగవె వినుమిన్నియు నేల
వదలక మండలేశ్వరునైనఁ గాఁచి
కొదుకక తెరువాటు గొట్టనోపుదుము
పగలు చూచినసొమ్ము పగలు తేఁగలము
మిగిలినకడిమినెమ్మెయిఁ దివ్వరాని
తాలముల్ గడియ లుద్ధతి మోప ప్రీలి
వ్రాలించు పెక్కైనబదనిక ల్గలవు
పాతాళమున నున్న బలువిధినైన
జాతిగాఁ జూపునంజనములు గలవు
మహి నెఱుసైన రిమ్మల నిద్రవుచ్చు
మహిమలం గలచొక్కుమందులుం గలవు
ఇత్తటి నిరుచేయి నెఱుఁగరాకుండఁ
గత్తెరసొమ్ములు గత్తిరింపుదుము
ఇలలోన నొండొరు నెఱుఁగరాకుండఁ
గలయ నామడమైనఁ గన్నపెట్టుదుము
అని యిట్లు తమదుసాహసములు చెప్పి
యనిరి వెండియు శాత్రవాంతకుతోడఁ

గడుచిత్రమై తూర్పుకడలికి చక్కఁ
బడమటి యీనాగపట్టణంబునను
అసమాన మగు పదియాఱువన్నియల
పసిఁడిచే జైనులు ప్రమదంబుతోడ
గొప్పగాఁ దమకులగురునిఁ జేయించి
యొప్పుగా నొకగుడియును నభేద్యముగఁ
గట్టించి యందు నాకనకంపుబ్రతిమఁ
బెట్టినా రేమి చెప్పెడిది! యాప్రతిమ
యబ్బెనా మన పనులన్నియుఁ దామె
గొబ్బున నీడేఱుఁ గొదలేక యనినఁ
గడు సంతసిలి పరకాలుఁ డాభటుల
నెడపక కౌఁగిట నిరియంగఁ జేర్చి
తాను వారలు సౌగతప్రకారములు
పూని వేవేగఁ దత్పురమున కఱిగి
యచ్చట నున్న బౌద్ధాచార్యవసతిఁ
జొచ్చి యంతయుఁ బాఱఁజూచి యెల్లెడను
దలుపు వాకిలియును ద్వారబంధమును
దెలియరాకుండ నెంతే చిత్రగతుల
నదుకు లేకుండ నేకాండంబు గాఁగ
నొదవ సంతనసేసి యున్న యాగుడికి

నచ్చుగా లోని హేమాకృతిఁ జూడ
వచ్చువారికిఁ గనవచ్చుమాత్రంబె
కడుఁ జిన్నసోరణ కంతగావించి
యెడరంగఁ బరకాలుఁ డచ్చోటి కరిగి
యాలోనిబింబంబు నాక్రంతగుండ
నాలోకనము సేసి యాత్మఁ జింతించి
తనబంటులును దానుఁ దడయక వెడలి
చనుదెంచి యాపురస్థలి సొంకిఁ జేసి
యనుచరవర్గంబు ననురక్తిఁ బిలిచి
యనియె నేకాంతంబునం దొక్కనాఁడు
పోలింపఁ గుచ్చితములకెల్ల మిగుల
నాలయం బైన యీయాలయంబిప్పు
డేదెసఁ దుద మొద లెఱుఁగంగరాక
భేదింపరాక యభేద్యమైనదియుఁ
గటకటా! భూమిలోఁ గంటిమి కాని
యిటువంటిసదనంబు లెందైనఁ గలవె
యేపాపజాతి దా నిది చేసె నొక్క
చూపట్ట దింతయుఁ జోరవచ్చుత్రోవ
పనుపడునట్టి యుపాయ మిం కేది
యనుచుఁ గొండొకతడ వాత్మఁ జింతించి

క్రచ్చఱదీపాంతరంబున నుండి
వచ్చినయట్టి కువాడివడ్రంగి
యవగడం బైన యీయాలయం బిట్లు
సవరించె నని సవసవ గాఁగ వింటి
నే నెఱుఁగఁగల నీసూత్రిమహిమ
మానుగా నెఱిఁగి క్రమ్మఱ వత్తు ననుచు
నేవచ్చునందాఁక నిచ్చోట మీర
లేవయావంత యెడవీకుఁడని
ముదమునం దద్వీపమున కేగి యందుఁ
జమురులై పెనుసాధుచందంబుఁ బూని
సారెకు నచటి పంచాణంబువారిఁ
జేరి యయ్యా యని శిర మింత యూఁచి
కడుపెద్ద యైన సౌగతహేమగురుని
గుడి చొచ్చి చోరులు గొంపోయి రకట!
యనుచుఁ గంపాలివా రనిశంబు వినఁగ
ననుచుండుసమయంబునం దొక్కనాఁడు
ఆమేటిగుడిఁ గట్టినట్టి యాశిల్పి
యామాట విని వెఱఁ గంది పొక్కుచును
జిత్రమైనట్టి యాశిఖరంబుమీఁద
సూత్ర మేగతిఁ గాంచి చొచ్చెనో దొంగ

యన విని పరకాలుఁ డరయనివాని
యనువున నతని కిట్లనియె నవ్వుచును
జెలువార గుళ్ళకు శిఖరంబులందుఁ
గలవె సూత్రంబు లాగడములు గాక
యన విని శిల్పి లేదను టెట్లు శిఖర
మున నేనపో సూత్రమును నిల్పినాఁడ
నిరుచుట్లు శిఖరంబు నేడేసుమార్లు
తిరమొందఁ ద్రిప్పినఁ దివియంగవచ్చు
నన విని మోదించి యరిదండధరుఁడు
చని నిజభటుల కీచందంబు దెలిపి
పనివడి యాయత్తపడి వారుఁ దాను
నొనఁగూడి కాక్రణఘ్ము నొకనాఁటిరాత్రి
గ్రక్కున నరిగి సౌగతగురునిలయ
మెక్కి యాశిఖరంబు నేడేసుమార్లు
త్రిప్పినంతనె యది తెరలినం బట్టి
చప్పుడు సేయక జగతిపై డించి
యాలోనఁ దనచెలి యలిప్రాణనాథు
నాలోని కనిచిన నతఁ డేగి మఱియుఁ
దడయక నంతరాంతరముల నిడిన
గడియలు బీగము ల్గదలింపలేక

యావిధం బెఱిఁగింప నరిదండధరుఁడు
శ్రీవరుఁ దలఁపులోఁ జేర్చి నుతించి
యరుసుమీఱంగ దశావతారములఁ
బరఁగిన శ్రీరంగభర్తపై యాన
నిడినంతలోన నయ్యినుపబీగములు
తడయక గడియలు తముదామె తెఱచెఁ
దెఱచి నమిగు లమోదించి యాంబావ
మఱఁది నెన్న డుమ నుమ్మలిక రెట్టింప
నలఁతి నవ్వుచు నిడుపగు పెద్దయినుప
గొలుసు గీల్కొలిపి యాకుహారంబు వెంట
డించినఁ జక్కఁగా డిగ్గి యామేటి
కాంచనరచితసౌగతమూర్తిఁ జూడ
నాసరి మఱియు లోహంబున రాఁగి
సీసబిచ్చడములఁ జేసియున్నట్టి
సుగతబింబంబు లాశూరు నీక్షించి
బెగడొంది పలికె నభేద్యవిక్రముఁడ!
తముఁ జూడఁగా లోహతనువుల మరయఁ
దమవంకవచ్చు నాదాయంబు గలదె
యదివో కాంచనమయం బైనట్టిరూప
మదయతం దమ కిడినట్టియన్నంబు

కౌమరార జైనులగురువు దా ననుచుఁ
దమనోరు గట్టి యంతయుఁ దానె తినును
దానినే గైకొమ్ము తడయక రత్న
మానిత భూషణమయ మైనదాని
ననినఁ దత్కనకబింబాప్త మైనట్టి
ఘనశక్తి బెగడి డిగ్గన మింటి కరిగె
పరకాలు సోదరిపతి యంత బౌద్ధ
గురుహేమబింబంబుఁ గొలుసునం గట్టి
కదలింప నాసన్నఁ గని మీఁదివార
లది యందుకొని యంత నతని గ్రమ్మఱను
అలగొలుసునఁ దొంటియట్ల నెన్నడుమ
బలసి చేఁదుకొనంగఁ బరకాలుమఱఁది
తలదాఁటి చిక్కినఁ దనువు తచ్ఛిఖర
బిలము పట్టకయున్న బెనఁకువ సేయఁ
బరమభాగవతుఁ డాపరకాలుమఱఁది
యరిదండధరున కిట్లనియె నవ్వేళఁ
గనకచేలాంకు కైంకర్య మీడేర
ననుసంతసమునఁ గాయము పొంగెఁ దనకుఁ
బలుమరు నింత నిర్బంధంబు సేయ
వలవదు శ్రీరంగవరదునిసేవ

యెన్నిచందంబుల నీడేరవలయు
నున్నవిచారంబు లొండేమి వలదు
తను మీర లిచట నిత్తఱి డించిపోవఁ
గనిన బౌద్ధులు మిమ్ముఁ గదిమి చెండాడి
కైంకర్యమునకు విఘ్నము సేయఁదలఁతు
రింకఁ గొంకఁగ నేల నిదె వేగ వచ్చె
నరయ నర్థంబుఁ బ్రాణాభిమానములు
వరుసతో నేలినహరివి గానఁ
బతి నాకు శ్రీరంగఫణిరాజశాయి
యతనివే తనదు ప్రాణాభిమానములు
పతికార్యమునకు నై ప్రాణంబు లొసఁగు
నతఁడు సద్గతిఁ గాంచు నని యందురు బుధులు
ఒకగువ్వకై తను వొసఁగి రాసుతుఁడు
సకలలోకంబుల సన్నుతిఁ బడసెఁ
బరతత్త్వమునకుఁ గాఁ బ్రాణంబు లొసఁగ
నరయ నందుల భాగ్య మది చెప్ప నేల
తనతలఁ గొట్టి యిత్తఱి నుండనీక
కొనిపొండు వట్టిజాగులు మాని మీరు
అన విని పరకాలుఁ డౌరౌర యనుచు
ననుజాతపతిమాట కందంద మెచ్చి

యోలి నో భాగవతోత్తంస ! నీవు
పోలింప నిహపరంబులు చూఱఁగొంటి
వని వాలు గైకొని యతనికంఠంబుఁ
దునిమి యాశిరముఁ బొందుగ గేలఁ బూని
బలువైన యాజైనధర్మరూపంబు
బలువిడి నాగుడిపై నొయ్య డించి
పట్టిమంచపుఁ బెనుపల్లకిమీఁదఁ
బెట్టి ముసుంగిడి పెద్దయు వగచి
శవముఁ గైకొనిపోవుసరవి నామంచ
మవిరలబలవంతు లగువారు మోవఁ
దలలు వీడంగఁ గొందఱు రెండుగడలఁ
బలువెఱుంగులఁ బాడి పాడి శోకింపఁ
గొందఱు కాష్టము ల్గొని యేగుచుండఁ
గొంద ఱింగలము గైకొని చనుచుండ
నీరీతి భృత్యు లాహేమబింబంబు
దూరంబు గొనిపోవఁ దొఱఁగురక్తమున
మలయుచుఁ జేనున్న మఱ దిమస్తకము
కలయంగఁ జూచి రక్తముజాడవట్టి.
వత్తురో యనుచు నవ్వలఁ బరకాలుఁ
డత్తఱిం గడుదట్ట మగుపొదలోన

నాతల డాఁచి హేమాకృతిఁ గొనుచు
రాతలఁ గడచి తా నరుగు నత్తఱిని
శ్రీరంగనాథుఁ డాశ్రితవత్సలుండు
సూరిమితోఁ దనకొఱకుఁ గా వచ్చి
భక్తుఁ డీకైవడిఁ బ్రాణంబు లొసఁగు
భక్తికి నాశ్చర్యపడి సంతసించి
కంటిరే నాభక్తు ఘనతరభక్తి
వింటిరే యొద్దైన వివరించి మున్ను
అని నిత్యవరులతో నందంద బొగడి
వినతాతనూభవు వీక్షించి పలికె
నాకొఱ కిపుడు ప్రాణము లిచ్చినట్టి
నా కేశనుతుని వైష్ణవశిరోమణిని
బొందితో మస్తంబుఁ బొందుగా మగుడ
బొందించి నీముఖాంబుజసుధాధార
నెనయించి ప్రాణంబు లెసఁగింపతోడి
కొనిరమ్ము వేగ నగ్గురుభక్తినిరతు
ననఁ జని విహగేంద్రుఁ డరియుమఱది
తనువున మస్త మత్తఱిఁ బొందుపఱిచి
తనమహత్త్వము మహీస్థలిఁ గానుపింప
ఘనతరామృతమూర్తి గాఁగ నెంతయును

బోలుపారు నిజముఖాంబుజసుధారసముఁ
జిలికించి బ్రతికించి చెలఁగించి యతని
గురుభక్తి వేగఁ దోకొనివచ్చి రంగ
పరునిపాదముల క్రేవల నిల్పెఁ బ్రేమ
నరిదండధరుఁ డంత నాహేమబాద్ధ
గురుబింబ మీరీతిఁ గొనిపోయి పోయి
కడుదూర మరిగి చీఁకటివిరిచుక్క
పొడుచువేళకుఁ గృష్ణపురిఁ జేరవచ్చి
యనుచరముఖులకు ననియె దూరంబు
సనుదెంచితిమి ప్రజ చాల నాకొనియె
బలువైన రేపటిపయనంబు సాగ
వలయు నేఁ డిచ్చోట వసియించు టొప్పు
దీనికై యందఱు దిట్టగాఁ గట్టి
పూని యొక్కెడ నిల్వఁ బోల దిచ్చోట
నుండరా దిఁకఁ దలాయొకదిక్కు చెదరి
యుండంగవలయు సూర్యుఁడు గ్రుంకుదనుక
నని వేదబాహ్యమతాసక్తు డగుట
కనయంబుఁ గోపించి యాజ్ఞఁ గావించు
పడుపున సౌగతవరమూర్తి రొంపి
మడియుండ నంటు నుమ్మలి లోనఁ ద్రొక్క

యనుచరవర్గంబు నాయూరిలోని
కనిచి తా నట నుండె నది చూచికొనుచు
నప్పు డామడి సేయు నాయూరికాఁపు
ముప్పిరిగొను పగ్గముల చుట్టతోడఁ
గ్రుచ్చిన మునికోల గొంగడిముసుఁగు
మచ్చల మచ్చల మట్టికాశయును
బలువైన కేలియంబటికుండ తనకు
నలవడ నడగొండ లననొప్పుచున్న
మీఁదైనయెద్దుల మెడకాడిమీఁద
గోఁటెరు వైచి నెక్కొని రొప్పికొనుచుఁ
జనుదెంచి యామడిచక్కి నాగేలు
పనుపడఁ గట్టి చొప్పడ దున్ననరుగ
నది గని పరకాలుఁ డాత్మఁ జింతించి
యిది గానఁబడు దున్న నిచ్చిన వీని
నని యంత నొక్కఁ డుపాయ మూహించి
యెనయ దున్నుచు నెదు రేతెంచువాని
నెడపక తిట్టుచు నెద్దులమెడలు
విడిచి లో శంకలు విడిచి యిట్లనియె
దున్నినఁ జోళనాథునియాన నీకు
నిన్నాళ్ళు తేరసా ఖిన్మటు తినందగునె

పుడమి వారలనెల్లఁ బ్రోచి మాతాత
గడియించినట్టి దీకాణాచి నేల
యన్యాయ మేటికి నడుగుము నాదు
మాన్యంబు గాని సామాన్యంబు గాదు
తుదిని యీ యూ*గను దొరరెడ్డి వేరె
మదిఁ గొంక కొండొరుమాన్య మీరీతి
దున్నెడిలా గెట్లు తొలఁగు నీపనులు
విన్నార మేల క్రొవ్వితి కాఁపువాఁడ
కేనమేటికిఁ గందిగింజను గాఁపు
వానిని వేచకెవ్వలఁ జవి గాద
యనుమాట నిజమయ్యె నని వాఁడుఁ దాను
నసయంబు గినిసి వా దడచి యామీదఁ
దగవున కొప్పి యిద్దఱు నేగుదెంచి
తగవువారలతోడఁ దమపను ల్నొడివి
కట్టకానుక లిడి కడపట నిలువ
గట్టిగా నాకార్యగతి విచారించి
యలయున్న సభవార లాయిరువురను
బిలిచి పరాంతకుఁ బిలిచి యిట్లనిరి
యరయంగ నీమాన్య మైనయందులకుఁ
బరగంగ సాక్షిసంబంధంబు గలదె

*రిని

యనిన నెక్కడిసాక్షు లలనాఁడె పోయి
రనినఁ బత్రము గలదా యని యనిన
నడర మాతోఁటి యేడవపెద్దతాత
కిడినపత్రము చెడ కిన్నాళ్ళదాఁక
దరుచు నుండంగఁ దామ్రశాసనమె
యనిన సత్యము సేయు మనఁ బరాంతకుఁడు
తావిష్ణునకు నేఁడుతరములనాఁటి
సేవకుఁ డనబుద్ధిఁ జింతించి యపుడు
తలఁప మా యేడవతాత యైనట్టి
కులకర్తవామనాఖ్యుఁడు చెన్నుమిగులఁ
బుడమి తాఁ గొలుచునప్పుడు నేర్పుతోడ
గడియించి కైకొన్న కాణాచి నేల
తలఁపఁ దచ్చరణగోత్రమువాఁడ నేను
పలుమాట లేల తప్పదు శౌరిసాక్షి
యని సత్యమొనరించి యలవాని గెలిచి
జనులెల్లఁ దను వేయుసరణులఁ బొగడ
మునుపు దానున్న సమున్నతస్థలికిఁ
జనుదెంచె రవి యస్తశైలంబు డిగ్గె
నప్పుడాపురనాథుఁడగు నందసూనుఁ
డప్పాలుఁ బాలుఁ బాయస మారగించి

నంబిడగ్గరఁ బిల్చి నాదుభక్తుండు
పంబినయాఁకట బడలియున్నాఁడు
అతనికిఁ బాలుఁ బాయస మప్పములును
హితమతితోడ నీవిచ్చి రమ్మనిన
జానుగా వాని నర్చకుఁడు మస్తమునఁ
బూని తత్ప్రేరణంబునఁ గొనిపోయి
కేదారభూమిచక్కిన గాచియున్న
యాదేవనుతునకు నది యిచ్చుటయును
బరివారమును దానుఁ బరకాలుఁ డంత
పరిపూర్ణముగఁ బసాపడి సంతసించి
త్రిదశేంద్రవంద్యుని దేవదేవేశుఁ
బదిపద్యములచేతఁ బ్రణుతిఁ గావించె
మడిలోని యలహేమమయవిగ్రహంబు
వెడలంగఁ దిగిచి వేవేగంబ కడిగి
మునురాత్రిఁ గొనివచ్చుమురువున మఱియుఁ
బనుపడ మంచపుఁబల్లకిలోన
నిరవొందఁ బెట్టి మిన్నేరవేటేరి
దరిత్రోవ నరుగుచుం దన్మార్గమునకు
సరస నొప్పెడు శౌరిసదనంబులందు
నిరవొందఁ బగలెల్ల నీరీతి నిలిచి

యాయాయుమూర్తుల ననువొంద నుతులు
సేయుచు వెండియుఁ జీఁకటిపడిన
మునుబోలె పుత్తడి ముదిరాపు వేగఁ
గొనిపోవుచును దవ్వుగోని యేగుదెంచి
ఘనతరం బైన సంగమపురంబునకుఁ
జని ప్రొద్దుగ్రుంకెడిసమయంబునందు
నాఁపురవరనాథుఁ డై యొప్పుచున్న
శ్రీపతి యారగించినప్రసాదంబు
ననుచరసంయుతుం డై యారగించి
ననయంబు గార్కొమ్మ నయ్యూరిత్రోవఁ
దెలియక యాయూరితీర్పరిం గూర్మిఁ
బిలిపించి త్రోవఁ దెల్పెడువాని నొకని
ననుపుము సూర్యోదయం బైనదనక
ననిన వాఁ డారీతి నని పెద ననుచు
నరిగి మదోన్మత్తుఁ డై మఱచుటయు
నరిదండధరుఁ డంత నచ్చోటఁ గదలి
చనుచుండఁ దత్పురీశ్వరుఁ డైనయట్టి
వనజోదరుఁడు భక్తవత్సలుఁ డపుడు
బాణకృపాణచాపంబులునుభయ
తూణీరములుఁ దాల్చి తోడనే నడువఁ

దెల తెలవార నేతేర నామేటి
విలుకానిఁ బరకాలవిభుఁడు వీక్షించి
యెయ్యది నీనామ మెద్ది నీయునికి
యియ్యెడ నాతోడ నెఱిఁగింపు మనిన
నరయంగ నను జగదభిరక్ష యంద్రు
పురుడింప సంగమపురితలవరిని
బూనిక మీ రొంటిఁ బోయెద రనుచుఁ
దోన యేనును మీకుఁ దోడువచ్చితిని
అనుచు నంతహితుం డైన డెందమున
ననయంబు వెఱఁగంది యాపరాంతకుఁడు
ఆనందబాష్పంబు లడరంగఁ బొగడి
శ్రీనాథుఁ డని యిచ్చఁ జింతించి యెఱిఁగి
దశరథసుతుని నాతనిహృద్యపద్య
దశకంబుచేత నెంతయు సన్నుతించి
మునుకొని శ్రీరంగమున కేగుదెంచి
కొనివచ్చు నలబౌద్ధగురుమూర్తిలోన
గొనవ్రేలిమాత్రంబు గొట్టించి డాఁచి
ఘనమైన కాంచనగాత్ర మంతయును
నఱకించి కరఁగించి నాణెంబు సేసి
కొఱదీర మూడవకోటఁ గట్టింప

నాకాలమునను భక్తాంఘ్రిరేణుండు
శ్రీకాంతుఁ డైన యాశ్రీరంగపతికిఁ
దవరుప్రేముడి సుమదామకైంకర్య
మొనరింపుచుండెడి యొకమందిరంబు
చాయం *బ్రహారంబు చనుదేరఁ జూచి
యామెడఁ బరకాలుఁ డాత్మ భావించి
కడిఁది సూత్రంబుసంగతి సాల మిపుడు
నడిచాయ వచ్చె వైష్ణవగృహంబునకు
వివరింప నితనిని వేశ మిందులకుఁ
దివియకుండఁగరాదు తివియంగరాదు
కమలలోచనుని కైంకర్యంబుకంటెఁ
గమలేశుభక్తు కైంకర్యంబు ఘనము
వేసర కఱువదివేలేండ్లు భక్తి
సేసేత హరిపూజ సేయుటకంటె
నొకభాగవతునకు నొకమాఱు పూజ
యకలంకమతిఁ జేయ నదియ మిక్కుటము
అనుచు నేకతమున హరుఁడు పార్వతికి
నొనరఁ బద్మంబున నుపదేశ మొసఁగెఁ
గావునఁ బరమభాగవతగేహమున
కీవలఁ జుట్టిరానిత్తు నీకోట

---

* బ్రకారయం

యనుచు నావరణంబు నాగేహమునకు
ఘనతరావణంబు గాఁగఁ గట్టించె
నావిధం బెల్ల భక్తాంఘ్రిరేణుఁడు
భావించి వైష్ణవభక్తికి మెచ్చి
యిప్పు డీపరకాలుఁ డిట చేయునట్టి
యుపకారమునకుఁ బ్రత్యుపకారముగను
బెనుపొందఁగాఁ బిడ్డ పేరిడవలయు
ననివాని మది నెంచి యాత్మజుభాతి
యనిశంబు దామంబు లర్పించునట్టి
తనదుపువ్వులనారఁ దరగుకత్తికిని
అరిదండధరునామ మనువొందఁ బెట్టి
పరమానురక్తుఁడై పరకాలుఁ డంత
వరగోపురంబును వంటసాలయును
గరమర్థి గణజంబుఁ గట్టింపఁ దలఁచి
కలయ నాచార్యులఁ గాసీల నపుడు
బిలిపింప వారలు పెనుజన్నిదములు
చంకల శిల్పశాస్త్రములపుస్తములు
వంకవోఁ జుట్టిన వలుదపాగలును
గొలదిరేఖలు వడిఁ గోసినయట్టి
మొలమించి వలకేలి యినుపకమ్మలును

నలవడ శిల్పశాస్త్రాగమవేత్త
లలపరాంతకునకు హస్తము ల్మొగిచి
చేరువ నిలువ నీక్షించి భాగవత
పారిజాతంబు చొప్పడఁగ నిట్లనియె
నడుఁగక మీర లిన్నాళ్ళు ప్రయాస
పడితిరి శ్రీరంగఫణిశాయికోటకుఁ
బడిన నేమయ్యె మీపడుపాటులెల్ల
నెడపక రంగేశుఁ డీడేర్పఁగలఁడు
ఒప్పుగా మీధనం బొప్పింతు మీఁద
నప్పుగా గణజంబు నాగోపురంబు
ననువొంద రెండవయమ్మహానసము
నొనరించుఁ డని పల్కి యుడుగర లొసఁగ
వేవేగ వారు నవ్విధి నన్నిపనులుఁ
గావింతు మని యొప్పి క్రమ్మఱ వచ్చి
తమకు నీవలయునర్థము వేఁడునపుడు
తమకించి యందుఁ గొందఱు తమ్ముఁ జూచి
తమచేతికాసు లిందనుకను మెసవి
క్రమమున నీయూడిగములు సేసితిమి
అలవడఁ దముసేయునట్టియీపనులు
కొలుపలే వనియొప్పుగొనుటయు లేదు

విదితంబుగా మాకు వెనకకు మీరు
ముదలవెట్టెడు లెక్క ముదలవెట్టించు
చేకొని యేమఱసేసినయందుఁ గడమ
లేకుండఁ జూచి పాలించు మోసామి
చప్పటికుముదంబు చదరపానంబు
కప్పుచూరులు కంబకాళ్ళు పద్మకము
నొగి మహాజగతియు నుపజగతియును
దగిసగట్టను గపోతము సంతనయును
మొదలైన తమపని మొగములలోను
గొదవ చీమంత చేకూరకయుండ
నీసునం దవిలి దా రీరీతిఁ బరులు
చేసేతఁ దమచేతఁ జేయింపుచున్న
కాసిడు తమకొక్క కాసిడు సరికి
జేసికి గొల్లాడి పెనఁగిచూచితిమి
అన విని పరకాలుఁ డాశిల్పివరులఁ
గనుఁగొని యెంతయుఁ గరుణ వాటించి
సారసభవముఖుల్ సపరింపలేని
శ్రీరంగవిభుసేవఁ జేయువీరలకు
వ్యర్థంబు మిగుల ననర్థంబు నైన
యర్థమిచ్చుట కొంత యని విచారించి

పరమార్థముగనింకఁ బరమార్థ మిచ్చు
టరయఁ బ్రత్యుపకార మనుచుఁ గావేరి
ఘనవేగమున రెండుగడ్డలుం జమరు
కొని పార నొకనావికుని రహస్యముగఁ
బిలిచి కాంచనములు పెక్కుగా నొసఁగి
యలవిమీఱినధనం బది తెమ్మటంచుఁ
గాసింపుచున్నయీ కాసీలనెల్ల
నాసమ్మతమున నీనావ యెక్కించి
కొంచక నట్టేటఁ గొనిపోయి పుట్టి
ముంచి నీవిఁదిచే ముంచిరమ్మనుచు
సమకట్టి తక్షకజనము వీక్షించి
క్రమమున మీకు నీఁగలధనం బెల్ల
సవరింతు లెక్కతో సవరి నయ్యేటి
యవల శ్రీనీపతీర్థాంతరంబునను
ఉరుతరనిక్షేప మున్నది తనది
వరుసతో నా వెంట వచ్చెద రేని
యని వారి నందఱ నాపుట్టిమీఁద
ఘనమైన యొకమూఁక గాఁగ నెక్కించి
తామున్నయవలికి దాఁటి కాసీల
నామహాసింధుమధ్యమున ముంపించి

ముకుళితహస్తుఁడై మురవైరిఁ దలఁచి
సకలలోకేశ! కంజదళాయతాక్ష!
భవదీయకైంకర్యపరు లైన వీరి
భవముక్తులుగఁ జేసి పరమపదంబు
చేరునట్లుగఁ గృపసేయు మటంచుఁ
బారమార్థముగఁ బ్రపత్తిఁ గావింప
లోకంబు లెల్ల నాలోకించుచుండ
నాకసంబున వచ్చి యాదివాహనులు
మక్కువ వారి విమానంబులందు
నెక్కించుకొని ముక్తి కేగి రంతటను
బరకాలయోగి యెప్పటియట్ల మగుడ
నరిగి తా రంగవిహారి యైయుండె
నట నాగపురిబౌద్ధు లాగుడిలోనఁ
బటుతరహేమబింబము లేకయున్నఁ
బొగులుచు నాశ్చర్యమును జెంది సదన
మెగువ బంగరుకుండ యెడయుటఁ జూచి
వడిసినరక్తంబువడువు నచ్చోటి
యడుగులఁ బొడఁగాంచి *యావీట నున్న
ఇల నీటిలోజాడ లెత్తంగఁ జాలు
తలవరులను బిల్చి తచ్ఛాయఁ జూప

* యచ్చటి కడుమ.

జలజతోమర శంఖ చక్రదంభోళి
హలచిహ్నితము లైన యరిదండధరుని
యడుగులఁ బొడ గాంచి యచ్చట కడమ
యడుగులు గని కడు నాశ్చర్య మంది
యలవి నల్పుఁడె యట నలవెన్నదొంగ
బలిమి వాటించిన బలుదొంగ యనుచుఁ
గొలఁది కనుంగొని గుఱి వ్రాసి మఱియుఁ
గొలిచి చూచుచు జాడగూడ నెత్తుచును
గుడిపడమటఁ జోరకులు డిగినట్టి
వడువుఁ జూపుచు బౌద్ధవారంబు మునుపు
చోరులు సనినట్టిచొప్పుఁ జూచుచును
బోరున నటు పోయి పోయి యొక్కెడను
సుడిగాలి వాని నించుక మాసి మనుసు
పడియున్న నొండొరుఁ బరికించి కాంచి
గురులు వ్రాయుచు నడుగులు గొల్చుకొనుచుఁ
బెరచోటఁ జొప్పు దీపింప నెత్తుచును
ఘనమైనచట్టునం గానరాకున్న
బునుకగ వీపునఁ బొరలిమొత్తుచును
అలపరకాలుని యడుగని తెలిసి
బలువిడి శ్రీరంగపట్టణంబునకుఁ

జనుదెంచి యటనున్న శాత్రవాంతకుని
గని కోపమునను సౌగతు లిట్టు లనిరి
తెచ్చినతమవంశదేశికు మరల
నిచ్చెదో నొచ్చెదో యేమికావలయు
ననినఁ బరాంతకుఁ డాశ్చర్యపడుచుఁ
దనుగానివానిచందమున నిట్లనియె
నెచ్చటిమీగురుం డేటివాఁ డతఁ
డెచ్చట నుండు నా కెఱిఁగింపుఁ డనిన
నలనాగపురి నున్న హైమబింబంబుఁ
దెలియవే చేచేతఁ దెచ్చిన దొంగ
అలవిరివారల నణఁకించినట్లు
పులిమిపుచ్చిన నిన్నుఁ బోనీము నేఁడు
నడుగక మాసొమ్మునకు నొప్పఁజెప్పు
వెడఁగ! రాజ్యమువారు విన్న మాటొదవు
వలవదు చెడిపోవవలదు నీమనసు
కోలఁదిఁ జెప్పితిమి యీగొంటుబాగేల
యెడపక తమమూర్తి నిచ్చితివేని
తడవము నిను దాఁకి తలఁపము తుదిని
ఈవ తెచ్చితి వని యేబాసయైనఁ
గావించెదము నెంత కట్టుమద్దునను

కితవ! నీవిటకు దొంగిలి తెచ్చి తనుచు
నతివెతలకు నిల్చి యాడెద విపుడు
అని తనకొంగు చయ్యనఁ జుట్టిపట్టి
కొని పోకు మని కుసిగుంపుఁ గావింపఁ
దనతెచ్చు టెఱిఁగి రిత్తతి నంచుఁ దెలిసి
యనియె వారలతోడ నాపరాంతకుఁడు
పదర నేటికిఁ గొంగు పట్టంగవలదు
వదలుండ యది దొడ్డవారిచేఁ బడియె
నాసొమ్ముఁ దెచ్చు టేనరయుదుం గాని
చేసేత నేను దెచ్చినవాఁడ గాను
ఎఱుఁగను నను మీర లీరీతిఁ బఱచు
టెఱిఁగిన యది గని యిటు తెచ్చువారు
గ్రిస్ననఁ బ్రతిమ భంగముసేయఁ జూతు
రెన్నిచందంబుల నీరంతు వలదు
ఫలమువారలొ కాక పనిమాలినట్టి
చలమువారలొ వట్టి జగజోలి యేల
పిసిఁడి బాగేదిచెప్పిన బులుగునకుఁ
బసిఁడి నాచెప్పినపగిది నిచ్చినను
గైకొని యేఁ జిటుకనవ్రేలు గడమ
కాకుండ మీకొప్పు గావింతు ననిన

జైను లామాటసూక్ష్మము గానలేక
యూనినగురుభక్తి యొదవ నిట్లనిరి
ఈవడిగినవెల్ల నిచ్చెద మిప్పు
డివతలం బత్రి మిచ్చెదవేని జెప్పు
మన సమ్మతించెఁ బరాంతకుం డపుడు
ఘనులఁ గొందఱ సభగాఁ గూడఁబెట్టి
తనవారిపనులచందముఁ జెప్పి కొన్ని
దినములు గడు విడి తేటతెల్లముగ
సమమాసతిథివారసరణు లేర్పఱచి
ప్రమదంబుతోడ శ్రీపరదండధరుఁడు
అమరజైనుల కిచ్చినట్టిపత్రంబు
క్రమమెట్టిదనిన మీఁగడువు నాఁటికిని
పిసిఁడి బాగేదిచెప్పిన పులుఁగునకుఁ
బసిఁడినేఁ జెప్పినపగిదిమీరొసఁగఁ
గైకొనితుదిఁ జిటుకనవ్రేలుగడమ
గాకుండ మీకొప్పుగావింతుననుచు
స్వరుచిమయొడఁ బడిసవరించుపత్ర
మరయనిందుల పత్రహస్తునొప్పంబు
ఆరంగపతి సాక్షులగువారియొప్ప
మారంగపతియంచు నపుడువ్రాయించి

యలపత్రమంది తానాసౌగతులకుఁ
జెలరేగియిచ్చె నిచ్చినబౌద్ధులపుడు
తమపురి కరిగి యాధనము గైకొనుచుఁ
గ్రమ మొప్ప మగిడి యాగడువునాఁటికిని
అరుదెంచి యీఁదగు నర్థంబు లొసఁగి
పరకాలు నిజగురుప్రతిమ వేఁడినను
మును పు దాఁచినబౌద్ధముఖ్యుని బొందిఁ
గనుపట్టు నలచిటికెనవ్రేలు గొనుచు
నేతెంచి వారల కీవచ్చునంత
నాతతశోకార్తు లగుచు నెంతయును
గనలిజైనులు పరకాలునిం జూచి
యనిరి నీమాట సత్యం బని నమ్మి
మునుప దొంగిలినసొమ్ముచు నీకు నుండ
ధనమిచ్చితిమి మంచితనమున మఱియు
నిచ్చిన తమగురు నీక యీవ్రేలు
దెచ్చి యీవచ్చె దే తెఱఁగునం దమకు
నిదె మున్ను నీవు మా కిచ్చినపత్ర
మదె సాక్షు లున్నార లాగాములకును
అనినఁ బరాంతకుఁడనియె వారలకుఁ
బనిలేని యీ వట్టిపలుమాట లేల

వన్ని నేనిచ్చిన పత్రంబులోన
నున్నచందంబున నొప్పింతు మీకుఁ
బదర కాపత్ర మీప్రజలముందరను
జదివించు డందు నేసరవినున్నదియు
నందు నున్నంఘుల కావగింజంత
చిందు సేసిన నోరసేసిన నైన
నినుమడిగా నిత్తు నిపుడు నీసొమ్ము
కినియక తగవునం గెలిచి కైకొనుఁడు
అనిన వా రాపత్ర మాసాక్షి వారు
వినుచుండ వడిఁ జదివింప వారలును
గైకొని తుదిఁ జిటికెనవ్రేలు కడమ
గాకుండ మీ కొప్పు గావింతు ననుచు
వాకులో నున్నది యంతియే కాని
యాకాంచనాకృతియంతయు మీకు
నొప్పింతు ననుట లేకుండుటం జేసి
తప్పు గైకొని పట్ట తగ వేది మీకు
నన విని తగవున హైన్యంబు నంది
చని సౌగతులు చోళజననాథుఁ గాంచి
తమ హేమగురుఁ బరాంతకుఁడు గైకొన్న
క్రమ మెఱింగించి వెగ్గలముగా లోనఁ

బఱిధాన మీ నొడంబడిన భూవిభుఁడు
కర ముగ్రమునఁ బరకాలు రావించి
యేమోయి పరకాల! యింతయధర్మ
మీమెయిం గావింప నిది నీకుఁ దగునె
యే నెంత చెప్పిన నిట్టి నీయోజ
మానకపోయితి మాటిమాటికిని
గుఱుతైన సౌగతగురుముఖ్యు నీతి
దొఱఁగి తెచ్చుట మహాద్రోహంబు గాదె
యన విని పరకాలుఁ డవనీశుతోడ
ననియె రాజని నిన్ను ననరాదు గాక
యాగమబాహ్యులై యున్నయట్టి
సౌగతముఖుల నెక్కడఁ బొడఁగన్న
గతము సేయఁగఁ దగుఁ గాక భూపతికిఁ
బ్రతిఁ బెట్టి యవి తుదిం బాలింపఁ దగునె
మును త్రిపురాసుర మోహార్థముగను
దనుజారి యట్టిమతంబుఁ గల్పించి
తుదిఁ దానె తన్మతస్థుల నెచ్చనీక
పదివేలవిధముల భంజింపవలయు
నని యానతిచ్చెనా ఁడటుగాన బౌద్ధ
జనగురుహరణంబు సలిపితి నేను

దోడరి యందులకు నాతోడ వాదింప
విడువుము బౌద్ధుల వెస నిందులోన
జాడతో నాగమసరణి వాదించి
యోడినవారల నొనరింపు మాజ్ఞ
యనిన భూవిభుఁడు పరాంతకు బౌద్ధ
జనులతో వాదింప సమకట్టుటయును
బరకాలుఁ డప్పు డాపరవాదిబలము
నుదతరానంతవేదోక్తఖడ్గముల
నలినలిఁ జేసి యొంతయు వీఁగఁదోలి
గెలిచిన నరుదంది క్షితినాథుఁ డప్పు
డరిదండధరునకు నవనతుఁ డగుచుఁ
బరమవస్తువుల సంభావించి యపుడు
హీనవాదులఁ జేసి యెదిరించి నట్టి
జైనుల దండించి జగములు వొగడ
మక్కువ బరకాలు మదదంతిరాజు
నెక్కించి పురమెల్ల నేగించి పొగడి
యిల పట్టభద్రున కెన్నిచిహ్నములు
గల వన్నిచిహ్నముల్ కడఁకమై నొసఁగి
యనిచినఁ బరకాలుఁ డారాజు వీడు
కొని రంగపురికి నేగుచునున్నతఱిని

ధరలోనఁ ద్రికవినా దనరినయట్టి
హరభక్తుఁ డగు షణ్ముఖాంశసంభవుఁడు
సమ్మదుం డనుపేరి శైవమతార్యుఁ
డమ్మహాత్మున కెదురై డాయవచ్చి
ధర నాశుమధురవిస్తారచిత్రముల
నిరవొందుకవిత కధీశ్వరుం డనుచు
గరమర్థి వాయిదకాంద్రముంగలిని
బిరుదుకాళియలచేఁ బెల్లునాదింపఁ
బలుదెఱంగులవానిపజ్జనె శవణి
మలహరిఢక్కాదిమహితవాద్యములు
వాయింప సమదంతివాహనారూఢుఁ
డై యేగుదెంచు నయ్యరిదండధరుని
గనుఁగొని తనయున్నఘనపురంబునకుఁ
జనుదేరవలయు నోసర్వజ్ఞ యిప్పు
డన విని పరకాలుఁ డనియె నాతనికి
వనజాతనేత్రునివాసంబు లేని
గ్రామంబుఁ జొర ననికల దొకప్రతిన
యే మెట్లువచ్చెద మీపురంబునకు
నన విని త్రికవి యయ్యరిశమనునకు
ననియె ముందర మదీయం బైనవీటఁ

గలదు నారాయణాగార మీవేళఁ
గలియుగంబున నది కనుపట్టలేదు
రవివంశతిలకుండు రాముండు తొల్లి
యవనిరక్కసుల వేఁటాడుచు నచట
నెలకొన్నకతమున నిఖిలలోకముల
నలవిను రామవియత్పురం బనఁగఁ
బరగె నావుడు విని పరకాలుఁ డటకుఁ
గరమర్థి నడుగ వేడ్కల శైవగురుఁడు
సకలోపచారము లొనరించి యతని
యకలంకసామర్థ్య మరయంగఁ దలఁచి
ఘనతమై భువి సర్వకవితావిభుండ
ననిపించుకొను టెట్టు లైన నీ విపుడు
కడలిశంఖంబు లిక్కడకు రాఁ గవిత
యొడఁగూర్చి తేనినీకొప్పు నాబిరుద
మన విని పరకాలుఁ డాశైవగురుని
గనుఁగొన లేనవ్వు గనుగోర గదుర
నన్నేలినట్టి క్రొన్ననవిల్తు తండ్రి
సన్నిధిఁ గాని యే నొనరింపఁ గవిత
నావుడుఁ బరకాలు నంచిన శిష్యుఁ
డీవేళ దేవరకే మింద రుండ

శ్రీపతికృపను నీశిష్యప్రశిష్యుఁ
డోపఁడే యీమందు నోడించుపనికిఁ
దుది వీని నేలినధూర్జటి వచ్చి
యెదిరిన నీ వేల యేమె చాలుదుము
కొండతో దగరు డీకొనినచందమున
నండజాధిపుతోడ నహి పోరునట్లు
మఱి నభోమణిఁ గీటమణిఁ జాకసేయు
తెఱఁగున నీదైన తెఱఁ గెఱుఁగమిని
గడుతామసుండైన కతన మీతోడఁ
దొడరె నింతియకాని తుది నెన్నిచూడ
నతనికి మీకును నంతరాంతరము
మతి నెన్నుచో హస్తిమశకాంతరంబ
యనిన శిష్యులఁ జూచి యాపరకాలుఁ
డనియె నెన్నిన మీర లంతటివార
లైన నీతనిగర్వ మడఁచుట కిప్పు
డే నేమి మీ రేమి యీపురిలోన
వేచని యిందిరావిభునివాస
మేచక్కి నుండునో యెఱిఁగిరం డనినఁ
బూనిక శిష్యు లాపురమెల్ల వెదకి
కానక పరకాలుఁ గాంచి యిట్లనిరి

వెదకితిమయ్య యీపీటమందునకు
వెదకిన లేదయ్య విష్ణుమందిరము
అన విని పరకాలుఁ డాపురం బెల్లఁ
దనదివ్యయోగవిద్యాదృష్టిఁ జూచి
ముదుకగుల్లలలోన ముత్తియం బున్న
చదురునం బెక్కుపాషండులలోన
మకరకుండలధారు మదిఁ బాదుకొలిపి
యొకవైష్ణవీమణి యుడివోనికూర్మి
ననయంబు పాషండు లగు తమవారు
గనకుండ దొంతులకప నుట్టికుండ
ముద్దుగారెడు * వెన్నముద్దకృష్ణయ్యఁ
దద్దయు భక్తి వస్త్రముఁ జుట్టి దాఁచి
పగలెల్ల వారిలోపలఁ దాను నొకతె
యగుచు వారాడినయట్ల యాడుచును
దమవారు నిద్రించుతఱిఁ బుండరీక
విమలాక్షు మానసలవిందు గోవిందు
సలలితాంబువుల మజ్జనము నొనర్చి
ఫలపుష్పధూపదీపముల నర్పించి
తొంటిచందమున నందునిజవరాలి
చంటిపాపని నిడి సతతంబు నిట్లు

* వెన్నముద్దుకృష్ణంచు,

హరిభక్తిపరమతి యైన యాసాధ్వి
సరవి యంతయు మానసంబునఁ దెలిసి
వెలయంగఁ దనకన్నవిధము శిష్యులకుఁ
దెలిపి మీరి పుడు సందేహింప కరిగి
యలకృష్ణుతోఁ గూడ నాకాంత నేను
బిలిచెద నని చెప్పి పిలిచి తోతెంచు
అన విని † పరిజను లట్లగా కనుచుఁ
జని యటనున్న వైష్ణవిఁ జేరవచ్చి
కనుఁగొని యాపరకాలువాక్యములు
వినుపించి రమ్మన వెఱఁ గందికొనుచు
సతతంబు నీకలశములోనినంద
సుతు నర్చనముసేయుచొప్పు నాతలఁపు
నేనెఱుంగుదు గాని యింటిలోవారు
గానరీగతి యెట్లు కనిరొనో ఘనుఁడు
మానుగా నతఁడు నిర్మలుఁ డైనయోగి
కాని సామాన్యుండు గాఁడు భావింప
నావైష్ణవోత్తము నంఘ్రిపద్మములు
సేవించి యభిమతసిద్ధిఁ బొందెదను
అని కుండలో నున్న యావాసుదేవుఁ
గొని కూర్మితోడ నక్కునఁ జేర్చికొనుచుఁ

† దరి

గరమర్థితోఁ బరకాలుసన్నిధికి
నరుదెంచి శ్రీకృష్ణు నతని చేనొసఁగి
ముదమున నడుగుదమ్ములమీఁద వ్రాలి
పదివేలతెఱఁగులఁ బ్రస్తుతింపుచును
ఆలోలసంసారమనుపయోరాశి
లోలత మునిఁగి తేలుచు నున్నదానఁ
బరకాల! తావకపదపద్మభక్తి
తరణిచేతను నొక్క దరిఁ జేర్పు మనుఁడుఁ
బరమసంతుష్టుఁడై పరకాలుఁ డంతఁ
బరమకృపారసభరితగాఁ జేసి
చలము మిప్పిరిఁ గొన్నసంబంధుఁ జేరఁ
బిలిచి యప్పుడు ప్రతాపించి యిట్లనియెఁ
దలపోయ నాకవిత్వములోని మేలు
దలపోయ నీరమాధవుఁ డొండు దక్క
నెఱుఁగంగలేరు బ్రహ్మేంద్రాదులైన
నెఱిఁగిన నీమూర్తి యెఱుఁగంగ వలయు
ననుచుఁ గాళియభేదికభిముఖుం డగుచుఁ
దననేర్పు మెఱసి యెంతయుఁ జిత్రగతుల
నలశౌరిమీఁదట నంకితంబుగను
జలధిశంఖంబు లచ్చటికి నేతేరఁ

బదిపాట నొక్కప్రబంధంబుఁ జేసి
హృదయంబులోఁ గన్న యాశార్ఙ్గపాణి
ననువొంద నేఁడు ప్రత్యక్షంబు గంటి
ననుసర్థములతోడ నలవడి యొప్పఁ
దగ ముకుటాఖ్యబంధంబుచే భేద్య
మగునట్టి చిత్రకావ్యముఁ బ్రకటింప
విని శైవగురుఁ డంత వెఱగంది పొగడి
కనుఁగవ బాష్పము ల్గడలుకొనంగ
నరిదండధరునిపాదాంబుజాతములఁ
గరమర్థి వ్రాలి మై గరుపాఱ నిలిచి
మురవైరి యవతారమూర్తివి నిన్నుఁ
బరుఁడని తలపోసి పామరబుద్ధిఁ
దొడరిన యిమ్మహాద్రోహంబు నీవ
కడతేర్చి క్షమియించి కావవే తండ్రి!
యని పెక్కుభంగుల నభినుతి సేసి
పెనుపొందఁ బరకాలుబిరుదు[illegible]హాళికఁ
గొని భూమిఁ ద్రికవులకును జతుష్కవుల
కును రాజ!వనుచు నొక్క[illegible] బూజింపఁ
గరము వేడుకఁ బరకాలుఁ డావేళఁ
గరమర్థి నతఁ డిచ్చుకనకాంబరముల

నలనందసుతునకు నర్పించి యచటి
కలధౌతమణిమయాగారంబునందు
వరవైభవముల నవ్వాసుదేవతనయుఁ
దిరమొందుప్రేమఁ బ్రతిష్ఠఁ గావించి
జనులెల్ల వినుతింప సంబంధు వీడు
కొని కవిశేఖరుల్ గొలిచి యేతేర
పరకాలు మిగుల సంభావించి రంగ
పురమున కనిచె నప్పుడు పరాంతకుఁడు
శ్రీరంగమున కేగి శ్రితకల్పతరువు
శ్రీరంగనాథుని సేవించి యంత
గట్టిగాఁ దా మున్ను గరశానములను
గట్టించినట్టిప్రాకారముల్ చూచి
నలువార నల్లసేనపుజంగరాల
నెలమి నీసాలంబు లేను గట్టింతు
నని విన్నవించి యే నట్ల యీడేర్చి
తనయంబుఁ గరుణించి యప్పుడ యేను
గట్టిగా మంచిబంగరునీలమణులఁ
గట్టింతు ననిన యాగతిన యీడేర్తు
నీరీతి విన్నపం బేలకో యపుడ
శ్రీరంగనాయక సేయు లేనైతి

నని భక్తిపరవశుం డగుచు శ్లోకింప
ననయంబు మెచ్చి శ్రీహరిరంగవిభుఁడు
పరకాలునకు వేగఁ బ్రత్యక్ష మగుచుఁ
బరమానురక్తితోఁ బలికె యోగీంద్ర!
పాటిమీఱిన భక్తిపరత నీకట్టు
కోట లెన్నినరాతికోట లేవయ్య!
వనజభవాదులు వాసవాదులును
దినకరచంద్రాదిదివిజులుం గూడి
నెట్టన జాతిమానికములు చరులఁ
గట్టిరాళులనెన్ని గట్టి రన్నియును
నీవు గట్టించుమన్నియలసాలముల
కావగింజంతకు నవి యీడు రావు
అనుచుఁ గౌఁగిటఁ జేర్చ నరిదండధరుఁడు
వినతుఁడై వేవేలవిధములఁ బొగడి
తనసేయువిజయమంతయు నేర్పుతోడఁ
దనదేవి కెఱిఁగించి తదనంతరంబ
పరమేశుఁ డగురంగపతియనుమతిని
బరమవిరక్తుఁడై పత్నియుం దాను
నరిగి కురంగేశు నావాస మగుచుఁ
బరమపావన మైన భద్రాశ్రమమునఁ

దనడెందమున రంగధవుఁ బాముకొల్పి
యనుపమయోగవిద్యాసక్తి నుండెఁ
గావున నెన్నిసంగతుల భాగవత
సేవ సేసినవాఁడె శ్రీవైష్ణవుండు
హరిపూజకంటె శ్రీహరిభక్తపూజ
పరికింప నధిక మెప్పాటున నైనఁ
బరకాలయోగి యాభద్రాశ్రమమున
నురుయోగసక్తుఁడై యుండె నేఁటికిని
మీఱి లోకములెల్ల మెచ్చఁజేసినవి
యాఱుకైంకర్యంబు లాఱుకబ్బములు
నలమహాశ్రీవచనాభిధానమున
నలవడఁ గృతియందు నాదికావ్యంబు
తిరుపతులందు వర్తిలుభాగవతులె
య్యరయఁగాఁ గృతకృత్యు లనునర్థ మొదవ
నెనసి రెండవకృతి యిరువది పాట
†దనరార ఘటియించె దండకం బనఁగ
ఘనచిత్రకావ్యభాగస్థితి యనఁగ
ననువొందుచుండ మూడవప్రబంధంబు
తలఁప మహాతనుదళము లనంగ
నలరు నాలవకృతి యైదవకృతియు

† దనరారుదండకం బనఁగ ఘటించి

ధరణి నెన్నఁగ నీదుదండకం బనఁగ
గరమొప్పు నాల్గవకావ్యంబు చేసెఁ
బరమపావనమైన పరకాలుచరిత
ధర నెవ్వరేని తద్భక్తిపూర్వముగ
వినిన వ్రాసినఁ జదివిన నుతించినను
దనర వారలకుఁ బ్రత్యక్షమౌ శౌరి
యకలంకసిద్ధులు నభిమతార్థములు
సకలసిద్ధులుఁ గరస్థలి నుండు ననుచు
నలమేలుమంగకు నమలాంతరంగ
కలిసీలవేణికి నబ్జపాణికిని
అతిలోకమతికి శేషాచలరాజ
పతికి సరోముఖ్యభక్త సంతతికి
నంకితంబుగను శ్రీహరిభక్తనికర
పంకజార్యమతాళ్ళపాకన్నయార్య
తనయ తిమ్మార్యనందనరత్నశుంభ
దనుపమ శ్రీవేంకటాద్రీశదత్త
మకరకుండలయుగ్మ మండితకర్ణ
సకలవైష్ణవపాదసంసేవకాబ్జ
సదనావఘూలబ్ధ సరసకవిత్వ
విదితమానస తిరువేంగళనాథ
కృతమైన పరమయోగివిలాసకృతిని
నతులితంబుగ సప్తమాశ్వాస మయ్యె.

పరమయోగివిలాసము

అష్టమాశ్వాసము.

హైమసరోజాంగ! యలమేలుమంగ!
జీమూతసంకాశ శ్రీవేంకటేశ!
మునిశారికాసారముఖ్యభక్తాళి!
వనమాలి! యవధారు వరదానశీలి!
జలధికన్యాముఖ్యజలజలోచనలఁ
గలసి విచిత్రవైఖరులు దీపింప
సంతతోత్సవములు జరుగ శ్రీరంగ
కాంతుఁ డెంతయును బ్రకాశించుచుండె
నలపరాంకుశముఖ్యు లగుయోగివరులు
పలికిన దివ్యప్రబంధరత్నములు
వినుచువారల గారవింపుచు భక్త
జనపోషణైకదక్షత నుండె నంత
విమలమై యొప్పు కావేరిచెంగటను
రమణమై వీరనారాయణం బనఁగఁ
గ్రామ మొప్పును శ్రుతిగ్రామప్రవీణు
లామహానగరంబునందు నుందురు
వీరనారాయణవిభుఁ డనుపేరి
శౌరితనూజుఁ డచ్చటఁ జెన్నుమిగులు
నమృతసంకాశంబు లైనతోయములఁ
గొమరారుసరసి యొకఁ డగట వెలయఁ
బరమభాగవతులు పరతత్త్వవిదులు
కరుణాపయోనిధుల్ కమనీయమతులు
నగణితవేదవేదాంగపారగులు
జగతీసురుల్ చతుస్సాహస్రసంఖ్య
నలవడియుందురు రందుఁ బెంపార
నలరుశ్రోత్రికులం బాకులంబునను
ననఘుఁ డీశ్వరభట్టుఁ డనువైష్ణవునకు
ననుపమశౌరి సేనాధినాయకుని
యాదిమమంత్రి గజాస్యునియంశ
నాదటం బొడమి యోగాసక్తుఁ డగుచు
ననుపమ *గానవిద్యా †విచక్షణుఁడు
మునుకొని శ్రీనాథముని యనఁ బరఁగి
తనసేయుగీతవిద్యకు నారదుండు
తనువున శుభ్రతం దాల్చియుండఁగను

* రాగ † ప్రభావమున

అఖిలకళావేత్తయై సొంపు మిగిలి
యఖిలేశు యోగవిద్యాప్రభావమునఁ
దనరుధ్యానమునఁ బ్రత్యక్షంబ చేరి
కొని దండమున నిడికొని యటమీఁద
నరయంగఁ బృశ్నిగర్భాంశ మైనట్టి
వరపుత్త్రు విశ్వరాహ్వయమౌనిఁ గాంచె
నతఁడు దానును గూడి యష్టాంగయోగ
చతురకేళీవిలాసములఁ దేలింప
సారసమందిరాసహితుఁ డైనట్టి
నారాయణుండు ముందర వచ్చి నిల్చి
కనుఁగొని యొకకొంతకాలంబు జనఁగఁ
దనయుండు దాను నెంతయుఁ బ్రేమతోడ
నావీరనారాయణాధీశుఁ డైన
శీపరుననుమతి క్షితిమీఁదఁ గలుగు
హరిమందిరంబులు నచటితీర్థములుఁ
గరమర్థి సేవింపఁగాఁ గోరి కదలి
దనుజారిసదనతీర్థముల మూడేసి
దినములు నిలిచి వర్తించుచు నచటఁ
జెలువొందుమూర్తుల సేవించికొనుచుఁ
జెలఁగి భూమికిఁ బ్రదక్షిణము గావించి

కనకసారసజాత కమలాప్తజాతఁ
గనుఁగొని తత్తటాంగణసీమయందుఁ
బొలుచుగోవర్ధనపురి బాలకృష్ణు
జలజాక్షు దేవకిచఁటిబిడ్డనిని
సేవించి భక్తి నాశ్రీకృష్ణుపూజఁ
గావించుకొని పెక్కుకాల మున్నంత
నరసఖుం డగువీరనారాయణేశ
హరి వారితో విరహము సైఁపలేక
కలలోన వచ్చి యక్కడ నున్న మౌని
తిలకుల ననుజాడఁ దిరిగి రమ్మనిన
రమణతో వీరనారాయణుపురికిఁ
గ్రమమున నయ్యోగిరాజు లేతెంచి
యసమాను లైయుండి రటమీఁద కురుక
వసియించి యుండెడి వైష్ణవోత్తములు
అటఁ గొంద ఱేతెంచి యలపరాంతకుని
పటుతరదివ్యప్రబంధంబులోనఁ
బదిపాట వినుపింపఁ బదివేలగతుల
ముదమంది యానాథముని వారిఁ జూచి
యమృతపానోత్కృష్టమైన యీకావ్య
మమర నంతయు మీర లానతీవలయు

నాపుఁ డీకృతి యోగినాయకోత్తముఁడు
కావించి కనుఁ బెక్కుకాలంబు సనియెఁ
బరికింపఁగా నీప్రబంధంబు ముక్తి
కరమైనకతన లోకములోన మునుపు
యంతయుం జదివి నీయంతమాత్రంబె
యొంతయు ముక్తికి నేగుచుండుదురు
కావున ఖిల మయ్యెఁ గడమవృత్తములు
రావయ్యె ననిన నరసి నాథముని
కురుకకు నేగి యాకురుకేశుఁ గాంచి
వరభక్తిని దురవోవనిచింతక్రింద
నెలకొని శఠకోపనిజమూర్తిఁ గాన
వలయునుపాయంబు వరుసఁ జింతించి
యెలమితో మధురకవీంద్రుండు మున్ను
పలికిన దివ్యప్రబంధ మంతయును
దాలిమితోడ నాదటం బదిరెండు
వేలు చందమున నావృత్తి గావింప
దాకొన్న *కరుణతో దరువులు వెట్టి
వైకుంఠముననుండి వచ్చి శఠారి
యతనికిఁ బ్రత్యక్ష మయ్యె నావేళ
నతిభక్తి విరతుఁడై యానాథముని

* గతులతో

యానందబాష్పంబు లడర శఠారి
మౌనీంద్రపాదపద్మములపై వ్రాలి
వినుతింప నయ్యోగివిభుఁడు మోదించి
యనఘ నీవలసినయర్థంబు వేఁడు
మన విని ముకుళితహస్తుఁడై నాథ
ముని పల్కె శఠకోపమునివర్యతోడ
భవదీయదివ్యప్రబంధరత్నములు
నవముగా నీదాసునకుఁ బ్రసాదించి
యిది దొరకొని దేవ యే ప్రబంధములు
జనువువారలకు విచారింప నెంత
యాయువుం గలిగిన యన్నాళ్ళు జగతిఁ
బాయకయుండ నాపై ముక్తి గలుగ
వరముఁ బ్రసాదింప వలయు నావుడును
బరికింప నయ్యోగిపతి సంతసమున
జలజాక్షు నిజమానసంబున నిల్పి
పొలుపార ద్వయమంత్రపూతంబు గాఁగఁ
ననదుదివ్యప్రబంధంబు లన్నియును
నొనర సార్థమ్ముగా నుపదేశ మొసఁగి
యావరంబును నిచ్చి యనురాగ మెసఁగ
నావేళఁ దనయున్న యచటికి నరిగె

నానాథమునినాథుఁడ చింతక్రింద
నానవ్యకావ్యంబు లామోద మెసఁగ
వెలసి తానును దదావృత్తి గావింప
నలవీరనారాయణాధీశుఁ డైన
శౌరి స్వప్నంబునఁ జనుదెంచి మనము
గూరిమితో జోడుగూడి యిద్దఱము
నావృత్తిసేయుద మటకు రమ్మనిన
వేవేగ మరలి యావీటికి నరిగి
యాదేవుతోఁగూడ నాప్రబంధములు
సాదరభావుఁడై యావృత్తిఁ జేసి
దివిజగానమునఁ దద్దివ్యప్రబంధ
నివహంబు తాళమానితముగాఁ బాడి
తనశిష్యవరుల కందఱకు నాకృతులు
నొనర నవ్విధమున నుపదేశ మొసఁగ
నటుగాన నీద్రావిడాగమాంతములు
పటుగతిఁ దద్వంశపాలురచేత
వినుచుండు నెపుడు శ్రీవేంకటేశ్వరుఁడు
ననసేల వేయును నట నొక్కనాఁడు
మతివిశేషంబున మానవగాన
వతియ మానవగానవతియుఁ జర్చించి

తమగానవిద్యలతారతమ్యములు
క్రమమేరుపడఁ జోళకాంతుముందరికిఁ
జనుదెంచి గానంబు సవరింపునపుడు
విని సభవారెల్ల విబుధగానంబు
దెలియక మనుజప్రతేతిగానంబు
సలిపెడువాని మెచ్చకయున్నఁ గనలి
దేవగానము సేయుతెఱఁగు వేవేగ
భూవిభుతోడ నప్పుడు విన్నవించెఁ
దనవిద్య యెఱిఁగిన ధరలోన నాథ
ముని దక్కఁగాఁ బరమును లెఱుఁగుదురె
యన విని భూనాథుఁ డానాథమౌని
వినయ మేర్పడఁగ రావించి తా నరిగి
యనుపమసింహాసనాసీనుఁ జేసి
యనిరొ వీరలపాటలందలిమేలు
నేవర విని వాదు దేర్పంగవలయు
నావుఁడు విని మౌనినాయకోత్తముఁడు
వెంయ వారలపాట విని దేవగీతి
సలిపెడి వాని మెచ్చఁగఁజేయ నపుడు
సామాజికులు కొంత సందేహపడిన
నామాట విని నవ్వి యానాథమౌని

యామెడఁ బాచలోహం బైనయట్టి
వేయుతాళములు వేవేగఁ దెప్పించి
యామెడ నొక్కమాట న్నితాళములు
వాయించు మనుచు నావాద మాలించి
తలకొని యొక్కొక్కతాళమిన్నేసి
పలములటంచుఁ జొప్పడఁగఁ *జెప్పుటయు
సరియైన నరుదంది సభ్యులతోడ
ధరణీవిభుండు పాదములకు నెరగి
పరమవస్తువుల సంభావింపఁ దనదు
పురమున కరుదెంచి పొలుపు దెప్పించి
తగ జయత్సేనాంశధారియై యనఘుఁ
డగుపుండరీకాక్షుఁ డనుశిష్యునకును
సరవి కాళాంశసంజాతుఁడై భక్తి
నరుదారు కురుకేశుఁ డనుశిష్యునకును
ద్వయము దివ్యప్రబంధములు శాస్త్రములు
నయకరయోగవిద్యయును సాంగముగ
నేపార నుపదేశ మిచ్చె నిచ్చుటయు
నాపుండరీకాక్షుఁ డలఘువైభవుఁడు
తనశిష్యసమితికిం దత్ప్రబంధములు
ననుపమగానవిద్యయుఁ బ్రసాదించి

*దెప్పించి

యంతరసాంతరహారి యైనట్టి
కంతుతండ్రిని గోపికామనోహరుని
యన్నాథముని మది ధ్యానంబు సేయు
చున్నయత్తఱిఁ జోళుఁ డొకనాఁడు కూర్మి
తనపట్టమహిషులుఁ దాను నేతెంచి
ననవిల్తుఁగుఱువీరనారాయణేశు
సేవించి పోవ నాక్షితిపాలవరుని
భావించి గోపికాభామలతోడ
నరుదెంచినట్టి శ్రీహరి యంచుఁ దలఁపఁ
బరువడి నాభూమిపాలుని వెంటఁ
బురముఁ జొచ్చినదాఁకఁ బోవ డెందముల
నరుదంద నిజశిష్యులామౌనిఁ జేరి
దేవ! మీరిటకు నేతెంచినకార్య
మేవెర వది యానతిమ్ము నావుండు
నావల్లకీకమలాననాసహితుఁ
డైవచ్చు శ్రీకృష్ణుఁ డని విచారించి
వచ్చితి నన శిష్యవరులు మోదించి
రచ్చోట వీడ్కొని యానాథమౌని
మరలి వేగమె నిజమందిరంబునకు
నరుదెంచి సకలశిష్యావృతుం డగుచు

నీరీతి నేఁడునూఱేఁడులు గడపి
కూరిమిఁ దనశిష్యకులము నీక్షించి
ప్రీతిగా శ్రీపుండరీకాక్షుఁ బిలిచి
యాతతద్రవిడవేదాంతశాస్త్రముల
వసుధ నెల్లెడలఁ బ్రవర్తింపు మనుచుఁ
గిసలయాధరుఁగురుకేశతారాఖ్యుఁ
గనుఁగొని యోగమార్గము నీవు పూని
యనయ మేమరక తదాసక్తి నుండు
మనికు మారునిఁ జూచి యనియె వెండియును
ఘనతరుం డైన నీమగర్భంబునందు
సరవి సింహాసనాంశజుఁ డైనయట్టి
యురుతరయోగీంద్రుఁ డుదయింపఁగలఁడు
అతనికి యామునాహ్వయ మిడు మనుచు
నతిభక్తిఁ బుండరీకాక్షు సన్మాని
సలకురుకేశతారాఖ్యునిం బిలిచి
యెలమి మీరిరువురు నిటమీఁదఁ బొడము
తనపౌత్త్రునకుఁ గులోత్తమునకే మునుప
నొనర మీ కుపదేశ మొసఁగినయట్టి
యనుపమసకలరహస్యార్థవితతి
యును యోగమును గూడ నుపదేశ మిందు

అని వారి నియమించి యట నొక్కనాఁడు
ననవిల్తుజనకు నన్నలినలోచనుని
సేవించి గానంబు సేయుచునున్న
నావేళ నిజపుత్త్రి యరిమురి వచ్చి
వినవె యిద్దఱు పెద్దవిండులఁ బూని
వనితతోఁ గూడ క్రేవల నొక్కక్రోఁతిఁ
బాయకుండఁగఁ దాట బంధించిపట్టి
యీయెడ మనయింటి కేతెంచి రనిన
నామానినిమె సీత యాయిరువురును
రామసౌమిత్రు లారయ వానరంబె
హనుమంతుఁ డనుచు నిజావాసమునకుఁ
జనుదెంచి వారి నచ్చటఁ గనుంగొనక
వెదకి వారలు వేరి వేరి యటంచుఁ
గొదుకక యడుగుచుఁ గొంతద వ్వరిగి
యొకకొందఱను గాంచి యొక్కపూఁబోఁడి
యొకయిద్దఱును గ్రోఁతియును గూడి యింత
నిపుడు వచ్చిరి గానరే యన్న వార
లపు డెవ్వరిని గాన మన్న మోహించ
నదియె కారణముగ నటఁ బరంధాము
పదకట్టబద్ధుఁడై పరఁగె నమ్మౌని

యది విని తనుజాతుఁ డాశిష్యవరులు
గుదిగొన్నవగతోడ గుబ్బున వచ్చి
యానాథమునివిగ్రహంబు సేవించి
యానాథసుతునిచే నాశిష్యవరులు
మెలుపుమీఱఁగ బ్రహ్మమేధసంస్కార
ములవరింపించి పర్యాయంబుతోడ
నుచితకృత్యంబుల నొనరఁ జేయుచు
రచలుఁడై కురుకేశుఁ డనుశిష్యుఁ డంత
గురుని సంస్కారంబు గొలిపినచోట
నిరవొంద నొకచిన్నయిల్లు గావించి
బాగుగా గురుపాదపద్మముల్ తలఁచి
యోగవిద్యాభ్యాస మొనరింపుచుండె
నాపుండరీకాక్షుఁ డానాథయోగి
శ్రీపాద మాశ్రయించినవారి నెల్ల
నొనఁగూర్చుకొని దర్శనోద్ధరణంబు
నొనరింపుచుండె సర్వోపచారములు
పనుపడఁజేయఁ బాల్పడి కుముదాక్షుఁ
డనుశూరియంశంబునం దుదయించి
శ్రీరామమిశ్రాఖ్యఁ జెలఁగుశిష్యునకు
గారవం బెసఁగ నాగమరహస్యములు

కృపచేసి యటమీఁద నీశ్వరమునికి
నపరిమితౌదార్యుఁ డగుకుమారకుఁడు
యామునేయుం డనునతఁ డుదయించు
నామహాత్మునకు నేఁ ననువొంద నీకు
నవరించినట్టి యాసర్వార్థములును
వివరంబుగా నీవు వేసట లేక
యనువర్తనము సేసితైన నీవొసఁగు
మన విని రామమిశ్రాహ్వయుం డంత
నలయీశ్వరమునికి నాత్మజుం డెపుడు
గలుగునో యని కోరికలు గోరుకొనుచుఁ
దనగురుఁ డొసఁగిన తత్త్వరహస్య
మనుభవింపుచు నుండె ననురక్తితోడ
నటమీఁద సింహముఖాంశసంభవుఁడు
పటుసత్త్వమయుఁడు శ్రీపతి కృపాయుతుఁడు
నీశ్వరముని కుదయించి తా శాశ్వ
తైశ్వర్యవంతుఁడై యామునాహ్వయము
నొనరంగ ధరియించి యుపనీతుఁ డగుచు
జనకుండు వేదంబు చదువంగ నిడినఁ
జదువుచుం దొలినాఁడు చదివించుచదువె
చదువుమటన్న నాచార్యు నవ్వుచును

జనువక యింటికిం జనుదేర జనకుఁ
డదలించి చదువలేదా యని యనిన
నిన్నఁ జెప్పినయదే నేఁడుఁ జెప్పెడిని
యన్న! నే నటఁ బోవ నన్న నాతండ్రి!
అర్హైన నిన్న నీ కాతండు చెప్పి
నట్టివేదము వచ్చునా చెప్పు మనినఁ
గ్రన్నన నింతయుం గడమ లేకుండఁ
జెన్నార నంతయుఁ జెప్పెఁ జెప్పుటయు
గని తండ్రి మిక్కిలి వెఱఁ గందుకొనుచుఁ
దనయుని కఖిలవేదములుఁ జెప్పించి
పరిణయం బొనరించి పటుతరబుద్ధి
నరవి శాస్త్రంబులు చదివింపవలసి
కోరి మహాభాష్యగురుఁ డను పేరి
సూరిసన్నిధిఁ గూర్మి చూలి శాస్త్రములు
చదువుచుండఁగఁ జోళజనవరేణ్యునకు
విదితశాస్త్రంబులు వివరించుకొనుచు
హితుఁడైన నిజపురోహితుఁడైన సూరి
ధృతి తనతోడ వాదింపంగలేక
యున్న విద్వాంసుల నొండొండఁ బట్టి
పన్నుఁ గైకొనుచుఁ దద్భాష్యదేశికుని

పైపన్నుఁ దెమ్మని భటులచే బిరుద
దీపితం బైనపత్రికఁ బంపుటయును
నది చూచుకొనుచు మహాభాష్యగురుఁడు
కిదుకుచు నెంతయు ఖిన్నుఁడైయుండె
నామెడం జనుదెంచి యామునసూరి
యాయనచే పత్ర మలవోకఁ జూచి
పెలుచ గోపించి యాబిరుదపత్రంబు
బలిమిఁ గైకొని చించి పాఱంగవైచి
తనదైనబిరుదుపత్రమున లిఖించి
పనివడి వారిచేఁ బంపెఁ బంపుటయు
నది చూచి కోపించి యాపురోహితుఁడు
మదమేది చోళునిముందరం బెట్టి
యామాట లెఱింగింప నరుదంది రాజు
యామునేయుని వేగ నటకు రప్పించి
యమరంగ సప్తపూర్వాద్రులనడుమ
హిమసేతువులలోన నిద్ధరలోన
వదలనికడకతో వాదించి నన్ను
నదిరెడువిద్వాంసుఁ డెవ్వఁడు లేఁడు
అనునర్థ మొదవఁ బత్రాలంబనంబు
జననాథు వాకిట సవరించి యపుడు

హితమతి హితపురోహితయుతుం డైన
క్షితినాథుకడకు వేంచేసినఁ జూచి
యీవిధి బిరుదంబు లెన్నినవాఁడ
వీవేళఁ దనపురోహితునితో నీవు
వాదించి గెలువంగవలయు నావుఁడును
మోదించియున్న యామునుజూచి నృపతి
యావేళ విద్వాంసు లైనసభ్యులను
రావించి పట్టపురాణితోఁ గూడ
నరుదార సింహాసనారూఢుఁ డగుచు
వరుస నాయిరువుర వాదింపుఁ డనిన
యామునేయుని జూచి యాపట్టమహిషి
యామహీపతితోడ ననియె నీఘనుఁడు
గెలుచు నవశ్యంబు గెలువకయున్న
గలయ నీనగరికుక్కలకెల్ల వండి
పెట్టెద ననిన నాబింబోష్ఠిఁ జూచి
గట్టిగా ననియె భూకాంతుఁ డవ్వేళ
నీమెయిఁ దనపురోహితుఁ డోడెనేని
సామిత్తు నాదురాజ్యములోన నీకు
నని ప్రతిజ్ఞలు చేసి రాపురోహితుఁడు
మునుకొని యీశ్వరమునిసూనుఁ బలికె

నగపడి నీవు గావన్నవి యెల్ల
నగునని నిలిపెద నదియునుంగాక
యావల నీ వగునన్నవి యెల్ల
కావని నిలుపంగఁగలవాఁడ నిపుడు
కాకున్న నీపాదుకను దననోరు
వేకొని పైపు మీవిభుఁడు వీక్షింప
నన విని తప్పకు మని యామునేయుఁ
డనియె నిన్నుఁగన్నయంబ యవంధ్య
యౌన్నఁ బతివ్రత యీపట్టమహిషి
పన్నిచూచిన సార్వభౌముఁ డీరాజు
అని యుత్తరములిందు కనువొందఁ జెప్పు
మని వాని నోడించి యంతటం బోక
యలఘుశాస్త్రోక్తుల నాపురోహితుని
గెలిచిన మెచ్చి యాక్షితినాథుదేవి
యలయామునేయుఁ జయ్యన నెత్తుకొనుచు
వలనొప్ప నన్నేల వచ్చితో తండ్రి!
యనియె నాకతమున నాళువందారు
లనుపేరు కలిగె నయ్యామునార్యునకు
నాపురోహితుఁ జూచి యామునాచార్యుఁ
డేపార గెలిచితి నిన్ను నే నిపుడు

పట్టి నీనోరు నాపాదుకచేతఁ
గొట్టుమంటివి నిన్నుఁ గొట్ట నేమిటికి
నినుఁ గాచి మెచ్చితి నృపపురోహితుఁడ
వని యన్న సభవార లగ్గించి రతని
నామహీపతి కడు నచ్చెరు వంది
యామునాచార్యున కవనతుం డగుచుఁ
దనపురోహితుఁ దెచ్చి తచ్ఛిష్యుఁ గాఁగ
నొనరించి యెంతయు నుపచరింపుచును
మును తనదేవి కిమ్మాల నిత్తు ననుచుఁ
దనసీమలోన నర్ధము పంచి యొసఁగ
నాదేవి తనసీమ యామునేయునకు
నాదట నిచ్చె నెయ్యమునఁ బూజించి
యంపినం గ్రమ్మఱ యామునేయుండు
చనుదెంచి నిజనివాసంబున నిలిచి
యాలేమ యొసఁగినయర్ధరాజ్యంబు
నేలుచు నుండె ననేకవైఖరుల
నీరీతి నంతయు నెఱిఁగి మోదించి
శ్రీరామమిశ్రుఁ డంచితభక్తితోడ
యామునేయునకు రహస్యార్థవితతి
తా ముపదేశింపఁ దలఁచి వేంచేసి

యామునైశ్వర్యంబునందుఁ బెంపొందు
యామునార్యునికొలు వబ్బకయున్న
నీతనిం బొడఁగాన నెద్ది యుపాయ
మీతఱి నని తనయిచ్చ నూహించి
యతనిపాచకులతో యామునేయునకు
నితవైనశాకంబు లెవ్వి నావుండు
నలరి మిక్కిలిప్రియం బైనది ముండ్ల
ములిచితకూర నామోదించి యతఁడు
చని వారిచేతి కాశాకంబు వెదకి
దినదినంబును గోసి తెచ్చి యిచ్చుచును
నెమ్మి నీగతి నాఱునెలలు వాటించి
కిమ్మాల మఱియునుం గెలి లేకున్న
నాకు నాగురునియానతి ద్రోయరాదు
చేకొని యిఁక నేమిసేయుదు ననుచు
ననయంబుఁ దాఁ దెచ్చునట్టిశాకంబు
కొనిరాకయుండె నెక్కొని యొక్కనాఁడు
యామునేయాచార్యుఁ డట యారగింప
నామనోహరశాక మపుడు లేకున్న
లాలితం బైన యలర్కశాకంబు
నేల కావింప రియ్యెడ నన్న వారు

ననిశంబు నొకవృద్ధుఁ డగువైష్ణవుండు
గొనివచ్చు నేఁడు వాఁ గొనిరాకపోయె
సరవిమై నాఱుమాసములనుండియును
గరమర్థిఁ దెచ్చు నీగతి శాక మనిన
నతఁ డెవ్వఁ డేటికి నరుదెంచె నతని
గుతుకంబుతోఁ దోడుకొని రమ్ము రేపు
అన విని వా రేగి యారామమునఁ
గని మఱునాఁడు వేగంబె తోడ్తేరఁ
బదముల కెరఁగి యాపరమభాగవతు
మది యిగురొత్తఁ బ్రేమమున నిట్లనియె
నీమెయి దేవర యిటకు వేంచేయు
టేమి కారణము నా కెఱిఁగింపు మనిన
ననువొంద మీవార లర్థనిక్షేప
మునిచిరి నాయొద్ద నున్నది నీకుఁ
దెలిపెద నని వచ్చితిని గాని యొండు
వలనుమీఱఁగఁ గోరి వచ్చుట లేదు
అనిన నామునివర్యుఁ డానతి మ్మనిన
దినదినక్రమమునఁ దేటపడంగ
నన్నియు శ్రీగీత లానతిచ్చుటయుఁ
జెన్నార విని మదిఁ జిగురింపఁ గూర్మి

నే విష్ణుఁ బొందుట కెద్ది యుపాయ
మీవేళ మీ రానతిండు నాపుడును
బలుమఱుఁ బొంగి ప్రపత్తిమార్గంబుఁ
దెలిపిన యామునదేశికుం డపుడు
పరమవిరక్తిచొప్పడెఁ; రామమిశ్ర
గురుఁడు యామును దోడుకొని సంతసమున
శ్రీరంగమునకు వేంచేసి యాదేవు
శ్రీరంగనాథుని సేవింపఁ జేసి
యీమూర్తి మీతాత లిడిననిక్షేప
మేమి యాగుఱుతుగా నెఱుఁగుకొ మ్మనుచు
నపుడు ద్వయంబు రహస్యార్థములను
నుపదేశ మొసఁగ నయ్యారుసత్త్వాఢియు
నంత సన్యాసియై యచ్చట రంగ
కాంతుని హృదయసంగతుని గావించి
సిద్ధార్థుఁడై జ్ఞానసిద్ధియు నాత్మ
సిద్ధియు నీశ్వరసిద్ధియు ననఁగఁ
జెలువారుకృతులను శ్రీహరిస్తోత్ర
ములును శ్రీగీతార్థములసంగ్రహంబు
భూగురునుతమైన పురుషనిర్ణయము
నాగమప్రమితియు నను ప్రబంధములు

వివరించి కుముదాక్షువిమలాంశ మగుచు
నరయ మహాపూర్ణుఁ డగుశిష్యవరుఁడు
నలశంఖకర్ణునియంశమై మిగులఁ
జెలువార రంగికుశీలవాఖ్యుండు
నాయమానవమూర్తియై హస్తిశైల
నాయకుతోడ నెంతయు మాటలాడు
స్థిరభక్తినిరతుండు తిరుకుచ్చినంబి
కరయంగ నలవామనాంశ మనంగఁ
జెలువారుచుండు గోష్ఠీపురీశుఁడును
మొదలైన నిజశిష్యముఖుల కందఱకు
ముదమున సర్వార్థములుఁ బ్రసాదించి
యలవిమీఱినయట్టి యఖిలశాస్త్రములుఁ
జెలఁగి వ్యాఖ్యానంబు సేయుచున్నడల
నలరామమిశ్రుఁ డాయామునార్యునకుఁ
బలికె నేకతమునఁ బ్రమదంబుతోడ
మును నాథమునిశిష్యముఖుల కందఱకు
ననువొంద సకలరహస్యార్థములును
నుపదేశమొనరించి యోగరహస్య
మపు డిచ్చె కురుభావ లప్పనిం బిలిచి
యాదివ్యయోగవిద్యారహస్యంబు

లే దెవ్వరికి నొకలేశమంతయును
గరమర్థి నతఁడు గంగాహరనగరి
నిరుపమతద్యోగనిరతి నున్నాఁడు
అది నీవు సాధింపు మటఁ బోయి యనిన
ముదమంది యామునముని వేగ వెడలి
యొకజీర్ణవసతిలో యోగసమాధి
నకలంకగతినున్న యయ్యోగికడకుఁ
జని యామునీంద్రునిశ్చలయోగభావ
మునకు విఘ్నము సేయ మొగమోడి యంతఁ
దనశిష్యులును దాను దద్భాగమునకు
వెనుకటిదెస మౌనవృత్తి 'నుండుటయు
గోరియిప్పుడచొట్టికులజాతు లైన
వారెవ్వరైనఁ బ్రేవల నున్నవారె
యనుచు నయ్యోగీంద్రుఁ డానతి యొసఁగ
విని యామునేయుండు వేవేగ వచ్చి
వినతుఁడై హస్తారవిందముల్ మోడ్చి
యనిమె నచ్చొరు వంది యాయోగితోడఁ
బనిఁబూని మఱుగునం బని వినియున్న
నను నీవు గను టెట్లు నా కానతీయు
మనిన నయ్యోగీంద్రుఁ డనియె నాతనికిఁ

గనుఁగవ బాష్పాంబుకణములు దొరఁగ
సిరికూర్మిఁ గౌఁగిటఁ జేర్చుటకంటెఁ
బరమభోగ్యముగ నాపయిఁ గరుణించి
నాసేయుయోగమునకుఁ జిక్కియున్న
శ్రీసతీశుఁడు నేఁడు చెలరేగి నిక్కి
మూపులపైఁ గరముల నూఁది వెనుక
చూపుచునుండంగఁ జూచి యే నిప్పుఁ
డరయంగ నీకృప నలనాథమౌని
వరకులమునఁ గల్గువారిపైఁ గాని
లేదని తెలిసి పిల్చితినన్న మిగుల
మోదించి యామునముని సాగి మ్రొక్కి
యిరవొంద దేవర యీయోగవిద్య
సరవిమై నాకుఁ బ్రసాదింపు మనిన
నురుతరంబైన యాయోగంబు తనదు
చరమకాలమునఁ బ్రసాదింతు ననుచు
నాకాలమా వేళ యాముహూర్తంబు
చేకొని యొకచిన్నచీటిపై వ్రాసి
యిచ్చి నీ వావేళ కేతెంచితేని
యిచ్చెదఁ గ్రమమున నీయోగవిద్య
యని పనుపుటయును యామునేయుండు

చని రంగవిభునియాస్థానంబులోనఁ
గొలువున్నతఱి శఠకోపప్రబాధ
మలనాథమునివంశుఁ డైనగాయకుఁడు
ఒగి వినిపింపుచునుండినయంత
నగరేశు శ్రీపద్మనాభుని వేగ
సేవింపుఁ డని తమ్ము చేజేతఁ జూపి
యావేళ బలుమాఱు నభినయించుటయు
నది గని రంగేశుననుమతి యనుచు
మదిలోన యామునమౌని చింతించి
వేవేగ నాదేవుపీటికి నరిగి
సేవించి యచట వేంచేసియున్నపుడు
తమకు నాతురు కేశు తాతముందరను
బ్రమదంబుతో నిచ్చుపత్రికఁ జూపి
యామౌని ముక్తికి నరిగెడువేళ
యామాసమును నాడియైన *బొంకుచును
గటకటా యొకపుష్పకము గల్గెనేని
యటపోవవచ్చుఁగా యని యట్లు వగచి
తనశిష్యులును దాను దడయక మగుడి
చనుదెంచి రంగవాసంబున నిల్చి
శ్రీవేంకటాద్రిగోష్ఠీపురస్థలిని

* పొక్కి

యీవిధి నొప్పు సర్వేశుధామముల
స్థాపితపటుజయస్తంభంబు లనఁగ
నేపారుశిష్యుల నిద్ధవైభవులఁ
ద్రిదశవందితుఁడైన తిరుమలనంబి
మొదలైన శిష్యుల మునుకొనినిల్పి
యిటమీఁదఁ దమమతం బీడేర్చునట్టి
పటుతరశిష్యుఁ డిప్పాటునం గల్గు
ననుచు వేదాంతవిద్యాలోలుఁ డగుచు
ఘనతరకీర్తిసంకలితుఁడై యుండెఁ
దిలకించుతుండీరదేశంబునందుఁ
బొలుపుమించిన మహాపూదూ రనంగ
రాజిల్లు నగ్రహారంబు ననాగ
రాజాంశజుఁడు లోకరక్షణశాలి
భూసురకులజాతభూషణం బైన
నాసురి కేశవాహ్వయవైష్ణవునకు
సలలితచిత్రమాసంబున నార్ద్ర
జలజాప్తకోటితేజము నగ్గలించి
జనియించి రామానుజఖ్యాతిఁ దాల్చి
పెనుపొందఁ గ్రమమునం బెరుఁగుచు నుండె
జనకుండు పంచసంస్కారముల్ సేసి

ననుపార నుపనయనంబు నొనర్చి
యఖిలవేదాధ్యక్షుఁ డైననందనుని
నఖిలాగమంబులు నటఁ జదివించి
వరవైభవముల వివాహంబు సేసి
పరమానురాగసంభరితుఁడై యుండె
నామహాయోగి రామానుజార్యుండు
తా మహాశాస్త్రవిద్యల నెఱింగియును
దేవకీసుతుఁడు సాందీపునియొద్ద
చేవచ్చి తాఁ జదివినరీతి నంతఁ
గాంచికినరిగి యాకరిరాజవరదుఁ
గాంచనాంబరుని శ్రీకరుని సేవించి
వసుస నచ్చో యాదవప్రకాశాఖ్యుఁ
బరఁగిన సన్యాసిపజ్జ నిచ్చలును
విదితమై యొప్పెడు వేదాంతవిద్య
చదువుచో యాదవసంయమీశ్వరుఁడు
అలఘుశిష్యులకు వేదాంతశాస్త్రంబు
చెలఁగి వ్యాఖ్యానంబు సేయుచు నుండె
నాతఁడె నద్వైత మనువదించుటయు
ద్వైతయుక్తుల వానిఁ దరలఁగొట్టుచును
అతనితోఁ జదివినయట్లుండుఁ దుదకు

నతనికిఁ బ్రతివాది యగుచు వాదించు
నొనర నాసంయమియొద్ద నీరీతిఁ
బనివడి వేదాంతకథన సేయంగ
నిరతంబు గాంచిలో నెలకొనియున్న
పరమభాగవతులు భక్తిమీఱంగ
శ్రీరంగమునను వేంచేసి కల్యాణ
నారూఢి రామానుజార్యుఁ డొక్కరుఁడు
ననిశంబు యాదవుం డనుయతియొద్ద
ననువొంద వేదాంత మధికరింపుచును
నతని యద్వైతవాక్యంబులనెల్ల
నతులితద్వైతవాక్యములఁ గొట్టుచును
అచ్చట నున్నవాఁ డన విని పొంగి
మచ్చిక యామునమౌనిశేఖరుఁడు
నతనిఁ గటాక్షింప నాత్మఁ జింతించి
ప్రతిలేని శిష్యపారంబు సేవింపఁ
గాంచి కేతెంచి యక్కడనున్న శిష్యుఁ
గాంచీశుతోఁగూడఁ గదిసి మాటాడు
నయవేది తిరుకచ్చినంబినిం బిలిచి
దయతోడ నతనికైదండ గాఁబట్టి
దేవనాథుని మహాదేవుని నంత
సేవించి యటఁ బ్రదక్షిణము వచ్చుచును

వలనొప్ప శేషనివాస వల్మీక
మలవడ సేవించి యాచెంత నిలిచి
తనశిష్యవరులును దాను యాదవుఁడు
చనుదెంచి యాహస్తిశైలవాసునకు
వలచుట్టి రాఁగ యాళ్వందారు వారిఁ
దెలియంగఁ గన్గొని తిరుకచ్చినంబి
కని వారిలోన లక్షణసూరిపేరి
ఘనుఁ డిటువంటి యాకారంబువాఁడు
అన విని యట్ల వారందఱకంటె
ఘనమైనవాఁడు చక్కనివాఁడు మిగుల
నించుబాహువులవాఁ డెఱ్ఱనివాఁడు
కాంచనాంబరభుక్తి గలిగినవాఁడు
నలవాఁడె యనఁ గాంచి యామునాచార్యుఁ
డలలక్షణాఖ్యు దయాదృష్టిఁ జూచి
తావకదర్శనోద్ధారకుం డితఁడు
గావలయును దేవ కరిరాజవరద
యనుచుఁ బ్రార్థించి యాహస్తిశైలేంద్రు
మనసిజగురుని బ్రేమమున సేవించి
తిరముగా మది మెచ్చి తిరుకచ్చినంబి
కరిరాజవరదుకైంకర్యార్థ మచట

నునిచి శిష్యులతోడ నన్నఁగూడి మగుడి
చనియె శ్రీరంగవాసమునకు నంత
నాదేవుఁ డఖిలశిష్యావృతుం డగుచు
సాదరుం డగుచు వ్యాఖ్యానంబు సేయ
నాతఱిఁ జోళనాయకుని హితాత్మ
జాతుని బ్రహ్మరాక్షసుఁ డావహింప
మంత్రవాదులు మహామహులు నేతెంచి
మంత్రయంత్రములఁ బల్మాఱు గాసించి
విడిపింపలేక నివ్వెఱపడి పట్టఁ
బడి తుది యేమిటం బనికిరాకున్నఁ
దొలఁగిన చోళనాథుఁడు విచారించి
యిల మహామాంత్రికు లెట లేరె యనిన
నఖిలవేదాంతవిన్యాసి సన్యాసి
నిఖిలప్రశస్తుండు నిర్జితేంద్రియుఁడు
నతులమాంత్రికుఁ డైనయాదవాహ్వయుఁడు
సతతంబు గాంచికాస్థలి నుండు ననిన
విని రాజు పిలిపింప వేవేగఁ గదలి
తనశిష్యముఖ్యు లెంతయుఁ జేరి కొల్వ
యాదవుం డాలక్ష్మణార్యుతోఁ గూడి
యాదటం జోళనాయకపురంబునకుఁ

జని మున్న బ్రహ్మరాక్షసుఁ డావహిలిన
జననాథసుతునిపజ్జకు నేగుదెంచి
కడగి ధిక్కారహుంకారంబు లెసఁగఁ
దడయక యుగ్రమంత్రము జపియింప
రాజనందనగతరాక్షసుం డప్పు
డోజ దప్పక యింతయును లెక్కఁగొనక
తనరెండుకాళ్ళు యాదవుదిక్కు చాఁచి
యనియె నీకిట్టి యహంకృతి యేల
నిను నెఱుంగుదు నోరి ! నీవు జపించు
మను వెఱుంగుదు నోరి మాఘకంబైన
జననంబు నెఱుఁగుదు చల మేటి కిపుడు
వనరక తలఁగు మివ్వల కుండ కనుచు
నాతఱి నీవు మహామాంత్రికుండ
వై తేని దొంటి నీ దైనపుట్టువును
వినుపింపు తా నైన విశదంబు గాఁగఁ
దనపూర్వజన్మవృత్తాంతయు నెఱిఁగింతు
తొలఁగు నీచేతఁ బోదునె పట్టిచలము
వలవ దిచ్చో నుండవలదు పొమ్మనిన
అన విని యాదవుం డనువందివిప్ర
మనుజాసననునితోడ మఱియు నిట్లనియె

నైన నీదగు తనదైనజన్మంబు
పూని వచింప నీపోవుచందంబు
వినుపింపు మనిన నవ్వేళ యాదవుని
గనుఁగొని పలికె రాక్షసుఁ డేపు మిగిలి
యోరి యాదవ విను మొగి నీవు మునుప
ఆరయ మధురాంతరాగ్రహారంబు
కడ నొప్పు ఘనతటాకముకట్టమీఁద
నుడుమవై యుండుదు వొకపుట్టలోన
నారీతి నుండి సర్వావనీ స్థలుల
వారును బరువగా వచ్చునత్తఱిని
శ్రీవేంకటేశ్వరు సేవింపవచ్చు
శ్రీవైష్ణవాళి భుజింప నచ్చోటఁ
జిందినమెదుకులు చెలువార మెసఁగి
తండులకతన నీ వందితి విట్టి
జననంబు తనపూర్వజన్మంబు వినుము
మునుపు దాఁ గ్రతువు ప్రేముడిఁ జేయఁ బూని
పటుమంత్రతంత్రలోపము సేయ వచ్చె
నిటువంటిపుట్టు విం కేమిటం బోను
ఇలనెల్ల నీడేర్ప నేతెంచినట్టి
యలమహాత్ముండు శేషావతారుండు

ననుపముం డైనరామానుజార్యుండు
తను నేగు మనిన నీధరణీశసుతుని
విడచి యీపుట్టువు విడిచి ముక్తికిని
నడచెద నంచు గ్రన్నన లేచి వచ్చి
యాదట రామానుజాచార్యవర్యు
పాదపద్మములపైఁ బ్రణమిల్లి పొగడఁ
గని యాదవుండు భూకాంతుండు నట్ల
యనుమని వేఁడ రామానుజార్యుండు
భూవిభుసుతుఁ జూసి పొమ్మ నీ వట్ల
పోవు నందులకు నిప్పుడు గుఱు తొకటి
మొనయంగ నిందఱ కెఱుఁగంగఁ జూపి
చనుమన్న బ్రహ్మరాక్షసుఁడు మోదించి
యాయున్న రావి యాయతశాఖ విఱిచి
పోయెద నని చెప్పి భూపాలసుతుని
వదలి యాచెంత నశ్వత్థంబునందుఁ
బొదలిన యొకమహాద్భుతశాఖ విఱిచి
రామానుజుని పరిగ్రహవిశేషమునఁ
దా ముక్తిపదము నత్తఱిఁ బ్రవేశింతు
నని చెప్పి యఱిగిన నాలక్ష్మణార్యుఁ
గని వెఱఁగంది యాకాంతుఁ డంతయును

ననయంబు వినుతించి యాదవునెదుట
వినుతవస్తువుల బల్విడిఁ బూజ సేయ
రామానుజుండు తద్ద్రవ్యవస్తువులు
తాము గైకొనక యాదవునకు నిచ్చి
జగతీశు వీడ్కొని సంయమితోడ
మగుడఁ గాంచికి వచ్చి మఱియొకనాఁడు
అనురాగమున లక్ష్మణార్యుండు చెలఁగి
యనువొందఁగాఁ దల యంటుచునుండు
యాదవుం డుప్పొంగి యఖిలశిష్యులకు
నాదట వేదవాక్యం బెన్ని యొకటి
జలజనికాశలోచనయుగళంబు
గలిగినయట్టి శ్రీకామినీవిభుని
వనచరాసనవర్ణవలితాక్షయుక్తుఁ
డనుచు నీరీతి నపార్థంబుఁ జెప్ప
విని యది చెవులకు వేఁడిమైయున్న
ననయంబు వగచు రామానుజార్యునకుఁ
గన్నుల బాష్పము ల్గ్రమ్మ నం దొక్క
కన్నీటిబొట్టు దిగ్గన జాఱి వచ్చి
యప్పు డాయతితొడ యందుఁ బైఁ జింది
నిప్పు సోఁకినరీతి నెరయంగ నులికి

తలయంటుచున్న యాతనియాననంబు
తలయెత్తి చూచి యాదవుఁడు కోపించి
తనయొద్దఁ జదువ కింతటినుండి నీవు
చను మెటకైన నిచ్చట నుండవలవ
దన విని రామానుజార్యుఁ డవ్వేళ
మనమునఁ జెలఁగి దుర్మద మింక వినఁగ
వలదు న న్నీసహవాసంబు సేయ
వల దని మాన్పి నీవరదుండ యనుచుఁ
దనయింటి కరిగి మాతకు నివ్విధంబు
వినుపింపఁ దనయుని వీక్షించి పలికెఁ
జాలు ముందర నీవు చదివినచదువె
యాలస్య ముడిగి శ్రీహస్తిగిరీంద్ర
దానవాంతకున కెంతయుఁ బరమాప్తుఁ
డైన సర్వోత్తము నఖిలపావనుని
దేవతాసము నలతిరుకచ్చినంబి
సేవించి యానతిచ్చినవాక్యసరణి
నలవరింపుచునుండు మనిన డెందమునఁ
దిలకింపుచును వచ్చి తిరుకచ్చినంబిఁ
గని మ్రొక్కి తనవచ్చుక్రమము తెల్లముగ
వినిపించి నా కెద్ది వెఱవని యనినఁ

దెలిసి యెంతయు మెచ్చి తిరుకచ్చినంబి
యలలక్ష్మణార్యున కనియె నింపొదవ
ననిశంబు దేవరాయనికి నీ చేత్వ
మొనయుశాలాకూపమున సలిలములు
ముదమున నర్చనంబున కొకబిందె
డొదవ దెమ్మనుచు నియోగించుటయును
ననయంబు చెలఁగి తోయంబు కైంకర్య
మొనరింపుచుండె శ్రీయుతుఁడు నాకరణి
నాయాదవుని బాసి హస్తిశైలేంద్రు
తోయకైంకర్యంబుఁ దొడఁగి సేయుచును
ననురక్తి నున్నవాఁ డని విని మదిని
ననయంబు రాగిల్లి యామునేయుండు
పొదరి శిష్యుని మహాపూర్ణునిం బిలిచి
సదయుఁడై కాంచికాస్థలి కేగి నీవు
నచ్చటిరామానుజార్యవర్యునకు
మచ్చిక నీస్తవమణి వినుపింపు
మతఁ డెందునిల్చిన నచ్చోట నిలిచి
సతతంబు నీవిది చదువుమటంచుఁ
బనిచిన చని గురుపదపద్మములకు
వినతుఁడై కాంచికి వేవేగ వచ్చి

వరదరాజున కనవరత మంబువులు
కరమర్థితోడ లక్ష్మణదేశికుండు
కొనివచ్చుత్రోవ, నెక్కొని యామునేయ
ముని వచించినస్తోత్రములు వచించుటయు
నది విని రామానుజార్యుఁ డెంతయును
ముదమొంది యమ్మహాత్మునకు వందనము
నవరించి యమ్మహాస్తవమణి యిట్లు
నవరించినట్టి యాచార్యుఁ డెవ్వాఁడు
అన విని యపుడు మహాపూర్ణుఁ డతని
కనియె నీనుతి యామునార్యశేఖరుఁడ
యొనరించె నమ్మహాయోగిపుంగవుఁడు
మునుకొని శ్రీరంగమున నున్నవాఁడు
అనిన రామానుజుఁ డనియె నన్నిప్పు
డనఘాత్మ యాయామునాచార్యవర్యు
పాదంబు లాశ్రయింపంగఁ జేసెదవె
నీదయ నామీఁద నిగుడించి యిప్పు
డనుటయు మెచ్చి మహాపూర్ణుఁ డట్ల
యొనరింతు రమ్మని యొడఁగూడఁ బలికి
యారామ సోదరు నపుడు దోకొనుచు
శ్రీరంగమునకు వేంచేసి కావేరి

దరి చేరఁబోయి యత్తఱిఁ బురిలోన
నరుదైనకలకలం బైన నాలించి
యరుదెంచువారల నరసిన లోక
గురుఁడైన యొకముని గురుశేఖరుండు
చనియె వైకుంఠవాసమునకు ననిన
విని మూర్ఛఁ జెంది యుర్వీస్థలి వ్రాలి
పొరలుచుండిరి మహాపూర్ణుఁ డవ్వేళఁ
దిరమొందు ధీరతఁ దెలిసి పల్మాఱు
భూమిపై నందంద పొరలుచున్న
రామానుజార్యు చేరఁగఁ బోయి తెలిపి
యతనిదోకొని వేగ నరిగి కావేరి
సుతటంబునం గడు సొంపారుచున్న
యామునాచార్యుని యమలవిగ్రహము
వేమఱు సేవించి వెఱఁగందుచున్న
మునుప నాయామునమునిలోకనాథుఁ
డనువొందఁ బట్టిన వ్యాఖ్యానముద్ర
యడలకు మిఁక సకలార్థముల్ నీకు
నెడపక యీవేళ నిచ్చితి మనిన
ననువున విడువ రామానుజార్యుండు
కని వెండియును నమస్కారంబుఁ జేసి

యామునాచార్యపాదాబ్జముల్ చేరి
యామహాఁచే సకలార్థంబుఁ దెలియ
వచ్చిన నీగురువరుఁ డను నిట్లు
చెచ్చెర నడసేసి శ్రీరంగవిభుఁడు
ప్రల్లదంబున సిగ్గుపడక యే నింకఁ
జెల్లఁబో యేమని సేవింతు ననుచుఁ
బంచిన వగలఁ జొప్పడుచు నాపెరియ
నంబికి మ్రొక్కి విన్నపముఁ గావించి
శ్రీరంగనాథుని సేవింపకపుడు
భోర్వునఁ గాంచికిఁ బోయి యచ్చోట
మనసిజగురునకు మచ్చిక మునుప
నొనరించి కైంకర్య మొనరింపుచుండె
నలవడ నిఁక నిశ్చితార్థంబులెల్లఁ
దెలిసెద నని వచ్చి తిరుకచ్చినంబిఁ
గనుఁగొని పాదపద్మములకు వ్రాలి
వినవె యాకరిగిరివిభుచెలికాఁడ
తలఁపులోఁ గొన్నియర్థంబు లీవేళఁ
దలఁచితి యే నిట్లు తలఁచితి ననుచు
శ్రీకాంతుఁ డగుహస్తిశిఖరశేఖరున
కేకాంత మగునట్టియెడ విన్నవించి

పూనికమీఱ నాపుండరీకాక్షుఁ
డానతిచ్చినరీతి నానతీవలయు
నన విని యట్లకా కనుచు నయ్యోగి
యనువొంద మూఁపుపై యాలవట్టంబు
హరి విహరించుదేహపుమేడయందు
సిరిమించఁ జేర్చునిచ్చెన లననొప్పు
నురుతరాయతధవళోర్ధ్వపుండ్రంబు
కరమొప్పఁ బచ్చల కనకపొంగళ్ళ
సలలితవస్త్ర భూషణజాలములును
మలయసొంపులతిరుమణీవడంబులును
నలర నేకాంతపాయస మారగించి
యలహస్తిశైలనాయకుఁ డింపుతోడ
నేకాంతమున నున్నయెడ సేగి నిలిచి
చేకొని వీవనఁ జెన్నార విసరి
యుపచార మొనరింపుచున్న నాయోగి
కృపఁజూచి యాహస్తిగిరినాథుఁ డనియె
నొనరంగ విన్నపం బొకటి మా కిప్పు
డొనరింపఁదలఁచిన ట్లున్నాఁడ వీవు
కలదె యేమైన నిక్కము సెప్పు మనిన
నలవరు దనకు నిట్లని విన్నవించె

స్వామి! తావకపదాసక్తుఁ డైనట్టి
రామానుజుండు గౌరవము దీపింపఁ
దలఁపులోఁ గొన్నియర్థంబులు దలఁచి
నలువొంద మీకు విన్నపము గావించి
యిరవొంద మీ రానతిచ్చినసరణిఁ
దిరుగంగఁ దనతోడఁ దెలుపుమటన్న
నావిన్నపమ్ము సేయఁగఁ బూనినాఁడ
నీవేళ నవి యాన తిమ్ము నావుఁడును
చిన్నారిమోముపైఁ జిఱునవ్వు నెరయఁ
గన్నుగొనల నిండి కరుణ దైవాఱ
సేవింపుచున్న కాంచీపూర్ణుతోడ
నావేల్పురాయఁ డిట్లని యానతిచ్చె
నతఁ డెఱుంగనియట్టి యర్థము ల్గలవె?
యతఁడు సర్వజ్ఞుఁ డీయవనిలోపలను
ఇటువలెఁ దాను నీయుందఱకరణి
నటియింపఁగాఁ గోరి నను వేఁడినాఁడు
ఐన నే మయ్యె రామానుజార్యుండు
తా నాత్మలోపలఁ దలఁచునర్థమ్ము
లెవ్వరు తనగురుఁ డెద్ది యుపాయ
మెవ్వఁడు పరతత్త్వ మెద్ది సన్మతము

అని యెన్ని నాఁడు మహాపూర్ణగురుఁడై
తనగురుం డల్ల ప్రపదనముపాయంబు
తత్త్వంబు నేను సద్వైతంబ మతము
తత్త్వార్థ మిది ప్రపదనమున కరయ
నంతిమస్మృతి వల దని చెప్పు మనిన
నంతట నరిగి రామానుజార్యునకు
నావిధం బాతయు నానతిచ్చుటయు
భావించి యాశ్చర్యపడి ముద మంది
చెలువుమీఱంగఁ గాంచీపూర్ణపాద
ముల వ్రాలి యమ్మహాముని సమ్మదమున
నలమహాపూర్ణుని నాశ్రయింపంగఁ
దలఁచి డెందమున సంతస మిగురొత్తఁ
బరువడి శ్రీరంగపట్టణంబునకు
నరుగుచు మధురాంతరాగ్రహారమున
నలసి తటాకనాయకుఁ డను నచటి
జలజలోచనునివాసముఁ జేర నేగి
దైవయోగమున నత్తఱి మహాపూర్ణుఁ
డావేళ సకుటుంబుఁ డై యేగుదెంచి
యిటమీఁదఁ దను గాంచి యీడేర్తు ననుచు
నటవచ్చివచ్చి యాహరిమందిరమున

నున్నట్టి యాదేశికోత్తముఁ గాంచి
వెన్నెలఁ బొడఁగన్న వెన్నెలపులుఁగు
సరవి భానుని గన్నజలజంబుకరణిఁ
గర మర్థి పాదపంకజముల వ్రాలి
యున్నరామానుజు నొగి గౌఁగిలించి
కన్నీరు దుడిచి యంగములెల్ల నివుర
నామహాపూర్ణున కాలక్ష్మణార్యుఁ
డామోద మెసఁగ నిట్లని విన్నవించె
నుపదేష్ట మగుచు హితోపదేశంబుఁ
గృపఁ జేసి నను గటాక్షింపంగవలయు
నన విని శ్రీకాంచి యల్లదే యొక
ననతిదూరము మన మటఁ బోయినపుడు
శేవగాఁ బుణ్యకోటిచ్ఛాయ నచట
దేవనాథునిసన్నిధిని సకలములు
వలయామునాచార్య నన్నియు మీరు
తెలివిమీఱఁగఁ బ్రసాదించెద రనినఁ
గటకటా మున్నెఱుంగరె యామునార్యు
నటఁ బోయి కనియెద మని పోయినప్పు
డేమయ్యె దేహంబు లెన్న నిత్యములె
యీమెయి మీ రానతిత్తురె యిపుడు

కృపసేయు మనిన నాకృతి లక్ష్మణునకు
నపు డారమాపతి యగ్రభాగమున
వకుళమాలమున నాళ్వందారుమదిని
ప్రకటించి గురుపరంపరమూలమనువు
ద్వయముఖ్యములను సర్థముతోడఁ గూడ
దయసేసి రామసోదరునకిట్లనియెఁ
దొలుత రాముఁడు భరతునకుఁ బాదుకల
నిలఁ బ్రోవఁ దా నిచ్చి యేగినకరణి
నారీతి నను బ్రోవ యామునేయుండు
సారంబు లగు తమచరణపద్మములు
మనుమణియునుగూడ మాయందుఁ బెట్టి
మునుకొని యరిగిరి ముక్తిభూస్థలికి
సామంతమునకు వాచ్యంబైనవాని
బ్రేమమై నీకుఁ జూపెద రమ్మటంచు
నంచితంబుగ లక్ష్మణార్యుండుఁ దాము
గాంచికి నేతెంచి కాంచీపురీశు
నతిభక్తిఁ గాంచి రామానుజార్యునకు
మతిసన్న వీఁడె తన్మంత్రవాచ్యుండు
అనుచు నానతియిచ్చి యాఱుమాసంబు
లనురక్తి శిష్యుతో నచ్చోట నుండి

సకలహితోపదేశములు ధాత్రినకుఁ
బ్రకటింపుచుండె నాపై నొక్కనాఁడు
తమదేవి రామసోదరునిదేవియును
గొమరారఁ జని యొకకూపంబునందు
సొరిది నీళ్లను జేదుచును జేదకుండ
లిరువుర నొరయ నయ్యెడ లక్ష్మణార్య
కాంత కులంబులకరిమ మేర్పఱించి
కాంతాళమునఁ జేతికలశంబుఁ గొట్టి
తనయింటి కరిగె నత్తఱి మహాపూర్ణు
వనిత యేతెంచి యవ్వాడువు చెల్వునకుఁ
దెలిపిన నాలోకదేశికుం డాత్మ
నలికి యెక్కడ వైష్ణవాపచారంబు
వచ్చునో యని శిష్యవరుతోడఁ జెప్ప
కచ్చోటు వాసి చయ్యన రంగపురికిఁ
జనియె నామె ననుష్ఠానంబు సేసి
యనురక్తితోడ రామానుజార్యుండు
చనుదెంచి గురునివాసమునకు నరిగి
యనువొందుభక్తి నిజాచార్యు నడుగఁ
గోరి యచ్చో నెలకొనియున్నవారు
శ్రీరంగమునకు వేంచేసిరి యనిన

నాతోడఁ బిల్చి యాసతియీక యిట్టు
లీతఱి నరుగుట కేమికారణమొ?
యన విని వారు మహాపూర్ణగురుని
వనిత మీవనితయు వాకిటిబావి
జలములు చేఁదంగఁ జని చేఁదుచున్న
బలుపిడి నొండారుభాండము లోఁకఁ
దమకుండ మీకుండ తాఁకుటెట్లనుచుఁ
నమకించి యాభిజాత్యంబులు దలఁచి
గ్రక్కున మీకొమ్మ కనలి చేకుండ
వ్రక్కలు సేయు నవ్వడువు దా నెఱిఁగి
కలఁగి మిక్కిలి దమకాంతఁ గోపించి
యలుకుచు శ్రీవైష్ణవాపచారంబు
లొనఁగూడు నిచ్చోట నున్న నిం కనుచుఁ
జని రన్నఁ గనలి లక్ష్మణదేశికుండు
నేమిసేయుదు నింక నియ్యపచార
మేమిటం బెడఁబాయు నిట్లు రాఁదగు నె
యరయంగఁ బ్రతికూల యగుభార్య విడుచు
టిరవొందఁగా శాస్త్రహితమే తలంపఁ
జెనఁటియైనట్టి సంసృతి యింత రోఁత
యని యాత్మ నొకయుపాయంబుఁ జింతించి

యనురక్తిఁ దనదేవి నట బుట్టినింటి
కనిపెడుకైవడి ననిపి గొబ్బునను
జెన్నొందు నాహస్తిశిఖరమందిరుని
సన్నిధానంబున జనులెల్ల వినఁగఁ
దక్కక సోదరీతనయుదాశరథి
దక్కఁ దా సకలబాంధవుల డించితిని
అని హస్తిశైలనాయకునిచే సర్వ
జనులు సన్నుతి సేయ సన్న్యాస మంది
తనగురుం డగుహస్తిధరణీధరేశు
ననుమతి మఠమున కరుదెంచినంత
నాశ్రితసురభూజ మగువేల్పుచేత
నాశ్రమస్వీకార మలవడం జేసి
యలలక్ష్మణాచార్యుఁ డని సర్వజనులుఁ
బలుక రామానుజభక్తమందారు
చెలియలికొమరుఁ డాశ్రితపారిజాత
† మలఘుప్రతిష్ఠితునంత మైనట్టి
సలలితగురుఁడు దాశరథి యవ్వేళఁ
దను నొందు దక్కంగఁ దక్కినబంధు
జనము డించితి నని సన్న్యసించుటయు
విని యమ్మహాత్ముఁ డెవ్విధి నన్ను విడువ
ననియెఁ గృతార్థుండ నైతిఁ బొమ్మనుచు

† మఁను

నాసమీపమునఁ గూరాగ్రహారమున
భాసిల్లు లోకైకపావనమూర్తి
యలసర్వనేత్రునియంశమై మిగులఁ
జెలువారు శ్రీవత్సచిహ్నదేశికుని
ననురక్తిఁ దోకొని యతఁడును దాను
జని కాంచినున్నలక్ష్మణమానివర్యు
సేవించి పాదరాజీవయుగ్మంబు
తావిఁ జొక్కుచు షట్పదంబులై ప్రాలి
కృపచేసి మముఁ గటాక్షింపంగవలయు
నిపు డని వినుతింప నెంతయుఁ బ్రీతిఁ
బంచసంస్కృతులుఁ జొప్పడఁ జేసి వారి
కంచితపరమరహస్యంబు లొసఁగి
శరధిగంభీరు దాశరథిఁ గూరేశు
గురుని నిర్జితదేవగురుని నెంతయును
బ్రేముడి సేసి రాప్రియశిష్యవర్యు
లామానిచంద్రుని యఖిలసేవలను
రమణఁ జేయుచు నంతరంగులై యుండి
రమలవిద్యామనోహరమూర్తు లగుచు
నంత యాదవమాత యాత్మజుఁ జూచి
యెంతయు వగచి నీ కిట్లుండఁ దగునె

యఖిలకర్మములకు నధికార మొసఁగు
శిఖయు జన్నిదమును జెల్లఁబోవిడిచి
యీమెయి నుండుట యిది శాస్త్రహితమె
రామానుజార్యగారవమున నీవు
నురుగతి శిఖయు యజ్ఞోపవీతమును
ధరియింపు మనిన .నాతల్లి నీక్షించి
దండి నిన్నాళ్లేకదండినై యిట్లు
లుండితి శిఖయు యజ్ఞోపవీతమును
నేరీతి ధరియింతు నివి పూనకొలకు
నారయ నింకఁ బ్రాయశ్చిత్తముగను
వలగొనవలయు భూవలయంబు తనకు
బలము లేదని యార్తిఁ బడి కను మూయఁ
గలలోనఁ జనుదెంచి కరిరాజవరదుఁ
డిలచుట్టి రాకున్న నేమయ్యె వలదు
రమణతో నీవు మా రామానుజార్యుఁ
దమకంబు డిగ్గి ప్రదక్షిణం బొకటి
చేసిన భూప్రదక్షిణము సాంగముగఁ
జేసినవాఁడవే జెప్పినకరణి
నొనరించి లక్ష్మణార్యునియొద్ద నాతఁ
డొనరించు సన్న్యాస మొనరింపు మనినఁ

గల మేలుకాంచి యక్కల విశ్వసింప
కలకాంచిపూర్ణుని నావేళఁ గాంచి
యీతెఱం గంతయు నెఱిఁగించి మీర
లీతెఱం గిభశైలహేమాంబరునకు
నెఱిఁగించి యతఁ డానతిచ్చినరీతి
నెఱిఁగింపవలయు నా కిటమీఁద ననినఁ
దడయక శ్రీహస్తిధరణీశు నట్ల
నడిగి యేతెంచి యిట్లనియె నాఘనుఁడు
జలజలోచనుఁడు నీస్వప్నంబునందు
నెలమితో మును పానతిచ్చినకరణి
సవరింపు మనియెఁ గొంచక యని యనిన
వివరించి యంతయు వెఱఁ గందుకొనుచు
యాదవుఁ డరిగి రామానుజమౌని
పాదపద్మములకుఁ బ్రణమిల్లి పొగడి
సేవించి వడిఁ బ్రదక్షిణముగా వచ్చి
యీవిధం బంతయు నెఱిఁగింప నతఁడు
కరుణ దైవాఱ లక్ష్మణదేశికుండు
సురుతరం బైన వేదోక్తమార్గమున
నయమారఁ బునరుపనయనంబు సేసి
యయకరం బగు త్రిదండాశ్రమం బొసఁగి

యతని గోవిందనామాంకితుం జేసి
యతులితసకలరహస్యంబు లొసఁగి
నిజశిష్యుఁ గాఁగ మన్నించి యచ్చోటఁ
ద్విజగంబు లెఱుఁగ వర్తిలుచుండె నంత
యామునాచార్యపాదాసక్తమతులు
రామానుజార్యు చర్యలు విని యలరి
శ్రీరంగమున రంగశేషపర్యంకుఁ
జేరి విన్నపములు చేసి యగ్గించి
రామానుజుండు దర్శనగురుం డగుచు
స్వామి యెల్లపుడు నిచ్చట నుండవలయు
నన విని రంగనాయకుఁడు సంతసము
మునుకొని శ్రీనాథమునివంశుఁ డైన
రంగనాయకుని జేరఁగఁబిల్చి మిగుల
నంగవింపుచుఁ గాంచి కరిగి వేవేగ
ననువొంద నేయుపాయంబున నైనఁ
గొనిరమ్ము లక్ష్మణగురుని నిక్కడికి
నన విని ప్రణమిల్లి యాగాయకేశుఁ
డనురక్తిఁ గాంచికి నరుదెంచి యంత
వరదుఁడు పరిజనవైభవస్ఫూర్తి
యరుదారఁ గొలువున్నయత్తఱి వచ్చి

ఘనమైన తనదివ్యగానంబు సొగయ
వినుపించి యానాదవేదిఁ జొక్కింప
వలనుగా మెచ్చి యావరదుఁడు కొంక
వలదు వేఁడుము నీకు వలయు నర్థమ్ము
లన విని రామానుజార్యుని నాకు
వనమాలి వరద యీవలయు నావుఁడును
వరదుం డితఁడు దక్క వలయునర్థంబు
లరుదార నిచ్చెద ననిన గాయకుఁడు
రామావతార వారక రెండుమాట
లేమియు మీ రానతీ నెట్లు వచ్చు
ననిన నేమరితి మే మప్పుడే యనుచుఁ
గనకాంబరుండు లక్ష్మణమానివరుని
నిచ్చినఁ బొంగి రంగేశుగాయకుఁడు
మచ్చికతోడ నమ్మౌనిఁ దోకొనుచు
శ్రీరంగమునకు వేంచేయు నవ్వేళ
శ్రీరంగపతి తనసేనానితోడఁ
బరమభాగవతులు పరిచరజనము
నరుదార నెదురుగా ననిపి వెండియును
నామౌని తమకడ కరుదెంచువేళఁ
బ్రేమమై నెదు రేగి పెక్కుచందముల

ముదమున నడుగుఁదమ్ములఁ బ్రసాదించి
తుదలేనివేడ్కతోఁ దోకొనివచ్చి
నాలక్ష్మణార్యుండు నఖిలభాగవత
జాలంబుతోఁగూడఁ జనుదెంచి భక్తి
శ్రీరంగనాథుని చెలువంబు కన్ను
లారంగ మఱియు నందంద సేవింప
నారంగవిభుఁడు రామానుజాచార్యుఁ
జేరంగఁ బిలిచి మచ్చికసేసి నీవు
నోగి నేనె పాలింపుచున్నవిభూతి
యుగము నీకిచ్చితి నొకకొఱలేదు
పన్ని మామకగృహపరికరాదులకు
నన్నిటికిని గర్త వైయుండు మనిన
నామెడ రంగనాయకునిదివ్యాజ్ఞ
త్రోయక యమ్మౌనితోయజతరణి
నిఖిలేశుఁ డగురంగనిలయుకోవెలకు
నఖిలంబునకు గర్తయై తాను నిలిచి
యగు ననువారల నగు నంచు మెచ్చి
తగ దనువారలఁ దగ దంచుఁ దిగిచి
యామీఁద నిజశిష్యుఁ డగునకలంక
భూమీశుఁ డనురాజపుంగవు నొకని

నారంగపురమున కధికారిఁ జేసి
శ్రీరంగపతి సమంచితవైభవముల
నెప్పటికంటెఁ దా నినుమడి గాఁగఁ
దప్పక నడుచుచందంబు సేయించి
యట నొక్కనాఁడు మహాపూర్ణగురుని
బటుభక్తి సేవించి పదముల కెరగి
యనురక్తి మీకు నయ్యామునాచార్యుఁ
డొనరంగ నుపదేశ మొసఁగినయట్టి
ఘనరహస్యము లింకఁ గలిగినఁ దనకుఁ
జనువుమీఱంగఁ బ్రసాదింపవలయు
నన విని యతిపూర్ణుఁ డాయామునేయ
ముని యొసంగినయర్థములు మునుమున్నె
కల వెల్ల నీ కలకాంచిలోపలనె
తెలిపితి నిందు సందేహంబు లేదు
అని తమసుతుని రామానుజార్యునకు
వినుతశిష్యుని జేసి వెండియుఁ బలికె
యామునమౌనిరహస్యము ల్గొన్న
ప్రేమమై నెంతయుం బ్రియశిష్యు లైన
యలతిరుమలనంబి కలదామధరుని
కలగోష్ఠిపూర్ణున కనఘుఁ డైనట్టి

యలరంగనాథగాయకునకు నెలమిఁ
దెలిపినా రవి నీవు దెలిసికొ మ్మనిన
ఘనమైనశిష్యసంఘముతోడఁ గూడ
ననురక్తి రామానుజాచార్యుఁ డంత
శ్రీగోష్ఠిపూర్ణుని సేవించుకొఱకు
శ్రీగోష్ఠిపురికి వేంచేసి యాగురుని
గని భక్తి పాదపంకజముల వ్రాలి
మనమార నలచరమశ్లోకమునకుఁ
జనునర్థ మెద్ది ప్రసాదింపవలయు
ననిన నాగురువరుం డట్ల కా కనుచు
రామానుజునిమనోరాగంబుఁ దెలియ
నీమాటు పోయి ర మ్మెఱిఁగింతు ననిన
నీరీతి ముని పదియేనువారములు
సారెకుఁ దిరిగి వేసారక మదిని
జింతింపుచుండంగ శ్రీరంగిమునకు
నంత శ్రీగోష్ఠిపూర్ణాఖ్యశిష్యుండు
చనుదేర నపుడు లక్ష్మణమౌనివరుఁడు
తనలోనియార్తియంతయుఁ దోఁచునట్లు
తెలిపి యాఘనుని కిత్తెఱఁగెల్ల మీరు
చెలువార వేగ గోష్ఠిపూర్ణునకును

నెఱిఁగించి తలఁపుకో నిరవొందువగపుఁ
తరలంగఁ జేయు మిత్తఱి నని పనుప
నరిగి యాఘనుఁ డంత నలగోష్ఠిపూర్ణ
గురున కీతెఱఁగు సేకొని విన్నవింప
ననయంబు హర్షించి యాదేశికుండు
తనశిష్యుఁ బిలిచి యత్తఱి నీవు వోయి
తనదుపవిత్రంబు దండంబుఁ దాల్చి
కొని పెరవారిఁ దోకొనిరాక తాన
యేతెంచెనేని నే నిత్తు నటంచుఁ
దోతెమ్ము మానిచంద్రుని వేగ ననుచు
ననిపిన నరిగి రామానుజార్యునకు
నొనర నవ్విధమంతయుం దేటపఱిచి
రమ్మన్న నుప్పొంగి రామానుజుండు
సమ్మదం బెసఁగ దాశరథిఁ గూరేశుఁ
దోకొని యాతనితోడ నేతెంచి
యాకరుణానిధి నాచార్యవర్యు
సేవింప నపుడు గోష్ఠిపూర్ణుఁ డనియె
నావేళ చెంత రామానుజుతోడఁ
గరమర్థి నిన్ను నొక్కనినె రమ్మనిన
నిరువుర నీవెంట నిటకుఁ దేఁ దగునె

యనినఁ బవిత్రంబు నలఘుదండంబుఁ
గొని పని విను మనం గోరి యేనట్ల
యీవేళ మీ రానతిచ్చినయట్ల
వేవేగ నిల పని వింటి నావుడును
నిండారుకూరిమి నీ కిందులోన
దండ మెవ్వరు పవిత్రం బెవ్వ రనిన
దండ దాశరథియే దండంబు గూర
మండలేశ్వరుఁడె మామకపవిత్రంబు
నన విని మోదించి యాగోష్ఠిపూర్ణుఁ
డనియె నే నొసఁగు రహస్యార్థ మీవు
నీయిరువురుఁ దక్క నెవ్వరితోడ
మాయానఁ జెప్పకు మఱి మానివర్య
యని రహస్యంబున నాపరమార్థ
మొనర మానీంద్రున కుపదేశ మొసఁగి
యనిపిన యతిపతి యామఱునాఁడు
ఘనతర శ్రీగోష్ఠికానాథుఁ డైన
శ్రీవరుతిరునాళ్లు సేవించుకొఱకు
శ్రీవైష్ణవాళి వేంచేసియుండంగ
నందఱు వినుచుండ నాచరమార్థ
మందంబుగాఁ బెట్టి యానతిచ్చుటయు

నామాట విని యప్పు డాగోష్ఠిపూర్ణుఁ
డామానిఁ జేరంగ నఱిముఱి వచ్చి
యేమోయి యిటకు మీ రిరువురుఁ దక్క
నీమహనీయార్థ మెవ్వరితోడఁ
జెప్పకు మని బుద్ధి చెప్పితి నానఁ
దప్పి యీగతి సేయఁ దగునె నీ కిపుడు
ఖ్యాతిగురుతోడ బొంకినవాని కరయ
గతి యెద్ది తుది నరకమె కాక యనిన
ననియె రామానుజుం డాగోష్ఠిపూర్ణుఁ
గని యొక్కరుఁడు నరకముఁ బొంద నేమి
యిందఱు మీకృప నీడేరి శౌరిఁ
జెందుదు రని యేను జెప్పితి ననినఁ
గాఁగిటఁ జేర్చి లక్ష్మణమానివర్యు
వీఁగనికూర్మితో వినుతులు చేసి
యిల సర్వలోకుల నీడేర్పవచ్చు
నలవాఁడ వీ వని యందంద పొగడి
యిటమీఁద దొరఁకొని యీదర్శనంబు
పటుగతి నీపేరఁ బరఁగు నెల్లెడల
నని వరం బిచ్చి నిజాత్మజు శిష్యు
నొనరించె నప్పు డయ్యోగిచంద్రునకు

యతిపురందరుఁ డంత నాగోష్ఠిపూర్ణు
నతిభక్తి వీడ్కొని యరిగె నంతటను
శ్రీమాలికాధరుచే ద్రావిడాగ
మామోదకరరహస్యంబు లెఱిఁగి
కరమర్థి శ్రీరంగగాయకుచేతఁ
బరిపూర్ణతద్గానభంగులు దెలిసి
శ్రీరంగమున నిట్లు శిష్యశేఖరుల
కారూఢి వేదాంత మానతియిచ్చు
చున్న యత్తఱి దండ నొకయేకదండి
క్రన్నన గంగసంగడినుండి వచ్చి
తనతోడ శాస్త్రవాదము సేయు మనుచు
ననయంబు గర్వించి యతిరాజుఁ జూచి
యొండొరు వాదింప నోడినవారు
దండిమైఁ గొల్చు నాతనిశిష్యవరుఁడు
గావలయునటన్నఁ గని లక్ష్మణార్యుఁ
డావాక్యమున కంతె యంగీకరించి
సొలయక యుద్బాహుసుందరనాము
దళితహిరణ్యముం దరి కేగుదెంచి
నిండారుకణఁకతో నిలిచి యాయేక
దండితోఁ దొడరి యుద్దండుఁడై పేర్చి

పదియేడుదినములు పట్టినచలము
వదలక వాదించి వాదించి మదిని
వేసరి యతిరాజు వెఱగన్న మాయ
నాసమయమున రంగాధీశ్వరుండు
చనుదెంచి ప్రతివాదిజయహేతియుక్తి
నొనరంగ నుపదేశ మొసఁగ మేల్కాంచి
యామఱునాఁడు రామానుజాచార్యుఁ
డామహాప్రతివాది నలవోక గెలిచి
దయతోడ నయ్యేకదండి కవ్వేళ
నయమారఁ బునరుపనయనంబు చేసి,
మగుడ ద్రిదండాశ్రమముఁ బ్రసాదించి
తగశిష్యవరుల కెంతయు ముఖ్యుఁ జేసి
సాదరుం డగుచు వేదాంతదీపంబు
వేదాంతసారము వేద్య మైనట్టి
అరవిందదళలోచనార్చనాక్రమముఁ
గరమొప్పు సొబగుల గద్యత్రియంబుఁ
దళుకొత్తుచున్న గీతావివరణము
నలవడఁజేసి వ్యాఖ్యానంబు చేసి
చుక్కలలో నొప్పు సోముచందమున
నొక్కటఁ బరమశిష్యులతోడఁ గూడి

దెసలకు వేంచేసి తిమిరసంతతుల
పసగరగొనియెడు భానుచందమునఁ
బరమతవాదులఁ బరపి యచ్చోటి
ధరణీశ్వరుల శిష్యతములఁ జేయుచును
చాయనికడఁక నుద్భటశిష్యవరుల
నాయాయితిరుపతు లందునిల్పుచును
వెలయ నీరీతి దిగ్విజయంబు చేసి
యిల వలగొని యిట్లు తేతెంచుచుండ
సాగ కాశ్మీరదేశమునందునున్న
శారదాపీఠదేశమున కేతేర
శారదానారదసంకాశ మైన
శారద యప్పు డాసంయమీంద్రునకు
నెదురేగి పదముల కెరగి నుతించి
ముదమున నిజవాసమునకు నేతేర
రామానుజుండు శారదఁ జూచి యేమి
నామీఁద నీ వింత నంటుజేసెదవు
అన విని వాణి యిట్లనియె నోమౌని
వినవయ్య జగదేకవిఖ్యాతచరిత
మునుపౌక శ్రుతివాక్యమునకు శంకరుఁడు
వనమాలి కపిగుదవర్ణనేత్రుండు

అని యథార్థముఁ జెప్ప నది తప్పటంచు
దనుజారి పంకజదళనేత్రుఁ డనుచు
నీవంబు పార్థ నెన్నితి వందుకొఱకు
భావించి సంతోషభరితవై యిప్పు
డారీతి నిన్నుఁ గన్నంత నుప్పొంగి
యీరీతిఁ జేసితి నేను నీయెడను
సన్నుతనిఖిలశాస్త్రంబులన్నియును
నున్నవి యచ్చోట యోగీంద్రచంద్ర !
చేకొని నీవలసినశాస్త్ర మిపుడు
కైకొను మనిన లక్ష్మణయోగివరుఁడు
భువనంబులన్నియుఁ బొగడఁ దా మున్ను
సవరించువేదాంతసంగ్రహం బెత్తి
యేముసేసినశాస్త్ర మిది దీనఁ దప్పు
లేమైనిఁ గల్గిన నెఱిఁగింపు మనుచుఁ
దనకేల నున్నపుస్తకము పంకేజ
తనుజాతరాణిహస్తములకు నొసఁగ
ధరలోన సకలశాస్త్రముల కెల్లపుడు
సరకు గైకొనక మెచ్చక యుండువాణి
యిరవొంద నాఘనుఁ డిచ్చుశాస్త్రంబు
శిరసావహించి మెచ్చినమౌనివరుఁడు

నత్తఱి బోధాయనాఖ్యనిర్మాణ
వృత్తి శారదచేత వేగఁ గైకొనుచుఁ
గడుఁ బెక్కువిధములఁ గంజాతసూను
పడఁతుక నంత సంభావించి కదలి
యంత శ్రీపురుషోత్తమాధీశుఁ గాంచి
సంతసంబునఁ గూర్మశైలేశుఁ జూచి
యలసింహశైలనాయకుఁ బొడఁగాంచి
సలలితాహోబలేశ్వరుని సేవించి
శ్రీవేంకటాధీశు సేవింపఁగోరి
శ్రీవేంకటాగంబు చేర నేతెంచి
శ్రీపురంబునకు వేంచేసి నెయ్యమున
నాపురిఁ బాలించు నలవిఠ్ఠలేంద్రు
క్షితినాయకుని గృప సేసి యచ్చోట
నతనిచే నొకయగ్రహారంబుఁ గొనుచు
నఖిలశాస్త్రజ్ఞులు ననుపమేయులును
నిఖిలసన్నుతులును నిజశిష్యు లగుచు
చెలఁగి డెబ్బదినాల్గుసింహాసనముల
నలవడువారిలో నందుఁ గొందఱను
బరమానురక్తి ముప్పదిమందిఁ బిలిచి
తిరమొంద నందుఁ బ్రతిష్ఠఁ గావించు

నప్పు డయ్యతివరుఁ డాశేషనగము
తప్పక సేవించెఁ దద్దయుఁగూర్మిఁ
బరమపావనుఁ డైన పరకాలముఖ్యు
లరుదెంచి శేషాంశ మనుచు నగ్గిరిని
ద్రొక్కనోడిరి తాము దొడిబడ నింకఁ
ద్రొక్కరా దన విని తుందుడుగొనుచు
నతులశేషాంశ మైనట్టి యనంత
యతిశిష్యముఖ్యు లేర్పడఁగ నిట్లనిరి
యీవేళ మీ రిది యెక్కకయున్న
దేవమీశిష్యులు దిక్కులవారు
నారోహణము సేయ రగ్గిరిమీఁద
నీరీతి తగవుగా దేవేళ మీరు
నాగేంద్రశైలేంద్రనాథు సేవింప
వేగ నవశ్యంబు వేంచేయువలయు
ననిన రామానుజుం డాశైల మెక్కి
చనువేళ నావచ్చుచందంబుఁ దెలిసి
యలతిరుమలనంబి యనురక్తిఁ బంపి
వలనొప్ప వేంకటేశ్వరుఁ డారగించి
దయసేయు తత్ప్రసాదమును గైకొనుచు
గయమున నరిగి శ్రీరామానుజులకు

నెదురుగాఁ జనిన మౌనీంద్రుఁ డావేళఁ
ద్రిదశవందితుఁ డైన తిరుమలనంబిఁ
గని భక్తిఁ బాదపంకజముల వ్రాలి
తనరారఁ దత్ప్రసాదము స్వీకరించి
యారయ సర్వలోకాచార్యు లైన
మీ రీప్రసాద మిమ్మెయి దేరవలెనె
ఖనిఁ బూని యొకపిన్నపాపనిచేత
ననిపినం జాలదే యనిన నాఘనుఁడు
నిప్పుడు మీ రానతిచ్చినకరణి
తప్పక నగర మెంతయు వెదకితిని
ఆకడ వైష్ణవు లగువారిలోన
నాకన్న నెన్న చిన్నలు లేరు గానఁ
దెచ్చితినన్న నాదేశికుమాట
మచ్చిక వేదాంతమార్గమై యున్న
ననయంబు మోదించి యామౌనివరుఁడు
తనశిష్యవరుల నందఱ విలోకించి
కంటిరే యిపుడు వేంకటపూర్ణుమహిమ
గెంటక మది నహంకృతిలేశమైన
నరయక పెద్దవా రైన నైచ్యంబు
దొరయంగ భాగవతులయెడాటమున

రూపింపుచున్న స్వరూప మందఱకు
దీపింపఁ జేసి తా దేశికుం డయ్యె
వరుసతో శ్రీవైష్ణవస్వరూపంబు
లరయనిగతి నుండు నని నుతింపుచును
గామధేనువులును గల్పభూజములు
కామితార్థము లిచ్చుకమనీయమణులు
సిద్ధరసంబులు సిద్ధమూలికలు
సిద్ధమానీంద్రులచేఁ జెన్నుమిగులు
పన్నగరాజంబు నహీరాజమూర్తి
కన్నులపండువు గాఁగఁ జూచుచును
దిరుమలనంబితోఁ దిరమొందుప్రేమఁ
దిరుమలమీఁది కేతెంచి కోవెలకు
వలచుట్టివచ్చి పావనతలభరణి
మిళితసంసారతమిస్రౌఘతరణి
ననుపమసుకృతసంహతిజన్మధరణి
జననుతయును నైన స్వామిపుష్కరిణి
స్నానంబుఁ జేసి యాచక్కిఁ జెన్నొందు
భూనళి సాక్షినొంపునఁ గాఁగిలించి
ఫణిరాజుపై నొక్కపద మూఁది దివ్య
మణిమయభూషణామండితుం డగుచు

దైవాలుపుడమిపైదలిమోముదమ్మి
తావులు గ్రోలెడుధరణీవరాహు
సేవించి యటఁ బ్రదక్షిణముగా వచ్చి
యావరణంబుల కాదియై మిగుల
గోమరారువైకుంఠగోపురంబునకుఁ
బ్రమదంబుతో మున్ను బ్రణమిల్లి యంతఁ
జనుదెంచి గారుడస్తంభంబుచక్కి
వినతుఁడై చెంత గ్రొవ్విరిసాల కేగి
వలనొప్పుచంపకావరణంబు వేగ
వలచుట్టి వచ్చి యాస్వామిపుష్కరిణి
తోయంబు * లోని యుత్తుంగభాగమున
నాయహికులపతియవతార మగుచుఁ
దిరుగనిచింతలుం దెరలించునీడ
దిరుగనిచింత కెంతే భక్తి మ్రొక్కి
రమణ రెండవగోపురము దాఁటి లోని
కమలమహానసాగార సేవించి
నెలకొని యానందనిలయాఖ్య మగుచు
నలువొందు మణివిమానంబు సేవించి
పటుమహామణిమంటపంబు సేవించి
యట వచ్చి తురగతార్క్ష్యాహినాయకుల

* లాని

సేవించి దనుజారిసేనాధినాథు
సేవించి నరసింహు సేవించి తార్క్ష్యు
సేవించి నిత్యుల సేవించి కూర్మి
నావేళ లోనికి నరుదెంచి యచటి
పంచాస్త్రకోటుల * భావంబు మించి
పంచవిగ్రహముల భాసిల్లి పసిఁడి
గజ్జలు నందియల్ కనకాంబరంబు
గొజ్జంగిముత్యాలకుచ్చుకటారి
బెడఁగుగాఁ గటిమీఁద బెరసిన కేల
నుడుగక వరముల నొసఁగు కెంగేలు
నుదరబంధంబు కేయూరహారములుఁ
బాదలుతావులుతట్టు పునుఁగుపైపూఁత
కుడిరొమ్ముమచ్చ యక్కున నెలకొన్న
కడలికన్నియదివ్యకంఠసరంబు
ధళధళఁ దుళగించు దరము, చక్రంబు
బలసిచూపట్టెడు పాణిపద్మములు
బింబాధరమ్ము నొప్పుకపోలములు
కంబుపోతంబు నెక్కసమాడుగళము
మకరకుండలములు మణికిరీటంబు
వికసితధవళారవిందనేత్రములు

* భావించి

చల్లనిచూపును జారునాశికయుఁ
దెల్లనిమెఱుఁగుముత్తియపునామమును
గలిగి యెంతయును శృంగారభావంబు
మలయునయ్యలమేలుమంగామనోజ్ఞు
సేవించి ప్రణమిల్లి చేరి సన్నుతులు
గావించి పులకితగాత్రుఁడై చెలఁగి
శ్రీరంగమున నున్న శేషపర్యంకుఁ
డీరూపమున వచ్చి యిటఁ బొడచూపెఁ
బరతత్త్వ మీతండె పరయోగిహృదయ
పరిపూర్ణుఁ డితఁడె శ్రీపతియును నితఁడె
పరమకారుణికుండు భక్తవత్సలుఁడు
పరవాసుదేవుఁ డీపంకజాక్షుండె
జగములు వొడమింప సమయింపఁ బ్రోవఁ
దగువాఁడు నితఁడె యీధరణీధరంబె
వైకుంఠ మితని కెవ్వరు సరి గలరె?
యీకమనీయనగేంద్రరాజునకు
సరి లేరటంచు వేసరణుల వేద
శిరముల సన్నుతి చేసి సద్భక్తిఁ
తనరఁ దీర్థప్రసాదము లన్వయించి
యనురక్తి దివసత్రయంబు వసించి

యాకాశగంగాదు లైనతీర్థములు
చేకొన్నభక్తితో సేవించి యంతఁ
గరమర్థి శౌరికైంకర్యంబు సలుప
నిరువదినలువుర నేకాంగిపరుల
నలవడ శ్రీమాలికాదికైంకర్య
ములు సేయ నిలిపెఁ బ్రేముడి పెచ్చుపెఱుగఁ
దమమాఱు గాఁగ నిద్ధఱయతీశ్వరులఁ
గ్రమమునఁ బట్టంబుఁ గట్టి యావేళ
నిఖిలేశుఁ డైన శ్రీనిలయునివసతి
కఖిలంబునకుఁ గర్తవై యుండు మనుచుఁ
గపిరాజరూపసంకలితముద్రికలు
కృపచేసి శ్రీవేంకటేశున కెరగి
మగుడి యంతటఁ దిరుమలనంబి తాను
దగువేడ్క నమ్మహీధ్రము డిగ్గి వచ్చి
శ్రీపతిపురికి వేంచేసి యచ్చోట
నేపాఱ శేషాచలేశ్వరపూర్ణు
వాసంబునందు నివాసంబు చేసి
భాసిల్లు వేంకటపతిపూర్ణుచేత
ననురక్తి రామాయణార్థమంతయును
విని తాను మునుపు గావించినయట్టి

సలలితవేదాంతసంగ్రహముఖ్య
ముల వినుపింప నామోదించి యతఁడు
తనయుని రామసోదరమానిశిష్యు
నొనరింప నప్పు డయ్యోగిచంద్రుండు
మహితాత్మ నలతిరుమలనంబిశిష్య
సహజు విద్యోదయసంపన్ను ననఘు
గోవిందుఁ డనుదేశికుని గాంచి యతఁడు
గావించు నాచార్యకైంకర్యమునకు
నరుదంది శ్రీవేంకటాచలపూర్ణుఁ
గరమర్థి వేఁడి యాఘనుఁ దోడుకొనుచు
సేతువుదనుక వేంచేసి శ్రీవిభున
కాతతనిజనిలయము లైనయట్టి
యామాయితిరుపతు లచట శోభిల్లు
తోయజనాభుమూర్తులును సేవించి
మరలి రంగాధీశుమందిరంబునకు
నరుదెంచి యచట బోధాయనవృత్తిఁ
గనుఁగొని శ్రుతులవాక్యముల కైక్యముగఁ
బనుపడి యొప్ప శ్రీభాష్యంబు చేసి
యలఘుశిష్యులకు వేదాంత మంతయును
జెలఁగి వ్యాఖ్యానంబు సేయుచునుండ

నంతటఁ గులపాంసుఁ డైనట్టిచోళ
కాంతవంశజుఁడు దుష్కర్మపుంజంబు
భవపాదమతి యైన పరమపాషండుఁ
డవిరళదుష్టసాహసకృత్యపరుఁడు
వారనితనకర్మవాసనవలన
ధారుణిపై నచ్యుతద్వేషి యగుచు
హరుఁడే పరబ్రహ్మ మనియెడుభ్రాంతి
కరము డెందమ్మునఁ గడలుకొనంగఁ
దలకొని జగతి విద్వాంసుల నెల్లఁ
బలువిడి భటులచేఁ బట్టితెప్పించి
పనుపడఁగా "శివాత్పరతరంనాస్తి"
యని వ్రాలు వెట్టుండ యనుచుఁ బెట్టింప
నపుడు చతుర్గ్రామి యనువైష్ణవుండు
కపటాత్ముఁ డగుచోళకాంతునిఁ జూచి
యరయ నవైదికు లగువారు గాఁగ
నిరవొంద నిట్టివ్రా లిడిరిగా కరయఁ
దాచియావేద * పదప్రతిష్ఠాప
నాచార్యుఁ డైన రామానుజార్యుండు
నీరీతిఁ జేయునే? యిందిరావిభుఁడె
నారయఁ బరతత్త్వ మని నిల్పుఁగాక

---

* పథ

యన నేయిచల్లినయనలంబుకరణిఁ
గనలి చోళుండు కింకరుల రావించి
యరిగి శ్రీరంగంబునం దున్నయట్టి
హరిభక్తు రామానుజార్యుని వేగఁ
బట్టి తెండని చెప్పి పనిచిన భటులు
పట్టినకడఁకతో బలువిడి వచ్చి
గట్టిగా నేగి లక్ష్మణమునిమతముఁ
జుట్టి పిల్చెదు మిమ్ము చోళుఁ డీవేళ
నన విని వాకిట నడరి వైష్ణవులు
చని లోననున్న లక్ష్మణమునిఁ గాంచి
యీవార్త నంతయు నెఱిఁగింప నంతఁ
బోవుద మని మునిపుంగవుఁ డనిన
నాకూరనాథుఁ డిట్లనియె మునీంద్ర !
నీకార్య మంతయు నెఱుఁగరు మీరు
పరమపాషండియై భ్రాంతిపై వాఁడు
హరుఁడె దైవం బని యందఱిచేత
వ్రాలు వెట్టింపుచు వరుస మీచేత
వ్రాలు వెట్టింప నీవడువున భటుల
దేవర నటకుఁ దోతెమ్మని కడలి
యీవేళఁ బుత్తెంచె నీవేలఁ దుదిని

వేదశాస్త్రంబులు విభజించి గెలుచు
వాదంబు గాదు వివాదంబు గాని
విలసిల్ల నిలలోన విత్తులకొల్వు
గలుగఁ దక్కిన వెల్లఁ గలిగింపవచ్చుఁ
గావున దేవర కలిగినఁ జాలు
మావంటివారల మఱియుఁ దేవచ్చు
వాఁ డతిక్రూరుండు వానికి గురుఁడు
లేఁడు దేవుండును లేఁడు మునీంద్ర!
తావకవేషంబుఁ దాల్చి యే నిపుడు
వేవేగ నరిగెద వివరించిచూడ
నిట నుండఁ దగవు గాదీవేళ మీర
లెటకేని వేంచేయుఁ డితరవేషమున
నన విని రామానుజార్యుండు శిష్యుఁ
గనుఁగొని యెంతయు గారవం బెసఁగ
వాని గెల్చుటకు శ్రీవత్సాంకగురుని
చే నగు ననుచు నిశ్చితబుద్ధితోడఁ
దమకమండలమును దండశాటులును
బ్రమదంబుతోఁ గూరపతికిఁ దా మొసఁగ
నవి పూని రెండవ యతినాథుఁ డగుచు
వివరింప నాకూరవిభుఁడు వేవేగఁ

జనుదేర చోళరాజన్యునిభటులు
గనుఁగొని యితఁడె లక్ష్మణమౌని యనుచుఁ
గొనిపోయి యప్పు డాక్రూరునియెదుట
నునుప నాపాపాత్ముఁ డుగ్రతం బిలిచి
పనుపడఁగా ''శివాత్పరతరంనాస్తి''
యనుచు వ్రా లిడు మని యాకు గంటంబు
చేకొని తాన యిచ్చిన జంకు లేక
కైకొని వైష్ణవకల్పభూజంబు
తగఁ ''ద్రోణమస్తితతః పరం'' బనుచు
బెగడ కందున వ్రాలు వ్టైఁ బెట్టుటయు
నవి చూచి యుగ్రుఁడై యాజ్ఞయు సేయఁ
దివిరిన యాధరాధిపుఁ జూచి హితులు
ఇతఁడు రామానుజుఁడే కాఁ డటన్న
నతనిఁ దోతెండని యనిచిన భటులు
పరువడి శ్రీరంగపట్టణంబునకు
నరిగెడిసమయంబునందు ముందుగను
సరవిగా వెల్లలజాతిగృహస్థు
కరణి వేవేగ లక్ష్మణదేశికుండు
పురము వెల్వడిపోవ భోరన భూమి
వరభటవర్గంబు వడి మీఱి కదియ

నావేళ శ్రీలక్ష్మణాచార్యవర్యుఁ
డావచ్చు టెఱిఁగి సయ్యనఁ జెంతనున్న
యిసుము గైకొని వేంకటేశ్వరుమీఁద
ననమానగతిఁ దొల్లి హరిచిత్తయోగి
యొసఁగించు నొకపద్య మెన్ని లోలోనె
మసలక యట నభిమంత్రించి వైవ
నది రాజభటులకు నడ్డమై పొదలి
కదలక పర్వతాకారమై యుండె
నాకొండవలె నున్న యది చూచి భటుల
మూఁక రానోడుచు మొనచెడి యరిగి
నాదట వేగ రామానుజహాని
యాదవాచలమున కరిగె నంతటను
నడుగక కపటసన్యాసియై తనదు
కడకు వచ్చుట యని కడుఁ గోపగించి
తివిరి చోళుఁడు కూరతిలకు నేత్రములు
తివియుండ యని పల్కఁ ధీరుఁడై యాతఁ
డనియె విష్ణుద్రోహి వగునిన్ను నిపుడు
గనుఁగొన్న యిటువంటికన్ను లేమిటికి
నని తమగోళ్ళతో నపుడు రాఁ దిగిచి
కొనుచు నచ్చో నెలకొనియుండ లేక

సరగున నిజశిష్యసహితుఁడై రంగ
పురమున కరిగి యాపోయివచ్చుటయు
వడిమీఱి నొకశిష్యవరు లక్ష్మణార్య
కడకుఁ బంపుటయు శీఘ్రమె యేగి యతఁడు
వినుపింప నంతయు విన్ననై వగచి
కనలి శ్రీవేంకటగ్రావేశుఁ దలఁచి
జగతీశ చోళపాషండి నిర్మూల
మగుఁ గాక యని యొకయుఖ్య మిచ్చుటయు
వెలయుప్రహ్లాద విద్వేషిపైఁ గనలు
నలనరసింహునియనువున నింగి
శ్రీవేంకటేశుండు శితఖడ్గధార
నావేళ కలలోన నరుదెంచి వాని
గళనాళపార్శ్వంబు ఖండింప నందు
విలవిల మనుచుఁ బర్వినకంపుతోడ
బెడిదంపుఁబురువులు భేదించి పుచ్చి
వెడలంగఁ జోళుండు విడిచెఁ బ్రాణమ్ము
లది మొదల్ క్రిమికంఠుఁ డనుపేర వాఁడు
విదితుఁడై యుండెఁ దద్వృత్తాంత మెల్ల
రామానుజార్యుఁ డారసి సంతసించి
యామోదవార్ధి నోలాడి యామీఁద

నారాయణాచలనాథు శ్రీనాథు
నారాయణుని భక్తి నాట సేవించి
యతనియుత్సవచేరమయెన్నదగిన
జితకాము శతరూప శ్రీమనోహరుని
యదుగిరీశ్వరు సంపదాత్మజాహ్వయుని
త్రిదశవందితుని బ్రతిష్ఠ గావించి
శ్రీరంగమునకు వేంచేయ నుంకింప
నారసి యట నున్న యఖిలవైష్ణవులు
నేతెంచి మిముఁ బాసి యిచ్చోట నుండ
నేర్తుమే మునీంద్ర! నీరూపు గాఁగ
నొకవిగ్రహము నిట నునిచిన మాకు
నకలంక! యొకమనసై యుండు ననినఁ
దమవిగ్రహంబుచందమున కెంతయును
నమర నర్చావిగ్రహంబుఁ జేయించి
యట నిల్పి సకలశిష్యావృతుం డగుచుఁ
బటుగతి శ్రీరంగపట్టణంబునకు
వేంచేసి యాకూరవిభుఁ గౌఁగిలించి
యంచితభక్తిమై నందంద వగచి
వరదుఁడౌ హస్తిపర్వతరాజవాసు
కరమర్థి వినుతించి కరుణ దైవాఱ

నలకూరనాథున కప్రాకృతాత్ము
లిలఁగోన వెలయంగ నిప్పించి యంత
నలకూరనాథుని యాత్మజువంశ
తిలకు శ్రీభట్టరుఁ దిరమొందు ప్రేమఁ
దోకొని రంగనాథుని భజియింపఁ
జేకొన్నభక్తి నీ శ్రీరంగనాథుఁ
డాకూరనాథునియాత్మసంభవుని
గైకొని నిజపుత్త్రుఁ గావించుకొనియె
నంతట రామానుజార్యశేఖరుఁడు
సంతసింపుచు నివాసమునకే తెంచి
యమదండదండనం బైన త్రిదండ
మమలవేదత్రయం బన నొప్పుమిగుల
మలయక యుభయమీమాంసానురాగ
ములు తమ్ము మిగులఁ బ్రేముడిఁ జుట్టినట్లు
మలయుచు భూషాయమానకాషాయ
ములు కటితటి శిరములఁ జెన్నుమీఱ
గాత్రంబుమీఁద సంకలితసద్బ్రహ్మ
సూత్రమౌ నలబ్రహ్మసూత్రంబు మెఱయ
హారిజయస్తంభంబు లందుఁ దన్ముద్ర
లిరవొందఁ బెట్టిన యింపు దీపింప

మొనసిన నిజబాహుమూలంబులందు
గనుపట్టు శంఖచక్రములు శోభిల్ల
ఫాలమున్నిటిలోపల నీదులాడి
బాలుండు మెట్టిన పదపంక్తి యనఁగ
నురుతరాయతధవళోర్ధ్వపుండ్రములు
కరము శోభిలఁగ లక్ష్మణమానివరుఁడు
అజనుతరామానుజార్యసిద్ధాంత
విజయధ్వజంబుల విత్తమై మిగులఁ
దళుకొత్తుచుండఁ త్రిదండముల్ దాల్చి
యలఘుశాస్త్రాధారు లగుయతీశ్వరులు
పొందుగా నిజపార్శ్వముల నేడునూఱు
మంది యెంతయు నసమానులై యుంత
చెలఁగు నెబ్బదినాల్గుసింహాసనములఁ
గలిగినదేశికాగ్రణు లేడువేలు
నెన్నంగఁదగినట్టి యేకాంగిముఖులు
నున్నతిం గొలువ సర్వోన్నతుం డగుచుఁ
బరమతమదదంతిపంచాస్య మగుచు
నరుదార నుభయవేదాంతశాస్త్రములు
గలిగినశిష్యసంఘములకు నెమ్మి
చెలఁగ వ్యాఖ్యానంబు సేయుచునుండె

నురుభక్తితోడ నియ్యోగీంద్రవరుల
చరిత మొక్కొకమాఱు జను లెవ్వ రేని
వినిన వ్రాసినఁ జదివినఁ బేరుకొనిన
నెనలేనియిష్టంబు లెసఁగించు ననుచు
నలమేలుమంగకు నమలాంతరంగ
కలినీలవేణికి నబ్జపాణికిని
అతిలోకమతికి శేషాచలరాజ
పతికి సరోముఖ్యభక్తసంతతికి
నంకితంబుగను శ్రీహరిభక్తనికర
పంకజార్యమతాళ్ళపాకన్నయార్య
తనయ తిమ్మార్యనందన రత్నశుంభ
దనుపమశ్రీవేంకటాద్రీశదత్త
మకరకుండలయుగ్మమండితకర్ణ
సకలవైష్ణవపాదసంసేవకాబ్జ
సదనావధూలబ్ధ సరసకవిత్వ
విదితమానస తిరువేంగళనాథ
కృత మైన పరమయోగివిలాస సుకృతి
నతులితంబుగ నష్టమాశ్వాస మయ్యె.

సంపూర్ణము.

పుట.	పంక్తి	ముద్రితపాఠము.	ప్రత్యంతరపాఠము.
1	10	దేవాధిదేవు	దేవాదిదేవు
2	20	భంజన	భంజను
3	4	నాత్మకోఁదలఁచి	నాత్మకంజముల
,,	6	భూజనాడంచి	భూజనానఁచి
,,	8	గరమొప్పు	గరమొప్ప
,,	16	శఠకోప	శఠగోప
4	6		
	6		
6	5	సమలాంతరంగ	సతులాంతరంగ
7	1	యుక్తమగుచు	తత్త్వమగుచు
,,	13	వనయంబు	ననఘంబు
8	7	నరముఃరణ్యంబు	నరహునరణ్యంబు
,,	11	పేరుగలిగి	పేరఁగలిగి
,,	13	సహాప్రి	సాహాప్రి
9	6	పోలిక	పోలికె
,,	13	నాపురీవర	నాపురిఘన
,,	15	లావువెడలి	లావులెడలి
10	7	తతులు	తతుల
12	4	జలములు	జేలములుం
,,	5	వేర్వేరఁబూనిసవిస్మయోక్తులఁ	భరియించి యచ్చెరపడఁ దుతే నూరు
	6	బర్విన యచ్చెరపడఁ దుతే నూరు	సరసకలావిలాసములఁ జెంపె సఁగ
	7	లనిశంబు	ననిశంబు
	13	యావరపురిచెంతి	యావీధిపురంగటు
	14	తాపంబు	తాపముల్
	16	వాసనాఘ్రాణపుల్	వాసనాగర్వముల్

పుట	పంక్తి	ముద్రితపాఠము.	ప్రత్యంతరపాఠము.
13	2	మూరియుంబోలె	మూరియపోలె
„	8	దనరేపాములు	దనుదావాముల
	17	విగ్రహములు	విగ్రహంబు
	20	వత్సంబపోలె	వత్సంబువోలె
14	16	మసమంటపమున	మగుమంటపమున
15	8	నలువొందు	నలువొంద
	10	బోలుపాలు	బోలుపాలు
17	7	సోకించుచే	చొక్కించుచే
	18	లిసుమేల	లిరుదెసల
	20	మూపులను	మూపులను
18	2	కరాంబుజాతంబు	కరాంబుజాతంబు
	10	వెలిదమ్మి	తెలిదమ్మి
	11	పాలికలు	పాలికలం
20	7	:లవడి	నలవడ
	18	కొల్చుచుండె	కొల్చియుండె
21	10	మొదవ	మెసంగ
23	7	దనకేల	దనకేలి
	8	పల్లవంబొనంగూర్చి	పల్లవంబునంగూర్చి
24	2	నేరిత	నేనెట్లు
	16	జీవులకు	జీవులను
26	12	బదత్రుల	బదముల
27	6	వొప్పనం గుప్రింగ	చేర్పనంగుప్రింతు
	19	వావిళ్ళ	వలవిళ్ళ
30	12	పేంబరంగి	పేరంగలిగి
31	8	బిరుదగంభీరద	బిరుదగుగంభీర
	10	సేయు	సేయు
	16	సంతతిమండనమ్ము	సంతతిమండితంబు

పుట.	పంక్తి	ముద్రితపాఠము.	ప్రత్యంతరపాఠము.
33	19	జాలములు	జాలముల
35	16	బలర	భమర
36	14	తలంచిన	వలసిన
	17	హోమగుండ	హోమకుండ
37	18	నలంగితిన్నటి	నలువైనరా
38	18	పెరిమెం	పేర్మిం
39	15	నీయుంద	నీయుండ
42	19	నొసంగూర్చ	నొదంగూర్చ
	20	మనికేంగా నల్లంత	నెదంగూడియంతంత
43	1	నిశివేళ	నిశావేళ
	10	గేహాళి	దేహాళి
	11	వరులలో	వరులతో
	13	కరుదేర	కేగుదేర
44	9	రాగేహాళి	రాదేహాళి
	14	నడుము	నడుము
45	5	పంతియు	పంతెయు
	10	„	„
	13	జ్ఞానంబు	జ్ఞానంబె
	18	ముందరను	ముంగలిని
47	6	పరవశు	రసవశు
50	9	పుడమిన్నై, పోకన్నై	పుడమిమ్మై, పోకమ్మై
51	6	యేరీతి, నొయిది	యీరీతి, గాదిది
	9	గాంచనవర్ణి	గాంచనవర్ణ
	13	విలాసముచొక్క	విలాసవుంజొక్క
52	18	విశాసము	విలాసము
	18	మచ్చిక	మచ్చిక
58	19	గలచంద	మగుచంద

పుట	బంతి	ముద్రితపాఠము.	ప్రత్యంతరపాఠము.
54	4	తేకులు	తేఁగులు
	9	ముఖముల	ముఖములు
	10	బ్రిబలి యెంతయును	భాసిల్లుమన్న
56	2	డాలింప	లాలింప
	3	చిదిరించు	చిటారించు
	6	మడికారముల	నోడికారముల
58	3	మెఱుగుగాఁ జెరఁగు	మెఱుఁగారు చెరఁగు
	19	దగఁబచ్చ	దగుపచ్చ
,,	,,	తళుకుల మెఱుఁగు	తళుకులు వీ్రిలి
59	6	దిగ్గున	దిక్కుల
60	10	కేగుదెంచి	నేగుదెంచి
	18	బేరేమి	బేరడ్డి
61	6	దగదు	జనదు
61	12	సంసిద్ధి	సంశుద్ధి
	13	వేచందమున	వేచందముల
	14	గుక్కల	నక్కల
62	10	వత్తుమందు	రొమ్ముమీఁద
63	6	నేమండి, చేసితిని	నేముండి, చేసితిమి
	7	తపము	తపసి
	17	యొట్లుండు, వహ్ని	యుండునే, వహ్ని
65	9	దుప్పిపై	దుంటిపై
68	10	బిడ్డఁ డెందైనగలఁడె	బిడ్డఁ లెందైనగలరె
69	8	యితఁడు	యతఁడు
	18	వల్లిక యంతరంగ	వల్లిక లంతరంగ
70	8	సన్నుత	వందిత
72	9	భాసిల్లు జాయోగి	భాసిల్లి యాయోగి
	18	భాతిగా	ఖాతిగా

పుట	బంతి	ముద్రితపాఠము.	ప్రత్యంతరపాఠము.
	14	నాళితాటనం	నాళితాత్రుటనం
73	14	బాహ్యాండ	బహ్వాండ
74	19	గురుభట్ట	గురుభాట్ట
77	14	సవినయ	సవీన
81	10	వాఁడినూడిచే	వాఁడి ననసూది
83	7	మూఁ గల్బ	మగల్బ
84	6	వీవు	వీవ
85	4	పంచకమున బరము	పంచకము లుపరసము
	5	భాసిల్లి	భాసిల్ల
86	10	పనిరొల్ల	పనులెల్ల
	15	జరచరఁ	జరచెరఁ
87	18	యనఁచు	యానఁగ
88	6	మేదియుంత	మేదుసంత
	20	మొగిచి	మోడ్చి
90	5	భక్తసారు	భక్తిసారు
	1?	సంతసం బంది	సంతసించి
93	8	నక్కడమండి	నక్కడననిచి
	14	ధరింపగ	చాడికొన
	15	విహీనమండి	విహీనుఁడైయుండి
	20	నిద్రాసక్తుఁడైన	నిద్రాశకుఁడైన
94	2	చెంగావిచాయ	చెంగావిగన్న
	,,	వలువ	కాసె
	3	ముత్యాలపచ్చ	ముత్యాలజల్లి
97	8	నుండటుతోం	నన్నంత
	9	లోకనత	లోకనుతు
98	1	యోగాను	రోగాను
	2	యోగి	రోగి

పుట.	బంతి	ముద్రితపాఠము.	ప్రత్యంతరపాఠము.
100	13	యిూభక్తి	యిూభక్తికిని
101	6	మాలి	మారి
102	12	కలుకక కలుకు	కులుకక కులుకు
104	9	తళదళత్కృన	ధళుధళుత్కృన
106	1	పంటచందమున	పంటిచందమున
108	13	సారూధుఁడగుచు	వాసీనుఁడగుచు
	14	అనిపిల్చిపంచిన	అనిపంచెఁబంచిన
111	3	లక్ష్యమెసాకు	లక్ష్యముసాకు
	4	లక్ష్యమెతుది	లక్ష్యమెుతుది
113	12	వెంటనేగమ్చు	వెంటనేతెంచు
114	5	గూడి	తోడ
	14	వేంచేయునప్పు	విచ్చేయునప్పు
116	6	మింతక లె	మిందుకంటె
	15	తోడబడి	తోడిబడ
118	18	గ్రొప్పువెజ్జను	గ్రొప్పువెక్కను
119	3	మున్నట్టి చందమున	మున్నింటిచందమున
	6	ముదంబెసఁగ	మోదమెుసఁగ
120	16	అమమంబగుతనదగు నేర్పు మెరయు	అధికపాఠము
121	5	సామూర్తిసామూర్తియుగ్రి	సామూర్తివనువందనగ్రి
	14	ప్రిపారవిస్తార	ప్రిపారవిసార
122	1	దెమ్మర	దెమ్మెర
	11	చాలెడయు	బాలెడయు
126	1	సాసమిూపముపంచటరఁగు	సాగమిూపమునఁబంచరఁగు
129	18	రేమకో	రేమెుకో
	19	నిటురెట్టి	ఁగాసెట్టి
131	6	వేంచేయ	విచ్చేయ

పుట	బంతి	ముద్రితపాఠము.	ప్రత్యంతరపాఠము.
	16	పాద్యాదుల	పాద్యంబుల
132	10	ఘనశాస్త్రి	ఘటశాను
134	5	పారిపాద!	పారిపాను
	18	సాలోన	నీవేళ
137	7	నీమ సంవమున	నీమచందమున
	12	యెుఱుఁగంగవలయు	యెుఱుఁగుము గాక
138	15	స్నాతుఁడై	స్నానుఁడై
139	19	కణికృష్ణంజలిష్వ్య	కణికృష్ణశిష్యుని
140	19	వనఘు	వనఘు
	20	కొంటెయివ్వేళ	కొంటెఁవ్వేళ
144	10	చెమరులోర్పు	చెమరులార్చు
145	9	ధారావ్యాము	దామావ్యాము
149	13	యులయుచు	యలసుము
150	10	మారుశాన్నము	మారశాన్నను
	11	మాడ్కినేయుండ	మాడ్కినుండెఁగను
151	4	మిూరీతియెుఱుఁగ మిన్నందు	మిటువంటి దెఱుఁగ మెున్నదును
	12	బలుపుకో	బలుముకో
152	2	దట్టు	పుట్టు
	8	చన్నులపాలేల	చన్నబాలేట్రికి
153	8	బడిసె	బడిసె
	8	యవ్వతాతయును	యవ్వయుఁదాత
	18	సైపదోయూవేళ	తెలుఁగు సలుంచదో
154	12	బాళిదమున	బాళిదమని
	18	నోల్లరుకలిగె	నోల్లరగ్గలిక
	19	వజ్జంబో వారంబో	వజ్జంబో దాసరి
156	6	యిట్లుమిాతి	మిారలిట్లు

పుట	పంక్తి	ముద్రితపాఠము.	ప్రత్యంతరపాఠము.
	14	నక్కుమారకుని	నక్కునఁజేర్చి
	15	గాని	కాని
157	2	చాటుగను	చాటునను
157	9	నీకుఁదెలియు	నీకెతెలియు.
158	1	శాశ్వాదకయుండె	శాశ్వాదకందఁదు
	14	దెమలించ కొనుచు	దెమలించుటయు
	20	యోచిఁచిమరలి	యాచిఁచిమరియు
160	5	తెసఁగు	తెసఁగ
161	8	పెండికొఁడ	పైఁడికొఁడ
	14	తలఁపకుము	తలంపకుఁడు
162	11	డీటయి	తేటయై
	12	నక్వలించి	నప్పలించి
160	1	సఁయమిసరుఁడు	సంయమీశ్వరుఁడు
164	12	డయ్య్య	డయ్యె
167	7	వేదము లు	వేదములఁ
	8	పచరించి	బచరించి
168	9	వసంతతల్పమున	వసంతభోగమున
	10	వసంతభోగము లఁ	వసంతభోగముసఁ
169	11	గానియాడఁ	గానియాడు
	12	గడఁక	కడఁక
171	11	గవిసయ నతు తెసఁగ	గవిసయుఁడౌచు నెంతే
172	5	మఁడఁ మశ్వ	మఁడలీమధ్య
174	4	రూగీళ	యరూగ్య
176	20	వాకము ఖ్యఁబులు	వాకముల్ పస్నముల్
178	13	మిఁచు	మించి
	18	ధామాఖ్య	ధామాప్త
182	16	వాగుతై	లాగుతై

పుట.	పంక్తి	ముద్రితపాఠము.	ప్రత్యంతరపాఠము.
182	18	దీవ్రతై	దీవ్రతై
183	6	యనవొందు	నలవొందు
185	13	యారాజు	యారాజ
186	2	జయశీలుఁ	జయశీలి
187	14	నాడుచునుండుఁ	నాడుచునుండఁ
188	2	గనటులేఁట్టి	గసటులేకుండు
189	1	వాకిలిఁడ్డగించి	వాకిలికడ్డగించి
,,	2	గుప్పన	గుప్పన
191	18	గచ్ఛలించి	గుచ్ఛలించి
194	8	మీదు	మీద
,,	10	వీణము	వీణాము
	15	జనదెంచి-చలువ	బఱతెంచిచెలువ
195			అత్తింగితదయులై వారిఁ గావలేక । వెఱ్ఱులై మును జయ విజయు లేమైరి ? పాపకృతు లకుఁ గాక బహిరంతరములు శ్రీకామినీధవాశ్రితులకుఁగలవె ?
196			ఓనయ్య మిమ్ము వీంద్ర డ్డగెట్టఁగనా మాకు నపచార మాత్మలో ననుచు.
196	13	యరసి	దెలిసి
,,	18	వాతెరలాపి	వాతెరల్మాటి
197			సతతంబు ధర్మమెచ్చము మనోవృత్తి । ప్రతిదినంబును బ యిపయి రాకపోక । బతెసంబ దము లు పడమాటు జాడే। విత్త మూదాయంబు విత్తవ్యయంబు।

పుట.	బంతి	ముద్రితపాఠము.	ప్రత్యంతరపాఠము.
202	15	సత్వసంపన్న	సర్వసంపన్న
	18	లపగత	లపవీత
203	2	గారవంబుగ	గారవంబగు
204	15	ఁఅచి	డిగిచి
207	6	భాండిక	భాండిక
208	20	గానలేరు	గానలేరా
211	16	కలడే	కలరే
215	5	నిపుడు	నిపుడ
218	1	మోమమీఁద	మోవిమీఁద
218	16	కరముదైవాఅంగ	కరము వేడుకతోఁడ
220	8	వనధార అపాంగవడియు నవ్వేళ	వనములనిగుడ నాళ్వారులవ్వేళ
	11	యుపగతవక్త్రంబు	యుపగతశక్రంబు
222	7	తరలించు	తరలెను
	19	నెక్కు	నొప్పు
223	19	సేసెదరు	చేయుదురు
224	17	మెఱసి	మెఱయు
231	19	పదిలుఁడై యయోగ్యోగి	పదిలమై యమ్మౌని
236	1	వీవని	వీవలి
	10	ఘల్లని	చిఱ్ఱున
	18	జెలువారు	జెలువార
237	1	గాళ్యుండగాను	గాలులుఁడఁగను
238	8	కలసి	కలఁగి
242	8	యలరారు	యలరారి
	19	పేర్మతోఁడఁ	పేర్మలోనఁ
243	20	బొలమరు	బొలపరు
244	2	డిగిన	డిగని

పుట	బంతి	ముద్రితపాఠము.	ప్రత్యంతరపాఠము.
	8	దీపింప	దీపించి
246	2	పేటెత్త	పేటెత్తి
247	3	వీణఁ	వీణోఁ
	8	పాక్కుడిని	పొక్కుడిని
	11	వాఁతరట్టు	వాతరొట్టు
248	7	రామమారిక	యామమారిక
249	3	ననవిని కడు వెఱఁగంది యా రాజు	ననవిని వెఱఁగందియామహీ రాజు
	17	విస్మయమందిరంగ	విస్మయమందియోగి
	18	జననాధు	జననాథ
250	15	లర్పించి	లర్పించు
251	19	సరసధారకము	సురవితారకము
252	12	బలుకుఁదద్గుణదిర్వ్య	బలుకులఁ దద్గుణ
253	18	కనుఁగొనిహస్తపంకజములు	కనుఁగొని శ్రీహస్తకంజముల్
257	1	రమణుఁడా	రమణుఁడా
	4	గాడకులముల	గాండకులముల
	12	దేశ్లంగ	దేశ్యంగ
	4	వేంకటావీశ	వేంకటాధీశ
260	5	భావించి	భావింప
261	9	ఁడంగుడి	మఁడంగుడి
		పేరుఁగలిగి	పేరఁగలిగి
262	8	చెన్నొందియుండు	చెన్నొందుచుండు
	1	వెమకొనితనలోన	వెఱకొన్న తనలోని
264	13	శ్రీరంగధాము	శ్రీరంగనాథు
	15	శ్రీమకుటాంతరి	శ్రీవేంకటాంతరీ
265	6	నెగడి	పొడలి
	14	నిండి	నింగి

పుట.	పంక్తి	ముద్రితపాఠము.	ప్రత్యంతరపాఠము.
267	13	తోలఁచి	తోడసి
	17	జేరి	జేసి
268	9	సమరియుండఁగ	సమరించియుండ
	11	కనియెరు	కనిమెర
	14	లెదుర్కొనివింత	లెదుర్కొనునంత
	15	యడుగుఁబ్రాలి	యాడియెడసనుచు
269	12	దినము	దిరము
271	16	ననలొత్త	ననలొత్తు
272	13	గరిబాధు	గరిగాజు
273	8	వెలిమించు	వెలిమించ
	10	దువ్వెఁగొమరార	దువ్వెఁమెఱుఁగార
	17	జొప్పడి	జొప్పడు
275	12	మగుడి	మగుడ
278	7	జొంపములఁలో	జొంపములతో
284	8	నొరయ	మెరయ
287	9	సంపదలకు	సంపదయును
	10	కరవు	కరయుం
290	12	మేళమై	మెళఁమై
291	15	కలిమిఱ	వడిమిఱ
292	2	జేయుచున్న	జేయుచుండె
	18	నొత్తిన	నెత్తిన
294	15	రొలుఁగొత్తితేనియల	సన్నవెలుఁగొత్తితేనె
295	9	పగిది	పోల్కి
296	20	బొడమితమింతెకాక	బొడమితమిగాకెపుడు
297	2	లెన్నిసమాధుఁగలవె?	నెన్నిసమాధుఁగలదె?
	14	నొక్కనిపాల	నొక్కనికల
299	1	మొఁడిచెవి	మొఱ్ఱిచెవి

పుట.	పంక్తి	ముద్రితపాఠము.	ప్రత్యంతరపాఠము.
	2	బోలిన	బోలికె
	18	ముంజెలంజెయును	ముంజెయులంజె
	19	కరుగ	కయుగు
302	8	ముదుసలి సాధింపుచుండె	ముద్దిబజాతించుచుండె
	20	తలపోయుచుండె	తలపోయుచున్న
303	[illegible]	మెసఁగెఁ	మెసఁగఁ
	10	తెసఁగె	తెగసె
304	8	దీపించి	దీపింప
305	6	వినుతిగావించి యట్లనియె	వినుతించి విశ్వలోకేశ!
306	16	తండ్రిది	తల్లిది
307	4	కలకంఠకంఠి	కలకంఠకంఠ
	8	జెందయున్నాఁడు.	నన్నువాఁడిటు
308	19	దీయుఁడు	విప్రుఁడు
309	2	వైవఁగ	వైదగ
	13	కాంతోపయంతుఁ	కాంతోపయంత
	14	డనువాఁడ	యనువాఁడ
	15	జగజోగ	జగజోలి
310	7	యోదేర	యోవేద
311	9	యరిగె	యలిగె
	17	రంభారూళ్ళ	రుంబారూళ్ళ
		శయనించు	శయనించి
313	6	మొకబంగ	మొగబంగ
316	2	సలల, గొజ్జఁగుల	సెలల. గొజ్జఁగుల
317	6	నంబుజాక్షుండు	నంతటిమీఁద
318	19	రుచికళాకుంభచ్ఛిరో	రుచిరకాసుంభశిరో
319	18	భేళాన	భళేన
321	16	బూనునంత	బూనినంత

పుట.	పంక్తి	ముద్రితపాఠము.	ప్రత్యంతరపాఠము.
323	8	నిట్టుక	నిట్టిక
324	7,8	మతిసహాసి సంభ్రమంబు పంబునను । నతిముతి వేరెంచి యావ్వోటునిలిచి	మసలక తేగాళ్ళరంటుపంబునను। విసవిసఁ డంతో వేవేగ నరిగి.
325	9	జేసి	కెలయ
	14	చూటలు	మాటలు
	15	యొడలిపొమ్మల్లఁ	యొడలిమ్మైఁజాడ
327	9	రావించినఁబుఁరాగిల్లఁ బలికి। తావికట్టుణములు గరిమమై నొసఁగి	రప్పించినంబులరాగిల్లఁ బలికి యుత్పత్తిల్లెడు వేడ్కమునుఁగరలొసఁగి.
328	5	కుమారకుని	కుమారునకు
329	17	నెఁరయు	నెఁరయ
	18	లరయ	లింతె
	20	విభుఁడు	వరుఁడు
331	10	పాటించి	పాటించు
	17	నిటుక రమ్మని	నిను బెద్దరని
332	3	వేవేగ	లోలోన
	18	బోకయున్న	బోకయుండ
333	5	దీపిక	దీవ
334	7	నాకు నేన	నాకు నాకె
	17	భూవరుండు	భూవిభుండు
	18	సేసినపుడు	సేసినపుడె
	20	తగక	తగవు
335	5	భాగుమ	లాగును
	14	పాదుకొనఁగ	జాదుకొనఁగ
336	2	వెగ్గంబు	వెగ్గంబు
	19	శిష్యుభేదన	శిష్యుచేతను

పుట	పంక్తి	ముద్రితపాఠము.	ప్రత్యంతరపాఠము.
	20	మనియుడియాస	మనియెదుశాస
337	4	రంగకృష్ణరు	రంగకృష్ణుఁడే
	6	చెడుగునైనను	చెడుగైనను
	20	దనయిల్లు వెడలగొట్టుటయు	దనయిల్లు వెడలంగఁగొట్టి
338	2	నాదిగి	నారగి
	6	యాజలజాక్షు	యీజలజాక్షు
	13	తానటిరో యొక్కడిశిష్యుండు	తనకేడశిష్యుఁడింతటిలోనె
339	9	బోలింప	బొంకింప
340	3	దొంగగ	దొంగని
	7	నాయేలిక	మాయేలిక
	12	యుర్వీశచంద్ర	యుర్వీశతిలక
341	10	దండి	దండ
	14	వీదిఁదుశగింపుమండ	భూమిదోరణగట్టి
342	4	అనిరుద్ధ	అనిరుద్ధు
343	2	బ్రవేశించి	బ్రవేశింప
343	8	కావవే నను నేలు కరుణాంబురాశి	కావువేయును నేల కరుణాసముద్ర
	14	నూడిగంబులు సేసి	నూడిగములు సేయుచును
344	14	బోయి యభినతుండగుచు	నేగి యభినతుండగుచు
345	7	లాలితవేదజాలప్రసూనముల	ఆలసద్వేదలతాంతలతాంత
346	8	గాఁగ	నాఁగ
	18	రంగాధీశ్వరుండు	రంగాధీశ్వరుండె
350	4	వటపత్రశాయిన	వటపత్రశాయిరో
	6	విపులార్చి	విపులార్చి
351	2	చిత్రంబు	చిత్రమున
352	3	నసురరాజు	నాసురరాజు
	12	చరిత్రంబు	చరిత్రములు

పుట	బంతి	ముద్రితపాఠము.	ప్రత్యంతరపాఠము.
353	6	యేర్పఱపఁగారుండు	యేర్పఱపఁశేయుండు
	12	బనుపడినెంతయుఁ	బనుపడఁదవయుతఁ
	15	యొక్కృణాఁటు	విచారించి
356	2	కనుచు	వనుచు
357	20	వనుమానములదొంతి	వనుమానమునఁ దొంటి
358	15	సంపదల	సంతతుల
360	19	పరఁగు	పరమ
361	19	యనునీతి	యమరీతి
363	1	బాణిచేతనునరు	బ్రాచేతసుండు
	10	శాస్త్రముల	కాలముల
365	18	గర్విచ్ఛర	నెంచక
368	11	కందంద	నందంద
369	20	కన్నియ మెంగలి మోకల	కన్నెగేదఁగులకొక్కటు
370	20	తులసి	మలసి
371	1	బొలుచు	బొలసి
	3	గలసి	గెలసి
374	18	యంతటన	యెంతయును
375	10	విరుల	వనల
377	19	వాయొత్తి	మోమొత్తి
378	2	పిలుప	పిలుక
	12	తరపని	తరవణి
379	7	నజాండముల	నజాండముల
	15	కన్నెగేదంగిని గలయఁ బెట్టుచును	కన్నెగేదగిద్వైగాఁబూనితోడి
381	4	కొప్పునం	కొప్పునని
383	7	ననయంబు	ననికింబు
	10	సవరించుఁజాటున	సవరించిచాటున

పుట	బంతి	ముద్రితపాఠము.	ప్రత్యంతరపాఠము.
386	1	గోవిందుఁడగు	గో...దుఁడను
387	4	గలవి	గలవు
	17	గట్రిగదాదరచక్రి	గట్రిగతధరచక్రి
388	14	వనగుహా	గనవహా
389	14	డొప్ప	డెసఁగు
390	2	కేదారమూర్తి	కే...రమూర్తి
	9	తనయు	తనవి
	15	గురుతేజ	గురుతేజ
	20	డొకఁడు	డొప్ప
391	11	రౌప్యపట్టణం	కార్య..ట్టణం
	18	సిద్ధినాయకుఁడు	సిద్ధి...కుఁడు
394	9	నాపురిని	నా...రి
	11	చించాపురినాథుండు	చించా.రీనాథుఁడై
	18	దగుగుణవతి	దగు..గుణ
395	1	పార్వతీధవ	పా..తీధవు
	9	పురిలోక	పురఁబు..డు
	10	యప్పుడు	యొక్క..డు
	12	విఘుటరక్తుఁడునా	ఘుట..రక్తుండునా
	14	వెలయు	యాలరు
	15	పురస్థలిని	పురీస్థలిని
396	3	పరుష్టి	మరష్టి
	5	నగరంబునందు	నగరినాయకుఁడు
	9	సద్వ్యాప్తి	సద్వృద్ధి
397	3	ధీరుఁడు వేగువతీ తటావ్యయుఁడు	ధీరుఁడై ..ణీకృష్ణం గొంచెకపలుక
398	3	గల్వరయనఁగ	గల్వ..నఁగ
	9	తిరునిన్న	తిరుపన్న

పుట	పంక్తి	ముద్రితపాఠము.	ప్రత్యంతరపాఠము.
399	14	లిచ్చుచు	లిచ్చును
400	15	యోగముదాని	యోగనిదాని
401	6	నాయతుండు	నాయకుండు
	11	శ్రీపతి	శ్రీప్రీతి
403	18	తన్మయయై	తన్మయమై
407	2	యోగనిద్రి	యోగముద్రి
408	2	వినిపింపఁగా	వినిపింపగా
	6	వేమరును	వేమాఱు
409	5	మాప్పదినాటు	ముప్పదిపాటు
	10	కలనొ క్కకావ్యంబు వరుస గావించి	కలనొప్ప నొక్కకావ్యంబు గావించి
	14	గుఱుక్కఁ	గుఱింకుఁ
411	11	నెఱేకు	నెదురేగు
412	6	యోగులమహతూష్ణ	యాలయములక్కలోఁ జని
413	10	బెడ్లి గూడు	బెండ్లియాడి
	14	చతుర్వాయుధరంబు	చూతుచాయధరంబు
414	8	రండనచు	రమ్మనును
417	11	కంపు	గొల్వ
		దండి	దిండి
418	12	వాలిరట్టు	వాతరొట్టు
	17	లాచరింపుచును	లాచరింపఁగను
419	18	యొకకొంత	యొకయింత
421	11	గడలు	గదలు
422	16	బంజళ్ళు	బంజిళ్ళు
	18	గొప్పమ్మళ్ళు	గ్రొమ్మళ్ళు
		బొట్టులమర	బోటులమర
424	8	తలఁప	నీకు

పుట	పంక్తి	ముద్రితపాఠము.	ప్రత్యంతరపాఠము.
	17	విడిచెడి	ఁబైటెని
425	13	బంకజాలన	బంకజారుణ
	20	కేత్రి	ఛేత్రి
426	7	మూరమితోఁదన	మూఁమిఁదనుద్దు
	8	భోరున	భోరన
	18	తతుల	తిరుల
427	2	పడుచుండె	పడిచుండె
	9	సమకట్లు	సమకట్టి
	13	వాహలుండు	వాహనుఁడు
	18	శివ	శైవ
	15	శితభానుండు	శితధాముండు
428	8	గూడ	గూడి
	11	సోపానలయిదువల	శోభానతివలం
429	1	మొగము	మెగము
		మొగిసిన	మెదిచిన
	9	నెరిసెమ్మి	నెరిసెమ్మి
	10	రేకులు	రేకుల
431	16	బనుపడ	బనుపడి
	20	హోమములు	హోమంబు
432	8	నిదె	నిజె
	12	సోభాన	శోభాన
	18	బొంగడల	మొంగడల
433	10	గారవముఁ	గారవంబు
434	4	రంగవిభుని	రంగవరుని
	5	బ్రాహ్మబోధకీ	బ్రాహ్మబోధక
435	1	బాళల	బాళెల
	6	వేపార రవళించి	వేపారి రవళించె

పుట	పంక్తి	ముద్రితపాఠము.	ప్రత్యంతరపాఠము.
486	12	బత్తులు	పత్రిముల్
	19	యాదిత్య	యాదిన్య
486	13	నిధులు సంబుధులును	నిధులు సదంబులు
	20	వాద్యముల	వాద్యములు
487	1	సరవిమై	సవరించి
	2	పరిపంలాగుల	ప్రిదిముల గతిరచ్చి
4:8	4	గ్రిమము	గరుణ
489	1	వినుపిల్చి	వినుబిల్చి
	18	తరలకు	తరలక
	20	కొసంగి యోగీశు	కొసంగ రంగేశు
440	11	నేత్రముల	చిత్రముల
	17	లో సంతోషపడుచు	నా చక్కనిపడుచు
441	1	తిలకంబు నొసలఁ	తిలకం బొకరు
	4	దీర్చి	దీర్చి కీ
	6	చనుదెంచె నొక్కరు	చనుదెంచి యొక్కరు
	9	చేచేత	చేసేత
	10	నీచెలి	నీసతి
442	1	వారెపో	వారువో
	1	వంతులయైన	వంతులరైన
	9	వివరించిమాడఁ	వివరింపనుచు
	16	గచము	గళము
443	6	నిడిర	బడిసె
46	8	టాకీ్రిశ	టాధీశ
447	7	పూర్వకదలి	తూర్పుకదలి
454	4	వరయోగి	వరయోగ
455	10	యొడఁబడిన	యొడంబడిన
459	14	లెక్కయైన	లెక్కలైన

పుట.	పంక్తి	ముద్రితపాఠము.	ప్రత్యంతరపాఠము.
468	1	వంది	పట్టి
	5	గవనుల	గవములు
		గదలి	గదిమి
	10	లెక్క వారలును	లెక్కడువారు
465	8	గసిమసంగిన	గసిరుసంగుచు
	14	బీటలెగయు	బిట్టువీ్రిల
	18	యొక్కడ	యొక్కఁడు
466	4	లదరంగ	లడరంగ
		లదర	లడల
468	2	గాలించి	గారించి
	15	చాత్రములు	చక్రములు
471	4	భూమిజము	భూములు
472	7	నీసాహసములకు	నీసాహసముఃకు
	18	లాగున	బాగున
	19	యొసంగి	లొసంగి
475	14	భూవరుండు	భూవిభుండు
	17	నేత	నేత్రి
	20	యాదటుతుండ	యాదళతుండ
478	4	వన్నెబాగల	వన్నెమించిన
	11	చేరుళాలు	చేళ్ళాను
479	7	భక్తి	బత్తి
480	13	లేకయుభాగంబు	లేక యంభారముల్
484	5	ధరావిభుని	మహావిభుని
487	6	చూచికొనుచు	జూచికొనుచు
	10	బోటులమంచరిగి	బోటులమల్లడిగి
	18	డొల్లుబొంగులు	డొల్లుబోఁగులు
	19	వసిముల	వసిరులు

పుటం	పంక్తి	ముద్రితపాఠము.	ప్రత్యంతరపాఠము.
489	1	గోవరకంగు	గోవరక్కంగు
	15	జనుదెంచు	జనుదెంచి
490	11	సేయుచున్న	సేయుచుండె
491	4	మగిడి	మగుడి
492	15	నెడఁబడియుండెంగ	నెడపకయుండెంగ
493	4	టావీక	టాధీక
	10	బైన	బుగ
495	20	మీఁద	నీడ
499	4	గాబగోరిండల	గాబుగోరిండల
	11	ప్రేయుండయునుచు	ప్రేయుండటంచు
501	8	దొక్కించి	పొంకించి
502	6	నోవర	లోవర
503	20	కరణి	సరణి
504	16	విభుని	విభుఁడు
505	2	యీడుగావు	యీడురావు
506	13	శరణాగతాదికృతుల	పరాంకుశఋఖ్యాతుల
	14	విని విని	వినవిన
		బొగడి	బొగడె
	17	నలఘుమహానీయమ్రిల	నలరెరాగిణాఘుల
508	9	మెడయు	కళము
	11	వెన్నెలఁవ్వు	వెన్నెలఁగవ్వ
509	16	సరణి	కరణి
	20	వడఁకెడివాఁడ	వడిసున్నవాఁడ
510	1	దరిచి	దెలచి
510	2	చరిది	చలిది
511	12	డవఁగ	డవిన
512	6	పంచేషు	చర్మేషు

ం	పంక్తి	ముద్రితపాఠము.	ప్రత్యంతరపాఠము.
	8	శిరముఁ	సిరులఁ
	16	జూపట్టి	జూపట్టు
	17	బంకించి	బంకించి
3	12	లాంఛనుఁడు	చిహ్నితుఁడు
4	3	నిమిరి	నివిరి
	11	ఒలిమించు	లలిమించి
15	1	కావేరినిలయు	నావనమాలి ?
16	6	మేవిది	మేవిడి
	12	వక్రింబు	భక్రింబు
	19	బొక్క	బొక
517	3	నాయకుద్ధులుగొ	నాయకుద్ధ బులె
	5	యంతయుఁ	యటుఁగొంతి
518	18	మాటలాడ	మాటలాడు
520	2	నెఱయు	నెఱయ
	7	పగలు	పగలె
521	1	గడుచిత్రమై	గడుచిత్రముగు
	2	బడమట్టి	బడుమట్టి
523	11	పంచాణంబు	పంచాశంబు
	15	కంసాలి	కంసాల
526	16	ఎవ్వేళ	మీరిపుడు
529	17	సనఁజని	సనవిని
		దరియము మఱది	దరిగియూమెండె
	18	తనువుఁమ సము తటీఁ	మునుమ సమునుగ్రముమున
531	8	నలవడ	నలవడు
	15	నొక్కఁడుపాయ	నొక్కయుపాయ
533	8	మాతోట్టి	మాతొంటి
534	17	రసోటి	రసుసేటి

పుట.	బంతి	ముద్రితపాఠము.	ప్రత్యంతరపాఠము.
535	10	నయ్యూర్యి	నటుయూరి
536	20	కట్టింప	కట్టించె
537	5	చాయంబ్రిహారంబు	చాయఁబ్రిశారంబు
	8	వడి	వడు
	16	జేయునదియ	జేయుచుదియు
538	5	యిప్పుడీపరశాలుఁడిటు	యిపుడీపరాంతకు. డీ
	8	మదిసెంచి	గావున
	11	బెట్టి	బెట్టె
	17	శిల్పశాస్త్రములపుస్తకములు	శిల్పశాస్త్రపుఁ బుస్తకములు
539	2	మెఁగిచి	మోడ్చి
540	8	కట్టుసు	గంటును
	9	లోను	లోనఁ
	11	దవిలి దారీరీతిఁ	దరవిడి యారీతిఁ
	20	కొంత	కోఁత
541	1	నింకఁ బ	నొక్కప
542	8	యాదివాహనులు	యాదివాహకులు
	14	బింబము లేకయున్న	బింబము లేకున్న
	15	బాగులుచు	బొక్కుచు
	16	మెగుచ	మెక్కు
543	5	యాటుగల	యిత్తఁగల
	7	గుతివాగ్రిని మతియుఁ	గుతిగాఁగఁ జూచి
	10	మానవు	దాము
	18	మానిమదము	మానియదఃము
544	2	కోపమనను	యాగ్రిహామన
545	5	యంచు	వని
547	9	కీ వచ్చునంత	కిచ్చనయంత
	18	నీకుమాఁడ	నీకయుండు

పుట.	బంతి	ముద్రితపాఠము.	ప్రత్యంతరపాఠము.
	16	దేతెలుఁగునా	దీ తెలుఁగునం
548	1	పన్ని నే నిచ్చిన	పన్ని మీకిచ్చిన
549	12	నెక్కడ	నెచ్చట
	16	యిట్టి	యిట్టి
550	1	యిందులకు	యిందులకు
551	6	డనుచుఁ	డగుచుఁ
	8	కాలిజుల	కావాడుల
552	16	కనుగొర	కనుగోన
	19	వంచిన	వచ్చిన
	21	దేవరకేమి ద	దేవరయేమంద
554	10	నట్టి	దాటి
	17	మజ్జనము నొనర్చి	మజ్జనమార్చి వరుని
	18	వర్పించి	వర్పించి
555	12	సుతునర్చనము సేయుం	సుతుని వర్చనసేయుం
556	8	తరణిచేరిను నొక్క	తరణిచే నన్నొక్క
	10	భరితగ	భరితాంగ
557	5	మకుటాఖ్య	మకుటాఖ్య
		భేద్య	వేద్య
	11	యగతారమూర్తి	మారతుమూర్తి
558	10	యంక	భక్తి
560	1	రంగభవు	రమాభవు
	16	ఘుటియించె	నిలుగురు
	17	కావ్య	సత్త
	18	చుంచ	చుంచు
561	16	టాదీశ	టాధీశ
562	3	మునికారి	మునికాలి
563	11	బెంపార	బెంపారు

పుట.	పంక్తి	ముద్రితపాఠము.	ప్రత్యంతరపాఠము.
	12	నలరు	నలఘు
		కాకులంబులను	బహుకులంబునను
	17	విచక్షణుఁడు	చణుండగుచు
564	3	బ్రత్యక్షుంబచేరి	బ్రత్యక్షుంబుచేక్షి
	8	కేళీ	కళా
	10	నిల్చి	నిల్వ
	20	గావించి	గావచ్చి
566	8	సరసి	సారసి
568	3	వెలసితానుసదా	వెలయుసదాతదా
	9	ప్రబంధములు	ప్రబంధముల
	10	సాదర	సాదర
	15	ద్రావిడా	ద్రావిళా
	17	నెపుడు	నిపుడు
	20	యామానవ	సమానవ
569	6	యుక్ష్ణగలి	కోపగించి
	10	దక్కఁగాఁబరమును	దక్కఁబోమగము ఖు
570	1	లోనా బైనయట్టి	లోనామయోరంఘుతైన
	3	యాదెడ	యాదట
		నొక్కమాటన్ని	నోఁమాటన్ని
	4	వాయించు	వాదించు
		వాద	వాద
	5	మిన్నెసి	మిన్నిన్ని
	6	జెప్పటము	రూపింప
	10	దెప్పించి	దీపించి
	12	డను	డగు
	20	బ్రసాదించి	బ్రసాదించె
571	1	యంతరసాంతర	యంతరసాంతరా

పుట.	పంక్తి	ముద్రితపాఠము.	ప్రత్యంతరపాఠము.
	9	దలఁపఁ	దలఁచి
	18	పూని	రోగి
572	6	ధనుఁగురు	ధరకురు
		తారాఖ్య	తాతాఖ్య
	15	,,	,,
573	2	జనకునిసలిన	జనకు నన్నలిన
	19	నటఁ	నది
574	8	కురుకేతుఁడను కిష్యుఁడంత	కురుఖావలప్పలంతటను
	10	గావించి	గాఁజేసి
	14	వారినెల్ల	వారికెల్ల
577	9	పత్రముసలిఖించి	పత్రము లిఖియించి
	14	రప్పించి	రప్పింప
	15	యమరంగ	సమగ్రంగ
		ప ప్త	న స్త
578	9	సారూప్యుఁడగుచు	సాసీతుఁడగుచు
	10	సాయురుపుర	మీరురుపురు
579	18	సాధ్య	సార్య
581	17	యారగింప	యారగింపు
	18	సామనోహర	చామనోహర
582	12	తనిన	ఁడనిన
583	5	చొప్పడే	చొప్పడె
	7	యాదేవు	యాదిత్య
	10	మేమియా	మీమేయు
584	7	తిరుకచ్చి	తిరుకచ్చి పీడించుచుండెడి శ్రీమా ల్యధరుఁడు ఘురుధిరమూర్తై సుముఖాంకమనఁగ విరచించు

పుట.	బంతి	ముద్రితపాఠము.	ప్రత్యంతరపాఠము.
			చుండెను తిరుమల నంబి । యల
			పుండరీకుని యంశమనంగ॥
584	19	కురుభావ	కురుఖావ
585	10	దద్భాగమునకు	దద్వ్యాసమునకు
	19	నీవు	మీరు
		కావతియు	కానతిండు
	21	మనిన	అనిన
586	17	చీటిపై	చీటిమై
587	15	వాడి	వాఁడే
	17	యట్లు	యాట్లు
588	11	భూదూరనంగ	భూధూరునంగ
	15	నాకుగ	వాసుగ
	19	పండి	పండ
589	15	చదువుచో	చదువుమ
	20	కుదకు	దుదిని
590	7	రామానుజాశ్య	రామానుజాఖ్య
591	1	వలనొప్ప	వలనొప్పు
	7	సూరిపేరి	సూరిపేర
	8	డిటువంటి	డెటువంటి
	9	యట్లవారందఱు	యాలవాఁడందఱు
592	8	గాసించి	గావించి
593	18	పొమ్మనిన	పొమ్మిపుడ
594	6	మధుకాంతరా	మధుకాంతకా
	15	జన్మంబు	జవనంబు
595	20	గూకాంతుఁ	భూకాంతుఁ
598	8	శ్రీయామునుఁడు కాకరణి	శ్రీయామునున కాకరణి
	19	చని	నిజ

పుట.	బంతి	ముద్రితపాఠము.	ప్రత్యంతరపాఠము.
599	11	పుంగవుఁడు	చంద్రుండు
	19	నపుడు దోకొను	నపుడతో కొను
600	4	యొకముని	యామున
	8	దిగ మొందు	దిగ మొంద
	20	నమస్కారంబుఁ	నమస్కారముల్
601	2	సకలార్థంబుఁ	సకలార్థముల్
601	12	నొవరించి	నొనరించు
602	1	మీఱు	మీరు
	7	పుండ్రంబు	పుండ్రములు
	8	కరమొప్పఁ బచ్చల	కరమొప్ప పచ్చల
	9	జాలములను	ముఖ్యములను
	13	నేగి	కేగి
603	10	గన్న కొనల	గన్నం గొనల
	19	లెవ్వరు	లెవ్వఁడు
604	14	మధురాంతరాగ్రి	మధురాంతకాగ్రి
605	12	నపుడు	నపుడ
	14	సకలములు	సకలమును
	15	నన్నియు	లన్నియు
		మీరు	మీరు
	18	పోయినప్పు	పోవునప్పు
	20	యిపుడు	యిపుడ
606	5	ముఖ్యములను	ముఖ్యములును
	15	సంచితంబుగ లక్ష్మ	సంచితగతి లక్ష్మ
608	2	కారణమొ	కారణము
	5	చేయుచున్న	చేయుచుండ
	10	సేయు నవ్వడుపు	సేయు నవ్వదుపు
		దామెతేఁగి	దామెతేఁగి

పుట	బంతి	ముద్రితపాఠము.	ప్రత్యంతరపాఠము.
610	17	సంకిరంగులై	సాతిరంగులై
613	16	వతఁడు	వపుడు
614	13	రంగనాయకుని	రంగినాయకుని
616	13	నీకలకాంచి	నీటఁగాంచి
617	2	దెలిపివారవి	దెలిపిరి యవి
618	4	సేగా	నెక్కొని
	5	హర్షించి	[illegible]శించి
	12	సవ్యథ	నిర్వ్యధ
618	19	నొక్కనిన	నొక్కరున
619	4	నిల పని	నిటఁబని
	13	నాపరమార్గ	నాచరమార్గ
	19	నాచరమార్గ	నారమార్థ ర
619	20	మందంబుగ	నందంబుగ
620	8	యేమాయి యిటకు	యేమాయె యకటు
	17	యిటుమీఁద	యిటఁబోదు
		దొంకొని	దోకొని
621	10	గంగసంగడినుండి	గరుగంగ గడినుండి
622	19	చుక్కలలో	చుక్కలతో
623	10	దేశమున	వాసమున
	14	నేతేర	దోతేర
624	1	తప్పటుంచు	గాదటుంచు
624	8	నీవంబు పార్థసెన్నతి	నీవుము ధార్థమెన్నతి
	8	యచ్చోటు	యిచ్చోటు
	17	శాస్త్రముల కెల్ల	శాస్త్రముల సెల్ల
	19	యిరవొంద	యిరవొందు
625	4	వంత	నెంతె
	20	గావించు	గావించి

పుట.	బంతి	ముద్రితపాఠము.	ప్రత్యంతరపాఠము.
626	1	సప్పుడత్యాకృతివరుఁ	యప్పుడత్యాకృతి వర్యుఁ
	2	సేవించెఁ దద్ద	సేవించి తద్ద
	8	పావనుఁడైన	పావనులైన
	8	శిష్యముఖ్య	ముఖ్యశిష్య
627	10	మెంతయు	మంతయు
628	17	జెన్నొందు	బెంపొందు
629	8	కేగి	కరిగి
	?	కలనొప్పుచంప	కలనొప్పుఁజంప
632	+	నిలికెఁ బేర్మిడి	నిలిపి పేర్మిడి
	18	తాను	దాము
	20	తాను	దాము
634	2	పుంజంబు	పుంజాందు
635	11	వంతఁ	నట్లు
	19	కదలి	కనలి
636	2	వివాదంబు	వావాదంబు
			వాగ్వాదంబు
	4	కెల్ల	కొల్చి
637	7	జంకు	గొంకు
	11	నవిచూచి యగుర్వైఁడై యాజ్ఞ యాసేయుఁ	నవి చూచికడునుగుర్విఁడై యాజ్ఞసేయుఁ
	20	వరభటు	వరుభటు
639	7	పావండి	పావండ
	9	వెలయు ప్రహ్లాద	వెలయుఁ బ్రహ్లాద
	10	నింగి	గినిసి
	18	మెల్ల	మంత
640	8	చేరమయ్యెన్న	చేరమైరెన్న
	18	చందమున కెంతయును	చందమున నెంతయును

పుట	బంతి	ముద్రితపాఠము.	ప్రత్యంతరపాఠము.
	19	వరదుఁడౌ హస్తిపద్వతిరాజ వాసు	వరదుని వారంగవాసుడే వేలు
	20	కరమర్థి వినుతించికరుణాద్రైవాలి	గరిరాజవరదుని గడుచోద్యము గను
641	2	లిలలోన	లిలనెల్ల
	6	నీశీర్రంగ	శాశీరంగ
	9	వంతటు రామానజార్య	వంత రామానుజాచార్య
	11	యమదండదండనంబైన	యమదండనం బైనయట్టి
	17	సంకలిత	సస్కలిత
642	3	నీదులాడి	దేలియాడి
	6	శోభిలఁగ	శోభిల్ల
	9	త్రిదండముల్	త్రిదఁడంబు
	12	యంత	చెంతఁ
	13	చెలఁగు	జెలఁగి
	15	యేశాఁగిముఖులు	యేశాంగముఖ్య
	16	నన్నతిం	లున్నతిం
643	12	టాదిశ	టాధీశ
	17	సుకృతి	కృతిని

26722
2-3-72

పుట.	బంతి	తప్పు.	ఒప్పు.
8	14	యుండు	యుండుఁ
	15	కడు	గడు
61	2	బ్రిశేంప	బ్రిశేంచి
62	13	నిర్యోడల	నైర్యోడల
	14	సోకముల	లోకముల
66	14	రాలక	రాచిలుక
67	8	శీతు	సీతు
69	6	పఁటీవ	పంపీవ
70	16	నుండి	నుండె
	17	యంతటు	నంతటు
	19	వారము.ను	వారమును
99	3	సాఃకీర్త	సారసాకీర్త
107	13	భ కి	భు కి
115	2	వేతె	బ్రితె
	6	పారవార	పారివార
119	9	ముసముక్రింద	మ స్తముక్రింద
121	16	శాథ	శాద
124	19	నుండివచ్చి	నందుండివచ్చి
128	1	శోగి	శోగ
139	18	రసపాద	రసవాద
141	20	పాత	పింత
44	20	ప్రిసన్న	ప్రికన్న
45	10	పాటలమోచజా	పాటలలోచజా
46	10	జట్టము	జట్టుము
51	1	గనికించు	గనిపెంచు
52	8	వేమను చు	వేమను చు
54	9	చనుదోరిక	చను దారిక

పుట.	పంక్తి	తప్పు.	ఒప్పు.
154	11	వొది	పొది
155	11	పలుకవే	పలుకనే
157	1	యుదు	యుందు
159	8	శాముని	గాముని
160	4	కంటెలో	కంటెతో
161	8	కసరాటరివి	కసటోసరిలి
163	11	కశోద్యు	కశోధ్యు
	16	నపాంగ	నపాంగః
	17	తను	దను
165	8	గావింప	గావించి
	9	నవిరళ	యాఃరళ
167	2	గుండలీవతి	గుండలిపతి
167	14	కిటువంటి	కెటువంటి
169	12	కడంక	గడంక
	18	చొక్కుం	చొక్కుం
180	5	సవసిగో	సరసంగో
191	10	చీర్ణంబుపనుల	చీర్ణంబుంబనుల
	14	రాల్చి	దాల్చి
1?2	18	సరి	సిరి
194	15	చనుదెంచి	పఱతెంచి
196	1	లో పను	లో తంను
200	17	పరహేల	పరహేర
204	13	సెట్టుక	సేటికలు
	16	యూవ్యాటు	యూవ్యాయి
208	4	బొద్దలపొడ	బొద్దలంబొడ
	6	గంభంబు	గంబంబు
2:8	9	వారికిసామ్ము	వారికీసామ్ము

పుట	పంక్తి	తప్పు.	ఒప్పు.
214	19	లోకైక	లోకైక
215	8	వక్నెలు	వక్నెలు
216	6	వీగ్గంబు	పెగ్గంబు
	8	శామహాత్ముని	శామహాత్ముల
	16	చారికలు	ధాతికలు
220	13	లోదవు	లోదక
	15	శారు	నూరు
221	11	కొరిబొమ్మవల	కొరిబొమ్మకుల
224	51	శాకొక్క	తవకొక్క
228	14	కేజిగి	కేజిని
	16	శరవున	శాఃవున
229	11	హారిగిరి	హారగిరి
230	3	తరులు	తఱటు
235	2	కరామాలి	కరామారి
237	8	కరామాలి ,,	కరామారి "
239	14	సాకార	సహాకార
	15	భూజదూప	భూర్జధూప
240	12	జొక్కపకు	జొప్పడ
241	7	డుమ్మిద	దుమ్మెర
	8	తెగయు	తెగయు
242	8	చిహ్నాలు	విహ్నాలు
	18	పోదఃడురండని	పాదఃదురంతనిమారి
244	18	పొంపుడుగోల	సోపుకుంగోల
	14	జాలిడీం	జాలెడేగ
	19	బణ్ణరసము	బన్నసరము
	20	ఘాతిన	చాతిన
247	12	పొలుచు	పిలుచు

పుట.	బంతి	తప్పు.	ఒప్పు.
'47	12	కోయిలఁన్న	కోయిలయున్నఁ
	,,	పొంప్రడుచేయు	చెంప్రముఁజేయు
252	15	కొనవేల	కొనవ్రేల
254	12	మవిదల	మవిరళ
257	18	పానమధు	పానమధ
	15	మొుగలు	మొుగులు
258	6	సజాడంబులు	సజాండంబులు
	7	కమనీయుకర	కమనీయతర
260	2	తాళ్ళపా కాన్వ	తాళ్ళపా కాన్న
265	.4	పదును	పదను
268	6	కందుకంబులు	కందుకంబుల
	7	పువ్వులు	పువ్వుల
276	1	కమ్మవిరి	తమ్మివిరి
	10	కొలకొలకొలకుల	గలకులకోలఁకుల
	17	వేఁగమిఁట్టి	వేగ మెసట్టు
297	15	తగుపైన	తగులైన
300	8	నున్న	నన్న
	4	వింటిలోపల	ఁడింటిలోపల
301	14	కేమగును	కేమగుదు
304	11	చవచప	చపచప
	12	విడియించు	విరియించు
306	11	మీాఱున	మీాటిన
308	10	చారులపంచ	చారలపంచె
309	5	చచ్చన	తచ్చన
318	16	ముందురును	సుందరము
319	1	మనతరం	ఘనతరం
320	6	సభికులం	సభవారి

పుట	బంతి	తప్పు.	ఒప్పు.
322	18	విటకంట్రకి	విటకంటకి
323	10	గాజులను	గాజులును
324	14	విలోకింని	విలోకించి
325	12	నీల్గ	నిలువ
326	18	జెయు	జెయ్యి
327	8	నయ్యోడ	నయ్యెడ్డ
	14	యుపను	యసమ
330	9	కల్లలాడెను	కల్లలాడెను
331	5	గాళ	గాళ
	18	జెందని	జెందిన
337	17	తనుయింటి	తమయింటి
342	8	చెగడి	బెగడి
343	17	జతరంత	జతురంత
344	9	జేగింప	జేగించి
345	12	వారలకు	వారలకు
346	8	తనలోటి	తనలోంటి
	17	కతమున	కతమున
347	2	పాత్రింబునం	పాత్రింబును
351	7	మన్మథవైరి	నమ్మథువైరి
	8	దీవ్రత	దీవ్రత
	20	కరంటు	కురంటు
352	1	కేపరి	కేపర
356	19	నిశ్చితం	నిశ్చితం
359	8	చిత్తుని	చిత్తున
360	10	చెప్పిన	చొప్పన
362	11	విధానంబు	నిధానంబు
363	17	వేదములాడి	వేదములాది

పుట	పంక్తి	తప్పు.	ఒప్పు.
354	15	గావించి	గాంచేసి
	16	గాంచేసి	గావించి
365	1	ఆబోక	ఆలోక
366	8	యుద్ధత	యుద్ధతి
367	14	యూనటువశధాముండై యను వొంద	యూనటుధాముండై యనువొం దుచుండె
	15	నరుదెంచి	నరుదండి
371	9	మొంగ	మొంగి
373	4	నర్పించు	లర్పించు
377	19	నేర్పి	నేర్చి
378	18	గట్టునల్	ఘట్టునల్
	19	వివ	విని
380	8	టునలుడీ	టునలుని
385	19	నమ్మోన	నెమ్మోన
387	12	జవనుత	జననుత
388	3	డేవుండు	దేవుండు
391	5	శ్రీపార్థసఖి	శ్రీపార్థసఖ
396	6	మాతలుం	మాతులుం
404	10	గావించి	గావింప
	20	నుండి	నుండె
405	9	చెంత	చేత
406	14	దియ్యోటి	దీయోటి
409	19	గనుగొల	గనుగొన
410	19	తరవారి దారి	తరవారిధార
411	17	వారంగ	సారంగ
412	13	యున్న యతని	నన్న యతని
414	7	భావజాలము	భావజానలము

పుట	పంక్తి	తప్పు.	ఒప్పు.
415	10	నలుకలు	నలకలు
	13	రేనిమాటలు	లేనిమాటలు
416	1	చౌలు వెల్ల	చెలు లెల్ల
417	4	వెలిదమ్మ	వెలిదమ్మి
	11	శింగిణి	సింగిణి
421	16	లంచలుమ	లంచలును
422	6	దంతములు	దంతముల
423	16	శేకున్న	శేకున్న
424	5	సకలంక	నకలంక
425	18	కడకుంబసిండి	కడకు నేంబసిండి
426	5	శ్రీరనిగ	శ్రీరంగ
429	3	నొదిగి	నొదుగు
	8	గొప్పిమ్మడిం	గొప్పిమ్ముడిం
430	15	నకరాంక	నఖరాంక
431	4	వీక్షించు	లిక్షించు
443	5	లందంత	లదంత
449	15	వుర	పుర
452	8	చెందముత	చందమున
457	11	పడతాళ్ళ	పడవాళ్ళ
470	5	నెత్తి	నెక్కి
	6	మిట్టించు	మట్టించు
472	19	ముంగిటి	ముంగల
473	5	గంధలు	గంధంబు
481	6	చేటని	చేటవి
490	3	గురుభోగ్య ష సూ	గురుభోగ్యసమ
494	7	టిక్కల	టెక్కల
500	11	శేరి	శేరి

పుట.	బంతి	తప్పు.	ఒప్పు.
517	3	సూత్రింబులు	సూత్రింబులును
520	11	బలువిధి	బలునిధి
	18	సెరు	సేరి
528	1	దీపాంత	ద్వీపాంత
	5	నే నెదురఁగఁగల	నే నెన్ని తెలుఁగుల
	10	జదురుతై	జదురుఁడై
527	18	మీరు	మీర
	19	అన	లవ
588	5	దరుచు	దఃరుచు
	14	పాక్షి	సాక్షి
537	18	బద్మంబున	బాద్మఁబున
539	20	కొలఁపలేవని	కొలఁవలేదని
.540	13	కాసిడు	కాసీఁడు
	17	సపరింప	సవరింప
541	13	కవరి	సగవి
544	18	దాఁకితలఁపము	నాఁకఁదలంపము
545	4	డివతలఁబత్రిమిచ్చెదలేని జెప్పు	డీవెఁవుఁబత్రిమిచ్చెదవేని
548	4	నన్న దిరయు	నున్న దిరయు
	7	నిపుడునీ	నిపుడెమీ
549	14	బ్రితిఁబెట్టి	బ్రితివెట్టి
562	20	దుండ	ఖుండే
563	20	యుండదను	యుండఁగ
564	1	అఖిల	నఖిల
565	2	త తటాగణ	త తటాంగణ

పుట.	బంతి	తప్పు.	ఒప్పు.
566	5	నీయంత	నయంత
	15	వాదటం	వాదపఁ
	16	చందమున	చందముల
567	14	బరికింపనయోగ్యాగి	బరికించియయోగ్యాగి
	16	పాలుపార	పాలుపారు
		పూతంబు	పూర్వంబు
569	5	ప్రితీతీ	ప్రితీత
	6	వాని	దాని
	7	తెలుఁగు	తెరఁ
	15	దేర్పంగ	దీర్పంగ
	18	వాని	దాని
		మెచ్చఁగ	మించఁగ
571	15	వలకీ	వల్లకీ
575	16	నంతుఁడై	వంతుఁడై
579	19	యామూనా	యామున
580	17	నెటిఁగి	నెటిఁగి
587	2	గొలుపున్న	గొలువున్న
590	15	శివ్యపారంబు	శివ్యవారంబు
591	7	కవి	కని
		లక్షణ	లక్ష్మణ
	12	భుక్తి	భక్తి
591	14	లక్షణా	లక్ష్మణా
593	12	ఖుండకనుచు.	నుండకనుచు
	17	పట్టిచలము	కట్టిచలము
	19	డనువంది	డరుదంది
	20	మనుజాసనసుని	మనుజాశనుని
594	2	వచింప	వచించి

పుట.	బంతి	తప్పు	ఒప్పు.
	18	మొసఁగి	మొసఁగి
595	9	వట్లు	వట్లు
596	8	యుంటు మనుండు	యుంటు మనుండ
597	6	దుర్మద	గుర్మత
	19	మొగ్గిక్క	మొగ్గిక్క
601	7	బంచిన	బఁచిన
	15	పాదపద్మములకు	పాదపంకజముల
	16	యాకటిగిరి	యోకరిగిరి
602	20	వలవరుదవకు	నలవరదునకు
605	9	నుపదేష్టముగుచు	నుపదేష్టవగుచు
608	18	సామంతముగకు	సామంత్రిమునకు
609	1	వటుబుట్టి	వటుఁబుట్టి
614	17	భాగవతులుపరి	భాగవతులఁబరి
617	20	వేగి	నేగి
618	3	పూర్ణ	పూర్ణ
622	5	పోతి	పోతు
	13	ముఖ్యశేని	ముఖ్యుఁడేని
	15	అరవింద	యరవింద
623	11	శారదా	శారద
624	16	తనుజాతి	తనుజాతు
626	6	తుందుదుగోనుచు	తుందుదుగోనుఁడు
628	18	భూవలిసాక్షినొంపుఁ	భూవళిసాక్షిసొంపుఁ
629	11	యుతుంగ	యుత్తుంగ
630	12	పైభ్రాఁతి	మైభ్రాఁతి
632	4	పరులు	వరులు
634	20	సారయు	యారయు
636	8	కొల్వ	కొల్వు

పుట	బంతి	తప్పు.	ఒప్పు.
637	17	వెల్లలజాతి	వెల్లలుచాఁది
639	10	యరిగి	యరిగె
640	4	జితమళతరూప	జతగామళతరూపు

R
238